ఓం

**శ్రీః**

# పాణ్డవవిజయమ్.

## (లఘుటీకయా సహితమ్)

( తెలుగు మూలమ్ :: తిరుపతివేంకటేశ్వరకవీ. యుగళకవీ.)

శతాధికవత్సరైః తెలుగుప్రజాః రంజయతః ప్రఖ్యాతస్య తెలుగునాటకస్య

సంస్కృతానువాదః

**అస్మాకం పితృదేవస్య సుబ్బారాయస్య స్మృతిచిహ్నమితి సమర్పితః.**

సంస్కృత సాహిత్యాభిమానిభ్యః విశేషతః ఆంధ్రలోకేభ్యః

సవినయ మర్పిత ముపాయనమ్ .

**అనువాదకః**

**బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్**

ఆంధ్ర బ్యాంక్ విశ్రాంతాధికారీ

పటేల్ నగరమ్ , భావపురీ (బాపట్ల) ,

గర్తపురీ (గుంటూరు) మణ్డలమ్ - ఆంధ్ర ప్రదేశః 522101

చరవాణీ : 94402 60163

ఓం

శ్రీ:

# పాణ్డవవిజయమ్.

**(లఘుటీకతో)**

తెలుగు మూలము : తిరుపతివేంకట కవులు.

దాదాపు నూట పదేనేళ్ళ నుండి తెలుగు ప్రజలను ఆనందపరుస్తున్న ప్రఖ్యాతమైన తెలుగు నాటకానికి సంస్కృతానువాదము.

**మా తండ్రి సుబ్బారావుగారి స్మృతి చిహ్నముగా సమర్పితము.**

సంస్కృత సాహిత్యాభిమానులకు, విశేషించి ఆంధ్రులకు ,
వినయముతో అందించిన కానుక .

**అనువాదకుడు**

**బొ డ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్.**

ఆంధ్ర బ్యాంక్ విశ్రాంతాధికారి

పటేల్ నగర్, బాపట్ల,

గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

చరవాణి : 94402 60163

అనువాదంలో, అక్కడక్కడ చిన్న చిన్న మార్పులు, చేర్పులు చేసాను .

విజ్ఞులు క్షమించాలి .

ఈ టీకలో సంస్కృతవిభక్తులకు, క్రియాప్రయోగాలకు,

సంప్రదాయార్థం యథాతథంగా చెప్పక,

తెలుగులో వాటి భావం మాత్రమే చెప్పాను.

## చరిత్ర

ఈ నాటకాన్ని ఎప్పుడో పాతికేళ్ళనాడు ( 1991 మొదటిలో ) వ్రాసాను. అది కూడా అనుకోకుండ. నా వేణీసంహారనాటకం అనువాదాన్ని మొదటిసారిగా విన్న శ్రోత ఐన శ్రీ కోగంటి సీతారామాచార్యులు గారు (వీరిప్పుడు కీర్తిశేషులు), అదే సందర్భంలో ఏదో ప్రసక్తి వచ్చి, తాము వ్రాసిన కీచకవధం అనే సంస్కృతనాటకాన్ని ఒకసారి చదివి వినిపించారు. అది వ్రాతపుస్తకమే, ముద్రితం కాదు. నాకిప్పుడు సరిగా గుర్తు లేదుగాని, బహుశః అసంపూర్ణమేమో కూడ. ఎందుకో ఒకనాటకాన్ని సంస్కృతంలో వ్రాద్దామని నాకు ఉబలాటం తన్నుకొని వచ్చింది. ఆచార్యులుగారితో ఆ మాట ఏమీ చెప్పలేదుగాని, ఆనాడే ఇంటికి రాగానే ఆ విషయాన్ని గురించి ఆలోచించి, చివరకు తిరుపతికవుల పాండవవిజయనాటకాన్ని సంస్కృతం లోనికి అనువదించి చూద్దామని నిర్ణయించుకొన్నాను.

నాకా, సంస్కృతభాష మీద పట్టు తక్కువ. వ్యాకరణం మొదలే రాదు. కేవలం కతిపయగ్రంథపఠనమాత్రమే నా చదువంతా. తిరుపతివెంకటకవుల పద్యాలేమో ఆబాలగోపాలరంజనాలైన రసగుళికలు. ఇక నాబోటివాడికి ఆ అనువాదం ఎంతవరకు సాధ్యం? ఐనా చేతనైనంతలో అనువాదాన్ని పూర్తిచేసి, పూర్తి ఐన మరునాడు ఆచార్యులుగారికి ఆ పుస్తకం చూపాను. ఆయన ఒకింత అచ్చెరువే పడ్డారు. రచన బాగుందనికాదు- నా సాహసానికి! మొత్తం నాటకాన్ని శ్రద్ధగా విని, రెండుమూడు చోట్ల నడక కుంటు పడ్డట్లు అనిపించిందని, అక్కడ వృత్తాలను మార్చుమని సూచించారు. అలానే మార్చాను.

కొన్ని నెలల తరువాత పాండవోద్యోగాన్ని అనువదించి దానిని కూడ ఆచార్యులుగారికే చూపాను. ఆయనకు ఈ సారి నవ్వు వచ్చింది. ఐనా మొత్తం విన్నారు. “మరొకసారి విని ఏమైన మార్పులో చేర్పులో ఉంటే చూద్దాం లే.” అన్నారు. ఐతే, ఏవేవో చిక్కులవలన నాలుగైదేళ్ళ తరువాతగాని ఆయనను కలవటం

కుదరలేదు. కాని, దురదృష్టవశాత్, కొద్ది దినాలకే వారు అస్వస్థులై మరణించారు.

ఆ తరువాత దానిని, అంటే పాండవోద్యోగాన్ని, గుంటూరులోనే సంస్కృతాధ్యాపకులైన శ్రీ కె.డి.ఎస్. శాస్త్రిగారికి చూపుదామని ప్రయత్నించాను. ఆయన కూడ కొంత విన్నారుగాని, వెంటనే ఆయనకు, నాకుకూడ, ఏదో అవాంతరం వచ్చింది.దానితో నా రచనావ్యాసంగము, విద్యావ్యాసంగము కూడ అటకెక్కాయి. అప్పటినుండి, 2014 లో నేను ఆంధ్ర బ్యాంక్ ఉద్యోగం నుండి విరమించుకొనేదాక, కలమే పట్టలేదు.

2014 లో నేను బాపట్లలో ఉండగా, మా అమ్మగారి మరణం, నా ఉద్యోగవిరమణం, వెంటవెంటనే జరిగాయి. అప్పుడు నా దృష్టి మళ్ళీ చదువుమీదకు, రచన మీదకు, మళ్ళింది. మా అమ్మగారి స్మృతిగా మొదట శ్రీకాళహస్తీశ్వరశతకాన్ని, తరువాత దాశరథి శతకాన్ని, సంస్కృతంలోనికి అనువదించాను. శ్రీహర్షుడి నాటకం నాగానందాన్ని తెలుగులోనికి అనువదించాను. ఆ తరువాత, మునుపు వ్రాసిన నాటకాలను ఒకసారి చూద్దామని బుద్ధి పుట్టి వాటిని బయటకు తీసాను. నాకు తోచిన స్వల్పమైన మార్పులు చేసి, లఘుటీకను కూడ వ్రాసి, వాటిని నేను నడిపే www.vyshnavikrishnamemorial.in అనే వెబ్ సైట్ లో ఉంచాను.ఇదీ దీని చరిత్ర!

ఎచ్చుతగ్గులు అనే మూలవిరుద్ధత ఈ రెండు నాటకాలలోనూ (ఉద్యోగ విజయాలలో) స్పష్టమే. కాని, నాకది అప్పుడు తప్పని తోచలేదు. భవిష్యత్తులో ఎప్పుడైన సమగ్రసంస్కరణంచేస్తే అప్పుడు సరి చేస్తాను. సంస్కృతసాహిత్యాభిమానులైన ఆంధ్రులకు ఇది యథాశక్తి సమర్పించిన కానుక. సహృదయులు దీనిని ఏ మాత్రం ఆదరించినా నా సాహసం ధన్యమే, నేను అదృష్టవంతుణ్ణే.

దీనిని మా తండ్రిగారికి అంకితం చేయటం ముదావహం.

మార్కండేయప్రసాద్ . బాపట్ల. 14.11.2015.

| పాణ్డవవిజయనాటకే ఛందఃసూచీ | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఛందః | అంకః | | | | | | | | |
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | సర్వే |
| ఆర్యా | 2 | 1 | 3 | 1 | - | 3 | 2 | 4 | 16 |
| అనుష్టుప్ | 8 | 2 | 10 | 3 | 14 | 12 | 8 | 15 | 72 |
| ఉపజాతిః | 8 | 3 | 9 | 8 | 10 | 21 | 12 | 9 | 80 |
| వసంతతిలకా | 11 | 4 | 13 | 2 | 14 | 12 | 12 | 12 | 80 |
| శార్దూల విక్రీడితమ్ | 8 | 5 | 14 | 6 | 13 | 15 | 12 | 8 | 81 |
| స్రగ్ధరా | 6 | - | 4 | 1 | 3 | 4 | 1 | 3 | 22 |
| మందాక్రాంతా | 3 | 2 | 6 | 2 | 2 | 2 | - | 1 | 18 |
| శిఖరిణీ | 4 | 1 | 1 | 1 | 3 | 4 | 1 | 1 | 16 |
| శాలినీ | - | - | 2 | | | 1 | 1 | - | 4 |
| రథోద్ధతా | 1 | 1 | 2 | 1 | 1 | 1 | | 1 | 8 |
| హరిణీ | | - | 1 | | 2 | 2 | 1 | 2 | 8 |
| మాలినీ | | - | - | 2 | 1 | | | | 3 |
| పృథ్వీ | | - | - | | | 1 | | | 1 |
| స్వాగతా | - | - | 1 | | | | | | 1 |
| ద్రుతవిలంబితం | | - | - | | | | | 1 | 1 |
| **ప్రియంవదా** | - | - | - | - | 1 | | | | 1 |
| భుజంగప్రయాతం | | 1 | - | | 1 | 1 | | | 3 |
| **చంపకమాలికా** | | | | | | | | 1 | 1 |
| సర్వే | 51 | 20 | 66 | 27 | 65 | 79 | 50 | 58 | 416 |

| పాణ్డవవిజయనాటకే పాత్రసూచికా | | | | | |
|---|---|---|---|---|---|
| పురుషాః | | | | స్త్రియః | |
| సంఖ్యా | పాత్రమ్ | అంకేషు | శ్లోకసంఖ్యా | సంఖ్యా | పాత్రమ్ |
| 1 | (నాందీ) | 1 | 1 | 1 | ద్రౌపదీ |
| 2 | సూత్రధారః | 1 | 3 | 2 | గాంధారీ |
| 3 | నటీ | 1 | 3 | 3 | గంగా |
| 4 | కృష్ణః | 1,3,4,5,6,7,8 | 64 | 4 | యమునా |
| 5 | ధర్మరాజః | 3,4,5,6,7,8 | 86 | 5 | సరస్వతీ |
| 6 | భీమః | 3,5,7,8 | 21 | 6 | హిడింబా |
| 7 | అర్జునః | 1,3,4,5,6,7,8 | 59 | | |
| 8 | నకులః | 3,7,8 | 4 | | |
| 9 | సహదేవః | 3,7,8 | 4 | | |
| 10 | యుయుత్సుః | 3 | 3 | | |
| 11 | భీష్మః | 1 | 16 | | |
| 12 | విశ్వావసుః | 2 | 8 | | |
| 13 | కృశానుః | 2 | 8 | | |
| 14 | అభిమన్యుః | 3 | 3 | | |
| 15 | కరణ్డకః | 3 | - | | |
| 16 | బకోటకః | 3 | - | | |
| 17 | భటః | 5 | - | | |
| 18 | ధృష్టద్యుమ్నః | 5 | 3 | | |
| 19 | సాత్యకిః | 1,5 | 5 | | |
| 20 | కర్ణః | 6 | 11 | | |

| పాణ్డవవిజయనాటకే పాత్రసూచికా | | | | | |
|---|---|---|---|---|---|
| పురుషాః | | | | స్త్రియః | |
| సంఖ్యా | పాత్రమ్ | అంకేషు | శ్లోకసంఖ్యా | సంఖ్యా | పాత్రమ్ |
| 21 | శల్యః | 6 | 10 | | |
| 22 | కిరాతః | 7 | - | | |
| 23 | దుర్యోధనః | 7,8 | 35 | | |
| 24 | సంజయః | 7,8 | - | | |
| 25 | కంకాళకః | 7 | - | | |
| 26 | బలరామః | 7,8 | 6 | | |
| 27 | అశ్వత్థామా | 6,7,8 | 15 | | |
| 28 | కృపః | 7,8 | 3 | | |
| 29 | కృతవర్మా | 7,8 | 2 | | |
| 30 | నేపథ్యే | 2,3,4,5,6,7 | 43 | | |
| సర్వసంఖ్యా | | | 416 | | |

ద్వాదశభిః ప్రదర్శనీయం. నవభిః పురుషైః, తిసృభిః స్త్రీభిశ్చ.

1)భీష్మః, భీమః;

2)కృష్ణః;

3)అర్జునః;

4)ధర్మరాజః;

5)దుర్యోధనః;

6,) నకులః-కర్ణః,

7 ) సహదేవః-,శల్యః;

8)కృశానుః- సాత్యకిః-సంజయః--అశ్వత్థామా - యుయుత్సుః, -కిరాతః,,

9) విశ్వావసుః--ధృష్టద్యుమ్నః - కృపః-అభిమన్యుః -భటః, - కంకాళకః,-బలరామః,

1)ద్రౌపదీ-హిడింబా-గంగా; 2) యమునా, 3)సరస్వతీ.

## ముఖపత్రమ్

ప్రారంభవామనతయా ఽననుమేయ దైర్ఘ్యం ,బ్రహ్మాణ్డ భాణ్డపరిధిక్రమణైకదక్షమ్,
ఆవిష్కృతం బలిసదస్యఘుమర్దివిష్ణో-స్త్రైవిక్రమం దిశతు రూప మనంతభూతిమ్. 1

కౌశేయహేమమణిభూషణపత్రభంగై-రాప్నోతు నామ రమణీ రమణీయవేషమ్.
అంగైకభూషణతయాఽపి నిజైర్విలాసై-స్తన్వీ ధ్రువం వహతి కామపి రమ్యశోభామ్. 2

యేషాం గ్రంథాన్ పఠిత్వాహం ప్రాప్తవాన్ శబ్దసంపదమ్,
తేభ్యః పూర్వకవీంద్రేభ్యః ప్రణామ స్సర్వదా మమ. 3

అమ్లాన పూర్వకవినాటకపుష్పమాలా గీర్వాణవాఙ్మయ సతీశిరసిస్థితాపి,
తత్రార్పితం కిమపి కావ్యసుమం మయేదం స్వప్రీణనాయ న పునః ప్రతిభాప్రకర్షాత్.4

అసాధుశబ్దా రసభావదోషాః అజానతా యేఽత్ర మయా ప్రయుక్తాః
సర్వాంశ్చ తాన్ శాస్త్రవిదః క్షమధ్వం, బాలస్య దోషాన్ పితరావివాల్పాన్. 5

ఉచ్యతే కవివృత్తాంతం గ్రంథస్యాదౌ సమాసతః
ప్రపంచవ్యవహారాయ జిజ్ఞాసూనాం కృతేస్త్వితి . 6

ఆంధ్రః కుత్ససగోత్రో జోగాంబాసుబ్బరాయయోః పుత్రః
నందవరవిప్రవంశ్యో మార్కణ్డేయప్రసాదనామాహమ్ 7

# శ్రీః

# పాణ్డవవిజయమ్

## నాన్దీ

గురురుచివిపులా స్సమాత్తకర్ణాః ,
స్ఫురితకృపా కృతవర్మభక్తలోకాః ,
పరిమథితపితామహోత్తమాంగాః
హరిహరనాథదృశో జయంతు పంచ. 1

గురు-రుచి-విపులాః, సమాత్త-కర్ణాః = గొప్పకాంతి గలిగి, వెడల్పైనవీ, చెవులను తాకుతున్నవీ,

స్ఫురిత-కృపా-కృత-వర్మ-భక్త-లోకాః = స్ఫుటమైన తమ దయతో భక్తులకు కవచమును చేసినవీ,

పరిమథిత-పితామహ-ఉత్తమాంగాః = పితామహుని(బ్రహ్మ) తలను మర్దించినవీ,ఐన

హరిహరనాథ-దృశః, పంచ, జయంతు = హరిహరినాథుడి ఐదు కళ్ళకు జయం కలగాలి.

*ఛందస్సు : పుష్పితాగ్ర . బేసిపాదాలలో- న న ర య , సరిపాదాలలో – న జ జ ర గ*

*ఈ నాందీపద్యంలో, గురు, కర్ణ, కృప, కృతవర్మ, పితామహ, హరి, పంచ అనే శబ్దాలు నాటక కథలోని వ్యక్తులను , తద్ద్వారా నాటక కథావస్తువును సూచిస్తున్నాయి.*

శివవిష్ణువుల ఏకరూపంగా కొందరు భావించిన దేవస్వరూపమే హరిహరనాథుడు.

ఐతే, *బ్రహ్మ తలను త్రుంచింది శివుడే కాని హరిహరనాథుడు కాడు.*

*{ ఈ క్రింది శ్లోకాన్ని కూడ గ్రహించవచ్చు.*

కర్ణాంతవ్యాప్తిమద్భిః శ్రితజనదయితై రంబికానందనైశ్చ,
స్వాత్మారామాభిరామై ర్గురురుచిరుచిరైః సత్కృపావర్ణణైశ్చ,

**శ్రేయోదాయీ జనానాం, జయతు హరిహరాఖ్యో విభుః పంచనేత్రైః,**

**విచ్ఛిన్నంచోత్తమాంగం పరపురజయినా యేన పైతామహం సః** 1

పర-పుర-జయినా, యేన, పైతామహమ్, ఉత్తమ-అంగం, చ, విచ్ఛిన్నం = శత్రువుల పురాలను జయించే ఎవడు, బ్రహ్మ తలను కూడ త్రుంచాడో,

జనానామ్, శ్రేయః-దాయీ, హరిహర-ఆఖ్యః సః, విభుః = జనులకు క్షేమం ఇచ్చే, 'హరిహరుడు' అనే పేరు గల, ఆ స్వామి,

కర్ణ-అంత-వ్యాప్తిమద్భిః, శ్రిత-జన-దయితైః = చెవుల కొనలదాక వ్యాపించినవి, ఆశ్రయించిన వారి పట్ల దయ జూపేవి,

అంబికా-ఆనందనైః, చ, ఆత్మారామ-అభిరామైః = పార్వతిని/లక్ష్మిని ఆనందపరచేవి, యోగులకు మనోహరంగా ఉండేవి,

గురు-రుచి-రుచిరైః, సత్-కృపా-వర్షణైః, చ = గొప్ప కాంతితో అందంగా ఉండేవి, సజ్జనుల పట్ల దయను వర్షించేవి, ఐన,

పంచ-నేత్రైః, జయతు  ఐదు కన్నులతో, సర్వోత్కృష్టంగా ఉండు గాక!

*దీనిలో, కర్ణ, గురు, అంబికానందన, కృప, పంచ, అంగ, హరి, పైతామహ, అనే శబ్దాలు కావ్యార్థాన్ని సూచిస్తున్నాయి*

ఛందస్సు : స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7, 7 తరువాత యతులు..}

**(నాంద్యంతే ప్రవిశతి సూత్రధారః )**

(నాంది-అంతే, సూత్రధారః, ప్రవిశతి= నాంది ఐన తర్వాత, సూత్రధారుడు ప్రవేశిస్తాడు.)

**సూత్రధారః** నమ స్సర్వరసాస్వాదనలోలరసికాధిష్ఠితాయై పరిషదే. **(నేపథ్యే విలోక్య)** ఆర్యే! యద్యలంకరణాదికం సమాప్తం, సత్వరమాగచ్ఛ.

సర్వ-రస-ఆస్వాదన-లోల-రసిక-అధిష్ఠితాయై, పరిషదే, నమః. = అన్ని రసాలనూ ఆస్వాదించగల రసికులున్న  ఈ సభకు నమస్కారం.

( నేపథ్యే, విలోక్య = తెరలోకి చూసి )

ఆర్యే!, అలంకరణ-ఆదికమ్, యది, సమాప్తమ్, స-త్వరమ్, ఆగచ్ఛ = ఆర్యా! అలంకరణం లాంటివి పూర్తైతే గనక, తొందరగా రా.

**నటీ.** (**ప్రవిశ్య**) ఆర్యపుత్ర! ఇయమాగతాస్మి, కిమా జ్ఞాపయసి!

( ప్రవిశ్య = ప్రవేశించి )

ఆర్యపుత్ర! ఇయమ్, ఆగతా, అస్మి . కిమ్, ఆజ్ఞాపయసి ? = ఆర్యపుత్రా! ఇదిగో, వచ్చా! ఏమిటి ఆజ్ఞ ?

**సూత్రధారః** కో ను హేతుర్మహతో విలంబస్య? అమీ పారిషదా రసాస్వాదనో-త్త్వరాయమాణ మానసాః సహంతే కిమేతావత్కాలహరణం?

మహతః, విలంబస్య, కః, ను, హేతుః ? = ఇంత ఆలస్యానికి ఏంటీ కారణం ?

అమీ, పారిషదాః, రస-ఆస్వాదన-ఉత్త్వరాయమాణ-మానసాః = ఈ సభ్యుల మనసులు రసాస్వాదనకు తొందరపడుతున్నాయి.

ఏతావత్, కాలహరణమ్, సహంతే, కిం? = ఇంత ఆలస్యం సహిస్తారా!

**నటీ.** అద్య కేశానాం విశేషప్రసాధనా దయం విలంబో ఽభవత్. క్షమ్యతామ్.

అద్య, కేశానామ్, విశేష-ప్రసాధనాత్, అయం, విలంబః, అభవత్. తత్. క్షమ్యతామ్ = ఈ వేళ జుట్టుకు ప్రత్యేకమైన అలంకారం చేసుకోవటంతో ఈ ఆలస్యమైంది.క్షమించాలి.

**సూత్రధారః** సహజయైవ శ్రియా భాసమానస్య కిమర్ధ మస్య కేశహస్తస్య కృతక ప్రసాధనం చ కరోషి?

సహజయా, శ్రియా, ఏవ, భాసమానస్య, అస్య, కేశహస్తస్య = పుట్టు అందంతోనే సొగసుగా ఉండే ఈ తలకట్టుకు,

కృతక-ప్రసాధనం, చ, కరోషి,కిమర్ధమ్? = వేరే పెట్టు అలంకారం కూడ చేసుకొంటున్నా వెందుకు?

**నటీ.** సత్యమేవ. తథాపి, యావతీ సహజా ఽపి, ఆబాల్యవర్ధితాపి,

అన్యాంగరాజమాన శ్రీ స్సర్వా చ , కృష్ణరుచిరాజిశోభినా కేశజాతేన విలాసేన జీయత ఏవ. తత స్తాదృశః కేశపాశో౽_యం సమర్ధేన సారథినా వీరరథిక ఇవ,సంస్కారేణ అధికతరాం శోభామాప్నోతీతి.

*ఈ మాటలకు కర్ణార్జునుల  పరంగా ఒక అర్థమూ, జుట్టు పరంగా ఇంకో అర్థమూ వస్తుంది.*

సత్యం, ఏవ. తథా, అపి, యావతీ, సహజా, అపి, ఆబాల్య-వర్ధితా, అపి = నిజమే.

కాని, ఎంతగా సహజమైనా, ఎంతగా చిన్నప్పటినించీ  పోషించుకొన్నదీ ఐనా,

అన్య-అంగ-రాజమాన-శ్రీః, సర్వా,చ = ఇతర అవయవాలలో మెరిసే అందం అంతా కూడ

కృష్ణ-రుచి-రాజి-శోభినా, కేశజాతేన, విలాసేన, జీయతే, ఏవ = నల్లని జిగితో మెరిసే జుట్టుచేత, తన విలాసంతో గెలువబడనే పడుతుంది.

మిగిలిన అవయవాల అందం అంతాకూడ జుట్టువలన వచ్చే విలాసం ముందు తీసికట్టే అని భావం.

*ఇది జుట్టు పరమైన అర్థం.*

ఇక, కర్ణార్జునులపరమైన అర్థం.

అన్య-అంగరాజ-మాన-శ్రీః,సర్వా,అపి=పరుడైన అంగరాజు అభిమానసంపద అంతా గూడ,

కృష్ణ-రుచిర-ఆజి-శోభి-నాక-ఈశ-జాతేన  = కృష్ణుడివల్ల మనోహరమైన యుద్ధంతో శోభించే వాడూ, ఇంద్రుడి కొడుకూ, ఐన అర్జునుడిచేత,

విలాసేన, జీయతే, ఏవ  = అవలీలగా గెలవబడుతుంది.

*ఇది కర్ణార్జునుల పరమైన అర్థం.*

*కేశజాతమ్=జుట్టు, నాకేశజాతః=అర్జునుడు.*

తతః, తాదృశః. అయమ్, కేశహస్తః, సమర్ధేన, సారథినా, వీర-రథికః, ఇవ, సంస్కారేణ,

అధికతరామ్, శోభామ్, ఆప్నోతి, ఇతి = అందుకని, అట్లాంటి ఈ తలకట్టు, సమర్థుడైన సారథివలన వీరరథికుడిలాగా, మెరుగులతో ఇంక కొంచెం ఎక్కువ శోభిస్తుందని, అలంకరించుకొన్నా.

*(ఇక్కడ తెలుగు మూలంలో, 'కురుల సంతతి' అనే మాట వాడారు. కురుల సంతతి అంటే తెలుగులో జుట్టు అనీ, సంస్కృతంలో కురువంశం వాళ్ళు అనీ రెండర్థాలు వచ్చాయి. ఆ అచ్చతెలుగు మాట ఇక్కడ కుదురదు గనక ఈ ప్రయత్నం చేశాను.)*

**సూత్రధారః** ఏవం. తథాపి, స్త్రీణాం సహజసౌందర్యమేవ సౌందర్యం. తత్రాపి సహజాలంకారాణామయం కేశపాశ ఏవ ప్రథమగణ్యః. యద్యపి,

ఏవమ్. తథా, అపి, స్త్రీణామ్, సహజ-సౌందర్యమ్, ఏవ, సౌందర్యమ్ = అవును, అంతే. కాని, స్త్రీలకు సహజసౌందర్యమే సౌందర్యం.

తత్ర, అపి, సహజ-అలంకారాణామ్, అయమ్, కేశపాశః, ఏవ, ప్రథమ-గణ్యః = అందునా, సహజమైన అలంకారాలలో ఈ కేశపాశమే మొదట ఎన్నదగ్గది.

యది, అపి = అట్లైనాగానీ,

**కర్ణానుషక్తవానపి ,**
**సర్వస్నిగ్ధో ఽ పి, రాజమానో ఽపి,**
**గురుయత్నరక్షితోఽపిచ ,**
**కాలవశో భవతి పాణ్డవాక్రాంతః** 2

*ఈ పద్యానికి కూడ, కేశపాశం పరంగా ఒకర్థం, దుర్యోధనుడి పరంగా ఒక అర్థం, వస్తాయి. నాటకాలలో ప్రస్తావన లో ఉండే పద్యాలలో ఇది సాధారణమే.*

కర్ణ-అనుషక్తవాన్, అపి = చెవులను తాకుతూ ఉన్నదైనప్పటికీ,

సర్వ-స్నిగ్ధః, అపి, రాజమానః, అపి = అంతటా నూనెతో/నునుపుతో మెరుస్తూ ఉన్నదైనప్పటికీ, రాజిల్లుతూ ఉన్నదైనప్పటికీ,

గురు-యత్న-రక్షితః, అపి, చ = పెద్ద ప్రయత్నంతో కాపాడుకొన్నదైనప్పటికీ,

కాల-వశః, పాణ్డవ-ఆక్రాంతః, భవతి = కాలానికి చిక్కి తెల్లదనానికి అంటే నరసిపోవటానికి  లోనౌతుంది.

*ఇది జుట్టు పరంగా అర్థం.*

కర్ణ-అనుషక్తవాన్, అపి = కర్ణుడితో కలిసిఉన్నవాడైనప్పటికీ,

సర్వ-స్నిగ్ధః, అపి, రాజ-మానః, అపి = అందరితో స్నేహంగా ఉండేవాడైనప్పటికీ, విరాజిల్లుతూ ఉన్న వాడైనప్పటికీ ('రాజుననే అభిమానగుణం గలవాడైనా' అనికూడ)

గురు-యత్న-రక్షితః, అపి, చ = ద్రోణుడి ప్రయత్నాలతో , లేదా, పెద్దల ప్రయత్నాలతో, కాపాడబడ్డవాడైనప్పటికీ,

కాల-వశః, పాణ్డవ-ఆక్రాంతః, భవతి = కాలానికి చిక్కి, పాండవులచేత ఆక్రమించబడతాడు. *(ఇది దుర్యోధనుడి పరంగా అర్థం.)*

*ఛందస్సు : గీతి అనే ఆర్యాభేదం. ఆర్యలలో ఒకరకాన్ని గీతి అంటారు. ఈ రెండిటికీ ఉత్తరార్థంలో ఆరో గణం దగ్గర మాత్రమే తేడా ఉంటుంది.  కాని సౌలభ్యం కోసం నేను అంతటా ఆర్య అనే వాడుతాను. గమనించాలి.*

*లక్షణం : దాదాపుగా మన తెలుగు కందానికి దగ్గరగా ఉంటుంది.  దీనిలో 4 మాత్రల గణాలు ఉంటాయి.  2, 4 పాదాల చివర గురువు.  1, 3 పాదాలలో 12 మాత్రలు. 2 వ పాదం లో 18 మాత్రలు. 4 వ పాదం లో 15 మాత్రలు . 2, 4 పాదాలలో 3 వ గణం  జగణమో, నలమో కావాలి. నలం ఐతే, మొదటి లఘువుతో పదం విరగాలి. బేసి చోట జగణం ఉండకూడదు. నాలుగో పాదం లో 3 వ గణం గనక, జగణమూ నలమూ కాక ఒక లఘువే ఉంటే అది ఆర్య. కాకపోతే గీతి. పై శ్లోకం గీతి.  ఇంకా, ఉపగీతి, ఉద్గీతి, ఆర్యాగీతి,ముఖచపల, జఘన చపల, ఆది విపుల, మధ్య విపుల, మహావిపుల మొదలైన భేదాలు, అవాంతరభేదాలు,  మొత్తం 80 ఉంటాయి. వివరాలు ఛందోగ్రంథాలలో.*

**నటీ.** కాలవశాత్తు, న కేవలో ఽయం కేశపాశః,

క్రమేణ నశ్యత్యఖిలాంగపాటవమ్, ( అఖిలాంగరాజతా)
శల్యావశిష్టం చ బలం భవిష్యతి.
అంతే మహాభీమగదోరుపీడనైః
కిం రాజరాజో ఽపి న శీర్యతే స్వయమ్? 3

కాల-వశాత్, తు, అయం, కేశ-పాశః, కేవలః, ఏవ, న = కాలానికి చిక్కటంవలన ఐతే, ఈ కేశపాశం ఒక్కటే కాదు .

క్రమేణ, అఖిల-అంగ-పాటవమ్, నశ్యతి. = క్రమంగా, అన్ని అవయవాల శక్తి తగ్గిపోతుంది.

(అఖిల-అంగ-రాజతా=అన్ని అవయవాల శోభ. అఖిల-అంగరాజ-తా=అంగరాజత్వం అంతా.)

బలమ్, చ, శల్య-అవశిష్టమ్, భవిష్యతి = ఒంటి బలం కూడ ఎముకలు మాత్రం మిగిలినదౌతుంది. (*కండలు కరగిపోతాయి.*)

అంతే, మహా-భీమ-గద-ఉరు-పీడనైః, స్వయమ్, రాజరాజః, అపి, శీర్యతే,న, కిం ? = చివరకు, భయంకరరోగాల పెను దాడికి, సాక్షాత్తూ రాజరాజైనా నశించడా ఏం ?

ఇక్కడ అంగ, శల్య, భీమ, రాజరాజ అనే మాటలు - కర్ణుడు, శల్యుడు, భీముడు, దుర్యోధనుడు అనే పేర్లను సూచిస్తాయి. కర్ణుడు చస్తాడనీ, సైన్యంలో చివరికి శల్యుడు మాత్రమే మిగులుతాడనీ, ధ్వనిస్తుంది. భీమ-గదా-ఊరు-పీడన అనే పదచ్ఛేదం వలన, భీముడి గద దెబ్బకు తొడలు విరిగి దుర్యోధనుడు మరణిస్తాడని సూచన.

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం వంశస్థం - జ త జ ర , మిగిలిన పాదాలు ఇంద్రవంశం – త త జ ర .*

*శ్లోకంలో నాలుగు పాదాలూ ఒకే గణాలతో ఉంటే అది సమవృత్తం. వేరు వేరు గణాలతో ఉన్న పాదాలతో ఉన్న శ్లోకం ఉపజాతి. సాధారణంగా ఇంద్రవజ్ర-*

*ఉపేంద్రవజ్రల పాదాలతో  ఉపజాతిని వ్రాస్తూ ఉంటారు, నేను వంశస్థం-ఇంద్రవంశం పాదాలను కలిపి కూడ వ్రాసాను.*

**సూత్రధారః**  అలమిదమప్రకృతం. ప్రధాన కథైవ విస్మృతేవ.

ఇదమ్, అప్రకృతమ్, అలమ్. ప్రధాన-కథా, ఏవ, విస్మృతా, ఇవ  = ఈ అప్రస్తుతం ఇక  చాలు. ముఖ్య విషయం మరచిపోయినట్లుంది.

**నటీ.**  కిమాజ్ఞాపయసీతి ప్రథమమేవ మయా ప్రార్థితం నను!

కిం, ఆజ్ఞాపయసి, ఇతి, మయా,ప్రథమమ్, ఏవ, ప్రార్థితమ్, నను! = ఏమి ఆజ్ఞ అని నేను ముందే అడిగా కదా !

**సూత్రధారః**  పశ్యేమాం  పత్రికాం.

ఇమామ్, పత్రికామ్, పశ్య = ఈ చీటీ చూసుకో .

**నటీ.**  (ఆదాయ, ఆత్మగతం పఠిత్వా, ప్రకాశమ్)

వ్యాసప్రణీతకురుపాణ్డవయుద్ధగాథా,
సంసారవార్ధితరణేతరణీ జనానాం,
అంహోహరా సపది , సర్వరసాశ్రయాచ
తత్, తత్ప్రదర్శనవిలోకనకౌతుకం నః  4

( ఆదాయ, ఆత్మగతమ్, పఠిత్వా,  ప్రకాశమ్ = తీసుకొని, తనలో తాను చదువుకొని, పైకి )

వ్యాస-ప్రణీత-కురు-పాణ్డవ-యుద్ధ-గాథా = వ్యాసుడు వ్రాసిన కౌరవపాండవ యుద్ధ కథ అనేది,

జనానామ్, సంసార-వార్ధి-తరణే, తరణీ = జనులకు, సంసార సముద్రం దాటటానికి నావ లాంటిది.

సపది, అంహః-హరా, సర్వ-రస- ఆశ్రయా, చ = క్షణం లో పాపాలను పోగొట్టేది. అన్నిరసాలకూ నిలయం కూడ .

తత్, నః, తత్-ప్రదర్శన-విలోకన-కౌతుకమ్ = కాబట్టి, మాకు దాని ప్రదర్శన చూడాలని కుతూహలం.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ .*

ఇత్యస్యామస్తి. తత్, తత్కథాకలితం నాటకం ప్రయోక్తవ్యం.
కింతు, కిం వా తథావిధం నాటకమితి నావగచ్ఛామి.

ఇతి, అస్యామ్, అస్తి. తత్. తత్-కథా-కలితమ్, నాటకమ్, ప్రయోక్తవ్యమ్ = అని ఇందులో ఉంది. కాబట్టి ఆకథతో వ్రాసిననాటకాన్ని ఆడాలి.

కిం, తు, తథావిధమ్, నాటకమ్, కిం వా, ఇతి, అవగచ్ఛామి, న = కాని, అట్లాంటి నాటకం ఏదా అని తెలియటం లేదు.

**సూత్రధారః** అలం విచార్య. మయా పూర్వమేవ నిశ్చితమ్.

విచార్య, అలమ్. మయా, పూర్వమ్, ఏవ, నిశ్చితమ్ = ఆలోచించాల్సినపని లేదు. నేను ముందే నిశ్చయించా.

**నటీ.** కిం నామ?

కిం, నామ! = ఏమిటో అది!

**సూత్రధారః** పాణ్డవవిజయ మితి .

**గోదావరీనికటపోలవరాధినాథ-**
**శ్రీకృష్ణరాయ నరపాలవచో ఽనుసారమ్,**
**నానారససాఢ్యమపి వీరరసప్రధానమ్,**
**యన్నాటకం విరచితం తదిహ ప్రయోజ్యమ్.** 5

పాణ్డవవిజయమ్, ఇతి = పాండవవిజయం అనీ,

గోదావరీ-నికట-పోలవర-అధినాథ-శ్రీకృష్ణరాయ-నర-పాల-వచః-అనుసారమ్=గోదావరీ తీరంలో ఉన్న పోలవరం అనే పట్టణం రాజు(జమీందారు) శ్రీ కృష్ణారావు మాట మేరకు,

నానా-రస-ఆఢ్యమ్, అపి, వీర-రస-ప్రధానమ్ = చాలా రసాలతో విలసిల్లుతూ న్నప్పటికీ, వీరరసం ప్రధానంగా ఉన్నదైన,

యత్, నాటకమ్, విరచితమ్, తత్, ఇహ, ప్రయోజ్యమ్ = ఏ నాటకం వ్రాయబడ్డదో, ఆ నాటకానిని ఇక్కడ ఆడాలి .

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

**నటీ.** తస్య నాటకస్య కర్తా న కీర్తితః!

తస్య, నాటకస్య, కర్తా, న, కీర్తితః = ఆ నాటకం రచయిత పేరు చెప్పలేదు ?

**సూత్రధారః** **(సస్మితమ్)** అభిధీయమాన ఏవ త్వరాయసే! నతు కర్తా, కర్తారౌ.

**తన్నాటకస్య కర్తారౌ కవీ శతవధానినౌ,**
**విశ్వవ్యాప్తాభిధానౌ ద్వౌ , వర్తేతే యమళావివ.** 6

( స-స్మితమ్ = చిరునవ్వుతో )

అభిధీయమానే, ఏవ, త్వరాయసే ! న, తు, కర్తా, కర్తారౌ = చెపుతూ ఉండగానే తొందరపడుతున్నావు! కాని, రచయిత కాదు, రచయితలు .

తత్-నాటకస్య, కర్తారౌ,ద్వౌ = ఆ నాటకపు రచయితలు ఇద్దరు.

కవీ, శతవధానినౌ, విశ్వ-వ్యాప్త-అభిధానౌ = వాళ్ళు కవులు, శతావధానులు, దేశమంతా తమ పేరు ప్రాకిన వాళ్ళు,

యమళౌ, ఇవ, వర్తంతే = కవలల లాగ కలిసి తిరిగే వాళ్ళు.

*ఛందస్సు : అనుష్టుప్పు . మళ్ళీ ఇందులో పథ్యావక్త్రం మొదలైన భేదాలున్నాయి. సాధారణంగా నేను అనుష్టుప్పు అనే వాడతాను. గమనించాలి.*

*లక్షణం: ప్రతి పాదం లో ఎనిమిది అక్షరాలు. ఐదవ అక్షరం, అన్ని పాదాలలోనూ లఘువే. మొదటి మూడు అక్షరాలూ ఒకేసారి లఘువులుగా ఉండకూడదు. రెండు,*

*మూడు అక్షరాలు కూడా ఒకేసారి లఘువులుగా ఉండకూడదు. ఆరవది అన్నిటా గురువే. ఏడవది బేసి పాదాలలో గురువు, సరి పాదాలలో లఘువు. ఎనిమిదవది అంటే,చివరి అక్షరం అన్నిటా గురువే.సరిపాదాలలో మొదటి అక్షరం లఘువైనప్పుడు దానిమీద రగణం పడకూడదు.లయ ముఖ్యం.*

**నటీ.** అపి తిరుపతివేంకటేశ్వరౌ?

అపి, తిరుపతి=వేంకటేశ్వరౌ ? =తిరుపతి వేంకటేశ్వరులేనా!

*కవులు తమను తాము తిరుపతివేంకటేశ్వరులని చెప్పుకొన్నా , వీళ్ళను తిరుపతి వెంకటకవులు అని అనటమే బాగా వాడుక .*

**సూత్రధారః** అనుక్తమపి జానాసి! **(సప్రశంసం)** సూక్ష్మాహి తే బుద్ధిః!

న-ఉక్తమ్, అపి, జానాసి! = చెప్పకపోయినా తెలుసుకొన్నావే!

( స-ప్రశంసమ్ = మెచ్చుకోలుగా )

తే, బుద్ధిః, సూక్ష్మా, హి! = నీ బుర్ర పదునైనది సుమా!

**నటీ.** సూక్ష్మ-తరా హి తే బుద్ధిః! విశ్వవ్యాప్తాభిధానావితి స్వయమేవ కథయసి, పునర్మా మనుక్తమపి జానాసీతి ప్రశంససి!

తే, బుద్ధిః, సూక్ష్మతరా, హి! = నీ బుర్ర ఇంకా పదునైనది సుమా!

విశ్వ-వ్యాప్త-అభిధానౌ, ఇతి, స్వయమ్, ఏవ, కథయసి = దేశమంతా పేరుమోగిన వాళ్ళని నువ్వే అంటున్నావు,

పునః, న-ఉక్తమ్, అపి, జానాసి, ఇతి, మామ్, ప్రశంససి ! = మళ్ళీ, 'చెప్పకపోయినా తెలుసు కొన్నావే' అని నన్ను మెచ్చుకొంటున్నావా!

**సూత్రధారః** తత్ పాణ్డవవిజయనాటకం అధునా ప్రదర్శనీయం యథా సభాసద్భిరాదిష్టం.కిమేతై శ్చతురవాక్యైః? సంగీతేన ప్రశంసా సాధనీయా.

సభా-సద్భిః, యథా, ఆదిష్టమ్= సభ్యుల ఆనతి చొప్పున,

తత్, పాణ్డవవిజయనాటకమ్, అధునా, ప్రదర్శనీయమ్= ఆ పాండవవిజయ నాటకాన్ని ఇప్పుడు మనం ప్రదర్శించాలి.

ఏతైః, చతుర-వాక్యైః కిమ్? = ఈ మాటకారితనానికేం లే!

సంగీతేన, ప్రశంసా, సాధనీయా ! = సంగీతంతో మెప్పు తెచ్చుకోవాలి !)

**నటీ.** కమృతు మధికృత్య గాయామి?

కమ్, ఋతుమ్, అధికృత్య, గాయామి ? = ఏ ఋతువును గురించి పాడాలి ?

**సూత్రధారః** అస్మత్ప్రయోగానుకూల మముం శరదృతు మేవ.

(అస్మత్-ప్రయోగ-అనుకూలమ్, అముమ్, శరత్-ఋతుమ్, ఏవ. = మనం ప్రదర్శించే నాటకానికి సరిపోయే శరదృతువును గూర్చే.)

**నటీ.** తథైవ.

**ధార్తరాష్ట్రై స్త్వరావద్భి-**
**ర్దక్షిణాశాధిగమ్యతే,**
**హృష్యంతి పాణ్డవా హంసాః**
**వియోగాదపి మానసాత్.** 7

తథా, ఏవ = అలానే.

త్వరావద్భిః, ధార్తరాష్ట్రైః, దక్షిణా, ఆశా, అధిగమ్యతే = వేగంగా పోగల ఈ ధార్తరాష్ట్రాలు దక్షిణదిక్కుకు పోతున్నాయి.

మానసాత్, వియోగాత్, అపి, పాణ్డవాః, హంసాః, హృష్యంతి = మానససరస్సును వదలవలసి వచ్చినప్పటికీ, పాండవాలు మాత్రం సంతోషిస్తున్నాయి.

ధార్తరాష్ట్రాలు దక్షిణానికి పోవటం, పాండవాలు హర్షించటం అనే ఇక్కడి మాటలను బట్టి, తరువాత వాక్యం వస్తుంది.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

*( మన పురాణాల ప్రకారం మనదేశానికి ఉత్తరాన, మానస సరస్సులో ఉండే హంసలు వర్షకాలం అంతా మానససరస్సు దగ్గరే ఉండి, వర్షకాలం ఐపోయి, శరత్కాలం మొదలు కాగానే, దక్షిణానికి వలస వస్తాయి. హాణ్డవాలు అంటే తెల్లటి హంసలు, ధార్తరాష్ట్రాలు అంటే, నల్లటి ముక్కు, నల్లటి కాళ్ళు ఉన్న హంసలు. ఈ శ్లోకం అర్థం చెప్పుకొనేటప్పుడు ఈ విషయాన్ని అనువర్తించాలి.) )*

**(నేపథ్యే)**

కస్మా దేవ మసంబద్ధాలాపా నాలాపయసి !

**ప్రీత్యై దుర్యోధనస్య క్షపితరిపుబలే సర్వసైన్యాధినాథే**

**గాంగేయే చాపహస్తే మయి సమరముఖే వర్తమానే ఽప్రమాదే,**

**యుద్ధారంభా దతీతే ఽపి దివసయుగళే పార్థసేనైవ నష్టా,**

**నాస్మాకం హాని రీషత్,కథమనుచితవా గుచ్యతే సత్యదూరా? 8**

(నేపథ్యే = తెరలో )

**కస్మాత్, ఏవమ్, న-సంబద్ధ-ఆలాపాన్, ఆలాపయసి ! = ఎందుకిట్లా అబద్ధాలు పలికిస్తునావు ?**

**దుర్యోధనస్య, ప్రీత్యై, క్షపిత-రిపు-బలే, మయి, గాంగేయే, సర్వ-సైన్య-అధినాథే, చాప-హస్తే, సమర-ముఖే, న-ప్రమాదే, వర్తమానే = దుర్యోధనుణ్ణి సంతోషపరచటానికి, శత్రువులసైన్యాన్ని నాశనంచేస్తూ, నేను, భీష్ముణ్ణి, సర్వసేనాపతిగా విల్లుపట్టి, యుద్ధరంగంలో అగ్రభాగాన జాగ్రత్తగా మెలుగుతుంటే,**

**యుద్ధ-ఆరంభాత్, గత-దివసయోః, పార్థ-సేనా, ఏవ, నష్టా. అస్మాకమ్, హానిః, ఈషత్, అపి, న = యుద్ధం మొదలై గడిచిన రెండు దినాలలో కూడ, పాండవుల సైన్యమే నష్టపోయింది, మాకు ఇంత కూడ నష్టం లేదు.**

**న-ఉచిత-వాక్, సత్య-దూరా, కథమ్, ఉచ్యతే? = తగని అబద్ధం ఎట్లా చెపుతున్నారు?**

*ఛందస్సు : స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7 వ అక్షరం తర్వాత, మళ్ళీ 7 వ అక్షరం తర్వాత, మళ్ళీ 7 వ అక్షరం తర్వాత యతిస్థానాలు . అంటే ఆ స్థానంనుండి – ఇక్కడ 8 వ ,15 వ, అక్షరాలనుండి - కొత్త పదం మొదలౌతుంది. అదే తెలుగులో, యతి అంటే అక్కడ మొదటి అక్షరానికి మైత్రి ఉన్న అక్షరం పడాలి కాని ,కొత్త పదం మొదలు కానక్కరలేదు.యతిస్థానం చెప్పకపోతే పాదాంతంలో అని అర్థం.*

*( ఈ నేపథ్య సంభాషణ ద్వారా, యుద్ధం మొదలై అప్పటికి రెండు నాళ్ళు గడిచి మూడో నాడు నడుస్తున్నదనీ, భీష్ముడు దుర్యోధనుడి సైన్యానికి అధిపతిగా ఉన్నాడనీ తెలుస్తుంది.*

*భారతయుద్ధం 18 నాళ్ళు నడిచింది. భీష్ముడు పది దినాలు, ద్రోణుడు ఐదు దినాలు, కర్ణుడు 2 దినాలు, శల్యుడు అర్ధదినం కౌరవ సేనాపతులుగా ఉన్నారు. అర్ధదినం దుర్యోధనుడి గదాయుద్ధం జరిగింది. అదే నాటి అర్ధరాత్రి అశ్వత్థామ పాండవశిబిరాలపై దాడిచేసి సమస్తసైన్యాన్ని మట్టుపెట్టాడు. కృష్ణుడు, పాడవులు, సాత్యకి, యుయుత్సువు మాత్రం అక్కడ లేకపోవటంతో మిగిలారు. పాండవుల వైపు మాత్రం యుద్ధం జరిగినన్ని నాళ్ళూ ధృష్టద్యుమ్నుడే సేనాపతి. భారతం ప్రకారం, ధృష్టద్యుమ్నుడు భీష్ముడి కంటె దాదాపు మూడు వందల ఏళ్ళు చిన్న ! ఈ యుద్ధమే ఈ నాటకంలోని ఇతివృత్తము. )*

**సూత్రధారః** ఆర్యే! తవ గీత్యాం, ధార్తరాష్ట్ర పాణ్డవ శబ్దయోః, ఝుడితి స్ఫూర్త్యా , ధృతరాష్ట్ర పుత్రా ఇతి చ, పాణ్డుపుత్రా ఇతి చ గ్రహణేన భవితవ్యం, భీష్మ స్సక్రోధ ఇత ఏవాగచ్ఛతి. న యుక్త మావయో రత్ర స్థాతుం, ఏహి గచ్ఛావః .

**(నిష్క్రాంతౌ )**

**(ఇతి ప్రస్తావనా )**

ఆర్యే!, తవ, గీత్యామ్, ధార్తరష్ట్ర-పాండవ-శబ్దయోః, ఝడితి, స్ఫూర్త్యా= ఆర్యా! నీ పాటలో. ధార్తరాష్ట్ర, పాండవ, అన్న మాటలకు, వినగానే తోచే అర్థాన్నిబట్టి, ధృతరాష్ట్ర-పుత్రాః, ఇతి, చ, పాణ్డు-పుత్రాః, ఇతి, చ, గ్రహణేన,భవితవ్యమ్= ధృతరాష్ట్రుడి కొడుకులైన కౌరవులని,పాండురాజు కొడుకులైన పాండవులని,అనుకోవటం వల్లనేమో భీష్మః, స-క్రోధమ్, ఇతః, ఏవ, ఆగచ్ఛతి. = భీష్ముడు కోపంతో ఇటే వస్తున్నాడు. ఆవయోః. అత్ర, స్థాతుమ్, న, యుక్తమ్. తత్, ఏహి, గచ్ఛావః = మనకు ఇక్కడ ఉండటం మంచిది గాదు. రా, పోదాం.

(నిష్క్రాంతౌ = నిష్క్రమిస్తారు.)

(ఇతి, ప్రస్తావనా = ఇది ప్రస్తావన )

# పాణ్డవవిజయే

## అథ

### ప్రథమాంకః

(పాణ్డవవిజయే, అథ, ప్రథమ-అంకః = పాండవవిజయంలో, ఇక మొదటి అంకం.)

**(తతః ప్రవిశతి భీష్మో ధనుష్పాణిః)**

(తతః, ధనుః-పాణిః, భీష్మః, ప్రవిశతి = తర్వాత, ధనుర్ధారి ఐన భీష్ముడు ప్రవేశిస్తాడు.)

**భీష్మః** (నిరూప్య) అహో! అయం హి హేతుః!

తీవ్రై ర్మర్మసు తాడితో మమ శరై రగ్నిం వమద్భి ర్భృశం,
క్రుద్ధో, రంజితలోచనాంతరుచిర, స్త్యక్తప్రతిజ్ఞో హరిః,
మాం హంతుం యతతే సురాహితహరం చక్రం గృహీత్వా కరే
(పరిశీల్య)
మ్లానం, సంగరభంగఖేదవికలం, వీక్షే ఽర్జున స్యాననమ్. 9

( నిరూప్య = పరిశీలనగా చూసి )

అహో!, అయం, హి, హేతుః ! = ఓహో! ఇదా కారణం!

అగ్నిమ్, వమద్భిః, మమ, తీవ్రైః,శరైః, మర్మసు, భృశమ్, తాడితః = నిప్పులు గక్కే నా తీవ్రబాణాలు ఆయువుపట్లలో బాగా తగిలేటప్పటికి,
హరిః, క్రుద్ధః, రంజిత-లోచన-అంత-రుచిరః, త్యక్త-ప్రతి జ్ఞః, = కృష్ణుడు, కోపంతో కళ్ళకొసలు చూడముచ్చటగా ఎరుపెక్కగా, తన ప్రతిజ్ఞను వదిలేసి,
సుర-అహిత-హరమ్,చక్రమ్,కరే, గృహీత్వా=రాక్షసులను చంపే తన చక్రాన్ని చేతబట్టి,
మాం, హంతుమ్, *యతతే = నన్ను చంపటానికి సిద్ధపడుతున్నాడు.*
( పరిశీల్య = పరిశీలించి )
సంగర-భంగ-ఖేద-వికలమ్, అర్జునస్య, ఆననమ్, మ్లానమ్, వీక్షే = తన ప్రతిజ్ఞ,

యుద్ధం, చెడిపోయాయన్న  బాధతో, అర్జునుడి ముఖం వాడిపోయినట్లు కనిపిస్తుంది.

*( ఒకే సమయంలో అర్జునుడు, దుర్యోధనుడు వచ్చి, యుద్ధంలో తమకు సాయపడమని తనను అడిగినప్పుడు కృష్ణుడు , తాను ఆయుధం పట్టి పోరననీ, అందుకు ఇష్టమైతేనే వస్తాననీ చెప్పి అర్జునుడి వైపు వచ్చాడు. ఆ ప్రతిజ్ఞనే ఇక్కడ భీష్ముడు ప్రస్తావించాడు.)*

*ఛందస్సు : శార్దూలవిక్రీడితం. శార్దూలం అని వాడుక .*

*లక్షణం : మ స జ స త త గ .   12 వ అక్షరం తర్వాత యతిస్థానం. )*

(సాశ్చర్యం)
హుంకారదారుణముఖ స్తురగాన్ విహాయ,
త్రాతుం కిరీటిన మధర్మపర స్స్వధర్మం,
సింహో జిఘాంసురివ దంతిన మద్రిశృంగాత్-
ప్రస్కందతే ఽర్జునరథాత్ ప్రథితా న్మురారిః 10

( స-ఆశ్చర్యమ్ = అచ్చెరువుతో )

స-ధర్మమ్, కిరీటినమ్, త్రాతుమ్, న-ధర్మ-పరః, మురారిః = ధర్మాత్ముడైన అర్జునుణ్ణి కాపాడటానికి అధర్మం చేయబూని, కృష్ణుడు,
హుంకార-దారుణ-ముఖః,తురగాన్, విహాయ = భయంకరంగా హూంకరిస్తూ, గుర్రాలను వదలివేసి,
ప్రథితాత్, అర్జున-రథాత్ = అర్జునుడి పేరుబడ్డ రథం మీది నుంచి,
దంతినమ్, జిఘాంసుః, సింహః, అద్రిశృంగాత్, ఇవ, ప్రస్కందతే = ఏనుగును చంపటానికి సింహం కొండకొమ్ము మీదినుండి దూకినట్లు, దూకుతున్నాడు .
*(దేవతలు మెచ్చి కానుకగా ఇచ్చిన రథం కనక, పేరుపడ్డ రథం.)*

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ . )*

(నిర్వర్ణ్య) అహో! ప్రేక్షణీయం!
మా గచ్ఛేతి హరిం వద న్ననుసరన్ వేగేన సంప్రాప్య తం,
బాహుభ్యాం పరిగృహ్య కర్షతి పృథాపుత్త్రో బలాత్ పృష్ఠతః,
కర్షన్నేవ తము ప్యసా వభిపత త్యత్యుగ్రకోపోద్గమో,
వేగౌద్ధత్యవశా త్ప్రభంజన ఇవ క్ష్మాజం సమూలం హరన్. 11

**(తతః ప్రవిశతో యథోక్తం కృష్ణార్జునౌ )**

( నిర్వర్ణ్య = బాగా చూసి )
అహో! ప్రేక్షణీయమ్ = ఆహా! చూడదగ్గది!

మా, గచ్ఛ, ఇతి, హరిమ్, వదన్, అనుసరన్, వేగేన, సంప్రాప్య, తమ్ = "వెళ్ళద్దు" అని కృష్ణుడితో అంటూ, వెనుకేవస్తూ, వేగంగా ఆయనను చేరుకొని,
పృష్ఠతః, బాహుభ్యామ్, పరిగృహ్య, పృథా-పుత్త్రః, బలాత్, కర్షతి. = వెనుకనుండి రెండుచేతులతో పట్టుకొని, అర్జునుడు బలంగా లాగుతున్నాడు.
అత్యుగ్ర-కోప-ఉద్గమః, అసౌ = అతిభయంకరకోపంవచ్చిన ఈ కృష్ణుడు,
వేగ-ఔద్ధత్య-వశాత్, క్ష్మాజమ్, సమూలమ్, హరన్, ప్రభంజనః, ఇవ = తన వేగపు ధాటికి చెట్టును వ్రేళ్ళతో సహా ఎగరేసుకొనిపోయే పెనుగాలి లాగా,
, తమ్, అపి, కర్షన్, ఏవ, అభిపతతి = అర్జునుణ్ణి కూడా లాగుకొంటూ వచ్చి పడుతున్నాడు.
*(ఇక్కడ మూలంలో ఉన్న ఉపమానాన్ని మార్చాను.)*
*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.)*
(తతః, యథోక్తమ్, కృష్ణార్జునౌ ప్రవిశతః. = అంతట, ముందు చెప్పినవిధంగా కృష్ణార్జునులు ప్రవేశిస్తారు.)

**అర్జునః** భగవన్! శామ్యతు శామ్యతు భవాన్.

క్రోధం జహి, ప్రధన యత్న మముం విముంచ
త్వం యోత్స్యసే యది, కుతో ఽ హమిహాస్మి దేవ!
యోద్ధా న కో ఽ పి భవితుమ్ భవతః పురస్తా-
త్కీర్తిం ప్రదేహి మమ భోః కృపయా దయాళో! 12

భగవన్! భవాన్, శామ్యతు, శామ్యతు = స్వామీ! నువ్వు శాంతించు, శాంతించు .

క్రోధమ్, జహి. అముమ్, ప్రధన-యత్నమ్, విముంచ = కోపం వదిలెయ్. ఈ యుద్ధప్రయత్నం మానుకో.

దేవా!,త్వమ్, యోత్స్యసే, యది, అహమ్. ఇహ, కుతః, అస్మి ? = దేవా! నువ్వు యుద్ధం చేసేటట్లైతే నేనిక్కడెందుకూ ఉండడం?

భవతః, పురస్తాత్, యోద్ధా, భవితుమ్, కః, అపి,న= నీ ముందు పోటరి అనిపించుకొనే వాడెవడూ ఉండడు.

భోః!దయాళో! కృపయా, మమ, కీర్తిమ్, ప్రదేహి = ఓ దయాళూ! దయతో, నాకు కీర్తిని ఇవ్వు.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ .*

**కృష్ణః** (అనాకర్ణితం పరిక్రామన్)

గర్వేణాలమముం లఘుం త్వయి మృదుం పౌత్రం విజిత్యాహవే,
కృష్ణో ఽ హం నతు వృద్ధభార్గవముని, ర్ధీరో మమాగ్రే భవ.
ఔద్ధత్యం తవ యావ దిత్యయ మహం ద్రక్ష్యామి, హాహా రవే-
ష్వాశావ్యాపిషు, చక్రమేత దధునా త్వత్కణ్ఠ ముచ్ఛేత్స్యతి. 13

స్వాధీన మరణం మత్వా
త్వ మాత్మానం పితు ర్వరాత్

**కామం దృప్తో ఒసి, మచ్చక్రా**

**న్నత్వాం పాంతి సురా అపి.** 14

(న-ఆకర్ణితమ్, పరిక్రామస్ = వినిపించుకోకుండ ముందుకు పోతూ )

పౌత్రమ్, త్వయి, మృదుమ్, లఘుమ్,అముమ్ = నీ మనుమడు, నీ పట్ల మెతకగా ఉన్నవాడూ తేలికరకం వాడూ ఐన వీనిని (ఈ అర్జునుణ్ణి),

ఆహవే, నిర్జిత్య, గర్వేణ, అలమ్ = యుద్ధంలో గెలిచి గర్వపడకు.

అహమ్, కృష్ణః, వృద్ధ-భార్గవ-మునిః, న, తు. = నేను కృష్ణుణ్ణి, ముసలి ముని పరశురాముణ్ణి గాను.

*(అంతకు చాలా కాలం కింద భీష్ముడు పరశురాముణ్ణి గెలిచాడు. దానిని కృష్ణుడు ఇక్కడ చెపుతున్నాడు. )*

మమ, అగ్రే, ధీరః, భవ = నా ముందు మొనగాడివి కా.

తవ, ఔద్ధత్యమ్, యావత్, ఇతి, అయమ్, అహమ్, ద్రక్ష్యామి = నీ మిడిసిపాటు ఎంతో, ఇదుగో, నేను చూస్తా.

హాహారవేషు, ఆశా-వ్యాపిషు = హాహాకారాలు దిక్కులంతట వ్యాపిస్తూ ఉండగా,

ఏతత్, చక్రమ్, అధునా, త్వత్-కణ్ఠమ్, ఉచ్ఛేత్స్యతి = ఈ చక్రం ఇప్పుడు నీ తల నరుకుతుంది.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

పితుః, వరాత్, త్వమ్, ఆత్మానమ్, స్వ-అధీన-మరణమ్, మత్వా = తండ్రి వరం వల్ల, నీవు నిన్ను, నీ చావు నీ చేతిలోనే ఉన్నవాడవనుకొని,

కామమ్, దృప్తః, అసి = తెగ గర్విస్తున్నావు.

మత్-చక్రాత్, సురాః, అపి, త్వామ్, న, పాంతి = నా చక్రం బారినుండి దేవతలు కూడ

నిన్ను కాపాడలేరు.

*(తన తండ్రి శంతనుడు సత్యవతిని వివాహం చేసుకోవటం కోసం భీష్ముడు వివాహమే వదలుకొన్నాడు. దానికి మెచ్చి శంతనుడు అతనికి కావాలనుకొన్నప్పుడే మరణించేటట్లు వరమిచ్చాడు.)*

ఛందస్సు : అనుష్టుప్పు.

భీష్మః హే లీలామానవరూప!

అద్యైవ జన్మ మమ పూర్ణయశో ఽనవద్యం,
అద్య శ్రమాన్వితఫలా మమ చాపవిద్యా,
అద్యైవ శంతను రవంధ్యపరిగ్రహో ఽభూత్,
అద్యైవ వీరతనయా దివిజాపగా చ 15

ఏహి, మాం జహి నమస్కరోమితే
దేహి ముక్తి, మవ పాణ్డవాన్ ప్రియాన్
సంగరేణసహ లీలయా ఽధునా
భూమిభార ముపసంహర ప్రభో! 16

(నమస్కరోతి)

హే! లీలా-మానవ-రూప! = ఆటలాగ మానవరూపం తాల్చిన కృష్ణా!

అద్య, ఏవ, మమ, జన్మ, పూర్ణ-యశః, న-అవద్యమ్ = ఇవ్వాళే నా పుట్టుక నిండు కీర్తితో పవిత్రమైంది!

అద్య, మమ, చాప-విద్యా,శ్రమ-అన్విత-ఫలా =ఇవ్వాళ, నా విలువిద్యకు శ్రమకు తగ్గ ఫలితం దక్కింది!

అద్య, ఏవ, శంతనుః, న-వంధ్య-పరిగ్రహః, అభూత్ = ఇవ్వాళ, శంతనుడి భార్యలు సత్సంతానవతులు!

అద్య, ఏవ, దివిజ-ఆపగా, చ, వీర-తనయా = దేవనది గంగ కూడ ఈనాడే వీరమాత !

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

ప్రభో!,ఏహి, తే, నమస్కరోమి,మాం ,జహి, = స్వామీ! రా! నీకు నమస్కారం. నన్ను చంపు.

ముక్తిమ్, దేహి. ప్రియాన్, పాణ్డవాన్, అవ = నాకు ముక్తిని ఇవ్వు. ఇష్టులైన పాండవులను కాపాడు.

అధునా, లీలయా, సంగరేణ, సహ, భూమి-భారమ్, ఉపసంహర! = ఈనాడు అవలీలగా, యుద్ధంతో పాటు భూభారాన్ని కూడ లేకుండ చెయ్యి.

*ఛందస్సు : రథోద్ధత . లక్షణం : ర న ర ల గ .*

( నమస్కరోతి = నమస్కారం చేస్తాడు.)

అర్జునః (కథంచిత్ కృష్ణమవరుద్ధ్య)

మూఢం మాం ప్రథమం ప్రబోధ్య సమరోత్సాహం తదా దత్తవా-
నద్వైతత్త్రియయా రణే విమతిభి ర్హాస్యం కరోషి స్వయమ్,
త్వం యోద్ధా యది,కిం మయా? మమ యశః సంరక్ష,చక్రం త్యజ,
ప్రత్యాయాసి న చేత్ వధేన నియతం సంశాపితః సాత్యకేః 17

ద్విషః కియంత స్త్వయి చక్రహస్తే?
హతా హి లోకా స్త్వయి ధర్మదూరే,
వీరః కిరీటీతి యశః ప్రదిత్సు-
ర్య,ద్యాజియత్నం త్యజ భక్తపాల! 18

( కథం, చిత్, కృష్ణమ్, అవరుద్ధ్య = కష్టం మీద కృష్ణుణ్ణి ఆపి )

ప్రథమమ్, మూఢమ్, మామ్, ప్రబోధ్య, సమర-ఉత్సాహమ్, తదా, దత్తవాన్ = మొదట, భ్రాంతిపడ్డ నన్ను ప్రబోధపరచి అప్పుడు యుద్ధానికి ఉత్సాహం కలిగించావు

*యుద్ధం మొదట్లో అర్జునుడు బంధువధకు జంకితే కృష్ణుడు గీతోపదేశంతో ఆ అజ్ఞానాన్ని పోగొట్టాడు)*

అద్య, రణే, స్వయమ్,ఏతత్, క్రియయా= ఇప్పుడు, యుద్ధం నడుస్తుండగా, ఈ పనితో,
విమతిభిః,హాస్యమ్,కరోషి= నీవే నన్ను నా శత్రువులచే నగుబాట్లపాలు చేస్తున్నావు.
త్వమ్, యోద్ధా, యది, మయా, కిమ్? = నీవే పోరేటట్లైతే నాతో ఏమి పని?
మమ, యశః, సంరక్ష. చక్రమ్, త్యజ = నా కీర్తిని కాపాడు. చక్రాన్ని వదిలిపెట్టు.
ప్రతి-ఆయాసి, న చేత్, సాత్యకేః, వధేన, నియతమ్, సంశాపితః = నీవు వెనక్కు మరలి రానట్లైతే గనుక, సాత్యకిని చంపటం మీద తప్పక ఒట్టు.
*అంటే, నీవు వెనక్కు రాకపోతే సాత్యకిని చంపుకొన్నంత ఒట్టు, అని భావం.*
*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి. )*

త్వయి,చక్ర-హస్తే,ద్విషః,కియంతః?= నీవు చక్రం చేతబట్టితే,శత్రువులు ఏ పాటి వాళ్ళు!
త్వయి, ధర్మ-దూరే, లోకాః, హతాః, హి = నీవు ధర్మాన్ని వీడితే, లోకాలు నశించినాయన్నమాటే కదా!
భక్త-పాల! కిరీటీ, వీరః, ఇతి, యశః, ప్రదిత్సుః, యది = భక్తులను కాపాడేవాడా!
"అర్జునుడు వీరుడు" అనే కీర్తిని ఇవ్వగోరేవాడివైతే గనుక,
ఆజి-యత్నమ్, త్యజ = యుద్ధప్రయత్నాన్ని వదిలిపెట్టు.

**( ప్రవిశతి పటాక్షేపేణ సాత్యకిః )**

(పట-ఆక్షేపేణ , సాత్యకిః, ప్రవిశతి = తెర తోసుకొంటూ సాత్యకి ప్రవేశిస్తాడు.)
నాటకాలలో పాత్రలు, తొందర, భయం, హడావుడివంటి భావాలతో ప్రవేశించేటప్పుడు ఈ మాటతో సూచిస్తుంటారు.

**సాత్యకిః** అగ్రజ! నైనమేవం బాధితుమర్హసి! పశ్య తత్ర.

భిన్నాని సైన్యాని సుయోజితాని
యాంత్యభ్యమిత్రం సహనేతృకాణి,
రణావమానవ్యథితాంతరంగం
ప్రియం తవాముం కృపయా క్షమస్వ. 19

అగ్రజ! ఏనమ్, ఏవమ్, బాధితుమ్, న, అర్హసి. తత్ర, పశ్య = అన్నా! ఇతనిని ఇట్లా బాధపెట్టటం నీకు బాగా లేదు. అటు చూడు.

భిన్నాని, సైన్యాని, సుయోజితాని= చెదరిన సైన్యాలు మళ్ళీ సరిగ్గా కుదురుకొన్నాయి. సహనేతృకాణి, అభ్యమిత్రమ్, యాంతి = సేనాపతులతో కలిసి శత్రువులమీదకు దూకుతున్నాయి.

రణ-అవమాన-వ్యథిత-అంతరంగమ్, తవ, ప్రియమ్, అముమ్= యుద్ధం మధ్యలో అవమానం వచ్చిందే అని మనసులో కుములుతున్న ఇతన్ని, నీకు ఇష్టమైనవాణ్ణి, కృపయా, క్షమస్వ = దయతో క్షమించు.

*ఛందస్సు : ఉపజాతి. లక్షణం : 1, 2 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . 3, 4 పాదాలు ఉపేంద్రవజ్ర : జ త జ గ గ .*

కృష్ణః (పరివృత్య , విలోక్య ) అనుజ!

అలం నృపై ర్భీతపలాయితైస్తైః,
భీతే ఒర్జునే జేష్యతి కోథ భీష్మం?
కిం తై, స్త్వయా కిం? స్వయమస్మి ధర్మ-
రక్షోద్యత స్సర్వరణస్య వోఢా. 20

( పరివృత్య, విలోక్య = వెనక్కు మళ్ళి చూసి )

అనుజ! = తమ్ముడూ!

భీత-పలాయితైః, తైః, నృపైః, అలం = భయపడి పారిపోయిన ఆ రాజుల సంగతి వద్దు.
అర్జునే, భీతే, భీష్మమ్, అథ, కః, జేష్యతి ? = అర్జునుడే భయపడ్డప్పుడు భీష్ముణ్ణి ఇంకెవడు గెలుస్తాడు ?
తైః, కిమ్? త్వయా, కిమ్ ? = వాళ్ళతో ఏంపని ? నీతో మాత్రమేం పని ?
ధర్మ-రక్ష-ఉద్యతః, సర్వ-రణస్య, వోఢా, స్వయమ్, అహమ్, అస్మి = ధర్మాన్ని రక్షించే ఉద్యమంతో, యుద్ధభారమంతా భరించడానికి స్వయంగా నేనే నిలబడ్డా.
*ఛందస్సు : ఉపజాతి . 1వ పాదం ఉపేంద్రవజ్ర- జ త జ గ గ . మిగిలినవి ఇంద్రవజ్ర- త త జ గ గ .*

**అర్జునః** దేవ! అస్యాః అక్రమప్రవృత్తేస్తవ, న ధర్మరక్షేతి, పున ర్ధర్మజరక్షేతి మాత్రం వక్తవ్యమ్.

దేవ! తవ,అస్యాః, అక్రమ-ప్రవృత్తేః, ధర్మ-రక్షా, ఇతి, న, పునః, ధర్మజ-రక్షా, ఇతి, మాత్రమ్, వక్తవ్యమ్ = స్వామీ! నీ ఈ అక్రమప్రవర్తన వల్ల , 'ధర్మాన్ని రక్షించే ' అని కాదుగాని, 'ధర్మజుణ్ణి రక్షించే' అని మాత్రం చెప్పవలసి ఉంటుంది.

**కృష్ణః** అర్జున! కస్మాద్వృథా వారయసి మాం? దుర్జనభంజనాయ కదాచి దధర్మ ప్రవర్తనం చ మర్షణీయమితి భావయామి.ధర్మమార్గోఽపి సజ్జనాపకారకస్తు త్యాజ్య త్యూహ్యే. అపిచ,

(అర్జున! మామ్, కస్మాత్, వృథా, వారయసి ? = అర్జునా! నన్నెందుకు ఊరకే వారిస్తావు?
కదా,చిత్, దుర్జన-భంజనాయ = ఒక్కొక్కసారి, దుష్టులను చంపటానికి,
అధర్మ-ప్రవర్తనం,చ, మర్షణీయమ్,ఇతి, భావయామి = అధర్మ ప్రవర్తనం కూడ సహించదగ్గదే అని అనిపిస్తుంది.
ధర్మ-మార్గః, అపి, సత్-జన-అపకారకః, తు, త్యాజ్యః, ఇతి, ఊహే = ధర్మమార్గ మైనప్పటికీ, మంచివాళ్ళకు కీడు చేసేదైతే గనుక, వదిలిపెట్టదగ్గదని భావిస్తున్నా.)

జ్ఞాతం భవద్భుజబలం, విదితం చమూనాం
శౌర్యం చ, ధైర్యమపి సైనికనాయకానాం.
నశ్యంతు సర్వరిపవశ్చ, పతింవరోర్వీ
ధర్మాత్మజం వ్రజతు, మాం న నివారయాద్య. 21

భవత్- భుజ-బలమ్, జ్ఞాతం. = తమరి భుజబలం ఏంటో తెలిసింది.
చమూనామ్, శౌర్యమ్, చ, సైనిక-నాయకానామ్, ధైర్యమ్, అపి, విదితమ్ = సేనల శౌర్యమూ తెలిసింది, సేనాపతుల ధైర్యమూ కూడ తెలిసింది.
సర్వ-రిపవః, చ, నశ్యంతు. పతిం-వరా, ఉర్వీ, ధర్మాత్మజమ్, వ్రజతు.= శత్రువు లందరూ చస్తారు, భూమి స్వయంవరంలో స్త్రీ లాగ ధర్మరాజును వరిస్తుంది. అద్య, మాం, న, నివారయ = ఇప్పుడు నన్ను ఆపకు.
*(పతింవరా అంటే తనభర్తను తానే కోరి వరించే స్త్రీ.)*
*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

**(సైన్యాన్యుద్దిశ్య, ఉచ్చైస్స్వరేణ)** హే! పాణ్డవ సేనాపతయః!
( సైన్యాని, ఉద్దిశ్య, ఉచ్చైఃస్వరేణ = సైన్యాలను ఉద్దేశించి, బిగ్గరగా )
హే! పాణ్డవ-సేనా-పతయః! = ఓ పాండవసేనాపతులారా!

కల్పాంతాగ్నిసమో రణాయ యతతే చక్రాయుధః క్రోధనో,
నాస్త్యేవాస్య కథా సహాయకజనైః, గ్గణ్యా న యస్యారయః,
ధ్వస్తా అద్య పరే, రణో ఽ ప్యవసితో, దారాత్మజప్రీతయే
యూయం గచ్ఛథ , ధర్మజో ఽ ప్యనుభవే ద్రాజ్యాభిషేకోత్సవమ్.22

కల్ప-అంత-అగ్ని-సమః, చక్ర-ఆయుధః, క్రోధనః, రణాయ, యతతే = ప్రళయాగ్ని లాంటి చక్రాయుధుడు కోపంతో మండిపడుతూ యుద్ధానికి సిద్ధమౌతున్నాడు.
యస్య, అరయః, న, గణ్యాః, అస్య, సహాయక-జనైః, కథా, ఏవ, నాస్తి = శత్రువులంటే లెక్కే లేని ఇతనికి సహాయుల ప్రసక్తే ఉండదు.

**అద్య, పరే, ధ్వస్తాః, రణః, అపి, అవసితః = ఇవ్వాళ శత్రువులు ధ్వంసమైనారే. యుద్ధం ముగిసిందే.**
**దార-ఆత్మజ-ప్రీతయే, యూయమ్, గచ్ఛథ = మీ భార్య, పిల్లలకు  సంతోషంగా మీరంతా ఇళ్ళకు వెళ్ళిపోండి.**
**ధర్మజః, అపి, రాజ్య-అభిషేక-ఉత్సవమ్, అనుభవేత్ = ధర్మరాజు కూడ తన రాజ్యపట్టాభిషేకం ఉత్సవం చేసుకొంటాడు.**
***ఛందస్సు: శార్దూలం.  లక్షణం :  మ స జ స త త గ .  12 వ అక్షర తర్వాత యతి.***

**భీష్మః** **(దృష్ట్వా)** కథంచి దర్జునోఽముం విశ్వంభరం కతిపయైః పదై ర్న్యరుణత్. **(ఆలోచ్య)** న తథా. భక్తవశోఽయం స్వయం ఫల్గునానురాగప్రకటనాయ తస్యైవ ప్రయత్నేన నిరుద్ధ ఇవాభవ దితి సత్యం. న చేత్,

(దృష్ట్వా = చూచి)
**కథం, చిత్, అర్జునః  = ఎట్లానో కష్టపడి, అర్జునుడు,**
**అముమ్, విశ్వంభరమ్, కతిపయైః, పదైః, న్యరుణత్ =  ఈ విశ్వంభరుణ్ణి కొన్ని అడుగులలోపల నిలువరించాడు.**
**( ఆలోచ్య = ఆలోచించి )**
**తథా, న. =  అలా కాదు.**
**భక్త-వశః, అయమ్, స్వయమ్, ఫల్గున-అనురాగ-ప్రకటనాయ = భక్తులకు లోబడే ఈయన, తనకు తానే, అర్జునుడి మీది ప్రేమను చూపటానికని,**
**తస్య, ప్రయత్నేన, ఏవ, నిరుద్ధః, ఇవ, అభవత్, ఇతి, సత్యమ్. న, చేత్ = అతని ప్రయత్నంమీదనే ఆగినట్లు నిలిచాడనేది నిజం. కాకపోయినట్లైతే-**

**సర్వాముర్వీం సరభసగతిః కంపయ న్నీలదేహో,**
**గర్జాభీలః,  కరధృతలసచ్చక్రవిద్యుత్ప్రభాకః ,**

**శత్రుధ్వంసప్రకృతినిపుణో జృంభితః క్రోధవేగాత్,**

**కింవార్యో ౽యం విలయజలముగ్భీకరః ఫల్గునేన! 23**

( నీలదేహః, కర-ధృత-లసత్, చక్ర-విద్యుత్-ప్రభాకః, గర్జా-ఆభీలః = నల్లని దేహమూ, చేతిలో మెరుపులాంటి చక్రమూ, ఉరుములాంటి పెడబొబ్బలతో,

విలయ-జలముక్-భీకరః = ప్రళయకాలమేఘం లాగా భయంకరంగా ఉండి ,

సరభస-గతిః, ఉర్వీమ్,సర్వామ్, కంపయన్, క్రోధ-వేగాత్, జృంభితః, అయమ్ = తన వేగంతో భూమి అంతా అదిరేటట్లు, కోపంతో విజృంభించిన,

శత్రు-ధ్వంస-ప్రకృతి-నిపుణః= శత్రుసంహారంలో సహజంగానే నిపుణుడు ఐన ఈయన,

ఫల్గునేన, వార్యః, కిం? = అర్జునుడు ఆపితే ఆగేవాడా?

*(సృష్టి నశించే ప్రళయసమయంలో, పుష్కరాలు, ఆవర్తకాలు మొదలైన మేఘాలు లోకాలంతా జలమయ మయ్యేటట్లుగా వర్షిస్తాయట.)*

*ఛందస్సు : మందాక్రాంత . లక్షణం : మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతి.*

**(పరిశీల్య)** అధునాపి , అస్య సంరంభో న పూర్ణశాంతః.

యద్యపి, మమ కృతార్థత్వం తు సంశయాస్పదమేవ **(విచింత్య)**

ఏవమిదం.

**వేదేషు యస్య మహిమా పరికీర్తనీయో,**

**ధర్మాభిరక్షణపరో జగతాం పతిర్యః ,**

**సో ౽యం చికీర్షతి కథం స్వచోవిఘాతం?**

**లోకో వినశ్యతి హి యద్యయ మాచరేత్తత్. 24**

(పరిశీల్య = పరికించి )

అధునా, అపి, అస్య, సంరంభః, పూర్ణ-శాంతః, న. = ఇప్పటికికూడ ఈయన విజృంభణ పూర్తిగా పోలేదు.

యది, అపి, మమ, కృత-అర్థత్వమ్. తు, సంశయ-ఆస్పదమ్, ఏవ = ఐనా నాకు

కృతార్థత్వం కలగడం మాత్రం అనుమానమే.

( విచింత్య = ఆలోచించి )

ఇదం ఏవమ్ = (ఇది,ఇట్లా) అంతే మరి ,

యస్య,మహిమా, వేదేషు, పరికీర్తనీయః= వేదాలు ఎవని మహిమను పొగడుతాయో,

యః, ధర్మ-అభిరక్షణ-పరః, = ఎవడు ధర్మాన్ని కాపాడటమేపనిగా ఉంటాడో,

జగతామ్, పతిః = ఎవడు లోకాలను ఏలుతూ ఉంటాడో,

సః, అయమ్, స్వ-వచః, విఘాతమ్, కథమ్, చికీర్షతి ? = అట్లాంటి ఈయనే ,

తనమాటను తానే తప్పటం అనేపని చేయటానికి పూనుకొంటాడా?

యది, అయమ్, తత్, ఆచరేత్, లోకః, వినశ్యతి, హి ! = ఈయనే గనుక ఆ పని చేస్తే,

లోకం నాశనమై పోదూ !

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ .*

అథవా సజ్జన రక్షణం చ దుర్జన భంజనం చ అస్య నైజమి
త్యస్మాత్, దుర్జనాగ్రగణ్యస్య దుర్యోధనస్యావలంబనేన మామపి
దుర్జనం నిర్ణీయ దణ్డనార్థ ముద్యుక్త ఇత్యూహ్య మపి, నేదం
యుజ్యతే. సర్వ మిదం నటనం, యేన ఫల్గునస్య మమ విక్రమేణ
హీయమానస్య, గళితోత్సాహస్య, ఉత్సాహం సంధుక్షయితుమ్
భగవతః ప్రయత్నః. అలం శంకయా.

అథ,వా = లేదా,

సజ్జన- రక్షణం, చ, దుర్జన-భంజనం, చ, అస్య, నైజమ్, ఇతి, అస్మాత్ = మంచి వాళ్ళను కాపాడటం, చెడ్డవాళ్ళను శిక్షించడం, ఈయనకు స్వభావం గనుక,

దుర్జన-అగ్ర-గణ్యస్య,దుర్యోధనస్య-అవలంబనేన, మామ్, అపి, దుర్జనం, నిర్ణీయ = కడు చెడ్డవాడైన దుర్యోధనుణ్ణి అనుసరించి ఉన్నందుకు నన్ను కూడ చెడ్డవాడిగానే ఎంచి, దణ్డన-అర్థమ్, ఉద్యుక్తః, ఇతి, ఊహ్యమ్, అపి = దండించటానికి ప్రయత్నించాడని ఊహించ వచ్చు గానీ,

ఇదమ్, న, యుజ్యతే = ఈ ఊహ సరిపడదు.

ఇదం, సర్వమ్, నటనం. యేన, = ఇదంతా నటన. దీని ద్వారా,

మమ, విక్రమేణ, హీయమానస్య, గళిత-ఉత్సాహస్య, ఫల్గునస్య = నా శౌర్యానికి తట్టుకోలేక కింది చేయౌతూ, ఉత్సాహం కోల్పోతున్న అర్జునుడికి

ఉత్సాహం, సంధుక్షయితుమ్,భగవతః ప్రయత్నః = ఉత్సాహం రగిలించడానికి స్వామి ప్రయత్నం.

అలం, శంకయా = సందేహమే లేదు.

స్వయం దౌత్యం కుర్వన్ కురుసదసి సంధిత్సుమనసా,
యదా ప్రీత్యాऽऽయాతః , కురుపతికుచేష్టాతి కుపితః,
యయౌ తూష్ణీమావిష్కృతభయద విశ్వాకృతిరసౌ,
తదైవ జ్ఞాతం నః , సమరవిముఖః కేశవ ఇతి. 25

సంధిత్సు-మనసా, స్వయమ్, దౌత్యమ్, కుర్వన్ కురు-సదసి, ప్రీత్యా, ఆయాతః = సంధి చేసే ఉద్దేశంతో, తానే రాయబారం చేస్తూ, కురుసభకు ప్రేమగా వచ్చి,

కురు-పతి-కు-చేష్టా-అతి-కుపితః = దుర్యోధనుడి తప్పుడు పనికి ఎంతో కోపం వచ్చి,

ఆవిష్కృత-భయద-విశ్వ-ఆకృతిః, అసౌ= భయంకరమైన విశ్వరూపాన్ని చూపించిన ఈయన,

యదా,తూష్ణీమ్, యయౌ,తదా, ఏవ = ఎప్పుడైతే ఊరకనే వెళ్ళాడో,అప్పుడే,

కేశవః, సమర-విముఖః, ఇతి, నః, జ్ఞాతమ్ = కృష్ణుడు యుద్ధానికి విముఖుడు అని మాకు తెలిసిపోయింది.

*(సంధి కుదర్చటానికి కౌరవుల దగ్గరకు రాయబారిగా వెళ్ళిన కృష్ణుణ్ణి దుర్యోధనుడు బంధించబోతే, కృష్ణుడు తన విశ్వరూపం చూపి వాళ్ళను బెదరగొట్టాడు.)*

*ఛందస్సు : శిఖరిణి. లక్షణం: య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

యద్యస్యాస్మద్దణ్డనోద్యోగో రోచతే చేత్, విశ్వరూపప్రదర్శనాంతేనైవ భవితవ్యం పాణ్డవధార్తరాష్ట్రవైరేణ. **(ఆకర్ణ్య)** భగవా నిదానీం కుప్య న్నివ మేఘగంభీరభాషణైః కై రప్యర్జున మనుగృహ్ణాతి.

**అస్య, అస్మత్-దణ్డన-ఉద్యోగః, రోచతే, యది,చేత్ = ఈయనకు మమ్మల్ని దండించే ప్రయత్నమే చెయ్యాలని ఉంటే గనక ,**

**పాణ్డవ-ధార్తరాష్ట్ర-వైరేణ, విశ్వ-రూప-ప్రదర్శన-అంతేన, ఏవ, భవితవ్యమ్= విశ్వరూపం చూపించటంతోనే పాండవకౌరవుల వైరం కూడ ముగిసి ఉండేది.**

**( ఆకర్ణ్య = విని )**

**ఇదానీమ్, భగవాన్, కుప్యన్, ఇవ = ఇప్పుడు స్వామి, కోపిస్తున్నట్లుగా,**

**కైః, అపి, మేఘ-గంభీర-భాషణైః, అర్జునమ్, అనుగృహ్ణాతి = ఏవో ఉరుముల్లాంటి గంభీరమైన మాటలతో, అర్జునుణ్ణి దయజూస్తున్నాడు.**

**కృష్ణః** సవ్యసాచిన్! న మే విశ్వాస స్తవ వచాంసి సార్థకానీతి. ముహుర్ముహుస్త్వాం ప్రచోద్య ప్రచోద్యాపి, సర్వథా నిష్ఫలో భూత్వైవ చక్రధార్యభవమ్. యదా త్వావయో ర్లేశోపి భేదో నాస్తి, తదా ఽన్యోన్యజయాపజయ సంక్రమణే కిమాశ్చర్య మాక్షేపణం వా? తత్త్వత్ప్రత్యహమేవ విక్రమ్య,

**సవ్యసాచిన్! తవ, వచాంసి, స-అర్థకాని, ఇతి, మే, విశ్వాసః, న. = అర్జునా! నీ మాటలు నిజమైనవని నాకు నమ్మకం లేదు.**

*(ధనుస్సును కుడి, ఎడమ చేతుల్లో దేనితో పట్టుకొని ఐనా సమానమైన నైపుణ్యంతో బాణాలు వేయగలడు గాబట్టి సవ్యసాచి అని అర్జునుడికి పేరు. అర్జునుడికి*

తెలుగువాళ్ళు పెట్టిన 'కవ్వడి' అనే పేరుకు కూడ దాదాపు అదే అర్థం.)
ముహుః, ముహుః, త్వామ్, ప్రచోద్య, ప్రచోద్య, అపి= మాటిమాటికీ నిన్ను ప్రోత్సహించీ, ప్రోత్సహించీ కూడ,
సర్వధా, నిష్ఫలః, భూత్వా, ఏవ, చక్రదారీ, అభవమ్ = అన్ని రకాల వ్యర్థమయ్యే నేను చక్రం పట్టాను.
ఆవయోః, తు, లేశః, అపి, భేదః, నాస్తి, యదా, తదా = మనిద్దరికీ ఏ మాత్రం భేదమే లేనప్పుడు,
అన్య-అన్య-జయ-అపజయ-సంక్రమణే, ఆశ్చర్యమ్, ఆక్షేపణమ్, వా కిం? = ఒకళ్ళ గెలుపోటములు ఇంకొకళ్ళకు రావడంలో ఆశ్చర్యంగానీ అభ్యంతరంగానీ ఏముంటుంది!
తత్, త్వత్-ప్రతి, అహం, ఏవ, విజృంభ్య = కాబట్టి, నీకు మారుగా, నేనే విజృంభించి, )

**వీరమ్మన్యమముం సఖే! ప్రథమతో హంతాస్మి భీష్మం, తతో**
**ద్రోణం, తత్తనయం తతో , నృపసఖం తస్మాత్పరం సూతజం,**
**యుష్మత్క్లేశకరం తతః కురువిభుం సభ్రాతృకం సానుగమ్,**
**చక్రేణాపగతారిచక్రధరణీచక్రం ప్రదాస్యామి వః** 26

సఖే! వీరమ్మన్యమ్, అముమ్, భీష్మమ్, ప్రథమతః, హంతాస్మి = మిత్రమా! తనను తాను పెద్ద వీరుణ్ణని అనుకొంటున్న ఈ భీష్ముణ్ణి ముందు చంపుతా.
తతః, ద్రోణమ్, తతః, తత్-తనయమ్, = తర్వాత ద్రోణుణ్ణి, తర్వాత అశ్వత్థామను,
తస్మాత్, పరమ్, నృప-సఖమ్, సూతజమ్ = ఆ తర్వాత దుర్యోధనుడి మిత్రుడు కర్ణుణ్ణి,
తతః, యుష్మత్-క్లేశ-కరమ్, కురు-విభుమ్, స-భ్రాతృకమ్, స-అనుగమ్ = తర్వాత, మీకు కష్టాలు తెచ్చిపెట్టిన దుర్యోధనుణ్ణి వాడి తమ్ముళ్ళు అనుచరులతోసహా చంపేస్తా.
చక్రేణ, అప-గత-అరి-చక్ర-ధరణీ-చక్రమ్, వః, ప్రదాస్యామి. = నా చక్రంతో, శత్రుసమూహాన్ని నిర్మూలించి, ఈ భూచక్రమంతా మీకిస్తా.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**అర్జునః** మురారే ! ఏతేషాం కార్యాణాం నైకమపి తవ దుష్కరం. ఇతరేషాం త్వేతదుత్తరకుమారవికత్థనమివ భవతి, తవ పునః, స్వభావోక్తే రపి హీయతే. తత్తథాస్తాం. తవ జయో మమ జయశ్చ భవిష్యతీతి త్వయా యదుక్తం తదతివ్యాప్తిదోషగ్రస్తం. యతః -

మురారే!, ఏతేషామ్, కార్యాణామ్, ఏకమ్, అపి, తవ, దుష్కరమ్, న = మురారీ! ఈ పనుల్లో ఒక్కటి కూడ నీ వల్ల కానిది లేదు.

ఇతరేషామ్, తు. ఏతత్, ఉత్తర-కుమార-వికత్థనమ్, భవతి. = ఇంకొకళ్ళకైతే ఇదంతా ఉత్తరుడి కోతల కింద లెక్క పడుతుంది గాని,

తవ, పునః, స్వభావోక్తేః, అపి, హీయతే=మరి నీకు, స్వభావోక్తి కంటె కూడ తక్కువే ఔతుంది.

*(కౌరవులు విరాటనగరంలో ఉత్తరపు గోవులను పట్టుకొన్నప్పుడు నగరంలో విరాటుడి కొడుకు ఉత్తరుడు ఒక్కడే ఉన్నాడు. అతను, కౌరవులను చిత్తు చేస్తానని బీరాలు పలికి, వాళ్ళనూ వాళ్ళ సైన్యాన్నీ చూడగానే పారిపోయాడు. ఇప్పటికీ ఎవడన్నా ఎచ్చులు మాట్లాడుతూ కోతలు కోస్తూ ఉంటే, 'ఉత్తరకుమారుడి ప్రగల్భాలు' అంటూ ఉంటాం.)*

తత్, తథా, ఆస్తామ్ = అది అట్లా ఉండనీ.

తవ, జయః, మమ, జయః, చ, భవిష్యతి, ఇతి, త్వయా, యత్, ఉక్తమ్ = నీ గెలుపు నా గెలుపు కూడా ఔతుంది అని నీవన్నావే,

తత్,అతి-వ్యాప్తి-దోష-గ్రస్తమ్.యతః =అది అతివ్యాప్తిదోషానికి గురౌతుంది. ఎందుకంటే,

*(అతివ్యాప్తి అంటే, చెప్పిన లక్షణం, దానికి ఉద్దేశించని వాటికి కూడ సంక్రమించటం. ఇక్కడ కృష్ణుడి విషయంలో అర్జునుడి గురించి చెప్పిన మాట దుర్యోధనుడికి కూడ వర్తిస్తుంది గదా అని అర్జునుడి ఆక్షేపణ. ఇది తరువాత వాక్యాలలో స్పష్టమౌతుంది. )*

**త్వమాత్మా సర్వ భూతానాం,**

**జయ స్తే యది చే న్మమ,**

**భవే ద్దుర్యోధనస్యాపి,**

**తవ భూతే ష్వభేదతః** 27

అయం త్వదుక్తగీతార్థ ఏవ.

త్వమ్, సర్వ-భూతానామ్, ఆత్మా = నువ్వు అన్ని జీవులకూ ఆత్మవు .

భూతేషు, తవ, అభేదతః = జీవుల పట్ల నీ సాధారణత్వాన్ని బట్టి చూస్తే,

తే, జయః, యది,మమ, చేత్, దుర్యోధనస్య, అపి, భవేత్ = నీ గెలుపు గనక నా గెలుపయ్యేటట్లైతే, దుర్యోధనుడి గెలుపు గూడ ఔతుంది !

*చందస్సు : అనుష్టుప్పు.*

అయమ్, త్వత్-ఉక్త-గీతా-అర్థః, ఏవ = ఇది నీవు చెప్పిన గీతల అర్థమే.

**కృష్ణః** **(విహస్య)** అర్జున! న తావత్సులభగ్రాహ్యాః ఖలు గీతార్థాః . కేవల ముత్కృష్టా మత్స్వరూపా, న కదాచిదపి ఖలాః . దుర్యోధనో నికృష్టో యో మమ మహతాంతరేణ గణ్యః. అయంతు విషయాంతరః. సాంప్రతం,

( విహస్య = గట్టిగా నవ్వి )

అర్జున! గీతా-అర్థాః, తావత్-సులభ-గ్రాహ్యాః, న, ఖలు! = అర్జునా! గీతకు అర్థం అంత సులభంగా పట్టుబడేది గాదు సుమా!

ఉత్కృష్టాః, ఏవ, మత్-స్వరూపాః, ఖలాః, కదాచిత్, అపి, న = ఉత్తమోత్తమమైనవి మాత్రమే నా స్వరూపం. దుష్టులు మాత్రం ఎప్పుడూ కారు.

దుర్యోధనః, నికృష్టః, యః, మయా, మహతా, అంతరేణ, గణ్యః = దుర్యోధనుడు అధముడు గాబట్టి నాకు అతనికీ ఎంతో అంతరం ఉంటుంది.

అయం, తు, విషయ-అంతరః . సాంప్రతమ్, = ఇదంతా వేరే విషయం. ఇక ఇప్పుడు,

భవాన్ విద్ధో విద్ధాస్తవరథహయాః కింపునరహం!
నితాంతం విద్ధో ఽ_మూన్ మమ వపుషి పశ్యాస్య విశిఖాన్,
యథా దావ శ్శుష్కం దహతి విపినం , శంతనుసుత-
స్తథా యుష్మత్సేనాం దహతి , న నివార్యో ఽ_యమితరైః . 28

భవాన్, విద్ధః, తవ, రథ-హయాః, విద్ధాః = నువ్వు దెబ్బతిని నొచ్చి ఉన్నావు, నీ రథం గుర్రాలు నొచ్చి ఉన్నాయి.

అహం, కిం, పునః, నితాంతమ్, విద్ధః, = నా సంగతి చెప్పేదేముంది, తెగ నొచ్చి ఉన్నా.

మమ, వపుషి, అస్య, విశిఖాన్, అమూన్, పశ్య! = నా ఒంట్లో దిగిన భీష్ముడి బాణాలు, ఇవిగో, చూడు!

దావః, శుష్కమ్, విపినమ్, యథా,దహతి = కార్చిచ్చు ఎండు అడవిని కాల్చినట్లు,

శంతను-సుతః,యుష్మత్-సేనామ్,తథా,దహతి=భీష్ముడు మీ సేనను మాడిచి వేస్తున్నాడు.

అయమ్, ఇతరైః, నివార్యః, న = ఇతను ఇంకెవ్వరి వల్లా ఆగడు.

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం: య మ న స భ ల గ . 6 తర్వాత యతి.)*

వీరాలాపాస్త్వదీయా స్త్వదనుచర మహావీరసంఘస్య చాస్య
ప్రాప్తే సంగ్రామకాలే శ్రుతిపుటమధురా నిష్ఫలా ఏవ భాంతి,
యుష్మాకం దుర్బలానా మభవదరిరణో దుర్భరో భీతిభాజాం,
నిర్మర్యాదం ధరేయం వ్రజతి కురుపతిం మయ్యయోద్ధర్యమిత్రాన్ 29
అతః,

త్వదీయాః, అస్య,త్వత్-అనుచర-మహా-వీర-సంఘస్య, చ, వీర-ఆలాపాః, = నీవి, నీ వెంబడి ఉన్న ఈ మహావీరుల బీరాలూ అన్నీ,

సంగ్రామ-కాలే, ప్రాప్తే, శ్రుతి-పుట-మధురాః, నిష్ఫలాః, ఏవ, భాంతి = యుద్ధం దగ్గరకు వచ్చేటప్పటికి, చెవికింపుగా మాత్రం ఉంటున్నయ్, కాని, ఫలితం మాత్రం లేదు.

దుః-బలానామ్, భీతి-భాజామ్, యుష్మాకమ్, అరి-రణః, దుః-భరః, అభూత్ = బల హీనులై బెదిరిపోయిన మీకు, శత్రువుల యుద్ధం దుర్భరమైంది.

మయి, అమిత్రాన్, అ-యోద్ధరి = నేను శత్రువులతో పోరాడకుండ ఉంటే,

ఇయమ్, ధరా, నిః=మర్యాదమ్, కురు-పతిమ్, వ్రజతి = ఈ భూమి, దుష్టుడైన దుర్యోధనుడి పాలౌతుంది.

*ఛందస్సు : స్రగ్ధర . లక్షణం: మ ర భ న య య య . 7 తర్వాత, 7 తర్వాత యతి.*

అతః = అందుకని,

**మా రుంధి, హన్మ్యముం భీష్మమ్,**
**జయో రాజ్యం చ వో భవేత్;**
**ద్రష్టుం నేహే జితాన్ యుష్మాన్,**
**రాజానం చ సుయోధనమ్** 30

మా రుంధి = (నన్ను) అడ్డగించకు.

అముమ్, భీష్మమ్, హన్మి = ఈ భీష్ముడిని చంపుతా.

వః జయః, భవేత్ , రాజ్యం, చ, భవేత్ = మీకు జయమూ కలగాలి, రాజ్యమూ రావాలి.

యుష్మాన్, జితాన్, ద్రష్టుమ్, న ఈహే =మిమ్ములని పరాజితులనుగా చూడటాన్ని నేను కోరను,

సుయోధనమ్, రాజానమ్, ద్రష్టుమ్, చ, న, ఈహే = దుర్యోధనుడిని రాజుగానూ చూడగోరను.

ఛందస్సు : అనుష్టుప్పు .

**అర్జునః** దేవ! అంతర్లజ్జమానం మాం పునరేవం విద్రై ర్వాష్పణై
శ్శల్యయితుం సర్వజ్ఞస్య తవ న యుక్తమ్. కృపయా మాం
క్షంతవ్యీకృత్య యది పునరపి రథమారోహసే చేత్,
**భీష్మాభీలప్రతాపప్రశమనపటవ శ్చండగాణ్డీవ ముక్తాః,**

నిశ్శేషం ఛాదయంతో ఘటజ మిహ సతాంధన్వినాం దేశికంచ,
గాంధారేయానరిఘ్నాన్, కృపమపిరిపుసంత్రాసనం ద్రావయంతో,
బాణాః కుర్వంత్వపూర్వం మమ సమితి భవన్నేత్రయుగ్మస్యపర్వ. 31
(పాదయోః పతతి)

దేవ! అంతః, లజ్జమానమ్,మామ్=స్వామీ! నాలో నేనే సిగ్గుపడుతూ ఉన్న నన్ను, పునః, ఏవం-విధైః, భాషణైః, శల్యయితుమ్, సర్వ జ్ఞ స్య తవ, న, యుక్తమ్ = ఇంకా ఇట్లాంటి మాటలతో బాధపెట్టటం సర్వజ్ఞుడివైన నీకు తగదు.

కృపయా, మామ్, క్షంతవ్యీకృత్య, పునః, యది,అపి, రథమ్, ఆరోహసే, చేత్= దయతో నన్ను క్షమించి, మళ్ళీ గనుక రథం ఎక్కావంటే,

భీష్మ-ఆభీల-ప్రతాప-ప్రశమన-పటవః = భీష్ముడి భయంకర ప్రతాపాన్ని అణగగొట్ట జాలినవీ,

ఇహ, సతామ్, ధన్వినామ్, దేశికమ్, ఘటజమ్, అపి = ఇక్కడ ఉన్న విలుకాండ్ర కందరకూ గురువైన ద్రోణుణ్ణి కూడ

నిశ్శేషమ్, ఛాదయంతః = నిశ్శేషుణ్ణి చేస్తూ కప్పివేసేవీ,

రిపు-సంత్రాసకమ్,కృపుమ్,అపి,అరిఘ్నాన్,గాంధారేయాన్,ద్రావయంతః=శత్రువులను బెదరగొట్టే కృపాచార్యుణ్ణి, శత్రుసంహారకులైన కౌరవులను తరిమికొట్టేవీ,

చండ-గాండీవ-ముక్తాః, మమ, బాణాః = భయంకరమైన గాండీవం నుండి వెలువడ్డవి, ఐన నా బాణాలు,

సమితి, భవత్-నేత్ర-యుగ్మస్య, అపూర్వమ్, పర్వ, కుర్వంతు = యుద్ధంలో నీ కళ్ళకు ఇంతకుముందు చూడనట్టి వేడుకను కలిగిస్తాయి.

*ఛందస్సు : స్రగ్ధర . లక్షణం: మ ర భ న య య య . 7, 7, 7 ల తర్వాత యతులు*

( పాదయోః, పతతి = కాళ్ళమీద పడతాడు. )

కృష్ణః : **(ఆత్మగతమ్)** కీదృశేనాపి వీరేణ, అర్జునేన, భీష్మో యావ చ్చాపహస్త స్తావదజయ్య ఏవ. కో వాత్రోపాయః! **(విచింత్య)** సంగరారంభ కాలే,ఉపాయశాలినా అజాతశత్రుణా ప్రార్థితోయం పితామహః, స్వవధోపాయబోధనార్థం పునరాగమనావకాశం దత్తవాన్. తస్మాత్, ఏవ మనితరనివారణీయవిక్రమస్యాస్య విజృంభణే కతిపయదినాని ప్రవృత్తే, తదను ధర్మజోऽస్య సకాశం గత్వా, పూజయిత్వా,

( ఆత్మగతమ్ = తనలో తాను )

అర్జునేన, కీదృశేన, వీరేణ, అపి= అర్జునుడు ఎంతగొప్ప వీరుడైనా అతనికి,

భీష్మః, చాప-హస్తః, యావత్, తావత్, అజయ్యః, ఏవ = భీష్ముడు, తన చేతిలో విల్లున్నంత కాలం, అజేయుడే.

అత్ర, ఉపాయః, కః, వా? = దీనికి ఉపాయం ఏంటబ్బా!

( విచింత్య = ఆలోచించుకొని )

సంగర-ఆరంభ-కాలే, ఉపాయ-శాలినా, అజాతశత్రుణా, ప్రార్థితః, అయం, పితామహః, = యుద్ధం మొదలయ్యేటప్పుడు, ఉపాయశాలి ధర్మరాజు కోరగా, ఈ తాతగారు,

స్వ-వధ-బోధన-అర్థమ్, పునః-ఆగమన-అవకాశమ్, దత్తవాన్ = తనను చంపే మార్గం తెలుసుకోవటానికి మళ్ళీ వచ్చేఅవకాశాన్ని ఇచ్చాడు.

తస్మాత్, న-ఇతర-నివారణీయ-విక్రమస్య, అస్య, విజృంభణే, కతిపయ-దినాని, ఏవం, ప్రవృత్తే = కనుక, ఇతరులు ఆపలేని విక్రమంతో ఇతని విజృంభణం కొన్నాళ్ళపాటు ఇట్లా సాగితే,

తత్-అను, ధర్మజః, అస్య, సకాశమ్, గత్వా, పూజయిత్వా = ఆ తర్వాత, ధర్మరాజు ఈయన దగ్గరికి వెళ్ళి, మర్యాద చూపించి,

**'అజేతవ్యో, యోద్ధా త్వమసి భువి కేనాపి రిపుణా,**

త్వయి కుద్ధే యుద్ధే ధృతధనుషి కస్స్థాస్యతి పురః
త్రినేత్రాత్సాక్షాద్వా, లయసమయకాలాత్స్వయమృతే?
భవానస్మాన్ పౌత్రా నవతు భవతః పౌత్రదయితః ' 32

త్వమ్, భువి, కేన, రిపుణా,అపి, అజేతవ్యః, యోద్ధా, అసి = నువ్వు, ఈ లోకంలో ఏ శత్రువు చేతగూడ ఓడించరాని వీరుడివి.

త్వయి, క్రుద్ధే, ధృత-ధనుషి = నువ్వు కోపంతో విల్లుపట్టి నిలిస్తే,

సాక్షాత్, త్రినేత్రాత్, వా, స్వయమ్, లయ-సమయ-కాలాత్, ఋతే = సాక్షాత్తూ ఫాలాక్షుడో, స్వయంగా ప్రళయకాల యముడో తప్ప,

కః, యుద్ధే, పురః,స్థాస్యతి ? = ఎవడు యుద్ధంలో ఎదుట నిలబడతాడు?

పౌత్ర-దయితః, భవాన్, భవతః, పౌత్రాన్, అస్మాన్, అవతు = మనుమళ్ళంటే వాత్సల్యమున్న నీవు, నీ మనుమళ్ళ మైన మమ్మల్ని కాపాడాలి.

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం: య మ న స భ ల గ . 6 తర్వాత యతి .*

త్వద్భీతా నస్వపంత్యేవ ,
సుప్తా అపి కథంకథం,
స్వప్నే త్వామేవ పశ్యంతో
భీతోద్బుద్ధా భటా మమ. 33

త్వత్-భీతాః, మమ. భటాః, న,స్వపంతి, ఏవ. = నీవంటే అడలిపోయి ఉన్న నా సైనికులు నిద్రే పోవటం లేదు.

కథమ్, కథమ్, సుప్తాః, అపి = ఒకవేళ, ఎలాగో ఒకలాగ, నిద్రపోయినా కూడ,

స్వప్నే, త్వామ్, ఏవ, పశ్యంతః, భీత-ఉద్బుద్ధాః = కలలో నిన్నే చూసి, ఉలికిపడి లేచి కూర్చుంటున్నారు.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

యుష్మచ్ఛౌర్య మియద్ఘోరం

**యద్యజ్ఞాస్య మహం పురా,**

**నైవాహం యుద్ధసన్నాహా,**

**నకరిష్యం పితామహా!** 34

యుష్మత్-శౌర్యమ్, ఇయత్-ఘోరమ్, అహం, యది, పురా, అజ్ఞాస్యమ్ = నీ పరాక్రమం ఇంత భయంకరమని నాకు గనుక ముందే తెలిసి ఉన్నట్లైతే, పితామహా!,యుద్ధ-సన్నాహమ్, న, అకరిష్యమ్, ఏవ = తాతా! నేను యుద్ధానికి సన్నాహం చేసి ఉండే వాడినే కాను.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**** పురా విరాటస్య పురేకిరీటినో**

**లఘోర్జయా ద్గోగ్రహణే విమోహితాః,**

**తమేవ విశ్వస్య జయార్జనే ఒ_ర్జునం,**

**త్వయార్దితా దీనదశాం గతా వయం.'** 35

** పురా, విరాటస్య, పురే, గో-గ్రహణే = మునుపు విరాటనగరంలో గోగ్రహణం నాడు కిరీటినః, లఘోః, జయాత్,విమోహితాః=అర్జునుడి కొద్దిపాటి విజయంవల్ల భ్రాంతి పడి, *(విరాటనగరంలో ఉత్తరగోగ్రహణమప్పుడు అర్జునుడొక్కడే కౌరవులనందరినీ గెలిచాడు.)*

వయమ్, జయ-ఆర్జనే, తమ్, అర్జునమ్, ఏవ, విశ్వస్య = మేము, గెలుపు సాధించటానికి ఆ అర్జునుణ్ణే నమ్ముకొని,

త్వయా, జితాః, దీన-దశామ్, గతాః = నీ చేత ఓడిపోయి, దీనదశకు వచ్చాం.

*ఛందస్సు : వంశస్థం . లక్షణం : జ త జ ర )*

**(** దీనికి మూలం లేదు. ఎక్కడిదో ఎలా వచ్చి పడ్డదో గుర్తు లేదు.)**

ఏవంవిధై రాలాపైః ప్రార్థయిష్యతి చేత్, సోపి పాత్రాయ నిజ వధోపాయం వక్ష్యతి. తస్మాదధునా,మదేతత్సర్వసంరంభం,

పాణ్డవచమూపతీనాం శౌర్యోద్రేకదోహదప్రాయ ఇతి సమర్థ్య,
యథా పూర్వం వర్తే. యద్యవసరోచితమితి పశ్యామి, పునర
ప్యేకదా, ఏవమేవైతేషా ముత్సాహవర్ధనో భవిష్యామి. **(అర్జున
ముత్థాప్య)** ఫల్గున! మా ఖిద్యస్వ.

ఏవమ్-విధైః, ఆలాపైః, ప్రార్థయిష్యతి, చేత్ = ఈ రకంగా మాట్లాడి, అర్థిస్తే గనక, సః,
అపి, పౌత్రాయ, నిజ-వధ-ఉపాయమ్, వక్ష్యతి = ఆయన తన మనుమడికి తనను
చంపే ఉపాయం చెపుతాడు.

తస్మాత్, అధునా, మత్-ఏతత్-సర్వ-సంరంభమ్= కాబట్టి, ఇప్పుడు నా ఈ సంరంభం
అంతా,

పాణ్డవ-చమూ-పతీనామ్, శౌర్య-ఉద్రేక-దోహద-ప్రాయః, ఇతి, సమర్థ్య = పాండవ
సేనాపతులకు శౌర్యమూ, ఉత్సాహమూ, పెంచటానికి ప్రోద్బలంగా సమర్థించుకొని,
యథా-పూర్వమ్, వర్తే = మునుపటిలాగే ఉంటా.

అవసర-ఉచితమ్, ఇతి, పశ్యామి, యది, పునః, అపి, ఏకదా = సమయానికి తగినట్లు
అనిపిస్తే గనక, మరొక్కసారి,

ఏవమ్, ఏవ, ఏతేషామ్, ఉత్సాహ-వర్ధనః, భవిష్యామి = ఇలానే వీళ్ళకు ఉత్సాహం
పెంచటానికి చూస్తా.

*(మళ్ళీ తొమ్మిదవనాడు ఇలానే చేసాడు కృష్ణుడు.)*

( అర్జునమ్, ఉత్థాప్య, ప్రకాశమ్ = అర్జునుణ్ణి, లేవనెత్తి, ప్రకాశంగా )

ఫల్గున! ఖిద్యస్వ, మా = అర్జునా! బాధ పడకు.

త్వాం వేద్మ్యహం; వదసి య, ద్యుధి తత్ కరోషి;
స్తోతుం సహస్రవదనైశ్చ న శక్యతే త్వామ్.
శక్తా స్తథా త్వదనుగా శ్చ ; రథం వ్రజాథ,
సేనా శ్చ యోజయతి సాత్యకి రేష గత్వా 36

సాత్యకే! గచ్ఛ!

**(ఇతి చక్రం త్యజతి. సాత్యకిర్నిష్క్రాంతః. ఉభౌ రథారోహణం నాటయతః)**

త్వామ్, అహమ్, వేద్మి = నిన్ను నేనెరుగుదును.

యత్, వదసి, తత్,యుధి, కరోషి = ఏది అంటావో దాన్ని యుద్ధంలో చేస్తావు.

*ఊరక మాటలు అనటం కాదు, అన్నంత పని చేసి చూపిస్తావు, నీ సంగతి నాకు తెలుసు, అని భావం.*

త్వామ్, స్తోతుమ్, సహస్ర-వదనైః, చ, న, శక్యతే = నిన్ను పొగడాలంటే వెయ్యి నోళ్ళకైనా వల్లగాదు.

త్వత్-అనుగాః, చ, తథా, శక్తాః = నీ వెంట ఉన్నవాళ్ళు కూడ, అలానే సమర్థులు.

అథ, రథం, వ్రజ = ఇక రథం దగ్గరకు పద.

ఏషః, సాత్యకిః, చ, గత్వా, సేనాః, యోజయతి = ఈ సాత్యకిగూడ వెళ్ళి, సేనలను సరిగా కూర్చుతాడు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

సాత్యకే!, గచ్ఛ = సాత్యకీ వెళ్ళు.

(ఇతి, చక్రమ్, త్యజతి. సాత్యకిః, నిష్క్రాంతః, ఉభౌ రథ-ఆరోహణమ్, నాటయతః =అని చక్రం వదిలేస్తాడు. సాత్యకి వెళ్ళిపోతాడు. ఇద్దరూ రథం ఎక్కినట్లు నటిస్తారు.)

భీష్మః అయం శాంతో భగవాన్. (పరితో వీక్ష్య)

భీష్మో హతో హత ఇతి ధ్వనిభి ర్ద్రుతా నః
సేనా; ఽధునా సవిజయే స్వరథం గతే ఽస్మిన్,
స్వాస్థ్యేన పూర్వపరిముక్త నిజాయుధాని
గృహ్ణాతి, వీరనినదైర్భరితం చ రోదః. 37

అయమ్, భగవాన్, శాంతః = ఇడుగో స్వామి శాంతించాడు.

(పరితః, వీక్ష్య = చుట్టూ చూసి)

భీష్మః, హతః, హతః,ఇతి, ధ్వనిభిః, ద్రుతా, నః, సేనా, = 'భీష్ముడు చచ్చాడు, చచ్చాడు' అనే అరుపులతో పారిపోయిన మా సైన్యం,

అధునా, అస్మిన్, స-విజయే, స్వ-రథమ్, గతే = ఇప్పుడు, ఈయన అర్జునుడితో కలిసి తన రథం మీదికి పోగా,

స్వాస్థ్యేన, పూర్వ-పరిముక్త-నిజ-ఆయుధాని, గృహ్ణాతి = స్తిమితపడి, ఇంతకుముందు జారవిడుచు కొన్న తన ఆయుధాలను మళ్ళీ అందుకొంటున్నది.

వీర-నినదైః, రోదః, భరితం, చ = వీరుల అరుపులతో అంతరాళం నిండిపోయింది.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

(సహర్షమ్)

అద్య జ్ఞాతం సమక్షం సకలనృపతిభి శ్చణ్డదోర్విక్రమాఢ్యై-

ర్గాంగేయోఽయం న జయ్యః కృతకనరజనే శ్చక్రిణోఽన్యైర్యుధీతి,

శ్లాఘ్యో ఽహం, జన్మ ధన్యం మమ,భరతకులం పూత; మేతావతాపి,

క్షుద్రోఽయం ధార్తరాష్ట్రః సమరపరమనా ఏవ, కింప్రాప్తుకామః! 38

తత్రాపి, విజ్ఞాతపాణ్డవకృష్ణస్స్నేహోపి మూర్ఖో ఽభవత్ ఖలు!

(స-హర్షమ్ = సంతోషంతో )

అయమ్, గాంగేయః, యుధి = ఈ భీష్ముడు యుద్ధంలో,

కృతక-నర-జనేః, చక్రిణః, అన్యైః, న, జయ్యః, ఇతి, = మాయామానవుడైన చక్రికి తప్ప ఇతరులకు గెలవరానివాడని,

అద్య, చండ-దోః-విక్రమ-ఆఢ్యైః, సకల-నృ-పతిభిః, సమక్షమ్, జ్ఞాతమ్.= ఈ వేళ మహాప్రతాపవంతులైన రాజులందరూ ప్రత్యక్షంగా చూసి తెలుసుకొన్నారు.

అహమ్, శ్లాఘ్యః, మమ, జన్మ, ధన్యమ్ = నేను మెచ్చదగ్గవాణ్ణయ్యాను, నా జన్మ ధన్యమైంది,

భరత-కులమ్-పూతమ్ = మా భరత వంశమే పావనమైంది.

ఏతావతా, అపి, క్షుద్రః, అయమ్, ధార్తరాష్ట్రః, సమర-పర-మనాః, ఏవ. = ఇంత జరిగినా, ఇంకా, ఈ నీచ దుర్యోధనుడు యుద్ధాసక్తుడేనే!

కిమ్, ప్రాప్తుకామః ? (ప్రాప్తుమిచ్ఛన్) = ఏం సాధిద్దామని !

*ఛందస్సు: స్రగ్ధర . లక్షణం: మ ర భ న య య య . 7, 7, 7 తర్వాత యతులు .*

తత్ర, అపి, విజ్ఞాత-పాణ్డవ-కృష్ణ-స్నేహః, అపి, మూర్ఖః, అభవత్, ఖలు! = అందులోనూ, పాండవులకూ కృష్ణుడికీ ఉండే స్నేహం తెలిసి కూడ మూర్ఖుడైపోయాడు.

మామేవ నాన్యమపి య స్సమరే உ నివార్య-
స్తేషాం భవిష్యతి స తం స్వయమేవ హంతా,
తస్మిన్ స్థితే రిపుబలే మహితే, కథం కో
జేతా? కురూన్ క ఇవ పాతి? కిమస్య ధైర్యమ్? 39

మామ్,ఏవ,న. అన్యమ్,అపి, తేషామ్, సమరే, యః, అనివార్యః,భవతి,తమ్= నన్ను మాత్రమే కాదు, ఇంకొకణ్ణైనా, పాండవులకు యుద్ధంలో ఎవడు అసాధ్యుడైతే వాణ్ణి,

సః, స్వయమ్, ఏవ, హంతా = ఆయన తానే చంపేస్తాడు.

తస్మిన్, మహితే. రిపు-బలే, స్థితే = ఆ మహానుభావుడు శత్రుపక్షంలో ఉండగా,

కః, కథం, జేతా ? = ఎవడు గెలుస్తాడు? ఎట్లా గెలుస్తాడు?

కురూన్, కః, ఇవ, పాతి? = కౌరవులను ఎవడు కాపాడుతాడని?

అస్య, ధైర్యమ్, కిమ్ ? = ఏమిటి వీడి *(దుర్యోధనుడి)* ధైర్యం ?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

అహో! సుయోధనస్య బాలిశత్వం కృష్ణంప్రతి!
ధృతో హస్తేనైవామలకమివ గోవర్ధనగిరి-
ర్మునీనాం దేవానాం భవతి శరణం చాస్య చరణః
విరాడ్రూపం దృష్టం నిజసదసి సర్వైస్సహ జనై-

**స్తథాఽప్యేనం కృష్ణం హరిరితి న జానాతి కుమతిః** 40

అహో!, కృష్ణమ్, ప్రతి, సుయోధనస్య, బాలిశత్వమ్ ! = అయ్యో! కృష్ణుడి విషయంలో దుర్యోధనుడి అజ్ఞానం!

ఆమలకమ్, ఇవ, హస్తేన, ఏవ,గోవర్ధన-గిరిః. ధృతః = ఉసిరికాయను పట్టుకొన్నట్లు, కృష్ణుడు,ఒంటిచేత్తో, గోవర్ధనం కొండను ఎత్తిపట్టుకొన్నాడు.

*( కృష్ణుడి బాల్యంలో, ఇంద్రుడొకసారి కోపించి కృష్ణుడి గోకులంమీద రాళ్ళ వాన కురిపించాడు. దాని బారినుండి గోకులాన్ని కాపాడడానికి కృష్ణుడు గోవర్ధనం అనే పర్వతాన్ని ఎత్తి పట్టుకొని, దాని నీడన అందరినీ ఏడు అహోరాత్రాలు కాపాడాడు.)*

మునీనామ్, దేవానామ్, అస్య, చరణః, శరణమ్, భవతి, చ = మునులూ దేవతలూ ఇతని పాదాన్ని ఆశ్రయిస్తున్నారు.

నిజ-సదసి, సర్వైః, జనైః, సహ, విరాట్-రూపమ్, దృష్టమ్ = తనకొలువులో, అందరితోపాటు కలిసి, కృష్ణుడి విశ్వరూపాన్ని చూశాడు.

తథా, అపి, కుమతిః, ఏనమ్, హరిః, ఇతి, న, జానాతి = అట్లా ఐనప్పటికీ, ఈ దుర్బుద్ధి, ఈ కృష్ణుడిని, విష్ణువని తెలుసుకోవటం లేదు!

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

**(చింతయిత్వా)** కిమనేనాప్రస్తుతేన మమ? **(సింహనాదం కృత్వా, మౌర్వీం కర్షన్)** హే సేనాపతయః!

యావద్భీష్మో ధృతధనురహం పాలయన్నస్మి తావ-,
న్నో భేతవ్యం రిపుబలచయా ద్వా ర్జునాద్వా హరేర్వా,
నాగచ్ఛంతు శ్రుతిపథ మరిత్రస్తయుష్మత్కథాః మే,
యుధ్యధ్వం తాన్, సుదృఢ మభితో యోజయిత్వా బలాని. 41

( చింతయిత్వా = ఆలోచించుకొని )

అనేన, అప్రస్తుతేన, మమ, కిమ్ ? =ఈ అప్రస్తుతవిషయంతో నాకేం పని ?
( సింహనాదమ్, కృత్వా, మౌర్వీమ్, కర్షన్ = పెడబొబ్బ పెట్టి, నారి సారిస్తూ )
హే, సేనా-పతయః = ఓ సేనాపతులారా!

అహమ్, భీష్మః, ధృత-ధనుః, పాలయన్, యావత్,అస్మి, తావత్ = నేను, భీష్ముణ్ణి, విల్లుపట్టి మిమ్మల్ని కాపాడుతూ ఉన్నంతసేపు,
రిపు-బల-చయాత్, వా, అర్జునాత్, వా, హరేః, వా, నో, భేతవ్యమ్ = శత్రుసైన్యాలకు కానీ, అర్జునుడికి కానీ, కృష్ణుడికి కానీ, భయపడవలసిన పని లేదు.
అరి-త్రస్త-యుష్మత్-కథాః, మే, శృతి-పథమ్, న, ఆగచ్ఛంతు = శత్రువులకు మీరు జంకారన్న మాట నా చెవినోకగూడదు.
అభితః, బలాని, సుదృఢమ్,యోజయిత్వా, తాన్, యుధ్యధ్వమ్ = అన్నివైపులా సైన్యాన్ని దృఢంగా కూర్చుకొని, వాళ్ళతో పోరాడండి.
*ఛందస్సు : మందాక్రాంత. లక్షణం : మ భ న త త గ గ . 4, 6 తర్వాత యతులు.*

**కృష్ణః** **(హస్తేన నిర్దిశన్)** దృష్టం ఫల్గున! కథం బిభ్యతి భీష్మా దస్మాకం సైన్యాని?
**మౌర్వీ టంకారరావా దరిహృదయభిద స్సింహనాదాచ్చ భీతం**
**సైన్యం సర్వం త్వదీయం; విశిఖమపి స నారోపతే హంత! చాపే,**
**దూరోధం వృద్ధమేతం తవనిశితశరై ర్ద్రాక్ నిరుధ్య, ప్రభూతం**
**ధైర్యోత్సాహప్రమోదాన్ జనయ విజయ! విత్రస్తసేనాపతీనామ్.42**

( హస్తేన, నిర్దిశన్ = చేతితో చూపిస్తూ )
దృష్టమ్, ఫల్గున! అస్మాకమ్, సైన్యాని, భీష్మాత్, కథమ్, బిభ్యతి! = చూశావా, అర్జునా! మన సైన్యాలు భీష్ముడంటే ఎట్లా బెదరుతున్నాయో!

హంత! సః, చాపే, విశిఖమ్, అపి, న-ఆరోపతే = అరే! ఆయన ఇంకా ధనుస్సుమీద బాణమైనా తొడగలేదు!

మౌర్వీ-టంకార-రావాత్, రిపు-హృదయ-భిదః, సింహనాదాత్, చ = నారి టంకారానికీ, శత్రువుల గుండెలదరగొట్టే ఆ పొలికేకకే

త్వదీయమ్, సైన్యమ్, సర్వమ్, భీతమ్ = నీ సైన్యమంతా బెదిరిపోయింది.

విజయ! దుః-రోధమ్, ఏతమ్, వృద్ధమ్, తవ, నిశిత-శరైః, ద్రాక్, నిరుద్ధ్య= విజయా! ఆపటం వల్లగాని ఈ ముసలిని, నీ వాడి బాణాలతో అడ్డగించి,

విత్రస్త-సేనాపతీనామ్, ప్రభూతమ్, ధైర్య-ఉత్సాహ-ప్రమోదాన్, జనయ = ఎంతో భయపడి ఉన్న నీ సేనాపతులకు ధైర్యాన్నీ, ఉత్సాహాన్నీ, సంతోషాన్నీ కల్గించు.

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7, 7 ల తర్వాత యతులు.*

**వయసైవ స్థవిరోऽ యం**
**త్రిజగత్-క్షోభకర ఏవ సమరే తు .**
**విఫలీకురు రణకౌశల**
**మస్య మహోద్ధత రథప్రచారాన్శ్చ** 43

( అయమ్, వయసా, ఏవ, స్థవిరః = ఈయన వయసును బట్టి మాత్రమే ముసలి. సమరే, తు, త్రిజగత్-క్షోభ-కరః, ఏవ = యుద్ధంలోమాత్రం, ముల్లోకాలకు కల్లోలం కలిగించేవాడే.

అస్య, రణ-కౌశలమ్, మహ-ఉద్ధత-రథ-ప్రచారాన్, చ, విఫలీకురు = ఇతని యుద్ధనైపుణ్యాన్నీ, చెలరేగిపోతూ ఉన్న ఆ రథసంచారాలనూ వమ్ము చెయ్యి.

*(అప్పటికే భీష్ముడి వయసు మూడు వందల ఏళ్ళకు పై మాటే.)*

*ఛందస్సు : ఆర్య (గీతి ) .*

**అర్జునః** శౌరే! కింబహునా భాషణేన! క్రియామేవ సాక్షీకరోమి.
**పితామహో నః ప్రథితః ప్రతాపీ,**

**తద, స్త్వహం కౌరవ ఏవ కిం న ?**

**పౌత్రః  కృతీ వాథ పితామహః  కి-**

**మితి స్వయం జ్ఞాస్యసి దృష్టసారః.** 44

రథం భీష్మాభిముఖం నయ.

**శౌరే! బహునా, భాషణేన, కిమ్ ? క్రియామ్, ఏవ, సాక్షీకరోమి = కృష్ణా! ఎక్కువ మాట్లాడడం ఎందుకు! క్రియనే సాక్షిగా చూపిస్తా.**

**నః, పితామహః, ప్రతాపీ, ప్రథితః = మా తాత, ప్రతాపవంతుడని  ప్రసిద్ధుడు.**

**తత్ అస్తు = అది అలా ఉండనీగాక.**

**అహమ్, కౌరవః, ఏవ, కిం, న? = నేను కురుకులంలో పుట్టినవాడిని కానా ఏం?**

**పౌత్రః,కృతీ,వా,అథ,పితామహః,కిమ్,ఇతి=మనుమడు నేర్పరో లేక తాత నేర్పరో అన్నది,**

**దృష్ట-సారః, స్వయమ్, జ్ఞాస్యసి  = మా సారం చూసి నువ్వే తెలుసుకొందువుగాని.**

***ఛందస్సు : ఉపజాతి వృత్తం. 1, 2, 3 పాదాలు ఇంద్రవజ్ర, 4 వ పాదం ఉపేంద్రవజ్ర.***

**రథమ్, భీష్మ-అభిముఖమ్, నయ = రథాన్ని భీష్ముడి వైపు పోనీ.**

**కృష్ణః** **(రథచాలనం నాటయతి)**

**(రథ-చాలనమ్, నాటయతి = రథం తోలటాన్ని అభినయిస్తాడు.)**

***(ఇవన్నీ పాత్రధారులకు కవి చేసే సూచనలు.)***

**అర్జునః** సఖే!

శ్రాంత్యా హైన్యం కదాచి ద్రణశిరసి రిపో ర్వీరసామాన్యమేవ.

ఖ్యాతే భీష్మేఽభియాతి న్యతిసహజమిదం కింన కస్యాపి యోద్ధుః?

త్వం జానీషే న కిం తత్? కిము సమరవిధౌ విస్మృతా త్వత్ప్రతిజ్ఞా!

తావ ద్గృహ్ణాసి చక్రం! త్వదనుచరకృతం స్వల్పదోషం క్షమస్వ.  45

సఖే! = మిత్రమా!

రణ-శిరసి, శ్రాంత్యా, కదా,చిత్ = యుద్ధం మొగదలలో పోరేటప్పుడు, అలసట వల్ల, ఎప్పుడన్న ,
రిపోః, హైన్యమ్, వీర-సామాన్యమ్, ఏవ = శత్రువుకంటె క్రిందిచేయి కావటం వీరులకందరికీ ఉన్నదే!
ఖ్యాతే, భీష్మే, అభియాతిని = ఇక, ప్రఖ్యాతుడైన భీష్ముడే, ఎదుర్కొన్నప్పుడు,
కస్య, అపి, యోద్ధుః, ఇదమ్, అతిసహజమ్, కిం న? = ఏ వీరుడికైనా ఇది మరీ సహజం కాదా!
త్వమ్, తత్, న, జానీషే, కిమ్ ? = నీకది తెలియదా ?
సమర-విధౌ, తవ, ప్రతిజ్ఞ , విస్మృతా, కిము ? = యుద్ధవిధి విషయంలో నీ ప్రతిజ్ఞ ఏంటో మరచావా?
*(ఆయుధం పట్టి పోరాడను అని కృష్ణుడు చేసిన ప్రతిజ్ఞ. )*
చక్రమ్, గృహ్ణాసి, తావత్? = చక్రం పట్టుకొంటావా ఆ మాత్రానికి !
త్వత్-అనుచర-కృతమ్ , స్వల్ప-దోషమ్, క్షమస్వ = నీ అనుచరుడు చేసిన చిన్న తప్పును సహించుకో.
*ఛందస్సు : స్రగ్ధర. లక్షణం : మ ర భ న య య య . 7, 7, 7 తర్వాత యతులు.*

**కృష్ణః** **(ఆత్మగతమ్)** భృశం విషణ్ణో ఽయం. అథ మృదువచనైః సాన్త్వయామి. **(ప్రకాశమ్)** సవ్యసాచిన్! మమ చక్రగ్రహణస్య హేతుం జ్ఞాత్వాప్యాక్షిపసి చేత్, కింవదామి?

**భీష్మసహ్యశరప్రభిన్నవపుషా చక్రం గృహీతం మయా,**
**తుల్యావేవ యువా ముభౌ , రణకళాపారంగతౌ ద్వావపి,**
**బాంధవ్యేన, పితామ హో ఽయ మితి కించి న్మార్దవం గౌరవా-**

**దేషి త్వం, న తథాఽయ మాహవమహోత్సాహీ చరన్మత్తవత్.46**

( ఆత్మగతమ్ = తనలో తాను )

భృశమ్, విష్ణః, అయమ్, అథ, మృదు-వచనైః, సాంత్వయామి = బాగా బాధపడుతున్నాడితను. ఇక మెత్తని మాటలతో ఊరడిస్తాను.

( ప్రకాశమ్ = పైకి )

సవ్యసాచిన్!=అర్జునా!

మమ, చక్ర-గ్రహణస్య, హేతుమ్, జ్ఞాత్వా, అపి, ఆక్షిపసి, చేత్, కిమ్, వదామి ! = నేను చక్రం అందుకోవటానికి కారణం తెలిసి కూడ ఆక్షేపిస్తే, నేనేం చెప్పేది?

భీష్మ-అసహ్య-శర-ప్రభిన్న-వపుషా, మయా, చక్రమ్, గృహీతమ్ = భీష్ముడి బాణాలకు ఒళ్ళు తూట్లు పడి, తట్టుకోలేక, నేను చక్రం అందు కొన్నా.

యువామ్, ఉభౌ, తుల్యౌ, ఏవ. ద్వౌ, అపి, రణ-కళా-పారం-గతౌ = మీ ఇద్దరూ సమానులే. ఇద్దరు కూడ యుద్ధకళలలో పై ఒడ్డు తాకిన వాళ్ళే.

బాంధవ్యేన, అయమ్, పితామహః, ఇతి, గౌరవాత్ = చుట్టరికాన్నిబట్టి, ఈయన నా తాత అని గౌరవంవలన,

త్వమ్, కించిత్, మార్దవమ్, ఏషి = నీవు కొంచెం మెతకదనం చూపిస్తావు.

అయమ్, తథా, న = ఈయన, అట్ల కాదు.

ఆహవ-మహా-ఉత్సాహీ, మత్తవత్, చరన్, = రేగిన యుద్ధోత్సాహంతో మత్తెక్కినట్లు పోతుంటాడు.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**అర్జునః** అలంపరిహాసైః. మమ జ్ఞాతివధ సంశయశ్చ, త్వయా తదజ్ఞాన-నివర్తనం చ గతావేవ. అద్యతు,

**తవ ప్రబోధా న్మమ కో ఽపి నాస్మిన్**

**సంజాయతే బాంధవబంధమోహః**

**వాత్సల్య మస్త్యేవ మయి ప్రకామ-**

**మాశైశవాత్పాలనజాత మస్తి.** 47

**పరిహాస్త్రైః, అలమ్. = ఎగతాళులు వద్దు.**

**మమ, జ్ఞాతి-వధ-సంశయః,చ = నేను  బంధువులను చంపాల్సివచ్చినందుకు వెనుకాడటమూ,**

**త్వయా, తత్-అజ్ఞాన-నివర్తనం, చ, గతౌ, ఏవ. = నువ్వు ఆ అజ్ఞానాన్ని తొలగించటమూ, రెండూ గతించినవి.**

**అద్య, తు, = ఇప్పుడైతే,**

**తవ, ప్రబోధాత్ = నీ ఉపదేశం వలన,**

**మమ, అస్మిన్, బాంధవ-బంధ-మోహః, కః, అపి, న, సంజాయతే =  నాకీయనపట్ల చుట్టరికం వల్ల వచ్చే మోహం అనేది ఏదీ కలగటమే లేదు.**

**ఆశైశవాత్-పాలన-జాతమ్, వాత్సల్యమ్, అస్య, ఏవ, మయి, ప్రకామమ్,  అస్తి = చిన్నప్పట్నించీ పెంచినకారణంగా కలిగిన ప్రేమ,  ఈయనకే నామీద ఎంతో ఉంది.**

***ఛందస్సు : ఉపజాతి.    1 వ పాదం ఉపేంద్రవజ్ర.  2, 3, 4 పాదాలు  ఇంద్రవజ్ర.***

అపిచ గదాధర!

**నైకాహవాత్తజయశోభిపరాక్రమో ఽ యమ్,**

**అస్త్యేవ కౌశల మతో ఽధికతస్త్వముష్మిన్,**

**తస్మాద్భవాన్ మమ సహస్రగుణః సహాయః,**

**కిం సంశయో రణజయే భవతి ప్రసన్నే?** 48

త్వ మేవ సర్వస్య  నిర్వాహకో ఽ పి, యశో మదీయం  కుర్వితి మమ ప్రార్థనా.

అపిచ, గదాధర! = ఐనాకూడ, గదాధరా!

అయమ్, న-ఏక-ఆహవ-ఆత్త-జయ-శోభి-పరాక్రమః. = ఈ భీష్ముడు, ఎన్నో యుద్ధాలలో గెలిచి తన పరాక్రమానికి వన్నె తెచ్చుకొన్నవాడు.

అతః, అముష్మిన్, కౌశలమ్, అధికతః, అస్తు, ఏవ = అందుచేత, ఆయనకు నేర్పు కాస్త ఎక్కువ ఉండే ఉంటుంది గాక!

తస్మాత్, సహస్ర-గుణః, మమ, భవాన్, సహాయః = అంతకు వెయ్యిరెట్లు, నువ్వు నాకు తోడుగా ఉండటమనేది.

భవతి, ప్రసన్నే, రణ-జయే, సంశయః, కిమ్ ? = నువ్వు దయజూస్తూ ఉంటే, యుద్ధంలో గెలుపు విషయమై అనుమానమా ?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

త్వమ్, ఏవ, సర్వస్య, నిర్వాహకః, అపి = నువ్వే అంతటికీ నిర్వాహకుడివైనా, యశః, మదీయమ్, కురు, ఇతి, మే, ప్రార్థనా = పేరు మాత్రంనాకు వచ్చేటట్లు చెయ్యి, అని నా కోరిక.

కృష్ణః (సాంగీకారసూచనం రథవేగం నిరూపయతి)

(ఉభౌ నిష్క్రాంతౌ )

(స-అంగీకార-సూచనమ్, రథ-వేగమ్, నిరూపయతి = ఒప్పుకొంటున్నట్లు తెలియజేస్తూ, రథం వేగంగా పోతున్నట్లు అభినయిస్తాడు.)

(ఉభౌ, నిష్క్రాంతౌ = ఇద్దరూ నిష్క్రమిస్తారు.)

భీష్మః (ఆత్మగతమ్)

సంతః, పౌత్రాః , సకలజనతాప్రీతిపాత్రాణి, పార్థాః,
శశ్వత్క్లిష్టా, స్త దసకృ దుదే త్యాజివైముఖ్య మీషత్,
యుద్ధోత్సాహా ద్భవతి నితరాం విస్మృతం సర్వమేతత్,

భూయాసుస్తే సుఖవిజయినః శ్శాంతశౌర్యో భవేయమ్.        49

( ఆత్మగతమ్ = తనలో తాను )

పార్థాః, సంతః, పౌత్రాః = పాండవులు మంచివాళ్ళు, నాకు మనుమళ్ళు,

సకల-జనతా-ప్రీతి-పాత్రాణి, శశ్వత్-క్లిష్టాః = ప్రజలందరి ప్రేమకు పాత్రులు, ఎప్పుడూ కష్టాలు పడ్డవాళ్ళు.

తత్, అ-సకృత్, , ఆజి-వైముఖ్యమ్, ఈషత్,ఉదేతి = అందుకని, అప్పుడప్పుడు, యుద్ధమంటే కొద్దిగా వైముఖ్యం కలుగుతూ ఉంటుంది.

యుద్ధ-ఉత్సాహాత్, ఏతత్, సర్వమ్, నితరామ్, విస్మృతమ్, భవతి = యుద్ధోత్సాహం దెబ్బకు, ఇదంతా పూర్తిగా మరపున పడిపోతుంటుంది.

తే, సుఖ-విజయినః, భూయాసుః. శాంత-శౌర్యః, భవేయమ్ = వాళ్ళు –పాండవులు – సులభంగా గెలవాలి. నా శౌర్యాన్ని చల్లార్చుకొంటా.

*ఛందస్సు : మందాక్రాంత .   లక్షణం: మ భ న త త గ గ . 4 6 తర్వాత యతులు.*

సాక్షాత్ఫాలవిలోచనో ఽ పి సమరే జేతుం న శక్నోతి మాం

యావచ్చాపధరో ఽ స్మి తావ; దరయః కేవాథ జేష్యంత్యమీ!

బీభత్సు స్తు కృతీ కథంచిదపి మాం యోద్ధుం సమర్థో ఽ భవత్.

సర్వే వ్యర్థరణా వయం, విజయతే ధర్మాశ్రయో ధర్మజః .        50

యావత్,చాప-ధరః,అస్మి,తావత్=ఎంత కాలం నేను విల్లుపట్టి ఉంటానో అంత కాలం,

సాక్షాత్, ఫాల-విలోచనః, అపి, సమరే, మాం, జేతుమ్, న, శక్నోతి = స్వయంగా ఫాలాక్షుడైనా యుద్ధంలో నన్ను గెలవలేడు.

అథ, అమీ, అరయః, కే, వా, జేష్యంతి ? ఇక ఈ శత్రువులు ఎవరు గెలుస్తారు?

బీభత్సుః,తు,కృతీ.కథం,చిత్,అపి, మామ్,యోద్ధుమ్.సమర్థః,అభవత్= అర్జునుడంటే, నేర్పరి కావటంతో, ఎలాగోఒకలాగ నాతో పోరటానికి సమర్థుడైనాడు.

వయమ్, సర్వే, వ్యర్థ-రణాః. = మేమంతా నిష్ఫలంగా పోరేవాళ్ళమే.

ధర్మ-ఆశ్రయః, ధర్మజః,విజయతే =ధర్మాన్ని ఆశ్రయించుకొని ఉన్న ధర్మరాజు గెలుస్తాడు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**(సర్వతో దృష్ట్వా)**

హరిపవనసమిద్ధ ఫల్గునాగ్ని
ర్విచరతి కౌరవసైన్యకాననేషు,
మదిషుసలిలదై శ్శమం విదధ్యా
మయమధిగచ్ఛతి భానురస్తశైలమ్. 51

**(ఇతి పరిక్రమ్య నిష్క్రాంతః )**

**(యవనికా పతతి)**

(సర్వతః, దృష్ట్వా = అన్నివైపులా చూసి )

హరి-పవన-సమిద్ధ-ఫల్గున-అగ్నిః = కృష్ణుడు అనే వాయువు వల్ల చెలరేగిన అర్జునుడు అనే అగ్ని,

కౌరవ-సైన్య-కాననేషు, విచరతి = కౌరవసైన్యాలు అనే అడవులలో వ్యాపిస్తూ ఉన్నది.

మత్-ఇషు-సలిలదైః, శమమం, విదధ్యామ్. =నా బాణాలు అనే మేఘాల ద్వారా దానిని ఆర్పివేస్తాను.

అయమ్, భానుః, అస్త-శైలమ్, అధిగచ్ఛతి = ఇడుగో, సూర్యుడు పడమటి కొండ చేరుకొంటున్నాడు.

*ఛందస్సు:పుష్పితాగ్ర. లక్షణం: బేసి పాదాలు—న న ర య,సరిపాదాలు—న జ జ ర గ.*

(ఇతి, పరిక్రమ్య, నిష్క్రంతః = అని, కదిలి నిష్క్రమిస్తాడు. )

(యవనికా, పతతి = తెర వాలుతుంది.)

**తిరుపతివేంకటకవ్యోః**

**పాణ్డవవిజయస్య సంస్కృతీకరణే**

**మార్కణ్డేయ విరచితే**

**ప్రథమోంకో భీష్మసంగరాఖ్యో ఽ యం.**

మార్కణ్డేయ-విరచితే,తిరుపతివేంకటకవ్యోః,పాండవవిజయస్య,సంస్కృతీకరణే= తిరుపతి వేంకటకవుల పాండవవిజయానికి మార్కండేయప్రసాద్ చేసిన సంస్కృతానువాదంలో,

అయమ్, భీష్మసంగరః, నామ, ప్రథమః, అంకః. =ఇది, భీష్మసంగరం అనేపేరుగల మొదటి అంకం.

*( మూలనాటకంలో కవులు అంకాలకు పేర్లు పెట్టలేదు. అనువాదంలో నేను కల్పించి పెట్టాను. )*

**ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయనాటకస్య సంస్కృతానువాదే**

**ప్రథమోంకః**

ఇతి, తిరుపతివేంకటకవ్యోః. పాణ్డావవిజయనాటకస్య, సంస్కృతానువాదే = ఇది, తిరుపతివేంకటకవుల పాండవవిజయనాటకానికి చేసిన సంస్కృతానువాదంలో, ప్రథమః, అంకః = మొదటి అంకం.

ఇతి అంటే, ఈ విధంగా అని అర్థం కాని, గద్యలలో దీనికి ఇది అని అర్థం వ్రాయటం తెలుగు పరిపాటి.

-*-

# పాణ్డవవిజయే

## అథ

## ద్వితీయాంకః

(పాణ్డవవిజయే,అథ,ద్వితీయ-అంకః=పాండవవిజయంలో, ఇక, రెండవ అంకం.)

**(తతః ప్రవిశతి శ్వేతవసనా భాగీరథీ)**

(తతః, శ్వేత-వసనా, భాగీరథీ, ప్రవిశతి = అంతట, తెల్లని వస్త్రం ధరించి , గంగ ప్రవేశిస్తుంది.)

*(గంగకే మరొక పేరు భాగీరథి. భగీరథుడు అనే రాజు భూమి మీదికి తెచ్చాడు గాబట్టి ఆ రాజు పేరు మీదుగా ఆ నదికి ఆ పేరు పడింది.)*

**భాగీరథీ.** **(రుదంతీ)** హా! ప్రియ తనూజ! దేవవ్రత!పరస్సహస్రమాసజీవిన్! అపరిగ్రహాపత్యోపి చిరం జీవిష్యసీతి మమాశాం ఛిత్వా త్వమ ప్యస్తంగతః ! భువనైకధనుర్ధర! కిమేతద్యుద్ధం తవావసానాయై వాగతమ్? **(భూమౌ పతతి)**

( రుదంతీ = ఏడుస్తూ )

హా! ప్రియ-తనూజ! దేవవ్రత! = అయ్యో! ప్రియపుత్రా! దేవవ్రతా!

*(దేవవ్రతుడు అనేది భీష్ముడి మొదటి పేరు.)*

పరస్సహస్ర-మాస-జీవిన్! =వెయ్యినెలలకు పైగా-అంటే ఎనుబది ఏళ్ళకు పైగా-వయసున్నవాడా!

*(మూలంలో ఈ మాట వాడారు కాని, భారతం ప్రకారం అప్పటికి భీష్ముడి వయసు దాదాపు నాలుగువందల ఏళ్ళు.)*

అ-పరిగ్రహ-అపత్యః, అపి, చిరం, జీవిష్యసి, ఇతి, మమ, ఆశాం, ఛిత్వా =ఆలుబిడ్డలు లేనివాడవైనా, నీవు చిరకాలం బ్రదుకుతావనే నా ఆశను త్రుంచి,

త్వం, అపి, అస్తంగతః = నీవు కూడా అస్తమించావే!

*(భీష్ముడు కాక, గంగకు కలిగిన ఇతరసంతతి ఎప్పుడో పుట్టగానే నశించింది.)*

భువన-ఏక-ధనుః-ధర! = లోకానికెల్ల ముఖ్యుడపైన విలుకాడా!

ఏతత్, యుద్ధం, తవ, అవసానాయ, ఏవ, ఆగతం, కిం? = ఈ యుద్ధం నీ చావుకోసమే వచ్చిందా ఏమి?

**(తతః ప్రవిశతి కృష్ణవసనా యమునా)**

(తతః, కృష్ణ-వసనా, యమునా, ప్రవిశతి = అప్పుడు నల్లటి వస్త్రాన్ని ధరించిన యమున ప్రవేశిస్తుంది.)

**యమునా.** **(సర్వతః పరిశీల్య)** క్వాపి మహిళార్తనాద ఇవ శ్రూయతే! **(ఆకర్ణ్య)** భాగీరథీదేవ్యా ఇవ కణ్ఠస్వరః! **(దృష్ట్వా సమీప మేత్య)** సోదరి! కస్మా ద్విషణ్ణా ఖిద్యసే?

( సర్వతః, పరిశీల్య = అన్నివైపుల పరికించి )

క్వ, అపి, మహిళా-ఆర్త-నాదః, ఇవ, శ్రూయతే! = ఎక్కడో స్త్రీ ఏడుపు వలె వినబడుతుందే!

(ఆకర్ణ్య = చెవి ఒగ్గి )

భాగీరథీ-దేవ్యాః, కణ్ఠ-స్వరః,ఇవ = గంగాదేవి గొంతు లాగ ఉందే!

(దృష్ట్వా, సమీపమ్, ఏత్య = చూసి, దగ్గరకు వెళ్ళి )

సోదరి! కస్మాత్, విషణ్ణా, ఖిద్యసే ? అక్కా! ఎందుకు దిగులుగా బాధపడుతున్నావు? )

**భాగీరథీ.** **(అనాకర్ణితం)** కథ మశక్నో న్నువా ధర్మజ స్స్వయమేవ వధోపాయ మపృచ్ఛ త్కిల! బీభత్సురపి తథాకర్తుం కథ మశక్నో ద్వా, శిఖణ్డినః పృష్ఠత స్థిత్వా స్వయమేవ విశిఖై రవిధ్యత్ కిల!

( అనాకర్ణితమ్ = వినిపించుకోకుండ )

కథమ్, అశక్నోత్, ను, వా, ధర్మజః, స్వయమ్,ఏవ,అపృచ్ఛత్,కిల!వధ-ఉపాయమ్=

ఎట్లా అడగగలిగాడో, ధర్మరాజే స్వయంగా అడిగాడట, చంపే ఉపాయాన్ని!

బీభత్సుః, అపి, తథా, కర్తుమ్, కథమ్, అశక్నోత్, వా = అర్జునుడైనా అట్లా ఎట్లా చేయగలిగాడో,

శిఖణ్డినః, పృష్ఠతః, స్థిత్వా, స్వయమ్, ఏవ, విశిఖైః, అవిధ్యత్, కిల! = శిఖండి వెనుక నిలబడి తానే బాణాలు వేసాడట!

*(యుద్ధంలో భీష్ముడి ధాటిని తట్టుకోలేక, తొమ్మిదవ నాటి రాత్రి పాండవులు భీష్ముడి దగ్గరకు పోయి ఆయనను ఎలా చంపాలని ఆయననే అడిగారు. స్త్రీగా పుట్టి పురుషుడిగా మారినవాడితో నేను యుద్ధం చేయను, అలాంటి వాడి సాయంతో నన్ను చంపమని ఆయన చెప్పాడు. పాండవుల బావమరది శిఖండి అలా స్త్రీగా పుట్టి పురుషుడిగా మారినవాడే. అతన్ని తనముందు నిలుపుకొని, అర్జునుడు భీష్ముణ్ణి తన బాణాలతో పడగొట్టాడు.)*

**యమునా.** దేవి! కశ్చ, కం చ? మాం యమునాం పశ్య!

దేవి! కః, చ, కమ్, చ? మాం, యమునాం, పశ్య = అమ్మా! ఎవరూ? ఎవరినీ? నన్ను, యమునను, చూడు !

**భాగీరథీ.** **(దృష్ట్వా)** త్వమసి సోదరి! కురుపాణ్డవహతకానాం వర్తమానే యుద్ధే అస్మాకం వత్సో దేవవ్రతో దశదినాని రణాగ్రే స్థిత్వా శిఖణ్డిహతకేన పాతితో మకరాయణప్రవేశ మిచ్ఛన్ శరతల్ప మాశ్రిత్య స్థిత ఇతి వార్తా.

(దృష్ట్వా = చూసి )

త్వమ్, అసి! సోదరి! = నీవా, చెల్లీ!

కురు-పాణ్డవ-హతకానామ్, వర్తమానే, యుద్ధే = కౌరవపాండవులగాళ్ళకు జరిగే

**యుద్ధంలో,**

**అస్మాకమ్, వత్సః, దేవవ్రతః, దశ-దినాని, రణ-అగ్రే,, స్థిత్వా = మా పుత్రుడు దేవవ్రతుడు పది నాళ్ళు సేనానిగా ఉండి,**

**శిఖణ్డి-హతకేన, పాతితః = శిఖండిగాడివలన పడిపోయి,**

**మకర-అయన-ప్రవేశమ్,ఇచ్ఛన్, శర-తల్పమ్, ఆశ్రిత్య, స్థితః,ఇతి,వార్తా = ఉత్తరాయణ ప్రవేశం కోసం ఎదురుచూస్తూ, అంపసెజ్జ మీద పడిఉన్నాడని వార్త తెలిసింది.**

*దీన్ని బట్టి అప్పటికి పదినాళ్ళ యుద్ధం గడిచిందని తెలుస్తూ ఉంది.*

*(సూర్యుడు ఒక్కొక్క రాశిలో ఒక్కొక్క నెల చొప్పున సంచరిస్తూ ఏడాదిలో పన్నెండు రాశులనూ గడుస్తాడు. మకర రాశిలో ప్రవేశించినప్పటినుండి ఆరు నెలల కాలాన్ని ఉత్తరాయణమనీ, కర్కటరాశిలో ప్రవేశించినప్పటి నుండి ఆరు నెలలకాలాన్ని దక్షిణాయనమనీ అంటారు. ఉత్తరాయణంలో మరణిస్తే పుణ్యగతులు కలుగుతయని నమ్మకం. ఉరి పెట్టుకొన్నా ఉత్తరాయణంలో చావు రావటం దుర్లభమంటారు. అందుకనే భీష్ముడు యుద్ధంలో పడగానే ప్రాణాలు వదలకుండా ఉత్తరాయణం వచ్చే వరకు దాదాపు రెండు నెలలు వేచి ఉన్నాడు. కావాలనుకొన్నప్పుడే ప్రాణాలు విడవగలిగేటట్లు అతనికి అతని తండ్రి శంతనుడు వరమిచ్చాడు. అట్లా ఆ శరశయ్య మీద ఉండే ధర్మరాజుకు ధర్మాలన్నిటినీ బోధించాడు. వానిలోనివే విష్ణు సహస్ర నామం, శివసహస్రనామం.)*

**యమునా.** తనయ! విజితపరశురామ! కీదృశా మవస్థాంప్రాపితోసి? **(సక్రోధం)** అరే! దుర్యోధనచండాల! కీదృశాం మహతాం కీదృశా దురవస్థా ఆపాదయసి ! **(భాగీరథీం ప్రతి)** దేవి! మా ఖిద్యస్వ. తవాపత్య మేకమపి మహ్యం చిరం జీవతీతి వయం హృష్టాః. పరం తు విధి రేవమస్తి. అధునాహం మమ భ్రాతు ర్గృహాదేవ ఆగచ్ఛామి.భీష్మనిహతాన్ యోధాన్ తస్మై చిత్రగుప్తేననామధేయైః

శ్రావితాన్ అహమప్యశృణవమ్. అపరేచ కతినామ హతాః! ఇరావానులూచీతనయో దైత్యే నాలంబసేన నిహతః. భీమసేనేన తు కురుకుమారా బహవో హతాః . సునాభః కిల, పణ్డితకః కిల, మహోదరః కిల,బహవశ్చాన్యే తాన్ విస్మృతవతీ. కియంతోపి రాజానః. సైనికాస్తు అసంఖ్యేయా ఏవ.

తనయ! విజిత-పరశురామ! కీదృశామ్, అవస్థామ్, ప్రాపితః, అసి! = కుమారా! పరశురాముణ్ణి గెలిచినవాడా! ఎలాంటి దశ పట్టింది నీకు!

( స-క్రోధమ్ = కోపంగా )

అరే, దుర్యోధన-చణ్డాల! కీదృశామ్, మహతామ్, కీదృశాః, దుః-అవస్థాః, ఆపాదయసి! = ఒరేయ్! నీచ దుర్యోధనా! ఎంతటి గొప్పవాళ్ళకు ఎంతటి దీనదశలు పట్టిస్తునావురా!

( భాగీరథీమ్, ప్రతి = గంగతో )

దేవి!, మా, ఖిద్యస్వ. = అమ్మా! బాధ పడకు.

తవ, అపత్యమ్, ఏకమ్, అపి, మహ్యామ్, చిరమ్, జీవతి, ఇతి, వయమ్, హృష్టాః = నీ సంతానం ఒకడైనా నేలమీద పదికాలాలపాటు ఉంటున్నాడని మనం సంతోషించాం.

పరం, తు, దైవ-విధిః, ఏవం, అస్తి = కానీ, దైవం చేష్ట ఇలా ఉంది.

*(ఎనిమిది మంది వసువులు భూమి మీద గంగకు కొడుకులుగా పుట్టగా, వాళ్ళ కోరిక మేరకు ఆమె మొదటి ఏడుగురినీ పుట్టిన వెంటనే నదిలో వేసింది. ఎనిమిదవవాడే భీష్ముడు.)*

అధునా, అహమ్, మత్-భ్రాతుః, గృహాత్, ఏవ, ఆగచ్ఛామి = ఇప్పుడు నేను మా అన్నగారి ఇంటి నుంచే వస్తున్నా.

*(యమున అన్న యముడు. యముడు, యమున, శని ముగ్గురు సూర్య సంతతి.)*

భీష్మ-నిహతాన్, యోధాన్, చిత్రగుప్తేన,తస్మై, నామధేయైః, శ్రావితాన్= భీష్ముడు చంపిన వీరులను పేర్లతో సహ చిత్రగుప్తుడు ఆయనకు చెప్పగా ( =చెప్పబడినవారిని)

**అహమ్, అపి, అశృణవమ్ = నేనూ విన్నాను.**

*(జీవుల పాపపుణ్యాలను వ్రాస్తూ యముడి దగ్గర ఉండే లేఖకుడు చిత్రగుప్తుడు.)*

**అపరే,చ, కతి,నామ, హతాః ! = ఇంకా ఇతరులు ఎందరు చచ్చారనీ! ఉలూచీ-తనయః, ఇరావాన్, దైత్యేన, అలంబసేన, నిహతః = ఉలూచి కొడుకు ఇరావంతుడు, అలంబసుడనే రాక్షసుడి చేతిలో చచ్చాడు.**

**భీమసేనేన ,తు, కురు-కుమారా, బహవః, హతాః . = భీముడి చేతిలోనైతే, కౌరవులు చాలమంది చచ్చారు.**

**సునాభః, కిల, పణ్డితకః, కిల, మహోదరః కిల = సునాభుడటా, పండితకుడటా, మహోదరుడటా!**

**అన్యే, బహవశ్చ, తాన్, విస్మృతవతీ. = ఇంకా వేరే వాళ్ళు చాల మంది, వాళ్ళపేర్లు మరచిపోయా.**

**కియంతః, రాజానః,అపి, సైనికాః, తు,అ-సంఖ్యేయాః, ఏవ. = ఎందరో రాజులు కూడా. సైనికులైతే లెక్కకే అందరు! )**

**భాగీరథీ.** ఏతేషాం బహూనాం ప్రణాశస్య తవ సోదరః కర్ణ ఏవ ప్రధానహేతుః.

**ఏతేషామ్, బహూనామ్, ప్రణాశస్య, తవ, సోదరః, కర్ణః, ఏవ, ప్రధాన-హేతుః = ఈ ఇంతమంది నాశనానికీ, నీ తమ్ముడు కర్ణుడే ముఖ్యకారణం.**

***( యమున లాగే కర్ణుడు కూడ సూర్యుడి సంతతి గనక, ఈ చుట్టరికం.***

**యమునా.** స నామ కిమకరోత్ దేవి! తవ సుతస్తు నైకాననామకానపి
మహారథానాం గణయిత్వా తమర్ధరథమగణయత్,
యస్మాద్ధుష్టో భీష్మే సతి సంగరే నాహం యోత్స్యామీతి

సమరమేవ త్యక్త్వా దశదినాని శిబిర ఏవాస్తే కిల!.

(సః, నామ, కిమ్, అకరోత్, దేవి ? = వాడంటూ ఏం చేశాడక్కా!

తవ. సుతః, తు, న-ఏకాన్, అనామకాన్, అపి, మహారథానామ్, గణయిత్వా = నీ కొడుకేమో, బోలెడు మంది అనామకులను గూడ మహారథులలో చేర్చి,

తమ్, అర్ధరథమ్, అగణయత్ = వాణ్ణి అర్ధరథుల్లో చేర్చాడు.

యస్మాత్, రుష్టః, భీష్మే, సంగరే, సతి, అహమ్, న, యోత్స్యామి, ఇతి = అందుకని రోషపడి, ‘ భీష్ముడు యుద్ధంలో ఉంటే నేను పోరాడను ’ అని

సమరమ్, ఏవ, త్యక్త్వా, దశ-దినాని, శిబిరే, ఏవ, ఆస్తే, కిల = యుద్ధమే వదలివేసి, ఈ పదినాళ్ళు శిబిరం లోనే ఉంటున్నాడట!)

*( ఆ కాలంలో, వీరుల యుద్ధ నైపుణ్యాన్ని బట్టి వాళ్ళ శ్రేణిని నిర్ణయిస్తారు. ఎంత మందితో నైనా సరే ఒంటరిగా పోరాడగల రథికుడు, అతిరథుడు. 11000 మంది విలుకాళ్ళతో పోరగల రథికుడు మహారథుడు. తన అంత వాడితో ఒక రథికుడితో పోరగలవాడు సమరథుడు. సమగ్రమైన నైపుణ్యం లేనివాడు అర్ధరథుడు. యుద్ధానికి ముందు, ఇరు తెగలలోని వీరుల శక్తిని గురించి దుర్యోధనుడు భీష్ముణ్ణి అడిగినప్పుడు, తాత కర్ణుణ్ణి అర్ధరథుడన్నాడు. దానికి అలిగి, ఈ భీష్ముడు పడిపోయే దాక నేను యుద్ధమే చెయ్యనన్నాడు కర్ణుడు.)*

**భాగీరథీ.** కిమేతద్దశదినమాత్రయుద్ధస్య త్యాగేన వా అన్యధావా? పూర్వకథాం వద.

ఏతత్-దశ-దిన-మాత్ర-యుద్ధస్య, త్యాగేన కిమ్, అన్యధా, వా, కిమ్! = ఈ పదినాళ్ళ పాటి యుద్ధం మానేస్తే ఏం, మానెయ్యకపోతే ఏం?

పూర్వ-కథామ్, వద! = ముందటి సంగతి చెప్పు.

**యమునా.** ఏవం. స దుర్మతావలంబన ఏవావభవత్. భవతు, కిం సో ఒపి సుఖం జీవిష్యతి ? కృష్ణోస్తి నను మాయావీ! యేనకేనాపి

కుతంత్రేణ తమపి మారయిష్యతి.

ఏవమ్. సః, దుః-మత-అవలంబనః, ఏవ, అభవత్ = అవును, వాడు దుర్బుద్ధులను పట్టుకొనే వేలాడాడు.

భవతు, సః, అపి, సుఖమ్, జీవిష్యతి, కిమ్ ? = కానీ, వాడు మాత్రం హాయిగా బతకబోతాడా ఏం?

కృష్ణః, అస్తి, నను , మాయావీ! = కృష్ణుడు లేడూ, మాయగాడు ?

యేన, కేన, అపి, కు-తంత్రేణ, తమ్, అపి, మారయిష్యతి = ఏదో ఒక పాడు పన్నాగంతో వాణ్ణి కూడ చంపిస్తాడు.

**భాగీరథీ.** తథ్యమ్. సర్వమిదం వాసుదేవస్య మాయాకల్పనమేవ. సంధిఘటనసమర్థోపి, స్వీయదౌత్యం భంక్త్వా కౌరవసభావిశేషాన్ కానపి భూతానభూతాన్చ ధర్మజాయ ఆఖ్యాయ, తం యుద్ధ సన్నద్ధం చకార. జ్ఞాతివధపాపభీరు మర్జునం బోధయిత్వా మాయాలాపై ర్విమనస మకరోత్. కేవలసారథ్యా దృతే స్వయం యుద్ధకర్మదూర ఏవ భవితవ్య ఇతి నియమే సత్యపి మమ వత్సస్య శరై ర్నిర్భిన్నతను శ్చక్ర మగ్రహీత్. అస్మాత్పరం కియంతి కతినామ దుష్కృత్యాని కరిష్యతి కారయిష్యతి వా ! ధ్రువమనేన కృష్ణేన పాణ్డవపాంచాలయుద్ధ మధర్మాశ్రయ మితి నిందాం వ్రజిష్యతి.

తథ్యమ్. ఇదమ్,సర్వమ్, వాసుదేవస్య, మాయా-కల్పనమ్, ఏవ. = తప్పకుండ అంతే. ఇదంతా కృష్ణుడి దొంగ నాటకమే.

సంధి-ఘటన-సమర్థః, అపి = సంధి కుదర్చటానికి సమర్థుడై ఉండి కూడ,

స్వీయ-దౌత్యం, భంక్త్వా = తన రాయబారం చెడగొట్టుకొని,

కౌరవ-సభా-విశేషాన్, కానపి భూతాన్, అ-భూతాన్, చ, ధర్మజాయ, ఆఖ్యాయ= కౌరవ

సభ వార్తలు ఏవో ఉన్నవీ లేనివీ ధర్మరాజుకు చెప్పి,

తం, యుద్ధ-సన్నద్ధం, చకార. = వానిని యుద్ధానికి సన్నద్ధుణ్ణి చేశాడు.

జ్ఞాతి-వధ-పాప-భీరుమ్, అర్జునం, బోధయిత్వా = దాయాదులను చంపే పాపానికి జంకిన అర్జునుడికి ఏవేవో చెప్పి,

మాయా-ఆలాపైః, విమనసమ్, అకరోత్. = మాయమాటలతో మనసు విరిచాడు.

కేవల-సారథ్యాత్, ఋతే = సారథ్యం మాత్రమే చెయ్యటం తప్ప,

స్వయం, యుద్ధ-కర్మ-దూరః,ఏవ, భవితవ్యః,ఇతి, నియమే, సతి, అపి = తానుగా యుద్ధకార్యానికి దూరంగా ఉండాలని నియమం ఉన్నప్పటికీ,

మమ, వత్సస్య, శరైః, నిః-భిన్న-తనుః, చక్రమ్, అగ్రహీత్.= నా కొడుకు బాణాల దెబ్బకు ఒళ్ళు చీలిపోయి, చక్రం చేతపట్టాడు.

అస్మాత్, పరం, కియంతి, కతి,నామ, దుష్కృత్యాని, కరిష్యతి, కారయిష్యతి, వా ! = ఇక ముందు ఎంతలేసి, ఎన్నెన్ని పాడు పనులు చేస్తాడో, చేయిస్తాడో!

ధ్రువమ్, అనేన, కృష్ణేన = నిజంగా, ఈ కృష్ణుడివల్ల,

పాణ్డవ-పాంచాల-యుద్ధమ్, అధర్మ-ఆశ్రయమ్.ఇతి, నిందాం, వ్రజిష్యతి = పాండవ పాంచాలుర యుద్ధం అధర్మానికి ఆటపట్టు అని, నింద పడుతుంది.

**యమునా.** కిమనేన గతజలసేతుబంధనేన? శరతల్పస్థం కుమార మంతిమదర్శనాయ వ్రజావ ఏహి.

అనేన, గత-జల-సేతు-బంధనేన, కిమ్? = జరిగినదాన్ని గురించి ఇట్లా చింతిస్తే ఏం లాభం?

శర-తల్పస్థమ్, కుమారమ్. అంతిమ-దర్శనాయ, వ్రజావః, ఏహి = అమ్ములసెజ్జ మీద ఉన్న కొడుకు దగ్గరకు చివరిచూపు కోసం పోదాం రా!

*( గత-జల-సేతు-బంధనం =నీళ్ళు పోయిన తర్వాత అడ్డుకట్ట కట్టినట్లు, గడచిన విషయాలనుగురించి చింతించే సందర్భంలో ఈ పదబంధం వాడుతుంటారు.)*

**భాగీరథీ.** క్వాస్తే వా, కథమాస్తే వా! ద్రష్టుం గతా వః సరస్వతీ. సా, ప్రత్యాగచ్ఛతు. తావదాగచ్ఛంత్యా భవితవ్యం.

క్వ, ఆస్తే, వా! కథం, ఆస్తే వా! = ఎక్కడున్నాడో! ఎట్లా ఉన్నాడో!

ద్రష్టుమ్, వః, సరస్వతీ, గతా . సా, ప్రత్యాగచ్ఛతు. = చూడ్డానికి మన సరస్వతి వెళ్ళింది, ఆమెను రానీ.

తావత్, ఆగచ్ఛంత్యా, భవితవ్యమ్ = ఈపాటికి వస్తూనే ఉండి ఉంటుంది.

**(తతః ప్రవిశతి సరస్వతీ పీతవసనా)**

(తతః, పీత-వసనా, సరస్వతీ, ప్రవిశతి = అప్పుడు పచ్చని వస్త్రాలతో సరస్వతి ప్రవేశిస్తుంది.)

*( ఈ ముగ్గురు స్త్రీ వ్యక్తులూ , నదీదేవతలు అని కవుల అభిప్రాయం. ఇప్పుడు సరస్వతీ నది లుప్తమైపోయింది. అంతర్వాహినిగా ఉంది అంటారు. )*

**సరస్వతీ.** ఇయం యమునా సాంత్వయతి దేవీం. **(సమీపం గత్వా)** దేవి! కిం వదామి! గైరిక ధారారాగరక్తమివ మేరుగిరిం,రక్తధారా-పరిప్లుతశరీరం శరతల్పమాశ్రితం సుతం దేవవ్రత మపశ్యమ్.

ఇయమ్, యమునా, దేవీమ్, సాంత్వయతి = ఇదిగో, యమున అక్కను ఓదారుస్తున్నది.

(సమీపమ్, గత్వా = దగ్గరకు వెళ్ళి )

దేవి! కిమ్, వదామి ! = అక్కా! ఏం చెప్పేది!

గైరిక-ధారా-రాగ-రక్తం, మేరు-గిరిమ్, ఇవ, = జేగురు సెల చారికలతో ఎర్రబడ్డ మేరు పర్వతం లాగ,

రక్త-ధారా-పరిప్లుత-శరీరమ్, శర-తల్ప-మాశ్రితమ్ = ఒళ్ళంతా రక్తధారలతో తడిసి అంపసెజ్జ మీద పడి ఉన్న,

సుతమ్, దేవవ్రతమ్, అపశ్యమ్ = కొడుకు దేవవ్రతుణ్ణి చూసాను.

**యమునా.** కచ్చిత్ కోపి పరిజనో న వర్తతే ఉపచరితుమ్?

**ఉపచరితుమ్, పరిజనః, కః, అపి, వర్తతే, కచ్చిత్, న? = సేవ చేయటానికి సేవకులెవరూ దగ్గర లేరా ఏం?**

**సరస్వతీ.** కథం న సంతి నామ! తత్పూర్వపర్యంతం ధర్మజసుయోధ నాదయ స్సర్వేపి సమంతా త్పరివృత్త్యైవాసన్ కిల! మమ దర్శనకాలే తు కర్ణేన సహ కిమపి మంత్రయతే.

**కథమ్, న, సంతి, నామ! = ఎట్లా లేకుండ ఉంటారు?**

**తత్-పూర్వ-పర్యంతమ్, ధర్మజ-సుయోధన-ఆదయః, సర్వే, అపి, సమంతాత్, పరివృత్య, ఏవ, ఆసన్, కిల! = అంతకు ముందు వరకూ, ధర్మరాజూ దుర్యోధనుడూ వాళ్ళంతా కూడ చుట్టూ చేరే ఉన్నారట!**

**మమ-దర్శన-కాలే, తు. కర్ణేన, సహ, కిమ్, అపి, మంత్రయతే = నేను చూసినప్పుడు మాత్రం కర్ణుడొక్కడితో ఏదో మంతనం చేస్తున్నాడు.**

**భాగీరథీ.** దిష్ట్యా, అధునాపి మంత్రణక్షమా ఉ_స్య స్మృతిః!

**దిష్ట్యా, అధునా, అపి, అస్య, స్మృతిః, మంత్రణ-క్షమా! = అదృష్టం కొద్దీ, ఇప్పుడు కూడ వాడి స్పృహ మంతనాలాడేటంత ఉన్నది గదా!**

**యమునా.** **(ఆత్మగతమ్)** కేన మంత్రణేన భవితవ్యమ్? కింస్విత్ కర్ణస్య తస్య జన్మ రహస్యం కథయతి వా!

**( ఆత్మగతమ్ = తనలో )**

**కేన, మంత్రణేన, భవితవ్యమ్, ను,వా ! = ఏం మంతనమై ఉంటుందీ!**

**కర్ణస్య, తస్య, జన్మ-రహస్యమ్, కథయతి, కిం,స్విత్, = కర్ణుడికి వాడి జన్మరహస్యం చెపుతున్నాడో ఏమో !**

**సరస్వతీ.** నను మహాత్మానః ఇచ్ఛాధీన మరణాః!

**మహా-ఆత్మానః, ఇచ్ఛా-అధీన-మరణాః, న ను! = మహాత్ములు అనుకొన్నప్పుడే**

మరణించగలవాళ్ళు కదా!

**భాగీరథీ.** స వరస్తస్య పితృదత్త ఏవ.

సః, వరః, తస్య, పితృ-దత్తః, ఏవ = ఆ వరం అతనికి తండ్రి ఇచ్చిందే.

**(నేపథ్యే)**

కౌరవపాణ్డవయోధాః! శృణుత సర్వే శృణుత! ఆచార్యో
భారద్వాజో కౌరవేశ్వరాయ దుర్యోధనాయ వర మదదా ద్యథా-
**దుర్వారమద్విశిఖజాలసజీవబద్ధో**
**ధర్మాత్మజ స్తవ వశం గత ఇత్యవైహి,**
**మామర్జునో యది న రోత్స్యతి తర్హి, భీత-**
**సో ऽ పి స్వయం రణభువో యది నాపయాతి.** 52

( నేపథ్యే = తెరలో )

కౌరవ-పాణ్డవ-యోధాః! శృణుత, సర్వే, శృణుత. = కౌరవపాండవ వీరులారా! వినండి, అందరూ వినండి!

ఆచార్యః, భారద్వాజః, కౌరవ-ఈశ్వరాయ, దుర్యోధనాయ, వరమ్, అదదాత్, యథా = ఆచార్య ద్రోణుడు కౌరవేశ్వరుడు దుర్యోధనుడికి వరమిచ్చాడు. ఎట్లంటే,

మామ్, అర్జునః, యది, న, రోత్స్యతి, తర్హి = నన్ను అర్జునుడు అడ్డగించకుండా ఉంటే గనుకా,

సః, అపి, భీతః, స్వయమ్, యది, రణ-భువః, న, అపయాతి = ధర్మరాజుకూడ భయపడి తనకుతానే యుద్ధరంగం నుండి పారిపోకుండా ఉంటే గనుకా,

ధర్మాత్మజః = ధర్మరాజు,

దుః-వార, మత్-విశిఖ-జాల-స-జీవ-బద్ధః, తవ, వశమ్, గతః, ఇతి, అవేహి= తిరుగు లేని నా బాణాల వలలో సజీవంగా కట్టుపడి, నీ చేత చిక్కినట్లే అనుకో.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ )*

**యమునా.** అయి సరస్వతి! కిం ద్రోణ స్సైన్యాధిపత్యే అభిషిక్తః?

అయి, సరస్వతి! ద్రోణః, సైన్య-ఆధిపత్యే, అభిషిక్తః, కిమ్ ? = ఏమే సరస్వతి! ద్రోణుడికి సైన్యాధిపత్యం పట్టం గట్టారా ఏంటి ?

**సరస్వతీ.** ఏవం. దేవవ్రతపతనానంతరం దుర్యోధనః కర్ణేన సహ సమాలోచ్య
ద్రోణం సంప్రార్థ్య సైనాపత్య మదదాత్ కిల!

ఏవమ్.= ఔను.

దేవవ్రత-పతన-అనంతరమ్= దేవవ్రతుడు పడిపోయినతర్వాత,

దుర్యోధనః, కర్ణేన, సహ, మంత్రయిత్వా = దుర్యోధనుడు కర్ణుడితో సంప్రదించి,

ద్రోణమ్, సంప్రార్థ్య, సైనాపత్యమ్, అదదాత్, కిల! = ద్రోణుణ్ణి ప్రార్థించి, సేనాధిపత్యం ఇచ్చాడట!

*(ద్రోణుడు ఐదు దినాలపాటు కౌరవసేనాపతిగా ఉన్నాడు.)*

**భాగీరథీ.** సర్వాన్ వృద్ధాన్ ఘాతయితు మయమేవాస్య దురాత్మనో
మహాన్ సులభ శ్చోపాయః.

సర్వాన్, వృద్ధాన్, ఘాతయితుమ్ = అందరు పెద్దవాళ్ళనూ చంపించటానికి,

అయమ్, ఏవ, అస్య, దురాత్మనః, మహాన్, సులభః, చ, ఉపాయః = ఈ దుర్మార్గుడికి ఇదే గొప్ప సులభోపాయం.

**యమునా.** సరస్వతి! తదను కిమవర్తత?

సరస్వతి! తత్, అను, కిమ్, అవర్తత ? = సరస్వతీ! ఆ తర్వాత ఏమైంది ?

**సరస్వతీ.** తత స్తుష్టో గురుః కురుపతి మేకంవరంవృణీష్వేత్యబ్రవీత్ కిల.
సో ఒ పి ధర్మజం బద్ధ్వా అర్పయేతి ప్రార్థయత్ కిల.

తతః, తుష్టః, గురుః, కురుపతిమ్, ఏకమ్, వరమ్, వృణీష్వ, ఇతి, అబ్రవీత్, కిల! = సంతోషపడ్డ ద్రోణు డప్పుడు దుర్యోధనుణ్ణి, ఒక వరం కోరుకొమ్మన్నాడట!

సః, అపి, ధర్మజమ్, బద్ధ్వా, అర్పయ, ఇతి, ప్రార్థయత్, కిల! = అతడేమో, ధర్మరాజును కట్టివేసి తెచ్చి ఇమ్మన్నాడట!

**యమునా.** కిమిదం బాల్య మస్య! పాణ్డవానాం హననం యాచితుం వరం నను! అథవా పునరపి ద్యూతాయ చ కాంతారనిష్కాసాయ చ భవితవ్యం.

కిమ్, ఇదమ్, బాల్యమ్, అస్య! = ఏంటీ, ఈ తెలివితక్కువ వీడికి ?

పాణ్డవానామ్, హననమ్, యాచితుమ్, వరమ్, నను! = పాండవులను చంపమని కోరటం మేలు గాదా!

అథ,వా, పునః, అపి, ద్యూతాయ, చ, కాంతార-నిష్కాసాయ, చ, భవితవ్యమ్ = లేదంటే, మళ్ళీ జూదానికీ, అడవులకు పంపటానికీ, ఐ ఉంటుంది.

**సరస్వతీ.** మయా చ తథైవేతి శ్రుతం.

తథా, ఏవ, ఇతి, మయా, చ, శ్రుతమ్ = అలానే అని నేనుకూడా విన్నా.

**యమునా.** అథ జ్ఞాతమిదం పాణ్డవానాం?

అథ, పాణ్డవానామ్, ఇదమ్, జ్ఞాతమ్? = మరి, పాండవులకిది తెలిసిందా?

**సరస్వతీ.** సర్వై శ్రోతవ్యమితి కౌరవేణ ఘోషితే , తే కథం న జానంతి?

సర్వైః, శ్రోతవ్యమ్, ఇతి, కౌరవేణ, ఘోషితే, తే, కథమ్, న, జానంతి ? = అందరూ వినాలని దుర్యోధనుడు చాటింపు వేయిస్తే, వాళ్ళకెట్లా తెలియకుండా ఉంటుంది ?

**(నేపథ్యే పునరుద్ఘుష్యతే, దుర్వారమద్విశిఖ .. ఇత్యాది)**

( నేపథ్యే, పునః, ఉద్ఘుష్యతే = తెరలో మళ్ళీ చాటింపు వినబడుతుంది. దుర్వార ... మొదలైన 52 వ పద్యం.)

**యమునా.** ఇదమేవ తద్ఘోషణం! తథా చేత్, సర్వత్రాసకరస్య ధనురాచార్యస్య ప్రతిజ్ఞాయాః పాణ్డవైరపి భేతవ్య మేవ నను!

ఇదమ్, ఏవ, తత్-ఘోషణమ్ ! = ఇదేనా ఆ చాటింపు!

తథా, చేత్ = అలా ఐతే,

సర్వ-త్రాస-కరస్య, ధనుః-ఆచార్యస్య, ప్రతిజ్ఞాయాః = అందరినీ అడలగొట్టే చాపాచార్యుడి ప్రతిజ్ఞ అంటే,

పాణ్డవైః, అపి, భేతవ్యమ్, ఏవ, నను! = పాండవులు కూడ భయపడవలసిందేనే!

**సరస్వతీ.** కథం న భేతవ్యం నామ! ధర్మజస్తు కాననప్రయాణాయైవ సన్నద్ధోభవత్ కిల! కిరీటీ సాంత్వయిత్వా అభయ ముక్త్వా న్యవర్తయత కిల!

న, భేతవ్యమ్, నామ కథమ్ ? = భయపడవలసింది కాకపోవటమెట్లా ?

ధర్మజః, తు, కానన-ప్రయాణాయ, ఏవ, సన్నద్ధః, అభవత్, కిల! = ధర్మరాజైతే, అడవికిపోవటానికే సిద్ధపడ్డాడట!

కిరీటీ, సాంత్వయిత్వా, అభయమ్, ఉక్త్వా, న్యవర్తయత, కిల! = అర్జునుడు ఊరార్చి, ధైర్యం చెప్పి, మానిపించాడట!

**యమునా.** ఏవంతర్హి అద్య సంగ్రామో మహాన్ ఘోరో భవిష్యతి.

ఏవమ్, తర్హి, అద్య, సంగ్రామః, మహాన్, ఘోరః, భవిష్యతి = అట్లైతే, ఇవ్వాళ యుద్ధం మహాఘోరంగా జరుగబోతుంది!

**సరస్వతీ.** వర్తమాన ఏవ. పశ్య కథం వైమానికా దర్శకా స్సంఘశో వర్ణయంతే.

వర్తమానః, ఏవ. = జరుగుతూనే ఉంది!

పశ్య, దర్శకాః, వైమానికాః, కథమ్, సంఘశః, వర్ణయంతి! = చూడు, చూస్తూ ఉన్న దేవతలు ఎట్లా గుమిగూడి చెప్పుకొంటున్నారో!

**యమునా.** **(ఆకాశే దృష్ట్వా)** ఏవం. సర్వేపి యోద్ధుం గతా భవంతి, ఏకాంతస్థితం కుమారం ద్రష్టు మేతాం దేవీం నయావ ఏహి.

**(తిస్రో నిష్క్రాంతాః)**

( ఆకాశే, దృష్ట్వా = అకాశం వైపు చూసి )
ఏవమ్. సర్వే, అపి, యోద్ధుమ్, గతాః, భవంతి. = ఔను. అందరూ యుద్ధానికి వెళ్ళి ఉంటారు.
ఏకాంత-స్థితమ్, కుమారమ్, ద్రష్టుమ్, ఏతామ్, దేవీమ్, నయావః, ఏహి = ఒంటరిగా ఉన్న దేవవ్రతుడి దగ్గరికి ఈ దేవిని తీసుకొని పోదాం, రా!
( తిస్రః, నిష్క్రాంతాః = ముగ్గురూ వెళ్ళిపోతారు.)

**(తతః ప్రవిశతౌ ద్వౌ గంధర్వౌ విమానస్థౌ, కృశాను ర్విశ్వావసుశ్చ)**

( తతః, కృశానుః, విశ్వావసుః, చ, ద్వౌ , గంధర్వౌ, విమానస్థౌ, ప్రవిశతః = ఆ తర్వాత, కృశానువు, విశ్వావసువు అనే ఇద్దరు గంధర్వులు విమానాలెక్కి ప్రవేశిస్తారు.)

**విశ్వావసుః** కృశానో! హ్యః పాణ్డవ పాంచాల వీరవర్యైః కథంచిత్ విఫలీకృతప్రయత్నోఽపి, దివామధ్యచణ్డకిరణప్రచణ్డోఽయం వృద్ధ బ్రాహ్మణోఽద్య యుధిష్ఠిరం పరాభవిష్యతీవ నను! పశ్య! కాంచనవేదికాలాంఛితపతాకావిరాజిత స్తస్య రథో యుధిష్ఠిరం ప్రత్యేవ ధావతి.

కృశానో! = = కృశానూ!
హ్యః, పాణ్డవ-పాంచాల-వీర-వర్యైః, కథమ్, చిత్, విఫలీకృత-ప్రయత్నః, అపి నిన్న, పాండవపాంచాలవీరుల వల్ల ఎలాగో ఒకలాగ తన ప్రయత్నం విఫలమైనప్పటికీ,
*(దీనిని బట్టి అది ద్రోణుడి రెండవనాటి యుద్ధం అని తెలుస్తున్నది. అంటే యుద్ధంలో 12 వ నాడు.)*
దివా-మధ్య-చణ్డ-కిరణ-ప్రచండః, అయమ్, వృద్ధ-బ్రాహ్మణః = మధ్యాహ్నపు సూర్యుడిలాగ భయంకరంగా ఉన్న ఈ ముసలి బ్రాహ్మణుడు ,
అద్య. యుధిష్ఠిరమ్, పరాభవిష్యతి, ఇవ, ఖలు! = ఈ వేళ ధర్మరాజును పరాభవించబోయేటట్లున్నాడు సుమా!

పశ్య! కాంచన-వేదికా-లాంఛిత-పతాకా-విరాజితః, తస్య, రథః = చూడు! బంగారు వేదిక గుర్తు జెండాతో ఉన్న అతని రథం,

ధర్మజమ్, ప్రతి, ఏవ, ధావతి = ధర్మరాజు వైపే ఉరుకుతూ ఉంది.

**మా భైషీ రహమస్మి గాణ్డివధరో, నిస్సంశయం సంచర,**

**ద్రోణాత్త్వాం భుజశాలినః సుఖతరం రక్షేయ మిత్యగ్రజం ,**

**బీభత్సు స్త్వవదత్, తథాపి, కథమస్యాస్త్రాణి తాన్యేవ యా-**

**న్యాత్తాని స్వయమాత్మనాపిచ గురోస్తస్మాన్నిరుంధంతి తం? 53**

మా, భైషీః, గాణ్డివ-ధరః, అహమ్, అస్మి = 'భయపడద్దు. గాండీవిని, నేనున్నా....'

నిః-సంశయమ్. సంచర. = ' నిర్భయంగా తిరుగు....'

భుజ-శాలినః, ద్రోణాత్, త్వామ్, సుఖతరమ్, రక్షేయమ్, ఇతి = ' మొనగాడైన ద్రోణుడి బారినుండి నిన్ను అవలీలగా రక్షిస్తా.' అని,

అగ్రజమ్, బీభత్సుః,తు, అవదత్. తథా,అపి=తన అన్నతో అర్జునుడైతే అన్నాడు గాని,

యాని, స్వయమ్, ఆత్మనా, అపి, చ, తస్మాత్, గురోః, ఆత్తాని = ఏ అస్త్రాలు తాను స్వయంగా గురువు దగ్గరే నేర్చుకొన్నాడో

అస్య,తాని, ఏవ, అస్త్రాణి, తమ్, కథమ్, నిరుంధంతి ? = తన అవే అస్త్రాలు అదే గురువును ఎట్లా ఆపగలవు?

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

**కృశానుః** గంధర్వరాజ! కిం తథావిధా శ్శిష్యా అపి న సంతి యే ప్రతిభావిశేషేణ గురూనతిక్రామంతి? ఆధారవిశేషేణ యథా దీపః ప్రభావత్తరో భవతి, తథా విద్యాచ ప్రతిభాతిశయేన విశిష్యతే.

అపిచ, ఫల్గునస్తు,

గంధర్వరాజ! = గంధర్వరాజా!

ప్రతిభా-విశేషేణ, యే, గురూన్, అపి, అతిక్రామంతి, తథావిధాః, శిష్యాః, అపి, న కిమ్, సంతి?= ప్రతిభావిశేషంతో గురువులనే మించిపోయే శిష్యులు మాత్రం ఉండరా?

యథా,దీపః, ఆధార-విశేషేణ, ప్రభావత్తరః, భవతి,తథా, = ఎట్లైతే దీపం తానున్న చోటునుబట్టి ఎక్కువ కాంతిని ఇస్తుంటుందో,అలా,

విద్యా, చ, ప్రతిభా-అతిశయేన, విశిష్యతే = చదువుకూడ నేర్చినవాడి ప్రతిభనుబట్టి అతిశయిస్తూ ఉంటుంది.

అపి,చ, ఫల్గునః, తు = అదీగాక, అర్జునుడంటే,

న కేవలం ద్రోణసుశిక్షితోఽయం,
అభ్యస్తవాన్ దేవవిభో ర్హరాచ్చ,
అస్త్రాణి యద్ద్రోణజయైకలాభా-
న్యతో న జయ్యో గురుణేతి మన్యే! 54

అయమ్, కేవలమ్, ద్రోణ-సు-శిక్షితః. = ఇతడు ఒక్క ద్రోణుడిదగ్గర బాగా నేర్చుకొన్న వాడే కాక,

దేవ-విభోః, హరాత్, చ = ఇంద్రుడి దగ్గరా, శివుడి దగ్గరా కూడ,

యత్-ద్రోణ-జయ-ఏక-లాభాని, అస్త్రాణి,అభ్యస్తవాన్ = ఈ ద్రోణుణ్ణి గెలవటానికే అస్త్రాలు నేర్చుకొన్నాడు. ( = ఏ ద్రోణుడిని గెలవటమే ఫలితంగా ఉండే అస్త్రాలను)

అతః, గురుణా, న, జయ్యః, ఇతి, మన్యే = అందుకని, ద్రోణుడికి ఇతడు ఓడిపోడని

అనుకొంటా.

*(వనవాసంలో ఉన్నప్పుడు అర్జునుడు తపస్సు చేసి శివుణ్ణి మెప్పించి పాశుపతం అనే గొప్ప అస్త్రాన్ని సాధించాడు. అప్పుడే మిగిలిన దిక్పాలకులు కూడ అనేకాస్త్రాలను ఇచ్చారు. )*

*ఛందస్సు : ఉపజాతి . 1, 4 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ . 2, 3 పాదాలు ఇంద్రవజ్ర- త త జ గ గ .*

**విశ్వావసుః** సునాసీరసూనుః కుంభసంభవం యోద్ధుం వా జేతుం వా న శక్త ఇతి న, కింతు, గురుపరాభవపాపశంకితో భవతీతి.

**సునాసీర-సూనుః, కుంభసంభవమ్, యోద్ధుమ్, వా, జేతుమ్, వా, శక్తః,న, ఇతి, న = అర్జునుడు ద్రోణుడితో పోరటానికో, అతన్ని ఓడించటానికో చాలడని కాదు. గురు-పరాభవ-పాప-శంకితః, భవతి, ఇతి = గురువును పరాభవిస్తే వచ్చే పాపానికి జంకుతాడేమో అని!**

**కృశానుః** శంకితో భవతి చేత్, కిం నాస్తి వాసుదేవః? పునరుప్యుపదేశై ర్బోధయతి! భ్రాతృపరాభవోపి గురుపరాభవా త్కథం న్యూనతరః?

**శంకితః, భవతి, చేత్, వాసుదేవః, అస్తి, కిమ్, న? = జంకితే కృష్ణుడు లేడా ఏం? పునః, అపి, ఉపదేశైః, బోధయిష్యతి = మళ్ళీ ఉపదేశాలతో బోధిస్తాడు.భ్రాతృ-పరాభవః, అపి, గురు-పరాభవాత్. కథమ్. న్యూనతరః = అన్నయొక్క అవమానం మాత్రం గురువుయొక్క అవమానం కంటే ఎట్లా తక్కువౌతుంది ?**

**విశ్వావసుః** కృశానో! భక్షిష్యమాణస్య రసపృచ్ఛయా కిం? పశ్య, ఘోరం తుములయుద్ధం వర్తతే. ద్వంద్వయుద్ధాని చ వర్తంతే. సేనాపతి-

ద్వయం, శకునిసహదేవౌ, వివింశతిభీమసేనౌ, భూరిశ్రవః

శిఖండినౌ, లక్ష్మణక్షత్రదేవౌ, నకులశల్యౌ, ధృష్టకేతుశారద్వతౌ,

చేకితానవృషసేనౌ, విరాటకర్ణౌ, ద్రుపదదుశ్శాసనౌ చ పరస్పరం

శరవర్షేణాచ్ఛాదయంతి. ఇతః ప్రేక్షస్వ.

కృశానో! భక్షిష్యమాణస్య, రస-పృచ్ఛయా, కిమ్? = కృశానూ! తినబోయేదాని రుచి అడగటమెందుకు?

పశ్య, తుముల-యుద్ధమ్, ఘోరమ్, వర్తతే. ద్వంద్వ-యుద్ధాని, చ, వర్తంతే. = చూడు! దొమ్మి పోరు ఘోరంగా నడుస్తున్నది. జంటపోరులు కూడ సాగుతున్నవి.

సేనాపతి-ద్వయమ్, శకుని-సహదేవౌ, వివింశతి-భీమసేనౌ= ఇద్దరు సేనాపతులూ, శకునీ సహదేవుడూ, వివింశతీ భీముడూ,

భూరిశ్రవః-శిఖండినౌ,లక్ష్మణ-క్షత్రదేవౌ, నకుల-శల్యౌ = భూరిశ్రవస్సూ శిఖండీ, లక్ష్మణుడూ క్షత్రదేవుడూ, నకులుడూ శల్యుడూ,

ధృష్టకేతు-శారద్వతౌ, చేకితాన-వృషసేనౌ, విరాట-కర్ణౌ = ధృష్టకేతువూ కృపుడూ, చేకితానుడూ వృషసేనుడూ, విరాటుడూ కర్ణుడూ,

ద్రుపద-దుశ్శాసనౌ,చ = ద్రుపదుడూ దుశ్శాసనుడూ, పరః-పరమ్, శర-వర్షేణ, ఆచ్ఛాదయంతి =ఒకళ్ళనొకళ్ళు బాణవర్షంలో ముంచుకొంటున్నారు.

ఇతః, ప్రేక్షస్వ = ఇటుపక్క  చూడు.

*( మూలంలో చెప్పిన జంటలకు, ఈ జంటలకు కొద్దిగా భేదం ఉన్నది.)*

**మత్తేభాంగశిలా, ఉ స్థి చూర్ణసికతా, కేశాళిశైవాలినీ,**

**మేదస్సంచయకర్దమా, శకలితచ్ఛత్రాళిడిణ్డీరిణీ,**

భ్రామ్యత్స్యందనరాజిఘోరమకరా, వల్గద్ధయావర్తినీ,

సృష్టా రక్తనదీహ వీరనివహై ర్దృగ్భీషణా వర్తతే 55

మత్త-ఇభ-అంగ-శిలా = మదపుటేనుగుల శరీరాలు బండరాళ్ళుగా కలది, అస్థి-చూర్ణ-సికతా = ఎముకలపొడి ఇసుకగా కలది,

కేశ-ఆళి-శైవాలినీ = జుట్టు కట్లు అనే పాచి కలది,

మేదః, సంచయ-కర్దమా = కొవ్వు కుప్పలు బురదగా కలది,

శకలిత-ఛత్ర-ఆళి-డిండీరిణీ = చీలిపోయిన గొడుగుల రాశులు అనే నురుగులు కలది,భ్రామ్యత్-స్యందన-రాజి-ఘోర-మకరా = గుంపులుగా తిరిగే రథాలు భయంకరమైన మొసళ్ళుగా కలది, వల్గత్-హయ-ఆవర్తినీ = దూకే గుర్రాలు అనే సుడులు కలది ,వీర-నివహైః, సృష్టా,= వీరుల జట్లు సృష్టించినది, ఐన, రక్త-నదీ, ఇహ,దృగ్భీషణా,వర్తతే = రక్తనది, ఇక్కడ చూడటానికి భయంకరంగా ఉంది.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**కృశానుః** అగ్రజ!సర్వదిశావలోకనా దావాభ్యా మేకమపి సాకల్యేన వీక్షితుం న శక్యతే. తస్మా దేతయోః పౌరవాభిమన్య్వోః సంగ్రామ మేవ ప్రేక్షిష్యావహే.

అగ్రజ! = అన్నా!

సర్వ-దిశా-అవలోకనాత్ = అన్నివైపులా చూస్తుండటంవల్ల,
ఆవాభ్యామ్, ఏకమ్, అపి, సాకల్యేన, వీక్షితుమ్, న శక్యతే = మనకు ఒక్కటికూడా సమగ్రంగా చూడటానికి వీలుకావటం లేదు.

తస్మాత్, ఏతయోః, పౌర-అభిమన్యోః, సంగ్రామమ్, ఏవ, ప్రేక్షిష్యామహే = కాబట్టి, ఈ పౌరవుడు, అభిమన్యుడు, వీళ్ళిద్దరి పోరు మాత్రం చూద్దాం.

**విశ్వావసుః** (దృష్ట్వా) సాధు సౌభద్ర! సాధు! సమరమహాగ్రంథే పితుర ప్యధికతర మధీతం త్వయా.

( దృష్ట్వా = అటు చూసి )

సాధు, సౌభద్ర! సాధు! = భలే అభిమన్యూ, భలే!

సమర-మహా-గ్రంథే, పితుః,అపి,త్వయా, అధికమ్,అధీతమ్= యుద్ధమనే పుస్తకంలో, నీ తండ్రికంటే ఎక్కువే చదివావు!

(నేపథ్యే)

**జ్ఞాతం తదైవ శౌర్యం తే** ( యుధ్యసే పౌరవేణేతి
**పౌరవం యుధ్యసే యదా!** శౌర్యం ఖ్యాతి తదేవ తే )
**రే పార్థపుత్ర! తం ముంచ !,**
**హతో ఽ సి గదయానయా.** 56

( నేపథ్యే – తెరలో )

రే! పార్థపుత్ర! = ఒరేయ్! అభిమన్యూ!

పౌరవమ్,యదా, యుధ్యసే, తదా, ఏవ, తే, శౌర్యమ్, జ్ఞాతం = ఆ పౌరవుడితో పోరాడుతున్నావంటేనే నీ శౌర్యం తెలిసిపోయింది.

{ పౌరవేణ,యుధ్యసే,ఇతి,తత్,ఏవ,తే,శౌర్యం,ఖ్యాతి = 'పౌరవుడితో పోరుతున్నావు' అనే ఆ విషయమే, నీ మొనగాడితనాన్ని చెప్పుతున్నది. }

తమ్, ముంచ. = వాణ్ణి వదిలి వేయి!

అనయా, గదయా, హతః, అసి = ఈ గద దెబ్బకు చచ్చావే నీవు!

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**కృశానుః** అగ్రజ! శ్రుతమ్? నిహతరథాశ్వసారథిం పౌరవం కేశేషు

గృహీత్వా, అపకర్షంత మభిమన్యుం ప్రత్యభిపతత స్సైంధవస్య
సావలేపాలాపా ఇమే. శృణువః కథమసౌ ప్రతివదతీతి.

అగ్రజ! శ్రుతమ్? = అన్నా! విన్నావా?

నిహత-రథ-అశ్వ-సారథిమ్, పౌరవమ్, కేశేషు, గృహీత్వా, అపకర్షంతమ్= రథాన్నీ గుర్రాలనూ సారథినీ చంపి పౌరవుణ్ణి జుట్టుపట్టి ఈడుస్తున్న,

అభిమన్యుమ్, ప్రతి,అభిపతతః, సైంధవస్య, స-అవలేప-ఆలాపాః,ఇమే= అభిమన్యుడి మీదికి దూకుతున్న సైంధవుడి గర్వపు మాటలివి.

అసౌ, కథమ్, ప్రతివదతి,ఇతి, శృణువః = అభిమన్యుడు ఎట్లా సమాధానమిస్తాడో విందాం.

## (నేపథ్యే)

అరే దురాత్మన్! తదా కాంతారే మమ పితరస్తు త్వయా కృతమ్
పాంచాలీపరామర్శమపి దుస్సలానిమిత్తేన మర్షయిత్వా త్వా
మముంచన్. అధునా కో ముంచతి? కో రక్షతి?

( నేపథ్యే = తెరలో )

అరే! దురాత్మన్! = ఒరే పాపీ!

మమ, పితరః,తు, తదా, కాంతారే, త్వయా, కృతమ్, పాంచాలీ-పరామర్శమ్,అపి=మా తండ్రులంటే, ఆనాడు అడవిలో, నువ్వు చేసిన ద్రౌపదీపరాభవం కూడ,

దుస్సలా-నిమిత్తేన, మర్షయిత్వా, త్వామ్, అముంచన్. = దుస్సల కారణంగా సహించి, నిన్ను వదలిపెట్టారు గాని,

అధునా, కః, ముంచతి ? కః, రక్షతి ? = ఇప్పుడు ఎవడు వదలి వేస్తాడు, ఎవడు కాపాడతాడు ?

*( పాండవుల వనవాసకాలంలో ఒకనాడు కుటీరంలో ఒంటరిగా ఉన్న ద్రౌపదిని, అటుగా పోతున్న సైంధవుడు అపహరించాడు. భీమార్జునులు వాణ్ణి చావగొట్టారు.*

*కౌరవుల చెల్లెలు దుస్సలకు భర్త గదా అని ధర్మరాజు దయ తలచి వాడిని వదలిపెట్టాడు. ఆ పరాభవంతో అతడు,శివుణ్ణి తపస్సుతో మెప్పించి, అర్జునుడు తప్ప మిగిలిన నలుగురు పాండవులను ఒకనాడు  ఓడించగలిగేటట్లు వరం పొందాడు. అందుకనే పదమూడవనాడు, అర్జునుడు లేనప్పుడు ఒంటరిగా పద్మవ్యూహంలో పోరుతున్న  అభిమన్యుణ్ణి చేరకుండా మిగిలిన పాండవులను ఆపగలిగాడు.)*

**విశ్వావసుః** సుష్ఠూక్తం సౌభద్ర! అనుజ! అపి పశ్యసి చాకచక్య మభిమన్యోః!

**రక్తాననః ఫలకశాతకృపాణపాణిః**
**దృగ్భీకరో యువహరి ర్ద్విరదం ప్రతీవ.**
**ఆయాతి సింధునృపతిం ప్రతి పార్థపుత్రో,**
**నాస్త్యేవతస్య సమరస్య కథా , హతో ఽసౌ.** 57

సుష్ఠు, ఉక్తమ్, సౌభద్ర!  = బాగా అన్నావు, అభిమన్యూ!

అనుజ! అపి, పశ్యసి, అభిమన్యోః, చాకచక్యమ్ ? =తమ్ముడూ! చూస్తున్నావా, అభిమన్యుడి చాకచక్యం ?

రక్త-ఆననః, ఫలక-శాత-కృపాణ-పాణిః, దృక్-భీకరః = జేగురించిన ముఖంతో, డాలూ పదునైన కత్తీ చేతబట్టి, చూపులకు భయంకరంగా ఉండి,

యువ-హరిః, ద్విరదమ్, ప్రతి, ఇవ = సింహపు పిల్ల ఏనుగు మీదికి వచ్చినట్లు,

పార్థపుత్రః, సింధు-నృపతిమ్, ప్రతి, ఆయాతి = అభిమన్యుడు సైంధవుడి మీదికి వస్తున్నాడు.

తస్య, సమరస్య, కథా, ఏవ, నాస్తి. హతః, అసౌ = ఇక అతడు యుద్ధం చెయ్యటం అన్న మాటే లేదు. చచ్చాడే.

*ఛందస్సు : వసంతతిలక.  లక్షణం: త భ జ జ గ గ .*

**కృశానుః** అహో! ఘోరం! తథా ప్రస్కందమానే సౌభద్రే

మధ్యేమార్గం విజయతనయస్యైష మద్రాధినాథో
ఘోరాం శక్తిం క్వణితవలయామ్ సైంధవత్రాణబుద్ధ్యా
గర్జన్ వర్షాజలధర మివ భ్రామయిత్వా వ్యముంచత్ ,
వేగేనాస్మిన్ పరిపతతి సేయం యమస్యేవ దణ్డః. 58

అహో! ఘోరమ్! సౌభద్రే, తథా, ప్రస్కందమానే, = అయ్యో! ఘోరం! అభిమన్యుడు అలా దూకుతూ ఉండగా ,

విజయ-తనయస్య, మధ్యేమార్గమ్ , ఏషః, మద్ర-అధినాథః, సైంధవ-త్రాణ-బుద్ధ్యా = అభిమన్యుడి మధ్యదారిలో, ఇడుగో శల్యుడు, సైంధవుణ్ణి కాపాడే ఉద్దేశంతో,
వర్షా-జలధరః, ఇవ, గర్జన్ = వానకారు మబ్బు లాగా గర్జిస్తూ,
ఘోరామ్, శక్తిమ్, క్వణిత-వలయామ్, భ్రామయిత్వా, వ్యముంచత్ = భయంకరమైన శక్తిబాణాన్ని , దానికున్న చుట్లు గణగణ మోగేటట్లు గిరగిర తిప్పి, విసరి వేసాడు.
సా, ఇయమ్, యమస్య, దణ్డః, ఇవ, వేగేన, అస్మిన్, పరిపతతి = ఆ శక్తి, ఇదుగో, యమదండం లాగా వేగంగా వచ్చి అభిమన్యుడిమీద పడుతూ ఉంది.
*ఛందస్సు : మందాక్రాంత. లక్షణం : మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతులు.*

**విశ్వావసుః** అలం త్రాసేన. ప్రేక్షస్వ.
**ఆత్మశత్రువరూథిన్యై**
**మోదయన్ భీషయన్నసౌ,**
**శక్తిం నిగృహ్య తామేవ**
**ప్రత్యుపక్షేప్స్యతి ధ్రువమ్.** 59

అహో! ప్రత్యుపక్షిప్తయా శక్త్యా శల్యస్య యంతా యమోపాంత మగమత్.

త్రాసేన,అలం = భయపడవద్దు.

అసౌ, ఆత్మ-శత్రు-వరూథిన్యౌ, మోదయన్, భీషయన్ = ఈ అభిమన్యుడు, తన సైన్యాన్ని సంతోషపరుస్తూ, ఎదుటిసైన్యాన్ని భయపెడుతూ,
ధ్రువమ్, తామ్, శక్తిమ్, ఏవ, నిగృహ్య, ప్రత్యుపక్షేప్స్యతి = తప్పక అదే శక్తిని పట్టుకొని ఎదురు విసరి వేస్తాడు .
*ఛందస్సు : అనుష్టుప్పు.*

అహో! ప్రత్యుపక్షిప్తయా, శక్త్యా, శల్యస్య, యంతా,యమ-ఉపాంతమ్,అగమత్= ఆహా! తిప్పికొట్టిన శక్తి దెబ్బకు, శల్యుడి సారథి యముడి దగ్గరకు చేరుకొన్నాడు.

**కృశానుః** కుమారపరాక్రమదిదృక్షయా రిపవోపి కుతూహలవంత ఇతి హేతో రాత్మనాం ద్వంద్వయుద్ధాని పరిత్యజ్య విరాటద్రుపద-సాత్యకిధృష్టకేతు శిఖణ్డిధృష్టద్యుమ్నధర్మజయమళాదయ స్సర్వే ఇత ఏవ సంఘీభవంతి. శక్తివైఫల్యామర్షితో గదాదణ్డం ధృత్వా పునరపి మద్రపతిః సౌభద్రం ప్రత్యభిపతతి.

కుమార-పరాక్రమ-దిదృక్షయా, రిపవః, అపి, కుతూహలవంతః, ఇతి, హేతోః = కుర్ర వాడి పరాక్రమం చూడ్డానికి శత్రువులు కూడ కుతూహలపడుతున్నారన్న కారణంతో, ఆత్మనామ్, ద్వంద్వ-యుద్ధాని, పరిత్యజ్య = తమ తమ ద్వంద్వయుద్ధాలను ఆపేసి, విరాట-ద్రుపద-సాత్యకి-ధృష్టకేతు-శిఖండి-ధృష్టద్యుమ్న-ధర్మజ-యమళ-ఆదయః = విరాటుడు, ద్రుపదుడు, సాత్యకి, ధృష్టకేతువు, శిఖండి, ధృష్టద్యుమ్నుడు, ధర్మరాజు, నకులుడు, సహదేవుడు, మొదలైన వాళ్ళు,
సర్వే ,ఇతః, ఏవ, సంఘీభవంతి = అందరూ ఇటే గుమి కూడుతున్నారు.
శక్తి-వైఫల్య-అమర్షితః, గదా-దణ్డమ్, ధృత్వా = తన శక్తి వమ్ముకావటంతో కోపం వచ్చి,

గదాదండం తీసుకొని,

మద్రపతిః, పునః, అపి, సౌభద్రమ్, ప్రతి, అభిపతతి = శల్యుడు మళ్ళీ అభిమన్యుడి మీదికి వచ్చి పడుతున్నాడు.

**విశ్వావసుః** ఇదం ప్రేక్షణీయమర్జునేన. కురుసేనాపయోధి మంథాయమానం సుతం వీక్ష్య హృష్యతి.

ఇదమ్, అర్జునేన, ప్రేక్షణీయమ్ = ఇది అర్జునుడు చూడవలసింది.

కురు-సేనా-పయోధి-మంథాయమానమ్, సుతమ్, వీక్ష్య, హృష్యతి = కౌరవసేనా సముద్రాన్ని కవ్వంలాగా మథిస్తున్న కొడుకును చూసి మురిసిపోతాడు.

**కృశానుః** అర్జున ఏవాస్తి చేత్సుతస్య నావసర ఏవ సమరాయ. అసమరక్షమం ఖల్వస్య వయో బాలస్య!

అర్జునః, ఏవ, అస్తి, చేత్, సుతస్య, సమరాయ, అవసరః, ఏవ, న = అర్జునుడే ఉంటే, కొడుకు యుద్ధంచేసే పనే ఉండదు.

అస్య, బాలస్య, అసమరక్షమమ్, వయః, ఖలు! = ఈ కుర్రవాడిది యుద్ధం చేయదగ్గ వయసు కాదు గదా!

*( అర్జునుడు ఉంటే అభిమన్యుడు యుద్ధం చేయడు/చేయనక్కర లేదు అనేది, అసంగతం. అభిమన్యుడు తొలినుండీ పోరుతూనే ఉన్నాడు. కరుణరసవర్ధకంగా ఉండటానికి ఇలా తండ్రిచాటు పసివాడని చెప్పి ఉంటారు కవులు. అది అలా ఉండగా, అప్పటికి అభిమన్యుడికి దాదాపు 30/35 ఏళ్ళ వయసు ఉన్నప్పటికీ, ఆ నాటి ప్రమాణాలనుబట్టి అతడిని కుర్రవాడిగానే లెక్కిస్తారు. ఐతే, యుద్ధం నాటికి అభిమన్యుడికి 16 ఏళ్ళని కొందరు అంటారుగాని, అది తప్పు. ఈ కవులు కూడ, ఆరవ అంకంలో, అర్జునుడిచేత అభిమన్యుడిని ఉద్దేశించి '...పది పదారేండ్లు పై బడిన కొడుకు... ' అని అనిపిస్తారు. అది కూడ కేవలం కరుణరసపోషణం కోసమనే అనుకోవాలి.)*

**విశ్వావసుః** కుమారేణ యుధ్యమానమపి శల్యం తూష్ణీం ప్రేక్షంతే
ఏతే సర్వే యోధాః. కో ను హేతుః!

గణ్డే, మృదుల-మృదులే. పీనౌ, కరౌ, ఇత-జానుకౌ = చెంపలు ఎంతో మృదువుగా ఉంటాయి, దృఢమైన చేతులు మోకాళ్ళు తాకుతుంటాయి.

విజయ-తనయస్య, ఏతత్, రూపమ్, మే, విస్మృతిమ్, న, ఏతి = అర్జునుడి కొడుకుయొక్క ఈ రూపం, నాకు మరపురావటం లేదు.

అహో! అయమ్, శోకః, అర్జునేన, సుభద్రయా, కథం, సహ్యః = అయ్యో! ఈ దుఃఖాన్ని, అర్జునుడు సుభద్ర ఎలా తట్టుకొంటారు?

ఛందస్సు : హరిణి . లక్షణం: న స మ ర స ల గ . 6, 4 ల తర్వాత యతులు, )

సౌందర్యవిక్రమనిధాన మభుక్తభోగం,
స్నిగ్ధం గుణాకర మనన్యసమాన మేనం,
శక్ష్యంతి కే పితృజయాయ పణీకృతాసుమ్,
విస్మర్తు మన్వయవిభూషణ మగ్రపుత్రమ్ ? 108

సౌందర్య-విక్రమ-నిధానమ్, అభుక్త-భోగమ్ = అందానికీ, పరాక్రమానికీ నిధి లాంటి వాడూ, సుఖాలేవీ అనుభవించనివాడూ,

స్నిగ్ధమ్, గుణాకరమ్ = ప్రేమగా ఉండేవాడూ, సుగుణాలకు గనిలాంటి వాడూ,

పితృ-జయాయ, పణీకృత-అసుమ్ = తన తండ్రుల గెలుపుకోసం ప్రాణాలను పణంగా పెట్టినవాడూ,

అన్వయ-విభూషణమ్, అగ్ర-పుత్రమ్, కే, విస్మర్తుమ్, శక్ష్యంతి ? = కులానికే అలంకారం లాంటివాడూ, ఐన పెద్దకొడుకును, ఎవరు మరవగలరు ?

ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .)

కర్ణస్పృర్శివిశాలనేత్రయుగళం జ్యోత్స్నాస్మితాంకాధరమ్,
భ్రామ్యద్భంభరపక్షపంక్తిరుచిరశ్మశ్రుద్వయం ఘోన్నసమ్,
అర్ధేందుప్రతిఫాల, ముజ్జ్వలరుచి ద్రష్టుం సుతస్యాననమ్,
పూర్ణేందో స్పృహపాత్రి, హా! నఖలుమే భాగ్యం కులధ్వంసినః! 109

కర్ణ-స్పృర్శి-విశాల-నేత్ర-యుగళమ్= చెవులను తాకుతూ ఉండే విశాలమైన కళ్ళతో,

జ్యోత్స్నా-స్మిత-అంక-అధరమ్= వెన్నెలలాంటి చిరునవ్వే తన గుర్తుగాఉండే పెదవితో,

భ్రామ్యత్-బంభర-పక్ష-పంక్తి-రుచిర-శ్మశ్రు-ద్వయ-ఉద్భాసితమ్= ఎగిరే తుమ్మెదల రెక్కలలాంటి రెండు మీసాలతో ,

ప్రోన్నసమ్ = ఎత్తైన ముక్కుతో,

అర్ధ-ఇందు-ప్రతి-ఫాలమ్, ఉజ్జ్వల-రుచి, పూర్ణ-ఇందోః, సహపాఠి = అర్ధచంద్రుడికి సమానమైన నుదురుతో, ధగధగలాడే కాంతితో, పూర్ణచంద్రుడికి సాటి వచ్చేదైన

సుతస్య, ఆననమ్, ద్రష్టుమ్, కుల-ధ్వంసినః, మే, భాగ్యమ్, న, ఖలు! = కొడుకు ముఖం చూసుకోవటానికి, కులనాశకుణ్ణైన నాకు అదృష్టం లేదు గదా!

ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.

ధిక్ మమ దురాశామ్!

**అద్య యుద్ధజయలుబ్ధమతే ర్మే**
**దుష్కృతేన, సుకృతీ స కిరీటీ ,**
**స్నిగ్ధపుత్రముఖదర్శనభాగ్య-**
**భ్రష్టదీననివహే కిము గణ్యః ?** 110

ధిక్, మమ, దురాశామ్! = ఛీ! నా దురాశ పాడు గాను!

అద్య, యుద్ధ-జయ-లుబ్ధ-మతేః, మే, దుష్కృతేన = నేడు యుద్ధంలో గెలుపు కోసం కక్కుర్తి పడ్డ నా పాడుపని వల్ల,

సుకృతీ, సః, కిరీటీ, = పుణ్యాత్ముడైన ఆ అర్జునుడు కూడ,

స్నిగ్ధ-పుత్ర=ముఖ-దర్శన-భాగ్య-భ్రష్ట-దీన-నివహే, గణ్యః, కిము ! = ఇష్టమైన కొడుకు ముఖం చూసుకొనే అదృష్టానికి దూరమైన అభాగ్యులలో లెక్క పడుతున్నాడా ?

ఛందస్సు : స్వాగతం లేక స్వాగత. లక్షణం : ర న భ గ గ . )

**యుయుత్సుః** అగ్రజ! అలంపరిదేవనేన. కేషాం నామ న ప్రియతమా స్స్వయా స్తనూజాః? ప్రియతాప్రియతాదిక మస్మాక మేవ న పున

ర్మృత్యుదేవతాయాః. అన్యచ్చ, వత్సస్తు పరం బాలః. నాయం సహస్రక్రతూణాం ప్రయోక్తా,న వా ఆసాదిత దివ్యవర్షితసువర్ణ-వృష్టిః, న షోడశమహాదానాన్యకరోత్, న వా శివధనుషో భంక్తా, నవా గంగావతారకః, న గోరూపాం పృథ్వీం దుదోహ, నవా లాలిత-లక్షభార్యః, నవా ఏకవింశతివారాన్ క్షత్రియాన్వయాన్ సంజహార. కేనాపి వినా,యౌవన ఏవ లోకాంతరగతం తం అతివేలం శోచితుం నార్హసి.

అగ్రజ! పరిదేవనేన, అలమ్. = అన్నా! ఇంతగా దుఃఖించవద్దు.

కేషామ్, నామ, స్వీయాః, తనూజాః, ప్రియతమాః ? = ఎవరికిమాత్రం తమ కొడుకులు ఇష్టులు కారు?

ప్రియతా-అప్రియతా-ఆదికమ్, అస్మాకమ్,ఏవ, న,పునః, మృత్యు-దేవతాయాః= ఇష్టం, అనిష్టం, అనేవి మనకే కాని, మరి మృత్యుదేవతకు ఉండవు .

అన్యత్, చ, వత్సః, తు, పరమ్, బాలః= ఇంకొకటి, అభిమన్యుడేమో చాలా చిన్నవాడు.

అయమ్, శత-క్రతూణామ్, ప్రయోక్తా, న = ఇతడు నూరు యాగాలు చేయలేదు, (దిలీపుడు)

ఆసాదిత-దివ్య-వర్షిత-సువర్ణ-వృష్టిః, న, వా = దేవతలచేత కనకవర్షం కురిపించుకొన్న వాడూ కాదు. ( సుహోత్రుడు )

షోడశ-మహా-దానాని, అకరోత్, న, వా = పదహారు రకాల మహాదానాలనూ చేయ లేదు. ( అంగుడు )

శివ-ధనుషః, భంక్తా, న = శివధనుస్సును విరచినవాడూ కాదు. ( శ్రీరాముడు )

గంగా-అవతారకః, న, వా. = గంగను భూమికి దించినవాడూ కాదు. ( భగీరథుడు)

గో-రూపామ్, పృథ్వీమ్, న, దుదోహ = ఆవు రూపంలో ఉన్న భూమినుండి పాలు పిండినవాడూ కాదు. ( పృథువు )

లాలిత-లక్ష-భార్యః, న, వా = లక్ష మందిని భార్యలను లాలించినవాడూ కాదు. ( శశి బిందుడు)

ఏక-వింశతి-వారాస్, క్షత్రియ-అన్వయాస్, న, సంజహార, వా = ఇరవై ఒక్క సార్లు రాజ వంశాలను సంహరించనూ లేదు. (పరశురాముడు)

కేన, అపి, వినా, యౌవనే, ఏవ, లోక-అంతర-గతమ్, తమ్ = ఏమీ లేకుండానే, చిన్నతనం లోనే గతించిన ఆ యువకుడిని గురించి,

అతివేలమ్, శోచితుమ్, న, అర్హసి = నీవు ఇంత ఎక్కువగా దుఃఖించకూడదు.

**యుధిష్ఠిరః** వత్స! యుయుత్సో! అనుభూతసమస్తభోగానాం
షోడశమహారాజానాం అనేన కథం సాదృశ్యం!

వత్స! యుయుత్సో! = నాయనా, యుయుత్సూ!

అనుభూత-సమస్త-భోగానామ్,షోడశ-మహా-రాజానామ్,అనేన,సాదృశ్యమ్,కథమ్?= అన్నిభోగాలనూ అనుభవించిన షోడశమహారాజులకూ ఈ బాలుడికీ పోలిక ఎలా?

యస్మిన్ ప్రత్యయమేత్య వంశకర ఇత్యస్మై రణాయార్జునః
సంసిద్ధో ఽ భవ, దాత్మజః ప్రథమతో నష్టస్స ఏవాస్తి చేత్,
కో లాభ స్సమరాత్? కథంకథమపి ప్రాప్తా జ్జయాద్వా? సదా
సంరక్ష్యాత్మసుతాసునిష్క్రయకృతిప్రాప్తే ఫలే కిం సుఖం? 111

వంశ-కరః, ఇతి, యస్మిన్, ప్రత్యయమ్, ఏత్య = కులం నిలబెడతాడని ఎవరిని నమ్ముకొని

అర్జునః,అస్మై, రణాయ, సన్నద్ధః, అభవత్ = అర్జునుడు ఈ యుద్ధానికి సిద్ధపడ్డాడో,

సః, ఆత్మజః, ఏవ, ప్రథమతః, నష్టః, అస్తి, చేత్ = ఆ కొడుకే ముందుగా మరణిస్తే,

సమరాత్, కథం, కథం, అపి, ప్రాప్తాత్, జయాత్, వా, కః, లాభః = యుద్ధంవల్ల గానీ, ఎలాగో ఒకలాగ లభించిన గెలుపువల్ల గానీ, ఏమిటి లాభం ?

సదా-సంరక్ష్య-ఆత్మ-సుత-అసు-నిష్క్రయ-కృతి-ప్రాప్తే, ఫలే = ఎప్పుడూ కాపాడుకో

వలసిన కొడుకుల ప్రాణాలను పణంగా పెట్టటం ద్వారా ఫలితం సిద్ధిస్తే,

సుఖమ్,కిమ్? = ఏం  సుఖం ?

*ఛందస్సు : శార్దూలం  . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత  యతి .*

**ద్రౌపదీ.** **(బాష్పం మార్జయంతీ)** కుమార! పాణ్డవకులాంకూర

స్త్వమేవ ప్రథమం గంతవ్యో ఽభవః కిం? అథాస్మాక ముత్తరా-

గర్భస్థ జరాయుపిణ్డ ఏవాధారః ?

( బాష్పం, మార్జయంతీ = కన్నీళ్ళు తుడుచుకొంటూ )

కుమార! పాణ్డవ-కుల-అంకూరః, త్వమ్, ఏవ, ప్రథమమ్, గంతవ్యః, అభవః, కిమ్?=

నాయనా! పాండవకులానికి మొలకవు నువ్వే ముందు పోవలసినవాడివయ్యావా?

అథ, అస్మాకమ్, ఉత్తరా-గర్భస్థ-జరాయు-పిణ్డః, ఏవ, ఆధారః ? = ఇక మాకు ఉత్తర

కడుపులోని పసిగుడ్డే ఆధారమా?

**ధర్మరాజః** పాంచాలి! పరం మూఢాసి. కస్మాన్మిథ్యామనోరథాన్ సంచినోషి?

దుర్భరగర్భభరాలసాయా నిగృహీతభర్తృవియోగశోకాయా

స్సజీవాయా నను తస్యాః కథా! హా! అనుజాః! యుష్మాక మపి

సమయోచితా బుద్ధి ర్నావిరభవత్!

పాంచాలి! పరమ్. మూఢా, అసి. = ద్రౌపదీ! మరీ వెర్రిదానివౌతున్నావు.

కస్మాత్,మిథ్యా-మనోరథాన్, సంచినోషి?= ఎందుకు వట్టి కోరికలు పోగుచేసుకొంటావు?

దుర్భర-గర్భ-అలసాయాః,నిగృహీత-భర్తృ-శోకాయాః,సజీవాయాః,నను!= దుర్భరమైన

గర్భవేదననూ, భర్త మృతివల్ల వచ్చిన శోకాన్నీ తట్టుకొని బతికితే కదా

తస్యాః, కథా,  =  ఆమె సంగతి ?

హా! అనుజాః, యుష్మాకమ్, అపి, సమయ-ఉచితా, బుద్ధిః, న, ఆవిరభవత్ = అయ్యో!

తమ్ముళ్ళూ! మీకైనా సమయానికి తగ్గ బుద్ధి పుట్టలేదు!)

**మూఢాలోచనయా మయైవ నిహతో బాలః యుధే ప్రేషితః,**

కా హాని ర్మమ సంభవిష్యతి గురు ర్మాం మగ్రహీష్య ద్యది?

గాంధారీ సపృథా కథంచి దపి మాం సా ఽ మోచయిష్యత్; భువో

యాతం కిం భగవానపి స్వయమిహ ప్రత్యానయత్యద్య తం 112

మూఢ-ఆలోచనయా, యుద్ధే, ప్రేషితః, బాలః, మయా, ఏవ, నిహతః = మొద్దు ఆలోచనతో యుద్ధానికి పంపి కుర్రవాణ్ణి నేనే చంపుకొన్నాను.

గురుః, మామ్, అగ్రహీష్యత్, యది, మమ, కా, హానిః, సంభవిష్యతి ? = ద్రోణుడు ఒకవేళ నన్ను బంధించినా , నాకు ఏమి హాని జరిగేది?

గాంధారీ, స-పృథా, కథం, చిత్, అపి, మామ్, సా, అమోచయిష్యత్. = గాంధారి కుంతితో కలిసి ఎలాగో ఒకలాగ, ఆమే నన్ను విడిపించి ఉండేది.

భువః, యాతమ్, తమ్ = ఈ లోకంలో నుంచే వెళ్ళిపోయిన కొడుకును,

స్వయమ్, భగవాన్, అపి, అద్య, ఇహ, ప్రత్యానయతి, కిమ్? = సాక్షాత్తూ దేవుడైనా ఇప్పుడు ఇక్కడికి తిరిగి తెస్తాడా?

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ. 12 తర్వాత యతి. )*

(నేపథ్యే)

అస్తంయాతో దినమణిరయం, జాయతే చాంధకారః,

యాంతి శ్రాంతాః కలరవముఖాః స్వాన్ కులాయాన్ విహంగాః

ప్రాప్తః కాలో రణవిరతయే , యాత! సేనాః ! నివేశాన్.

యోద్ధుం ప్రాతః స్వబలపతిభి స్సాక మాగచ్ఛత శ్వః. 113

(నేపథ్యే = తెరలో )

అయమ్, దినమణిః, అస్తమ్, యాతః. అంధకారః, చ, జాయతే = ఇడుగో, సూర్యుడు అస్తమించాడు. చీకటి కూడ పడుతున్నది.

శ్రాంతాః, విహంగాః, కల-రవ-ముఖాః, స్వాన్, కులాయాన్, యాంతి = అలసిన పక్షులు

తీయటి కూతలతో తమ గూళ్ళకు చేరుతున్నాయి.

సేనాః! రణ-విరతయే, కాలః. ప్రాప్తః. నివేశాన్, యాత. = ఓ సేనలారా! యుద్ధం ఆపేసే సమయం ఐంది. గుడారాలకు వెళ్ళండి.

స్వ-దళ-పతిభిః, సాకమ్,శ్వః, ప్రాతః, యోద్ధుమ్, ఆగచ్ఛత = మీమీ దళపతులతో కలిసి రేపు ఉదయాన యుద్ధానికి రండి.

*ఛందస్సు : మందాక్రాంత . లక్షణం: మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతులు.*

**యుయుత్సుః** **(ఆకర్ణ్య)** మహారాజ! సూర్యోస్తంగతః. సర్వే చ స్వాని స్వాని శిబిరాణి యాంతి. వయమప్యంతః పురం త్యక్త్వా, పుత్రవధ-ఖిద్యమానమానసాన్ భీమాదీన్ సాంత్వయిష్యామః.

( ఆకర్ణ్య = విని )

మహారాజ! సూర్యః, అస్తం-గతః = మహారాజా! సూర్యుడు అస్తమించాడు.

సర్వే, చ, స్వాని, స్వాని, శిబిరాణి, యాంతి = అందరూ తమ తమ గుడారాలకు పోతున్నారు.

వయమ్, అపి, అంతఃపురమ్, త్యక్త్వా = మనం కూడ రాణివాసం వదలివెళ్ళి, పుత్ర-వధ-ఖిద్యమాన-మానసాన్, భీమ-ఆదీన్, సాంత్వయిష్యామః = అభిమన్యుడి వధకు దుఃఖపడుతున్న భీముడువాళ్ళను ఓదార్చుదాం.

**ధర్మరాజః** న కేవలం సూర్యః. మమతు సర్వోపి ప్రపంచోస్తంగత ఇవ దృశ్యతే. హా! నిరుపమానవిక్రమ! పాణ్డవపయోధిసుధాకర!

కేవలమ్, సూర్యః, న. = ఒక్క సూర్యుడు మాత్రమే కాదు,

మమ, తు, ప్రపంచః, సర్వః, అపి, అస్తమ్, గతమ్, ఇవ, ఏవ, దృశ్యతే = నాకైతే ఈ ప్రపంచం అంతా కూడా అస్తమించినట్లే కనబడుతున్నది.

హా! నిః-ఉపమాన-విక్రమ! పాణ్డవ-పయోధి-సుధాకర! = అయ్యో! సాటిలేని పరాక్రమశాలీ! పాండుకుల సముద్రానికి చంద్రుని లాంటి వాడా!

తవాస్యం కిం ను విస్మర్తుం
శక్యమస్మాభి రావిధుమ్!
లభ్యః కిం న స్సుత స్త్వాదృక్,
కియతాం జన్మనామపి? 114

ఆ-విధుమ్, తవ, ఆస్యమ్, విస్మర్తుమ్, అస్మాభిః,శక్యమ్, కిమ్? = చంద్రుడున్నంత కాలం నీ ముఖాన్ని మరచిపోవటానికి మాకు సాధ్యమా?

త్వాదృక్, సుతః, నః, కియతామ్, జన్మనామ్, అపి, లభ్యః, కిమ్ ? = నీలాంటి కొడుకు మాకు ఎన్ని జన్మలకైనా దొరుకుతాడా?

*ఛందస్సు : అనుష్టుప్పు.*

పాంచాలి! పితృరాజ్యం నిరస్య పితామహరాజ్యం భోక్తుం గతం వత్స మేవ ప్రజ్వలిత జ్వలనశిఖాద్వారేణ అహమప్యనుసరామి.

పాంచాలి! = ద్రౌపదీ!

పితృ-రాజ్యమ్, నిరస్య, పితామహ-రాజ్యమ్, భోక్తుమ్, గతమ్, వత్సమ్, ఏవ= తండ్రుల రాజ్యాన్ని కాదని, తాత రాజ్యాన్ని అనుభవించటానికి పోయిన అభిమన్యుడినే,

అహమ్, అపి, ప్రజ్వలిత-జ్వలన-శిఖా-ద్వారేణ-అనుసరామి= నేను కూడ, మండే అగ్నిశిఖల ద్వారా అనుసరిస్తాను.

నాభ్యాగామీ క్వాభిమన్యుర్మమేతి
ప్రష్టారం మాం ఫల్గునం కిం ను వక్ష్యే!
నాహం శక్తో వక్తు మాచార్యభీత్యా
యోద్ధుం పుత్రః ప్రేషితస్తే మయేతి. 115

మమ, అభిమన్యుః, అభ్యాగామీ,న, క్వ,ఇతి, ప్రష్టారమ్, ఫల్గునమ్= నా అభిమన్యుడు నాకెదురు రాలేదు, ఎక్కడున్నాడు ? అని అడిగే అర్జునుడికి

కిం, ను, వక్ష్యే ? = ఏమని చెప్పేది ?

ఆచార్య-భీత్యా, యోద్ధుమ్, తే, పుత్రః, మయా, ప్రేషితః, ఇతి = ' ద్రోణుడికి భయపడి , యుద్ధానికి నీ కొడుకును పంపాను.' అని

అహమ్, వక్తుమ్, న, శక్తః = నేను చెప్పలేను.

*ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.*

*ఈ శాలినీవృత్తం మందాక్రాంతలో, స్రగ్ధరలో ఇమిడిపోతుంది . వీటిలో ప్రహర్షిణి కూడ ఇముడుతుంది. అలాగే, ఉపేంద్రవజ్ర వంశస్థం లోనూ, ఇంద్రవజ్ర ఇంద్రవంశం లోనూ, అనుష్టుప్పు పాదాలు శార్దూలం లోనూ ఇముడుతాయి. ఒక వృత్తంలో మరొక వృత్తాన్ని ఇమిడించి చెప్పే గర్భకవిత్వంలో ఇట్లాంటివి ఉపయోగపడతాయి.*

అపిచ,

దుర్వార్తాం కథయంతి కేచన వధం పుత్రస్య బీభత్సవే,
శృణ్వన్నేవ విపద్యతే స వివశ, శ్చైతావతా కిం మమ?
యత్పశ్చా ద్రిపవో వదంతి బహుధా తస్యాగ్రతః, సత్వరః
ప్రాణత్యాగసుఖం వ్రజా, మ్యవిజయైః పార్థైః కథం భూయతే? 116

అపి, చ = అదీ కాక

పుత్రస్య, వధమ్, దుర్వార్తామ్, బీభత్సవే, కే, చన, కథయంతి = కొడుకును చంపారన్న దుర్వార్తను , ఎవరో అర్జునుడికి చెపుతారు.

శృణ్వన్, ఏవ, వివశః, సః, విపద్యతే, చ = వింటూనే తట్టుకోలేక అతడు మరణించనూ మరణిస్తాడు.

యత్-పశ్చాత్, రిపవః, బహుధా, వదంతి, తస్య,అగ్రతః, సత్వరః = ఏది జరిగిన తర్వాత నా శత్రువులు రకరకాలుగా చెప్పుకొంటారో, దానికంటే ముందే త్వరపడి,

ప్రాణ-త్యాగ-సుఖమ్, వ్రజామి. = చావుసుఖాన్ని పొందుతాను ( చచ్చి సుఖిస్తాను.).

అ-విజయైః,పార్థైః, కథమ్,భూయతే? = అర్జునుడు లేని పాండవులు ఎట్లా ఉంటారు?

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ , 12 తర్వాత యతి.*

**ద్రౌపదీ.** మహారాజ! సర్వే చ వయం భవదనుసారిణ ఏవ. తత్ కథం మే చింతా?

**మహారాజ! వయమ్, సర్వే, చ, భవత్-అనుసారిణః, ఏవ = మహారాజా! మేమంతా మిమ్ము అనుసరించే వాళ్ళమే.**

**తత్, మే చింతా, కథమ్? = ఇక నాకు దిగులెట్లా ఉంటుంది ?**

**ధర్మరాజః** యుయుత్సో! భీమాదీన్ మమ వచనా దేవం వద.

**యుధ్యధ్వం యది శక్తాశ్చేత్,**
**యాతారీన్ శరణం న చేత్,**
**ఆగచ్ఛతాథవా సర్వే**
**భవేమ సుఖినో దివి.** 117

**యుయుత్సో! భీమ-ఆదీన్. మమ, వచనాత్, ఏవమ్, వద = యుయుత్సూ! భీముడు వాళ్ళకు , నా మాటగా ఇట్లా చెప్పు.**

**యది, శక్తాః, చేత్, యుధ్యధ్వమ్. న, చేత్, అరీన్, శరణమ్, యాత = చేతనైతే పోరాడండి. లేదా, శత్రువులను శరణు కోరండి.**

**అథ, వా, ఆగచ్ఛత, సర్వే, దివి, సుఖినః, భవేమ = అదీ కాకపోతే, రండి, అందరం స్వర్గం లో సుఖంగా ఉందాం.**

***ఛందస్సు : అనుష్టుప్పు.***

**యుయుత్సుః** అగ్రజ! నాయం సందేశో మయా హార్యో.న కేనా ప్యన్యేన వా.
**(కర్ణం దత్వా,ఆత్మగతం)** పాంచజన్యదేవదత్తనిస్వనాని శ్రూయంతే. నిర్దగ్ధసంశప్తకారణ్యేన ధనంజయధనంజయేన ప్రజ్వలతా భవితవ్యమ్. నకచ్చిదియం వార్తా తస్య కర్ణగతా !

**అగ్రజ! అయమ్, సందేశః, మయా, హార్యః, న. = అన్నా! ఈ సందేశం నేనూ తీసికొని**

పోదగ్గది కాదు,

కేన, అపి, అన్యేన, వా, న. = ఎవడైనా ఇంకొకడూ తీసుకొని పోదగ్గదీ కాదు.

( కర్ణం, దత్వా, ఆత్మగతమ్ = చెవి ఒగ్గి విని, తనలో తాను )

పాంచజన్య-దేవదత్త-నిస్వనాని, శ్రూయంతే = పాంచజన్యం, దేవదత్తాల ధ్వనులు వినబడుతున్నవి.

నిః-దగ్ధ-సంశప్తక-అరణ్యేన, ధనంజయ-ధనంజయేన, ప్రజ్వలతా, భవితవ్యమ్.= సంశప్తకులనే అడవిని పూర్తిగాకాల్చి,అర్జునుడనే అగ్ని వెలుగుతూ ఉండి ఉండవచ్చు.

ఇయమ్, వార్తా, తస్య, కర్ణ-గతా, న, కచ్చిత్? = ఈ వార్త ఇంకా అతని చెవిన పడి ఉండదు గదా!

**(తతః శంఖౌ ధమంతౌ ప్రవిశతః కృష్ణశ్చార్జునశ్చ. ద్రౌపదీధర్మరాజౌ శోకాతిశయం నాటయతః)**

(తతః, శంఖౌ, ధమంతౌ, కృష్ణ-అర్జునౌ, ప్రవిశతః = తర్వాత , శంఖాలు ఊదుతూ, కృష్ణుడూ, అర్జునుడూ ప్రవేశిస్తారు.)

(ద్రౌపదీ, ధర్మరాజః, చ, శోక-అతిశయమ్, నాటయతః = ద్రౌపది, ధర్మరాజు, మిక్కిలి శోకిస్తుంటారు.)

**అర్జునః** **(సోద్వేగం)** కృష్ణ! కిమిదం, మమ వామనేత్రం స్పందతే? అంగకానిచ వేపంతే, స్వరః క్షీయతే? కేనాప్యనిష్టేన వినా నైవం మమ మనః క్షోభతే. కచ్చిన్న ధర్మజస్య కుంభజాత్ కాప్యాప దభవత్? భీమాదీనాం కిమభవద్ వా? పశ్య త్వ మత్ర శిబిరాణి.

(స-ఉద్వేగమ్ = కలవరపాటుతో )

కృష్ణ! కిమ్, ఇదమ్? = కృష్ణా! ఏంటి ఇది ?

మమ, వామ-నేత్రమ్, స్పందతే! అంగకాని, చ, వేపంతే ?= నా ఎడమ కన్ను అదురుతున్నది! అవయవాలు వణుకుతున్నాయి కూడ!

స్వరః, క్షీయతే ? = మాట రావటంలేదు !

కేన, అపి, అనిష్టేన, వినా, మమ. మనః, ఏవం, న, క్షోభతే = ఏ అనిష్టమూ లేకుండా నా మనస్సు ఇట్లా కలత పడదు.

ధర్మజస్య,కుంభజాత్, కా,అపి, ఆపత్, అభవత్, న,కచ్చిత్?= ధర్మరాజుకు ద్రోణుడివల్ల ఏమైనా అపాయం రాలేదుగదా!

భీమ-ఆదీనామ్, కిమ్, అభవత్, వా! = భీముడువాళ్ళకేమైందో!

పశ్య, త్వమ్, అత్ర, శిబిరాణి = చూడు, ఇక్కడ శిబిరాలను!

నశ్రూయంతే పటహనినదా, వందినో న స్తువంతి,
స్కంధావారే క్వచిదపి న సంత్యేవ నీరాజనాని,
ఆవాం దృష్ట్వా సపది విముఖీభూయ గచ్ఛంతి భృత్యాః.
కస్మా ద్రాహుగ్రసనవికలగ్లౌరివాస్మన్నివేశః? 118
కేన హేతునా భవితవ్యమస్య?

పటహ-నినదాః, న, శ్రూయంతే. వందినః, న, స్తువంతి = ఢంకాల శబ్దాలు వినపడటంలేదు. వందులు స్తోత్రపాఠాలు చదవటంలేదు.

స్కంధావారే, క్వ, చిత్, అపి, నీరాజనాని, న, ఏవ, సంతి = శిబిరం మొత్తం మీద ఎక్కడా హారతులే లేవు.

భృత్యాః, ఆవామ్, దృష్ట్వా, సపది, విముఖీభూయ, గచ్ఛంతి = బంట్లు మనలను చూసి గబాలు ముఖం తిప్పుకొని తప్పుకొంటున్నారు.

అస్మత్-నివేశః, రాహు-గ్రసన-వి-కల-గ్లౌః, ఇవ, కస్మాత్? = మన విడిది, రాహువు మింగితే కళతప్పిన చంద్రుడిలాగా ఎందుకున్నది ?

*ఛందస్సు: మందాక్రాంతా . లక్షణం : మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతులు.*

**కృష్ణః** **(ఆత్మగతం)** యదా యుయుత్సో రుపాలంభ శ్శ్రుత స్తదారభ్య మమ, అభిమన్యుంప్రతి మహతీ శంకా వర్తతే. ప్రతిక్రియాకాలస్తు

తద్దైవాతీతః. యది స తాని వాక్యాని కించిత్పూర్వ మేవావక్ష్యత్
తర్హి కుమారం త్రాతుం శక్య మభవిష్యత్. అనివారణీయం నను
దైవమ్! కింకర్తవ్య మత్ర? శనై రేవాయం జానాతు కథాం. తస్మా
దేవం బ్రవీమి. **(ప్రకాశం)** విజయ! కస్మాదేవం ఖిద్యసే?

(ఆత్మగతమ్ = తనలో తాను )

యుయుత్సోః, ఉపాలంభః, యదా, శ్రుతః, తత్-ఆరభ్య = యుయుత్సుడి ఎత్తిపొడుపు మాటలు విన్నప్పటినుండి,

మమ, అభిమన్యుమ్, ప్రతి, మహతీ, శంకా, వర్తతే = నాకు అభిమన్యుడి విషయమై గట్టి అనుమానం నడుస్తున్నది.

ప్రతిక్రియా-కాలః, తు, తదా, ఏవ, అతీతః.= విరుగుడు చేసే సమయం అప్పటికే దాటిపోయింది.

యది, సః, తాని, వాక్యాని, కిం, చిత్, పూర్వమ్, ఏవ, అవక్ష్యత్, తర్హి = ఒకవేళ అతడు ఆ మాటలు కొద్దిగా ముందుగానే కనుక అని ఉన్నట్లైతే,

కుమారమ్, త్రాతుమ్, శక్యమ్, అభవిష్యత్ = కుర్రవాడిని కాపాడటానికి వీలై ఉండేది.

దైవమ్, అనివారణీయమ్, నను! = విధి అడ్డుకోవటానికి వల్లగానిది గదా!

అత్ర, కర్తవ్యమ్, కిమ్? = ఇందులో చేయవలసినది ఏమిటి ?

అయమ్, కథామ్, శనైః, ఏవ, జానాతు = ఇతను విషయాన్ని నిదానంగానే తెలుసుకోవాలి.

తస్మాత్, ఏవమ్, బ్రవీమి . =కాబట్టి, ఇట్లా చెప్పిచూస్తాను.

( ప్రకాశమ్ = పైకి )

విజయ! కస్మాత్, ఏవమ్, ఖిద్యసే ? = అర్జునా! ఎందుకిట్లా దిగాలు పడతావు ?)

సుఖీ ధర్మాత్మజో, భద్రం
భీమస్య, సుఖినౌ యమౌ.

**యత్కించిదేవ తే ఽ నిష్టం**

**సూచితం మా ఽ స్తు తే వ్యథా.** 119

ధర్మాత్మజః, సుఖీ. భీమస్య, భద్రమ్. యమౌ, సుఖినౌ. = ధర్మరాజు సుఖంగా ఉన్నాడు. భీముడికి క్షేమం. కవలలు సుఖంగా ఉన్నారు.

తే, యత్, కిం, చిత్, ఏవ, అనిష్టమ్, సూచితమ్. తే, వ్యథా, మా, అస్తు. = నీకు, ఏదో కొంచెం మాత్రమే అశుభం పొడగట్టుతున్నది. నువ్వు దిగులు పడవద్దు.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**అర్జునః** **(స్మృతిమభినీయ)** యదాహం సంశప్తకై స్సంకుల సమరే

నిమగ్న స్తదా సమూహశః కౌరవాణామ్ సింహనాదాః శ్రుతాః.

కస్మా న్ను తత్! **(పరిక్రమ్య శిబిరం పరితో దృష్ట్వా)** దృష్టం

కృష్ణ! **(సబాష్పం)**

**నివర్త్య యుద్ధాత్ శిబిరం గతం మాం**

**పరిష్వజ న్నాహవఖేదనోదీ,**

**సమీపవర్తీవ సుధాంశుబింబం**

**నా ద్యాభిమన్యు ర్మమ దృశ్యతే ఽ త్ర!** 120

( స్మృతిమ్, అభినీయ = గుర్తు తెచ్చుకొన్నట్లు సూచించి )

యదా, అహమ్, సంశప్తకైః, సంకుల-సమరే, నిమగ్నః, తదా = నేను సంశప్తకులతో దొమ్మి యుద్ధంలో నిమగ్నుడనై ఉన్నప్పుడు,

సమూహశః, కౌరవాణామ్, సింహ-నాదాః, శ్రుతాః. తత్, కస్మాత్, ను ! = గుంపులు గుంపులుగా కౌరవుల పెడబొబ్బలు వినబడ్డవి. అది ఎందుకనో!

(పరిక్రమ్య, శిబిరమ్, పరితః, దృష్ట్వా = ముందుకు నడిచి, శిబిరం నలువైపులా చూసి)

దృష్టమ్, కృష్ణ! = చూశావా, కృష్ణా!

(స-బాష్పమ్ = కన్నీటితో )

యుద్ధాత్,నివర్త్య,శిబిరమ్,గతమ్,మామ్, పరిష్వజన్,ఆహవ-ఖేద-నోదీ=యుద్ధంనుండి మరలి శిబిరానికి వచ్చిన నన్ను కౌగిలించుకొంటూ నా యుద్ధశ్రమను పోగొట్టే వాడూ, సమీప-వర్తి,సుధా-అంశు-బింబమ్,ఇవ= దగ్గరకు వచ్చిన చంద్రబింబంలాంటి వాడూ ఐన

మమ, అభిమన్యుః,అద్య,అత్ర,న, దృశ్యతే= నా అభిమన్యుడు ఇప్పుడు ఇక్కడ కనబడటం లేదు!

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 3 పాదాలు ఉపేంద్రవజ్ర = జ త జ గ గ . 4 వ పాదం ఇంద్రవజ్ర – త త జ గ గ .*

**(ఆలోచ్య)** వాసుదేవ! ఏవమివ.

పద్మవ్యూహం కుంభజస్యాప్రభేద్యం
భేత్తుం కచ్చి న్నాభిమన్యుర్నియుక్తః?
అత్యుత్సాహీ భేదనైకాత్తశిక్షః-
కచ్చి త్సోంత ర్నిర్గమాజ్ఞో విపన్నః 121

(ఆలోచ్య = ఆలోచించుకొని )

వాసుదేవ! ఏవమ్, ఇవ = కృష్ణా ! ఇలా జరిగినట్లుంది!

అప్రభేద్యమ్, కుంభజస్య, పద్మ-వ్యూహమ్, భేత్తుమ్ = భేదించవల్లగాని ద్రోణుడి పద్మవ్యూహాన్ని భేదించటానికి

అభిమన్యుః, కచ్చిత్, న, నియుక్తః! = అభిమన్యుణ్ణి పంపి ఉండరు గదా!

భేదన- ఏక-ఆత్త-శిక్షః, అత్యుత్సాహీ, సః = భేదించటం వరకు మాత్రమే నేర్చుకొన్నా, అత్యుత్సాహంతో వాడు,

అంతః, గత్వా, నిష్క్రమ-అజ్ఞః, విపన్నః, న, కచ్చిత్ ? = దానిలోనికి ప్రవేశించి,

బయటకు రావటం తెలియక పోవటంతో, ఆపదపాలు కాలేదు గదా!

*ఛందస్సు : శాలిని . లక్షణం: మ త త గ గ . 4 తర్వాత యతి.*

**కృష్ణః** అర్జున! కోయమావేగః? ద్రౌపద్యా శ్శిబిరమిదం. అత్ర సౌభద్రః కథం వర్తతే?

అర్జున! కః, అయమ్, ఆవేగః ? = అర్జునా! ఏంటి, ఈ వేగిరపాటు ?

ఇదమ్, ద్రౌపద్యాః, శిబిరమ్.అత్ర, సౌభద్రః,కథం,వర్తతే?= ఇది ద్రౌపది శిబిరం. ఇక్కడ అభిమన్యుడు ఎందుకు ఉంటాడు ?

**అర్జునః** కిమిద మస్మచ్ఛిబిరం ప్రతి ద్రౌపద్యా శ్శిబిరమాగతౌ? ఉద్విగ్నేన మనసా నాహమపశ్యం, త్వం చ నావదః !

కిమ్, ఇదమ్, అస్మత్-శిబిరమ్, ప్రతి, ద్రౌపద్యాః, శిబిరమ్, ఆగతౌ? = ఏంటి ఇది? మన శిబిరానికి మారుగా, ద్రౌపది శిబిరానికి వచ్చాం?

ఉద్విగ్నేన, మనసా, అహమ్, న, అపశ్యమ్. త్వమ్, చ, న, అవదః = కలవరపడ్డ మనసుతో ఉండి, నేను చూడలేదు, నీవూ చెప్పలేదు !

**కృష్ణః** **(ఆత్మగతం)** కిం మమ మనో నామ స్వస్థం ! **(ప్రకాశం)** అత్ర పాంచాలీ వర్తతే నను! తస్యా స్సర్వం విశదం భవతీతి.

(ఆత్మగతమ్ = తనలో తాను )

మమ, మనః, నామ, స్వస్థమ్, కిమ్ ? = నా మనస్సు మాత్రం సరిగా ఉందా ఏం?

(ప్రకాశమ్ = పైకి )

అత్ర, పాంచాలీ, వర్తతే, నను! తస్యాః, సర్వమ్, విశదమ్, భవతి, ఇతి = ఇక్కడ ద్రౌపది ఉంటుంది గదా! ఆమె వలన అంతా స్పష్టమౌతుంది, అని.

**అర్జునః** **(సంస్మరన్)** కి మధునా మమ ద్రౌపదీసదనప్రవేశార్హ కాలో ను! పృచ్ఛావః!. కోత్ర?

(సంస్మరన్ = గుర్తుతెచ్చుకొంటూ)

అధునా,మమ, ద్రౌపదీ-సదన-ప్రవేశ-అర్హ-కాలః, కిం,ను! పృచ్ఛావః. కః,అత్ర?=ఇప్పుడు నాకు ద్రౌపది ఇంటిలోనికి రాదగ్గ కాలమేనా! అడిగిచూద్దాం. ఎవరిక్కడ?

**బకోటకః** **(ఉపగమ్య)** జయతు స్వామీ. బకోటకో ౽హమ్.

(ఉపగమ్య = సమీపించి )

స్వామీ, జయతు. అహమ్, బకోటకః = దొరగారికి జయం. నేను బకోటకుణ్ణి.

**అర్జునః** క్వాస్తే మహారాజః?

మహారాజః, క్వ, ఆస్తే ? = మహారాజు ఎక్కడ ఉన్నారు ?

**బకోటకః** **(ఆత్మగతం)** కథం నివేదయామ్యేతాం దుర్భరాం వార్తాం?

**(ప్రకాశం, సవాక్స్తంభమ్)** దేవ! ఏష మహారాజో ౽ త్రైవ వర్తతే దేవ్యా సహ.

(ఆత్మగతమ్ = తనలో తాను )

ఏతామ్, దుర్భరామ్, వార్తామ్, కథమ్, నివేదయామి ? = ఈ భరించరాని వార్తను ఎలా చెప్పేది ?

(ప్రకాశమ్, స-వాక్-స్తంభమ్ = మాటలు ఆగి ఆగి వస్తూ ఉండగా, పైకి )

దేవ! ఏషః, మహారాజః, దేవ్యా, సహ, అత్ర, ఏవ, వర్తతే = స్వామీ! ఇడుగో మహారాజు రాణి గారితో పాటు ఇక్కడే ఉన్నాడు.

**ధర్మరాజః** హా! భువనైకశూర! అభిమన్యుకుమార ! **(విలపతి)**

హా! భువన-ఏక-శూర!, అభిమన్యు-కుమార! = హా లోకైకవీరా! అభిమన్యూ! నాయనా!

(విలపతి = దుఃఖిస్తుంటాడు.)

**ద్రౌపదీ.** అహో! కష్టం! పుత్రశోకార్తః కిరీటీ కింను శిబిరం ప్రవేక్ష్యతి! పునరపి వర్షయాత్రా కరణీయా భవిష్యతి.

అహో! కష్టమ్! = అయ్యో! ప్రమాదం!

పుత్ర-శోక-ఆతురః, కిరీటీ, శిబిరమ్, ప్రవేక్ష్యతి, కిమ్, ను! = కొడుకు చనిపోయిన దుఃఖంలో అర్జునుడు గుడారంలోపలికి వస్తాడో, ఏమో!

పునః, అపి, వర్ష-యాత్రా, కరణీయా, భవిష్యతి = మళ్ళీ ఏడాదిపాటు యాత్రలు చేయవలసి వస్తుంది!

**అర్జునః** **(శ్రుత్వా, సశోకమ్)** వాసుదేవ! కిం విశద మధునా ఽపి?

ప్రియతనయ ! అభిమన్యో!

**విశ్వాసితోస్మి చతురబ్ధిపరీతభూమిం**

**శాసిష్యసీ, త్యరిహతో స్యసహాయ ఏవం,**

**హా హంత ! కేశవ సమత్వదమేయశౌర్యం**

**వ్యర్థం విధాయ విధినా నిహతా మమాశాః.** 122

**(రోదితి)**

(శ్రుత్వా, స-శోకమ్ = విని, దుఃఖంతో )

వాసుదేవ! అధునా, అపి, విశదమ్, కిమ్? = కృష్ణా! ఇప్పుడైనా స్పష్టమైందా ?

ప్రియ-తనయ! అభిమన్యో! = ప్రియపుత్రా! అభిమన్యూ!

చతుః, అబ్ధి-పరీత-భూమిమ్, శాసిష్యసి, ఇతి, విశ్వాసితః, అస్మి = నాలుగుసముద్రాల మధ్య ఉన్న భూమినంతా ఏలుతావని నమ్మకంతో ఉన్నా.

ఏవమ్, అసహాయః, అరి-హతః, అసి = ఇట్లా. తోడులేక, శత్రువులచేతిలో మరణించావా!

హా! హంత! కేశవ-సమ-త్వత్-అమేయ-శౌర్యమ్, వ్యర్థమ్, విధాయ = అయ్యయ్యో! కృష్ణుడితో సాటి వచ్చే నీ అసమానపరాక్రమాన్ని వ్యర్థం చేసి,

విధినా, మమ, ఆశాః, నిహతాః = దైవం నా ఆశలను చంపేసింది .

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

(రోదితి = ఏడుస్తుంటాడు.)

కృష్ణః (దుఃఖం నిగృహ్య) ధనంజయ! మా శుచః! సమరభువః అనివర్తమానై స్సర్వైః క్షత్రియైః ప్రశంసనీయ స్తస్య మృత్యు ర్నానుశోచనీయః.

(దుఃఖమ్, నిగృహ్య = ఏడుపు ఆపుకొని )

ధనంజయ! మా శుచః. = అర్జునా! దుఃఖించకు.

సమర-భువః, అనివర్తమానైః, సర్వైః, క్షత్రియైః, ప్రశంసనీయః, తస్య, మృత్యుః= యుద్ధరంగంనుండి వెనుదిరగని క్షత్రియులందరూ మెచ్చుకోదగ్గ అతడి చావు,

న, అనుశోచనీయః = దుఃఖించవలసినది కాదు.

పుత్ర స్తే భాగినేయో మే
శోకస్తు సమ ఆవయోః.
కింనాహం రోదితుం శక్త-
స్త్వద్వ, ద్ధీరోచితం న తత్. 123

తే, పుత్రః, మే, భాగినేయః. శోకః, తు, ఆవయోః, సమః = నీకు కొడుకు, నాకు మేనల్లుడు. దుఃఖం మాత్రం ఇద్దరికీ సమానమే.

అహమ్, త్వత్-వత్, రోదితుమ్, శక్తః, కిం,న?= నేనూ నీలాగ ఏడవలేక ఉన్నానా!

తత్, ధీర-ఉచితమ్, న .= అది, ధీరులకు తగని పని.

("త్వద్వద్ధీరోచితమ్ న = నీవంటి ధీరునకు తగినది కాదు." అని కుడ చెప్పవచ్చు.

ఛందస్సు : అనుష్టుప్పు.

అన్యచ్చ,

నియతః సంగరే మృత్యుః
క్షత్రస్యే త్యార్య శాసితమ్

**హత్వా ౭ నేకాన్ హతం బాలమ్**

**కిం త్వాదృ గపి శోచతి?** 124

**అన్యత్, చ = ఇంకొక మాట కూడ ..**

**క్షత్రస్య, మృత్యుః, సంగరే, నియతః, ఇతి, ఆర్య-శాసితమ్.= క్షత్రియుడికి యుద్ధంలో చావు నిశ్చితం అని ఆర్యుల శాసనం.**

**అనేకాన్, హత్వా. హతమ్, బాలమ్ = ఎంతో మందిని చంపి చచ్చిన బాలుడి చావుకు త్వాదృక్, అపి, కిమ్. శోచతి ? = నీ లాంటి వాడు కూడ శోకిస్తాడా?**

**ఛందస్సు : అనుష్టుప్పు .**

అతిమాత్ర దుఃఖాకులస్య ప్రాణావశిష్టస్య ధర్మజస్య దురవస్థా ప్రథమం చింతనీయా తే.

**అతి-మాత్ర-దుఃఖ-ఆకులస్య, ప్రాణ-అవశిష్టస్య = మేరమీరిన దుఃఖంతో తల్లడిల్లి, ప్రాణాలు కడబట్టి ఉన్న**

**ధర్మజస్య, దుః-అరవస్థా, తే, ప్రథమమ్, చింతనీయా = ధర్మరాజు దీనస్థితిని ముందు నువ్వు పట్టించుకోవాలి.**

**బకోటకః** దేవ! సత్యం. వినా భవత స్సాంత్వనేన తదపర మనిష్టం భవిష్యతి. కుమారమేకం పితుః పరోక్షం రణాయ ప్రేషయిత్వా అహ మేవ తస్య మృతేః కారణ మభవ మితి చ, కథమర్జునం ద్రక్ష్యామీతి చ మహారాజో నితాంతం ఖిద్యతే.

**దేవ! సత్యమ్. భవతః, సాంత్వనేన, వినా, తత్, అపరమ్, అనిష్టమ్, భవతి = స్వామీ! నిజం. మీరు ఓదార్చకపోతే, అది మరొక అశుభం జరుగుతుంది.**

**కుమారమ్, ఏకమ్, పితుః, పరోక్షమ్, రణాయ, ప్రేషయిత్వా = ' కుర్రవాణ్ణి ఒక్కణ్ణే తండ్రి దగ్గర లేనప్పుడు యుద్ధానికి పంపి,**

అహమ్, ఏవ, తస్య, మృతేః, కారణమ్, అభవత్, ఇతి, చ  = నేనే వాని చావుకు కారణమైనాను ’ అనీ,

అర్జునమ్, కథమ్, ద్రక్ష్యామి, ఇతి, చ, మహా-రాజః, నితాంతమ్, ఖిద్యతే= ‘ అర్జునుడిని ఎట్లా చూసేది? ’ అనీ, మహారాజు మిక్కిలి దుఃఖపడుతున్నారు.

**అర్జునః** హా! ధర్మనందన! కింనామాకరోః!

భీమః క్వ యాతో? యమళౌ క్వ యాతౌ?

సైన్యస్య నేతా క్వ చ పార్షతో వా?

కింయుక్త మేవం ప్రియసూను మేక-

మగ్రేరణం ప్రేషయితుమ్ శిశుం తం? 125

హా! ధర్మనందన! కిమ్, నామ, అకరోః ! = అయ్యో! ధర్మరాజా! ఏం పని చేశావు!

భీమః, క్వ, యాతః? = భీముడెక్కడికి పోయాడు?

యమళౌ, క్వ, యాతౌ? = నకులసహదేవులు ఎటు పోయారు?

సైన్యస్య, నేతా, పార్షతః, చ, క్వ, వా? = సేనాపతి ధృష్టద్యుమ్నుడు ఎటు పోయాడు ?

ప్రియ-సూనుమ్, శిశుమ్,ఏకమ్,తమ్ = ప్రియపుత్రుణ్ణి, పసివాడిని, ఒక్కడిని, వాడిని ఏవమ్, అగ్రేరణమ్, ప్రేషయితుమ్, యుక్తమ్, కిమ్ ? = ఇట్లా యుద్ధం లో ముందు నడువుమని పంపటం నీకు తగునా!

*ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం : త త జ గ గ .*

నను  ఒకోటక! హతపతితమపి పుత్రం మే దర్శయ తావత్!

మగ్నస్య మృద్రుధిరకర్దమరాశిమధ్యే,

నో హీయతే ఉ ం గకరుచిస్తు మృతస్య తస్య ,

క్రవ్యాదజంతుషు ముదా పరితో హసత్సు

తస్యాననం కథ మివాస్తి రజోవిజుష్టమ్? 126

నను, బకోటక! హత-పతితమ్, పుత్రమ్, అపి, మే, దర్శయ, తావత్ = బకోటకా! చచ్చిపడి ఉన్న కొడుకునైనా నాకు చూపించు !

మృతస్య, మృత్-రుధిర-కర్దమ-రాశి-మధ్యే, మగ్నస్య = చచ్చి, మట్టీనెత్తురూ కలిసిన బురదలో మునిగిఉన్నా,
తస్య, అంగక-రుచిః, తు, నో, హీయతే = వాడి అవయవాల కాంతి మాత్రం మాసిపోదు .
క్రవ్య-అద-జంతుషు, పరితః, ముదా, హసత్సు = మాంసం తినే జీవులు చుట్టూ చేరి సంతోషంతో నవ్వుతూ ఉండగా,
రజః-విజుష్టమ్, తస్య, ఆననమ్, కథమ్, ఇవ, అస్తి ! = ధూళి కొట్టుకొనిపోయిన వాడి ముఖం ఎలా ఉందో!

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ*

(శోకావేశేన)

స్వారాట్పౌత్రో,విజయతనయో,భాగినేయో మురారేః,
సర్వాస్త్రజ్ఞః , కురుకులగురోః, కుంభజస్య ప్రశిష్యః,
సోఽయం నష్టో విదధ దధవాం మత్స్యరాజస్య పుత్రీమ్,
శ్రీకృష్ణస్య స్వసురపి మహాగర్భశోకం దధానః. 127

(శోక-ఆవేశేన = దుఃఖంకమ్ముకోగా)

స్వారాట్-పౌత్రః, విజయ-తనయః, మురారేః, భాగినేయః = ఇంద్రుడి మనుమడు, అర్జునుడి కొడుకు, కృష్ణుడి మేనల్లుడు,
కురు-కుల-గురోః, కుంభజస్య, ప్రశిష్యః, సర్వ-అస్త్రజ్ఞః = కౌరవుల గురువైన ద్రోణుడికి ప్రశిష్యుడు, అన్ని అస్త్రాలు తెలిసినవాడు,

సః, అయమ్ = అంతటి వాడు,

మత్స్యరాజస్య, పుత్రీమ్, అధవామ్, విదధత్ = మత్స్యరాజపుత్రి ఉత్తరను అనాథను చేస్తూ,

శ్రీకృష్ణస్య, స్వసుః, అపి, మహా-గర్భ-శోకమ్, దధానః, నష్టః = కృష్ణుడి చెల్లెలికి సైతం గర్భశోకం కలిగిస్తూ, పోనే పోయాడు!

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం : మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతులు.)*

**ధర్మరాజః** **(అల్పస్వరేణ)** కృష్ణే! క్వాసౌ కరణ్డకః !

(అల్ప-స్వరేణ = సన్న ఎలుగుతో )

కృష్ణే! అసౌ కరణ్డకః, క్వ ? = ద్రౌపదీ! కరండకుడు ఎక్కడ ( =ఏడీ) ?

**ద్రౌపదీ.** ఉత్తరాసుభద్రే సాంత్వయితుం నియుక్తో నను!

ఉత్తరా-సుభద్రే, సాంత్వయితుమ్, నియుక్తః, నను! = ఉత్తరనూ, సుభద్రనూ, ఓదార్చటానికి పంపారు కదా!

**అర్జునః** **(సక్రోధం)** బకోటక! కో ను స సాహసీ పాపిష్ఠో యః
కృష్ణసర్పశిశునా ఖేలితు ముత్సుకో ఽ భవత్? సాంప్రతమేవ తం
నీచం... **(ఇత్యర్ధోక్తే)**

( స-క్రోధమ్ = కోపంతో )

బకోటక! = బకోటకా!

కృష్ణ-సర్ప-శిశునా, ఖేలితుమ్, యః, ఉత్సుకః, అభవత్ = నల్ల త్రాచు పాము పిల్లతో ఆడుకోవటానికి ఉత్సాహపడ్డ

స, సాహసీ, పాపిష్ఠః, కః, ను! = ఆ నీచుడు, పాపి ఎవడో?

తమ్, నీచమ్, సాంప్రతమ్, ఏవ = ఆ నీచుణ్ణి ఇప్పుడే ....

(ఇతి, అర్ధ-ఉక్తే = ఇట్లా మాట సగంలో ఉండగా ...)

**ధర్మరాజః** **(ఉపగమ్య, ఆలింగ్య)** అనుజ!

**అరీన్ జేతుం యాతే త్వయి విజయ! కృష్ణే చ, గురుణా**
**కృతం పద్మవ్యూహమ్ రణశిరసి భేత్తుమ్ తవ సుతమ్,**
**నియుజ్యైవం యో ఽజ్ఞః ప్రియసుతమృతేః కారణ మభూత్,**
**స మూర్ఖోఽహం నీచః కలుషహృదయో ఽర్హో విశసితుం.** 128

(ఉపగమ్య, ఆలింగ్య = దగ్గరకు వచ్చి, కౌగిలించుకొని )

అనుజ! = తమ్ముడూ!

విజయ! త్వయి, కృష్ణే, చ, అరీన్, జేతుమ్, యాతే = అర్జునా! నీవూ, కృష్ణుడూ శత్రువులను గెలవటానికి పోగా,

గురుణా, కృతమ్, పద్మ-వ్యూహమ్, భేత్తుమ్ = ద్రోణుడు పన్నిన పద్మవ్యూహాన్ని భేదించటానికి

తవ, సుతమ్, రణ-శిరసి, నియుజ్య = నీ కొడుకును యుద్ధంలో అగ్ర భాగాన ఉండుమని నిలిపి,

యః, అజ్ఞః, ప్రియ-సుత-మృతేః, కారణమ్, అభూత్ = ఏ తెలివిమాలినవాడు నీ ప్రియపుత్రుడి మరణానికి కారణం అయ్యాడో,

సః, మూర్ఖః, నీచః, కలుష-హృదయః, విశసితుమ్, అర్హః, అహమ్ = ఆ మూర్ఖుడను, నీచుడను, పాపాత్ముడను, చంపిపారవెయ్యదగ్గవాడను, నేనే.

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి .*

**కృష్ణః** మహారాజ! శోకం నిగృహాణ. ప్రాప్తకాలే తస్మిన్, త్వయా కిం కర్తుం శక్యతే? మా రోదీః. కిం భీమాదయస్త్వేన సహ గత్వా ఽపి త్రాతుం నాశక్నువన్ వా , అథ నానుగతా ఏవ వా?

మహారాజ! శోకమ్, నిగృహాణ. = మహారాజా! దుఃఖం నిగ్రహించుకో.

తస్మిన్, ప్రాప్త-కాలే, త్వయా, కిమ్, కర్తుమ్, శక్యతే ? మా రోదీః.= వాడికి కాలం తీరితే నువ్వేం చేయగలవు? ఏడవకు.

భీమ-ఆదయః, తేన, సహ, గత్వా, అపి, త్రాతుమ్, న, అశక్నువన్, వా? = భీముడూ వాళ్ళు వాని వెంట పోయి కూడ కాపాడలేకపోయారా?

అథ, న, అనుగతాః, ఏవ, వా? = లేక, తోడుగా పోనే లేదా?

**యుయుత్సుః** హంత వాసుదేవ! బాలమేకం ప్రేషయిత్వా కథం నానుగతా నామ!

**భీత్యా గురో ర్నృప మిహైవ నివేశ్య సర్వే**
**భీమాదయస్తు వయ మన్వసరామ పుత్రమ్.**
**(అర్జునం ప్రతి)**
**అస్మాన్ హఠా దరుణ దీశవరా దవార్యః**
**స్సింధుప్రభు స్తవ సుతస్య వధస్య హేతుః.** 129

హంత! వాసుదేవ! బాలమ్, ఏకమ్, ప్రేషయిత్వా, కథమ్, న, అనుగతాః, నామ, ? = అయ్యో! కృష్ణా! కుర్రవాణ్ణి ఒక్కణ్ణి పంపి, తోడు వెళ్ళకుండా ఎట్లా ఉంటాం?

గురోః,భీత్యా, నృపమ్, ఇహ,ఏవ,నివేశ్య=ద్రోణుడి భయానికి ధర్మరాజును ఇక్కడే ఉంచి,

భీమ-ఆదయః, వయమ్, సర్వే, తు, పుత్రమ్, అన్వసరామ = భీముడు మొదలుగా మేమందరమైతే కుమారుడిని అనుసరించి వెళ్ళాం.

(అర్జునమ్, ప్రతి = అర్జునుడితో )

ఈశ-వరాత్, అవార్యః, సింధు-ప్రభుః = శివుడిచ్చిన వరంవలన, మాకు ఆపరానివాడై, సింధురాజు జయద్రథుడు

తవ, సుతస్య, వధస్య, హేతుః = నీ కొడుకు మరణానికి కారణం ఐనవాడై,

హఠాత్, అస్మాన్, అరుణత్ = అకస్మాత్తుగా మమ్మల్ని అడ్డగించాడు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

**అర్జునః** **(దంతాన్ నిష్పీడయన్)** రేరే జయద్రథచండాల! తదా శత్రుశేష ముపేక్షితవతా మస్మాక మధునా అనుగుణ మేవ ప్రాయశ్చిత్త మకరోః.

(దంతాన్, నిష్పీడయన్ = పళ్ళు కొరుకుతూ )

రే!రే! జయద్రథ-చండాల! = ఒరేయ్! నీచ జయద్రథా!

తదా,శత్రు-శేషమ్,ఉపేక్షితవతామ్,అస్మాకమ్=ఆనాడు శత్రుశేషాన్ని పట్టించుకోని మాకు,

అధునా, అనుగుణమ్, ప్రాయశ్చిత్తమ్, ఏవ, అకరోః = ఈనాడు తగిన రీతి ప్రాయశ్చిత్తమే చేశావు.

*(పాండవులు వనవాస కాలంలో ఒకనాడు కుటీరంలో ఒంటరిగా ఉన్న ద్రౌపదిని, అటుగా పోతున్న సైంధవుడు అపహరించాడు. భీమార్జునులు వాణ్ణి వావగొట్టారు. కౌరవుల చెల్లెలు దుస్సలకు భర్త గదా అని ధర్మరాజు దయతలచి వాడిని వదిలిపెట్టాడు. ఆ పరాభవంతో అతను శివుణ్ణి తపస్సుతో మెప్పించి. అర్జునుడు తప్ప మిగిలిన నలుగురు పాండవులను ఒకనాడు ఓడించగలిగేటట్లు వరం పొందాడు. అందుకనే పదమూడవనాడు, అర్జునుడు లేనప్పుడు ఒంటరిగా పద్మవ్యూహంలో పోరుతున్న అభిమన్యుణ్ణి చేరకుండా మిగిలిన పాండవులను ఆపగలిగాడు.)*

**కృష్ణః** **(ఆత్మగతమ్)** అస్యాయం శోకో వీరః పరిణమతు. **(ప్రకాశమ్)** సత్యం. అర్జున! ఋణస్య శత్రో రగ్నేశ్చ శేషో న వాంఛనీయ ఇతి మోఘూ కిమార్యోక్తిః ? యస్మాదయం హస్తగ్రస్తో ఽ పి పూర్వమేవ న విశసిత స్తస్మాదేవాద్యాస్మాకం మహాన్ ఖేదః.

(ఆత్మగతమ్ = తనలో తాను )

అస్య, అయమ్, శోకః, వీరః, పరిణమతు = ఇతనికి ఈ శోకం, వీరంగా మారాలి.

(ప్రకాశమ్ = పైకి )

సత్యమ్, అర్జున! = నిజం, అర్జునా!

ఋణస్య,శత్రోః,అగ్నేః,చ, శేషః,న,వాంఛనీయః,ఇతి,ఆర్య-ఉక్తిః,మోఘా,కిమ్?= అప్పు, శత్రువు, నిప్పు- ఇవి మిగిలి ఉండటం మంచిది కాదన్న పెద్దల మాట వ్యర్థమా?

హస్త-గ్రస్తః, అపి, పూర్వమ్, ఏవ, యస్మాత్, న, విశసితః, తస్మాత్, ఏవ అద్య, అస్మాకమ్, మహాన్, ఖేదః = చేత చిక్కినవాణ్ణికూడ, ఇదివరకే చంపకపోవటం వల్లనే ఇవ్వాళ మనకింత పెద్ద దుఃఖం.)

అర్జునః (మౌర్వీం కర్షన్) మహారాజ! వాసుదేవ! పంచమహాభూతాని!

శృణుత మమ ప్రతిజ్ఞామ్.

కైర్వా రుద్ధో ౽ పి హంతాస్మి

సైంధవం శ్వో దినాంతతః

నతుచే దగ్నినా దహ్యే

గాణ్డీవేన సహాముఽనా. 130

[ శ్వః ప్రాగ్రవే రస్తమయా జ్జయద్రథం

హంతాస్మ్యహం రోధిషు యేషు కేషు వా,

నో చేత్సగాణ్డీవ మహం మహానలే

భస్మీభవిష్యామి మమైష సంగరః ]

(మౌర్వీమ్ కర్షన్ = వింటినారిని లాగుతూ )

మహారాజ! వాసుదేవ! పంచ-మహా-భూతాని! శృణుత, మమ, ప్రతిజ్ఞామ్ . = మహారాజా! కృష్ణా! పంచభూతాల్లారా! వినండి నా ప్రతిజ్ఞను.

కైః, వా, రుద్ధః, అపి = ఎవరు నన్ను అడ్డగించినా సరే,

శ్వః. దిన-అంతతః, సైంధవమ్, హంతాస్మి = రేపు పగలు ముగిసే లోపు, సైంధవుణ్ణి చంపివేస్తా.

వ, చేత్, అగ్నౌ, అమునా, గాణ్డీవేన, సహ, అగ్నినా,దహ్యే. = చంపక పోతే గనక, ఈ గాండీవంతో సహా అగ్నిలో కాలిపోతాను.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

[ యేషు, కేషు, మామ్, రోధిషు, వా = ఎవరెవరు నన్ను అడ్డగించినా గానీ,

శ్వః,రవేః, అస్తమయాత్, ప్రాక్, అహమ్,జయద్రథమ్, హంతాస్మి = రేపు సూర్యుడు కుంకటానికి ముందు నేను సైంధవుణ్ణి చంపేస్తా.

నో, చేత్, అహమ్, స-గాణ్డీవమ్, మహా-అనలే, భస్మీభవిష్యామి. = లేకపోతే, నేను గాండీవంతో సహా అగ్నిలో బూడిదైపోతాను.

ఏషః, మమ, సంగరః = ఇది నా ప్రతిజ్ఞ. ]

*( మూలభారతంలో ఇక్కడ అర్జునుడు ముందు దాదాపు నలుబది ఒట్లు పెట్టుకొని, ఆ పైన ఈ అగ్నిప్రవేశపు ప్రతిజ్ఞను కూడ అధికంగా చేర్చాడు. ఐతే, గాండీవంతో సహా అన్న మాట తెలుగుభారతంలోనే ఉన్నది గాని మూలంలో లేదు.)*

ఛందస్సు : ఇంద్రవంశం. లక్షణం – త త జ ర. ]

**కృష్ణః** ఫల్గున! కిమిదం సాహసం? అనాలోచ్యైవ కిమేవంవిధా ఘోరప్రతిజ్ఞా కరణీయా? ద్రోణకృపాశ్వత్థామకర్ణశల్యకృతవర్మ-భూరిశ్రవోదుర్యోధనాదిమహాయోద్ధై స్సావధానై ర్గోపాయితం సింధురాజం ద్రష్టుమపి కః శక్ష్యతి?

ఫల్గున! కిమ్, ఇదమ్, సాహసమ్? = అర్జునా! ఏమిటి ఈ తొందరపాటు ?

న-ఆలోచ్య, ఏవ, ఏవం-విధా, ఘోర-ప్రతిజ్ఞా, కరణీయా, కిమ్? = ఆలోచించుకోకుండనే ఇలాటి ఘోరమైన ప్రతిజ్ఞ చేయవచ్చా!

ద్రోణ-కృప-అశ్వత్థామ-కర్ణ-శల్య-కృతవర్మ-భూరిశ్రవః-దుర్యోధన-ఆది-మహా-యోద్ధైః, స-అవధానైః, గోపాయితమ్, సింధు-రాజమ్ = ద్రోణుడు, కృపుడు, అశ్వత్థామ, కర్ణుడు, శల్యుడు, కృతవర్మ, భూరిశ్రవస్సు, దుర్యోధనుడు మొదలైన మహావీరులు జాగ్రత్తగా

కాపాడే జయద్రథుడిని,

ద్రష్టుమ్, అపి, కః, శక్ష్యతి ? = చూడటానికైనా ఎవడి వల్ల ఔతుంది?

**అర్జునః** కృష్ణ! కిమధైర్యం చ శిక్షయసి! **(పునస్సశోకం)** వార్ష్ణేయ!

**అనుగామిజనేషు సైంధవేన**

**ప్రతిరుద్ధేషు సహాయహీనతార్తః**

**పరిపాలయ తాత మాతులేతి**

**వ్యథయా ఉఉవాం కథ మస్మరన్ను వత్సః!** 131

కృష్ణ! అ-ధైర్యమ్, చ, శిక్షయసి, కిమ్ ? = కృష్ణా! భయాన్ని కూడ నేర్పుతున్నావా ?

(పునః, స-శోకమ్ = మళ్ళీ, దుఃఖపడుతూ)

వార్ష్ణేయ! = కృష్ణా!

అనుగామి-జనేషు, సైంధవేన, ప్రతిరుద్ధేషు = వెంట వచ్చేవాళ్ళందర్నీ సైంధవుడు అడ్డగించగా,

సహాయ-హీనతా-ఆర్తః, వత్సః, వ్యథయా = తోడు ఎవ్వరూ లేకపోవటంతో కుర్రవాడు బాధపడి,

'తాత! మాతుల! పరిపాలయ!' ఇతి ఆవామ్, కథమ్, అస్మరత్, ను! = తండ్రీ! కాపాడు! మామా! కాపాడు! అని మన ఇద్దర్నీ ఎట్లా/ఎంతగా తలచుకొన్నాడో!

*ఛందస్సు : వైతాళీయం లేక ఔపచ్ఛందసికం అనే ఉపజాతి వృత్తం. కొన్ని చోట్ల దీన్ని శిశులీల అని కూడ చెప్పారు.*

*లక్షణం: 1, 3 పాదాలలో, స స జ గ గ ; 2, 4 పాదాలలో స భ ర య .*

*దీనిలో చివరి అక్షరం తగ్గిస్తే, వియోగిని అనే వృత్తం వస్తుంది. ఇది బాగా ప్రసిద్ధం. అలాకాక, మూడవ గురువును రెండు లఘువులుగా మారిస్తే పుష్పితాగ్ర అనే మరొక ప్రసిద్ధ వృత్తం వస్తుంది. )*

**(ఆలోచ్య)** మైవం ఖలు, మూఢోస్మి.

**కిం నామ దైన్య మితి ఫల్గునపుత్రకస్య?**

**తస్యాపి కిం వయ మమీ సమరే సహాయాః?**

**కస్యాంచిదాపది స నః పరిరక్షకః స్యాత్,**

**తద్దర్శనే పర మహం తు నికృష్టభాగ్యః** 132

**(ఆలోచ్య = ఆలోచించుకొని )**

**మా, ఏవమ్, ఖలు! మూఢః, అస్మి! = అట్లా కాదు గదా! నేను వెర్రివాడను!**

**ఫల్గున-పుత్రకస్య, దైన్యమ్, ఇతి, కిమ్, నామ ? = అర్జునుడి కొడుకుకు దైన్యం అనేది ఏం మాట?**

**తస్య, అపి, అమీ, వయమ్, సమరే, సహాయాః, కిమ్? = వాడికి కూడ మనం యుద్ధంలో సాయపడేటంత వాళ్ళమా!**

**కస్యాం, చిత్, ఆపది, సః, నః, పరిరక్షకః, స్యాత్ = ఏదైన ఆపదలో వాడు మనలను కాపాడేవాడు.**

**తత్-దర్శనే, పరమ్, అహమ్, తు, నికృష్ట-భాగ్యః = అది చూసుకోటానికి మాత్రం నేను పరమదౌర్భాగ్యుడను గాని!**

***ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .***

**(ధర్మజం ప్రతి)** అగ్రజ! కుమారస్య పరాక్రమమపి శ్రావయిత్వా మమ కించి దానందం విధేహి.

**(ధర్మజమ్ ప్రతి = ధర్మరాజుతో )**

**అగ్రజ! కుమారస్య, పరాక్రమమ్, అపి, శ్రావయిత్వా = అన్నా! కుమారుడి పరాక్రమాన్ని గురించైనా వినిపించి**

**మమ, కిం, చిత్, ఆనందమ్, విధేహి = నాకు కొంత సంతోషం కలిగించు.**

**ధర్మజః** **(సబాష్పమ్)** వత్స! కిమిత్యహం కథయామి? కరణ్డకోక్త్యా తు, తత్పరాక్రమం వర్ణయితుం సహస్రముఖేనాదిశేషేణాపి న శక్యత ఇతి నిశ్చయేన జానామి.

(స-బాష్పమ్ = కన్నీటితో )

వత్స! అహమ్, కిం, ఇతి, కథయామి? = నాయనా! నేనేమని చెప్పేది !

కరణ్డక-ఉక్త్యా, తు = కరణ్డకుడు చెప్పిన దాన్ని బట్టి మాత్రం,

తత్-పరాక్రమమ్, వర్ణయితుమ్ = వాడి పరాక్రమాన్ని వర్ణించటానికి,

సహస్ర-ముఖేన, ఆదిశేషేణ, అపి, న, శక్యతే, ఇతి, నిశ్చయేన, జానామి = వెయ్యి నోళ్ళున్న ఆదిశేషుడికైనా శక్యం కాదని ఖచితంగా అర్థంచేసుకొన్నా.

**యుయుత్సుః** సోదర! స తాదృశః ఏవ. అహం సమాసతో వక్ష్యామి శృణు.

**అష్టసహస్రశతాంగాన్,**
**నవశతకరిణో, బృహద్బలాదినృపాన్,**
**ద్విసహస్రం రాజసుతాన్**
**లక్ష్మణముఖ్యాన్, రణే ఽ వధీత్ సో ఽ ద్య.** 133

ఉపరి తేన హతానసంఖ్యేయాన్ సైనికాన్శ్చ, పరాజితాన్ కర్ణదుశ్శాసనదుర్యోధనాదీన్ వీరాన్శ్చ దృష్ట్వా ద్రోణాదయ స్సర్వే, 'అయ మర్జునాదపి కించి దధికతర ఏవే' త్యశ్లాఘంత.

సోదర! సః, తాదృశః, ఏవ. అహమ్, సమాసతః, వక్ష్యామి, శృణు. = తమ్ముడూ! ఆ పరాక్రమం అలాంటిదే. నేను సంగ్రహంగా చెపుతాను విను.

అష్ట-సహస్ర-శతాంగాన్, నవ-శత-కరిణః, బృహద్బల-ఆది-నృపాన్ = ఎనిమిది వేల రథాలనూ, తొమ్మిది నూర్ల ఏనుగులనూ, బృహద్బలుడు మొదలైన రాజులనూ,

లక్ష్మణ-ముఖ్యాన్, ద్వి-సహస్రమ్, రాజ-సుతాన్, = లక్ష్మణుడు మొదలైన రెండు

వేలమంది  రాజకుమారులనూ,

సః, అద్య, రణే, అవధీత్ = అతడు ఈ నాడు యుద్ధంలో చంపాడు.

*(ఈ తిక్క జనాభా లెక్క భారతంలో ఇక్కడ  లేదు. వేల కొలది రథగజాశ్వాలను, పెక్కురు రాజకుమారులను, బృహద్బలుడిని, ఇంకెందరో వీరులను చంపాడని మాత్రం క్లిష్టంగా ఉన్నది.  ' సతు హత్వా సహస్రాణి ద్విపాశ్వరథసాదినామ్, రాజపుత్రశతం చాగ్ర్యం, వీరాన్శ్చాలక్షితాన్ బహూన్, బృహద్బలం చ రాజానం....  )*

*ఛందస్సు : ఆర్య (గీతి).*

ఉపరి, తేన, హతాన్, అ-సంఖ్యేయాన్, సైనికాన్, చ = ఇంకా, అతని చేతిలో చచ్చిన లెక్కకందని సైనికులనూ,

పరాజితాన్, కర్ణ-దుశ్శాసన-దుర్యోధన-ఆదీన్, వీరాన్, చ, దృష్ట్వా = ఓడిపోయిన కర్ణుడు, దుశ్శాసనుడు, దుర్యోధనుడు మొదలైన  వీరులనూ చూసి,

ద్రోణ-ఆదయః, సర్వే = ద్రోణాదులందరూ ,

'అయమ్, అర్జునాత్, అపి, కిం, చిత్, అధికతరః, ఏవ' ఇతి, అశ్లాఘంత = 'ఇతడు అర్జునుడికంటే కొంచెం పై చెయ్యే' అని మెచ్చుకొన్నారు.

అర్జునః         **(ఉరసి నిహితకరః సబాష్పమ్)** హంత! వత్స!

సారథ్యం హరిణా కృతం న, దివిజై ర్దత్తో న వా స్యందనో,
దివ్యా నో రథవాజినో, రిపుభి రచ్ఛేద్యం న వా కార్ముకమ్,
తూణీరా వపి నాక్షయౌ,హనుమతా నాధిష్ఠితం కేతనమ్,
కేనాజావియతో రిపూన్స్వ మవధీ ర్ద్రోణాదిభిఃశ్లాఘితః 134

(ఉరసి, నిహిత-కరః, స-బాష్పమ్ = గుండె మీద చెయ్యి వేసుకొని, కన్నీటితో )

హంత! వత్స = అమ్మో! కొడుకా!

హరిణా, కృతమ్, సారథ్యమ్, న. = కృష్ణుడు చేసిన సారథ్యం లేదు.

దివిజైః, దత్తః, స్యందనః, న, వా = దేవతలిచ్చిన రథమూ లేదు.

రథ-వాజినః, దివ్యాః, న. = రథానికి ఉన్న గుర్రాలు దేవతలిచ్చినవి కావు,

రిపుభిః, అ-ఛేద్యమ్, కార్ముకమ్, న, వా = శత్రువులు విరగ్గొట్టజాలని విల్లూ లేదు.

తూణీరౌ, అపి, న, అక్షయౌ . = అమ్ముల పొదులు అక్షయాలూ కావు,

కేతనమ్, హనుమతా, న, అధిష్ఠితమ్ = జెండా మీద హనుమంతుడూ లేడు.

త్వమ్, ద్రోణ-ఆదిభిః, శ్లాఘితః= నీవు, ద్రోణాదుల మెప్పు పొందినవాడవై /పొందేటట్లు ,

ఆజౌ, ఇయతః, రిపూన్, కేన,అవధీః = యుద్ధంలో ఇందరు శత్రువులను దేనితో/ఎలా చంపావు?

*అంత గొప్ప పరికరాలు లేకుండ ఇది సాధ్యం కాదే, నీవెలా చేయగలిగావో!అని భావం.*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

శ్రుతం సుభద్రాగ్రజ!
**ఏతాదృగుగ్రరణశోభిని వైరిసింహే,**
**పుత్రే ప్రియే రిపుహతే ఽప్యసహాయశూరే,**
**జీవామ్యహం కథమిహాథ, కథం సుభద్రాం,**
**ప్రేక్షే, కథం సుతవధూం ను! కథం ను కృష్ణామ్!** 135

శ్రుతమ్, సుభద్ర-అగ్రజ! = విన్నావా, కృష్ణా!

సమర-శోభిని, వైరి-సింహే = యుద్ధంలో వెలిగిపోయినవాడు, శత్రువులపాలిటి సిహం లాంటివాడు,

అ-సహాయ-శూరే, ఏతాదృశే, ప్రియే, పుత్రే, రిపు-హతే, అపి = అసహాయశూరుడు, ఐన ఇలాంటి ప్రియపుత్రుడు శత్రువులచేత చనిపోగా,

అథ,అహమ్, ఇహ, కథం, జీవామి? ? = ఇక నేను ఈ లోకంలో ఎలా బ్రదికేది?

సుభద్రామ్, కథమ్, ప్రేక్షే? = సుభద్రను ఎలా చూస్తాను?

సుత-వధూమ్, కథం, ను, ప్రేక్షే? = కోడలినెట్లా చూస్తాను?

కృష్ణామ్, కథం ను, ప్రేక్షే ? = ద్రౌపదిని ఎట్లా చూస్తాను?

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ .*

మమైవ దోషో వాసుదేవ!

ఏతా నాయుధలాంఛనాన్ సమధికం విశ్వస్య తస్యావనే
పుత్రం ప్రాణసమం విహాయ సమరే సంరక్షణీయం మయా,
వీరో ఽ స్మీతి గత స్సుదూర మహ మజ్ఞానీ పరప్రత్యయా,
క్షాత్రస్యైవ విభూషణం స హి గతః! కస్తం పున ర్దాస్యతి? 136

మమ, ఏవ, దోషః, వాసుదేవ! = నాదే తప్పు కృష్ణా!

తస్య, అవనే = వాణ్ణి కాపాడుకొనే విషయంలో,

ఆయుధ-లాంఛనాన్, ఏతాన్, సమధికమ్, విశ్వస్య = అయుధాలు అలంకారంగా పట్టుకొన్న వీళ్ళను అతిగా నమ్మి,

సమరే, మయా, సంరక్షణీయమ్, ప్రాణ-సమమ్, పుత్రమ్, విహాయ = యుద్ధంలో నేను స్వయంగా రక్షించుకోవలసినవాడు, ప్రాణంలాంటి వాడు ఐన నా కొడుకును విడిచి,

అ-జ్ఞానీ, పర-ప్రత్యయా,అహమ్= తెలివిమాలిన వాడను, ఇతరులను నమ్ముకొన్న వాడను ఐన నేను,

వీరః, అస్మి, ఇతి, సు-దూరమ్, గతః= పెద్ద మొనగాడిని అని, అంత దూరం వెళ్ళాను.

క్షాత్రస్య, ఏవ, విభూషణమ్, సః, గతః, హి! = క్షత్రియత్వానికే అలంకారంమైనవాడు, వాడు పోనే పోయాడు గదా!

కః, తమ్, పునః, దాస్యతి ? = ఎవడు వాడిని మళ్ళీ తెచ్చి ఇస్తారు?

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి. )*

*(ఈ శ్లోకానికి పద్యం మూలంలో లేదు. తెలుగు భారతంలోని '... పోటుబంటనై*

*యక్కడికేల వోయితి, మహాగుణభూషణుఁ గోలువోయితిస్.' మొదలైన పద్యాల ప్రభావంతో వచ్చి చేరిన నా పైత్యం కావచ్చు. )*

**కృష్ణః** **(ఆత్మగతమ్)** పునరప్యయం శోకవశో భవతి! దుర్నివారః ఖలు పుత్రశోకః! **(ప్రకాశమ్)** విజయ! త్వత్పుత్రఘాతినో వధాదేవ తవ శోకో உయం శామ్యతి.

(ఆత్మగతమ్ = తనలో తాను )

పునః, అపి, అయమ్, శోక-వశః, భవతి! = మళ్ళీ ఇతను శోకంబారిన పడుతున్నాడే!

పుత్ర-శోకః, దుర్నివారః, ఖలు! = పుత్రశోకం తట్టుకోజాలనిది గదా!

(ప్రకాశమ్ = పైకి )

విజయ! త్వత్-పుత్ర-ఘాతినః, వధాత్, ఏవ, తవ, అయమ్, శోకః, శామ్యతి= అర్జునా! నీ కొడుకును చంపిన వాణ్ణి చంపటంవల్లనే నీకు ఈ శోకం తగ్గుతుంది.

**అర్జునః** తథ్యం కృష్ణ! సర్వథా నిశ్చితం మయా శృణు. జయద్రథహాతక స్స ఏవ మమ తనయస్య వధస్య ముఖ్య హేతుః. తస్మాత్, **పాహీత్యాగత్య భీత్యా యది న పతతి చేత్ ధర్మజస్యాంఘ్రియుగ్మే, రక్షామి త్వాం,సుఖీ స్యా ఇతి యది కృపయా నానుగృహ్ణాసి చేత్త్వం ద్రోణోనైవ, త్రినేత్రో ప్యవతరతు రణే సైంధవం త్రాతు, మాజౌ తిష్ఠంతం తం నిహన్యాం చకితరిపుగణే పూష్ణి నాస్తంగతే శ్వః** 137

తథ్యం, కృష్ణ! సర్వథా, మమ, నిశ్చయమ్, శృణు. = నిజం, కృష్ణా! ఎట్లైనా, నా నిశ్చయం విను.

జయద్రథ-హాతకః, సః, ఏవ, మమ. తనయస్య, వధస్య, ముఖ్య-హేతుః, తస్మాత్ = జయద్రథుడుగాడు వాడే నా కొడుకు వధకు మొదటి కారణం. కనుక,

భీత్యా, ఆగత్య, ' పాహి ', ఇతి, ధర్మజస్య, అంఘ్రి-యుగ్మే, న, పతతి, యది, చేత్ = భయంతో వచ్చి, 'కాపాడు ' అని ధర్మరాజు కాళ్ళ మీద పడకపోతే గనుక,

' త్వామ్, రక్షామి. సుఖీ, స్యాః.' ఇతి,కృపయా, త్వమ్. అనుగృహ్ణాసి, న,చేత్= ''నిన్ను కాపాడతా, సుఖంగా ఉండు" అని దయతో నువ్వు అనుగ్రహించకపోతే గనుక,

ద్రోణః, ఏవ, న, త్రి-నేత్రః, అపి, సైంధవమ్, త్రాతుమ్, రణే, అవతరతు. = ద్రోణుడే కాదు, శివుడైనా సైంధవుణ్ణి కాపాడటానికి యుద్ధానికి దిగనీ గాక !

ఆజౌ, తిష్ఠంతమ్, తమ్ = యుద్ధంలో నిలిచిఉన్న వాడిని,

చకిత-రిపు-గణే, శ్వః, పూష్ణి, అస్తమ్, న, గతే, నిహన్యామ్ = శత్రువులందరూ బెదిరిపోయి ఉండగా, రేపు సూర్యుడు అస్తమించకుండానే చంపివేస్తాను.

*ఛందస్సు : స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*

**కృష్ణః** తథైవ భవతు. నైవ వక్తవ్యం, పున రుక్తేతు యేనకేనాపి విధినా నిర్వర్తనీయమేవ. తస్మాత్ త్వం పుత్రశోకం విస్మృత్య, శుచి ర్భూత్వా వివిక్తస్థలే పాశుపత మస్త్ర ముపాసీథాః. ధర్మజ! త్వం చ శిబిరాద్గత్వా భీమాదీన్ సాంత్వయ. యావదహం పుత్ర-శోకాతురాం మమ సోదరీం* సాంత్వయితుం గచ్ఛామి.

తథా, ఏవ, భవతు. = అలానే కావాలి!

వక్తవ్యమ్, ఏవ, న. పునః, ఉక్తే, తు, యేన,కేన,విధినా, నిర్వర్తనీయమ్,ఏవ = అననే కూడదు. మరి అంటే మాత్రం, ఏదోఒకవిధంగా నెరవేర్చుకోవలసిందే.

తస్మాత్, త్వమ్, పుత్ర-శోకమ్, విస్మృత్య = కాబట్టి, నీవు పుత్రశోకం మరచి,

శుచిః, భూత్వా, వివిక్త-స్థలే,పాశుపత-మంత్రమ్, ఉపాసీథాః= శుచివై, ఏకాంతస్థలంలో, పాశుపతం అస్త్రం మంత్రాన్ని అనుష్ఠించు.

ధర్మజ! త్వం, చ, శిబిరాత్, గత్వా, భీమ-ఆదీన్, సాంత్వయ = ధర్మజా! నీవు కూడ శిబిరంనుండి వెళ్ళి, భీమాదులను ఊరడించు.

యావత్, అహమ్ = ఇంతలో నేను,

పుత్ర-శోక-ఆతురామ్, మమ, సోదరీమ్, సాంత్వయితుమ్, గచ్ఛామి = పుత్రశోకంతో

అడలుతున్న నా చెల్లెలు సుభద్రను ఊరడించటానికి పోతాను .

(సర్వే నిష్క్రాంతాః) (యవనికా పతతి)

(సర్వే, నిష్క్రాంతాః = అందరూ నిష్క్రమిస్తారు.)

(యవనికా, పతతి = తెర వాలుతుంది.)

**తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయస్య సంస్కృతీకరణే**

**మార్కణ్డేయవిరచితే విజయశపథ ఇత్యయం తృతీయోంకః**

తిరుపతి-వేంకట-కవ్యోః, పాణ్డవవిజయస్య, మార్కండేయ, విరచితే, సంస్కృతీకరణే = తిరుపతివేంకటకవుల పాండవవిజయనాటకానికి మార్కండేయప్రసాద్ చేసిన సంస్కృతానువాదంలో,

విజయ-శపథః,ఇతి,అయమ్,తృతీయః,అంకః=విజయశపథం అనే ఇది మూడో అంకం.

**ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయనాటకస్య సంస్కృతానువాదే**

**తృతీయోంకః**

(ఇతి, తిరుపతి-వేంకట-కవ్యోః, పాణ్డవవిజయనాటకస్య, సంస్కృత-అనువాదే, తృతీయ-అంకః = ఇది, తిరుపతి వేంకటకవుల పాండవవిజయనాటకానికి చేసిన సంస్కృతానువాదంలో మూడో అంకం, )

-*-

# పాణ్డవవిజయే

## అథ

## చతుర్థాంకః

(పాణ్డవవిజయే, అథ, చతుర్థ-అంకః = పాండవవిజయంలో, ఇక, నాలుగో అంకం.

(నేపథ్యే)

పిధాయ చక్రేణ దివాకరం హరిః
జయద్రథే ఫల్గునదాహశంకిని,
ఉద్వీక్షమాణే దివసాంతచింతయా
న్యకర్తయత్ తస్య శిరః కిరీటినా. 138

తీర్ణప్రతిజ్ఞః స్స పితాభిమన్యోః
సింధుప్రభో ర్మస్తక మభ్ర ఏవ ,
ఇతస్తతో భ్రామయతి స్వబాణై-
ర్న పాతయిష్యన్ హరిణోపదిష్టః 139

(ఇయం చూళికా)

(నేపథ్యే = తెరలో )

హరిః, చక్రేణ, దివాకరమ్, పిధాయ = కృష్ణుడు చక్రంతో సూర్యుణ్ణి కప్పివేసి,

దివస-అంత-చింతయా, ఫల్గున-దాహ-శంకిని = సూర్యాస్తమయం ఐంది అనుకొని,

అర్జునుడు అగ్నిలో ప్రవేశిస్తాడేమో అని అనుమానిస్తూ

జయద్రథే, ఉద్వీక్షమాణే = సైంధవుడు తల ఎత్తి పైకి చూస్తుండగా,

తస్య, శిరః, కిరీటినా, న్యకర్తయత్ = అతని తలను అర్జునుడితో నరకించాడు.

*ఛందస్సు : ఉపజాతి. 1, 2, 4 పాదాలు వంశస్థం, 3 వ పాదం ఇంద్రవంశం.*

*లక్షణం : వంశస్థం – జ త జ ర; ఇంద్రవంశం – త త జ ర .*

తీర్ణ-ప్రతిజ్ఞః, సః, అభిమన్యోః, పితా, హరిణా, ఉపదిష్టః = అన్న మాట నెగ్గించుకొన్న ఆ అర్జునుడు, కృష్ణుడు చెప్పినట్లు,
సింధు-ప్రభోః, మస్తకమ్, న, పాతయిష్యన్= సైంధవుడి తలను కిందపడనీయకుండ, స్వ-బాణైః, అభ్రే, ఏవ, ఇతః, తతః, భ్రామయతి = తన బాణాలతో ఆకాశంలోనే ఇటూ అటూ తిప్పుతున్నాడు.
*ఛందస్సు : 1, 2 పాదాలు ఇంద్రవజ్ర , 3, 4 పాదాలు ఉపేంద్రవజ్ర ఉన్న ఉపజాతి*
*లక్షణం: ఇంద్రవజ్ర - త త జ గ గ . ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*
(ఇయమ్, చూళికా = ఇది చూళిక.)
*నాటకంలో కథను రంగం మీద పాత్రల ద్వారా నడిపించటం కాక, తెరలో నుండి ఎవరిచేతనో చెప్పించటాన్ని చూళిక అంటారు . అంతమాత్రాన, ఏదైన పాత్ర తెరలోనుండి మాట్లాడితే, దాన్ని చూళిక అనగూడదు. అది వట్టి నేపథ్యసంభాషణం మాత్రమే.)*

**(తతః ప్రవిశతో యథోక్తం కృష్ణార్జునౌ)**

(తతః, యథా-ఉక్తమ్, కృష్ణ-అర్జునౌ, ప్రవిశతః = ఆ తర్వాత, పైన చెప్పిన విధంగా కృష్ణుడూ, అర్జునుడూ ప్రవేశిస్తారు.)

**అర్జునః** వాసుదేవ! క్వ పాతయా మ్యేత త్తూర్ణ మాజ్ఞాపయ.
**పుంఖానుపుంఖసాయక**
**నిశ్శ్రేణికయా శిరస్త్విదం ధ్రియతే,**
**సమరస్థలే కియచ్చిర**
**మేవం కుర్యాం కిమర్థ మిదం?** 140

వాసుదేవ! ఏతత్, క్వ, పాతయామి? తూర్ణం, ఆజ్ఞాపయ.= కృష్ణా! దీన్ని ఎక్కడ

పడవేసేది? త్వరగా చెప్పు.

పుంఖ-అను-పుంఖ-సాయక-నిశ్శ్రేణికయా = ఒక బాణం కొనకు ఇంకొక బాణం కొన తగిలేటట్లు వేసిన బాణాల నిచ్చెన మీద

ఇదమ్, శిరః, తు, ధ్రియతే = ఈ తల నిలచి ఉంది.

సమర-స్థలే, కియత్-చిరమ్, ఏవమ్, కుర్యామ్, ఇదమ్.కిం-అర్థమ్?= యుద్ధభూమిలో ఎంతసేపు ఇట్లా చేసేది? ఇది దేనికోసం?

*ఛందస్సు : ఆర్య .*

**కృష్ణః** వక్ష్యామి. యదత్ర కర్తవ్యం తత్ సాధారణ బాణై ర్న సాధ్యమ్. పురా కదాచిదాకశవాణీ ప్రమత్తస్యాస్య శిర శ్ఛిద్యత ఇత్యవదత్. తదా-

వక్ష్యామి. అత్ర, యత్, కర్తవ్యమ్, తత్, సాధారణ-బాణైః, న, సాధ్యమ్ = చెపుతా. ఈ విషయంలో చెయ్యాల్సిన పని సాధారణబాణాలతో సాధ్యం కాదు.

పురా, కదాచిత్, ఆకాశవాణీ= మునుపు ఒకప్పుడు ఆకాశవాణి = , " అస్య, ప్రమత్తస్య, శిరః, ఛిద్యతే." ఇతి, అవదత్. తదా

" ఏమరుపాటున ఉండగా వీడి తల తెగుతుంది. " అని చెప్పింది. అప్పుడు -

'యః పాతయత్యస్య శిరో ధరాతలే,
సహస్రధా తస్త శిరోపి దీర్యతామ్'
ఇత్యస్యతాతస్తు శశాప. తాపసో
భూత్వా ఉద్య నోస్త్యత్ర శమంతపంచకే 141

అస్య, శిరః, ధరా-తలే, యః, పాతయతి ="వీడి తలను నేలమీద ఎవడు పడవేస్తాడో...'

తస్య, శిరః, అపి, సహస్రధా, దీర్యతామ్. = "వాడి తల కూడ వెయ్యి ముక్కలుగా పగలాలి."

ఇతి, అస్య, తాతః, తు, శశాప = అని వీడి తండ్రి శపించాడు.

**సః, అద్య, తాపసః, భూత్వా, అత్ర, శమంతపంచకే, అస్తి = అతడు ఇప్పుడు మునిగా అయ్యి ఇక్కడ శమంతపంచకంలో ఉంటున్నాడు.**

***ఛందస్సు : ఉపజాతి.*** *ఇంద్రవజ్ర , ఉపేంద్రవజ్ర పాదాలతో.*

*లక్షణ: **1, 3, 4 పాదాలు ఇంద్రవంశం- త త జ ర. 2 వ పాదం వంశస్థం-.** జ త జ ర.*

తస్మాత్ పాశుపతాస్త్రేణ ఇదం శిర స్తస్య జయద్రథతాతస్య, వృద్ధక్షత్రస్య అంజలౌ పాతయ. సోఽపి జుగుప్సయా భూమౌ పాతయిష్యతి. తేన తస్యాంగుల్యా తస్యైవాక్షి విపద్యతే.

**తస్మాత్, పాశుపత-అస్త్రేణ, ఇదమ్, శిరః = కాబట్టి, పాశుపతాస్త్రంతో ఈ తలను, తస్య, జయద్రథ-తాతస్య, వృద్ధక్షత్రస్య, అంజలౌ, పాతయ.= ఆ జయద్రథుడి తండ్రి వృద్ధక్షత్రుడి దోసిట్లో పడవేయి.**

**సః, అపి, జుగుప్సయా, భూమౌ, పాతయిష్యతి = అతడు కూడ, రోతతో నేలమీద పడవేస్తాడు.**

**తేన, తస్య, అంగుల్యా, తస్య, అక్షి, ఏవ, విపద్యతే = దాంతో, వాడి వేలితో వాడి కన్నే పోతుంది.**

**అర్జునః** **(సాశ్చర్యమ్)**దేవ! తథైవ కరోమి.**(సంధానం నాటయిత్వా)**

హే పాశుపతమహాస్త్ర!

**యద్యహం తవ భక్తశ్చేత్,**

**యదిత్వంచాస్త మైశ్వరమ్,**

**నిక్షిపాభ్రపథేనైదం**

**వృద్ధక్షత్రాంజలౌ శిరః.** 142

**(శరమోచనం నాటయతి)**

**(స-ఆశ్చర్యమ్ = అచ్చెరువుతో )**

**తథా, ఏవ, కరోమి = అలానే చేస్తా.**

(సంధానమ్, నాటయిత్వా = బాణం తొడిగినట్లు నటించి)

హే! పాశుపత-మహాస్త్ర! = ఓ పాశుపత మహాస్త్రమా!

అహమ్, తవ, భక్తః, యది, చేత్ = నేను నీ భక్తుడను గనుక ఐతే,

యది, త్వమ్, చ, ఐశ్వరమ్, అస్త్రమ్, చేత్ = నీవూ ఈశ్వరుడి అస్త్రానివైతే గనుక,

ఇదమ్, శిరః, అభ్ర-పథేన, వృద్ధక్షత్ర-అంజలౌ, నిక్షిప = ఈ తలను ఆకాశమార్గాన వృద్ధక్షత్రుడి దోసిలిలోనికి చేర్చు.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

*(శర-మోచనమ్, నాటయతి = బాణం వదిలినట్లు అభినయిస్తాడు.)*

*యుద్ధం మొత్తానికీ ఈ ఒక్కసారే ఈ అస్త్రాన్ని వాడాడు అర్జునుడు.*

**(నేపథ్యే)**

అహో! మునిబాలకాః! ఆశ్చర్య మాశ్చర్యమ్!

అర్ఘ్యస్యదాతుః కరయో ర్జరన్మునేః

కస్యాపి శీర్షం పతితం హఠా ద్దివః,

తదేష భూమౌ చ ఝటి త్యపాతయత్,

క్షణాద్విభిన్నం శతధా శిరో ఽ స్య చ! 143

(నేపథ్యే = తెరలో )

అహో! మునిబాలకాః! ఆశ్చర్యమ్, ఆశ్చర్యమ్! = ఆహా! మునిబాలకులారా! వింత! వింత!

అర్ఘ్యస్య,దాతుః, జరత్-మునేః, కరయోః=అర్ఘ్యం ఇస్తూ ఉన్న ముసలి ముని చేతులలో, హఠాత్,దివః, కస్య, అపి, శీర్షమ్. పతితమ్ = అకస్మాత్తుగ ఆకాశం నుంచి ఎవరిదో తల వచ్చి పడ్డది.

తత్, ఏషః, భూమౌ, ఝటితి, అపాతయత్, చ = దానిని ఈయన నేలమీద గబాలున అలా పడేశాడు,

క్షణాత్,అస్య, శిరః, శతధా,విభిన్నమ్, చ = క్షణంలో అతని తల నూరు ముక్కలుగా ఇలా పగిలి పోయింది.

*రెండు పనులు వెంటవెంటనే జరిగాయని రెండు చకారాలు చూచిస్తాయి.*

*ఛందస్సు : 1, 2 ఇంద్రవంశం - త త జ ర. 3,4 వంశస్థం - జ త జ ర.*

**కృష్ణః** **(శ్రుత్వా)** అర్జున! శ్రుతమ్! అధునా త్వం కృతకృత్యః !

న కేవలం కౌరవసైన్య మేతత్,
సురాసురాశ్చా ప్యసమానశౌర్య!
భవచ్ఛరాగ్నౌ శలభాయమానా
భస్మీభవంతీతి దృఢా మతిర్మే. 144

(శ్రుత్వా = విని)

అర్జున! శ్రుతమ్ ! అధునా త్వమ్, కృత-కృత్యః = అర్జునా! విన్నావా! ఇప్పుడు, నువ్వు నీ పనిని పూర్తి చేసుకొన్నావు!

అ-సమాన-శౌర్య! = సాటిలేని శౌర్యశాలీ!

కేవలమ్, ఏతత్, కౌరవ-సైన్యమ్, న. = ఈ కౌరవసైన్యం ఒక్కటి మాత్రమే కాదు,

సుర-అసురాః, చ, అపి = దేవతలూ, రాక్షసులూ కలిసినా కూడ,

భవత్-శర-అగ్నౌ, శలభాయమానాః, భస్మీభవంతి, ఇతి, మే, దృఢా, మతిః = నీ బాణాగ్నిలో మిడుతలలాగా పడి మసి ఐపోతారని నా గట్టి నమ్మకం.

*ఛందస్సు : ఉపజాతి. 1, 2, 3 పాదాలు ఉపేంద్రవజ్ర- జ త జ గ గ , 4 వ పాదం ఇంద్రవజ్ర – త త జ గ గ .*

**అర్జునః** దేవ! భవతో ఽనుగ్రహమేవ అభినందతు భవాన్. పునః

కస్మాన్మాం నిమిత్తమాత్రమ్?

**అజయ మహ మమేయా త్త్వత్కృపాలేశలాభాత్,**

**త్వమసి యది సహాయః, కేన కిం వా న సాధ్యమ్?**

**భవతి కిమభవో ఽపి ప్రాప్తు మేవం నిహంతుం**

**గురుకృపముఖవీరైః పాలితం సింధురాజమ్?** 145

దేవ! భవతః, అనుగ్రహమ్, ఏవ, భవాన్, అభినందతు = స్వామీ! నీ అనుగ్రహాన్నే నువ్వు మెచ్చుకోవాలి.

నిమిత్త-మాత్రమ్, మామ్, కస్మాత్, పునః ? = నిమిత్తమాత్రుడిని నన్నెందుకు?

అమేయాత్, త్వత్-కృపా-లేశ-లాభాత్, అహమ్, అజయమ్ = ఇంతింత అనరాని నీ దయ కాస్త దొరకబట్టి, నేను గెలిచా.

త్వమ్, సహాయః, అసి, యది, కేన, కిమ్, వా, న, సాధ్యమ్? = నువ్వు సహాయుడివిగా ఉంటే, ఎవరికి ఏది సాధ్యం కాదు?

గురు-కృప-ముఖ-వీరైః, పాలితమ్, సింధు-రాజమ్ = ద్రోణుడు, కృపుడు మొదలైన వీరులు కాపాడి ఉన్న సైంధవుడిని

ప్రాప్తుమ్, ఏవమ్. నిహంతుమ్, అభవః, అపి, భవతి, కిమ్? = చేరటానికీ, ఇట్లా చంపటానికీ, శివుడైనా సమర్థుడా?

*ఛందస్సు : మాలిని. లక్షణం : న న మ య య . 8 తర్వాత యతి.*

**కృష్ణః** నైవ మర్జున! యది నౌకా దుర్బలా చేత్, కర్ణధారకః కిం కరిష్యతి? యథార్థమపి-

**యదా రుద్రం వ్యాధాకృతి మజయదేకో యుధి భవాన్,**

**యదా దివ్యాసాధ్యా నహిన దసురాన్ దేవపతయే,**

**సహాయో నామాసీ త్కి మితరజనః కోపి భవత-**

స్తదా, ధైర్యం శౌర్యం భుజబల మథాస్త్రాణి చ వినా. 146

న, ఏవమ్, అర్జున! = అలా కాదు, అర్జునా!

నౌకా, దుర్బలా, యది, చేత్, కర్ణ-ధారకః, కిమ్, కరిష్యతి? = పడవ ఓటిదైతే, సరంగు ఏం చేస్తాడు?

యథా-అర్థమ్, అపి = వాస్తవం చూసినా గానీ,

వ్యాధ-ఆకృతిమ్, రుద్రమ్, యుధి, భవాన్, ఏకః, యదా,అజయత్ = బోయ వేషంలో ఉన్న శివుడిని యుద్ధంలో నీవు ఒక్కడవే గెలిచినప్పుడు,

దివ్య-అ-సాధ్యాన్, అసురాన్, దేవ-పతయే, యదా, అహినత్, తదా = దేవతలకు లొంగని రాక్షసులను ఇంద్రుడికోసమని చంపినప్పుడు,

ధైర్యమ్, శౌర్యమ్, భుజ-బలమ్, అథ, అస్త్రాణి, చ, వినా = నీ ధైర్యం, పరాక్రమం, భుజబలం, అస్త్రాలు తప్ప,

భవతః, ఇతర-జనః, కః, అపి, సహాయః, నామ, ఆసీత్, కిమ్ ? = నీకు మరొకడు ఎవడన్నా సహాయకుడు అంటూ ఉన్నాడా ఏమిటి ?

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి. )*

సర్వస్మాదప్యద్య యదా అహ మాహవ మధ్యే తురంగాన్
జలావగాహాయ అముంచమ్, తదా పదాతినా త్వయా కృతం
ఆత్మరక్షణాదికం బహుధా శ్లాఘనీయమ్. **(హస్తేన నిర్దిశన్)**
పశ్య! కురుబలం త్వయా నాశితం కథంభూతమ్.

సర్వస్మాత్, అపి = అన్నిటికంటె కూడ,

అద్య, ఆహవ-మధ్యే = ఈ వేళ యుద్ధం మధ్యలో,

అహమ్, తురంగాన్, జల-అవగాహాయ, యదా, అముంచమ్, తదా = నేను గుర్రాలను నీట దిగటానికి వదలినప్పుడు,

పదాతినా, త్వయా, కృతమ్, ఆత్మ-రక్షణ-ఆదికమ్, బహుధా, శ్లాఘనీయమ్ = పదాతివిగా ఉండి నువ్వు ఆత్మరక్షణం చేసుకోవటం అవీ ఎంతో మెచ్చదగ్గవి.

(హస్తేన, నిర్దిశన్ = చేత్తో చూపిస్తూ)

పశ్య! త్వయా, నాశితమ్, కురు-బలమ్, కథమ్-భూతమ్ = చూడు, నీచేత నాశనమైన కౌరవసైన్యం ఎలా ఉన్నదో!

**అర్జునః** **(పరితః పశ్యన్)** వాసుదేవ! మిథ్యాస్తుతిభి ర్మాం లజ్జితం మా కురు.

**యది మమ గతరాత్రౌ స్వప్నగాథామిషేణ**
**త్రినయనసముఖం మా మాపయిత్వా ఽస్త్రసిద్ధిం**
**త్వమసి న కృతవా న్చేత్ , చిత్తగాఢాధిరూఢామ్**
**కిమహమిహ విధాతుం శక్త ఈషత్క్రియాం చ?** 147

(పరితః, పశ్యన్ = చుట్టూ చూస్తూ )

వాసుదేవ! మిథ్యా-స్తుతిభిః, మామ్, లజ్జితమ్, మా, కురు = కృష్ణా! వట్టి పొగడ్తలతో నన్ను సిగ్గుపడేటట్లు చెయ్యకు.

గత-రాత్రౌ,మమ,స్వప్న-గాథా-మిషేణ=నిన్న రాత్రి,నాకు కలలో జరిగినట్లు వంక మీద, మామ్, త్రి-నయన-సముఖమ్, ఆపయిత్వా= నన్ను శివుడి సముఖానికి తీసుకొని పోయి,

అస్త్ర-సిద్ధిమ్, చిత్త-గాఢ-అధిరూఢామ్, త్వమ్, కృతవాన్, అసి, న, చేత్ = పాశుపతాస్త్ర సిద్ధిని మనసులో గాఢంగా నాటుకొనేటట్లు నువ్వు చేసి ఉండకపోతే గనుక,

అహమ్, ఇహ, ఈషత్-క్రియామ్, విధాతుమ్,చ, శక్తః, కిమ్ ? = నేను ఈ విషయం లో కొంచెమైనా చెయ్యగలిగి ఉండేవాడినా?

*ఛందస్సు : మాలిని. లక్షణం : న న మ య య. 6 తర్వాత యతి .*

తత్తథాస్తామ్.

**నిమేషమాత్రం దిననాథబింబం**

**త్వయా స్వచక్రేణ న నిహ్నుతం చేత్,**

**కింవా స్యు రస్త్రాణి మమ ప్రతిజ్ఞా**

**శౌర్యం చ ధైర్యం చ పరాక్రమ శ్చ!** 148

**తత్, తథా, ఆస్తామ్ = అది అట్లా ఉండనీ.**

**త్వయా, స్వ-చక్రేణ,దిన-నాథ-బింబమ్, నిమేష-మాత్రమ్, నిహ్నుతమ్, న, చేత్ = నీవు నీ చక్రంతో సూర్యబింబాన్ని ఒక్క రెప్పపాటు సేపు కప్పకపోయి ఉంటే గనుక, మమ, అస్త్రాణి, ప్రతిజ్ఞా, శౌర్యమ్, చ, ధైర్యమ్, చ, పరాక్రమమ్, చ, కిమ్, స్యుః, వా! = నా అస్త్రాలూ, ప్రతిజ్ఞా, శౌర్యమూ, ధైర్యమూ, అన్ని ఏమై ఉండేవో!**

***ఛందస్సు : ఉపజాతి. 1, 2 పాదాలు ఇంద్రవజ్ర- జ త జ గ గ ; 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .***

అపిచ సమయోచితాలాపై ర్నమస్కారయన్ ద్రోణం ప్రదక్షిణీకృత్య చ శిష్యవత్సలస్య తస్య ప్రసాదం చ ప్రాప్త మకరోః.

**అపి, చ, సమయ-ఉచిత-ఆలాపైః, నమస్కారయన్, ద్రోణమ్, ప్రదక్షిణీకృత్య = అదీ గాక, సందర్భానికి తగ్గ మాటలతో, నమస్కారం పెట్టిస్తూ, ద్రోణుడికి ప్రదక్షిణం చేయించి శిష్య-వత్సలస్య, తస్య, ప్రసాదమ్, చ, సంప్రాప్తమ్, అకరోః = శిష్యులంటే ప్రేమచూపే ఆయన దయను గూడ సంపాదించి పెట్టావు.**

**కృష్ణః** ఏవం. శత్రవస్తు చతుర్భిరుపాయైరపి సాధనీయా, న కేవలేన శౌర్యేణ.

**ప్రదక్షిణాత్ ద్రోణదయాపరీప్సోః**

**రథం తథా చారయతోపి మే, త్వం**

**శరాన్ క్షిపస్యేవ న సాంజలి స్సన్,**

**క్రుద్ధస్య కిం తస్య భవోపి జేతా?** 149

**ఏవమ్. శత్రవస్తు, చతుర్భిః, ఉపాయైః, సాధనీయాః = అంతే. శత్రువులంటే, నాలుగు రకాల ఉపాయాలతో గెలవాల్సినవాళ్ళు.**

**కేవలేన,శౌర్యేణ, న = వట్టి పరాక్రమంతో మాత్రమే కాదు.**

**ప్రదక్షిణాత్, ద్రోణ-దయా-పరీప్సోః, మే,రథమ్, తథా, చారయతః, అపి = ప్రదక్షిణం చేసి ద్రోణుడి దయ పొందుతామని నేను రథాన్ని అట్లా తిప్పుతుంటే కూడ,**

**త్వమ్, స-అంజలిః, న, సన్, శరాన్, క్షిపసి, ఏవ = నువ్వు, చేతులు జోడించకుండా, బాణాలు వేస్తూనే ఉన్నావు!**

**తస్య, క్రుద్ధస్య, భవః, అపి, కిమ్, జేతా ? = ఆయనకు కోపం వస్తే, శివుడైనా గెలువగలడా?**

***ఛందస్సు : ఉపజాతి. 1, 2, 3 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , 4 వ పాదం ఇంద్రవజ్ర – త త జ గ గ .***

**అర్జునః** సత్యం.ఆచార్యం రోషితం జేతుం క స్సమర్థః!**(రణరంగం విలోక్య)** అహో! మమాశుగైర్మూర్ఛితః కృపాచార్యోఽద్యునాఽపి నాబుధ్యత.

**సత్యమ్. ఆచార్యమ్, రోషితమ్, జేతుమ్, సమర్థః, కః ? = నిజం. ఆచార్యుడికి కోపం తెప్పించి, ఎవడు గెలవగలడూ ?**

**(రణ-రంగమ్, విలోక్య = యుద్ధ రంగం చూసి )**

**అహో!మమ,ఆశుగైః, మూర్ఛితః, కృప-ఆచార్యః,అధునా,అపి,న,అబుధ్యత = అయ్యో! నా బాణాలతో మూర్ఛపోయిన కృపాచార్యుడు ఇప్పుటికి కూడ తేరుకోలేదే!**

**ఆచాపగ్రహణం గురు ర్ద్విజవరో ఽస్మాకం సుఖార్థీ, స మాం**

**యుద్ధే విధ్యతు నామ, కిం భవతి, కిం విధ్యేయ మేవం పునః !**
**బ్రహ్మఘ్నో౽స్మి, మహాన్ ఖలో౽స్మి గురువిద్రోహ్యస్మి,ధిక్! నిష్ఠురం**
**క్షాత్రం! య ద్దధతా మయా కృత మిదం పాపం గురౌ దుర్భరం 150**

**ఆ-చాప-గ్రహణమ్, గురుః, ద్విజ-వరః, అస్మాకమ్, సుఖ-అర్థీ = విల్లు పట్టిననాటినుంచి గురువు, సద్బ్రాహ్మణుడు, మా మేలు కోరేవాడు.**

**సః.మామ్, యుద్ధే, విధ్యతు,నామ! కిమ్,భవతి? = ఆయన నన్ను యుద్ధంలో నొప్పిస్తాడే గాక! ఏమౌతుంది?**

**ఏవమ్,పునః,విధ్యేయమ్,కిమ్?= = నేనిట్లా తిరిగి నొప్పించాలా?**

**బ్రహ్మఘ్నః, అస్మి, మహాన్, ఖలః, అస్మి. గురు-విద్రోహీ, అస్మి.= నేను బ్రహ్మహత్య చేసినవాడను! ఎంతో క్రూరుడను! గురుద్రోహిని!**

**నిష్ఠురమ్, క్షాత్రమ్, ధిక్! = క్రూరమైన ఈ క్షత్రియధర్మం పాడుగాను!**

**యత్, దధతా, మయా, గురౌ, దుర్భరమ్, ఇదమ్, పాపమ్, కృతమ్ = దానిని అవలంబించబట్టి, నేను గురువు విషయంలో దుర్భరమైన ఈ పాపం చేశాను.**

***ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .***

**కృష్ణః** బీభత్సో! నాయం బుద్ధిపూర్వకం త్వయా లక్షితః. యాదృచ్ఛికం స విద్ధః. (నిరూప్య) స ఏష లబ్ధచైతన్యః. మా శుచః. అథ గచ్ఛావః. **(ఉభౌ పరిక్రాంతౌ)**

**బీభత్సో! అయమ్, బుద్ధి-పూర్వకమ్, త్వయా, న, లక్షితః = అర్జునా! ఈయనను కావాలని నువ్వు గురి పెట్టలేదు.**

**యాదృచ్ఛికమ్, సః. విద్ధః = అనుకోకుండా ఆయనకు తగిలింది.**

**(నిరూప్య = పరిశీలించి చూసి, తెలుసుకొని )**

**సః, ఏషః, లబ్ధ-చైతన్యః. మా శుచః. అథ, గచ్ఛావః = అడుగో ఆయన స్పృహలోనికి వచ్చాడు. బాధ పడకు, ఇక పోదాం.**

( ఉభౌ, పరిక్రాంతౌ = ఇద్దరూ ముందుకు నడుస్తారు. )

**అర్జునః** **(స్మృత్వా)** కృష్ణ ! సుయోధనస్య ముఖాదద్య అపూర్వశ్రుతాని వచాంస్యాగతాని. కేన హేతునా?

(స్మృత్వా = గుర్తు తెచ్చుకొని)

కృష్ణ! = కృష్ణా!

సుయోధనస్య, ముఖాత్, అద్య, అ-పూర్వ-శ్రుతాని, వచాంసి, ఆగతాని. = ఈ వేళ దుర్యోధనుడి నోట ఇంతకుముందు మనం విని ఉండని మాటలు వచ్చాయి.

కేన, హేతునా? = ఏ కారణం వల్ల?

**కృష్ణః** రణాభిలాషేణ చ ఘోరప్రతిజ్ఞాభంగభయవ్యగ్రమనసా చ త్వ మితరత్ర న పశ్యసి,అహంతు సర్వేషాం వర్తనా న్యాలోకయామ్యేవ. శ్రుతాయుధే స్వీయయైవ గదయా నిహతే, యదా త్వం కాంభోజ సుదక్షిణం హత్వా శ్రుతాయుఃప్రభృతిభి ర్యుధ్యసే,తదా సుయోధన ఆచార్యం ప్రాప్య,

రణ-అభిలాషేణ, చ, ఘోర-ప్రతిజ్ఞా-భంగ-భయ-వ్యగ్ర-మనసా, చ, త్వమ్, ఇతరత్ర. న, పశ్యసి = యుద్ధంమీది ఆసక్తితోనూ, ఘోరమైన నీ ప్రతిజ్ఞ భంగమౌతుందన్న భయంతో మనసు ఉద్విగ్నంగా ఉండీ, నువ్వు వేరేవైపు చూడటం లేదు గాని, అహమ్, తు, సర్వేషామ్, వర్తనాని, ఆలోకయామి, ఏవ = నేను మాత్రం అందరు చేసే పనులూ చూస్తూనే ఉన్నా.

శ్రుతాయుధే, స్వీయయా, ఏవ, గదయా. నిహతే = శ్రుతాయుధుడు తన గదతోనే చచ్చిన తరువాత,

త్వమ్, కాంభోజ-సుదక్షిణమ్,హత్వా,శ్రుతాయుః-ప్రభృతిభిః, యదా,యుధ్యసే,తదా = నీవు కాంభోజరాజు సుదక్షిణుణ్ణి చంపి,శ్రుతాయువు మున్నగు వాళ్ళతో పోరుతూ ఉన్నప్పుడు,

సుయోధనః, ఆచార్యమ్, ప్రాప్య = దుర్యోధనుడు ద్రోణుడి దగ్గరకు పోయి,)

రక్షామి సింధుపతిమి త్యభయం చ దత్వా,
కిం యుక్త మేవ భవతః కృత మద్య యత్తత్?
స్నేహా ద్ధనంజయ మముంచ ఉపేక్షయా త్వ-
మేవం న చేద్యది బలాదజయత్ స కిం త్వామ్? 151

సింధు-పతిమ్, రక్షామి, ఇతి, అభయం, చ, దత్వా, అద్య, యత్, కృతమ్, తత్.
భవతః, యుక్తమ్, ఏవ, కిమ్? = " సైంధవుణ్ణి
కాపాడతాను. " అని అభయంఇచ్చి కూడ, ఇవ్వాళ చేసిన పని మీకు
తగినదేనా/బాగుందా?
స్నేహాత్, ఉపేక్షయా, త్వమ్, ధనంజయమ్, అముంచః = ప్రేమ వలన, చూసీ
చూడనట్లుగా నీవు అర్జునుదిని వదలివేసావు.
ఏవమ్, న, యది,చేత్, సః, త్వామ్, బలాత్, అజయత్, కిమ్? = అట్లా కాకపోతే,
అతడు తన బలంవల్ల నిన్ను గెలిచాడా ఏం?
*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

భేకకణ్ఠరవసర్పసన్నిభే
ప్రత్యయాత్త్వయి మయైవ హన్యతే,
సైంధవ స్త్వదభయా ద్యుధి స్థితః
కిం న యాతి దినమస్య కుత్రచిత్? 152

(త్వత్-అభయాత్, యుధి, స్థితః, సైంధవః = నీవు ఇచ్చిన అభయంవలన యుద్ధంలో
నిలిచిన సైంధవుడు,
భేక-కణ్ఠ-రవ-సర్ప-సన్నిభే, త్వయి, ప్రత్యయాత్, మయా, ఏవ, హన్యతే = కప్ప
అరుపులు అరిచేపాము లాంటి నీ మీది నమ్మకంవలన, నాచేతనే చస్తున్నాడు.
అస్య, కుత్రచిత్, దినమ్, న, యాతి, కిమ్ ? = అతనికి ఎక్కడో ఒకచోట ఈ దినం

గడవదా ఏం ?

*ఛందస్సు : రథోద్ధత (రథోద్ధతం) .   లక్షణం : ర న ర ల గ .*

*దీనికి ముందు రెండు లఘువులు చేరిస్తే అది మంజుభాషిణి వృత్తం ఔతుంది. చివర ఉన్న 3 అక్షరాలకు మారుగా యగణం వేస్తే అది స్వాగత అనే వృత్తం ఔతుంది.)*

యది తస్మై త్వమభయమేవ నాదదా శ్చేత్, స పూర్వమివ తాన్ పాణ్డవానేవ శరణ మవ్రజిష్య న్ను! ఇతి సరోదనం పర్యభాషత.

**త్వమ్, అస్మై, అభయమ్, ఏవ, న, అదదాః, యది, చేత్ = నువ్వు అతనికి అభయమే ఇయ్యకుండ ఉంటే,**

**సః, పూర్వమ్, ఇవ, తాన్, పాణ్డవాన్, ఏవ, శరణమ్, అవ్రజిష్యత్, ను! ఇతి = అతడు మునుపటిలాగా ఆ పాండవులనే శరణు కోరే వాడేమో కదా! అని**

**స-రోదనమ్,పర్యభాషత  = ఏడుస్తూ నిష్ఠూరాలాడాడు.**

**అర్జునః** ఆచార్యదత్త మభయ మస్మాకం భద్ర మేవాదధాత్. తతః!

**ఆచార్య-దత్తమ్, అభయమ్, అస్మాకమ్, భద్రమ్, ఏవ, అకరోత్ = ద్రోణుడు ఇచ్చిన అభయం మనకు మేలే చేసింది. తరువాత?**

**కృష్ణః** తతో ద్రోణ స్తమిద మబ్రవీత్. 'నను ప్రథమమేవ మయోక్తం సురాసురా అపి గాణ్డీవినః పురతః స్థాతుం న శక్నువంతీతి! కింమయా! సాక్షాత్ తవ పితామహోపి కయా చింతయా శరతల్పం గత ఇతి జానాసి కిం?

**తతః, ద్రోణః, తమ్, ఇదమ్, అబ్రవీత్= అప్పుడు ద్రోణుడు అతనితో ఈ మాట అన్నాడు.**

**సుర-అసురాః, అపి, గాణ్డీవినః, పురతః, స్థాతుమ్, న, శక్నువంతి, ఇతి=  " దేవతలూ రాక్షసులూ కలిసినా సరే, అర్జునుడి ముందు నిలవలేరని**

**ప్రథమమ్, ఏవ, మయా, ఉక్తమ్, నను!  = నేను మొదటనే చెప్పలేదూ? "**

మయా, కిమ్? = నా మాటెందుకు?

సాక్షాత్,తవ,పితామహః,అపి,కయా,చింతయా,శర-తల్పమ్,గతః,ఇతి,జానాసి,కిమ్?= సాక్షాత్తూ నీ తాత భీష్ముడు,ఏఆలోచనతోఅంపసెజ్జపాలైనాడోతెలుసా నీకు?"

కృష్ణోయం యది నాస్తి చేదరిబలే పార్థా కియంతో ను మే?
సర్వాంస్తాన్ సబలాన్ మదేకధనుషా జేతుం న శక్నోమి కిం?
అశ్వస్యందనహస్తియోధబహులం కస్మాద్బలం నిష్ఫలం?
ధర్మో జేష్యతి కింన?కిం కి మపివా కుర్వత్సు దుర్బుద్ధిషు?' 53

అరి-బలే, అయమ్, కృష్ణః, యది, న, అస్తి, చేత్, మమ, పార్థాః, కియంతః? = " శత్రు బలంలో ఈ కృష్ణుడు లేకపోతే కనక, నాకు పాండవులెంతటివాళ్ళు ? స-బలాన్, తాన్, సర్వాన్, మత్-ఏక-ధనుషా, జేతుమ్, శక్తః, అస్మి, న, కిమ్ ? = సైన్యాలతో కలిపి వాళ్ళనందర్నీ  నా ఒక్క వింటితో గెలువలేనా !

అశ్వ-స్యందన-హస్తి-యోధ-బహుళమ్, బలమ్, కస్మాత్, నిష్ఫలమ్ ?= గుర్రాలూ రథాలూ ఏనుగులూ యోధులతో నిండిన సైన్యం ఎందుకు, నిరుపయోగంగా?

దుర్బుద్ధిషు,కిమ్,కిమ్,అపి,వా,కుర్వత్సు, ధర్మః, జేష్యతి, కిమ్,న?= దుర్మార్గులు ఏమేం చేసినప్పటికీ, ధర్మం గెలువకపోతుందా?"

*ఛందస్సు : శార్దూలం.  లక్షణం: మ స జ స త త గ .  12 తర్వాత యతి. )*

ఏవం చింతయత స్తస్య మహాత్మనో దేవతా అదృశ్యాః సన్నిధాయ
విరమాస్మాద్వీరకర్మణ ఇత్యబోధయన్ కిల. కిమహం తస్మాద
ప్యధికతరః? అన్యచ్చ,

ఏవమ్, చింతయతః, తస్య, మహా-ఆత్మనః, దేవతాః, అదృశ్యాః, సన్నిధాయ= అలా అనుకొంటూ ఉన్న ఆ మహాత్ముడి  దగ్గరకు దేవతలు అదృశ్యంగా వచ్చి, "అస్మాత్, వీర-కర్మణః, విరమ. " ఇత్ అబోధయన్, కిల! =  "ఈ వీరచర్యనుండి విరమించు. " అని బోధించారట!

అహమ్, తస్మాత్, అపి, అధికతరః, కిమ్? అన్యత్, చ = నేను ఆయనకంటే ఎక్కువవాడనా ఏం? ఇంకొకటి.

కర్ణాసహ్యవచోభి రద్య పరుషైః కస్మాన్ను మాం గర్హసే?
యుధ్యంతాం తరుణాః ప్రియాశ్చ తవ యే కర్ణాదయ స్తే జనాః,
కిం కుర్యాం కురురాజ! దుర్జయరిపూన్ జేతుం జరద్బ్రాహ్మణో
మర్తుం చాప మిదం వహన్ దురభిమానాలంబనాదాగతః. 154
ఇతి సోల్లుంఠ మవదత్.

కర్ణ-అ-సహ్య-వచోభిః, పరుషైః, అద్య, మామ్, కస్మాత్, ను, గర్హసే ? = చెవులు పట్టని నిష్ఠురపు మాటలతో ఇప్పుడు నన్నెందుకు నిందిస్తున్నావు ?

తరుణాః, తవ, ప్రియాః, చ, కర్ణ-ఆదయః, యే, తే, జనాః, యుధ్యంతామ్ = కుర్రవాళ్ళూ, నీకు ఇష్టులూ ఐన కర్ణుడు మొదలైన వాళ్ళు పోరాడాలి మరి!

కురు-రాజ! దురభిమాన-ఆలంబనాత్ = కురురాజా! దురభిమానాన్ని తగులుకొని వేలాడటంవలన,

ఇదమ్, చాపమ్, వహన్, మర్తుమ్, ఆగతః, జరత్-బ్రాహ్మణః, = ఈ ధనుస్సు చేత పట్టుకొని చావటానికి వచ్చిన ముసలి బాపడను,

దుర్జయ-రిపూన్, జేతుమ్, కిమ్, కుర్యామ్ ? = గెలువ శక్యంగాని శత్రువులను గెలవటానికి నేనేం చేసేది ?

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.)*

ఇతి స-ఉల్లుంఠనమ్, అవదత్ = అని ఎకసక్కెంగా మాట్లాడాడు.

**అర్జునః** నిత్యాత్,మయి గురో ర్వాత్సల్యాదేవ తస్య పురత స్స్థాతు మహ మపి శక్తోభవమ్. యది స యథార్థమేవాభయ మదదాత్ చేత్, కిమావాం సైంధవస్య సమీపమపి గంతుమ్ శక్నువః! యదా స మూర్ఛ స్త మాసాద్య వ్యలపత్, తదా సర్వైరివ తేనాపి 'అస్మాసు

సత్సు భయేనాల ’ మి త్యాశ్వస్తవతా భవితవ్యం. తతః

గురోః, మయి, నిత్యాత్, వాత్సల్యాత్, ఏవ = గురువుగారికి నా మీద ఎప్పుడూఉండే ప్రేమవల్లనే,

తస్య. పురతః, స్థాతుమ్, అహమ్, అపి, శక్తః, అభవమ్ = నేను సైతం ఆయన ముందు నిలబడగలిగాను.

యది, సః, యథార్థమ్, ఏవ, అభయమ్, అదదాత్, చేత్ = ఒకవేళ ఆయన గనుక నిజంగానే అభయం ఇచ్చి ఉన్నట్లైతే,

ఆవామ్, సైంధవస్య, సమీపమ్, అపి, గంతుమ్, శక్నువః, కిమ్? = మనం సైంధవుడి దగ్గరకైనా పోగిలిగే వాళ్ళమా?

యదా, సః, మూర్ఖః, తమ్, ఆసాద్య, వ్యలపత్, తదా, = ఆ పలువ – సైంధవుడు – ఆయన దగ్గరికి పోయి ఏడిచినప్పుడు,

సర్వైః, సహ, తేన, అపి = అందరితోపాటుగా ఆయన కూడ,

“అస్మాసు, సత్సు, భయేన,అలమ్.” ఇతి, ఆశ్వస్తవతా, భవితవ్యమ్.= “మేమందరం ఉండగా భయం వద్దు.” అని ఓదార్చి ఉంటాడు.

తతః ? = ఆ తర్వాత ?

**కష్ణః** తథైవ. తతో గురుస్తస్మై సమంత్రక మేకం కవచం దత్వా ‘అద్య సమరే నిశ్శంకం చరేత్యవదత్. తదేవ హేతుస్తవ సమక్షమపి తస్య తావద్విధవీరాలాపానామ్.’

తథా, ఏవ. తతః, గురుః, తస్మై, స-మంత్రకమ్, ఏకమ్, కవచమ్, దత్వా = అంతే. తర్వాత ద్రోణుడు అతనికి ఒక మంత్రించిన కవచాన్ని ఇచ్చి,

“అద్య, సమరే, నిః-శంకమ్, చర.” ఇతి అవదత్. = “ఈ వేళ యుద్ధంలో జంకు లేకుండా తిరుగు.” అని చెప్పాడు.

తవ,సమక్షమ్,అపి, తస్య, తావత్-విధానామ్, వీర-ఆలాపానామ్, తత్,ఏవ,హేతుః.=

నీ ముందు కూడా అతడి ఆ బీరాలకు అదే కారణం.

**అర్జునః** స హేతుర్ను! తాం కవచధారణవిద్యామ్ గురు ర్జానాతి. తస్మా న్మయాచ, మదేవ తవ భాగినేయేనచ సమ్యగ్ జ్ఞాతం.**(దుఃఖం నిరుధ్య, స్మృత్వా)** పునరద్య తా వుత్తమౌజోయుధామన్యూ ఉభౌ సుమహాంతం విక్రమం ప్రాదర్శయతాం నను !

సః, హేతుః, ను! = అదా కారణం!

తామ్, కవచ-ధారణ-విద్యామ్,గురుః,జానాతి= ఆ కవచధారణ విద్య ద్రోణుడికి తెలుసు, తస్మాత్, మయాచ, మత్, ఏవ, తవ, భాగినేయేన,చ,సమ్యక్,జ్ఞాతమ్.= ఆయన వల్ల నాకు, నా వల్లనే నీ మేనల్లుడికీ సమగ్రంగా తెలిసింది.

(దుఃఖమ్, నిరుధ్య, స్మృత్వా = దుఃఖం ఆపుకొని, గుర్తు తెచ్చుకొని,)

పునః, అద్య, తౌ, ఉత్తమౌజః-యుధామన్యూ, ఉభౌ, సు-మహాంతమ్, విక్రమమ్,ప్రాదర్శయతామ్, నను! = మరి, ఇవ్వాళ ఆ ఉత్తమౌజుడూ, యుధామన్యుడూ ఇద్దరూ, బ్రహ్మాండమైన పరాక్రమాన్ని చూపించారు కదూ!)

ఏకస్మి న్విరథీకృతే ప్యవికలౌ దుర్యోధనే నాశ్రితా-
వేకం స్యందనమేవ, తస్య చ రథం భంక్త్వా కురుక్ష్మాపతేః,
భూయస్తౌ విరథీకృతౌ , ద్విరథికౌ హత్వా తదీయౌ రథా-
వేవారుహ్య విదీర్య శత్రునిచయాన్, ప్రాప్తౌ మదీయాంతికం. 155

దుర్యోధనేన, ఏకస్మిన్, విరథీకృతే, అపి, అ-వికలౌ, ఏకమ్, స్యందనమ్, ఏవ ఆశ్రితౌ = దుర్యోధనుడి వల్ల ఒకరు విరథుడైనా, చెదరకుండ, ఇద్దరూ ఒకే రథాన్ని ఎక్కి, తస్య, కురు-క్ష్మా-పతేః, రథమ్, చ, భంక్త్వా, భూయః, తౌ, విరథీకృతౌ = ఆ దుర్యోధనుడి రథాన్ని విరక్కొట్టి, మళ్ళీ ఇద్దరూ విరథులై,

ద్వి-రథికౌ, హత్వా, తదీయౌ, రథౌ, ఏవ, ఆరుహ్య = ఇద్దరు రథికులను చంపి, వాళ్ళ

రథాలే ఎక్కి,

శత్రు-నిచయాన్, విదీర్య, మదీయ-అంతికమ్, ప్రాప్తౌ = శత్రువుల గుంపులను చీల్చుకొని, నా దగ్గరకు వచ్చారు.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**కృష్ణః** అథ కిం. తవ ఖలు చక్రరక్షకౌ తౌ పాంచాలౌ! తవ సదృశౌ వేవ.
**(స్మృత్వా)** అద్యాపరమ ప్యాశ్చర్యకరం శృణు. భీమసేనః
ఆవయో స్సహాయీభవితు మగ్రజేనాజ్ఞప్తః, స్వీయస్థానే ధర్మ
రాజరక్షణార్థం ధృష్టద్యుమ్నం స్థాపయిత్వా , తూర్ణమాగచ్ఛన్,
పథి ద్రోణేన నిరు రుద్ధః ఏవ ముక్తః కిల. తవానుజః ఫల్గునో
మయానుజ్ఞాత ఏవ గత స్త్వ మనుజ్ఞాతో గమిష్యసి వా పునర్మాం
జిత్వైవవా ఇతి. తథా బ్రువతో బాణాసారం సృజతస్తస్య అగ్రే స్థిత్వా
సోపి, ఫల్గునః కదాపి కస్యాప్యనుజ్ఞామ్ న నిరీక్షతే, నిరీక్షతాం వా,
అహం తు న ఫల్గునో భీమసేన ఇతి వదన్ కంచిత్కాలం
యుద్ధ్వా, తదుపరి రథాదవతీర్య ,

అథకిమ్. తవ, ఖలు, చక్ర-రక్షకౌ, త, పాంచాలౌ! తవ, సదృశౌ, ఏవ = అవును. నీకు చక్రరక్షకులుగదా ఆ పాంచాలవీరులు! నీకు తగ్గ వాళ్ళే.

(స్మృత్వా = గుర్తు తెచ్చుకొని )

అద్య,అపరమ్,అపి,ఆశ్చర్య-కరమ్.శృణు=ఈ నాడు,మరొక ఆశ్చర్యకరమైనది విను.

ఆవయోః, సహాయీభవితుమ్, అగ్రజేన, ఆజ్ఞప్తః, భీమసేనః = మనకు సహాయంగా ఉండటానికి ధర్మరాజు ఆజ్ఞాపిస్తే భీముడు,

స్వీయ-స్థానే, రాజ-రక్షణ-అర్థమ్, ధృష్టద్యుమ్నమ్, స్థాపయిత్వా, = తన స్థానంలో, ధర్మరాజును కాపాడటానికి ధృష్టద్యుమ్నుడిని నిలిపి,

తూర్ణమ్, ఆగచ్ఛన్, పథి ద్రోణేన, నిరుద్ధః, ఏవమ్, ఉక్తః, కిల! = త్వరగా వస్తూ

ఉండగా, దారిలో ద్రోణుడిచేత  అడ్డగించబడి  ఇట్లా చెప్పబడ్డాడట!

“తవ, అనుజః, ఫల్గునః, మయా, అనుజ్ఞాతః, ఏవ, గతః. = “నీ తమ్ముడుఅర్జునుడునా అనుమతితోనే వెళ్ళాడు.

త్వమ్, అనుజ్ఞాతః,గమిష్యసి,వా, పునః, మామ్, జిత్వా, ఏవ, వా” ఇతి.  = నీవు అనుమతి తీసుకొని పోతావా లేకపోతే నన్ను గెలిచే వెళ్తావా?” అని.

తథా, బ్రువతః, బాణ-ఆసారమ్, సృజతః, తస్య, అగ్రే, స్థిత్వా, సః, అపి = అలా అంటూ బాణవర్షం కురిపిస్తూ ఉన్న ఆయన ముందు నిలిచి భీముడు కూడా,

“ఫల్గునః, కదా, అపి, కస్య, అపి, అనుజ్ఞామ్, న, నిరీక్షతే. = అర్జునుడు ఎప్పుడూ ఒకరి అనుమతి కోసం చూడడు,

నిరీక్షతామ్, వా. అహమ్, తు, న, ఫల్గునః, భీమసేనః, ఇతి, వదన్  = చూస్తే చూస్తాడేమో! నేను మాత్రం అర్జునుడను కాను, భీముడను.” అని అంటూ,

కం, చిత్, కాలమ్, యుద్ధ్వా, తత్-ఉపరి, రథాత్, అవతీర్య = కొంతసేపు పోరాడి, ఆ తర్వాత రథంనుండి దిగి,

వర్షం గౌ రివ తస్య చణ్డ విశిఖాన్ మూర్ధ్నా కథంచి ద్వహన్,
గత్వా, బాహుయుగేన తస్య రథధూర్దండం గృహీత్వా ఉ_క్షిపత్,
ద్రోణ శ్శీఘ్ర మవప్లుతో నిజరథాత్, శిష్యస్య దృష్ట్వా మహత్,
ధైర్యం, సాహస, ముద్ధతిం, భుజబలం, సాశ్చర్య మశ్లాఘత   156
ఇతి తస్యసారథి ర్విశోకో మామబ్రవీత్. తస్మాదహం పరం విస్మితో ఉ_స్మి.

గౌః, వర్షమ్, ఇవ = ఎద్దు వర్షాన్ని తట్టుకొన్నట్లు,

తస్య, చండ-విశిఖాన్, మూర్ధ్నా, కథం, చిత్, వహన్, గత్వా =  ద్రోణుడి తీవ్రబాణాలను ఎలాగో ఒకలాగ  తల అడ్డంపెట్టి భరిస్తూ వెళ్ళి ,

బాహు-యుగేన, తస్య, రథ-ధూః-దండమ్, గృహీత్వా, ఆక్షిపత్ = రెండు చేతులతో

అతని రథం కాడిని పట్టుకొని విసరివేసాడు.

ద్రోణః,శీఘ్రమ్,నిజ-రథాత్, అవప్లుతః= ద్రోణుడు చప్పున తన రథంనుండి కిందకుదూకి,

శిష్యస్య, మహత్, ధైర్యమ్, సాహసమ్, ఉద్ధతిమ్, భుజ-బలమ్ = తన శిష్యుడి గొప్ప

ధైర్యాన్ని, సాహసాన్నీ, దూకుడునూ, బలాన్నీ

స-ఆశ్చర్యమ్, అశ్లాఘత = ఆశ్చర్యంతో పొగిడాడు.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

ఇతి, తస్య, సారథిః, విశోకః, మామ్, అబ్రవీత్. = అని భీముడి సారథి విశోకుడు నాకు చెప్పాడు.

తస్మాత్, అహమ్, పరమ్, విస్మితః, అస్మి దానికి నేను ఎంతో ఆశ్చర్యపడ్డాను.)

**అర్జునః** **(సాభినందనం)** అగ్రజస్య సాహసం నిరుపమానమితి ప్రసిద్ధ మేవ. **(ఆలోచ్య)** తాదృశస్య మహావీరస్యాపి తస్యాద్య కర్ణా త్పరాభవో ఉభవ దేతదతిసాహసికత్వాదేవ. న చే త్క ఇవ కర్ణో భీమ స్యాగ్రతః? తత్రభవతో గ్రజస్య రథః కేవల మలంకారప్రాయః. ప్రాయశ స్తస్య పాదచారిత్వ మేవ శోభతే.

(స-అభినందనమ్ = మెచ్చుకోలుగా )

అగ్రజస్య, సాహసమ్, నిః-ఉపమానమ్, ఇతి, ప్రసిద్ధమ్, ఏవ = అన్న సాహసం సాటి లేనిదని ప్రసిద్ధమే.

(ఆలోచ్య = ఆలోచించుకొని )

తాదృశస్య, మహా-వీరస్య, అపి, ఏతత్-అతి-సాహసికత్వాత్, ఏవ = అలాంటి మహావీరుడికి కూడ , ఈ అతిసాహసంవల్లనే

అద్య, కర్ణాత్, పరిభవః, అభవత్. = ఈ వేళ కర్ణుడి వల్ల పరాభవం జరిగింది.

న, చేత్, భీమస్య, అగ్రతః, కర్ణః, కః, ఇవ = లేకపోతే, భీముడి ముందు కర్ణుడెవడని?

తత్రభవతః, అగ్రజస్య, రథః, కేవలమ్, అలంకార-ప్రాయః = అన్నగారికి రథం ఊరక

అలంకార ప్రాయమే.

ప్రాయశః, తస్య, పాద-చారిత్వమ్, ఏవ, శోభతే = ఎక్కువగా ఆయనకు పాదచారిగా ఉండటమే బాగుంటుంది.

**కృష్ణః** ఏవం. మృగరాజస్య మాతంగవాహనేన కిం? అసహాయశూర ఏవ సః. కిం తు కదాచి త్ప్రమాదా ద్వికలో భవతి.

ఏవమ్. మృగ-రాజస్య, మాతంగ-వాహనేన, కిమ్ ? = అంతే. సింహానికి ఏనుగు వాహనంతో ఏం పని ?

సః, అ-సహాయ-శూరః, ఏవ. = అతడు అసహాయశూరుడే.

కిమ్, తు, కదాచిత్, ప్రమాదాత్, వికలః, భవతి = కాని, ఒక్కొక్కసారి, పొరబాటువలన తికమక పడుతుంటాడు.)

**అర్జునః** తథైవ. యది న చేత్,

**కర్ణేన ఖణ్డితే చాపే, నాదాయ ధనురంతరమ్,**
**లంఘతే కిం రథే శత్రో రసిం ధృత్వా ఉ విచారయన్?** 157

తథా, ఏవ. యది, న, చేత్ = అంతే. అలా కాకపోతే,

కర్ణేన, చాపే, ఖండితే, ధనుః-అంతరమ్, న, ఆదాయ = కర్ణుడు విల్లు నరికితే, మరొకవిల్లు తీసుకోకుండ,

అ-విచారయన్, అసిమ్, ధృత్వా, శత్రోః, రథే, లంఘతే, కిమ్ =ఏమీ ఆలోచించకుండా కత్తి పట్టుకొని శత్రువు రథం మీదికి దూకుతాడా?

ఛందస్సు : అనుష్టుప్పు.

**కృష్ణః** అసిమపి క్షిప్త్వా తతో నిరాయుధ ఏవ అలంఘత కిల! సాయుధ శ్చే త్కథ మవమన్యతే? యది ఖడ్గేన చాపం న భగ్నం, కర్ణోముం నివారయితుం శక్నోతి వేతి మన్యే , కింతు అస్య సాహసం గురో రగ్రతః ప్రదర్శితం **జ్ఞాత్వా** తదసంభవమితి జానామి. **(విహస్య)**

ధనంజయ! శత్రూణాం బాణవర్ష స్తవాగ్రజస్య తు ఉలాయ స్యోపరి

వర్షబిందుపాత ఇవాపి న భవతి ఖలు!

అసిమ్, అపి, క్షిప్త్వా, తతః, నిః-ఆయుధః, ఏవ, అలంఘుత, కిల! = కత్తిని కూడ విసిరి, తర్వాత నిరాయుధుడుగానే దూకాడట!

స-ఆయుధః, చేత్, కథమ్, అవమన్యతే? = ఆయుధంతో ఉంటే ఎట్లా అవమానించబడతాడు?

యది, ఖడ్గేన, చాపమ్, న, భగ్నమ్ = ఒకవేళ, కత్తిదెబ్బకు విల్లు విరగకుండ ఉంటే,

కర్ణః, అముమ్, నివారయితుమ్, శక్నోతి, వా, ఇతి, మన్యే. = కర్ణుడు ఇతణ్ణి ఆపగలిగే వాడేమో అనుకొన్నాను.

కింతు, గురోః, అగ్రతః, ప్రదర్శితమ్, అస్య, సాహసమ్, జ్ఞాత్వా = కాని, ద్రోణుడి ముందు ప్రదర్శించిన ఇతని సాహసం తెలిసిన తర్వాత,

తత్, అ-సంభవమ్, ఇతి, జానామి. = అది అసంభవం అని అర్థమైంది.

(విహస్య = పెద్దగా నవ్వి)

ధనంజయ! శత్రూణామ్, బాణ-వర్షః, తవ, అగ్రజస్య,తు = అర్జునా! శత్రువుల బాణవర్షం, మీ అన్నకు మాత్రం,

ఉలాయస్య, ఉపరి, వర్ష-బిందు-పాతః, ఇవ, అపి, న, భవతి, ఖలు! = దున్న మీద వాన చినుకులు పడ్డట్లు కూడ కాదు సుమా!

**అర్జునః** నో ఽమాయికః ఖలు! యతః, కదాచి దేతద్విధానాం

పరిహాసానాం భవతా మవకాశం దదాతి.

సః, అ-మాయికః, ఖలు! = ఆయన అమాయికుడు గదా!

యతః, కదా, చిత్, ఏతత్-విధానామ్, పరిహాసానామ్, భవతామ్, అవకాశమ్,దదాతి = దానివలన, అప్పుడప్పుడు ఇట్లాంటి ఎగతాళులకు మీకు అవకాశం ఇస్తుంటాడు.

**కృష్ణః** అమాయికత్వా దేవ రథ ఏవ లీనమపి కర్ణం నాలక్షత, తేన

పరాభూత శ్చ. యది స దృష్ట స్తదా తవ ప్రతిజ్ఞా మప్యయం
నాగణయిష్యత్. తదస్తు- కథమపి జయద్రథవధ సాగరం తీర్త్వా,
సుఖిన ఇతి చింతయత్యేవ మయి, కర్ణకృతస్య భీమపరాభవస్య
ప్రతీకృత్య , తదుపరి-

అ-మాయికత్వాత్, ఏవ, రథే, లీనమ్, అపి, కర్ణమ్, న, అలక్షత = అమాయికత్వం వలననే, రథంలోనే దాక్కొని ఉన్న కర్ణుణ్ణి చూడనూ లేదు,

తేన, పరాభూతః, చ. = అతనివలన అవమానమూ పడ్డాడు.

యది, సః, దృష్టః, తదా = ఒకవేళ అతడు గనుక కనపడి ఉంటే, అప్పుడు

తవ, ప్రతిజ్ఞామ్, అపి, అయమ్, న, అగణయిష్యత్. = నీ ప్రతిజ్ఞను గూడ ఇతను లెక్కచేసి ఉండేవాడు కాడేమో!

*(కర్ణుడిని చంపటానికి అర్జునుడు ప్రతిజ్ఞ చేసి ఉన్నాడు. దానిని కూడ లెక్కచేయక, కర్ణుడిని చంపేవాడేమో అని.)*

తత్, అస్తు. = అది అట్లా ఉండనీ.

కథమ్, అపి, జయద్రథ-వధ-సాగరమ్, తీర్త్వా = ఎలాగో ఒకలాగ, సైంధవవధ అనే సముద్రం దాటి

సుఖినః, ఇతి, మయి, చింతయతి,ఏవ = మనం క్షేమంగా ఒడ్డున పడ్డామని నేను అనుకొంటూ ఉండగానే,

కర్ణ-కృతస్య, భీమ-పరాభవస్య, ప్రతీకృత్య, తత్-ఉపరి = కర్ణుడు భీముడికి చేసిన పరాభవానికి మారుచేసి, ఆ పైన, )

కర్ణస్య పుత్రం వృషసేనమాజౌ
తస్యాగ్రతో హంతు మసంశయాత్మా
కర్ణం ప్రతిత్వం కృతవాన్ ప్రతిజ్ఞామ్,
కిం రోచతే తే ప్రతివాక్ప్రతిజ్ఞా? 158

భద్రం తే, కృపయాస్మిన్ కాలనిర్ణయం తు నాకరోః.

కర్ణస్య, పుత్రమ్, వృషసేనమ్, ఆజౌ, తస్య, అగ్రతః, హంతుమ్, = కర్ణుడి కొడుకు వృషసేనుణ్ణి యుద్ధంలో కర్ణుడి ఎదురుగానే చంపటానికి

కర్ణమ్, ప్రతి, త్వమ్, అ-సంశయ-ఆత్మా, ప్రతిజ్ఞామ్, కృతవాన్ = కర్ణుణ్ణి ఉద్దేశించి నీవు జంకు లేకుండా ప్రతిన చేశావు.

తే, ప్రతి-వాక్-ప్రతిజ్ఞా, రోచతే, కిమ్? = నీకు మాటకొక ప్రతిజ్ఞ ఇష్టమా ఏం ?

*ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం: త త జ గ గ*

భద్రమ్, తే, కృపయా, అస్మిన్, కాల-నిర్ణయమ్, తు, న, అకరోః = నీ పుణ్యమా అని దయ తలచి, ఇందులో కాలావధి మాత్రం పెట్టలేదు.

**అర్జునః** జగద్రక్షకస్య తవానుగ్రహస్య పాత్రస్య మమ నిర్ణీతకాలాపి సా దుస్తరా న భవతి. **(స్మృత్వా)** వాసుదేవ! దారుక స్తవ రథం సజ్జీకృత్యానయత్ ఖలు!. కిమర్థం తత్?

జగత్-రక్షకస్య, తవ, అనుగ్రహస్య, పాత్రస్య, మమ = లోకాలకు రక్షకుడివైన నీ దయకు పాత్రమైన నాకు,

నిర్ణీత-కాలా, అపి, సా, దుస్తరా,న, భవతి = అవధి పెట్టినా అది కష్టమేమీ కాదు,

(స్మృత్వా = గుర్తు తెచ్చుకొని)

వాసుదేవ! దారుకః, తవ, రథమ్, సజ్జీకృత్య, ఆనయత్, ఖలు! = కృష్ణా! దారుకుడు నీ రథం సిద్ధం చేసి తెచ్చాడు గదా!

తత్, కిమ్-అర్థమ్? = అది -ఆ తేవటం- దేనికోసమని?

**కృష్ణః** అర్జున! గతరాత్రౌ అహమేవ తమాజ్ఞప్తవాన్. యద్యావశ్యక మితి పశ్యామి, అహమపి రథీ భూత్వా యోద్ధుమేవ సంనద్ధ: కింతు, అసహాయశూర స్త్వ మనన్యసాహాయ్యాపేక్షీ స్వయ మేవాజయః. తథాపి, స ఏవ రథ స్తవ శిష్యస్య సాత్యకే ర్భూరిశ్రవసా యుద్ధే

భగ్నరథాదిపరికరస్య కర్ణం జేతుం సాధనమభవత్. న చే, ద్రథ హీనోయం రథస్థం కర్ణం కథం జయతి?

అర్జున! గత-రాత్రౌ, తమ్, అహమ్, ఏవ, ఆజ్ఞప్తవాన్ = అర్జునా! నిన్న రాత్రి అతన్ని నేనే ఆదేశించా.

యది, ఆవశ్యకమ్, ఇతి, పశ్యామి = ఆవశ్యకమని  నాకు అనిపిస్తే కనుక,

అహమ్, అపి, రథీ, భూత్వా, యోద్ధుమ్, ఏవ, సన్నద్ధః =  నేను కూడ రథమెక్కి యుద్ధం చేయటానికే సిద్ధపడ్డా.

కిమ్, తు, అ-సహాయ-శూరః, త్వమ్ = కానీ, తోడులేకుండానే విక్రమించే నీవు,

న-అన్య-సాహాయ్య-అపేక్షీ, స్వయమ్, ఏవ, అజయః =  ఏ ఇతరుల సహాయం

లేకుండా స్వయంగానే గెలిచావు.

తథా, అపి = ఐనాగాని,

భూరిశ్రవసా,యుద్ధే,భగ్న-రథ-ఆది-పరికరస్య,తవ,శిష్యస్య,సాత్యకేః = భూరిశ్రవస్సుతో యుద్ధంలో, రథంలాంటి యుద్ధపరికరాలన్నీ విరగగొట్టుకొన్న నీ శిష్యుడు సాత్యకికి,

సః, ఏవ, రథః, కర్ణమ్, జేతుమ్, సాధనమ్, అభవత్.= అదే రథం, కర్ణుణ్ణి గెలవటానికి సాధనం ఐంది.

న, చేత్, రథ-హీనః, అయమ్, రథస్థమ్, కర్ణమ్, కథమ్, జయతి ? = లేకపోతే, రథంలేని సాత్యకి రథంమీద ఉన్న కర్ణుణ్ణి ఎట్లా గెలుస్తాడు ?

**అర్జునః** అద్య తస్య విక్రమం వీక్ష్య అనాయుధోపి కర్ణం జేష్యతీతి మమ విశ్వాసః.**(స్మృత్వా)** సఖే! అద్యాహవే మయా కృత మేక మధర్మ కర్మ తు మమ మనో నితాంతం బాధతే.

అద్య, తస్య, విక్రమమ్, వీక్ష్య = నేడు అతని పరాక్రమం చూసి,

న-ఆయుధః, అపి, కర్ణమ్, జేష్యతి, ఇతి, మమ, విశ్వాసః =  ఆయుధం లేకపోయినా కూడా కర్ణుణ్ణి గెలుస్తాడని నా నమ్మకం.

(స్మృత్వా = గుర్తు తెచ్చుకొని)

సఖే! అద్య, ఆహవే, మయా, కృతమ్, ఏకమ్, అధర్మ-కర్మ, తు = మిత్రమా! ఇవ్వాళ యుద్ధం లో నేను చేసిన ఒక అధర్మచర్య మాత్రం

మమ, మనః, నితాంతమ్, బాధతే = నా మనసును బాగా బాధపెడుతూ ఉంది.

కృష్ణః భూరిశ్రవసః కరచ్ఛేద ఏవ నను! న ఖలు సమయజ్ఞ స్త్వమ్.

తావన్మాత్రేణా ప్యధర్మేణ వినా కో వా వర్తతే సంగరేషు?

భూరిశ్రవసః, కర-ఛేదః, ఏవ, నను! = భూరిశ్రవస్సు చేయినరకటమేగా!

త్వమ్, సమయజ్ఞః, న, ఖలు! = నీవు, సందర్భాన్ని బట్టి పోవటం తెలిసినవాడవు కావు సుమా!

తావత్-మాత్రేణ, అపి, అధర్మేణ, వినా, కః, వా, వర్తతే, సంగరేషు? = ఆ మాత్రం కూడ అధర్మం లేకుండా ఎవరుంటారు యుద్ధాలలో!

స్వల్పా దస్మాత్ సమరసహజా ల్లజ్జసే ధర్మలోపాత్!
సర్వై రేక స్తవ హి తనయ స్తై ర్హతః, కిం స ధర్మః?
సాసిం బాహుం సమదరిపుణా ప్రోద్యతం న త్రుట న్స్వమ్,
కింవా పశ్యే ర్నయనదహనం సాత్యకేః ప్రేతమేవ? 159

సమర-సహజాత్, అస్మాత్, స్వల్పాత్, ధర్మ-లోపాత్, లజ్జసే! = యుద్ధంలో సాధారణమైన ఈ చిన్న ధర్మలోపానికి సిగ్గు పడుతున్నావే!

తైః, సర్వైః, తవ, తనయః, ఏకః, హతః, హి! సః, ధర్మః, కిమ్? = వాళ్ళందరూ కలిసి ఒంటరి ఐన నీ కొడుకును చంపలేదా? అది ధర్మమా ఏం మరి?

స-మద-రిపుణా, ప్రోద్యతమ్, స-అసిమ్, బాహుమ్, న, త్రుటస్,త్వమ్ = మదమెక్కిన శత్రువు పైకెత్తిన, కత్తిపట్టిఉన్న, ఆ చేతిని నరకక , నీవు ,

నయన-దహనమ్, సాత్యకేః, ప్రేతమ్, ఏవ, పశ్యేః, కిమ్ ? = కంటికి మంటగా సాత్యకి శవాన్నే చూస్తావా ఏం?

*ఛందస్సు : మందాక్రాంత. లక్షణం : మ భ న త త గ గ . 4 వ, 10 వ అక్షరాల తర్వాత యతులు.*

**అర్జునః** తత్తథాస్తామ్. తదుపరి, సాత్యకినా కృతం ప్రాయోపవిష్టస్య తస్య కణ్ఠచ్ఛేదన మ ప్యనుశోచితవ్యం న కిం?

తత్, తథా, ఆస్తామ్. = అది అట్లా ఉండనీ.

ప్రాయ-ఉపవిష్టస్య, తస్య = ప్రాణాలు వదులుతూ ఉన్న అతనికి,

సాత్యకినా, కృతమ్, కణ్ఠ-ఛేదనమ్, అపి, అనుశోచితవ్యమ్, న, కిమ్? = సాత్యకి చేసిన శిరశ్ఛేదం కూడ బాధపడాల్సింది కాదా?

**కృష్ణః** ధ్రువం శోచితవ్యమేవ. శోచనేన కిం ప్రయోజనం? కృపాయ శోచిత్వా కిం లబ్ధం? భూరిశ్రవసో విషయే పూర్వగాథా ప్యస్తి. తా మహం తే యథావకాశం వక్ష్యామి. తతోద్య ద్రోణకర్ణాదిమహా యోధా ననేకాన్ నిర్జిత్య పరాక్రమేణ త్వాం మాం చ అతిక్రాంతవత స్సాత్యకే స్తస్మా త్పరాభవస్య హేతుమపి జ్ఞాస్యసి.సాంప్రత మావాం సత్వరం గత్వా, కుంభసంభవవిజృంభణపరిశ్రాంతస్య తవాగ్రజస్య సైంధవవధవిద ముపన్యస్య హర్షం విధాస్యావః.

**(పరిక్రామతః )**

ధ్రువమ్, శోచితవ్యమ్, ఏవ. శోచనేన, కిమ్, ప్రయోజనమ్? = తప్పక బాధ పడ వలసినదే. బాధపడడంవలన ఏమిటి లాభం?

కృపాయ, శోచిత్వా, కిమ్, లబ్ధమ్? = కృపుడికోసం బాధపడి ఏం ఒరిగింది?

భూరిశ్రవసః, విషయే, పూర్వ-గాథా, అపి, అస్తి = భూరిశ్రవుడి విషయంలో పాత కథ కూడ ఒకటుంది.

తామ్, అహమ్, తే, యథా-అవకాశమ్. వక్ష్యామి. తతః, = దాన్ని నీకు నేను వీలున్నప్పుడు చెపుతా. అందువల్ల,

అద్య, ద్రోణ-కర్ణ-ఆది-మహా-యోధాన్,న-ఏకాన్,నిర్జిత్య= ఈ వేళ ద్రోణకర్ణాదిమహావీరుల నెందరినో గెలిచి,

పరాక్రమేణ, త్వామ్, చ, మామ్, చ, అతిక్రాంతవతః, సాత్యకేః = పరాక్రమంతో నన్నూ నిన్నూ కూడ మించిన సాత్యకికి,

తస్మాత్, పరాభవస్య, హేతుమ్, చ, జ్ఞాస్యసి = భూరిశ్రవస్సు చేత పరాభవం కలగటానికి కారణం నీకు తెలుస్తుంది.

సాంప్రతమ్, ఆవామ్, స-త్వరమ్, గత్వా = ఇప్పుడు మనం తొందరగా పోయి,

సైంధవ-వధ-విధమ్, ఉపన్యస్య = సైంధవుణ్ణి చంపిన విధం వివరించి,

కుంభ-సంభవ-విజృంభణ-పరిశ్రాంతస్య, తవ, అగ్రజస్య, హర్షమ్, విధాస్యావః = ద్రోణుడి ధాటికి అలిసిపోయి ఉన్న నీ అన్నకు సంతోషం కలిగిద్దాం.

(పరిక్రామతః = ముందుకు నడుస్తారు.)

*(సాత్యకి పరాభవానికి కారణాన్ని గురించి పూర్వగాథ ఏంటంటే – దేవకుడు అనే రాజు కూతురైన దేవకికి స్వయంవరం నడుస్తుంటే, యాదవవంశీయుడైన వసుదేవుడికి ఆమెను గెలిచి ఇవ్వాలని శిని అనే యాదవుడు రాజులందరితో తలపడి వాళ్ళను తరిమాడు. కురువంశీయుడైన సోమదత్తుడు మాత్రం పారిపోక నిలిచి శినితో పోరాడాడు. శిని అతనిని ఓడించి కూడ, దయదలచి, చంపక తన్ని వదలివేసాడు. దానికి లజ్జించి సోమదత్తుడు , పగ తీర్చుకోవాలని అడవులకు పోయి, శివుడి గురించి తపస్సు చేసి, ఆయనను ప్రత్యక్షం చేసుకొన్నాడు. అప్పటికి శిని, అతని కొడుకు కూడ చచ్చారు. కాబట్టి శిని మనుమణ్ణి నేల మీద పడేసి తన్నగలిగిన కొడుకు కావాలని కోరుకొన్నాడు. అప్పుడు పుట్టిన వాడే భూరిశ్రవస్సు. అతడు శిని మనుమడైన సాత్యకిని ఈ నాడు తన్నగలిగాడు. )*

**అర్జునః** **(స్మృతిం నాటయిత్వా)** భోః! సాత్యకే! కిమివాకరోః! త్వయి విశ్వస్య నన్వగ్రజ మాత్మనా రక్షణీయ మపి త్యక్త్వా నిర్గతోహం!

**(ధర్మజ ముద్దిశ్య)** అగ్రజ ! ధర్మతనూజ!

**స్థిత్వా అపి రణే ద్రోణా**

**ద్భవంతం త్రాతు మగ్రజమ్,**

**అభవామాక్షమా ఏవ**

**చత్వారస్సహజా వయమ్!** 160

(స్మృతిమ్ నాటయిత్వా = గుర్తుకు వచ్చినట్లు అభినయించి)

భో! సాత్యకే! కిమ్, ఇవ, అకరోః? = ఓ సాత్యకీ! ఏం పని చేశావు !?

త్వయి, విశ్వస్య, నను = నీ మీది నమ్మకంతో గదా,

ఆత్మనా,రక్షణీయమ్, అగ్రజమ్,అపి,త్యక్త్వా, అహమ్,నిర్గతః?= నేను స్వయంగా

కాపాడవలసిన అన్నను కూడ వదిలి నేను బయలుదేరి వచ్చాను!

(ధర్మజమ్, ఉద్దిశ్య = ధర్మరాజును ఉద్దేశించుకొని)

అగ్రజ! ధర్మతనూజ!

వయమ్, చత్వారః, సహజాః, స్థిత్వా, అపి = మేం నలుగురం తమ్ముళ్ళం ఉండి కూడ,

అగ్రజమ్, భవంతమ్, రణే, ద్రోణాత్,త్రాతుమ్, అక్షమాః, ఏవ, అభవామ = అన్నవైన

నిన్ను, యుద్ధంలో ద్రోణుడి బారినుండి కాపాడటానికి చేతగాని వాళ్ళమే ఐనాం కదా!

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**కృష్ణః** మైవ మర్జున! తస్యాగమన మత్యంత మావశ్యక మావయోః. న చేత్, భీమంనిర్జిత్య పరుషోక్తిభి స్తుదంతం రాధేయం కో భర్త్సయతి? త్వయి ప్రతిజ్ఞానిర్వర్తనత్వరాకులితమనసి-

**సర్వే తేన జితా హి తే రిపున్నృపా, దుశ్శాసనో ద్రావితః,**

**భీత స్సోపి సుయోధనః, ప్రమథితో వ్యూహః పరేషాం పరం**

**నాయాతో యది స త్వదంతిక మితః,కో వారయేత్సూతజం**

**తస్యైవాగమనా న్నకిం హృదయయో శ్చింతావయో ర్నిర్గతా 161**

**అర్జున! మా, ఏవమ్. = అట్లా అనవద్దు.**

**తస్య, ఆగమనమ్, ఆవయోః, అత్యంత-ఆవశ్యకమ్.న, చేత్ = అర్జునా! అతని రాక మనకు చాలా అవసరం. లేకపోతే,**

**భీమమ్,నిర్జిత్య,పరుష-ఉక్తిభిః,తుదంతమ్, రాధేయమ్,కః,భర్త్స యతి?= భీముడిని ఓడించి, పోటుమాటలతో వేధిస్తున్న కర్ణుణ్ణి ఎవరు బెదరగొడతారు?**

**త్వయి, ప్రతిజ్ఞా-నిర్వర్తన-త్వరా-ఆకులిత-మనసి = నువ్వు నీ ప్రతిజ్ఞ నిర్వహించుకొనే తొందరలో ఆకులపాటుతో ఉండగా**

**తే, రిపు-నృపాః, సర్వే, తేన, జితాః, హి! దుశ్శాసనః, ద్రావితః = ఆ శత్రురాజులందర్నీ అతడు ఓడించాడు గదా! దుశ్శాసనుణ్ణి పరుగెత్తించాడు.**

**సః, సుయోధనః, అపి, భీతః. పరేషామ్,వ్యూహః, పరమ్, ప్రమథితః= ఆ దుర్యోధనుడు గూడ బెదిరిపోయాడు! శత్రువుల వ్యూహం బాగా చిదికిపోయింది.**

**యది, సః, ఇతః, త్వత్-అంతికమ్, న, ఆయాతః, సూతజమ్. కః, వారయేత్? = ఒక వేళ, అతడు ఇటు నీ దగ్గరకు రాకపోతే, కర్ణుణ్ణి ఎవరు అడ్డగించేవాళ్ళు?**

**తస్య, ఏవ, ఆగమనాత్, ఆవయోః, హృదయయోః,చింతా, నిర్గతా, న, కిమ్ ? = అతని రాక వల్లనే కాదా, మన మనసులో దిగులు ఎగిరిపోయింది!**

***ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ త త గ . 12 వ అక్షరం తర్వాత యతి.***

**అర్జునః** కృష్ణ! సైంధవవధోత్కణ్ఠయా మమ పశ్యతోఽపి నేక్షితమివ
శృణ్వతోపి న శ్రుతమివాస్తి. **(సక్రోధం)** రే దుష్టవిచార!
రాధాసుత!
**గర్వా ద్దిద్ధా త్కురున్నృపతినా గాఢయా ఽఽబాల్యమైత్ర్యా**
**భీమం జ్ఞాత్వా ప్యవమతికృతౌ నిశ్చితాత్మాసి రే త్వమ్,**
**యద్యస్యాహం న ఫల మచిరా త్ప్రాపయిష్యామి చే త్తే,**

భీమో భీమో న రిపుశమనో, నాహమప్యర్జునో వా. 162

(కృష్ణ! సైంధవ-వధ-ఉత్కణ్ఠయా = కృష్ణా! సైంధవుణ్ణి చంపే ఉత్సుకతవలన,

మమ, పశ్యతః, అపి, న, ఈక్షితమ్, ఇవ = నాకు చూస్తూ ఉన్నాగూడ చూడనట్లే ఉంది,

శృణ్వతః, అపి, న, శ్రుతమ్, ఇవ, అస్తి.= వింటున్నా కూడ విననట్లే ఉంది.

(స-క్రోధమ్ = కోపంతో)

రే, దుష్ట-విచార! రాధాసుత! = ఒరేయ్! దుష్ట బుద్ధీ, కర్ణా!

కురు-నృపతినా, గాఢయా, ఆ-బాల్య-మైత్ర్యా, ఇద్ధాత్, గర్వాత్ = దుర్యోధనుడితో చిన్నప్పట్నించీ ఉన్న గాఢస్నేహంతో పొగరెక్కి,

త్వమ్, భీమం, జ్ఞాత్వా, అపి, అవమతి-కృతౌ, నిశ్చిత-ఆత్మా-అసి, రే! = నువ్వు, భీముడంటే ఎవరో తెలిసికూడా, అవమానం చేయాలని నిశ్చయించుకొన్నావా రా!

అస్య, ఫలమ్, తే, అచిరాత్, యది, అహమ్, న, ప్రాపయిష్యామి, చేత్ = దీనికి ఫలితం నీకు తొందరలోనే నేను అందించకపోయినట్లైతే,

రిపు-శమనః, భీమః, భీమః, న, అహమ్, అపి, అర్జునః, న, వా. = శత్రువుల పాలిటి యముడైన భీముడు భీముడూ కాడు, నేను కూడ అర్జునుడనూ కాను!

*ఛందస్సు : మందాక్రాంత . లక్షణం: మ భ న త త గ గ . 4, 10 తర్వాత యతులు.*

కృష్ణః **(ఆత్మగతమ్)**అహో! అయం సంప్రత్యేవ కర్ణవధం ప్రత్యుత్సుకః! తత్ర పర్యంతం గంతు మంతరా ద్రోణమహావరోధమ్ తర్తుమ్ విస్మరతీవ! **(ప్రకాశమ్)** ఏహి సర్వమిదం మహారాజాయ నివేదయిష్యావః.

(ఆత్మగతమ్ = తనలో తాను )

**అహో! అయమ్, సంప్రతి, ఏవ, కర్ణ-వధమ్, ప్రతి, ఉత్సుకః! = ఓహో! ఈయన ఇప్పుడే కర్ణుణ్ణి చంపటానికి ఉత్సాహపడుతున్నాడే!**

**తత్ర, పర్యంతమ్, గంతుమ్, ద్రోణ-మహా-అవరోధమ్, తర్తుమ్, విస్మరతి, ఇవ = అక్కడి దాక పోవటానికి, ద్రోణుడు అనే పెద్ద అడ్డంకిని దాటటం మరిచిపోయినట్లున్నాడు!**

**(ప్రకాశమ్ = పైకి)**

**ఏహి, ఇదమ్, సర్వమ్, మహా-రాజాయ, నివేదయిష్యావః= రా, ఇదంతా మహారాజుకు విన్నవిద్దాం.**

**(తతః ప్రవిశతి ధర్మరాజో బకోటకేన సహ.)**

**(కృష్ణార్జునౌ నిష్క్రాంతౌ)**

(తతః, బకోటకేన, సహ, ధర్మరాజః, ప్రవిశతి = ఆ తర్వాత బకోటకుడితో కలిసి ధర్మరాజు ప్రవేశిస్తాడు.)

(కృష్ణ-అర్జునౌ, నిష్క్రాంతౌ = కృష్ణుడూ, అర్జునుడూ నిష్క్రమిస్తారు.)

**ధర్మరాజః** బకోటక! తతః కిమవర్తత?

**(బకోటక! తతః, కిమ్, అవర్తత? = బకోటకా! తర్వాత ఏమైంది ?)**

**బకోటకః** దేవ! తతో మహాన్ కలహ స్తేషాం తేషామేవాభవత్.

**దేవ! తతః, మహాన్, కలహః, తేషామ్, తేషామ్, ఏవ, అభవత్ = మహారాజా! ఆ తర్వాత పెద్ద గొడవ వాళ్ళలో వాళ్ళకే జరిగింది.**

**ధర్మరాజః** కస్య కేన చ?

**కస్య, కేన, చ? = ఎవరికి? ఎవరితో?**

**బకోటకః** ద్రోణదుర్యోధనయోః.

**ద్రోణ-దుర్యోధనయోః = ద్రోణుడికీ, దుర్యోధనుడికీ.**

**ధర్మరాజః** ప్రధానయోరేవ! కో హేతుః?

**ప్రధానయోః, ఏవ ? కః, హేతుః ? = ముఖ్యులైన వాళ్ళకేనే! ఏంటి కారణం?**

**బకోటకః** దేవస్యానుజేన కృత స్సైంధవవధ ఏవ. భావుకవధదుఃఖితో దుర్యోధనో గురో స్సకాశమ్ గత్వా, 'ఆచార్య! కిమిదం? తే తదా శిఖణ్డినం పురస్కృత్య పితామహ మపాతయన్. అద్యాపి సైంధవం హత్వా స్వప్రతిజ్ఞామపాలయన్. ' అస్మిన్ దినే ఆహవే జలసుంధసుదర్శనాదయో బహవ స్సహృదో భూపా నిహతాః. సప్తాక్షౌహిణీసైన్య మస్మాకం నష్టమ్. న పునస్తేషా మీషదపి. ధనురాచార్యబిరుదోపి మాణవకేన కరణీయమపి కర్తుం న శక్త స్త్వమ్. స్వవాక్యపాలనే విఫలో ఉ_భవః. హ్య స్స్వయ మభి మన్యుం సమూహశ స్సంహరతే త్యుపాయ మదర్శయః. అద్య తు శిష్యప్రేమ్ణా కిరీటిన మనిరుంధన్ వ్యూహమధ్యే వ్యసర్జయః. కపటాత్మనా త్వయా సర్వధా వంచితా వయమ్. మహావీరమపి కర్ణం విహాయ, తుభ్య మేవ అగ్రత స్సైనాపత్య మదద్మ, యస్య ఫల మనుభూత మస్మాభిః. నిగ్రహానుగ్రహౌ రాజ్ఞా ముచితౌ, కథం బ్రాహ్మణానాం? తావత్కపటీ త్వం బ్రాహ్మణ ఏవ న భవసీ ' త్యవాగర్హత.

దేవస్య, అనుజేన, కృతః, సైంధవ-వధః, ఏవ. = దేవరవారి తమ్ముడు చేసిన సైంధవవధే కారణం.

భావుక-వధ-దుఃఖితః, దుర్యోధనః, గురోః, సకాశమ్, గత్వా = తన బావ చావుకు దుఃఖపడి దుర్యోధనుడు ద్రోణుడి దగ్గరకు పోయి,

"ఆచార్య! కిమ్, ఇదమ్? తే, తదా, శిఖణ్డినమ్, పురః-కృత్య, పితామహమ్, అపాతయన్ = ఆచార్య! ఏమిటి ఇది? వాళ్ళు అప్పుడు శిఖండిని ముందు పెట్టుకొని తాతను కూల్చారు."

"అద్య, అపి, సైంధవమ్, హత్వా, స్వ-ప్రతిజ్ఞామ్, అపాలయన్ = ఈ వేళ కూడ,

జయద్రథుణ్ణి చంపి, తమ ప్రతిజ్ఞను నెగ్గించుకొన్నారు."

"అస్మిన్, దినే, ఆహవే = ఈనాటి యుద్ధంలో,

జలసంధ-సుదర్శన-ఆదయః, బహవః, సుహృదః, భూపాః, నిహతాః = జలసంధుడూ, సుదర్శనుడూ, మొదలైనవాళ్ళు చాలమంది మిత్రరాజులు చచ్చారు."

సప్త-అక్షౌహిణీ-సైన్యమ్, అస్మాకమ్, నష్టమ్. న, పునః, తేషామ్, ఈషత్, అపి= ఏడు అక్షౌహిణుల సైన్యం మనది నశించింది. మరి వాళ్ళది కొంచెం కూడ నష్టపోలేదు.

"ధనుః-ఆచార్య-బిరుదః, అపి, త్వమ్ = శరగురువు అన్న బిరుదు ఉండికూడ,నీవు, మాణవకేన, కరణీయమ్, అపి, కర్తుమ్, న, శక్తః.= చిన్న పిల్లవాడు చేసేపని కూడ చేయలేకపోయావు.

స్వ-వాక్య-పాలనే, విఫలః, అభవః. = నీ మాట నిలుపుకోవటంలో విఫలమైనావు."

హ్యః, అభిమన్యుమ్, సమూహాశః, సంహరత, ఇతి = నిన్న, అభిమన్యుణ్ణి అందరూ కలిసి చంపండి, అని

స్వయమ్, ఉపాయమ్, అదర్శయః = నీవే ఉపాయం చెప్పావు.

అద్య, తు = ఇవ్వాళేమో,

శిష్య-ప్రేమ్ణా, కిరీటినమ్, అ-నిరుంధన్, వ్యూహ-మధ్యే, వ్యసర్జయః= శిష్యుడనే ప్రేమతో అర్జునుణ్ణి అడ్డగించకుండ మన వ్యూహంలోకి వదిలావు!

కపట-ఆత్మనా, త్వయా, వయమ్, సర్వథా, వంచితాః = మోసపు బుద్ధి ఉన్న నీ వల్ల మేము అన్నివిధాలా మోసపోయాము.

మహా-వీరమ్, అపి,కర్ణం, విహాయ= మహావీరుడైనా కర్ణుడిని వదలి,

తుభ్యమ్,ఏవ,అగ్రతః,సైనాపత్యమ్,అదద్మ,యస్య, ఫలమ్, అస్మాభిః,అనుభూతమ్ = నీకే ముందుగా సేనాపతిత్వం ఇచ్చాము, దానికి ఫలితంకూడ మేము అనుభవించాం.

నిగ్రహ-అనుగ్రహౌ, రాజ్ఞామ్, ఉచితౌ = కోపమూ, పక్షపాతమూ, మనసులో పెట్టుకోవటం రాజులకు సరిపోతుంది

బ్రాహ్మణానాం, కథమ్, ఉచితౌ? = బ్రాహ్మణులకెట్లా సరిపోతుంది?

తావత్-కపటీ,త్వం, బ్రాహ్మణః, ఏవ, న, భవసి. ఇతి, అవాగర్వత = అంతటి కపటివి నీవు బ్రాహ్మణుడవే కావు." అని నిందించాడు.

**ధర్మరాజః** గురుః కిమభాషత?

గురుః, కిమ్, అభాషత? = గురువుగారు ఏమన్నారు?

**బకోటకః** సో ఽ పి, క్రోధారుణనయనః కురుపతిమ్ వీక్షమాణః, "అయి మూఢ దుర్యోధన! కిమిదం మత్సైనాపత్యస్య ఫలం! న కిం తవ మాయాదురోదరస్య? న పాంచాలీపరిభవస్య వా? అథవా సంధిత్సువాసుదేవసామప్రసంగావధీరణస్యాపి న కిం? ఏకతో ద్విషద్బాణాహతిభి ర్దహ్యమానం మా మనుక్షణం కస్మా త్తవ దురాలాపైరప్యుద్వేజయసి ? శక్తశ్చే ద్యుధ్యస్వ న చే ద్ధర్మజం శరణం వ్రజ . యుష్మాభి రనిశం తథా క్లేశితాన్ పాణ్డవాన్ యోద్ధుం తవ పక్షే స్థితో హం కథం బ్రాహ్మణోస్మి' తి తీక్ష్ణముక్త్వాపి పున శ్శాంతో భూత్వా 'అస్యాం రాత్రౌ పాంచాలా నహత్వా కవచం న మోక్ష్యామి. కృపాశ్వత్థామానౌ ఏవం నోద్వేజయ, ప్రత్యుతోత్సాహయ. మన్ముక్తాన్ తౌ హనిష్యతః' ఇత్యవదత్.

సః, అపి, క్రోధ-అరుణ-నయనః, కురు-పతిమ్ , వీక్షమాణః = ఆయనకూడ కోపంతో ఎర్రబడ్డకళ్ళతో దుర్యోధనుణ్ణి చూస్తూ ,

"అయి, మూఢ-దుర్యోధన! ఇదమ్, మమ, సైనాపత్యస్య, ఫలమ్, కిమ్ = ఓయి మూఢసుయోధనా! ఇది నా సేనాపతిత్వానికి ఫలమా?"

తవ, మాయా-దురోదరస్య, న, కిమ్? పాంచాలీ-పరిభవస్య, అపి, న, వా? = నీ తప్పుడు జూదానికి కాదా? ద్రౌపది పరాభవానికైనా గాదా?

అథ, వా, సంధిత్సు-వాసుదేవ-సామ-ప్రసంగ-అవధీరణస్య, అపి, న, కిమ్ ? = లేక,

సంధికి వచ్చిన కృష్ణుడి శాంతి మాటలను ధిక్కరించినందుకు కూడా కాదేం ?

ఏకతః, ద్విషత్-బాణ-ఆహతిభిః, దహ్యమానమ్, మామ్ = ఒకపక్క శత్రువుల బాణాల దెబ్బలకు ఒళ్ళు మండిపోతూ ఉన్న నన్ను,

అను-క్షణమ్, తవ, దురాలాపైః, అపి, ఉద్వేజయసి, కస్మాత్ ?= క్షణం క్షణం , నీ పెళుసుమాటలతో ఉడికిస్తావేం ?

శక్తః, చేత్, యుధ్యస్వ, న, చేత్, ధర్మజమ్, శరణమ్, వ్రజ. = చేతనైనవాడివైతే యుద్ధం చేసుకో, లేదా ధర్మరాజు కాళ్ళమీద పడు.

యుష్మాభిః, అనిశమ్, తథా, క్లేశితాన్, పాణ్డవాన్,యోద్ధుమ్, తవ, పక్షే,స్థితః, అహమ్= మీచేత ఎప్పుడూ అలా బాధలు పడ్డ పాండవులతో పోరటానికి నీ వైపు నిలిచిన నేను

కథమ్, బ్రాహ్మణః, అస్మి? = ఎలా బ్రాహ్మణుడను ఔతాను?

ఇతి, తీక్ష్ణమ్, ఉక్త్వా, అపి, పునః, శాంతః, భూత్వా = అని తీక్ష్ణంగా అనికూడా, మళ్ళీ ప్రశాంతుడై,

అస్యామ్, రాత్రౌ, పాంచాలాన్, అ-హత్వా, కవచమ్, న, మోక్ష్యామి.= ఈ రాత్రి పాంచాలురను చంపకుండ కవచం విప్పను.

కృప-అశ్వత్థామానౌ, ఏవమ్, న, ఉద్వేజయ. ప్రత్యుత, ఉత్సాహయ.= కృపుణ్ణీ, అశ్వత్థామనూ,ఇట్లా ఉద్వేగపరచకు. మరి ఉత్సాహపరచు.

మత్-ముక్తాన్, తౌ, హనిష్యతః. ఇతి అవదత్ = నన్ను తప్పించుకొన్న వాళ్ళను వాళ్ళిద్దరు హతమారుస్తారు.” అని అన్నాడు.

**ధర్మరాజః** కష్టం ఖలు! **(ఆత్మగతం)** యద్యేవం పాంచాలా న భవిష్యంతి. **(ఆలోచ్య, ప్రకాశం)** న పాంచాలా స్తావత్సులభసాధ్యాః. తేషాం ధృష్టద్యుమ్నస్తు పరం దురాసాదః .

**పూర్వావజ్ఞాం కృతాం తాం ధ్రుపదనృపతినా సంస్మరన్ శిష్యశాలీ ద్రోణస్తం ఫల్గునేన ప్రథనవిజయినా గ్రాహయామాస యుద్ధే,**

ఖిన్నో భూత్వా స మానీ ప్రతికృతికృతయే యజ్ఞవహ్నిప్రభూతమ్
ధృష్టద్యుమ్నం వరిష్ఠం తనయమలభత ద్రోణ మాజౌ నిహంతుం 163

కష్టమ్, ఖలు! = అబ్బా! అపాయం గదా!
(ఆత్మగతమ్ = తనలో తాను )
యది, ఏవమ్, పాంచాలాః, న, భవిష్యంతి = అలా ఐతే కనక, పాంచాలురు బతకరు.
(ఆలోచ్య, ప్రకాశమ్ = అలోచించుకొని, పైకి )
పాంచాలాః, తావత్-సులభ-సాధ్యాః, న. = పాంచాలురు అంత సులభంగా చిక్కరు!
తేషామ్, ధృష్టద్యుమ్నః, తు, పరమ్, దురాసాదః. = వాళ్ళలో ధృష్టద్యుమ్నుడు మరీ అసాధ్యుడు.

ద్రుపద-నృపతినా, కృతామ్, తామ్, పూర్వ-అవజ్ఞామ్, సంస్మరస్ = ద్రుపదరాజు తనకు చేసిన ఆ పాత పరాభవాన్ని మనసున పెట్టుకొని,
శిష్యశాలీ, ద్రోణః = శిష్యసంపద గల ద్రోణుడు,
తమ్, ప్రధన-విజయినా, ఫల్గునేన, యుద్ధే, గ్రాహయామాస = అతన్ని యుద్ధంలో గెలిచిన అర్జునుడిచేత బంధింపజేశాడు.
సః,మానీ, ఖిన్నః, భూత్వా, ప్రతి-కృతి-కృతయే,ద్రోణమ్,ఆజౌ, నిహంతుమ్= అభిమాని ఐన ఆ ద్రుపదుడు బాధపడి, ప్రతీకారం చేయటానికి, ద్రోణుణ్ణి యుద్ధంలో చంపటానికి, యజ్ఞ-వహ్ని-ప్రభూతమ్, వరిష్ఠం,తనయమ్,ధృష్టద్యుమ్నమ్,అలభత= యాగాగ్నిలో పుట్టిన ధృష్టద్యుమ్నుడు అనే శ్రేష్ఠమైన పుత్రుణ్ణి పొందాడు.
*ఛందస్సు : స్రగ్ధర . మ ర భ న య య య . 7, 7, 7 ల పైన యతులు.*
*( ద్రుపదుడు ద్రోణుడికి చేసిన పరాభవం ఏమిటీ అంటే – ద్రుపదుడు పాంచాల రాజు కొడుకు. ద్రోణుడు భరద్వాజ మహర్షి కొడుకు. వీళ్ళిద్దరూ ఒకే గురువుకు శిష్యులు. తాను పాంచాలానికి రాజైనప్పుడు నా దగ్గరకు వస్తే నిన్ను ఆదరిస్తానని ద్రోణుడితో*

*అన్న ద్రుపదుడు, తీరా ద్రోణుడు తన దగ్గరకు వచ్చి ' మిత్రమా! సాయం చెయ్య ' మంటే, ' రాజునైన నాకు పేద బాపడివి నీవు మిత్రుడివేమి' టని అవమానించి పంపాడు. తర్వాత ద్రోణుడు కౌరవులకు పాండవులకు గురువై, గురుదక్షిణగా అర్జునుడి చేత ద్రుపదుణ్ణి కట్టి తెప్పించుకొని, అపహసించి వదిలేసాడు. ఆ పరాభవానికి ప్రతీకారం చేయటానికి, ద్రుపదుడు యజ్ఞమొకటి చేసి, దాని ద్వారా అర్జునుడికి భార్య కాదగ్గ కూతురు ద్రౌపదినీ, ద్రోణుణ్ణి చంపగల కొడుకు ధృష్టద్యుమ్ను డినీ పొందాడు.)*

**బకోటకః** కస్మాన్ను వా సోద్య ద్రోణేన హింస్యమాన స్సాత్యకినా సంరక్షితః.

**కస్మాత్, ను, వా, సః, అద్య, ద్రోణేన, హింస్యమానః = ఎందువల్లనోగాని, ఇవ్వాళ్ళ ఆయన ద్రోణుడిచేతిలో హింసపడుతూ ఉండి,**

**సాత్యకినా, సంరక్షితః = సాత్యకిచేత రక్షించబడ్డాడు.**

**ధర్మరాజః** సమరేషు కదాచి త్కీదృశానాం మహతా మపి పరాభవో భవతి.

**(సప్రశంసం)** సాత్యకే! అహం తవ ఋణం కథం నిర్యాతయిష్యే? క్లిష్టకాలే ద్రోణా త్పార్షత మరక్షః. కో నామాపరో భవద్విధోపకారీ మమ.

**సమరేషు, కదాచిత్, కీదృశామ్, మహతామ్, అపి, పరాభవః, భవతి = యుద్ధాలలో, ఒక్కొక్కసారి, ఎంతటి గొప్పవాళ్ళకైనా పరాభవం వస్తుంటుంది.**

**(స-ప్రశంసమ్ = మెచ్చుకోలుగా )**

**సాత్యకే! అహమ్, తవ, ఋణమ్, కథమ్, నిర్యాతయిష్యే? = సాత్యకీ! నేను నీ ఋణం ఎట్లా తీర్చుకొనేది ?**

**క్లిష్ట-కాలే, ద్రోణాత్, పార్షతమ్, అరక్షః. మమ,భవత్-విధ-ఉపకారీ, అపరః, కః, నామ! = క్లిష్ట సమయం లో ద్రోణుడి బారినుండి ధృష్టద్యుమ్నుణ్ణి కాపాడావు. నాకు నీలాంటి ఉపకారి మరొకరెవరు ?** *(పృషతుడి సంతతిలోవాడు పార్షతుడు. )*

**సంరక్ష్య కేవలనిజానుజపూర్వజా న్స్వం**

**మత్సోదరస్య న రిరక్షురసీత్యమర్షాత్,**

**యస్మా త్కిరీటిన ముపాలభతే పురా, తత్,**

**త్రాత్వా గురో ర్ద్రుపదజం ప్రహృతం త్వయాద్య.** 164

బకోటక! తతః పశ్చా త్కిమవర్తత?

**త్వమ్, కేవల-నిజ-అనుజ-పూర్వజాన్, సంరక్ష్య = 'నువ్వు కేవలం నీ అన్నలనూ తమ్ములనూ మాత్రమే రక్షించుకొని,**

**మత్-సోదరస్య, రిరక్షుః, న, అసి, ఇతి = నా సోదరుణ్ణి కాపాడాలని చూడలేదు.' అని,**

**కృష్ణా, ఫల్గునమ్, యస్మాత్, పురా, ఉపాలభతే = ద్రౌపది అర్జునుణ్ణి ఏ కారణంగా ఆక్షేపించబోయేదో,**

**తత్, త్వయా, అద్య, గురోః, ధ్రుపదజమ్, త్రాత్వా, ప్రహృతమ్ = దానిని, నీవు నేడు ద్రోణుడి బారినుండి ధృష్టద్యుమ్నుణ్ణి కాపాడడం ద్వారా తప్పించావు.**

**పురా+ఉపాలభతే = ఉపాలప్స్యతే (భవిష్యత్ అర్థం.)**

***ఛందస్సు : వసంతతిలక త భ జ జ గ గ .***

**బకోటక! తతః, పశ్చాత్, కిమ్, అవర్తత? = బకోటకా! ఆ తర్వాత ఏం జరిగింది ?**

**బకోటకః** దేవ! తతః కురుపతిః కర్ణమాసాద్య ద్రోణ ఏవ హేతు స్సైంధవ వధస్యే త్యవదత్. సోపి తం సాంత్వయిత్వా , 'వయస్య! నైవం. విధికృతమిదం. పాణ్డవా స్సర్వధా స్మ న్న్యూనతరా ఏవాపి దైవ బలాధిక్యేన విశిష్యంతే. న చే, ల్లాక్షాగృహదహన-వనవాసాజ్ఞాత వాసాది నరమాత్ర దుస్సహమహాపద్భ్య శ్చ కథం సుఖం విముక్తా అభవన్?' ఇతి సమాధత్త.

**దేవ! తతః, కురు-పతిః, కర్ణమ్, ఆసాద్య = మహారాజా! తర్వాత దుర్యోధనుడు కర్ణుడి దగ్గరకు పోయి,**

"సైంధవ-వధస్య, ద్రోణః, ఏవ, హేతుః. ఇతి,అవదత్ = "సైంధవుడి వధకు ద్రోణుడే కారణం." అని అన్నాడు.

సః, అపి, తమ్, సాంత్వయిత్వా = అతడు మాత్రం ఆయన్ను ఓదార్చి,

"వయస్య! న, ఏవమ్. విధి-కృతమ్, ఇదమ్." = "మిత్రమా. అట్లా కాదు. ఇది దైవం చేసిన పని."

పాణ్డవాః, సర్వధా, అస్మత్, న్యూనతరాః, ఏవ, అపి = పాండవులు అన్నిటా మనకన్న తక్కువవాళ్ళే ఐనా,

దైవ-బల-ఆధిక్యేన, విశిష్యంతే = దైవబలంలో మాత్రం ఎక్కువకావటంతో మనలను మించుతున్నారు.

న, చేత్ = కాకపోయినట్లైతే,

లాక్షా-గృహ--దహన-వన-వాస-అజ్ఞాత-వాస-ఆది-నర-మాత్ర-దుస్సహ-మహా-ఆపద్భ్యః, చ, కథమ్, సుఖమ్, విముక్తాః, అభవన్? ఇతి సమాధత్త. = లక్కయిల్లు కాలటం, వనవాసం, అజ్ఞాతవాసం మొదలైన మానవమాత్రులు తట్టుకోలేని పెను కష్టాలనుండి కూడ, క్షేమంగా ఎట్లా బయటపడతారు?" అని సమాధానపరచాడు.

*<u>లాక్షాగృహదహనం</u> : పాండవులు కౌరవులతో కలిసి హస్తినాపురంలో ఉండగా, వాళ్ళ జనాదరణ చూచి అసూయపడి దుర్యోధనుడు వాళ్ళను దూరంగా పంపాలని అనుకొని, తన తండ్రికి చెప్పి వాళ్ళను కుంతితో సహా, వారణావతం అనే ఊరికి పంపేటట్లు చేసాడు. అక్కడ, అంతకు ముందే తనకు నమ్మకం ఉన్న బంటు పురోచనుడి ద్వారా లక్క మొదలైన దహ్యపదార్థాలతో ఒక భవనాన్ని కట్టించి ఉంచాడు. కుంతిని, పాండవులను, దానిలో విడిది చేయించారు. విదురుడు ముందే ఇచ్చిన సూచనల వల్లా, ఆ యింటి లక్షణాలను బట్టీ, ధర్మరాజు ఆపదను శంకించి తన తమ్ములను అప్రమత్తులను చేసాడు. విదురుడు పంపిన ఒక పనివాడు ఆ యింటిలో నుండి సమీపంలోని అడవిలోకి ఒక సొరంగాన్ని తవ్వి పాండవులకు*

*అప్పగించాడు. ఒక అనువైన సమయంలో పురోచనుడు భవనంలో ఉండగా భీముడే ఆ యింటికి నిప్పు పెట్టి, తల్లినీ అన్నదమ్ములను భుజాల మీద ఎత్తుకొని సొరంగం ద్వారా అడవిలోకి తీసుకొనిపోయి కాపాడాడు.*

*<u>వనవాసం</u>, <u>అజ్ఞాతవాసం</u> : పాండవులు ఇంద్రప్రస్థం రాజధానిగా చేసుకొని రాజ్యం చేస్తూ రాజసూయం అనే యాగం నిర్వహించారు. ఆ సందర్భంగా వచ్చిన దుర్యోధనుడు పాండవుల ఐశ్వర్యాన్ని చూసి అసూయపడి, వాళ్ళకు మయుడిచ్చిన సభాభవనంలో ఏదేమిటో తెలియక పడ్డ తికమకల వల్ల అవమానపడ్డాననుకొని, వాళ్ళ రాజ్యం కాజేయటానికి తన మేనమామ శకునితో కలిసి పన్నుగడ పన్నాడు. ధర్మరాజును జూదానికి పిలిపించి టక్కరిజూదంలో నిపుణుడైన శకునిచేత అతనిని ఓడించి, రాజ్యాన్ని, పాండవులను, ద్రౌపదినీ సైతం గెలుచుకొని, కోపం కొద్దీ ద్రౌపదిని సభలోకి ఈడ్చించి ఆమె ఒంటి మీది చీరలు లాగించాడు. ధృతరాష్ట్రుడు పాండవులకు వాళ్ళ రాజ్యం వాళ్ళకు తిరిగి ఇస్తే, దుర్యోధనుడు వాళ్ళను తండ్రిద్వారానే మళ్ళీ ఇంకొకసారి జూదానికి పిలిపించి, ఈ సారి ఓడిన వాళ్ళు పన్నెండేళ్ళు అడవులలోనూ, ఒక సంవత్సరం జనం మధ్యనే ఎవరూ గుర్తు పట్టకుండా అజ్ఞాతంగా నివసించాలని, గడువులోపల వాళ్ళలో ఎవరైనా బయటపడితే వనవాసం, అజ్ఞాతనివాసం మళ్ళీ చేయాలనీ పందెం పెట్టి శకునితో మళ్ళీ ఓడించాడు. పాండవులు అనుకొన్న ప్రకారం రెండు వలసలూ పూర్తి చేసారు. )*

**ధర్మరాజః** ఏతావజ్జాన న్నప్యయం కస్మాదివ పురా సంధిం భగ్న మకారయత్?

**ఏతావత్, జానన్, అపి, అయమ్, కస్మాత్, ఇవ, పురా, సంధిమ్, భగ్నమ్, అకారయత్ ? = ఇంత తెలిసినవాడుకూడ వీడు, కర్ణుడు, ఎందుకని మునుపు సంధిని చెడగొట్టించాడు?**

**బకోటకః** **(నేపథ్యే దృష్ట్వా)** దేవ! దేవస్యానుజో భగవతా కృష్ణేన

సహాగచ్ఛతి.

(నేపథ్యే, దృష్ట్వా = తెరలోకి చూసి)

దేవ! దేవస్య, అనుజః, భగవతా, కృష్ణేన, సహ, ఆగచ్ఛతి = మహారాజా! దేవరవారి తమ్ముడు అర్జునుడు కృష్ణుడితో కలిసి వస్తున్నాడు.

**ధర్మరాజః** ఏవం తర్హి, విజయలక్ష్మీశోభితౌ తా వభిగమ్యాభినందామః.

**(నిష్క్రాంతౌ) (యవనికా పతతి)**

ఏవం, తర్హి, విజయ-లక్ష్మీ-శోభితౌ, తౌ, అభిగమ్య, అభినందామః= ఐతే , గెలుపుతో వచ్చిన వాళ్ళను ఎదుర్కొని అభినందిద్దాం, పద.

(నిష్క్రాంతౌ = నిష్క్రమిస్తారు.)

(యవనికా పతతి = తెర వాలుతుంది.)

**తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయస్య సంస్కృతీకరణే,**

**మార్కణ్డేయ విరచితే, సైంధవవధ ఇత్యయం చతుర్థోంకః.**

***ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయస్య సంస్కృతానువాదే చతుర్థాంకః***

తిరుపతి-వేంకట-కవ్యోః, పాణ్డవవిజయస్య, మార్కణ్డేయ-విరచితే, సంస్కృతీకరణే = తిరుపతి వేంకటకవుల పాండవవిజయనాటకానికిమార్కండేయప్రసాద్ చేసిన సంస్కృతానువాదంలో,

సైంధవ-వధః, ఇతి, అయమ్, చతుర్థః, అంకః = సైంధవవధ అనే ఇది నాలుగో అంకం.

ఇతి, తిరుపతివేంకటకవ్యోః, పాణ్డవవిజయస్య, సంస్కృతానువాదే, చతుర్థ-అంకః = ఇది, తిరుపతివేంకటకవుల పాండవిజయనాటకానికి చేసిన సంస్కృతానువాదంలో నాలుగవ అంకం.

-*-

# పాణ్డవవిజయే

## అథ

## పంచమాంకః

(పాణ్డవవిజయ-నాటకే,అథ,పంచమ-అంకః=పాండవవిజయనాటకంలో,ఇక, ఐదవ అంకం.)

(నేపథ్యే)

దీపాః ప్రజ్వలితా మహాసిరుచయ స్తేషాంప్రభా స్తన్వతే
భాసంతే నృపమౌళిమౌళినిచయా అర్కా ఇవాత్యుజ్జ్వలాః
రాత్రి ర్ఘస్ర ఇవాభవత్, యమసుతో భీతో గురోః ప్రాద్రవత్.
బీభత్సు ర్నిరుణద్ధి కుంభజమయం తూర్ణం కుతోప్యాగతః. 165

(ఇయం చూళికా )

(తతః ప్రవిశతి ధర్మరాజః )

(నేపథ్యే = తెరలో)

దీపాః, ప్రజ్వలితాః. = దీపాలు బాగా వెలిగించారు.

మహా-అసి-రుచయః, తేషామ్, ప్రభాః, తన్వతే = పెద్ద పెద్ద ఆయుధాల కాంతులు వాటి వెలుగులను ఇంకా పెంచుతున్నాయి.

నృప-మౌళి-మౌళి-నిచయాః, అతి-ఉజ్జ్వలాః, అర్కాః, ఇవ, భాసంతే.= రాజుల కిరీటాలు ఎంతో ఉజ్జ్వలంగా సూర్యులలాగా మెరుస్తున్నాయి.

రాత్రిః, ఘస్రః, ఇవ, అభవత్. = రాత్రి పగలులాగా ఐంది.

గురోః, భీతః,యమ-సుతః, ప్రాద్రవత్ = ద్రోణుడికి భయపడి ధర్మరాజు పారిపోయాడు.

కుతః, అపి, తూర్ణమ్, ఆగతః, బీభత్సుః, అయమ్, కుంభజమ్, రుణద్ధి = ఎక్కడినుండో రయ్ మని వచ్చి అర్జునుడు, ఇడుగో, ద్రోణుణ్ణి అడ్డగిస్తున్నాడు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

(ఇయం, చూళికా = ఇది చూళిక.)

*చూళిక గురించి వివరణకు 139 వ శ్లోకం తర్వాత చూడండి.*

(తతః, ధర్మరాజః, ప్రవిశతి = తర్వాత, ధర్మరాజు ప్రవేశిస్తాడు.)

**ధర్మరాజః** కోత్ర దోష ఏషాం విమానచారిణాం? కిం నాహం పలాయితః!

అత్ర, ఏషామ్, విమాన-చారిణామ్, దోషః, కః ? అహమ్, పలాయితః, కిమ్, న? =

దీనిలో ఈ వైమానికుల తప్పు ఏమిటి? నేను పారిపోలేదా?

**(నేపథ్యే)**

మాతుల! అయం న క్షంతవ్యః

**జిహ్వాం కస్య లునాతి దుర్మతిరయం వాచాటసూతాత్మజః?**
**ఛేత్స్యామ్యస్య శిరో వదేద్యది పున ర్నిందావచ స్త్వాం ప్రతి,**
**సర్వం నిర్వహతి ప్రభోస్తు సమరం దివ్యాస్త్ర రాజిర్మమ,**
**క్షుద్రోయం యుధి సన్నసన్నపి సమో విజ్ఞాయతాం కౌరవైః** 166

(నేపథ్యే = తెరలో)

మాతుల! అయమ్, న, క్షంతవ్యః = మామా! వీడు క్షమించదగ్గవాడు కాడు.

దుర్మతిః, వాచాట-సూత-ఆత్మజః, అయమ్, కస్య, జిహ్వామ్, లునాతి? = దుష్టుడూ, వాగుడుకాయ, ఐన ఈ సూతుడు, ఎవడి నాలుకను కోస్తాడు?

పునః, త్వామ్, ప్రతి, నిందా-వచః, వదేత్, యది, అస్య, శిరః, ఛేత్స్యామి = మళ్ళీ గనక నిన్ను గురించి దూషిస్తూ మాట్లాడితే, వీడి తల నరుకుతాను.

ప్రభోః, సమరమ్, సర్వమ్, తు, మమ, దివ్య-అస్త్ర-రాజిః, నిర్వహతి= రాజు యుద్ధభారం అంతా నా దివ్యాస్త్రాలు చూసుకొంటాయి.

అయమ్, క్షుద్రః, యుధి, సన్, అ-సన్, అపి, సమః, కౌరవైః, విజ్ఞాయతాం = ఈ

అల్లుడు యుద్ధంలో ఉన్నా, లేకపోయినా ఒకటే అని కౌరవులకు తెలుస్తుంది.

*(ఇది అశ్వత్థామ  కృపుడితో అంటున్న మాట.)*

*ఛందస్సు : శార్దూలం.  లక్షణం: మ స జ స త త గ .  12 తర్వాత యతి.*

**ధర్మరాజః** **(ఆకర్ణ్య)** కృపాశ్వత్థామకర్ణానాం కోప్యవాంతరకలహ ఇవ జాయతే! దిష్ట్యాస్మాకం దైవేన సహ శత్రూణా మేవంవిధా అంతః కలహాశ్చ సాహాయ్యం కుర్వంతి. న చేద్యదీదంబ్రాహ్మణత్రయమేవ యథార్థం విజృంభతే చే త్కోస్మాకం రోద్ధుం శక్తః?

(ఆకర్ణ్య = విని)

కృప-అశ్వత్థామ-కర్ణానామ్, కః, అపి, అవాంతర-కలహః, ఇవ, జాయతే =

కృపాశ్వత్థామలకూ, కర్ణుడికీ వాళ్ళలో వాళ్ళకే ఏదో తగాదా పడ్డట్టుందే!

దిష్ట్యా, దైవేన, సహ =  అదృష్టం కొద్దీ, దైవంతో పాటుగా,

శత్రూణామ్, ఏవం-విధాః, అంతః-కలహాః, చ, అస్మాకమ్, సాహాయ్యమ్, కుర్వంతి =

శత్రువుల ఈ అంతఃకలహాలు కూడా మాకు సాయం చేస్తున్నాయ్.

న, చేత్ = కాకపోతే గనక

యది, ఇదమ్, బ్రాహ్మణ-త్రయమ్, ఏవ, యథార్థమ్, విజృంభతే, చేత్, కః, అస్మాకమ్, రోద్ధుమ్, శక్తః ? = , ఈ ముగ్గురు బ్రాహ్మణులే గనక నిజంగా విజృంభిస్తే, ఎవడు మాలో ఆపగలవాడు ?

పార్థాః కర్ణేన జేయాః ఇతి కురునృపతి ర్మన్యతే పక్షపాతీ
తస్మాదాసాద్య గర్వం పరివదతి పరం సూతజో బ్రాహ్మణా న్సాన్,
క్రోధాత్తస్మి న్నవార్యా అపి రణవిముఖా స్తే భవంత్యేవ భూయో,
విశ్వాసాదేవ రాజ్ఞో నిజసుహృది వయం రక్షితాః కోపితార్యాత్.167

(పక్ష-పాతీ, కురు-నృపతిః = పక్షపాతి ఐన దుర్యోధనుడు,

పార్థాః, కర్ణేన, జేయాః, ఇతి, మన్యతే  =  "పాండవులను కర్ణుడు గెలుస్తాడు" అని

అనుకొంటాడు.

తస్మాత్, గర్వమ్, ఆసాద్య, సూతజః, తాన్, బ్రాహ్మణాన్, పరమ్, పరివదతి = దాంతో పొగరెక్కి కర్ణుడు, ఆ బ్రాహ్మణులను తెగ అధిక్షేపిస్తుంటాడు.

అ-వార్యాః, అపి, తస్మిన్ = ఎదురులేనివాళ్ళైనాకూడా వాళ్ళు,

క్రోధాత్, తే, భూయః, రణ-విముఖాః, భవంతి, ఏవ = (వాడి మీద) కోపంతో ఎప్పుడూ యుద్ధానికి విముఖులౌతూనే ఉంటారు.

కోపిత-ఆర్యాత్, రాజ్ఞః, నిజ-సుహృది, విశ్వాసాత్, ఏవ, వయమ్, రక్షితాః = పెద్దలకు కోపం తెప్పించేట్లుగా, రాజు తన మిత్రుడి మీద పెట్టుకొన్న నమ్మకమే మమ్మల్ని కాపాడుతున్నది.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ. 12 తర్వాత యతి.*

(నేపథ్యే)

అర్జునాద్విరథోభూత్వా
కర్ణః కృపరథం గతః
జిష్ణునా యోద్ధు ముద్యుక్తమ్
రాజం ద్రౌణి రవారయత్. 168

(నేపథ్యే = తెరలో)

అర్జునాత్, విరథః, భూత్వా, కర్ణః, కృప-రథమ్, గతః = అర్జునుడిచేతిలో విరథుడై కర్ణుడు, కృపుడి రథం మీదికి వెళ్ళాడు.

జిష్ణునా, యోద్ధుమ్, ఉద్యుక్తమ్, రాజమ్, ద్రౌణిః, అవారయత్ = అర్జునుడితో పోరాడటానికి సిద్ధమైన దుర్యోధనుణ్ణి, అశ్వత్థామ వారించాడు.

*( ఇది యుద్ధం లో ఉన్న వాళ్ళెవరో అన్న మాట. )*

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**ధర్మరాజః** ఫల్గునా దాత్మనః పరాజయాదపి కర్ణః కృపరథాశ్రయణా

దేవాధికం లజ్జిష్యతే. **(శ్రుత్వా)** ఆత్మానం రుంధంతం
గురుపుత్రం సుయోధనః కిమపి గర్హతే.

ఫల్గునాత్, ఆత్మనః, పరాజయాత్, కృప-రథ-ఆశ్రయణాత్, ఏవ = అర్జునుడి చేతిలో తన ఓటమి కంటె , తాను కృపుడి రథం ఎక్కవలసివచ్చినందుకే,

కర్ణః,అధికమ్, లజ్జిష్యతే = కర్ణుడు ఎక్కువ సిగ్గుపడతాడు.

(శ్రుత్వా = విని )

ఆత్మానమ్, రుంధంతమ్, గురు-పుత్రమ్, సుయోధనః, కిమ్, అపి, గర్హతే = తనను వారిస్తున్న అశ్వత్థామను, దుర్యోధనుడు ఏదో నిందిస్తున్నాడు.

**(నేపథ్యే)**

స్నేహాత్కుప్యతి నార్జునాయ జనక స్త్వన్మాతులో వా భవాన్,
పార్థాన్ హన్మ్యహమేవ, సంహరత తాన్ యూయం త్రయః పార్షతాన్
భూయాన్మే జయతాం విభూతి రథ వా మృత్యు ర్యశోవ్యాపకో,
ధైర్యస్థైర్య పరాక్రమాన్ కురువిభోః ప్రేక్షధ్వ మద్యాహవే 169

(నేపథ్యే = తెరలో)

స్నేహాత్, జనకః, త్వత్-మాతులః, వా, భవాన్, అర్జునాయ, న, కుప్యతి = ప్రేమవలన, నీ తండ్రి గాని, నీ మామ గాని, నువ్వు గాని అర్జునుడంటే కోపపడరు.

పార్థాన్, అహమ్, ఏవ, హన్మి. = పాండవులను నేనే చంపుతా,

యూయమ్, త్రయః, తాన్, పార్షతాన్, సంహరత = మీరు ముగ్గురూ ఆ పాంచాలురను చంపండి.

మే, జయతామ్, విభూతిః, అథ, యశః-వ్యాపకః, మృత్యుః, వా, భవేత్ = నాకు, గెలుపొందిన వాళ్ళకు వచ్చే వైభవమో, లేకపోతే కీర్తిని పెంచే చావో వస్తుంది.

అద్య, ఆహవే, కురు-విభోః, ధైర్య-స్థైర్య-పరాక్రమాన్, ప్రేక్షధ్వమ్ = ఈనాటి యుద్ధంలో, దుర్యోధనుడి ధైర్యం, స్థైర్యం, పరాక్రమమూ మీరు చూడండి.

*(ఇవి దుర్యోధనుడు అశ్వత్థామతో అన్న మాటలు.)*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

**ధర్మరాజః** న కించిదపి నూతనం ప్రేక్షణీయ మధునా. త్వ మర్జునస్య చ,

అహం ద్రోణస్య చ అగ్రే స్థాతుం స్వప్నేపి న శక్తౌ.

**అధునా, నూతనమ్, ప్రేక్షణీయమ్, న, కించిత్ = ఇప్పుడు కొత్తగా చూడవలసినది ఏమీ లేదు.**

**త్వమ్, అర్జునస్య, చ, అహమ్, ద్రోణస్య, చ, అగ్రే, స్థాతుమ్ = నువ్వు అర్జునుడి ముందూ, నేను ద్రోణుడి ముందూ నిలవటానికి,**

**స్వప్నే, అపి, న, శక్తౌ = కలలో కూడ చాలము /వల్లగాదు.**

**(నేపథ్యే)**

**స్నేహేపి సతి పార్థేషు**
**సంగ్రామే తస్య కా కథా?**
**క్షుభ్నామి పశ్య తత్సేనాం**
**యుధా కింతే మయి స్థితే?** 170

**(నేపథ్యే = తెరలో)**

**పార్థేషు, స్నేహే, సతి, అపి, సంగ్రామే, తస్య, కా, కథా? = పాండవుల మీద ప్రేమ ఉన్నప్పటికీ మాత్రం, యుద్ధంలో దాని సంగతి ఏముంటుంది?**

**తత్-సేనామ్, క్షుభ్నామి. పశ్య. = వాళ్ళ సేనను కలగుండుపెడతాను చూడు. మయి, స్థితే, యుధా, కిమ్, తే ? = నేనుండగా, యుద్ధంతో నీకేం పని ?**

*(ఇది అశ్వత్థామ దుర్యోధనుడితో అన్న మాట.)*

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**ధర్మరాజః** **(శ్రుత్వా)** అయ మశ్వత్థామా సర్వధా పిత్రా ద్రోణేన తుల్యః.

**(నేపథ్యే దృష్ట్వా)** యుద్ధం నితాంతం సంకులం వర్తతే. కః కిం

కరోతీతి స్పష్టం న జ్ఞాయతే.

( శ్రుత్వా = విని )

అయమ్, అశ్వత్థామా, సర్వధా, పిత్రా, ద్రోణేన, తుల్యః = ఈ అశ్వత్థామ అన్నివిధాలా తన తండ్రి ద్రోణుడితో సమానుడు.

( నేపథ్యే, దృష్ట్వా = తెరలోకి చూసి)

యుద్ధమ్,నితాంతమ్,సంకులమ్,వర్తతే.=పోరు మరీ గజిబిజి దొమ్మీగా సాగుతున్నది.

కః,కిమ్,కరోతి,ఇతి, స్పష్టమ్,న,జ్ఞాయతే = ఎవరేం చేసేదీ స్పష్టంగా తెలియటం లేదు.

**(నేపథ్యే)**

**యోఽలంబస స్తవ సఖాస్తి గృహాణ శీర్షం**

**తస్యైవ సాంప్రత మిదం, న చిరేణ పశ్యేః,**

**ఉత్పాతకేతురివ కౌరవనాశనాయ**

**త్వత్స్యందనే పతిత మంగవిభో శ్శిరశ్చ.** 171

(నేపథ్యే = తెరలో )

అలంబసః, యః, తవ, సఖా, అస్తి, సాంప్రతమ్, తస్య, ఏవ, శీర్షమ్, ఇదమ్, గృహాణ. = అలంబసుడు అని నీ మిత్రుడు ఉన్నాడే, ఇప్పటికి వాడితల మాత్రం, ఇదుగో, తీసుకో!

న, చిరేణ, కౌరవ-నాశనాయ, ఉత్పాత-కేతుః, ఇవ = కొద్ది సేపట్లో, కౌరవుల నాశనాన్ని సూచించే తోకచుక్కలాగా,

త్వత్-స్యందనే, పతితమ్, అంగ-విభోః, శిరః, చ, పశ్యేః = నీ రథంలో పడ్డ నీ అంగరాజు కర్ణుడి తలను కూడ చూద్దువుగాక!

ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .

*ఇది ఘటోత్కచుడు దుర్యోధనుణ్ణి ఉద్దేశించి అన్న మాట.*

*( లక్క ఇంటిలో నుండి తప్పించుకొన్న పాండవులు ఆ రాత్రి ఒక అడవిలో ఉండగా*

*హిడింబుడు అనే రాక్షసుడు వాళ్ళను పసిగట్టి వాళ్ళను చంపితెచ్చి తనకు వండి ఆహారంగా పెట్టమని తన చెల్లెలు హిడింబను పంపాడు. ఆ హిడింబ, అడవిలో అర్ధరాత్రి నిద్రిస్తున్న తన వాళ్ళకు ఒంటరిగా కాపలాగా ఉన్న భీముణ్ణి చూసి మోహించి తనను పెళ్ళి చేసుకొమ్మంటుంది. ఆలస్యం సహించలేక కోపంతో వచ్చిపడ్డ హిడింబుణ్ణి భీముడు చంపి, హిడింబను చేపడతాడు. ఆమె కొడుకే ఘటోత్కచుడు . ఇతని కొడుకు అంజనపర్వుడు. ఇతడు యుద్ధంలో అశ్వత్థామ చేతిలో చచ్చాడు.* ఘతోత్కచుడికి *బర్బరికుడు అనే రెండవ కొదుకు కూడ ఉన్నాడని, వాడికి అందరి చావు గుట్లూ తెలుసనీ, వాణ్ణి కృష్ణుడే చంపి, వాడి తలవరకు ప్రాణంతో ఉంచి, భారత యుద్ధాన్ని మొత్తం దగ్గరలోని ఒక కొండ కొమ్ముమీదనుండి చూసేటట్లు వరమిచ్చాడనీ ఒక కథ* లోకంలో ప్రచారంలో *ఉంది. )*

**ధర్మరాజః** ఘటోత్కచస్య వచాంసీమాని. అలంబసో ౭ యం వనే అస్మాకం హానిం కర్తు ముద్యతస్య, భీమేన నిహతస్య , జటాసురస్య తనయః. అలంబసనామైవాపరో రాక్షసో బకాసురస్య సహజో ౭నేన ఘటోత్కచేన తః పూర్వ మేవ నిహతః.**(నేపథ్యే పశ్యన్)** తస్య శిరః సుయోధనస్య రథే పాతయిత్వా ఘటోత్కచకుమారః ససింహనాదం కర్ణం ప్రత్యాక్రామతి. అస్యాం నిశాయా మేనం రాక్షసీతనయం రోద్ధుం కోపి న శక్ష్యతి. **(సవిషాదం)** అహో! ఆత్మరక్షణార్థం కర్ణః సురనాథదత్తాం శక్తిం నూన మస్మిన్ ప్రయోక్ష్యతి. భో విధే! హ్యస్తనే పుత్రశోకే అవిస్మృత ఏవ కిమపర మపి విధాస్యసి?

**ఇమాని, ఘటోత్కచస్య, వచాంసి = ఇవి ఘటోత్కచుడి మాటలు.**

**అయమ్, అలంబసః= ఈ అలంబసుడు,**

వనే, అస్మాకమ్, హానిమ్, కర్తుమ్. ఉద్యమ్య, భీమేన, నిహతస్య = అడవిలో మాకు కీడు చేయటానికి ప్రయత్నించి భీముడి చేతిలో చచ్చిన,

జట-అసురస్య, తనయః = జటుడు అనే రాక్షసుడి కొడుకు.

అలంబస-నామా, ఏవ, అపరః, రాక్షసః, బక-అసురస్య, సహజః = అలంబసుడనే పేరున్నవాడే మరొక రాక్షసుడు, బకుడి తమ్ముడు,

అనేన,ఘటోత్కచేన,పూర్వమ్,ఏవ,నిహతః=ఈ ఘటోత్కచునిచేత్, ముందే చచ్చాడు.

(నేపథ్యే, పశ్యన్ = తెరలోకి చూస్తూ)

తస్య, శిరః, సుయోధనస్య, రథే, పాతయిత్వా = ఆ అలంబసుడి తలను దుర్యోధనుడి రథంలో పడవేసి.

ఘటోత్కచ-కుమారః, స-సింహ-నాదమ్, కర్ణమ్, ప్రతి, ఆక్రామతి = ఘటోత్కచుడు పెడబొబ్బలతో కర్ణుడి మీదికి దూకుతున్నాడు.

అస్యామ్, నిశాయామ్, ఏనమ్, రాక్షసీ-తనయమ్, రోద్ధుమ్, కః, అపి, న, శక్ష్యతి = ఈ రాత్రివేళలో, ఈ రాక్షసి పుత్రుణ్ణి ఆపటానికి ఎవ్వడి వల్లా కాదు.

(స-విషాదమ్ = బాధతో)

అహో! ఆత్మ-రక్షణ-అర్థమ్, కర్ణః = అయ్యో! తనను తాను రక్షించుకోవటానికి కర్ణుడు సుర-నాథ-దత్తామ్, శక్తిమ్, నూనమ్, అస్మిన్, ప్రయోక్ష్యతి = తనకు దేవేంద్రుడిచ్చిన శక్తిని తప్పక ఘటోత్కచుడి మీద ప్రయోగిస్తాడు.

భో, విధే! హ్యస్తనే, పుత్ర-శోకే, అ-విస్మృతే, ఏవ, అపరమ్, అపి, విధాస్యసి, కిమ్ ? = ఓ దైవమా! నిన్నటి పుత్రశోకాన్ని మరచిపోక మునుపే ఇంకొకటి తెచ్చిపెడుతున్నావా?)

(నేపథ్యే)

శక్తిః ప్రయోజ్యా న ఘటోత్కచేస్మిన్,
తయార్జునం హన్మి, హతోస్తి చేత్సః .
యుద్ధం సమాప్తం, సుఖినో మహీశాః,

రాజా చ జేతాస్త్యహమప్యపర్ణః. 172

(నేపథ్యే = తెరలో )

శక్తిః, అస్మిన్, ఘటోత్కచే, న, ప్రయోజ్యా. = శక్తిబాణం, ఈ ఘటోత్కచుడి మీద వేయవలసినది కాదు.

తయా, అర్జునమ్, హన్మి. = దానితో అర్జునుణ్ణి చంపుతా.

సః, హతః, అస్తి, చేత్, యుద్ధమ్, సమాప్తమ్. = వాడు చస్తే గనుక, యుద్ధమే ఐ పోతుంది.

మహీ-ఈశాః, సుఖినః = రాజులు అందరూ హాయిగా బతుకుతారు,

రాజా, చ, జేతా, అస్తి. అహమ్, అపి, అప-ఋణః = రాజు విజేత ఔతాడు, నేనూ నా ఋణం తీర్చుకొన్నవాడను ఔతాను..

*ఛందస్సు : ఉపజాతి . 1, 3, 4 ఇంద్రవజ్ర, 2 ఉపేంద్రవజ్ర.*

*(ఇది కర్ణుడు తనవాళ్ళతో అన్న మాట.)*

ధర్మరాజః హా మహేంద్ర !

నైజంవర్మ రిపోః పురాస్య హరతా దైన్యంచ నో పశ్యతా
దత్తా సూనురిరక్షుణైవ భవతా శక్తి స్త్వమోఘా , యయా
నో ఉ_యం మత్సహజం వ్యవస్యతి రణే హంతుం ప్రియం ఫల్గునం
ప్రేమ్ణా యద్భవతా కృతం భవతి తన్మృత్యు స్సుతస్యాద్య తే. 173

హా, మహేంద్ర! = హా ఇంద్రా!

దైన్యమ్, చ, నో, పశ్యతా, అస్య, రిపోః, నైజమ్, వర్మ, హరతా, = అడుగుకొనే దైన్యాన్ని కూడ పట్టించుకోకుండ, ఈ కర్ణుడి సహజకవచాన్ని కాజేస్తూ,

భవతా, సూను-రిరక్షుణా, ఏవ, అ-మోఘా, శక్తిః, తు, దత్తా. = నీవు నీ కొడుకును

రక్షించుకొనే ఉద్దేశంతోటే, తిరుగులేని శక్తిని మరి వీడికిచ్చావు.

యయా, సః, అయమ్, రణే = దాని తోటి, ఆ శత్రువు వీడు, యుద్ధంలో,

మత్-సహజమ్, ప్రియమ్, ఫల్గునమ్, హంతుమ్, వ్యవస్యతి. = నా ప్రియ సోదరుడు అర్జునుడిని చంపటానికి ప్రయత్నిస్తున్నాడు.

ప్రేమ్ణా, యత్, భవతా, కృతమ్, తత్, అద్య, తే, సుతస్య, మృత్యుః, భవతి = ప్రేమతో నీవు చేసిందే ఇప్పుడు నీ కొడుకుకు చావు ఔతుందే!

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

కిరీటిన్! సైంధవవధేన త్వయైకో గణ్డ స్తీర్ణ ఇతి యావత్ హృష్యామ
స్తావ దపరోపి త్వాం ప్రతీక్షతే కిం? భవతు, అస్మాకం శరణం
వాసుదేవ ఏవాస్తి. కృష్ణ!

కిరీటిన్! = కిరీటీ!

సైంధవ-వధేన, త్వయా ఏకః, గణ్డః, తీర్ణః, ఇతి = సైంధవుడిని చంపటంతో నీవు ఒక గండం దాటావుగదా అని

యావత్, హృష్యామః, తావత్, = మేము మురుసుకొంటూ ఉండగానే,

అపరః, అపి, త్వామ్, ప్రతీక్షతే, కిమ్ ? = నీ కోసం ఇంకొకటి కాచుకొని ఉందా!

భవతు, అస్మాకమ్, శరణమ్, వాసుదేవః, ఏవ, అస్తి . కృష్ణ! = కానీ! మనకు దిక్కు, కృష్ణుడే ఉన్నాడు! కృష్ణా!

**భక్తాన్ సదా భవదధీన మనశ్శరీరాన్,**
**అస్మాన్ త్వదేకశరణా నవ పంచ దీనాన్,**
**అన్యేషు యద్భవతి తద్భవతు ప్రభో మద్-**
**భాగ్యానురూప, మపనోదయ హృద్వ్యథాం మే.** 174

సదా,భవత్-అధీన-మనః-శరీరాన్= ఎప్పుడూ మనసూ శరీరమూ నీకే అధీనం చేసి,

త్వత్-ఏక, శరణాన్,భక్తాన్, అస్మాన్, దీనాన్, పంచ, అవ నీవే దిక్కుగా ఉండే

భక్తులమూ, దీనులమూ ఐన మా ఐదుగురినీ కాపాడు.

ప్రభో! అన్యేషు, మత్-భాగ్య-అనురూపమ్, యత్, భవతి, తత్, భవతు = స్వామీ!

మిగిలిన వాళ్ళ విషయంలో, నా భాగ్యాన్ని బట్టి ఏం కావాలో అది ఔతుంది.

మే, హృత్-వ్యథామ్, అపనోదయ = నా మనసులోని దిగులును పోగొట్టు !

*ఛందస్సు . వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

**(ఆకాశే)**

**కథమపి సురరాజదత్తశక్తిమ్,**

**క్షిపతి ఘటోత్కచ ఏవ సూతసూనుః,**

**సురపతితనయ స్తు రక్షితోసౌ,**

**అభవ దియం ధరణి ర్యుధిష్ఠిరస్య.** 175

(ఆకాశే = ఆకాశంలో )

కథమ్, అపి, సూత-సూనుః, = ఎలాగో ఒకలాగ, చివరకు,కర్ణుడు,

సుర-రాజ-దత్త-శక్తిమ్, ఘటోత్కచ, ఏవ, క్షిపతి = తనకు ఇంద్రుడిచ్చిన శక్తిబాణాన్ని ఘటోత్కచుని మీదనే వేస్తున్నాడు.

అసౌ, సుర-పతి-తనయః, తు, రక్షితః = ఈ అర్జునుడూ బతికాడు,

ఇయమ్, ధరణిః, యుధిష్ఠిరస్య, అభవత్ = ఈ భూమి ధర్మరాజుకూ చేరింది.

*(ఇవి యుద్ధాన్ని చూస్తూ ఆనందిస్తున్న దేవతల మాటలు.)*

*ఛందస్సు: పుష్పితాగ్ర.*

*లక్షణం: బేసి పాదాలలో న న ర య. సరి పాదాలలో న జ జ ర గ*

*( ఇంద్రుడికి తన కవచాన్నీ కుండలాలనూ దానం ఇచ్చేటప్పుడు కర్ణుడు, ఇంద్రుడినుండి శక్తి అనే ఒక ఆయుధాన్ని అడిగి తీసుకొన్నాడు. అది ఒక్కసారి మాత్రమే ఒక్క శత్రువును మాత్రమే చంపగలదు. దానిని అర్జునుడి మీద వేద్దామని కర్ణుడు దాచుకొన్నాడు. ఇప్పుడు తప్పనిసరై ఘటోత్కచుని మీద వేయవలసి*

*వచ్చింది. అలా అర్జునుడికి ఈ శక్తిబాణం గండం తప్పి పోయింది. )*

**ధర్మరాజః** హృష్యంతి కిం విమానచారిణః! రాక్షసీపుత్రోప్యయం చాస్మాకం భారతానా మేవ సంతతి ర్నను! సహజా జ్జాతివైరా దింద్రో వా యూయం వా హృష్టా నామ! మమ పునః-

విమాన-చారిణః! హృష్యంతి, కిమ్? = దేవతలారా! సంతోషపడుతున్నారా?

రాక్షసీ-పుత్రః, అపి, అయమ్, చ, అస్మాకమ్, భారతానామ్, ఏవ, సంతతిః, నను! = రాక్షసస్త్రీ కొడుకైనా, ఇతడు గూడ మా భరతవంశం సంతానమే కదా!

సహజాత్, జాతి-వైరాత్, ఇంద్రః, వా, యూయమ్, వా, హృష్టాః, నామ! = సహజమైన జాతిపగలవల్ల, ఇంద్రుడూ, మీరూ సంతోషిస్తారేమో గాక !

మమ, పునః = మరి, నాకు!

**సోదరే రక్షితే హృష్టం,**
**ఖిన్నం భ్రాతృసుతే హతే.**
**తుల్యేష్టానిష్టసంఘృష్టం**
**హృదయం మోహితం భృశమ్.** 176

సోదరే, రక్షితే, హృష్టమ్. భ్రాతృ-సుతే, హతే, ఖిన్నమ్. = తమ్ముడు దక్కాడని సంతోషపడుతుంది, తమ్ముడి కొడుకు పడిపోయాడని బాధ పడుతుంది.

తుల్య, ఇష్ట, అనిష్ట, సంఘృష్టమ్ , హృదయమ్, భృశమ్, మోహితమ్ = సమానమైన ఇష్ట, అనిష్టాల మధ్య నలిగి, నా మనస్సు మరీ గజిబిజి ఐ పోతూ ఉంది.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**(నేపథ్యే దృష్ట్వా)**

ఉభయసేనాజనాశ్చ నిద్రాజితా ఆత్మనాం వాహనేషు స్వపంతి. యావదహమపి కించిత్ స్వపిమి .**( నిద్రాం నాటయతి.)**

## (నేపథ్యే సంకులధ్వనిః )

(నేపథ్యే, దృష్ట్వా = తెరలోకి చూసి )

ఉభయ-సేనా-జనాః, చ, నిద్రా-జితాః, ఆత్మనామ్, వాహనేషు, స్వపంతి. = రెండు సేనలలో వాళ్ళూ నిద్రకు ఆగలేక, తమ వాహనాల మీద నిద్రిస్తున్నారు.

యావత్,అహమ్, అపి, కిం, చిత్, స్వపిమి = ఇంతలో నేనూ కాస్త కునుకు తీస్తాను.

*( ముందునాటి ఉదయం నుండి, ఆ పగలంతా, రాత్రి ఆ వేళ దాకా యుద్ధం చేస్తూనే ఉన్న సైనికులు అలసి గజిబిజి పడుతుంటే, అర్జునుడు ఇరుతెగల సైన్యాలనూ కొంతసెపు విశ్రాంతి తీసుకొమ్మన్నాడని మూలభారతంలో ఉంది. )*

(నిద్రామ్, నాటయతి = నిద్రించినట్లు అభినయిస్తాడు.)

*(ఇది నటుడికి సూచన. మన నాటకప్రదర్శనసంప్రదాయం ప్రకారం, నిద్రాదులను రంగం మీద ప్రత్యక్షంగా ప్రదర్శించకూడదు.)*

(నేపథ్యే, సంకుల-ధ్వనిః = తెరలో గంధర్వగోళంగా చప్పుళ్ళు. *ఈ మాటనే మనం గందరగోళం అంటాం.)*

ధర్మరాజః **(హఠా త్ప్రబుధ్య, పరితశ్చ, ఊర్ధ్వం చ విలోక్య)**

స్వీయాన్వయక్షయపరీక్షణజాతదుఃఖా-

దర్ధీభవత్తను రివామృతభాను రేషః,

**మధ్యేదివం చరతి, తజ్జనితప్రకాశే**

**సైన్యద్వయం చ పునరారభతే రణాయ.** 177

**(కర్ణం దత్వా)** గురో రివ శ్రూయతే ఉగ్రగర్జనం.

(హఠాత్, ప్రబుధ్య, పరితః, చ, ఊర్ధ్వమ్, చ, విలోక్య = గభాలున మేలుకొని, చుట్టూ,

పైకీ చూసి )

స్వీయ-అన్వయ-క్షయ-పరీక్షణ-జాత-దుఃఖాత్ =తన కులం నశించటాన్ని పైనుంచి చూడటంవలన కలిగిన దుఃఖం కారణంగా

అర్ధీభవత్-తనుః,ఇవ,ఏషః, అమృత-భానుః= చిక్కి ఒళ్ళు సగమైనట్లున్న ఈ చంద్రుడు,

మధ్యే-దివమ్, చరతి. = ఆకాశం మధ్యలో నడుస్తున్నాడు.

తత్-జనిత-ప్రకాశే, సైన్య-ద్వయమ్, చ, రణాయ, పునః, ఆరభతే = ఆ చంద్రుడు కల్పించిన వెలుతురులో, రెండు సైన్యాలూ మళ్ళీ యుద్ధం మొదలుపెడుతున్నాయి.

ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .

(కర్ణం, దత్వా = చెవి ఒగ్గి = విని)

గురోః, ఇవ, ఉగ్ర-గర్జనమ్, శ్రూయతే = ద్రోణుడి గర్జనం కాబోలు భయంకరంగా వినపడుతూ ఉంది.

(నేపథ్యే)

క్షత్రాంతకోహ మహనం ద్రుపదం విరాటం,
హన్యాం ధ్రువం ద్రుపదజం చ గతానుకంపః.
పార్థప్రియ స్త్వమితి నిందతు మా నృపో మామ్,
నిష్కృష్యతే ఽద్య విజయో ఽథ పరాజయో వా. 178

( నేపథ్యే = తెరలో )

అహమ్, క్షత్ర-అంతకః, ద్రుపదమ్, విరాటమ్, అహనమ్. = క్షత్రియుల పాలిటి యముడనైన నేను, ద్రుపదుడినీ విరాటుడినీ చంపివేసాను.

గత-అనుకంపః, ధ్రువమ్,ద్రుపదజమ్,చ,హన్యామ్= దయను వదలివేసిన నేను. ఇక తప్పకుండ ధృష్టద్యుమ్నుడిని కూడ చంపుతాను.

"త్వమ్, పార్థ-ప్రియః " ఇతి, నృపః, మామ్, మా, నిందతు = "నీవు పాండవులకు

ఇష్టుడవు." అని దుర్యోధనుడు నన్ను నిందించకుండుగాక.

అద్య, విజయః,అథ, పరాజయః,వా,నిష్కృష్యతే=ఈవేళ, గెలుపో,ఓటమో,తేలిపోతుంది.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జగ గ .*

**ధర్మరాజః** **(దుఃఖేన)** హా విరాటద్రుపదౌ! యథార్థబాంధవౌ!

**జామాతృప్రియసాధనాయ హి యువా మేతాం గతిం ప్రాపితౌ?**

**మాత్స్య స్స్వర్గతి మేతునామ దుహితు ర్ద్రష్టుం పతిం పార్షత!**

**జామాత్యా నిహ నో విహాయ చ హతా త్కస్మా ద్దివం త్వం గతో**

**జానన్నేవ గురో ర్భవంత మకరో ల్లక్ష్యం కిరీటీ బత!** 179

(దుఃఖేన = దుఃఖంతో)

హా!విరాట-ద్రుపదౌ! యథార్థ-బాంధవౌ!= హా విరాటా! ద్రుపదా!నిజమైన చుట్టాలలారా!

యువామ్, జామాతృ-ప్రియ-సాధనాయ, హి, యువామ్, ఏతామ్, గతిమ్, ప్రాపితౌ?= మీరిద్దరూ మీ అల్లుళ్ళకు మేలు చెయ్యగోరి గదా, ఈ గతి బట్టారు!

పార్షత! దుహితుః, ద్రష్టుమ్, పతిమ్, మాత్స్యః, స్వః-గతిమ్, ఏతు, నామ! = ద్రుపదా! తన కూతురి మగణ్ణి చూసుకోవటానికి, విరాటుడు స్వర్గానికి పోతే పోయాడు గాక!

జామాత్యాన్, నః,ఇహ, విహాయ,చ, హతాత్,త్వమ్,కస్మాత్,దివమ్,గతః? = అల్లుళ్ళను మమ్మల్ని ఇక్కడ వదిలి మరీ నువ్వు అకస్మాత్తుగా స్వర్గానికి ఎందుకు వెళ్ళావు?

కిరీటీ. జానన్, ఏవ, భవంతమ్, గురోః, లక్ష్యమ్, అకరోత్. బత! = అర్జునుడు తెలిసి తెలిసి నిన్ను ద్రోణుడికి గురి చేసాడే! అయ్యో!

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

*(ఈ శ్లోకానికి అర్థం చెప్పేటప్పుడు కొన్ని బంధుత్వాలు గుర్తు పెట్టుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ ధర్మరాజు బాధ పడుతున్నది, విరాటద్రుపదుల వధనుగురించి. విరాటుడు, అభిమన్యుడికి పిల్ల నిచ్చిన మామ. ద్రుపదుడు పాండవులకు పిల్లనిచ్చిన మామ.*

*ఇద్దరూ తమ అల్లుళ్ళ కోసమే యుద్ధానికి దిగారు. అభిమన్యుడు ఆ ముందునాడే మరణించాడు గాబట్టి అతన్ని చూడడానికి అతని మామ ఐన విరాటుడు స్వర్గానికి పోయినా, తన అల్లుళ్ళు పాండవులు ఇక్కడే ఉన్నందువల్ల ద్రుపదుడు స్వర్గానికి వెళ్ళకుండా ఉండ్వలసింది అనీ, ద్రోణుడికి ద్రుపదుడి మీద ఉన్న పాత పగ సంగతి తెలిసికూడ అర్జునుడు మామ విషయంలో ఏమారాడే అనీ ధర్మరాజు భావం. )*

ధిక్! దుర్దినమిదం! ప్రాతరేవ దుర్వార్తేయంశ్రుతా. కింను భవిష్యత్యతః పరమ్! **(సక్రోధం)** కుత్సితస్య దుర్యోధనహతకస్య ముహుర్ముహుః ప్రేరణయా వినా ఽయం మహానుభావో ఽస్మా స్వేవం నిర్దయః కథం భవతి!**(ఇతి చింతయన్ స్థితః )**

**(తతః కశ్చిత్ సైనికః ప్రవిశతి)**

**ధిక్! ఇదమ్, దుః-దినమ్. ప్రాతః, ఏవ, ఇయమ్, దుః-వార్తా, శ్రుతా. అతః, పరమ్, కిమ్, భవిష్యతి, ను! = ఛీ! ఇది చాల పాడు దినం! పొద్దున్నే ఈ చెడు వార్త వినబడ్డది! ఇక ముందేం జరుగుతుందో కదా!**

**(స-క్రోధమ్ = కోపంతో )**

**కుత్సితస్య, దుర్యోధన-హతకస్య, ముహుః-ముహుః-ప్రేరణయా, వినా, అయమ్, మహా-అనుభావః, అస్మాసు, ఏవమ్, నిః-దయః, కథమ్, భవతి ?= ఆ కుళ్ళు దుర్యోధనుడు గాడు అడుగడుగునా పురికొలపకపోతే, ఈ మహానుభావుడు మా మీద ఇంత నిర్దయగా ఎట్లా ఉంటాడు?**

**(ఇతి, చింతయన్, స్థితః = అని ఆలోచించుకొంటూ ఉంటాడు.)**

**(తతః. కః, చిత్, సైనికః, ప్రవిశతి = ఆ తర్వాత , ఒక సైనికుడు ప్రవేశిస్తాడు.)**

**సైనికః** జయతు దేవః.మహారాజ! కృష్ణభీమార్జునాః 'సాయుధ మేకవారం సత్వరం రణభువ మాగచ్ఛతే' తి **భవతే** విజ్ఞాపయంతి.

దేవః, జయతు. మహా-రాజ! = మహారాజులకు జయం. మహారాజా!

'స-ఆయుధమ్, ఏక-వారమ్, స-త్వరమ్, రణ-భువమ్, ఆగచ్ఛత.'ఇతి = 'ఒకసారి ఆయుధాలతో త్వరగా యుద్ధభూమికి దయచేయండి.' **అని**

**కృష్ణ-భీమ-అర్జునాః, భవతే, విజ్ఞాపయంతి =** కృష్ణుడూ, భీముడూ, అర్జునుడూ, మిమ్మల్ని **మీకు విన్నవిస్తున్నారు.**

**ధర్మరాజః** **(ఆత్మగతమ్)** కిమిదం! న కచ్చిద్గురుణా యోద్ధుమ్! భవతు, యథాశక్తి యోత్స్యే! **(ప్రకాశమ్)** ఏష ఆగచ్ఛామి. ధను ర్మమానయ.

**(ఆత్మగతమ్ =తనలో)**

**కిమ్, ఇదమ్! గురుణా, యోద్ధుమ్, న, కచ్చిత్! = ఏమిటబ్బా ఇది! ద్రోణుడితో పోరటానికి కాదు గదా!**

**భవతు, యథా-శక్తి, యోత్స్యే = కానీ, చేతనైనంత పోరతాను.**

**(ప్రకాశమ్ = పైకి )**

**ఏషః, ఆగచ్ఛామి.మమ, ధనుః, ఆనయ= ఇదుగో వస్తున్నా!నా వింటిని తీసికొని రా.**

**సైనికః** **(ఆనీయ, దత్వా )** ఇత ఆగచ్ఛతు దేవః. **(పరిక్రామతః )**

**(ఆనీయ, దత్వా = తెచ్చి ఇచ్చి )**

**దేవః, ఇతః, ఆగచ్ఛతు = మహారాజులు ఇటు రావాలి.**

**(పరిక్రామతః = ఇద్దరూ ముందుకు నడుస్తారు.)**

**సైనికః** కస్మాన్ను వా దేవ! తే త్రయో రణరంగం త్యక్త్వా అత్ర న్యగ్రోధ-చ్ఛాయాయామ్ కిమప్యాలోచయంత స్తిష్ఠంతి.

**దేవ! కస్మాత్, ను, వా! తే, త్రయః, రణ-రంగమ్, త్యక్త్వా = మహారాజా! ఎందుకో గాని, వాళ్ళు ముగ్గురూ యుద్ధభూమిని విడచిపెట్టి,**

**అత్ర, న్యగ్రోధ-ఛాయాయామ్,కిమ్,అపి,ఆలోచయంతః,తిష్ఠంతి = ఇక్కడ మర్రిచెట్టు**

నీడన ఏదో ఆలోచించుకొంటూ ఉన్నారు.

**(తతో యథోక్తం కృష్ణభీమార్జునాః ప్రవిశంతి.)**

(తతః, యథా-ఉక్తమ్, కృష్ణ-భీమ-అర్జునాః, ప్రవిశంతి = ఆ తర్వాత, పైన చెప్పిన ప్రకారంగా,కృష్ణుడు, భీముడు, అర్జునుడు ప్రవేశిస్తారు.)

కృష్ణః **(అభ్యాగమ్య)**మహారాజ! నోపగచ్ఛతో భవంతమేవాత్రానీతవతో ఽస్మాన్ క్షమస్వ. అద్యపర్యంతం వయం యావచ్ఛక్తి రణ భారం వహామః. అధునా తవ పర్యాయ ఉపస్థితః.**(ఆకాశే నిర్దిశన్)** ఏతన్మధ్యాహ్నచణ్డాంశూనాం శతాద ప్యధికతర స్సన్ ధనురాచార్యో ఽస్మాభి రనివార్య శ్చానభివీక్షణీయ శ్చ వర్తతే. తస్మాత్ తస్యోపశమనా యోపాయం యోజయ.

(అభ్యాగమ్య = ఎదురు వచ్చి)

మహారాజ! = మహారాజా!

న, ఉపగచ్ఛతః, భవంతమ్, ఏవ, అత్ర, ఆనీతవతః, అస్మాన్, క్షమస్వ = నీ దగ్గరకు రాకుండ. నిన్నే ఇక్కడికి రప్పించిన మమ్ము క్షమించు.

అద్య, పర్యంతమ్, యావత్-శక్తి, రణ-భారమ్, వహామః = ఇప్పటిదాక చేతైనంతమేరకు యుద్ధభారాన్ని మేము మోస్తూ వచ్చాము .

అధునా, తవ, పర్యాయః, ఉపస్థితః = ఇప్పుడు నీ వంతు వచ్చింది.

(ఆకాశే, నిర్దిశన్ = ఆకాశంలోకి చూపిస్తూ)

ఏతత్-మధ్య-అహ్న-చణ్డ-అంశూనామ్, శతాత్, అపి, అధికతరః, సన్ = ఈ మధ్యాహ్న సూర్యులు నూరు మంది కంటే ఎక్కువగా మండుతూ,

ధనుః-ఆచార్యః,అస్మాభిః, అ-నివార్యః, చ, న-అభివీక్షణీయః,చ, వర్తతే= ద్రోణుడు,మాకు ఆపను, తేరి చూడను, శక్యం కాక ఉన్నాడు.

తస్మాత్, తస్య, ఉపశమనాయ, ఉపాయమ్, యోజయ = కాబట్టి ఆయన

చల్లబడటానికి ఉపాయం ఆలోచించు.

**ధర్మరాజః** కృష్ణ!కిం తవ పరీహాసానా మద్యాస్మి పాత్రమ్! ద్రోణాద్భీత ఇతి కిం మాం పరిహససి! అస్తు, సర్వేషాం పర్యాయాన్ వోఢుం మహానుభావ స్త్వమేవా సి ఖలు!

కృష్ణ! తవ, పరీహాసానామ్, అద్య, పాత్రమ్, అస్మి, కిమ్ ? = కృష్ణా!నీ ఎగతాళికి ఈ నాటికి పాత్రమైనానా ఏమి?

ద్రోణాత్, భీతః,ఇతి, కిమ్, మామ్, పరిహససి ? = ద్రోణుడికి జడుసుకొన్నందుకా ఏమి, నన్ను ఎగతాళి చేస్తున్నావు ?

అస్తు,సర్వేషామ్,పర్యాయాన్,వోఢుమ్,మహా-అనుభావః, త్వమ్,ఏవ,అసి,ఖలు!=కానీ, అందరి వంతులూ భరించటానికి మహానుభావుడవు నీవే ఉన్నావు గదా!

**భీమః** అగ్రజ! కిం శౌరి ర్భవతా కదాపి పరీహాసానకరోత్!

**సర్వం పాంచాలసైన్యం విలయయమసమద్రోణబాణాగ్నిదగ్ధం**
**నైకోఽ ప్యస్మాకమీశో భవతి తదనిదంపూర్వరౌద్రం తు నోఢుమ్,**
**కంపంతే బాహవో నో, భయవివశధియాం జాయతే నో యుయుత్సా,**
**తస్మా త్త్వాం కార్యమూఢా ఇహ సమరధురం భర్తు మాహూతవంతః** 180

తతః ఆలోచ్యతాం కో ఽ పి తరణోపాయః.

అగ్రజ! శౌరిః, భవతా, కదా, అపి, పరీహాసాన్, అకరోత్, కిమ్ ? = అన్నా! కృష్ణుడు ఎప్పుడైనా నీతో పరిహాసాలాడాడా?

పాంచాల-సైన్యమ్, సర్వమ్, విలయ-యమ-నిభ-ద్రోణ-బాణ-అగ్ని-దగ్ధమ్= పాంచాలుర సైన్యం అంతా, ప్రళయకాల యముడి లాంటి ద్రోణుడి బాణాగ్నికి మాడిపోయింది.

తత్-న-ఇదమ్-పూర్వ-రౌద్రమ్,తు,నోఢుమ్ = ఇంతకు పూర్వం చూడని ఆయన రౌద్రాన్ని తట్టుకోవటానికి

అస్మాకమ్, ఏకః,అపి,న, ఈశః, భవతి = మాలో ఏ ఒక్కడూ శక్తుడు కావటం లేదు.

నః,బాహవః, కంపంతే = మా చేతులు వణకుతున్నాయి.

భయ-వివశ-ధియామ్, నః,యుయుత్సా, నో, జాయతే = భయంతో మనసులు వశం తప్పిన మాకు పోరాడాలని అనిపించటం లేదు.

తస్మాత్, కార్య-మూఢాః = దానితో, ఏమి చేయాలో తోచని మేము,

సమర-ధురమ్, భర్తుమ్, త్వామ్, ఇహ, ఆహూతవంతః = యుద్ధభారాన్ని భరించటానికి నిన్ను ఇక్కడికి పిలిపించుకొన్నాం.

*ఛందస్సు : స్రగ్ధర . లక్షణం : మ ర భ న య య య . 7, 7, 7 ల పైన యతులు.*

తతః, కః, అపి, తరణ-ఉపాయః, ఆలోచ్యతామ్ = కాబట్టి, ఏదన్నా, దాటించే ఉపాయం ఆలోచించు.

**ధర్మరాజః** అనుజౌ! వాసుదేవ! ఏవం నిర్దయే గురౌ చ, యుష్మాసు సమరనిరుత్సాహేషు చ, అహం నామ కిం కుర్యాం? తథాపి-

అనుజౌ! వాసుదేవ! = తమ్ముళ్ళూ! కృష్ణా!

గురౌ, ఏవమ్, నిః-దయే, చ = ఆచార్యుడు ఇలా నిర్దయుడైతేనూ,

యుష్మాసు, సమర-నిః-ఉత్సాహేషు, చ = మీరు ఇలా యుద్ధానికి నిరుత్సాహంగా ఉంటేనూ,

అహమ్, నామ, కిమ్, కుర్యామ్ = నేను మాత్రం ఏం చేస్తాను?

తథా, అపి = ఐనా గానీ -

**అహం యోద్ధాస్మ్యేకో భవదనుమత శ్చాపగురుణా**
**యథాభాగ్యం భూయాత్, యది న భవతాం రోచత ఇదం,**
**జితాంతశ్శత్రూణాం శమితమనసాం సంతి నిలయాః**
**మహాటవ్య స్తాసాం రిపుభిరనిరుద్ధా చ పదవీ.** 181

భవత్-అనుమతః, అహం, ఏకః, చాపగురుణా, యోద్ధాస్మి = మీరు ఒప్పుకొంటే,

నేనొక్కణ్ణే ద్రోణుడితో యుద్ధం చేస్తా.

యథా-భాగ్యమ్, భూయాత్ = అదృష్టం ఎట్లా ఉంటే అట్లా ఔతుంది.

యది, ఇదమ్, భవతామ్, న, రోచతే = ఒకవేళ మీకు ఇది నచ్చలేదా-

జిత-అంతః-శత్రూణామ్, శమిత-మనసామ్, నిలయాః = అరిషడ్వర్గాన్ని జయించి,

మనస్సును అదుపులో పెట్టుకొన్న వాళ్ళకు నివాసాలైన,

మహా-అటవ్యః, సంతి. = మహారణ్యాలు ఉన్నాయి .

తాసామ్,పదవీ, రిపుభిః,న-నిరుద్ధా,చ= వాటి దారిని శత్రువులు అడ్డగించి లేరు కూడ.

*(అడవులకుపోయి మునులలాగా బతుకుదాం, అని అర్థం. ఆ ముక్క కూడ ముందు అనబోతున్నాడు. )*

*ఛందస్సు : శిఖరిణీ . లక్షణం : య మ న స భ ల గ . 6 వ అక్షరంపైన యతి .)*

ఛిత్వా దురాశానిగళం విరక్తా-,
స్త్యక్త్వా సమస్తం హతకామమూలమ్,
ధర్మప్రసంగప్రవణై ర్మునీంద్రైః
స్సాకం వసామః సుఖినో వనేషు. 182

దురాశా-నిగళమ్, ఛిత్వా, విరక్తాః = దురాశ అనే గొలుసును తెంచుకొని, విరక్తులమై,

హత-కామ-మూలమ్, సమస్తమ్, త్యక్త్వా = ఈ పాడైన కామం మూలంగా ఉన్న దానిని మొత్తం వదలి,

ధర్మ-ప్రసంగ-ప్రవణైః,మునీంద్రైః,సాకమ్ = ధర్మప్రసంగాలలో మునిగి ఉండే మునులతోపాటు,

వనేషు, సుఖినః, వసామః = అడవులలో సుఖంగా ఉందాము.

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 4 పాదాలు ఇంద్ర వజ్ర – త త జ గ గ , 3 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

**కృష్ణః** **(సస్మితం)** మహారాజ!

రాజ్ఞైవ రాజార్హతి యోద్ధు, మన్యై-
ర్న హీ త్వహం హ్యో గురుణా రణాత్వాం,
స్వయం నివార్యాపిచ, తేన యోద్ధుమ్,
ప్రోత్సాహయామ్యద్య కథం పునస్త్వాం! 183

న యోద్ధవ్యం త్వయా. కించి ద్వాక్సాహాయ్య మనుగృహాణ.

(స-స్మితమ్ = చిరునవ్వుతో)

మహా-రాజ! = మహారాజా!

రాజా, రాజ్ఞా , ఏవ, యోద్ధుమ్, అర్హతి. అన్యైః,న ,హి, ఇతి = 'రాజు రాజుతో మాత్రమే పోరాలి, ఇతరులతో కాదు సుమా!' అని

అహమ్, హ్యః, త్వామ్, గురుణా, రణాత్, స్వయమ్, నివార్య, అపి చ = నేను నిన్న నిన్ను ద్రోణుడితో యుద్ధం నుండి స్వయంగా నివారించి కూడా,

అద్య, తేన, యోద్ధుమ్, పునః, త్వామ్, కథమ్, ప్రోత్సాహయామి ? = ఈ వేళ ఆయనతో యుద్ధం చేయుయటానికి మళ్ళీ నిన్ను ఎలా ప్రోత్సహిస్తాను ?

*ఛందస్సు : ఉపజాతి . 1, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 2, 3 పాదాలు ఉపేంద్రబజ్ర – జ త జ గ గ .*

త్వయా, న, యోద్ధవ్యమ్. కిం, చిత్, వాక్-సాహాయ్యమ్, అనుగృహాణ. అలమ్. = నీవు పోరాడవలసిన పని లేదు. కొద్దిగా మాటసాయం దయచేయి, చాలు.

**ధర్మరాజః** అనృతా దృతే కిమపి కరిష్యామి.

న-ఋతాత్, ఋతే, కిమ్, అపి, కరిష్యామి = అసత్యం తప్ప ఏదైనా చేస్తా.

**కృష్ణః** తదేవ మే వాంఛితమధునా. దుశ్శ్రవాం వార్తాం విశ్వసనీయేన సత్యవ్రతినా భాషితాం శృణోతి చే ద్గురు రస్త్రం సంన్యస్యతి. తస్మాత్ త్వం తస్య సమీపం గత్వా, 'అశ్వత్థామా హత ' ఇతి వద.

నో ఽ ప్యధునా పితుః పరోక్షం యుధ్యతే, తతోఽసౌ విశ్వసితి,
శస్త్రత్యాగం కరిష్యతి చ.

తత్, ఏవ, మే, వాంఛితమ్, అధునా. = అదే నాకు కావలసింది ఇప్పుడు.
విశ్వసనీయేన, సత్య-వ్రతినా, భాషితామ్, దుః-శ్రవామ్, వార్తామ్, శృణోతి, చేత్= నమ్మ దగిన సత్యభాషి ద్వారా, వినగూడని వార్తను వింటే గనక,
గురుః, అస్త్రమ్, సంన్యస్యతి = ద్రోణుడు ఆయుధానిని వదలివేస్తాడు.
తస్మాత్, త్వమ్, తస్య, సమీపమ్, గత్వా, "అశ్వత్థామా, హతః," ఇతి, వద = కాబట్టి, నువ్వు ఆయన దగ్గరకు పోయి, "అశ్వత్థామ చచ్చాడు(=చంపబడ్డాడు)" అని చెప్పు.
సః, అపి, అధునా, పితుః, పరోక్షమ్, యుధ్యతే. = ఆ అశ్వత్థామేమో ఇప్పుడు తన తండ్రికి కనబడనిచోట యుద్ధం చేస్తున్నాడు.
తతః, అసౌ, విశ్వసితి, శస్త్ర-త్యాగమ్, కరిష్యతి, చ = దానితో, ఈయన నమ్మనూ నమ్ముతాడు, ఆయుధానిని వదలనూ వదలుతాడు.

న చ వనగతాన్ యుష్మాన్ ద్రోణ స్త్యజ త్యతికోపితః,
శిరసి పతితా దస్మాత్ క్లేశా దవాద్య తవానుజాన్,
సకలధరణీం వా ఽరణ్యం వా వ్రజే స్తదనంతరం,
న కురు మమ విజ్ఞప్తిం మోఘాం సుఖం తవ నాశయన్. 184

అతి-కోపితః, ద్రోణః = బాగా కోపంమీద ఉన్న ద్రోణుడు,
వన-గతాన్, చ, యుష్మాన్, న, త్యజతి = అడవులకు పోయినా మిమ్మల్ని వదలడు.
శిరసి, పతితాత్, అస్మాత్, క్లేశాత్, అద్య, తవ, అనుజాన్, అవ = నెత్తి మీదికి వచ్చిపడ్డ ఈ ఆపదనుండి ఇప్పుడు నీ తమ్ముళ్ళను కాపాడుకో.
తత్-న-అనంతరమ్, సకల-ధరణీమ్, వా, అరణ్యమ్, వా, వ్రజేః = ఆ తర్వాత, రాజ్యం అంతా ఐనా పొందుదువుగాని, అడవికైనా పోదువు గాని.
తవ, సుఖమ్, నాశయన్, మమ, విజ్ఞప్తిమ్, మోఘామ్, న, కురు = నీ సుఖాన్ని

నాశనం చేసుకొంటూ, నా వినతిని తోసిపుచ్చకు!

*ఛందస్సు : హరిణి . లక్షణం: న స మ ర స ల గ . 6, 4 ల మీద యతి .*

అసత్యభయేన చాలం. కథమితి చేత్,

**అశ్వత్థామేతి హస్తీ పవనసుతగదాదణ్డఘాతై ర్హత,స్తత్,**

**తస్మిన్ కృత్వా మిషం త్వం వద శరగురుణా శ్రవ్య ముచ్చైః స్వరేణ,**

**'అశ్వత్థామా హతోసా' వితి, వద 'గజ' ఇత్యశ్రుతం తత్పరస్తాత్,**

**నాసత్యాలాపదోష స్తవ భవతి, నవా కార్యహాని స్తవస్యాత్** 185

అ-సత్య-భయేన, చ, అలమ్ . కథమ్, ఇతి, చేత్ = అసత్యం అన్న భయం కూడా వద్దు. ఎలాగంటే -

అశ్వత్థామా, ఇతి, హస్తీ, పవన-సుత-గదా-దణ్డ-ఘాతైః, హతః. = అశ్వత్థామ అనే ఏనుగు, భీముడి గద దెబ్బలకు చచ్చింది.

తత్, తస్మిన్, మిషమ్, కృత్వా, త్వమ్ = కాబట్టి, ఆ ఏనుగు మీద వంకపెట్టి, నీవు,

ఉచ్చైః-స్వరేణ, శర-గురుణా, శ్రవ్యమ్,అసౌ, అశ్వత్థామా, హతః, ఇతి, వద= పెద్ద గొంతుతో ద్రోణుడు వినేటట్లు, "ఇదే అశ్వత్థామ చచ్చె." అని అను.

తత్, పరస్తాత్, అ-శ్రుతమ్, గజః, ఇతి, వద = దాని తర్వాత, వినబడకుండ, "ఏనుగు", అని పలుకు.

తవ,అ-సత్య-ఆలాప-దోషః, న, భవతి, తవ, కార్య-హానిః, వా, న, స్యాత్ = నీకు అసత్యం ఆడిన పాపమూ రాదు, నీ పనీ చెడిపోదు.

*ఛందస్సు : స్రగ్ధర . లక్షణం : మ ర భ న య య య . 7, 7, 7 ల పైన యతులు.*

*(అంతకు కొద్దిసేపటికి ముందే మాళవరాజు ఇంద్రవర్మ యొక్క ఏనుగును భీముడు చంపాడు. చిత్రంగా, దాని పేరు అశ్వత్థామ ! ద్రోణుడి కొడుకు అశ్వత్థామ పుట్టిన వెంటనే లోకమంతా బెదిరేటట్లు గుర్రం సకిలింతలాగా అరిచాడట. అందుకని*

*అశరీరవాణి అతనికి అశ్వత్థామ అని పేరు పెట్టిందట. ఎంతో అరుదుగా ఉండే ఈ పేరు ఒక ఏనుగుకు కూడా ఉండటం చిత్రం కాదా!*

*ఐతే, ఇక్కడ ఒక చిన్న విషయం. ఏనుగు అనే అర్థం ఇచ్చే గజః, కుంజరః లాంటి సంస్కృత శబ్దాలు పుంలింగాలు గాబట్టి సంస్కృతంలో "అశ్వత్థామా హతః" అంటే అశ్వత్థామ చంపబడ్డాడు/చంపబడింది అని అర్థం వస్తుంది. కాని తెలుగులో, ఏనుగుకు వర్తించే అర్థంతో అశ్వత్థామ చచ్చింది అనాలి. అది మనిషి ఐన అశ్వత్థామకు వర్తించదు, చచ్చాడు అనాలి గాబట్టి. అందుకని, మన తెలుగు కావ్యాలలో ఈ సందర్భంలో 'అశ్వత్థామ చచ్చెను.' అని వ్రాసి నెగ్గుకొస్తుంటారు. తెలుగు భారతంలో తిక్కన తొక్కిన దారి ఇదే. )*

**అర్జునః** **(సవైమనస్య మాత్మగతం)** ధిగస్మాన్! కింకర్తు ముద్యుక్తా వయం!

**కి మేతత్తుచ్ఛరాజ్యేన?**
**నిర్యశస్కసుఖేన కిం?**
**జయతాం త్యక్తధర్మాణాం**
**భద్రం నాత్ర పరత్ర వా!** 186

(స-వైమనస్యమ్, ఆత్మగతమ్ = మనసులోబాధతో, తనలో తాను )

ధిక్! అస్మాన్! కిమ్, కర్తుమ్, ఉద్యుక్తాః, వయమ్ ? = ఛీ! మాకు సిగ్గు! సిగ్గు! ఏం చేయబూనుకొన్నాం , మేము?

ఏతత్-తుచ్ఛ-రాజ్యేన, కిమ్? = ఈ తుచ్ఛ రాజ్యంతో ఏం పని ?

నిః-యశస్క-సుఖేన, కిమ్ ? = కీర్తి లేని సుఖంతో ఏం లాభం?

త్యక్త-ధర్మాణామ్, జయతామ్ = ధర్మాన్ని వదలిపే గెలుపు సాధించే వాళ్ళకు,

అత్ర, భద్రమ్, న, పరత్ర, వా, న, భద్రమ్ = ఈ లోకంలోనూ మేలు కాదు, పరలోకం

లోనూ మేలు కాదు.

ఛందస్సు: అనుష్టుప్పు .

**భీమః** ఇతః పూర్వ మేకదా మయోక్తమపి న కార్యకార్యభవత్.అస్య శౌరే

ర్వాక్య మస్మాకం వేదశాసనాద ప్యధికతరం. తస్మాత్, పాలయ.

**త్వత్త శ్ర్శోష్యతి చే త్స విశ్వసితి త త్సత్యవ్రతే తే ప్రత్యయాత్,**

**యుద్ధం త్యక్ష్యతి చ ప్రియాత్మజమృతిం నిర్ణీయ ఖిన్న స్తతః.**

**స్వల్పాసత్య మహానికారణ మిదం కార్యార్థినోక్తం త్వయా**

**జ్ఞాత్వా ,౨ స్మాసు నిసర్గవత్సలమతి ర్విప్రో న తే కుప్యతి.** 187

ఇతః, పూర్వమ్, ఏకదా, మయా, ఉక్తమ్, అపి, కార్య-కారి, న, అభవత్ = ఇంతకు ముందు, ఒకసారి నేను చెప్పినాగాని, మనపని జరగలేదు.

అస్య, శౌరేః,వాక్యమ్, అస్మాకమ్, వేద-వాక్యాత్,అపి,అధికతరమ్. తస్మాత్, పాలయ = ఈ కృష్ణుడి మాట మనకు వేదశాసనం కంటె ఎక్కువ. కాబట్టి, పాటించు .

త్వత్తః, శ్రోష్యతి, చేత్, తే, సత్యవ్రతే, ప్రత్యయాత్, సః, తత్, విశ్వసితి = నీ ద్వారా వింటే కనక, నీ సత్యవ్రతంమీద ఉన్న నమ్మకంతో, ఆయన దాన్ని నమ్ముతాడు.

ప్రియ-ఆత్మజ-మృతిమ్, నిర్ణీయ, ఖిన్నః, యుద్ధమ్, త్యక్ష్యతి, చ.= ఇష్టుడైన కొడుకు చావును నిశ్చయించుకొని, బాధపడి, యుద్ధాన్ని వదిలేస్తాడు కూడ.

తతః = ఆ తర్వాత,

త్వయా,కార్య-అర్థినా,ఉక్తమ్,అ-హాని-కారణమ్,ఇదమ్,స్వల్ప-అసత్యమ్,జ్ఞాత్వా=నీవు కార్యార్థివై చెప్పినదీ, హానిచేయనిదీ, ఐన ఈ చిన్న అసత్యాన్నిగురించి తెలుసుకొని, అస్మాసు, నిసర్గ-వత్సల-మతిః, విప్రః, తే, న, కుప్యతి = మనమీద సహజంగానే ప్రేమగా ఉండే వాడూ, బ్రాహ్మణుడూ ఐన ఆయన, నీ మీద కోపపడడు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**ధర్మరాజః** **(కర్ణౌ పిధాయ)** శాంతం పాపమ్. కిం భాషధ్వే! దుస్సాహస
మిదం. సుతమృత్యువార్తాం శ్రుత్వాపి గురు ర్ధారయిష్యత
ఇత్యేవ మన్యధ్వే కిం? సోపి తత్క్షణ ఏవ విపద్యతే.
**దేశానంతరే వసతు నామ దరిద్రతాయాః,**
**వృద్ధో ద్విజో మమ గురు ర్గురురేవ పూజ్యః.**
**నశ్యే న్న కిం జగ దముం యది హన్మ్యసత్యై-?**
**స్తుచ్ఛో భవే న్నకి మత శ్శమనాత్మజోపి?** 188

**(కర్ణౌ, పిధాయ = చెవులు మూసుకొని)**

**శాంతమ్, పాపమ్. కిమ్, భాషధ్వే ? ఇదమ్, దుః-సాహసమ్. = పాపం శమించాలి. ఏం మాట్లాడుతున్నారు మీరు ? ఇది చాలా దుండగం.**

**సుత-మృత్యు-వార్తామ్,శ్రుత్వా,అపి,గురుః,ధారయిష్యతే,ఇతి,ఏవ,మన్యధ్వే,కిమ్?= కొడుకు చావు మాట విని కూడ ద్రోణుడు బతికిఉంటాడనే అనుకొంటున్నారా మీరు?**

**సః, అపి, తత్-క్షణే, ఏవ, విపద్యతే = ఆయనకూడ తత్క్షణమే ప్రాణాలు విడుస్తాడు .**

**దరిద్రతాయాః, దేశ-అనంతరే, వసతు, నామ = బీదరికంవల్ల పొరుగు దేశంలో నివసిస్తే నివసిస్తాడు గాక!**

**వృద్ధః, ద్విజః, మమ, గురుః, గురుః, ఏవ. పూజ్యః = పెద్దవాడూ, బ్రాహ్మణుడూ ఐన నా గురువు గురువే, పూజ్యుడే .**

**యది, అముమ్, అ-సత్యైః, హన్మి, జగత్, నశ్యేత్, న, కిమ్ ? = నేను ఈయనను అబద్ధాలాడి చంపుకొంటే గనుక , లోకం నశించి పోదూ?**

**అతః, శమన-ఆత్మజః, అపి, తుచ్ఛః, భవేత్, న, కిమ్ ? = దీనితో, ధర్మరాజు కూడ, తుచ్ఛుడిగానే లెక్క బడడూ ?**

***ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .***

అన్యచ్చ,

సత్యం నిత్యం శ్రియో మూలమ్
సత్యేన ధ్రియతే జగత్,
సత్య బద్ధా గ్రహా స్సర్వే
రాజా జయతి నానృతీ. 189

అన్యత్, చ = ఇంకొకటి కూడ.

సత్యమ్, నిత్యమ్, శ్రియః, మూలమ్. = సత్యం, నాశనం లేనిది. సిరులకు మూలం.
జగత్, సత్యేన, ధ్రియతే .= లోకం సత్యం ఆధారంగా నిలుస్తుంది.
గ్రహాః, సర్వే, సత్య-బద్ధాః = గ్రహాలన్ని సత్యానికి కట్టుబడి ఉన్నాయి.
అనృతీ, రాజా, న, జయతి = అసత్యాలాడే రాజు గెలవడు.
*ఛందస్సు : అనుష్టుప్పు.*

మయోక్తం చే ద్గురు ర్విశ్వసితీతి నను యుష్మాక మభిప్రాయః!
యద్యహ మసత్యాలాపీ చేత్కథ మయం ప్రత్యయో మయి
భవతి? వాసుదేవ! కిం న జానాసి!

మయా, ఉక్తమ్, చేత్, గురుః, విస్వసితి, ఇతి, నను, యుష్మాకమ్,అభిప్రాయః?= నేను చెప్పితే గురువు నమ్ముతాడు, అని గదా మీ అభిప్రాయం?
యది, అహమ్, అ-సత్య-ఆలాపీ, చేత్, మయి, అయమ్, ప్రత్యయః, కథమ్, భవతి ? = ఒకవేళ నేను అబద్ధాలాడేవాడినైతే, నా మీద ఆ నమ్మకం ఎట్లా ఉంటుంది ?
వాసుదేవ! జానాసి, కిమ్, న? = కృష్ణా! నీకు తెలియదా!

సత్యం య ద్యహ మత్యజం, మమ కథం రాజ్యప్రణాశః పురా?
కాంతారే వసతిశ్చ తత్ర బహవః క్లేశాశ్చ పత్న్యాః కథం?
ఛన్నం చాన్యనిషేవణం మమ కథం సర్వై స్సహ భ్రాతృభి-?

ర్జానంతోపి, న మాం ప్రచోదయత దుష్కార్యే బలా న్నిర్దయాః 190

యది, అహమ్, సత్యమ్, అత్యజమ్ మమ, పురా, రాజ్య-ప్రణాశః, కథమ్? = నేను సత్యాన్నే వదిలిఉంటే గనుక, పూర్వం నాకు రాజ్యం పోవటం ఎలా జరిగేది?

కాంతారే, వసతిః, చ, తత్ర, పత్న్యాః, బహవః, క్లేశాః, చ, కథమ్? = అడవిలో ఉండడమూ, అక్కడ భార్యకు ఎన్నో కష్టాలూ, ఎలా వస్తయి?

సర్వైః, భ్రాతృభిః, సహ, మమ, ఛన్నమ్, అన్య-నిషేవణమ్, చ, కథమ్ ? = అందరు తమ్ముళ్ళతో కలిసి ఒక్కణ్ణి రహస్యం గా సేవించటం ఎలా వస్తుంది ?

జానంతః, అపి, నిః-దయాః, దుః-కార్యే, బలాత్, మామ్, న, ప్రచోదయత = తెలిసి ఉండీ, నిర్దయులై, బలవతంగా నన్ను చెడుపనికి ప్రేరేపించకండి.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 పైన యతి.*

త్యజత గురో శ్శంకామ్. అహమేవ తం ప్రాప్య –
ఈదృక్శౌర్యం తవ నతు సహే,శామ్య, రక్షేతి వాక్యైః
శాంతం కుర్యాం కథమపి గురుమ్, ప్రార్థనైః పూజయిత్వా
భీష్మో ఽ ప్యేవం ఖలు యుధి జితో, బాహుశౌర్యేణ కిం ను?
ప్రాణాపాయే ఽ ప్యనృతవచనం నైవ శక్తోస్మి వక్తుమ్. 191

గురోః, శంకామ్, త్యజత. అహమ్, ఏవ, తమ్, ప్రాప్య = ద్రోణుడి వల్ల భయాన్ని విడిచిపెట్టండి. నేనే ఆయన దగ్గరకుపోయి,

“తవ, ఈదృక్-శౌర్యమ్, న తు , సహే = “నీ ఇంతటి శౌర్యాన్ని నేను సహింపనే లేను. శామ్య. రక్ష.” ఇతి వాక్యైః. ప్రార్థనైః, పూజయిత్వా = శాంతించు, కాపాడు.” అనే మాటలతో, ప్రార్థనలతో పూజించి,

గురుమ్. కథమపి, శాంతం, కుర్యాం = ద్రోణుడిని ఎలాగైనా శాంతుడిని చేస్తా.

భీష్మః, అపి, ఏవమ్, ఖలు, యుధి, జితః.బాహు-శౌర్యేణ, కింను! = భీష్ముడిని కూడ, ఇలాగేకదా యుద్ధంలో గెలిచాము! బాహుపరాక్రమంతో గెలిచామా ఏమి?

ప్రాణ-అపాయే,అపి, న-ఋత-వచనమ్,వక్తుమ్, శక్తః, న, ఏవ, అస్మి= ప్రాణం పోయేటప్పుడైనా సరే, నేను కల్ల  మాట పలకనే లేను.

*ఛందస్సు : మందాక్రాంత.  లక్షణం : మ భ న త త గ గ .  4, 6 ల పైన యతులు.*

పునర్యదా స్మాభి శ్శాంతనవవధోపాయార్థిభి స్స ఏవ ప్రార్థిత స్తదై వాస్మాకం వీరపురుషగమ్యా పదవీ దుర్గమా, తదన్యా సుగమా చాభవత్.

పునః, యదా, అస్మాభిః, శాంతనవ-వధ-ఉపాయ-అర్థిభిః, సః, ఏవ, ప్రార్థితః = పైగా, ఎప్పుడైతే మనం భీష్ముణ్ణి చంపే మార్గం కావాలని ఆయననే అడిగామో,

తదా,ఏవ,అస్మాకమ్,వీర-పురుష-పదవీ,దుః-గమా,తత్-అన్యా,సుగమా,చ,అభవత్ = అప్పుడే మనకు వీరపురుషుల దారి అందకుండా పోయింది, అదికాని మరొక  దారి సులభంగా పొందేది ఐంది.

కృష్ణః ధర్మజ! త్వ మజాతశత్రు రిత్యనేన స్పష్టమభవత్. కిం ద్రోణమపి భీష్మ మివ మన్యసే? దశమదినాపరాహ్ణే సంగర మిషేణ త్వామాసాద్య భీష్మః  కి ముపాదిశత్? స్మర.

**యది మమ హిత మిష్టం తే, ప్రియ శ్చే దహం తే,**
**మయి సమరవిరక్తే దేహసంగం ముముక్షౌ**
**తవ చ తవ జనానాం  చాయుద్ధై స్స్వైరముక్తైః**
**కురు దివ మధిగంతుం మే ఉ_ర్ధ్వ సోపానపంక్తిమ్ .** 192

ధర్మజ! త్వమ్, అజాతశత్రుః, ఇతి, అనేన, స్పష్టమ్, అభవత్ = ధర్మరాజా! నీవు అజాతశత్రువవు అని దీంతో తేలిపోయింది.

ద్రోణమ్, అపి, భీష్మమ్, ఇవ, మన్యసే, కిమ్ ? = ద్రోణుణ్ణి కూడ భీష్ముడిలాగే అనుకొంటున్నావా ఏం?

దశమ-దిన-అపరాహ్ణే,సంగర-మిషేణ. త్వామ్,ఆసాద్య = పదవ నాటి యుద్ధం లో,

మధ్యాహ్నం తర్వాత, యుద్ధం వంకతో నీ దగ్గరకు వచ్చి
భీష్మః,కిమ్,ఉపాదిశత్? స్మర = భీష్ముడు నీకు ఏం చెప్పాడు? గుర్తు తెచ్చుకో!

యది, మమ, హితమ్, తే, ఇష్టమ్, అహమ్, తే, ప్రియః, చేత్ = నా మేలు గనక నీకు ఇష్టమైతే, నేను గనక నీకు ఇష్టమైనవాణ్ణైతే,
సమర-విరక్తే, దేహ-సంగమ్, ముముక్షౌ, మయి = యుద్ధం మీద విరక్తి కలిగి, శరీరం వదలాలని అనుకొంటూ ఉన్న నా మీద ,
తవ, తవ, జనానామ్, చ, ఆయుధైః, స్వైర-ముక్తైః = నువ్వు, నీ వాళ్ళు, మీ ఇష్టం వచ్చినట్లు ప్రయోగించి, వాటితో
మే, దివమ్, అధిగంతుమ్, అర్ఘ-సోపాన-పంక్తిమ్, కురు = నాకు స్వర్గాన్ని చేరటానికి తగిన మెట్లదారిని ఏర్పాటు చెయ్యి .
*ఛందస్సు : మాలిని . లక్షణం: న న మ య య . 8 తర్వాత యతి.*

> ఇతి నను! కో భావో ఽస్య? భీష్మస్తు స్వయంతవ పితామహః.
> సదా తవ శ్రేయఃకాంక్షీ. కిం స ద్రోణాదశక్తతరః? యది స ఏవ
> కృతనిశ్చయ శ్చే త్కథం వయ మధునా సప్రాణా భవామః?
> సుయోధనాయ దత్తం వరం నిర్వర్తయితు మేవ స తావన్మాత్రం
> వీరవిహార మప్యకరోత్. కానపి వీరరథికా నయుతం ప్రతి దినం
> హంతు మేవ తస్య ప్రతిజ్ఞా. పునరయం బ్రాహ్మణ స్తు ,
> సైనాపత్యప్రదాన హర్షవివశ స్సాక్షాత్ త్వామేవ బంధుం ప్రతిజ్ఞా
> మకరోత్.అనేన ప్రతిజ్ఞాభేదేనైవ తయో ర్భేదోపి జ్ఞాయతే.చింతయ.

ఇతి, నను! అస్య, భావః, కః? = అని గదా! దీని అర్థం ఏంటి?
భీష్మః, తు, స్వయమ్, తవ, పితామహః, తవ, శ్రేయః-కాంక్షీ = భీష్ముడంటే నీకు స్వయాన తాత, నీ మేలు కోరే వాడు.

సః, ద్రోణాత్, అ-శక్తతరః ?  = ఆయన ద్రోణుడికంటె శక్తిహీనుడా!

యది,సః,ఏవ,కృత-నిశ్చయః,చేత్,వయమ్,అధునా,కథమ్,స-ప్రాణాః,భవామ?=

ఆయనే గనుక గట్టిగా అనుకొని ఉంటే, ఇప్పటికీ మనం ప్రాణాలతో ఎట్లా ఉంటాం?

సుయోధనాయ, దత్తమ్, వరమ్, నిర్వర్తయితుమ్, ఏవ, సః, తావత్-మాత్రమ్, వీర-విహారమ్, అపి, అకరోత్ = దుర్యోధనుడికి ఇచ్చిన మాట నెరవేర్చటానికే, ఆయన ఆ మాత్రమైనా పరాక్రమం చూపించాడు.

ప్రతిదినమ్, కాన్, అపి, వీర-రథికాన్, అయుతమ్, హంతుమ్, ఏవ, తస్య, ప్రతిజ్ఞా. = ప్రతిదినం, ఎవరో పదివేల మంది వీరరథికులను చంపటం మాత్రమే ఆయన ప్రతిజ్ఞ.

పునః, అయమ్, బ్రాహ్మణః, తు, సైనాపత్య-ప్రదాన-హర్ష-వివశః = మరి, ఈ బ్రాహ్మణుడో, సేనాపతిత్వం ఇచ్చిన సంతోషంతో ఒడలు మరచి,

సాక్షాత్, త్వామ్, ఏవ, బంధుం, ప్రతిజ్ఞామ్, అకరోత్. = సాక్షాత్తూ నిన్నే బంధించటానికి ప్రతిన చేశాడు.

అనేన, ప్రతిజ్ఞా-భేదేన, ఏవ, తయోః, భేదః, అపి, జ్ఞాయతే. చింతయ.= ఈ ప్రతినల తేడాను బట్టే, వాళ్ళిద్దరి తేడా కూడ తెలుస్తూ ఉంది. ఆలోచించు.

అసత్యం న బ్రూయా జ్జన ఇతి వివేకోస్త్యుత న మే?
తథాపి త్వద్భ్రాతౄ నవితు మయ మేవాస్తి సువిధిః,
భవా నంగీకర్తుం యది న సుముఖో, యా,మ్యథ భవాన్
అసత్యమ్ సత్యం వా వదతు సహజాన్ రక్షితు మమూన్.    193

జనః, అ-సత్యమ్ , న, బ్రూయాత్, ఇతి, వివేకః, మే, న, అస్తి, ఉత, ? = మనుష్యుడు అబద్ధం చెప్పరాదు అనే వివేకం నాకు లేదా ఏం?

తథా, అపి, త్వత్-భ్రాతౄన్, అవితుమ్, అయమ్, ఏవ, అస్తి, సు-విధిః = ఐనాగానీ, నీ తమ్ముళ్ళను కాపాడటానికి, ఇదే చక్కని మార్గం.

భవాన్, అంగీకర్తుమ్, యది, న, సుముఖః, అహమ్, యామి = నీవు ఒప్పుకోవటానికి

సుముఖంగా లేకపోతే, నేను వెళ్ళిపోతా.

అథ, భవాన్, అమూన్, తవ, సహజాన్, రక్షితుమ్ = ఇక నువ్వు, ఈ నీ తమ్ముళ్ళను కాచుకోవటానికి,

అ-సత్యమ్, వా, సత్యమ్, వా, వదతు = అసత్యమైనా చెప్పుకో, సత్యమైనా చెప్పుకో.

*ఛందస్సు : శిఖరిణి. లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

ఇదమపి శృణు.

**ప్రాణావనాసత్య మపాపహేతు-**

**రిత్యాహ శుక్రః స్మర, తత్కురుష్వ.**

**ద్రోణః క్షణాదూర్ధ్వ మసూన్ హరిష్య-**

**త్యస్మాక, మీక్షస్వ తదుగ్రశౌర్యమ్.** 194

(ఇదమ్, అపి, శృణు = ఇది కూడా విను .

ప్రాణ-అవన-అ-సత్యమ్, అ-పాప-హేతుః, ఇతి, శుక్రః, ఆహ. = ప్రాణం కాచుకోవటానికి చెప్పిన అసత్యం ,పాపానికి కారణం కాదు. అని శుక్రాచార్యుడు చెప్పాడు.

స్మర. తత్, కురుష్వ = గుర్తు తెచ్చుకో. దానిని చేయి.

ద్రోణః, క్షణాత్, ఊర్ధ్వమ్, అస్మాకమ్, అసూన్, హరిష్యతి. = ద్రోణుడు ఇంకొక్క క్షణంలో, మనందరి ప్రాణాలనూ తీస్తాడు.

తత్-ఉగ్ర-శౌర్యమ్, ఈక్షస్వ = ఆయన భయంకర శౌర్యాన్ని చూడు .

*ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం : త త జ గ గ*

*( శుక్రుడు తననీతి శాస్త్రంలో, తప్పనిసరి ఐనప్పుడు, కొన్ని సందర్భాలలో అసత్యం చెప్పినా పాపం రాదని చెప్పాడు.*

*తెలుగు భాగవతంలో బలిచరిత్రలో పోతన్న గారు రచించిన ఈ క్రింది పద్యంతో అది తెలుగునాట బాగా ప్రసిద్ధమైంది.*

*'వారిజాక్షులందు వైవాహికములందు, ప్రాణమానవిత్తభంగమందు,*

*చకితగోకులాగ్రజన్మ రక్షణమందు, బొంక వచ్చు నఘము పొందదధిప.'- పోతన్న గారి తెలుగు భాగవతము )*

**భీమః** మహారాజ! అస్మాకం ప్రయత్నస్తు ద్రోణప్రతాపానలం

శమయితుమేవ నపున ర్ద్రోణప్రాణాపహరణాయ. అథ తథైవ

పరిణమతు వా-

**యో ఽస్మాకం దైవతం బంధు-**

**ర్గురు స్తస్యైవ చక్రిణః**

**ఆజ్ఞప్తేః పాలనాత్ పాపం**

**కథం స్యా ద్దమ్యతే పునః** 195

**మహారాజ! = మహారాజా!**

**అస్మాకమ్, ప్రయత్నః, తు, ద్రోణ-ప్రతాప-అనలమ్, శమయితుమ్, ఏవ. = మన ప్రయత్నం అంతా కూడ, ద్రోణుడి పరాక్రమాగ్నిని చల్లార్చటానికే.**

**న, పునః, ద్రోణ-ప్రాణ-అపహరణాయ = కాని, ఆయన ప్రాణాలు పోగొట్టటానికి కాదు .**

**అథ, తథా, ఏవ, పరిణమతు, వా = లేక, ఆ విధంగానే పరిణమించనీ గాక –**

**యః, అస్మాకమ్, దైవతమ్, బంధుః, గురుః, తస్య, చక్రిణః, ఏవ, ఆజ్ఞప్తేః, పాలనాత్,= ఎవరు మనకు దేవుడూ, బంధువూ, గురువూనో, ఆ కృష్ణుడి ఆజ్ఞ ప్రకారంచేస్తే, పాపమ్, కథమ్, స్యాత్? పునః, దమ్యతే = పాపం ఎట్లా వస్తుంది ? పైగా పాపం అణిగిపోతుంది .**

***ఛందస్సు : అనుష్టుప్పు.***

**ధర్మరాజః** అనుజ! యుష్మాకం బలత్కారేణ సర్వప్రయత్నై ర్వక్తు

ముద్యుక్తస్యాపి మమ ముఖా త్త ద్వచో న నిస్సరతి. కేనాపి

మార్గేణ గురు మహం నివర్తయిష్యే, తిష్ఠత.

అనుజ! = తమ్ముడూ!

యుష్మాకమ్, బలాత్కారేణ, సర్వ-ప్రయత్నైః, వక్తుమ్, ఉద్యుక్తస్య, అపి= మీ అందరి ఒత్తిడివలన, ఎంతో ప్రయత్నం తోటి , అందామని సిద్ధమైనా,

మమ, ముఖాత్, తత్, వచః, న, నిస్సరతి . = నా నోటినుండి ఆ మాట రాదు.

కేన, అపి, మార్గేణ, గురుమ్, అహమ్, నివర్తయిష్యే, తిష్ఠత = ఏదో ఒక రకంగా ద్రోణుణ్ణి నేను మళ్ళిస్తాను. మీరుండండి.

కృష్ణః (విహస్య) ధర్మరాజ! నాహ మాత్మన స్సుఖా యైవం బ్రవీమి. పునరాలోచయ.

**యస్య ప్రతిజ్ఞా గ్రహణం తవాద్య ,**
**తం చే ద్వ్రజస్యస్త్యపరోఽ ప్యపాయః**
**అసత్య మిత్యేవ న వక్తుకామః**
**స్వల్పం వచో, వాంఛసి కిం కులాంతం? 196**

అనృతమితి హేతో స్స్వస్వజనరక్షణోపాయం నిరస్య స్వకులనాశన మపి సహసే కిం?

( విహస్య = పెద్దగా నవ్వి )

ధర్మరాజ! అహమ్, ఆత్మనః, సుఖాయ, ఏవమ్, న, బ్రవీమి. పునః, ఆలోచయ = ధర్మ రాజా! నేను నా సొంత సుఖం కోసం ఇట్లా చెప్పటం లేదు. మళ్ళీ ఆలోచించుకో.

యస్య, ప్రతిజ్ఞా, అద్య, తవ, గ్రహణే, తం, వ్రజసి, చేత్ = ఎవరి ప్రతిన ఐతే నేడు నిన్ను బంధించే విషయంలోనో, అతడిని నీవు చేరితే గనుక,

అపరః, అపాయః, అపి, అస్తి = మరొక అపాయం కూడ ఉంటుంది.

అసత్యమ్, ఇతి, ఏవ, స్వల్పం, వచః, న, వక్తుకామః = అసత్యం ఐనంత మాత్రాన,

చిన్న మాట అనగోరని నీవు,

కుల-అంతం, వాంఛసి, కిమ్? = కులనాశనాన్ని కోరతావా ఏం?

*ఈ చిన్న అబద్ధం ఆడకపోతే అందరూ పోతారని భావం.*

*ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం: త త జ గ గ*

అనృతమ్, ఇతి, హేతోః, స్వ-స్వ-జన-రక్షణ-ఉపాయమ్,నిరస్య = అసత్యం అనే

కారణంగా, నిన్నూ, నీ వాళ్ళనూ, కాచుకొనే ఉపాయాన్ని కాదని,

స్వ-కుల-నాశనమ్, అపి, సహసే, కిమ్?= నీ కులనాశనాన్ని కూడాసహిస్తున్నావా ?

**ధర్మరాజః** వాసుదేవ! మమ విజ్ఞాపన మాకర్ణ్య కృపయా మాం క్షమస్వ.

**శక్నోమ్యేవ పరాక్రమేణ విమతీన్ హంతుం యథాన్యే జనాః,**

**శక్తస్యాపి న జాయతే మమ పునః క్రోధస్తు తేషామివ,**

**ఏవం త్యక్తపరాక్రమస్య చ యశో మే వర్తతే యద్బలాత్,**

**తత్ సత్యం కథ ముజ్ఝహామి భవితుం నింద్యో జనైః సర్వదా? 197**

వాసుదేవ! మమ, విజ్ఞాపనమ్, ఆకర్ణ్య, కృపయా, మామ్, క్షమస్వ = కృష్ణా! నా

విజ్ఞప్తిని ఆలకించి , దయతో నన్ను క్షమించు .

అన్యే, జనాః, యథా, పరాక్రమేణ, విమతీన్, హంతుమ్, శక్నోమి, ఏవ = మిగిలిన

వాళ్ళ లాగా పరాక్రమంతో శత్రువులను చంపనేగలను .

శక్తస్య, అపి, మమ, పునః, తేషామ్, ఇవ, క్రోధః, తు, న, జాయతే= చంపటం చేతనైనా

కూడా, నాకు వాళ్ళ లాగ కోపం మాత్రం పుట్టదు.

ఏవమ్, త్యక్త-పరాక్రమస్య, చ, మే, యశః, యత్-బలాత్, వర్తతే, = ఇలా, పరాక్రమాన్ని

వదలివేసుకొన్న నాకు కూడ, దేని బలం వల్ల కీర్తి ఉందో,

సర్వదా, జనైః, నింద్యః, భవితుమ్ = ఎల్లకాలం జనంచేత నింద బడటానికని,

తత్, సత్యమ్,కథమ్, ఉజ్జహామి ? = ఆ సత్యాన్ని ఎలా వదులుకొనేది?

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**భీమః** **(అనంగీకారపూర్వకం ధర్మజ మాలోక్య)** కృష్ణ! అహ
మేవ పునరేకదా శ్రావయిత్వా యతిష్యే **(నిష్క్రాంతః)**

న-అంగీకార-పూర్వకమ్, ధర్మజమ్, ఆలోక్య = అనిష్టంగా ధర్మరాజు వైపు చూసి )

కృష్ణ! అహమ్, ఏవ, పునః, అపి, ఏకదా, శ్రావయిత్వా, యతిష్యే = కృష్ణా! నేనే మళ్ళీ ఒకసారి అని వినిపించి ప్రయత్నిస్తా.

(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు. )

**(నేపథ్యే)**

అయి వాచాల! మారుతాత్మజ ! కస్మా ద్వారం వార మశ్లీలా
న్యాలపసి?

**విశ్వం నశ్యతు నామ, దిక్కరిచయ శ్ఛ్రాంత స్త్యజేద్వా మహీమ్,**
**సూర్యో భ్రంశతు వా, శశీ పతతు వా, గ్లాయంతు వా తారకాః,**
**వహ్నిః శైత్య ముపైతు వా, నిరనిలా నశ్యంతు వా జీవినో,**
**నాశ్వత్థామమృతిస్తు సంభవతి న ప్రత్యేమి వాచస్తవ .** 198
**ఏవ మేవ యది ధర్మజో వదేత్,**
**తస్య విశ్వసిమి సత్యభాషణం;**
**త్వం న సత్యవచనో న ధర్మవాన్**
**ప్రత్యయో మమ న జల్పనే తవ.** 199

(నేపథ్యే = తెరలో)

అయి, వాచాల, మారుత-ఆత్మజ! కస్మాత్, వారమ్, వారమ్, అ-శ్లీలాని, ఆలపసి ? = ఓయీ! వాచాల! భీమా! ఎందుకు మాటిమాటికీ అశ్లీలాలు మాట్లాడతావు ?

విశ్వమ్, నశ్యతు, నామ. దిక్-కరి-చయః, శ్రాంతః, మహీమ్, త్యజేత్, వా = లోకం నశించనీ గాక! దిగ్గజాలు అలసిపోయి భూమిని వదలివేయనీ గాక.

సూర్యః, భ్రంశతు, వా. శశీ, పతతు, వా, తారకాః, గ్లాయంతు, వా = సూర్యుడు జారనీ గాక! చంద్రుడు పడనీ గాక! చుక్కలు మాయనీ గాక!

వహ్నిః,శైత్యమ్, ఉపైతు, వా = అగ్ని చల్లదనాన్ని పొందవచ్చు గాక!

నిరనిలాః, జీవినః, నశ్యంతు, వా = గాలి లేకపోయి, జీవులు నశించనీగాక!

అశ్వత్థామ-మృతిః, తు, న, సంభవతి, తవ, వాచః, న ,ప్రత్యేమి. = అశ్వత్థామ మృతి అనేది మాత్రం జరగదు. నీ మాటలను నేను నమ్మను.

*ఛందస్సు : శార్దూలం.   లక్షణం : మ స జ స త త గ .  12 తర్వాత  యతి.*

యది, ధర్మజః, ఏవమ్, ఏవ,వదేత్, తస్య, సత్య-భాషణం, విశ్వసిమి = ధర్మరాజు ఇలానే  చెపితే గనక, ఆ సత్యవచనుడి  మాట నమ్ముతా.

త్వం, న, సత్య-వచనః, న, ధర్మవాన్  =  నీవు నిజం చెప్పే వాడవూ కావు, ధర్మవంతుడవూ కావు.

తవ, జల్పనే, మమ, న,  ప్రత్యయః  = నీ  వాగుడుమీద నాకు నమ్మకం లేదు.

*(ఇవి  ద్రోణుడు భీముడితో అన్న  మాటలు .)*

*ఛందస్సు : రథోద్ధత .  లక్షణం : ర న ర ల గ .*

**కృష్ణః** (శ్రుత్వా) మహారాజ! శ్రుతమ్? యది త్వం గత్వా సత్య మితి న వదసి చే ద్భీమః క్షణేన అసత్యోద్వేజితద్రోణక్రోధానలాహుతి ర్భవిష్యతి. అధునా ప్యంగీకుర్వ న్ననుజం త్రాయస్వ.

((శ్రుత్వా = విని )

మహారాజ! శ్రుతమ్! యది, త్వమ్, గత్వా, సత్యమ్, ఇతి, వదసి, న, చేత్ = మహారాజా! వినపడ్డదా! నువ్వుపోయి, ‘నిజం’ అని చెప్పకపోతే గనక,

భీమః, క్షణేన, అసత్య-ఉద్వేజిత-ద్రోణ-క్రోధ-అనల-ఆహుతిః, భవిష్యతి = భీముడు

క్షణంలో, అసత్యం వల్ల కలతపడ్డ ద్రోణుడి కోపాగ్నికి ఆహుతి ఐపోతాడు.

అధునా, అపి, అంగీకుర్వన్, అనుజమ్, త్రాయస్వ = ఇప్పటికైనా ఒప్పుకొంటూ, నీ తమ్ముడిని కాపాడుకో .

ధర్మరాజః (ఆత్మగతమ్) కింనామ కరోతి దైవమ్!

యావజ్జీవం శమనతనయ స్సత్యవాదీతి కీర్తిం
స్వర్గం చాంతే సుకృతిపదవీ మిచ్ఛతః పాపభీరోః,
లోభీ పాపీ పరమకృపణో బ్రహ్మఘాతీతి ఘోరం
కృష్ణవ్యాజాత్ కలయసి విధే దుస్సహంమే కళంకమ్? 200

( ఆత్మగతమ్ = తనలో తాను )

కిమ్, నామ, కరోతి, దైవమ్ ! = ఏం చేస్తున్నదీ దైవం !

విధే! = ఓ దైవమా!

శమన-తనయః, యావత్-జీవమ్, సత్య-వాదీ, ఇతి, కీర్తిమ్ = ధర్మరాజు బతికినంతకాలం సత్యవాక్కు అనే కీర్తినీ,

అంతే, సుకృతి-పదవీమ్, స్వర్గమ్, చ, ఇచ్ఛతః = చివరకు పుణ్యవంతులకు చోటైన స్వర్గాన్నీ కోరుకొనే వాడికి,

పాప-భీరోః, మే = పాపానికి జంకే వాడికి, నాకు,

కృష్ణ-వ్యాజాత్ = కృష్ణుడు అనే వంక మీద,

లోభీ, పాపీ, పరమ-కృపణః, బ్రహ్మ-ఘాతీ, ఇతి= లోభి, పాపి, మహా క్రూరుడు, బ్రాహ్మణఘాతుకుడు, అనే

ఘోరమ్, దుస్సహమ్, కళంకమ్, కలయసి = ఘోరమూ దుస్సహమూ ఐన కళంకాన్ని కల్గిస్తున్నావా?

*ఛందస్సు: మందాక్రాంత . లక్షణం : మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతులు.*

**(ప్రకాశమ్)** కృష్ణ! అన్నృతవాదినా మన్వయా ఏవ నశ్యంతి, న కదా ఽపి సత్యవాదినామ్.

**శ్రుతో హరిశ్చంద్రనృపః స రాజ్య-**

**భ్రష్టోఽపి భూయః శ్రియ మాప సత్యాత్.**

**శ్రేయాంసి సర్వాణ్యృతభాషిణః స్యు-,**

**ర్దదాతి గోఘ్నస్య చ శుద్ధతాం సః.** 201

(ప్రకాశమ్ = పైకి )

హరిశ్చంద్ర-నృపః, శ్రుతః . = హరిశ్చంద్రరాజు గురించి విన్నాం.

సః, రాజ్య-భ్రష్టః, అపి, సత్యాత్, భూయః, శ్రియమ్, ఆప = ఆయన రాజ్యాన్ని పోగొట్టుకొనికూడా, సత్యంవలన మళ్ళీ సంపదను పొందాడు.

ఋత-భాషిణః, సర్వాణి, శ్రేయాంసి, స్యుః = సత్యం పలికేవాడికి అన్ని శుభాలూ కలుగుతాయి.

సః, గోఘ్నస్య, చ, శుద్ధతామ్, దదాతి = అతడు - ఆ సత్యభాషి - గోహత్య చేసిన వాడికి కూడా శుద్ధిని ఇవ్వగలడు.

*ఛందస్సు : ఉపజాతి . 1, 4 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , 2, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ*

*( సూర్యవంశంలో సత్యవ్రతుడు అనే రాజు ఉన్నాడు . ఇతనికే త్రిశంకువు అని పేరు . ఈ త్రిశంకువు కొడుకు హరిశ్చంద్రుడు . విశ్వామిత్రుడొకసారి పంతం పట్టి ఇతనికి అనేకబాధలు కల్పించాడనీ, రాజ్యం, భార్య, కొడుకు, అన్నీ దూరమైనా హరిశ్చంద్రుడు సత్యాన్ని వదలక నిలిచి వాటినన్నిటినీ దాటాడనీ, ఆ సంగతి తెలిసి వసిష్ఠుడు విశ్వామిత్రుడి మీద మండిపడ్డాడనీ, ఈ ఋషులిద్దరూ పక్షిరూపాలతో ఎంతో కాలం ఘోరయుద్ధం చేసారనీ, పురాణకథ . )*

**(స్మృతిమభినీయ, ఆత్మగతం)** ఏవ మస్తు. **(ప్రకాశం)**

కృపయేద మవధారయ.

**హంతు మస్మదవార్యారీ-**

**నదదా దభయం భవాన్**

**కమ ప్యుపాయ మద్య త్వం**

**విధేహి త్యజ మాంప్రభో!** 202

**(స్మృతిమ్,అభినీయ,ఆత్మగతమ్= గుర్తు తెచ్చుకొన్నట్లు అభినయించి,తనలో తాను)**

**ఏవమ్, అస్తు = ఇట్లా కానీ.**

**( ప్రకాశమ్ = పైకి )**

**కృపయా, ఇదమ్, అవధారయ = దయతో దీనిని విను .**

**అస్మత్-అ-వార్య-అరీన్, హంతుమ్, భవాన్,అభయమ్, అదదాత్ = మాకు మించిన శత్రువులను చంపుతానని నువ్వు అభయం ఇచ్చావు.**

**అద్య, త్వమ్, కమ్, అపి, ఉపాయమ్, విధేహి. మాం, త్యజ, ప్రభో ! = ఇప్పుడు నువ్వు ఏదో ఉపాయం చేయి. నన్ను వదిలిపెట్టు స్వామీ!**

***ఛందస్సు : అనుష్టుప్పు .***

**కృష్ణః** ధర్మజ! సర్వజ్ఞోపి ప్రమాద్యసి ఖలు!

**అసత్యదోషం స్వకులక్షయాఘు-**

**మితస్తతో న్యస్య, విచార్య కార్యం,**

**సమీక్ష్య తల్లాఘవగౌరవాది ,**

**కుర్యాః హితం తే కిమనేకవాద్యైః?** 203

**ధర్మజ! సర్వ జ్ఞః, అపి, ప్రమాద్యసి, ఖలు! = ధర్మరాజా! అన్నీ తెలిసిన వాడవై ఉండి కూడా పొరబడుతున్నావు సుమా!**

అ-సత్య-దోషమ్, స్వ-కుల-క్షయ-అఘమ్, ఇతః, తతః, న్యస్య, = అసత్యం వల్ల వచ్చే దోషాన్నీ, నీ కుల నాశనంవల్ల వచ్చే పాపాన్ని, ఇటూ అటూ ఉంచి,

కార్యమ్, విచార్య = చెయ్యదగ్గదేదా అని ఆలోచించుకొని,

తత్-లాఘవ-గౌరవ-ఆది, సమీక్ష్య = వాటిలో ఎక్కువా తక్కువా ఏదో పరిశీలించుకొని,

తే, హితమ్, కుర్యాః = నీకు మేలేదో అది చేయి.

న-ఏక-వాదైః, కిమ్ ? = రకరకాల మాటలతో ఏం పని ?

*ఛందస్సు : ఉపజాతి. 1, 2, 3 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , 4 వ పాదం ఇంద్రవజ్ర – త త జ గ గ .*

ధర్మరాజః **(నిశ్శ్వస్య, అర్జునం ప్రతి సక్రోధం)** త్వం తూష్ణీమివ తిష్ఠన్,

వాసుదేవేన మమోపదేశయసి! శృణు మమ నిశ్చయమ్.

నాయం పృథాగ్రతనయస్తు వదత్యసత్యం,

మౌనీ వనేష్వపి నివత్స్యతి సర్వకాలమ్,

**(కృష్ణంనిర్దిశ్య)** శక్తాః కురూన్ యది విజేతు, మనేన సాకం

యూయం విజిత్య పరిగచ్ఛత రాజ్యసౌఖ్యమ్. 204

**(నిష్క్రామతి, సైనికోనుగచ్ఛతి)**

( నిః-శ్వస్య, అర్జునమ్, ప్రతి, స-క్రోధమ్ = నిట్టూర్చి, అర్జునుడితో, కోపంగా)

త్వమ్, తూష్ణీమ్, ఇవ, తిష్ఠన్, వాసుదేవేన, మమ, ఉపదేశయసి ! = నువ్వు మౌనంగా ఉన్నట్లుండి, కృష్ణుడిచేత నాకు చెప్పిస్తున్నావు.

మమ, నిశ్చయమ్, శృణు. = నా నిర్ణయం విను.

సర్వ-కాలమ్, మౌనీ, వనేషు, అపి, నివత్స్యతి = జీవితకాలమంతా మునిగా అడవులలోనైనా ఉంటాడు గాని,

అయమ్, పృథా-అగ్ర-తనయః, తు, అ-సత్యమ్, న, వదతి = ఈ ధర్మరాజు మాత్రం

అబద్ధం చెప్పడు.

(కృష్ణమ్, నిర్దిశ్య = కృష్ణుణ్ణి చూపిస్తూ)

యూయమ్, కురూన్, విజేతుమ్, శక్తాః, యది, విజిత్య = మీరు కౌరవులను గెలవగలిగితే గనుక గెలిచి,

అనేన, సాకమ్, రాజ్య-సౌఖ్యమ్, పరిగచ్ఛత = ఇతనితో పాటు రాజ్యసుఖాలు అనుభవించండి.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

(నిష్క్రామతి, సైనికః, అనుగచ్ఛతి= నిష్క్రమిస్తాడు. సైనికుడు ఆయన వెంట వెళ్తాడు.)

**అర్జునః** **(ఆత్మగతమ్)** అహో! అగ్రజో నా ఉ_బుధ్యత ఖలు మమ హృదయమ్!

(ఆత్మగతమ్ = తనలో )

అహో! మమ, హృదయమ్, అగ్రజః, న, అబుధ్యత ఖలు! = అయ్యో! నా ఉద్దేశాన్ని అన్న అర్థంచేసుకోలేదు గదా!

**కృష్ణః** కిరీటిన్! ధర్మజ స్యాస్మాకం వచనాని నారోచంత. కిం కుర్మః?

కిరీటిన్! ధర్మజస్య, అస్మాకమ్, వచనాని, న, అరోచంత. కిమ్, కుర్మః ? = అర్జునా! ధర్మరాజుకు మన మాటలు రుచించలేదు. ఏమి చేద్దాము? )

**అర్జునః** కిం నామాస్తి! సర్వవిదపి మాం పృచ్ఛసి!

**కస్యాపి నైవ సమర సుఖజీవనాయ,**
**యుద్ధాపయానభవదుర్యశసాల మేహి,**
**సజ్జం రథం కురు, గురుం నిరుణధ్మి, తావత్**
**స్థాతవ్యమేవ యుధి, గాణ్డివ మస్తి యావత్.** 205

కిమ్, నామ, అస్తి! సర్వ-విత్, అపి, మామ్, పృచ్ఛసి! = ఏమున్నది చేయయటానికి? అన్ని తెలిసీ నన్నడుగుతావా?

సమరః, కస్య, అపి, సుఖ-జీవనాయ, న, ఏవ = యుద్ధం అనేది ఎవ్వడికీ హాయిగా బతకటానికి కానే కాదు.

యుద్ధ-అపయాన-భవ-దుః-యశసా, అలమ్ = యుద్ధనించి పారిపోవటంవల్ల వచ్చే అపకీర్తి వద్దు.

ఏహి, రథమ్, సజ్జమ్, కురు. గురుమ్, నిరుణధ్మి. = రా, రథాన్ని సిద్ధం చెయ్యి. ద్రోణుణ్ణి అడ్డగిస్తా.

యావత్, గాణ్డీవమ్, అస్తి, తావత్, యుధి, స్థాతవ్యమ్, ఏవ. = గాణ్డీవం ఉన్నంత కాలం, యుద్ధంలో నిలువ వలసినదే .

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

**భీమః** **(సరభసం ప్రవిశ్య)** కి మధునాపి మహారాజేన 'హతో౽శ్వత్థామే' తి నావాదయతామ్?

**అస్మాభి ర్ద్రోణబాణాగ్ని-**
**ర్వారకై రక్రియాపరైః,**
**క్షణేనాపి విలంబేన**
**నిష్ప్రార్థా క్రియతే మహీ.** 206

( స-రభసమ్, ప్రవిశ్య = హడావిడిగా ప్రవేశించి )

అధునా, అపి, మహా-రాజేన = ఇప్పటికి కూడా మహారాజు చేత,

"అశ్వత్థామా, హతః" ఇతి, న, అవాదయతమ్, కిమ్? = "అశ్వత్థామ చచ్చాడు" అని అనిపించలేదా మీరిద్దరు ?

ద్రోణ-బాణ-అగ్నేః, వారకైః, అస్మాభిః, అ-క్రియా-పరైః = ద్రోణుడి బాణాగ్నిని వారించాలని చూసే మనం, ఏమీ చెయ్యకుండా

క్షణేన, విలంబేన, అపి, మహీ, నిష్పార్థా, క్రియతే = ఇంక ఒక్క క్షణం ఆలసించినా సరే, భూమిని అపాండవం చేసుకొంటున్నామే.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**కృష్ణః** ధర్మజస్యానంగీకారాత్ కింకర్తవ్యమూఢౌ తిష్ఠావః.

ధర్మజస్య, న-అంగీకారాత్, కిం-కర్తవ్య-మూఢౌ, తిష్ఠావః = ధర్మజుడు ఒప్పుకోకపోవటంతో, ఏమి చేయాలో తోచక, ఉన్నాము.

**భీమః** **(దంతాన్నిష్పీడయన్)** అరే! విధిహతక! అస్మా ననేన ధర్మజరూపేణ సర్వవిద్ధై స్సంతాపయసి ఖలు!

**(ధర్మజ ముద్దిశ్య)** హా మహారాజ!

**జ్యాఘోషభీషణ ఉదగ్రపతత్రిపాతైః**
**క్రోధారుణాక్షివదనో యమవత్కరోతి,**
**ద్రోణో విరోధిశమనం, తదిషుప్రభిన్నా-,**
**నస్మాన్స్వమేవ జహి, ఘాతయ మా ద్విజేన.** 207

( దంతాన్, నిష్పీడయన్ = పళ్ళు కొరుకుతూ )

అరే! విధి-హతక! = ఒరేయ్! దైవం గాడా!

అస్మాన్, అనేన, ధర్మజ-రూపేణ, సర్వ-విద్ధైః, సంతాపయసి ఖలు! = మమ్ములను, ఈ ధర్మరాజు రూపంతో అన్నిరకాలా ఏడిపిస్తున్నావు గదరా!

(ధర్మజమ్, ఉద్దిశ్య = ధర్మరాజును ఉద్దేశించి )

ద్రోణః, క్రోధ-అరుణ-అక్షి-వదనః, జ్యా-ఘోష-భీషణః = ద్రోణుడు, కోపంతో ఎర్రబడ్డ కళ్ళు ముఖంతో, భీకరమైన నారి మోతతో,

ఉదగ్ర-పతత్రి-పాతైః = తీవ్రమైన బాణాలు వేస్తూ,

యమవత్, విరోధి-శమనమ్, కరోతి = యముడిలాగా తన శత్రువులను

చంపేస్తున్నాడు.

తత్-ఇషుభిః, ప్రభిన్నాన్, అస్మాన్, త్వమ్, ఏవ, జహి. = అతని బాణాలకు ఒళ్ళంతా చీలి ఉన్న మమ్మల్ని నీవే చంపి వేయి.

ద్విజేన, మా, ఘాతయ = ఒక బ్రాహ్మణుడిచేత చంపించకు .

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

(నేపథ్యే)

క్రుద్ధః కరోషి నిశ్శంకమ్
సర్వరాజాన్వయక్షయమ్.
మహామున్యంశజాతస్య
నైపైత త్తవ యుజ్యతే 208

( నేపథ్యే = తెరలో )

క్రుద్ధః, నిః-శంకమ్, సర్వ-రాజ-అన్వయ-క్షయమ్, కరోషి = కోపం వచ్చి, ఏ మాత్రం జంకు లేకుండా, అన్ని రాజ వంశాలనూ నాశనం చేస్తున్నావు.

మహా-ముని-అంశ-జాతస్య, తవ, ఏతత్, న, ఏవ, యుజ్యతే = మహాముని అంశతో పుట్టిన నీకు, ఇది తగనే తగదు.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

*( ఇవి ఋషులు, దేవతలు, ద్రోణుడితో చెప్పే మాటలు.)*

**కృష్ణః** ఋషయశ్చ దేవతాశ్చ గురవే శాంతి ముపదిశంతి. తథాప్యయం న విరమతి. **(విచింత్య)** అత్రాయ ముపాయః **(భీమస్య కర్ణే వదతి)**

ఋషయః, చ, దేవతాః, చ, గురవే, శాంతిమ్, ఉపదిశంతి. = ఋషులూ, దేవతలూ, ద్రోణుడికి శాంతిని బోధిస్తున్నారు.

తథా, అపి, అయమ్, న,విరమతి = ఐనా ఇతడు మానుకోడు.

(విచింత్య = ఆలోచించి )

అత్ర, అయమ్, ఉపాయః = దీనికి ( ఈ విషయంలో) ఇదీ ఉపాయం!

(భీమస్య, కర్ణే, వదతి = భీముడి చెవిలో చెపుతాడు.)

భీమః కృష్ణ! సమ్యక్ మార్గమదర్శయః. ఘటోత్కచే నిహతేపి రాక్షసరాజపుత్ర్యా అస్మత్కార్యం సఫలీక్రియతే. **(స్మరతి)**

కృష్ణ! సమ్యక్, మార్గమ్, అదర్శయః. = కృష్ణా! బాగా దారి చూపించావు!

ఘటోత్కచే, నిహతే, అపి, రాక్షస-రాజ-పుత్ర్యా, అస్మత్-కార్యమ్, సఫలీక్రియతే= ఘటోత్కచుడు మరణించినాగాని,రాక్షసరాజకుమారి హిడింబ మన పని సాధిస్తుంది.)

(స్మరతి = తలుచుకొంటాడు.)

**హిడింబా.** **(ప్రవిశ్య)** హా ప్రియపుత్ర! హిడింబభాగినేయ! సర్వమాయావేదిన్! ఘటోత్కచ! కిం తవ సర్వాశ్చ మాయాః కర్ణే నిరర్థకాః అభవన్! దైత్యద్వేషిణా దేవేంద్రహతకేన త్వాం హంతు మేవ తస్మై తాం శక్తిం దత్తవతా భవితవ్యమ్. రే కర్ణ! తవ మాంసం భుక్త్వా రక్తం పాస్యామి. **(దృష్ట్వా)** ఏతే మత్పతిశ్చ, కృష్ణార్జునౌ చ కిమ ప్యాలోచయంతీవ. ఏతైరనుమతైవ కర్ణం హనిష్యామి.

**(సమీప మేత్య)** ఆర్యపుత్ర! వందే. కృష్ణ! నమస్తే.

( ప్రవిశ్య = ప్రవేశించి)

హా, ప్రియ-పుత్ర! హిడిందింబ-భాగినేయ! సర్వ-మాయా-వేదిన్! ఘటోత్కచ!= అయ్యో! ప్రియపుత్రా! హిడింబుడి మేనల్లుడా! అన్ని మాయలూ తెలిసినవాడా! ఘటోత్కచా!

తవ, మాయాః, సర్వాః, చ, కర్ణే, నిః-అర్థకాః, అభవన్, కిమ్ ? = నీ మాయలన్ని కర్ణుడి ముందు వమ్మైపోయాయా ?

దైత్య-ద్వేషిణా, దేవేంద్ర-హతకేన త్వామ్, హంతుమ్, ఏవ = రాక్షసులంటే పడని ఇంద్రుడుగాడు,

తస్మై, తామ్, శక్తిమ్, దత్తవతా, భవితవ్యమ్ = నిన్ను చంపటానికే వాడికి ఆ శక్తి బాణాన్ని ఇచ్చి ఉంటాడు.

రే! కర్ణ! తవ, మాంసం, భుక్త్వా, రక్తం, పాస్యామి. = ఒరేయ్! కర్ణా! నీ మాంసం తిని రక్తం తాగుతా!

(దృష్ట్వా = చూసి )

ఏతే, మత్-పతిః, చ, కృష్ణ-అర్జునౌ, చ, కిమ్, అపి, ఆలోచయంతి-ఇవ. = ఇరుగో! నా భర్త, కృష్ణార్జునులూ, ఏదో ఆలోచిస్తున్నట్లున్నారు.

ఏతైః, అనుమతా, ఏవ, కర్ణం, హనిష్యామి. = వీళ్ళ అనుమతితోనే కర్ణుణ్ణి చంపుతా.

(సమీపమ్, ఏత్య = దగ్గరకు వెళ్ళి )

ఆర్యపుత్ర! వందే. కృష్ణ! నమః, తే = నాథా! నమస్కారం. కృష్ణా! నమస్కారం.

**అర్జునః** ఆర్యే! వధూనికే! అభివాదయే.

ఆర్యే, వధూనికే, అభివాదయే = అమ్మా! వదినా! అభివాదం. )

**హిడింబా.** సుఖీ చిరం జీవ. **(భీమం ప్రతి)** మత్ప్రియపుత్రఘాతినం కర్ణం హంతు మనుమన్యస్వ మాం. నాన్యధా మమ శోక శ్శామ్యతి.సుఖీ, చిరమ్, జీవ = సుఖంగా చిరకాలం బతుకు.

(భీమమ్, ప్రతి = భీముడితో )

మత్-ప్రియ-పుత్ర-ఘాతినమ్, కర్ణమ్, హంతుమ్, మామ్, అనుమన్యస్వ = నా ప్రియపుత్రుణ్ణి చంపిన కర్ణుణ్ణి చంపటానికి నన్ను అనుమతించు.

అన్యధా, మమ, పుత్ర-శోకః, న, శామ్యతి = మరో రకంగా నా పుత్రశోకం తీరదు.

**భీమః** త్వం కస్మా త్తస్మై? శృణ్విదం. **(కర్ణే వదతి)** ఇతి కృష్ణ వాక్యమ్.తస్మై, త్వమ్, కస్మాత్ ? = వాడికోసం నువ్వెందుకు ?

(కర్ణే, వదతి = చెవిలో చెపుతాడు. )

ఇతి, కృష్ణ-వాక్యమ్ = ఇది కృష్ణుడి మాట.

**హిడింబా.** **(ప్రశాంతా)** లఘ్విదం కార్యం కియత్? ఇయం మమానుచరైః కారయిష్యామి. భవంతస్తు కర్ణం హత్వా మమ గర్భశోకం శమయంతు. **(నిష్క్రామతి)**

( ప్రశాంతా = శాంతంగా అయి )

లఘు. ఇదమ్, కార్యమ్, కియత్ ? ఇయమ్, మమ, అనుచరైః, కారయిష్యామి = చిన్నది, ఈ పని ఎంత? ఇదుగో, నా అనుచరులతో చేయిస్తా!

భవంతః, తు, కర్ణమ్, హత్వా, మమ, గర్భ-శోకమ్, శమయంతు = మీరు మాత్రం కర్ణుడిని చంపి నా పుత్రశోకాన్ని చల్లార్చాలి.

*( మూలభారతం ప్రకారం, కృష్ణుడు చెప్పుమన్న మాటను ధర్మరాజే ద్రోణుడితో అన్నాడు , చివరలో చిన్నగా 'ఏనుగు' అని తగిలిస్తూ. కాని నాటకీయత కోసం రాక్షసులలో ఒకరు ధర్మరాజు వేషంలో వచ్చి ద్రోణుడికి ఆ మాటను చెప్పినట్లు దీనిలో కవులు కల్పించారు. వేణీసంహారంలో భట్టనారాయణుడు భీముని విషయంలో చేసిన కల్పనకు ఇది ఒక రకంగా అనుసరణం.*

(నిష్క్రామతి = నిష్క్రమిస్తుంది)

**(నేపథ్యే)**

హా! తనూజ! భరద్వాజకులాంకుర!

**భీమేనోక్తవతాప్యహం తవ మృతౌ నైవాస్మి విశ్వాసితః,**

**'తత్సత్యం ధ్రువ' మి త్యసత్యవిముఖో ధర్మాత్మజో వక్త్యయం,**

**జాతే త్వయ్యవద 'చ్చిరాయురయ' మి త్యాకాశవాణీ మృషా,**

**త్యక్త్వామాం ప్రథమం ప్రయాసి హి దివం! నష్టాని పుణ్యాని మే! 209**

( నేపథ్యే = తెరలో)

**హా! తనూజ! భరద్వాజ-కుల-అంకూర! అయ్యో! పుత్రా! భరద్వాజ కులానికి మొలక వంటి వాడా!**

**భీమేన, ఉక్తవతా, అపి, అహమ్, తవ, మృతౌ, విశ్వాసితః, న, ఏవ, అస్మి = భీముడు చెప్పినా గాని, నేను నీ మృతి విషయాన్ని నమ్మనే లేదు.**

**తత్, సత్యమ్, ధ్రువమ్, ఇతి, అ-సత్య-విముఖః,అయమ్, ధర్మాత్మజః, వక్తి = "అది నిజం, నిజం", అని అసత్యానికి దూరంగా ఉండే ఈ ధర్మరాజు చెపుతున్నాడు .**

**త్వయి, జాతే, "అయమ్, చిర-ఆయుః" ఇతి, ఆకాశ-వాణీ, అవదత్. మృషా = నువ్వు పుట్టినప్పుడు, "ఇతడు చిరంజీవి" అని ఆకాశవాణి చెప్పింది. అది అబద్ధం ఐంది.**

**మామ్, త్యక్త్వా, ప్రథమమ్, దివమ్, ప్రయాసి, హి! = నన్ను వదలి ముందుగా స్వర్గానికి పోతున్నావు గదా!**

**మే, పుణ్యాని, నష్టాని = నా పుణ్యాలన్నీ నాశనమై పోయినవి!**

***(మన పురాణాల ప్రకారం, అశ్వత్థామ, బలి, వ్యాసుడు, హనుమంతుడు,విభీషణుడు, కృపుడు, పరశురాముడు – ఈ ఏడుగురూ చిరంజీవులు.)***

***ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .***

**కృష్ణః** **(శ్రుత్వా)** శ్రుతం ఫల్గున! అథ గురు రస్త్రసంన్యాసం కరిష్యతి.

(శ్రుత్వా = విని)

శ్రుతమ్, ఫల్గున! = వినబడ్డదా అర్జునా!

అథ, గురుః, అస్త్ర-సమ్న్యాసమ్, కరిష్యతి = ఇక ద్రోణుడు అస్త్రసంన్యాసం చేస్తాడు.

**సాత్యకిః** **(పటాక్షేపేణ ప్రవిశ్య, సవిషాదమ్)**

**ధర్మాత్మజోక్తసుతమృత్యువచో నిశమ్య,**

**త్యక్త్వా ధనుశ్చ విశిఖా ననుశోచ్య పుత్రమ్,**

**ద్రోణో ద్విపక్షబహుశిష్యజనేక్ష్యమాణః**

**ఆశ్రిత్య యోగ మసుబంధ మసౌ వ్యముంచత్.** 210

(పట-ఆక్షేపేణ, ప్రవిశ్య, స-విషాదమ్ = తెర తోసుకొంటూ ప్రవేశించి, బాధతో)

ధర్మాత్మజ-ఉక్త-సుత-మృత్యు-వచః, నిశమ్య = ధర్మరాజు చెప్పిన తన కొడుకు చావు వార్త విని,

ధనుః, విశిఖాన్, చ, త్యక్త్వా, పుత్రమ్, అనుశోచ్య, ద్రోణః = విల్లూ, బాణాలూ విడిచి, కొడుకును గురించి దుఃఖించి, ద్రోణుడు,

ద్వి-పక్ష-బహు-శిష్య-జన-ఈక్ష్యమాణః = ఇరువైపులా ఉన్న తన శిష్యులెందరో తనను చూస్తూ ఉండగా,

యోగమ్, ఆశ్రిత్య, అసౌ, అసు-బంధమ్, వ్యముంచత్ = యోగాన్ని అవలంబించి, ఇడుగో, ప్రాణాలను వదలివేశాడు.

*(యుద్ధంలో ఇరువైపుల వీరులలో ప్రముఖులు అందరూ ద్రోణుడుకి శిష్యులే. చివరకు, శత్రుసేనాపతి ధృష్టద్యుమ్నుడితో సహా. )*

*ఛందస్సు : వసంతతిలక . త భ జ జ గ గ .*

**అర్జునః** **(దుఃఖేన)** హా శిష్యవత్సల! జగదేకధన్విన్! పరశ్శతాంతేవాసి

నిక్షిప్తధనుర్వేదసార! ఆచార్య!!

యుష్మత్ప్రసాదబలలబ్ధధనుర్ధరాంకాః

**శిష్యా వయం సమభిపాలితవంత మస్మాన్,**
**దుర్యోధనేన పరికల్పిత ఆహవేస్మిన్**
**క్రూరా అహన్మ హి భవంత మసత్య ముక్త్వా!** 211

(దుఃఖేన = దుఃఖంతో )

హా! శిష్య-వత్సల! జగత్-ఏక-ధన్విన్! = అయ్యో! శిష్య వత్సలా! లోకైక ధనుర్ధర! పరః-శత-అంతేవాసి-నిక్షిప్త-ధనుః-వేద-సార!, ఆచార్య! = నూరులకొద్ది శిష్యులకు ధనుర్వేదాన్ని నేర్పిన వాడా! ఆచార్య!

యుష్మత్-ప్రసాద-బల-లబ్ధ-ధనుః-ధర-అంకాః, శిష్యాః, వయమ్ = నీ దయతో “విలుకాళ్ళం” అనే పేరు తెచ్చుకొన్న నీ శిష్యులం, మేము,
అస్మాన్, సమభిపాలితవంతమ్, భవంతమ్ = మమ్మల్ని ఎంతో రక్షించిన నిన్ను, దుర్యోధనేన,పరికల్పితే, అస్మిన్, ఆహవే=దుర్యోధనుడు తెచ్చిపెట్టిన ఈ యుద్ధంలో,

క్రూరాః, అ-సత్యమ్,ఉక్త్వా, అహన్మ,హి= క్రూరులమై అబద్ధం చెప్పి చంపుకొన్నాం గదా!
ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .

సాత్యకిః **(నిరూప్య, ససంరంభం)** హంత! ధిక్ ధిక్! కష్టమ్!
**ఖడ్గేన కంధరం ఛిత్వా**
**ధృష్టద్యుమ్నో గురో రథాత్,**
**కబంధం పాతయత్యేష**
**కో ఽథ క్షామ్య త్యముం ఖలమ్?** 212

( నిరూప్య, స-సంరంభమ్ = పరిశీలించి చూసి, తొందరతో )
హంత! ధిక్! ధిక్! కష్టమ్! = అయ్యో! ఛీ! ఛీ! ఎంత పాడు పని!

ఏషః, ధృష్టద్యుమ్నః = ఇడుగో, ఈ ధృష్టద్యుమ్నుడు,

ఖడ్గేన, గురోః, కంధరమ్, ఛిత్వా, కబంధమ్, రథాత్, పాతయతి. = కత్తితో ద్రోణుడి తల నరకి, మొండెమును రథంమీదినుండికిందకు పడవేస్తున్నాడు.

అముమ్, ఖలమ్, కః, క్షామ్యతి, వా ? = ఈ నీచుణ్ణి ఎవడు మాత్రం క్షమిస్తాడు ?

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**(క్రోధేన)** అరే క్షత్రియ చండాల! పాంచాలకులకళంక!

**అయమసి హతో రే దుష్టాత్మన్! న చార్హసి జీవితుమ్,**

**త్వదనుజననాత్ కృష్ణా ఖిన్నా భవత్యధమాధమ!**

**యది తవ కథా కర్ణం ప్రాప్తా యుధిష్ఠిరభూపతేః,**

**కృతగురుపరాభూతిం స త్వాం న కిం పరిగర్హతే?** 213

**(ఇతి ధృష్టద్యుమ్నం ప్రతి లంఘయంతమ్ భీమో నిగృహ్ణాతి.)**

( క్రోధేన = కోపంతో)

అరే! క్షత్రియ-చండాల! పాంచాల-కుల-కళంక! = ఒరేయ్! నీచ క్షత్రియుడా! పాంచాల కులానికే మచ్చ లాంటి వాడా!

రే, దుష్ట-ఆత్మన్! అయమ్, హతః, అసి! జీవితుమ్, న, అర్హసి = ఒరే దుష్టాత్మా! ఇదుగో, చచ్చావు! నువ్వు బతకటానికి కూడ తగవు.

అధమ-అధమ! త్వత్-అనుజననాత్, కృష్ణా, ఖిన్నా, భవతి. = అధములలో అధముడా! నీకు చెల్లెలిగా పుట్టినందుకు ద్రౌపది బాధపడుతుంది.

యది, తవ, కథా, యుధిష్ఠిర-భూపతేః, కర్ణమ్, ప్రాప్తా = నీ చేష్ట ధర్మరాజు చెవిని బడితే గనుక,

కృత-గురు-పరాభూతిమ్, త్వామ్, సః, పరిగర్హతే, న,కిమ్?= గురువుకు అవమానం చేసిన నిన్ను, ఆయన తిట్టిపోయడా రా?

*ఛందస్సు : హరిణి . లక్షణం: న స, మ ర స ల గ . 6, 4 తర్వాత యతులు*

*(మూలభారతం ప్రకారం ద్రోణుడి తలను నరకటానికి ఉరుకుతున్న ధృష్టద్యుమ్నుడిని అర్జునుడు, ధర్మరాజు ఇద్దరూ వారించారు.ఐనా అతడు ఆగలేదు. ఇక, ద్రోణుడిని చంపటానికే ధృష్టద్యుమ్నుడు పుట్టాడని భారతంలో ఉన్నప్పటికీ, అతడు ద్రోణుడి శవం తల నరకగలిగాడే కాని ఆయన బతికి ఉండగా ఏమీ చేయలేక పోయాడు. నిజానికి, ఆయుధాలు వదలబోతూ ఉన్నప్పుడు కూడ, తన మీదికి వచ్చిన ధృష్టద్యుమ్నుడిని ద్రోణుడు ముప్పుతిప్పలు పెడితే, సాత్యకి, భీముడు కలిసి అతడిని కాపాడారు. కాని, పోరినన్ని నాళ్ళూ, ధృష్టద్యుమ్నుడు ద్రోణుడిని అడుగడుగునా ఎదిరించి పోరాడాడు. అప్పుడు ద్రోణుడికి 300 ఏళ్ళపైన, ధృష్టద్యుమ్నుడికి 60 ఏళ్ళ లోపు వయసు! )*

(ఇతి, ధృష్టద్యుమ్నమ్, ప్రతి, లంఘయంతమ్, భీమో, నిగృహ్ణాతి = అని ధృష్టద్యుమ్నుడి మీదికి దూకుతుంటే, భీముడు పట్టుకొంటాడు.)

**ధృష్టద్యుమ్నః** **(ప్రవిశ్య సక్రోధమ్)** సాత్యకే! ఉపేక్షిత స్సన్ నిర్మర్యాదం
యథాజిహ్వం జల్పసి! కో నామాత్రైషాం మహారథానా
మనధర్మకారీ?
**భీష్మం కింన శిఖణ్డినం యుధి పురస్కృ త్యార్జునో ఽ పాతయత్?**
**జానీమశ్చ కథం త్వయా వినిహతో భూరిశ్రవా హ్యో రణే,**
**అద్యాత్రైవ యుధిష్ఠిరో ఽ భణ దసత్యోక్తిం త్వయాపి శ్రుతామ్,**
**సర్వే స్వీయకృతం వదంత్యవికృతం స్వాభావికం త న్నృణామ్. 214**

(ప్రవిశ్య, స-క్రోధమ్ = ప్రవేశించి, కోపంతో )

సాత్యకే! ఉపేక్షితః, సన్, నిః-మర్యాదమ్, యథా-జిహ్వమ్, జల్పసి! =సాత్యకీ, ఊరకున్నాను గదా అని మర్యాద లేకుండా నోటికి వచ్చినట్లు పేలుతున్నావు!

అత్ర, ఏషామ్, మహా-రథానామ్, న-ధర్మ-కారీ, కః, నామ ?= ఇక్కడ ఈ మహారథులలో అధర్మం చెయ్యని వాడెవడూ అని ?

యుధి,శిఖండినమ్,పురస్కృత్య, అర్జునః,భీష్మమ్,అపాతయత్,న,కిమ్?= యుద్ధంలో, శిఖండిని ముందు నిలబెట్టుకొని అర్జునుడు భీష్ముణ్ణి పడగొట్టలేదా?

హ్యః, రణే, త్వయా, భూరిశ్రవాః, కథమ్, వినిహతః, జానీమః, చ = నిన్న యుద్ధం లో నీవు భూరిశ్రవుడిని ఏ రకంగా చంపావో కూడ మాకు తెలుసు.

అద్య, అత్ర, ఏవ, యుధిష్ఠిరః,అ-సత్య-క్తిమ్,త్వయా,అపి,శ్రుతామ్,అభణత్=ఇప్పుడు, ఇక్కడే ధర్మరాజు నువ్వు వింటూ ఉండగానే అబద్ధం చెప్పాడు.

సర్వే, స్వీయ-కృతమ్, అ-వికృతమ్, వదంతి. తత్, నృణామ్, స్వాభావికమ్ = అందరూ తాము చేసింది తప్పు కాదనే చెప్పుకొంటారు. అది మానవుల నైజం.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 పైన యతి .*

**సాత్యకిః** ధిక్! బ్రహ్మఘ్న మహాపాతకిన్! కథ మధునాపి న దీర్ణా తవ
జిహ్వా, న భిన్నం వా రే తవ శిరః! ప్రేతప్రహారీ, **జీవత్ప్రేత** స్త్వమపి
క్షత్రియో వీరశ్చ! పాణ్డవబాంధవ్యాదేవ సజీవ స్త్వం త్యక్తః.

ధిక్! బ్రహ్మఘ్న-మహా-పాతకిన్! = ఛీ! బ్రహ్మహత్యామహాపాతకీ!

అధునా,అపి, తవ, జిహ్వా, కథమ్,న, దీర్ణా? తవ,శిరః, న,భిన్నమ్,వా రే!?= ఇంకా నీ నాలుక చీలకుండా ఎలా ఉందీ, నీ తల పగలకుండా ఎలా ఉంది రా!

ప్రేత-ప్రహారీ, జీవత్-ప్రేతః, త్వమ్, అపి, క్షత్రియః, వీరః, చ ! = శవాన్ని నరకిన నడపీనుగవు, నీవూ క్షత్రియుడవే, వీరుడవే!

పాణ్డవ-బాంధవ్యాత్, ఏవ, త్వమ్, స-జీవః, త్యక్తః = పాండవులతో బంధుత్వం ఉండబట్టే, నిన్ను ప్రాణాలతో వదలివేసాను ( = వదలబడ్డావు).

**కురూణాం పాణ్డవానాం చ**
**గురుం ఖ్యాతం ధరామరమ్,**
**ఏవం కృత్వా కథం జీవేత్**

పాణ్డవస్యాలకేతరః? 215

కురూణామ్, పాణ్డవానామ్, చ, గురుమ్, ఖ్యాతమ్, ధరా-అమరమ్,ఏవమ్, కృత్వా = కౌరవులకూ, పాండవులకూ గురువై, పేరుగాంచిన బ్రాహ్మణుడిని ఇలా చేసి,

పాణ్డవ-స్యాలక-ఇతరః, కథమ్, జీవేత్ ? = పాండవుల బావమరది కాక మరొకడైతే ఎట్లా బతికి ఉంటాడు ?

*ఛందస్సు : అనుష్టుప్పు.*

అర్జునః (నిశ్శ్వస్య) పార్షత! అక్షత్రియోచితే నైతేన చేష్టితేన త్వం

ద్రుపదాన్వయమపి కళంకిత మకరోః ఖలు!

వయమసత్యవచనై ర్ద్విజాన్వయమ్

భవనవందిత మకుర్మ నిందితమ్,

తదపి నాలమితి కిం చమూపతి-

స్త్వమిద మాచరితవా నగౌరవమ్? 216

అశ్వత్థామా యదీమాం త్వ-

ద్దుశ్చర్యాం వేత్తి చే ద్గురౌ,

కథం శామ్యత్యహత్వా త్వాం?

శవం క్షత్ర శ్ఛినత్తు కిమ్? 217

(నిశ్శ్వస్య = నిట్టూర్చి)

పార్షత! అ-క్షత్రియ-ఉచితేన, ఏతేన, చేష్టితేన = ధృష్టద్యుమ్నా! క్షత్రియులకు తగని ఈ చేష్టచేత,

త్వం, ద్రుపద-అన్వయమ్, అపి, కళంకితమ్, అకరోః, ఖలు! = నీవు ద్రుపదవంశాన్ని కూడ మలినం చేసావు గదా!

భువన-వందితమ్, నిజ-అన్వయమ్, వయమ్, అ-సత్య-వచనైః, నిందితమ్, అకుర్మ= లోకమంతా పొగిడిన మా వంశాన్ని మేము అబద్ధాలతో నిందపాలు చేసుకొన్నాము.

తత్, అపి, అలమ్, న, ఇతి, కిమ్? = అది కూడా చాలదనా ఏం,

చమూ-పతిః, త్వమ్, ఇదమ్, అ-గౌరవమ్, ఆచరితవాన్? = సేనాపతివైన నీవు, గురువుకు చేయరాని ఈ పని చేశావు?

*ఛందస్సు : ప్రియంవద . లక్షణం : న భ జ ర .*

*( ఈ ప్రియంవదలో, జగణానికి మారుగా భగణం ఉంటే, అది ద్రుతవిలంబితం అనే ఒక ప్రసిద్ధవృత్తం ఔతుంది. ఈ ద్రుతవిలంబితం, మూడక్షరాల యమకానికి బాగా అనువుగా ఉంటుంది . రెండవ అక్షరం నుండి పాదం చివరిదాకా అంతటా యమకం ఇముడుతుంది. )*

గురౌ, త్వత్-దుః-చర్యామ్, ఇమామ్, యది, అశ్వత్థామా, వేత్తి, చేత్ = గురువు పట్ల నీవు చేసిన ఈ పాడు పనిని అశ్వత్థామ కనుక తెలుసుకొన్నాడంటే,

త్వామ్, అహత్వా, కథం, శామ్యతి. = నిన్ను చంపకుండ శాంతించడు.

క్షత్రః, శవం, ఛినత్తు, కిమ్? = క్షత్రియుడు శవాన్ని నరకవచ్చునా!

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**భీమః** అర్జున! కోఽస్య దోషో ఽత్ర? మునిజనోచితాం నీతి ముపదిశసి!

**స్వల్పాన్నృతస్య ఖలు వంశకళంకశంకీ**

**త్వం ఖిద్యసే రిపువధోచితకల్పితస్య**

**కస్మా త్సుతస్తవ హతో న్వితి విద్ధి కించిత్.**

**కిం వర్తతే హననరీతివివిత్సయా ఽఽజిః?** 218

అర్జున! అత్ర, అస్య. దోషః, కః? ముని-జన-ఉచితామ్, నీతిమ్, ఉపదిశసి = అర్జునా! ఇందులో ఇతని తప్పేమిటి ? మునులకు సరిపడే నీతి చెపుతున్నావే!

రిపు-వధ-ఉచిత-కల్పితస్య, స్వల్ప-అనృతస్య, ఖలు! = శత్రువును చంపటానికి తగినట్లు కల్పించిన ఈ చిన్న అసత్యానికి గదా

వంశ-కళంక-శంకీ, త్వమ్, ఖిద్యసే! = నీవు కులానికి మచ్చ వచ్చిందని భయపడి బాధపడుతున్నావు?

తవ, సుతః, కస్మాత్, హతః, ను, ఇతి, కిం, చిత్, విద్ధి. = నీ కొడుకు అభిమన్యుడు ఎవరి వల్ల చనిపోయాడో అన్నది కాస్త తెలుసుకో.

హనన-రీతి-వివిత్సయా, ఆజిః, వర్తతే, కిమ్ ? = చంపిన విధానం గురించి తెలుసుకోవాలనుకొంటే యుద్ధం సాగుతుందా ఏంటి ?

*ఛందస్సు : వసంత తిలక. లక్షణం : త భ జ జ గ గ .*

కిం వాసుదేవే స్థితేపి అశ్వత్థామా శ్లాఘనీయవిక్రమశాలీ? యది
స యుష్మాకం తావా ననివార్యో భవిష్యతి చే దహం తస్య
పరాక్రమం నివారయామి.

వాసుదేవే, స్థితే, అపి, అశ్వత్థామా, శ్లాఘనీయ-విక్రమ-శాలీ, కిమ్ ? = కృష్ణుడు ఉండగా కూడ, అశ్వత్థామ అంత పొగడవలసిన పోటుబంటా ఏమి !

యది, సః, యుష్మాకమ్, తావాన్. అ-నివార్యః, భవతి, చేత్ = అతడు మీకంతగా వారించరానివాడైతే,

అహమ్,తస్య, పరాక్రమమ్, నివారయామి= నేను అతని పరాక్రమాన్ని అణుస్తాను.

కిం జానాసి న విక్రమం మమ! కురూన్ సంచూర్ణయామ్యేకశః
శ క్తో ఉ హం విలయానలం శమయితుం జేతుం త్రిలోకానపి,
వార్ధీన్ శోషయితుం చ, జేతు మమరాధీశం చ శక్తో, వృథా
లజ్జామావహసి ప్రభో రపి హరే ర్ద్రోణాత్మజశ్లాఘయా. 219

మమ-విక్రమమ్,జానాసి,న,కిమ్? ఏకశః, కురూన్, సంచూర్ణయామి= నా పరాక్రమం నీకు తెలియదా ఏం? ఒక్కదెబ్బకు కౌరవులనందరినీ పొడిపొడి చేసేస్తా.

అహమ్, విలయ-అనలమ్, శమయితుమ్, త్రి-లోకాన్, అపి, జేతుమ్, శక్తః = నేను ప్రళయాగ్నిని చల్లర్చనూగలను, మూడు లోకాలనైనా గెలవనూ గలను.

వార్ధీన్, శోషయితుమ్, చ, అమర-అధీశమ్, జేతుమ్, చ, శక్తః. = సముద్రాలను ఇంకించగలను, ఇంద్రుణ్ణి ఓడించ గలను.

వృథా,ద్రోణ-ఆత్మజ-శ్లాఘయా, ప్రభోః, హరేః, అపి, లజ్జామ్, ఆవహసి = ఊరక అశ్వత్థామను పొగుడుతూ, ఎదురులేని కృష్ణుడికి కూడ సిగ్గు కలిగిస్తున్నావు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**ధృష్టద్యుమ్నః** **(సవైమనస్యం)** అర్జున! అవిజ్ఞాతకులశీలపౌరుషేభ్యో యదా యుష్మభ్యం కన్యా మదదష్మ తద్దైవాస్మాకం కులం కళంకితం, న పునరధునా.

(స-వైమనస్యమ్ = బాధపడుతూ )

అర్జున! = అర్జునా!

అ-విజ్ఞాత-కుల-శీల-పౌరుషేభ్యః, యుష్మభ్యః, యదా, కన్యామ్, అదద్మ= కులమేదో, గుణమేంటో, పౌరుషమేంటో తెలుసుకోకుండా మీకు మా పిల్లను ఎప్పుడిచ్చామో , తదా, ఏవ, అస్మాకమ్, కులమ్, కళంకితమ్. న, పునః, అధునా = అప్పుడే మా కులం కళంకితమైంది కాని, ఇప్పుడు గాదు.

> అమీ భర్తారో మే స్వసురితి సహాయోస్మి భవతామ్,
> తథాప్యేకస్మిన్ మాం పరివదతి నో వారయసి తమ్,
> ఉపర్యంగీకుర్వన్, త్వమపి లపసి వ్యంగ్యవచనమ్,
> పరం స్నేహాతీతం తవ హృదయ, మూహే ఽ శ్మరచితమ్. 220

అమీ, మే, స్వసుః, భర్తారః, ఇతి, భవతామ్, సహాయః, అస్మి = "వీళ్ళు నా చెల్లెలి భర్తలు" అని మీకు సహాయుడిగా వచ్చాను.

తథా, అపి, ఏకస్మిన్, మామ్, పరివదతి, తమ్, నో, వారయసి = ఐనాగానీ, ఎవడో ఒకడు నన్ను తిడుతుంటే వాడిని వారించవు .

ఉపరి, అంగీకుర్వన్, త్వమ్, అపి, వ్యంగ్య-వచనమ్, లపసి = పైగా, దానికి ఒప్పుకొంటూ, నువ్వు కూడా ఎగతాళిగా మాట్లాడతావు!

పరమ్, స్నేహ-అతీతమ్, తవ, హృదయమ్, అశ్మ-కలితమ్, ఊహే. = ప్రేమకు ఏ మాత్రం అందని నీ మనసు రాతితో చేసినదేమో అనుకొంటాను.

*ఛందస్సు : శిఖరిణి. లక్షణం: య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

అపి చ గాణ్డీవిన్!

**ద్రోణాత్మజో భవతు నామ లునాతు నామ**

**శీర్షం మ, మైత దవమానవచస్త్వ యుక్తమ్,**

**జాతోస్మి యస్య హననాయ వితానవహ్నౌ ,**

**హన్యాం న కిం కపటజాపపరం తమాజౌ?** 221

అపి, చ, గాణ్డీవిన్! = అదీ గాక, అర్జునా!

ద్రోణ-ఆత్మజః, భవతు, నామ! మమ, శీర్షమ్, లునాతు, నామ! = అశ్వత్థామ ఉంటే ఉండనీ గాక! వాడు నా తల నరికినా నరకనీ గాక!

ఏతత్,అవమాన-వచః,తు,అ-యుక్తమ్=ఈ అవమానపు మాట మాత్రం సరైనది కాదు.

యస్య, హననాయ, వితాన-వహ్నౌ, జాతః, అస్మి , తమ్ = ఎవడిని చంపటానికని హోమాగ్నిలోనుంచి నేను పుట్టానో, వాడిని,

ఆజౌ, కపట-జాప-పరమ్, హన్యామ్, న, కిమ్ ? = యుద్ధంలో దొంగజపం చేస్తూ ఉన్నాడని చంపకుండా ఉంటానా?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**సాత్యకిః** భీమ! కథ మధునాపి మాం వారయసి? ముంచ మాం, అయం

నీచో ద్రోణమనుగచ్ఛతు క్షమాపయితుమ్.**(ఇత్యాత్మానం మోచయితుం యతతే)**

**భీమ! కథమ్, అధునా, అపి, మామ్, వారయసి ? = భీమా! ఎందుకు, ఇంకా నన్ను ఆపుతావు ?**

**అయమ్, నీచః, క్షమాపయితుమ్, ద్రోణమ్, అనుగచ్ఛతు = ఈ నీచుడు క్షమాపణ వేడుకోవటానికి ద్రోణుడి వెంబడి పోవాలి!**

**(ఇతి, ఆత్మానమ్, మోచయితుమ్, యతతే = అని, తనను విడిపించుకోవాలని ప్రయత్నిస్తాడు.)**

**ధృష్టద్యుమ్నః** భీమ! ముంచ, ముంచ. ఆగచ్ఛతు సః. నాయం ఛిన్నహస్తో భూరిశ్రవా ఇతి జానాతి. ముంచ.

**భీమ! ముంచ. ముంచ. సః, ఆగచ్ఛతు. = భీమా! వదలు, వదలు, వాడిని రానీ, అయమ్, ఛిన్న-హస్తః, భూరిశ్రవాః, న, ఇతి, జానాతి, ముంచ = ఇక్కడున్నవాడు, ఒక చేయి తెగిన భూరిశ్రవుడు కాడని తెలుసుకొంటాడు, వదలిపెట్టు.**

**కృష్ణః** సాత్యకే! కిం స్వల్పవిషయే ఽ స్మిన్ వృథా వివాదస్య వర్ధనేన? **(ధృష్టద్యుమ్నం ప్రతి)** పార్షత! శృణు మమ వచనమ్.

**యద్వాభవ త్తదభవ, న్నవిచారణీయమ్,**
**ద్రోణాత్మజో గురురివాపర ఉగ్రకోపః,**
**జ్ఞాత్వా వధం జనయితుః పరమాస్త్రవేదీ**
**కింనః కరిష్యతి తదత్ర నివారణీయమ్.** 222

తస్మాద్గచ్ఛ . సేనాసంక్షోభం వారయ.

**సాత్యకే! అస్మిన్, స్వల్ప-విషయే, వృథా, వివాదస్య, వర్ధనేన, కిమ్ ? = సాత్యకీ! ఈ చిన్న విషయంలో ఊరక వివాదం పెంచుకోవటం ఎందుకు ?**

(ధృష్టద్యుమ్నమ్, ప్రతి = ధృష్టద్యుమ్నుడితో )

పార్షత! మమ, వచనమ్, శృణు = ధృష్టద్యుమ్నా! నేను చెప్పే మాట విను.

యత్, వా, అభవత్, తత్, అభవత్, విచారణీయమ్, న = జరిగిందేదో జరిగింది. అది కాదు, చర్చించవలసినది.

ఉగ్ర-కోపః, పరమ-అస్త్ర-వేదీ, ద్రోణ-ఆత్మజః, జనయితుః, వధమ్,జ్ఞాత్వా= భయంకర కోపి, గొప్ప అస్త్రవేత్తా ఐన అశ్వత్థామ, తన తండ్రి చావు తెలుసుకొని,

అపరః, గురుః, ఇవ, నః, కిమ్, కరిష్యతి, తత్, అత్ర, నివారణీయమ్ = రెండవ ద్రోణుడి లాగా, మనలను ఏం చేస్తాడో, అదీ, ఇప్పుడు ఆపాల్సింది.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

తస్మాత్, గచ్ఛ. సేనా-సంక్షోభం, వారయ = కాబట్టి, వెళ్ళు. సేనల అలజడిని మానుపు.

**ధృష్టద్యుమ్నః** వాసుదేవ! త్వమప్యేతైస్సహ మాంపరిహససి! అస్మా
ద్ద్రోణపుత్రాద్వా కస్మాచ్చి దన్యస్మాద్వా, అహం న బిభేమి.

వాసుదేవ! త్వమ్, అపి, ఏతైః, సహ, మామ్, పరిహససి! = కృష్ణా! నీవు కూడ వీళ్ళతోపాటు నన్ను ఎగతాళి చేస్తావా!

అస్మాత్, ద్రోణపుత్రాత్, వా, అన్యస్మాత్, కస్మాత్, చిత్, వా, అహమ్, న, బిభేమి = ఈ అశ్వత్థామకో, మరొకడికెవడికో గాని నేను జంకను.)

(నేపథ్యే)

యే మత్తాత మహింస్త యూయ మధునా ఉ సత్యైః ఖలా స్తిష్ఠత,
క్షత్రధ్వంసికుఠారఖణ్డితనృపో రామో యథా భార్గవః ,
క్రూరా న్నైకమపి త్యజన్, సహబలై ర్యుష్మాన్ గురుద్రోహిణో,
దగ్ధ్వా సానుచరా నపాణ్డవమహం కుర్యాం క్రుధ శ్శాంతయే. 223

(నేపథ్యే = తెరలో )

యూయమ్, యే, అధునా, అసత్త్యైః, మత్-తాతమ్, అహింస్త, ఖలాః! తిష్ఠత =
మీరెవరైతే ఇప్పుడు అబద్ధాలతో నా తండ్రిని చంపారో, ఓ ఆ దుష్టులారా! ఉండండి!
క్షత్ర-ధ్వంసి-కుఠార-ఖండిత-నృపః, భార్గవః, రామః, యథా = క్షత్రియులను నాశనంచేసే
గండ్రగొడ్డలితో రాజులనందరినీ నరికిన భార్గవరాముడి లాగా,
ఏకమ్, అపి, న, త్యజన్ = ఒక్కణ్ణి కూడా వదలకుండా,
క్రూరాన్, గురు-ద్రోహిణః, యుష్మాన్, స-అనుచరాన్, దగ్ధ్వా= క్రూరుల, గురుద్రోహులు,
ఐన మిమ్ములను మీ అనుచరులతో సహ కాల్చిపడవేసి,
అహమ్, క్రుధః, శాంతయే, అ-పాణ్డవమ్, కుర్యామ్ = నేను నా కోపం చల్లారటానికి,
భూమిమీద పాణ్డవులు అన్నవాళ్ళ లేకుండా చేస్తాను.
*(ఇవి అశ్వత్థామ అన్న మాటలు.)*
*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**కృష్ణః** **(ఆకర్ణ్య)** శ్రుతం! ధృష్టద్యుమ్న! గురువధసంజాతగురుక్రోధ
స్సమరభువమవతరత్యశ్వత్థామా.
**అసత్యై ర్హతః కుంభజో నైవ మస్మి-**
**న్నవధ్య శ్చిరంజీవ్యయం కష్టసాధ్యః,**
**బలోద్వేజనం వారయేథా స్త్వమస్మాత్-**
**తతోనంతరం చర్చనీయం తవైతత్.** 224

( ఆకర్ణ్య = విని)
శ్రుతమ్! ధృష్టద్యుమ్న! = విన్నావా, ధృష్టద్యుమ్నా!
గురు-వధ-సంజాత-గురు-క్రోధః, అశ్వత్థామా, సమర-భువమ్, అవతరతి= తండ్రి
వధవలన వచ్చిన మహాకోపంతో అశ్వత్థామ యుద్ధానికి దిగుతున్నాడు.

కుంభజః, అ-సత్త్యైః, హతః. అస్మిన్, ఏవమ్, న = ద్రోణుణ్ణి అబద్ధాలతో చంపాం. ఇతని

విషయంలో అలా కాదు .

అయమ్, చిరంజీవీ, అ-వధ్యః, కష్ట-సాధ్యః = ఇతడు చిరంజీవి, చంపటానికి వీలుకానివాడు. అతికష్టం మీద గాని లొంగడు.

త్వమ్, అస్మాత్, బల-ఉద్వేజనమ్, వారయేథాః =నువ్వు ఇతనివల్ల సేనకు కలిగే అలజడిని ఆపు.

తతః. అనంతరమ్, తవ, ఏతత్, చర్చనీయమ్ = ఆ తర్వాత నీవు దీనిని చర్చించు కొందువు గాని.

*ఛందస్సు : భుజంగప్రయాతం. లక్షణం : య య య య .*

(నేపథ్యే మహాన్ కలకలః . అనంతరమ్)

అహో! భో భో కృష్ణార్జునౌ! భీమసేన! ధృష్టద్యుమ్న! క్వ యాతో యూయం? ప్రళయకాల హుతవహజ్వాలాభీకరాః దహనకీలాః సమంతా ద్రణరంగం సేనాః భస్మసాత్కుర్వంతి. త్రాయధ్వం పరిత్రాయధ్వం.

( నేపథ్యే, మహాన్, కలకలః. అనంతరమ్ = తెరలో పెద్ద గొడవ. ఆ తర్వాత )

అహో!భో!భో!కృష్ణ-అర్జునౌ!భీమసేన!ధృష్టద్యుమ్న!యూయమ్,క్వ,యాతః? = అమ్మో! ఓహో కృష్ణార్జునులూ! భీమసేనా! ధృష్టద్యుమ్నా! మీరెక్కడకు వెళ్ళారు?

ప్రళయ-కాల-హుత-వహ-జ్వాలా-భీకరాః, దహన-కీలాః = ప్రళయకాలపు అగ్ని జ్వాలలలాగా భయంకరమైన అగ్ని కీలలు

రణ-రంగమ్, సమంతాత్, సేనాః, భస్మసాత్, కుర్వంతి = యుద్ధరంగానికి అన్ని వైపులా సేనలను కాల్చి బూడిద చేస్తున్నాయి.

త్రాయధ్వమ్, పరిత్రాయధ్వమ్ = కాపాడండి! కాపాడండి !

*(ఇవి పాండవసైన్యాలు చేసే ఆక్రందనలు.)*

ధర్మరాజః (విభ్రాంతః ప్రవిశ్య)

భో సాత్యకే ద్రుపదనందన వాసుదేవ
తూర్ణం ప్రధావత న తిష్ఠత, రక్షత స్వాన్.
దగ్ధా భవేమ శిఖినా వయమేవ పంచ
జీవంతి నోహి గురుపాతకభీతిదూరాః 225
భీష్మద్రోణాంబుధౌ తీర్ణే
హృష్టో ఽ స్మి విజయీత్యహమ్,
విధాస్యసి విధే కిం నో
వినాశం ద్రౌణిగోష్పదే! 226

(విభ్రాంతః, ప్రవిశ్య = భయంతో ఏమీ తోచనివాడిలాగా ప్రవేశించి )

భో!సాత్యకే! ద్రుపద-నందన! వాసుదేవ!= ఓ సాత్యకీ! ధృష్టద్యుమ్నా! కృష్ణా!
తూర్ణమ్, ప్రధావత! న,తిష్ఠత!స్వాన్, రక్షత = తొందరగా పారిపోండి. ఆగకండి.
మిమ్మల్ని మీరు కాపాడుకోండి!
వయమ్, పంచ, ఏవ, శిఖినా, దగ్ధాః, భవేమ = మేం ఐదుగురమే ఈ అగ్నిలో కాలి పోతాం.
గురు-పాతక-భీతి-దూరాః, నో, జీవంతి, హి! = గురువుకు పాపం చెయ్యటానికి భయపడనివాళ్ళు బతకరు గదా!
*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

భీష్మ-ద్రోణ-అంబుధౌ, తీర్ణే, అహమ్, విజయీ, ఇతి, హృష్టః, అస్మి = భీష్మద్రోణులు అనే

సముద్రాన్ని దాటగానే నేను , "గెలిచాను" అని మురుసుకొన్నాను .

విధే! నః, వినాశమ్, ద్రౌణి-గోష్పదే, విధాస్యసి, కిమ్ ? = దైవమా! మా చావు అశ్వత్థామ అనే గోష్పదంలో రాసిపెట్టావా!

ఛందస్సు : అనుష్టుప్పు.

*(గోష్పదం అంటే ఆవు కాలిగిట్ట నేలలో దిగబడితే ఏర్పడ్డ గుంట . )*

**కృష్ణః** ధర్మనందన! మా భైషీః! **(ఉచ్చైస్స్వరేణ)** హే సైనికాః! సేనాపతయః! గురుపుత్రప్రయుక్తనారాయణాస్త్రసముద్భూతా స్తా జ్వాలాః. సర్వే యూయం ఆయుధాని త్యక్త్వా వాహనేభ్యో ఉవతీర్య, సాంజలయో భూత్వా ప్రణమత. వయమేతే ఆగతాః. **(భీమాదీన్ ప్రతి)** నమస్కారైకప్రతీకార మిద మస్త్రం. తస్మాద్యూయం చ ప్రణమత.

**(భీమవర్జం సర్వే ప్రణమంతి)**

ధర్మ-నందన! మా, భైషీః. = ధర్మరాజా ! భయపడకు.

( ఉచ్చైః-స్వరేణ = పెద్దగా ఎలుగెత్తి )

హే, సైనికాః! సేనా-పతయః! తాః, జ్వాలాః, గురు-పుత్ర-ప్రయుక్త-నారాయణ-అస్త్ర-సముద్భూతాః = ఓ సైనికులారా! సేనాపతులారా! ఆ మంటలు, అశ్వత్థామ ప్రయోగించిన నారాయణాస్త్రం నుంచి పుట్టినవి.

యూయమ్, సర్వే, ఆయుధాని, త్యక్త్వా, వాహనేభ్యః, అవతీర్య = మీరు అందరూ మీ ఆయుధాలు వదలిపెట్టి, వాహనాలనుండి దిగి,

స-అంజలయః, భూత్వా, ప్రణమత = చేతులు మోడ్చి మొక్కండి.

వయమ్, ఏతే, ఆగతాః = మేమిదే వచ్చేస్తున్నాం.

(భీమ-ఆదీన్, ప్రతి = భీముడు వాళ్ళతో)

ఇదమ్, అస్త్రమ్, నమస్కార-ఏక-ప్రతీకారమ్ = ఈ అస్త్రానికి నమస్కారం ఒక్కటే

ప్రతీకారం.

తస్మాత్, యూయమ్, చ, ప్రణమత = కాబట్టి మీరంతా కూడా మొక్కండి .

*( ద్రోణుడు నారాయణుణ్ణి ఆరాధించి సాధించిన మహాస్త్రమట నారాయణాస్త్రం. ఆయన దానిని తన కొడుకు అశ్వత్థామకు ఉపదేశించాడట. దాన్ని ప్రయోగిస్తే, వీళ్ళు వాళ్ళు అని లేక శత్రువులనందరినీ చంపేస్తుందట. కానీ ఒకసారి ప్రయోగించిన తర్వాత దాన్ని మళ్ళీ వేయకూడదట. అంతటి గొప్ప అస్త్రానికి విరుగుడు కృష్ణుడికే తెలుసు.)*

(భీమ-వర్జమ్, సర్వే, ప్రణమంతి = భీముడు తప్ప, అందరూ మొక్కుతారు.)

**భీమః** **(సావజ్ఞమ్)** అర్జున! శాపదగ్ధక్షత్రియకులసంజాతస్యాస్య
గోపాలస్య వచనా త్తవ పౌరుషం చ వ్యర్థం కురుషే? శత్రుప్రయుక్త
మహాస్త్రశరణాగతి శ్శత్రుశరణాగతి రేవ నను! **(నేపథ్యే పశ్య
న్నుచ్చైస్స్వరేణ)** అహో! సైనికాః! చమూపతయః!
**ద్రోణాత్మజాస్త్రోద్భవతన్మహాగ్నిమ్
రుణధ్మ్యహం, మా నమతాగతోస్మి,(ధృష్టద్యుమ్నం ప్రతి)
విరోధిశస్త్రప్రణతి ర్న యుక్తా
జయో వధో వాస్తు న ముంచ శౌర్యమ్.** 227

**(ఇతి తం కరే గృహీత్వా కర్షన్ గచ్ఛతి.)**

(స-అవజ్ఞమ్ = హేళనగా)

అర్జున! శాప-దగ్ధ-క్షత్రియ-కుల-సంభూతస్య. అస్య, గోపాలస్య, వచనాత్= అర్జున! శాపం తగిలిన పనికిమాలిన క్షత్రియకులంలో పుట్టిన ఈ గోపాలుడి మాటతో,

తవ, పౌరుషమ్, చ, వ్యర్థమ్, కురుషే! = నీ పౌరుషాన్ని కూడా వ్యర్థం చేసుకొంటావా!

*( యదువు సంతానానికి రాజ్యం పాలించే అర్హత లేదని అతని తండ్రి యయాతి శపించాడు. కృష్ణుడు యదువంశంలో వాడు. ఆ శాపమే భీముడిక్కడ చెప్పింది.)*

శత్రు-ప్రయుక్త-మహా-అస్త్ర-శరణ-ఆగతిః, శత్రు-శరణ-ఆగతిః, ఏవ, న, ను! = శత్రువు ప్రయోగించిన మహాస్త్రాన్ని శరణు వేడటమంటే శత్రువును శరణు వేడటం కాదూ!

(నేపథ్యే, పశ్యన్, ఉచ్చైః-స్వరేణ = తెరలోకి చూస్తూ, ఎలుగెత్తి, )

అహో! సైనికాః! చమూ-పతయః! = ఓహో సైనికులారా! సేనాపతులారా!

ద్రోణ-ఆత్మజ-అస్త్ర-ఉద్భవ-తత్-మహా-అగ్నిమ్, అహమ్, రుణధ్మి. = అశ్వత్థామ అస్త్రం నుండి పుట్టిన ఆ మంటలను నేను ఆపుతా.

మా, నమత, ఆగతః, అస్మి = మీరు మొక్కవద్దు. నేను వచ్చేశా.

(ధృష్టద్యుమ్నం, ప్రతి = ధృష్టద్యుమ్నుడితో)

విరోధి-శస్త్ర-ప్రణతిః,యుక్తా, న. = శత్రువు ఆయుధానికి మొక్కటం తగదు.

జయః, వధః, వా, అస్తు . శౌర్యమ్, న, ముంచ = గెలుపైనా రానీ, చావైనా రానీ. శౌర్యాన్ని వదులుకోకు.

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం ఇంద్రవజ్ర. త త జ గ గ . మిగిలినవి ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

(ఇతి, తం, కరే, గృహీత్వా, కర్షన్, గచ్ఛతి = అని ధృష్టద్యుమ్నుడిని చేయి పట్టుకొని లాగుకొంటూ పోతాడు.)

**కృష్ణః** (సత్వర మనుగచ్ఛన్) అర్జున! ధర్మజాదిభిః శీఘ్రమాగచ్ఛత.

ప్రణామయామ ఏనం చ
నతు చే ద్దహ్యతే క్షణాత్,
అస్త్రజ్వాలావలీఢో ౭ సౌ
వారుణాస్త్రం ప్రయోజ్యతామ్. 228

(స-త్వరమ్, అనుగచ్ఛన్ = తొందరగా వెంబడిస్తూ)

అర్జున! ధర్మజ-ఆదిభిః, శీఘ్రమ్, ఆగచ్ఛత = అర్జునా! ధర్మరాజు వాళ్ళతో కలిసి

తొందరగా రండి.

ఏనమ్, చ, ప్రణామయామ. న, తు, చేత్, క్షణాత్, దహ్యతే = ఇతన్నికూడ మొక్కిద్దాం. లేదంటే గనుక, క్షణంలో మాడిపోతాడు.

అసౌ, అస్త్ర-జ్వాలా-అవలీఢః, వారుణ-అస్త్రమ్, ప్రయోజ్యతామ్ = ఇడుగో, ఇతడు అస్త్రజ్వాలలో చిక్కుకొన్నాడు! వారుణాస్త్రం ప్రయోగించు!

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**అర్జునః** **(అస్త్రప్రయోగం నాటయిత్వా ఇతరైస్సహ భీమం గృహ్ణాతి)**

(అస్త్ర-ప్రయోగమ్, నాటయిత్వా, ఇతరైః, సహ, భీమమ్, గృహ్ణాతి = అస్త్రాన్ని ప్రయోగించినట్లు అభినయించి, మిగిలినవాళ్ళతో కలిసి భీముణ్ణి పట్టుకొంటాడు.)

**భీమః** **(సర్వాన్ విధూయ, న ప్రణమన్, సంనహ్యతి)**

(సర్వాన్, విధూయ, న, ప్రణమన్, సంనహ్యతి = అందరినీ విదలించుకొని, మొక్కకుండా, పెనగులాడుతుంటాడు. )

**కృష్ణః** భీమసేన! కిమిదం మూర్ఖత్వం తవ? కింవయ మశక్తాః?
**యదివార్య మిదం కథం నమామః?**
**జహి మౌఢ్యం త్వ మిదం నమావిలంబమ్,**
**సమయోచితకార్యరీతి మేతా-**
**మవలంబస్వ న చే ద్విపద్యసే త్వమ్.** 229

భీమసేన! కిమ్, ఇదమ్, మూర్ఖత్వమ్, తవ? = భీమసేనా! ఏమిటి, ఈ మూర్ఖత్వం నీకు?

వయమ్, అ-శక్తాః, కిమ్ ? = మేము చేతగాని వాళ్ళమా ఏమి ?

ఇదమ్, వార్యమ్, యది, కథమ్, నమామః ? =ఇది వారించటానికి వీలైనదైతే,

మేమెందుకు మొక్కుతాం ?

త్వమ్, ఇదమ్, మౌఢ్యమ్, జహి. అ-విలంబమ్, నమ = నువ్వు ఈ మూఢత్వాన్ని వదిలిపెట్టు. ఆలస్యం లేకుండా మొక్కు.

సమయ-ఉచిత-కార్య-రీతిమ్, ఏతామ్, అవలంబస్వ = సందర్భానికి తగ్గ ఈ కార్యపద్ధతిని  అవలంబించు.

న, చేత్, త్వమ్, విపద్యసే. = లేకపోతే, నువ్వు ప్రాణాపాయంలో పడతావు.

*ఛందస్సు : వైతాళీయం లేక  ఔపచ్ఛందసికం అనే ఉపజాతి (శిశులీల).లక్షణం:  బేసి పాదాలు– స స జ గ గ.  సరి పాదాలు  స భ ర య.*

భీమః                    (అనాకర్ణితం సర్వా నాకృష్య నిష్క్రాంతః)

(యవనికా పతతి)

(న-ఆకర్ణితమ్, సర్వాన్, ఆకృష్య, నిష్క్రాంతః = వినిపించుకోకుండా అందరినీ ఈడ్చుకొని పోతాడు. )

( యవనికా, పతతి  =  తెర వాలుతుంది.)

**తిరుపతివేంకటకవ్యోః**

**పాణ్డవవిజయస్య సంస్కృతీకరణే,**

**మార్కణ్డేయవిరచితే**

**ద్రోణవధో నామ పంచమోంకోయమ్.**

**ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయస్య సంస్కృతానువాదే పంచమాంకః.**

తిరుపతి-వేంకట-కవ్యోః, పాణ్డవవిజయస్య= తిరుపతివేంకటకవుల పాండవవిజయానికి మార్కణ్డేయ-విరచితే,సంస్కృతీకరణే=మార్కండేయప్రసాద్ చేసిన సంస్కృతానువాదంలో,

అయమ్, ద్రోణ-వధః, నామ, పంచమ-అంకః = ఇది ద్రోణవధం అనే ఐదవ అంకం.

ఇతి, తిరుపతి-వేంకట-కవ్యోః, పాణ్డవవిజయస్య, సంస్కృత-అనువాదే, పంచమ-అంకః= ఇది, తిరుపతివేంకటకవుల పాండవవిజయనాటకానికి చేసిన సంస్కృతానువాదంలో ఐదవ అంకం.

-*-

# పాణ్డవవిజయే

## అథ

## షష్ఠాంకః

(పాణ్డవవిజయనాటకే,అథ,షష్ఠ-అంకః=పాండవవిజయనాటకంలో ఇక ఆరవ అంకం.)

**(తతః ప్రవిశతి రథారూఢ శ్శల్యః)**

(తతః, రథ-ఆరూఢః, శల్యః, ప్రవిశతి = ఆ తర్వాత, రథం ఎక్కి, శల్యుడు ప్రవేశిస్తాడు. )

**శల్యః** **(ఆత్మగతమ్)** కష్టం ఖలు! దుర్యోధనోయం మాం మూర్ధాభిషిక్త ఇత్యపి న గణయన్, క్షత్రశ్రేష్ఠం సూతజస్య కర్ణస్య సారథ్యం కర్తుం నియుక్తవాన్. మయేదం నాంగీకరణీయమపి రాజ్ఞో వాఙ్మాధుర్యేణ వివశో உభవమ్. **(సహర్షమ్)** సర్వరాజసమక్షం, త్వం వాసుదేవా దప్యధికో உసీతి రాజరాజేన కృతాయాః ప్రశంసాయాః ఋతే కిం నామ వాంఛనీయం? **(స్మృతిం నాటయిత్వా)** అమోఘవచనో యుధిష్ఠిర స్సంగరోద్యోగకాలే మా మవదత్. 'మాతుల! త్వయా కర్ణస్య సారథ్యం కర్తవ్యం భవిష్యతి. తదా ఫల్గునం త్రాయస్వే' తి. మయాచ తథేత్యుక్తమ్. తస్మాదద్య మయా తత్కరణీయం యేన ధర్మజో భ్రాతృభిస్సహ భద్ర మాప్నోతి. **(చింతయిత్వా)**

(ఆత్మగతమ్ = తనలో తాను)

కష్టమ్, ఖలు! = అయ్యో! సంకటం గదా!

అయమ్, దుర్యోధనః, మూర్ధ-అభిషిక్తః, ఇతి, అపి, న, గణయన్ = ఈ దుర్యోధనుడు పట్టాభిషేకం ఐన రాజును అని ఐనా చూడకుండా,

క్షత్ర-శ్రేష్ఠమ్, మామ్, సూతజస్య, కర్ణస్య, సారథ్యమ్, కర్తుమ్, నియుక్తవాన్= క్షత్రియ-

శ్రేష్ఠుడిని, నన్ను, సూతుడి కొడుకైన కర్ణుడికి సారథ్యం చేయుమని నియమించాడు.

మయా, ఇదమ్,న, అంగీకరణీయమ్,అపి = నేను దీనికి ఒప్పుకోవాల్సింది కాదుగాని,

రాజ్ఞః, వాక్-మాధుర్యేణ, వివశః,అభవమ్= రాజు తియ్యటి మాటలకు మేను మరచాను.

(స-హర్షమ్ = సంతోషంతో )

సర్వ-రాజ-సమక్షమ్ = అందరు రాజుల ముందు,

"త్వమ్, వాసుదేవాత్,అపి, అధికః,అసి"ఇతి="నీవు కృష్ణుడిని మించినవాడివి." అని

రాజ-రాజేన, కృతాయాః, ప్రశంసాయాః,ఋతే, వాంఛనీయమ్, కిమ్, నామ?= రాజరాజు

పొగడటం కంటే కోరుకోవలసినదిది ఏముంటుంది ?

(స్మృతిమ్, నాటయిత్వా = గుర్తు తెచ్చుకొన్నట్లు అభినయించి)

సంగర-ఉద్యోగ-కాలే, అమోఘ-వచనః, యుధిష్ఠిరః, మామ్= యుద్ధప్రయత్నాలప్పుడు,

జరిగేది సరిగా చెప్పగల యుధిష్ఠిరుడు నాతో,

"మాతుల! త్వయా, కర్ణస్య, సారథ్యమ్, కర్తవ్యమ్, భవిష్యతి.= "మామా! నీవు కర్ణుడికి

సారథ్యం చేయవలసి వస్తుంది...."

తదా,ఫల్గునమ్, త్రాయస్వ." ఇతి అవదత్ = "అప్పుడు అర్జునుణ్ణి రక్షించు." అని

అన్నాడు.

మయా, చ, తథా,ఇతి, ఉక్తమ్,తస్మాత్= నేను కూడా "అలాగే" అని అన్నాను. కాబట్టి,

ధర్మజః, భ్రాతృభిః, సహ, భద్రమ్, యేన,ఆప్నోతి, తత్, కరణీయం, మయా, అద్య, =

ధర్మరాజు తన తమ్ముళ్ళతో సహ మేలు పొందేటట్లు చేయాలి నేను ఇప్పుడు.

(చింతయిత్వా = ఆలోచించుకొని )

గచ్ఛంతం భాగినేయా న్నను కురునృపతి ర్గూఢ మాశ్రిత్య వేషమ్,
సత్కారై ర్వంచయిత్వాஉ కురుత సహబలై ర్మాం స్వకీయం దురాత్మా
సంధాతుం సజ్జనానాం ప్రియ మనృజుకృతి ర్వంచకో వంచనీయః
తస్మా దుత్సాహభంగం శ్రుతికటువచనైః సూతజస్యాద్య కుర్యామ్. 230

భాగినేయాన్, గచ్ఛంతమ్, మామ్ = నా మేనల్లుళ్ళ దగ్గరకు పోతున్న నన్ను,
దురాత్మా, కురు-నృపతిః, గూఢమ్, వేషమ్, ఆశ్రిత్య, = దుర్మార్గుడైన దుర్యోధనుడు,
మారువేషం వేసుకొని,
సత్కారైః, వంచయిత్వా, నను, బలైః, సహ, స్వకీయమ్, అకురుత! = సత్కారాలతో
నన్ను మోసగించి గదా, సైన్యాలతో సహ తనవాడిగా చేసుకొన్నాడు!
సత్-జనానామ్, ప్రియమ్, సంధాతుమ్, న-ఋజు-కృతిః, వంచకః, వంచనీయః= మంచి
వాళ్ళకు మేలు చెయ్యాలంటే, వక్రచేష్టలు చేసే మోసగాడిని మోసం చేయవచ్చు.
తస్మాత్,శ్రుతి-కటు-వచనైః,అద్య, సూతజస్య, ఉత్సాహ-భంగమ్,కుర్యామ్=అందుకని,
చెవికి వెగటుగా ఉండే మాటలతో నేడు కర్ణుడికి ఉత్సాహం పోగొట్టుతాను.
*ఛందస్సు : స్రగ్ధర . లక్షణం : మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*
*ఈ పద్యానికి మూలం లేదు. ఏదో నా పైత్యం దొర్లినట్లున్నది.*

*ఈ వంచన కథ ఏమిటంటే* – *పాండవులకు యుద్ధంలో సాయపడటానికి నకులసహదేవుల మేనమామ ఐన మద్రదేశరాజు శల్యుడు తన సైన్యంతో వస్తున్నాడు. ఈ సంగతి తెలుసుకొని దుర్యోధనుడు తన వాళ్ళతో కలిసి మారువేషంలో వెళ్ళి శల్యుడు వచ్చే మార్గంలో అన్నిచోట్లా అద్భుతమైన విడిది సౌకర్యాలు కల్పించాడు. వాటికి ఆనందించిన శల్యుడు అవన్నీ ధర్మరాజు పంపిన మనుషులే చేసారనుకొని, 'నా కీ సర్వసౌకర్యాలు కల్పించిన వాళ్ళకు ఏ బహుమతి అడిగినా ఇస్తాను.' అన్నాడు. మారువేషంలో ఆ పక్కనే ఉన్న దుర్యోధనుడు వెంటనే కనబడి, తానెవరో చెప్పి, 'నేనే నీకివన్ని చేసాను. నీమాట నిలబెట్టుకో. యుద్ధంలో నా పక్షాన ఉండు.' అన్నాడు. శల్యుడు ఒప్పుకొని ధర్మరాజును కలిసి నీ దగ్గరకు వస్తానని చెప్పి దుర్యోధనుడిని పంపివేసాడు. తరువాత శల్యుడు ధర్మరాజును చూడటానికి వెళ్ళి జరిగిన సంగతి చెప్పాడు. ధర్మరాజు సరేనని, రాబోయే యుద్ధంలో దుర్యోధనుడు శలుడిని కర్ణుడికి సారథిగా ఉండుమంటాడనీ, ఆ సమయంలో కర్ణుడి*

*ఉత్సాహాన్ని నీరుగార్చి అర్జునుడిని కాపాడాలనీ కోరాడు. శల్యుడు దానికి అంగీకరించాడు. ఇప్పుడలాగే జరగబోతుంది.*
*మనవాడిలాగానే ఉంటూ లోపల లోపల మనకు కీడు చేసే వాణ్ణి గురించి తెలుగులో శల్యసారథ్యం అనే మాట బాగా ప్రసిద్ధం.)*

అహమస్మిన్ కమపి దోషం న పశ్యామి.**(పరిక్రమ్య, ప్రకాశమ్)**
ఇదం కర్ణస్య శిబిరమ్. కో ఉ త్ర? సుయోధనప్రార్థితో మద్రరాజః
సర్వసాధనయుక్తం రథం సజ్జ మానీయ ప్రతీక్షతే ఇతి కర్ణాయ
నివేద్యతామ్.

అహమ్, అస్మిన్, కమ్, దోషమ్,అపి, న, పశ్యామి = నాకు ఇందులో ఏమీ తప్పు కనబడటంలేదు.
(పరిక్రమ్య, ప్రకాశమ్ = ముందుకు నడిచి, ప్రకాశంగా)
ఇదమ్, కర్ణస్య, శిబిరమ్. కః, అత్ర? = ఇదిగో, కర్ణుడి శిబిరం. ఎవరక్కడ?
సుయోధన-ప్రార్థితః, మద్ర-రాజః = దుర్యోధనుడు కోరగా, శల్యుడు,
సర్వ-సాధన-క్తమ్,రథమ్,సజ్జమ్,ఆనీయ,ప్రతీక్షతే,ఇతి,కర్ణాయ,నివేద్యతామ్= అన్ని సాధనాలతో ఉన్న రథాన్ని సిద్ధంచేసి తెచ్చి ఎదురుచూస్తున్నాడని కర్ణుడితోచెప్పు.

కర్ణః **(ప్రవిశ్య, సహర్షమ్)** అహో! మద్రేశ్వర! సుకృతీ ఖల్వహమ్!
**(పరిష్వజ్య)** కృత మేవాద్య మన్యే మిత్రకార్యమ్.

**ధాతా యథా పురహరస్య హరస్య యంతా**
**శక్రస్య మాతలి రివాసురసంగరేషు,**
**శ్రీకృష్ణసారథిక మింద్రసుతం జయిష్ణోః**
**యంతా ఉ సి మే త్వ, మధునా రిపవో హతాశాః.** 231

(ప్రవిశ్య, స-హర్షమ్ = ప్రవేశించి, సంతోషంతో )
అహో!మద్ర-ఈశ్వర!అహమ్, సుకృతీ,ఖలు!=ఓహో! మద్రరాజా!నేను పుణ్యవంతుడను

సుమా!

(పరిష్వజ్య = కౌగిలించుకొని)

అద్య, మిత్ర-కార్యమ్, కృతమ్, ఏవ, మన్యే = ఈనాడు దుర్యోధనుడి కోసం నేను చేయవలసిన పని ఐనట్లే అనుకొంటా.

పుర-హరస్య, హరస్య, ధాతా, యథా, యంతా = మూడు రాక్షసనగరాలనూ ధ్వంసంచేసే శివుడికి బ్రహ్మ సారథి ఐనట్లూ,

శక్రస్య, అసుర-సంగరేషు, శక్రస్య, మాతలిః, ఇవ = రాక్షసులతో యుద్ధాలలో ఇంద్రుడికి మాతలిలాగా,

శ్రీకృష్ణ-సారథికమ్, ఇంద్ర-సుతమ్, జయిష్ణోః, మే, త్వమ్, యంతా, అసి. = శ్రీకృష్ణుడు సారథిగా ఉన్న అర్జునుణ్ణి గెలవగోరే నాకు నువ్వు సారథిగా ఉన్నావు.

అధునా, రిపవః, హత-ఆశాః = ఇప్పుడు శత్రువుల ఆశలు అణగిపోయినవి.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ.*

*( తారకుడు అనే రాక్షసుడు దేవతల చేతిలో చచ్చాడు. విద్యున్మాలి, తారకాక్షుడు, కమలాక్షుడు, అనే వాడి ముగ్గురు కొడుకులు బ్రహ్మనుగురించి తపస్సుచేసి, తమ ముగ్గురికి మూడు ఎగిరే పురాలు కావాలనీ, అవి ఎవరికీ గెలవటానికి అలవి కాకుండా ఉండాలనీ వరం కోరారు. బ్రహ్మ అలానే వరమిచ్చి, ఆ మూడు పురాలూ ఒకే చోటికి వచ్చినప్పుడు శక్తిమంతుడైన వాడు కూల్చితే మాత్రమే కూలిపోతాయని చెప్పాడు. వాళ్ళు ముగ్గురూ మయుడి చేత తమ ముగ్గురికి మూడు ఎగిరే పురాలను నిర్మింపజేసుకొన్నారు. స్వర్గంలో ఎగిరే బంగారు పురం తారకాక్షుడిది. అంతరిక్షంలో తిరిగే వెండి పురం కమలాక్షుడిది. భూమి మీద తిరిగే ఇనుప పురం విద్యున్మాలిది. వాళ్ళే త్రిపురాసురులు, అంటే మూడు పురాలలో ఉన్న అసురులు. వాళ్ళను గెలవలేక దేవతలు రుద్రుణ్ణి చేరి తమ తమ తేజస్సులలో సగం సగం రుద్రుడికి*

*ఇస్తామనీ, లోకులకు పశుత్వం, రుద్రుడికి పశుపతిత్వం ఇస్తామని, ప్రతిఫలంగా త్రిపురాసురులను నాశనం చెయ్యమనీ ప్రార్థించారు. శివుడు అంగీకరించి సన్నాహాలు చెయ్యమన్నాడు. అప్పుడు దేవతల కోరిక మీద విశ్వకర్మ భూమిని రథంగా చేసాడు. దానికి ఇరుసు సముద్రం. సూర్యుడు, చంద్రుడు చక్రాలు. హిమాలయం, వింధ్యం, అస్తాచలం వివిధ రథభాగాలు. మూడు అగ్నులు కలిసి త్రివేణుకం. అథర్వుడు, అంగిరసులు చక్రరక్షకులు. నాలుగు వేదాలు గుర్రాలు. మేరుపర్వతం ధనుస్సు ఐంది. విష్ణువు బాణం ఐనాడు.*
*బ్రహ్మ సారథిగా ఐనాడు. శివుడు ఆ రథం ఎక్కి, ఆ ధనుస్సు పట్టి, ఆ బాణం పాశుపతమహాస్త్రంగా సంధించి, మూడు నగరాలు ఒకే రేఖలోకి రాగానే ప్రయోగించి వాటిని ధ్వంసం చేసాడు. )*

అపి చ ,

**మూర్ధాభిషిక్తోహ మయం తు సూతః**
**ఇతి ప్రభో త్వం వ్రజ మా జుగుప్సామ్.**
**అద్యేత్థ మావా వభవావ బంధూ**
**ఉభా వపి స్వీకృతసూతవృత్తీ.** 232

(అపి, చ, = అదీ గాక,

అహమ్, మూర్ధ-అభిషిక్తః, అయమ్, తు, సూతః,ఇతి = ' నేను పట్టాభిషేకం జరిగిన రాజును, ఇతడేమో సూతుడు.' అనిం
త్వమ్, జుగుప్సామ్, మా, వ్రజ, ప్రభో! = నీవు వెగటు పడవద్దు రాజా!
అద్య, ఇత్థమ్, ఆవామ్, ఉభౌ, అపి, స్వీకృత-సూత-వృత్తీ, బంధూ, అభవావ = నేడు, ఈలాగున, మనిద్దరం కూడ సూతవృత్తిని చేపట్టి, బంధువులమైనాము.

*ఛందస్సు : ఉపజాతి . 1, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 2, 4 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

**యంతా చే న్మమ తు త్వ మశ్వహృదయజ్ఞాత్రగ్రణీః కృష్ణవత్,**
**కా శంకా యుధి జేతు మర్జున, మతః కిం వాంఛనీయమ్ పరమ్?**
**త్వత్సారథ్యమహోజ్జ్వలే మయి హతా నామాహితా అద్య తే,**
**యద్రాజ్ఞ స్త్వయి గౌరవం త్వమకరో స్తత్పూర్ణశః సార్థకమ్.** 233

**కృష్ణవత్, అశ్వహృదయ-జ్ఞాతృ-అగ్రణీః, త్వమ్ = కృష్ణుడిలాగ, అశ్వహృదయవిద్య తెలిసిన వాళ్ళలో అగ్రగణ్యుడవైననీవు ,**

**మమ, తు, యంతా, చేత్ = నాకుగనుక సారథివైతే,**

**యుధి, అర్జునమ్, జేతుమ్, శంకా,కా? = యుద్ధంలో అర్జునుడిని గెలవటానికి అనుమాన మేమిటి?**

**అతః, పరమ్, వాంఛనీయమ్, కిమ్? = ఇంతకంటే కోరుకోవలసినది ఏమిటి?**

**మయి,త్వత్-సారథ్య-మహా-ఉజ్జ్వలే = నేను నీ సారథ్యంతో వెలిగిపోతూ ఉంటే,**

**అద్య, తే, అహితాః, హతాః, నామ = నేడు ఆ శత్రువులు చచ్చారన్న మాటే.**

**రాజ్ఞః, త్వయి, గౌరవమ్, యత్, తత్, త్వమ్, పూర్ణశః, సార్థకమ్, అకరోః = రాజుకు నీ పట్ల ఉన్న గౌరవాన్ని నీవు పూర్తిగా సార్థకం చేసావు!**

*ఛందస్సు : శార్దూలం. లక్షణం – మ స జ స త త గ. 12 తరువాత యతి.*

**శల్యః** **(కృతకహర్షేణ)** సూతనందన! మహాత్మభి స్తై రావయోః కథ మౌపమ్యం భవతి? అథవా రథారోహకత్వరథచోదకత్వాభ్యాం సాధర్మ్య మస్త్యేవ.

**(కృతక-హర్షేణ = లేని సంతోషం నటిస్తూ)**

**సూత-నందన! మహా-ఆత్మభిః, తైః, ఆవయోః, కథమ్, ఔపమ్యమ్, భవతి ? = కర్ణా! మహాత్ములు, వాళ్ళతో మనకు ఎట్లా పోలిక ఉంటుంది ?**

అథ,వా, రథ-ఆరోహకత్వ, రథ-చోదకత్వాభ్యామ్, సాధర్మ్యమ్, అస్తి, ఇవ = కాదంటే, రథం ఎక్కటం, రథం నడపటం అనే వాటి వల్ల పోలిక ఉండేటట్లుంది.

**కర్ణః** **(సస్మితం)** ఆస్తాం దివ్యానాం కథా. కిమావాం కృష్ణార్జునాభ్యా మపి న తుల్యౌ?

(స-స్మితమ్ = చిరునవ్వుతో)

దివ్యానామ్, కథా, ఆస్తామ్. =దేవతల మాట ఉండనీ.

ఆవామ్,కృష్ణ-అర్జునాభ్యామ్, అపి,న,తుల్యౌ,కిమ్?=మనమిద్దరము, కృష్ణార్జునులకైనా సమానులం కామా ఏం ?

**శల్యః** కృష్ణార్జునాభ్యాం దివ్యాన్ తుల్యీకర్తుమేవ మమ సంశయః. క్వ పున రావాం మర్త్యౌ ?

కృష్ణ-అర్జునాభ్యామ్, దివ్యాన్, తుల్యీకర్తుమ్, ఏవ, మమ, సంశయః. = కృష్ణార్జునులతో దేవతలను సాటిచెయ్యాలంటేనే నాకు సందేహం.

మర్త్యౌ, ఆవామ్,క్వ, పునః ? = ఇంక, మనుష్యులం మనమెక్కడ ?)

**కర్ణః** **(సానంగీకారమ్)** సఖే! భవద్విధానా మభిమానినా మేవం శత్రు ప్రశంసా న యుజ్యతే.

**యథా కిరీటీ సమరే పరాక్రమీ**
**కృష్ణో యథా వా రథచోదనే కృతీ,**
**తథాహ మీశే భవితుం , త్వమీశిషే,**
**తాభ్యాం కథం సామ్య న సామ్య మావయోః?** 234

(స-న-అంగీకారమ్ = అసమ్మతిని సూచిస్తూ)

సఖే! భవత్-విధానామ్, ఏవమ్, శత్రు-ప్రశంసా,న, యుజ్యతే = మిత్రమా! మీబోటివాళ్ళకు, ఇలా శత్రువులను పొగడడం బాగుండదు.

కిరీటీ, సమరే, యథా, పరాక్రమీ, కృష్ణః, రథ-చోదనే, యథా, కృతీ= అర్జునుడు యుద్ధంలో ఎట్లా పరాక్రమిస్తాడో, కృష్ణుడు రథం నడపటంలో ఎలా నేర్పరో, తథా, భవితుమ్, అహమ్, ఈశే, త్వమ్, ఈశిషే = అలా ఉండటానికీ నాకు చేతనౌను, నీకు చేతనౌను.

సౌమ్య! తాభ్యామ్, ఆవయోః, సామ్యమ్, కథమ్, న ? = సుమతీ! వాళ్ళతో మనిద్దరికి పోలిక ఎందుకు ఉండదు ?

*ఛందస్సు : ఉపజాతి . 1, 3 పాదాలు వంశస్థం- జ త జ ర .   2, 4 పాదాలు ఇంద్రవంశం- త త జ ర . )*

**శల్యః** రాధేయ! యథా కృష్ణోవా తస్మాదప్యధికశో వా, అహం రథం నేతుం శక్నోమి నామ, సవ్యసాచీవ యోద్ధుం తు త్వం న శక్తః.

రాధేయ! కృష్ణః, యథా,వా, తస్మాత్, అపి, అధికశః, వా = కర్ణా! కృష్ణుడి లాగానో, అతని కంటె ఎక్కువ బాగానో,

అహమ్, రథమ్, నేతుమ్,శక్నోమి, నామ! = నేను రథం నడపగలుగుతా ననుకో

సవ్యసాచీ, ఇవ, యోద్ధుమ్, తు, త్వమ్, న, శక్తః = సవ్యసాచి లాగా యుద్ధం చేయటానికి మాత్రం నువ్వు చాలవు.

**కర్ణః** మద్రరాజ! కిం మాం భీష్మ మివ వా ద్రోణ మివ వా పశ్యసి, యౌ బహూక్త్వా కించిద ప్యకృత్వైవ గతౌ?న మన్యస్వేద మాత్మశ్లాఘన మితి. త్వమేవ ద్రక్ష్యసి!

(మద్ర-రాజ!యౌ, బహు,ఉక్త్వా, కిమ్,చిత్,అపి, అకృత్వా, ఏవ, గతౌ = శల్యా! ఎంతో

చెప్పుకొని, ఇంత కూడ చెయ్యకుండానే పోయిన

భీష్మమ్,ఇవ,వా, ద్రోణమ్,ఇవ, వా,మామ్, పశ్యసి, కిమ్? = భీష్ముడి లాగానో, ద్రోణుడి లాగానో నన్ను చూస్తున్నావా ఏం?

ఇదమ్, ఆత్మ-శ్లాఘనమ్,ఇతి, న, మన్యస్వ. త్వమ్, ఏవ, ద్రక్ష్యసి = ఇది నన్ను నేనే పొగడుకోవటం అని అనుకోకు. నువ్వే చూస్తావు.

**శల్యః** (సోత్ప్రాసమ్) కథం న ద్రక్ష్యామి? పశ్యామ్యేవ, ఏతావంతి దినాని.

(స-ఉత్ప్రాసమ్ = హేళనగా)

కథమ్, న, ద్రక్ష్యామి ? పశ్యామి, ఏవ,ఏతావంతి, దినాని = ఎట్లా చూడకుండా ఉంటా చూస్తూనే ఉన్నా ఇన్ని నాళ్ళ నుండి.)

**కర్ణః** భవతు, పశ్య.

గ్రీష్మే దవాగ్ని ర్విపినం యథా , తథా
ధక్ష్యామి కౌంతేయబలం సఫల్గునమ్,
నభశ్చరప్రస్తవనీయవిక్రమో
నిర్యాతయిష్యే ఋణమద్య భూపతేః 235

భవతు, పశ్య = సరే,కానీ. చూడు.

గ్రీష్మే, దవ-అగ్నిః, విపినమ్, యథా, తథా = ఎండ కాలంలో కారుచిచ్చు అడవిని ఎట్లా కాలుస్తుందో,

స-ఫల్గునమ్, కౌంతేయ-బలమ్, ధక్ష్యామి = అట్లా అర్జునుడితో సహా, పాండవుల

సైన్యాన్ని కాల్చివేస్తా.

నభః-చర-ప్రస్తవ-నీయ-విక్రమః, అద్య, భూపతేః, ఋణమ్, నిర్యాతయిష్యే = దేవతలు మెచ్చే పరాక్రమంతో, ఇవ్వాళ నా రాజు ఋణం తీర్చుకొంటా.

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 4 పాదాలు ఇంద్రవంశం – త త జ ర , 3 వ పాదం వంశస్థం – జ త జ ర . )*

**శల్యః** కర్ణ! కిమేతైర్వికత్థనవాక్యైః? త్వయా కోపి న జేతవ్యః.

**యదా భీమో భీమః పరిపతతి భీమోరుగదయా,**

**యదా ౨ సహ్యేషూన్స్తే వికిరతి వపుష్యాశు విజయః,**

**తదా యుద్ధ్యేథాశ్చే త్తదల మధునా కిం ప్రలపనై-**

**ర్న కిం గాణ్డీవజ్యాక్వణనమపి తే ధాస్యతి భయమ్?** 236

కర్ణ! ఏతైః, వికత్థన-వాక్యైః, కిమ్ ? త్వయా, కః, అపి, న, జేతవ్యః = కర్ణా! ఈ డంబం మాటలతో ఏం పని ? నువ్వు ఎవరినీ గెలవనక్కరలేదు –

భీమ-ఉరు-గదయా, భీమః, భీమః, యదా, పరిపతతి = భీకరమైన పెను గదతో భయంకరుడైన భీముడు మీదపడ్డప్పుడూ,

అసహ్య-ఇషూన్, తే, వపుషి, విజయః,ఆశు, వికిరతి, యదా = ఓర్చుకోలేని బాణాలను నీ ఒంట్లోకి అర్జునుడు వేగంగా గుప్పించినప్పుడూ,

తదా, యుద్ధ్యేథాః, చేత్, తత్, అలమ్. = అప్పుడు, పోరాడావంటే చాలు.

అధునా, ప్రలపనైః, కిమ్ ? = ఇప్పుడు వాగటాలు ఎందుకు ?

గాణ్డీవ-జ్యా-క్వణనమ్, అపి, తే, భయమ్, ధాస్యతి, న, కిమ్ ? = గాండీవం నారి మోత సైతం నీకు బెదురు పుట్టించదా ఏం ?

*ఛందస్సు : శిఖరిణి. లక్షణం: య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

కర్ణః **(ఆత్మగతమ్)** కింన్విదం? అసౌ ప్రారంభాదేవానిష్టాలాపీ! అతః పరం కింవిధో భవిష్యతి వా! **(ప్రకాశం, సరోషమ్)** శల్య! కిమయ మేవోపదేశ స్త్వయా మమ సారథినా కర్తవ్యః? అన్యసారథ్యేనాపి హ్యస్తనయుద్ధే బహూనజయం నను! త్వా మేవం దుష్టబుద్ధి మజానతా రాజ్ఞా మమ సారథ్యాయ నియుక్తో ఒ సి. గోముఖవ్యాఘ్ర!

(ఆత్మగతమ్ = తనలో తాను)

కిమ్, ను, ఇదమ్! అసౌ, ప్రారంభాత్, ఏవ, న-ఇష్ట-ఆలాపీ ? = ఏంటి ఇదీ? ఇతను మొదటినుండే ప్రతికూలంగా మాట్లాడుతున్నాడు !

అతః, పరమ్, కిమ్-విధః, భవిష్యతి, వా? = ఇక ముందు ఎట్లా ఉండబోతాడో, ఏమో !

(ప్రకాశమ్, స-రోషమ్ = ప్రకాశంగా, రోషంగా)

**నిశ్శంకం నౌషి మచ్ఛత్రుం**
**సారథి ర్మమ సన్నపి**
**పరం రాజ్ఞో ఒ నురోధాత్త్వం**
**నామునా ఖణ్డితో ఒ సినా.** 237

మమ, సారథిః, సన్, అపి, నిః-శంకమ్, మత్-శత్రుమ్, నౌషి = నాకు సారథివై ఉండి కూడ, జంకు లేకుండా , నా శత్రువును పొగడుతున్నావు .

పరమ్, రాజ్ఞః, అనురోధాత్, త్వమ్, అమునా, అసినా, న, ఖణ్డితః = కేవలం రాజుతో మొగమాటం కొద్దీనే నిన్ను ఈ కత్తిపెట్టి నరకలేదు.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**శల్యః** అంగరాజ! కోత్ర మమ దోషః? రథిహితోపదేశస్తు సారథే ర్విహిత ఏవ ధర్మః. కుపితేపి త్వయి,నాహ మనుసరణీయం ధర్మం త్యజామి. త్యక్త్వా లోకనిందాం కథం సహే?

అంగరాజ! అత్ర, మమ, దోషః, కః ? = కర్ణా! ఇందులో నా తప్పు ఏమిటి ?
రథి-హిత-ఉపదేశః, తు, సారథేః, విహితః, ధర్మః, ఏవ = రథికుడికి
హితం ఉపదేశించటమన్నది సారథికి నిర్దిష్టధర్మమే.
త్వయి, కుపితే, అపి, అహమ్, అనుసరణీయమ్, ధర్మమ్, న, త్యజామి = నీవు
కోపపడ్డా సరే, నేను అనుసరించ్వలసిన ధర్మాన్ని వదలను.
త్యక్త్వా, లోక-నిందామ్, కథమ్, సహే ? = వదలి, లోకంలో నిందను ఎట్లా సహిస్తా ?

ఉచ్ఛిష్టభోజనబలా న్మద మేత్య కాకో
డీనేషు హంసపతినైవ పణం విధాయ,
వార్ధే రుప ర్యుదభిధావ్య, పత న్నశక్త్యా
తేనైవ రక్షిత ఇతి ప్రథితా కథైకా. 238

ఉచ్ఛిష్ట-భోజన-బలాత్, మదమ్, ఏత్య, కాకః = ఎంగిళ్ళు తింటే వచ్చిన బలంతో
పొగరెక్కిన కాకి,
హంస-పతినా, ఏవ, డీనేషు, పణం, విధాయ = హంసలలో పెద్ద దానితోటే మరీ,
రకరకాలుగా ఎగరటంలో పందెం పెట్టుకొని,
వార్ధేః, ఉపరి, ఉదభిధావ్య, అశక్త్యా, పతన్ = సముద్రం మీద ఎత్తుగా పైకి ఎగిరి,
చేతకాక పడిపోతూ,
తేన, ఏవ, రక్షితః, ఇతి, ఏకా, కథా, ప్రథితా = ఆ హంస చేతనే రక్షించబడింది, అని ఒక
ప్రసిద్ధ కథ ఉంది .

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

*( ఈ కథను హంసకాకీయం లేక హంసకాకీయోపాఖ్యానం అంటారు. ఇక్కడ తెలుగు మూలనాటకంలో పద్యం లేదు. సంస్కృతభారతంలో 45 శ్లోకాలలోఉన్నది ఈ కథ. ఎగరటంలో దాదాపు 15 రకాలను చెప్పింది అక్కడ కాకి. తిక్కన తెలుగు భారతంలో 28 గద్యపద్యాలతో, మూలానికి తీసిపోని రీతిలో ఉన్న ఇది, ఒక రమణీయఘట్టం.*

*ఇక్కడే, వాయసము అనటానికి వాయసుడు అని తిక్కనగారు విశేషంగా వాడారు.)*

స్మరామి తాం కథా మద్య , త్వా మర్జునేన యోద్ధు ముద్యుక్తం
దృష్ట్వా. కిమయం ఫల్గునో వా అస్య విక్రమో వా నూతన స్తవ?

అర్జునేన, యోద్ధుమ్, ఉద్యుక్తమ్, త్వామ్, దృష్ట్వా = అర్జునుడితో యుద్ధానికి సిద్ధపడ్డ నిన్ను చూసి

అద్య, తామ్, కథామ్, స్మరామి = ఇప్పుడు ఆ కథ గుర్తు చేసుకొంటున్నా.

అయమ్, ఫల్గునః, వా, అస్య, విక్రమః, వా, తవ, నూత్నః, కిమ్ ? = ఈ అర్జునుడు గానీ, ఇతని పరాక్రమంగానీ, నీకు కొత్తా ఏం?

ఏకోఽజయన్ను స గోగ్రహణాహవే వః!
త్వత్సోదరో ఽ పి నిహతః కిము తత్ర నాసీః?
కిం విస్మృతం వద , వనే త్వయి కాందిశీకే ,
గంధర్వబద్ధకురురాజ మమోచయత్ కః? 239

గో-గ్రహణ-ఆహవే, సః, ఏకః, వః, అజయత్, నను! = ఆవులను పట్టుకొన్నప్పటి యుద్ధంలో, అతడొక్కడే మిమ్మల్ని గెలవలేదా?

త్వత్-సోదరః, అపి, నిహతః, తత్ర, న, ఆసీః, కిము ? = నీ తమ్ముడిని కూడా చంపాడు. అక్కడ నువ్వు లేవా ఏం?

వనే, త్వయి,కాందిశీకే, గంధర్వ-బద్ధ-కురు-రాజమ్,కః,అమోచయత్?=అడవిలో, నీవు పారిపోయినప్పుడు, గంధర్వులు కట్టిపడేసిన కౌరవరాజును విడిపించింది ఎవరు?

విస్మృతమ్, కిమ్, వద = మరచిపోయావా ఏం, చెప్పు !

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

*(1.పాండవులు వనవాసంలో ఉండగా వాళ్ళముందు తన వైభవం ప్రదర్శించి వాళ్ళను ఉడికించాలని దుర్యోధనుడు వాళ్ళున్న అడవిలోనే ఉన్న తమ ఘోషాలను , అంటే, ఆవులమందలు ఉన్న చోటులను చూడాలనే నెపంతో వెళ్ళి పాండవులకు సమీపంలో*

*విడిది చేసాడు. అదే ఘోషయాత్ర. అక్కడ చిత్రసేనుడనే గంధర్వరాజుతో గొడవ జరిగి కౌరవులందరూ గంధర్వులకు బందీలుగా చిక్కారు. కర్ణుడు పారిపోయాడు. ధర్మరాజు భీమార్జునులను పంపి గంధర్వుల బారినుండి దుర్యోధనుణ్ణి విడిపించి పంపాడు.*

*2. పాండవులు విరాటనగరంలో అజ్ఞాతవాసంలో ఉండగా, వాళ్ళను బయట పెట్టాలని దుర్యోధనుడు ఆ నగరానికి దక్షిణంగా విరాటుని ఆవులను పట్టుకోవటానికి సుశర్మను పంపి, ఆ మరునాడు ఉత్తరాన ఉన్న విరాటుని ఆవులను తానే పట్టుకొన్నాడు. ఆ సందర్భంగా, అర్జునుడు ఒక్కడే వచ్చి కౌరవులనందరినీ గెలిచాడు. ఆ యుద్ధంలో కర్ణుడి తమ్ముడు,సంగ్రామజిత్తు అనేవాడు అర్జునుడి చేతిలోచచ్చాడు.)*

తస్మా దధునాపి తవ హితం శృణు.
**శలభో నభవార్జునాస్త్రవహ్నౌ**
**భయహేతు స్సతు తే, స తే న భీతః.**
**రథ మేష నయా, మ్యపాండవార్థం**
**యతమాన స్తు ముమూర్షసి స్వయం చేత్** 240

**తస్మాత్, అధునా, అపి, తవ, హితమ్, శృణు = కాబట్టి, ఇప్పటికైనా, నీకు మేలుమాట విను.**

**అర్జున-అస్త్ర-వహ్నౌ,శలభః, మా,భవ= అర్జునుడి అస్త్రాల మంటకు మిడుతవు కావద్దు.**
**సః., తు,తే, భయ-హేతుః = అతడు మాత్రం నీకు భయం పుట్టిస్తాడు.**
**సః, తే, న, భీతః = అతడు నీకు భయపడడు.**
**అ-పాణ్డవ-అర్థం, యతమానః, స్వయం, తు, ముమూర్షసి,చేత్ = 'పాండవులను లేకుండా చేయాలి' అనే ప్రయత్నంలో, నీకు నీవే చావాలని నీవు కోరుకొంటున్నట్లైతే, ఏషః, రథం, నయామి = ఇదుగో రథాన్ని పోనిస్తున్నాను.**

*ఛందస్సు : వైతాళీయం (శిఖలీల) అనే ఉపజాతి.*
*లక్షణం : బేసి పాదాలు – స స జ గ గ , సరి పాదాలు – స భ ర య .*

కర్ణః (పరిశీల్య ఆత్మగతం) మనశ్శల్యాయమానానా మస్య
ప్రతికూలవచనానా ముపరి దుర్నిమిత్తాని చ భవంతి.
(ప్రకాశమ్) నను హిత ముపదిశసి!

(పరిశీల్య, ఆత్మగతమ్ = పరిశీలించి చూసి, తనలో తాను)

మనః-శల్యాయమానానామ్, అస్య, ప్రతికూల-వచనానామ్, ఉపరి = మనసుకు ముళ్ళలాగా గుచ్చుకొన్నట్లున్న ఇతని వ్యతిరేకపు మాటలకు తోడుగా,

దుః-నిమిత్తాని, చ, సంభవంతి = చెడు శకునాలు కూడ ఔతూ ఉన్నాయి.

(ప్రకాశమ్)

నను, హితమ్, ఉపదిశసి ! = మేలుమాట చెపుతున్నావేం!

హితవ్యాజా న్నీచ! ప్రలపసి వచః కర్ణపరుషమ్,
గృహాంతర్మధ్యస్థాహిరివ హి నియుక్తో మమ రథే!
రిపుస్తోత్రైః కామం జనయసి మమోత్సాహ శమనమ్,
సురాపానం కింవా కృతమనుచితంనైవ తవ తత్. 241

నీచ! హిత-వ్యాజాత్, కర్ణ-పరుషమ్, వచః, ప్రలపసి = నీచుడా! హితం అనే వంక పెట్టుకొని, చెవులకు కటువైన మాటలు అంటున్నావు.

గృహ-అంతః-మధ్యస్థ-అహిః, ఇవ, మమ, రథే, నియుక్తః, హి! = ఇంటి మధ్యలో చేరిన పాము లాగా నా రథంలో చేరావు గదా!

రిపు-స్తోత్రైః, మమ, కామమ్, ఉత్సాహ-శమనమ్, జనయసి = శత్రువు పొగడ్తలతో నాకు ఎంతో ఉత్సాహ భంగాన్ని కల్గిస్తున్నావు.

సురా-పానమ్, కృతమ్, కిమ్, వా? తత్, తవ, న-ఉచితమ్, న, ఏవ = సారాయి తాగావా ఏం ? అది నీకు తప్పు కానే కాదు.

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

మద్రేషు సర్వేషాం కాదంబరీపానం బాలపాన మివేతి శ్రూయతే.
కిం సురామత్తో ఽ సి యన్నిర్మర్యాదంజల్పసి?అపిచ భో!
అవిజ్ఞాతకర్ణసామర్థ్య!

మద్రేషు, సర్వేషామ్, కాదంబరీ-పానమ్, బాల-పానమ్, ఇవ, ఇతి, శ్రూయతే = మద్రదేశంలో, కల్లు తాగటం అనేది పిల్లలు ఉగ్గు తాగినట్లే అని వింటూ ఉంటాం.

సురా-మత్తః, కిమ్, యత్, నిః-మర్యాదమ్, జల్పసి ? = కల్లు తాగి మత్తెక్కి ఉన్నావా ఏం, మర్యాద లేకుండా మాట్లాడుతున్నావు ?

అపి,చ,భో!అ-విజ్ఞాత- కర్ణ-సామర్థ్య!= ఐనా, ఓయీ కర్ణుడి శక్తి ఏంటో తెలియని వాడా!

**నేహే ఽ వలంబన మహం సమరే పరేషామ్,**
**ఉత్సాహభంగ మసకృత్ కురు వా యథేష్టమ్,**
**నాగాస్త్రభార్గవశరౌ మహితౌ మమాభ్యాం**
**హన్మ్యర్జునం, మురహరిం చ ; న సంశయోఽస్మిన్.** 242

అహమ్, సమరే, పరేషామ్, అవలంబనమ్, న, ఈహే = నేను యుద్ధంలో మరొకరి సాయాన్ని కోరను.

యథా-ఇష్టమ్, అసకృత్, ఉత్సాహ-భంగమ్, కురు, వా = ఇష్టం వచ్చినట్లు పెక్కు మార్లు ఉత్సాహభంగం చేస్తే చేసుకో గాక!

మమ,మహితౌ,నాగాస్త్ర-భార్గవశరౌ=నాకు గొప్పవైన నాగాస్త్రము, భార్గవాస్త్రము, ఉన్నాయి.

ఆభ్యామ్, అర్జునమ్, మురహరిమ్, చ, హన్మి = వీటితో అర్జునుడిని, కృష్ణుడిని కూడ చంపుతాను.

అస్మిన్, సంశయః, న = దీనిలో అనుమానం లేదు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

*( అర్జునుడు అగ్ని దేవుడిచేత ఖాండవం/ఖాండవప్రస్థం అనే అడవిని కాల్పిస్తుండగా, ఆ అడవిలో ఉన్న  అశ్వసేనుడనే సర్పం తన తల్లిని ఎత్తుకొని పైకెగిరి తప్పించుకొనిపోతుంటే అర్జునుడు వాడి తోకను నరికాడు. ఆ తోక వాడి తల్లితోపాటు మంటలలో పడి కాలిపోయింది. ఆ పగ మనసులో పెట్టుకొని ఆ సర్పం, అస్త్రరూపంలో కర్ణుణ్ణి చేరి యుద్ధంలో తనను గనుక అర్జునుడిపై వేస్తే అర్జునుడిని చంపుతా నన్నది. కర్ణుడు దానిని అర్జునుడికోసం దాచుకొన్నాడు.*
*పరశురాముడి దగ్గర విలువిద్య నేర్చుకొన్నప్పుడు ఆయన కర్ణుణ్ణి మెచ్చుకొని ఇచ్చిన గొప్ప అస్త్రం భార్గవాస్త్రం.  ఈ రెండిటికీ  తిరుగు లేదంటారు.*

**శల్యః** జన్మనైవ సూతాధమస్త్వం. తదుపరి-
**విక్రేతౄణాం కులస్త్రీణా-**
**మంగానా మధిప స్స్వయమ్.**
**అధిక్షేపవచోభ్యస్తే**
**న మే హాని ర్మనాగపి.** 243

జన్మనా, ఏవ, సూత-అధమః, త్వమ్. తత్-ఉపరి = పుట్టుకతోనే ఒక నీచసూతుడివి నీవు.  ఆపైన,

కుల-స్త్రీణామ్, విక్రేతౄణామ్, అంగానామ్, స్వయమ్,అధిపః = ఇంటి ఆడవాళ్ళను అమ్ముకొనే అంగ దేశప్రజలకు స్వయంగా రాజువు.
తే, అధిక్షేప-వచోభ్యః, మే, మనాక్, అపి, న, హానిః = నీ ఆక్షేపపు మాటలవలన నాకు ఇంత కూడ నష్టం లేదు.
*ఛందస్సు : అనుష్టుప్పు.*

కిమేతై రసమర్థాలాపైః? సహస్రకర్ణానాం సహస్రనాగాస్త్రాణి ముంచతామపి గాణ్డీవినః కాపి న శంకా. పర్యవసానం వదామి

శృణు.

విప్రశాపా ద్రథో మంక్ష్య-

త్యాజా వవిఫలాత్ క్షితౌ,

దృప్తో ఽ సి భార్గవస్యాస్త్రైః

తస్య శాప స్తు కిం భవేత్? 244

ఏతైః, అ-సమర్థ-ఆలాపైః, కిమ్ ? = ఈ చేతగాని మాటలతో ఏం పని ?

సహస్ర-కర్ణానామ్, సహస్ర-నాగ-అస్త్రాణి, ముంచతామ్,అపి = వెయ్యి మంది కర్ణులు వెయ్యి నాగాస్త్రాలు వేసినా,

గాణ్డీవినః, కా, అపి, శంకా, న = అర్జునుడికి ఏమీ భయం లేదు.

పర్యవసానం వదామి, శృణు.= చివరకు జరిగేది చెపుతా, విను.

అవిఫలాత్, విప్ర-శాపాత్, ఆజౌ, రథః, క్షితౌ, మంక్ష్యతి = వమ్ము కాని బ్రాహ్మణ శాపంవలన, యుద్ధం జరుగుతుండగా రథం భూమిలో దిగబడుతుంది.

భార్గవస్య,అస్త్రైః,దృప్తః అసి= పరశురాముడియొక్క అస్త్రాలవలన గర్వపడుతున్నావు.

తస్య, శాపః, తు, కిం, భవేత్? = ఆ పరశురాముడి శాపం మరి, ఏమౌతుంది?

*(అస్త్రాలు ఉన్నాయి సరే, అవి పనిచేయవని ఆయనే ఇచ్చిన శాపం ఉందిగా, అది ఎక్కడికి పోతుంది, అని.)*

*ఛందస్సు : అనుష్టుప్పు.*

*( ఒకసారి పొరబాటున కర్ణుడి బాణం తగిలి ఒక ఆవు చచ్చింది. ఆ ఆవు యజమాని ఐన బ్రాహ్మణుడు దుఃఖంతో 'ఎవడిని గెలవాలని నీవు ఈ సాధన చేస్తున్నావో, వాడితో యుద్ధం చేస్తుండగా నీ రథ చక్రం భూమిలో దిగబడి, వాడిచేతిలో నీవే చస్తావు.' అని శపించాడు. కర్ణుడిలాంటి ముఖ్యుడికి ఇంత శాపం ఇచ్చిన కీలకమైన ఈ బ్రాహ్మణుడి పేరును మాత్రం భారతం చెప్పలేదు.*

*పరశురాముడు బ్రాహ్మణులకే తప్ప మరొకరికి, అందునా సూతుడికి, ధనుర్విద్య నేర్పడేమో అనుకొని, కర్ణుడు తనను ఒక బ్రాహ్మణుడిగా చెప్పుకొని ఆయన దగ్గర విలువిద్య నేర్చుకొన్నాడు. ఇంద్రుని పన్నాగంవల్ల చివరలో ఆ విషయం బయట పడింది. పరశురాముడు మండిపడి, 'ఈ విద్య నీకు యుద్ధంలో అతిముఖ్యమైన సమయంలో గుర్తుకు రాదు.' అని శపించాడు. )*

కర్ణః **(ఆత్మగతం)** అర్జునప్రశంసాయా ఈషదపి న బిభేమి. ఆచార్యశాపా చ్చ, బ్రాహ్మణశాపా చ్చ సత్యం బిభేమి. **(ప్రకాశం, అలక్ష్యభావేన)** శల్య! తవ బిభీషికానాం యో బిభేతి తమేవ భర్త్సయ. అథ మౌనేన రథం నయస్వ. మదీయ దివ్యాస్త్రాణి ఫల్గునం హంతు ముత్సుకాని. **(ఉచ్చైస్స్వరేణ)** హే యోధాః!

**(ఆత్మగతమ్ = తనలో )**

**అర్జున-ప్రశంసాయాః, ఈషత్, అపి, న, బిభేమి. = అర్జునుడి పొగడ్తకు ఇంత కూడ భయపడను .**

**ఆచార్య, శాపాత్, చ, బ్రాహ్మణ-శాపాత్, చ, సత్యమ్, బిభేమి = గురువు శాపానికీ, బ్రాహ్మణుడి శాపానికీ నిజంగా భయపడుతున్నా.**

**(ప్రకాశమ్, అ-లక్ష్య-భావేన = పైకి, నిర్లక్ష్యంగా)**

**శల్య! తవ, బిభీషికానామ్,యః, బిభేతి, తమ్,ఏవ,భర్త్సయ=శల్యా! నీ బెదిరింపులకు ఎవడు భయపడతాడో వాడిని భయపెట్టు.**

**అథ, మౌనేన, రథమ్, నయస్వ. = ఇక మాట్లాడకుండ రథం నడుపు.**

**మదీయ-దివ్య-అస్త్రాణి, ఫల్గునమ్,హంతుమ్,ఉత్సుకాని= నా దివ్యాస్త్రాలు అర్జునుడిని చంపటానికి ఉత్సాహంతో ఉన్నాయి.**

**(ఉచ్చైః-స్వరేణ = బిగ్గరగా)**

హే, యోధా! = ఓ యోధులారా!

లీనౌ కృష్ణార్జునౌ క్వాపి
భీతౌ కర్ణపరాక్రమాత్.
తయో ర్దర్శయితృభ్యోఽహం
దాస్యామి బహులం ధనమ్. 245

కర్ణ-పరాక్రమాత్, భీతౌ, కృష్ణ-అర్జునౌ, క్వ, అపి, లీనౌ = కర్ణుడి పరాక్రమానికి భయపడ్డ కృష్ణుడూ, అర్జునుడూ ఎక్కడో, దాగుకొన్నారు.

తయోః, జ్ఞాపయితృభ్యః, అహమ్, బహులమ్, ధనమ్, దాస్యామి = వాళ్ళిద్దరినీ చూపించినవాళ్ళకు నేను చాలా ధనం ఇస్తా.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**శల్యః** రాధేయ! కస్మా త్తవేద మయుక్తవితరణం? కేనాపి న దర్శయితవ్యం ఫల్గునస్య స్థానమ్. చణ్డగాణ్డీవనిక్వాణ శ్చ పుంఖానుపుంఖశరపరంపరా చ స్వయ మేవావేదయతః. గచ్ఛావః.

**(పరిక్రామతః )**

రాధేయ!కస్మాత్,తవ,ఇదమ్,అ-యుక్త-వితరణమ్?=కర్ణా! ఎందుకు నీకీ తగని దానం?

ఫల్గునస్య, స్థానమ్, కేన, అపి, న, దర్శయితవ్యమ్= అర్జునుడున్న చోటు ఏ ఒక్కడూ చూపించవలసిన పని లేదు.

చణ్డ-గాణ్డీవ-నిక్వాణః, చ, పుంఖ-అను-పుంఖ-శర-పరంపరా, చ, స్వయమ్, ఆవేదయతః, గచ్ఛావః = భయంకరమైన గాండీవపు నారి మోతా, ఎడతెరపిలేని బాణాల వరుసా, ఈ రెండూ తామే చెపుతాయి. పోదాం.

(పరిక్రామతః = ఇద్దరూ ముందుకు నడుస్తారు.)

**(నేపథ్యే)**

రాజ్ఞో ఽస్య వాక్యై ర్విపరీతభావై-
ర్మా ప్రాప్నుయా రోష మరిందమాద్య.
యది ప్రియోఽహం తవ మిత్ర! ధార్యా
దృఢా త్వయా శత్రువధైకదీక్షా. 246

(నేపథ్యే = తెరలో)

అరిందమ! = శత్రుమర్దనా!
విపరీత-భావైః, అస్య ,రాజ్ఞః, వాక్యైః, అద్య,రోషమ్, మా, ప్రాప్నుయాః = వ్యతిరేకపు ఉద్దేశాలతో ఉన్న ఈ రాజు మాటలకు ఇప్పుడు నీవు రోషపడవద్దు.
మిత్ర! అహమ్, యది, తవ, ప్రియః, త్వయా, శత్రు-వధ-ఏక-దీక్షా, దృఢా, ధార్యా = మిత్రమా! నేను నీకు ఇష్టమైనవాణ్ణి ఐతే గనుక,
నీవు కేవలం శత్రువులను చంపటం అనే దీక్ష మీదనే గట్టిగా మనసు పెట్టు.

*(ఇవి దుర్యోధనుడు కర్ణుడితో అన్న మాటలు. )*

*ఛందస్సు : ఉపజాతి . 1, 2 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 3, 4 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ*

*( కర్ణుడికి సారథిగా ఉండుమని శల్యుడిని దుర్యోధనుడు అడిగినప్పుడే, తాను తన ఇష్టమైనట్లు మాట్లాడతాననీ, దానికి ఎవ్వరూ అడ్డుచెప్పకూడదనీ, శల్యుడు ఒక నియమం పెట్టాడు. దానిని అడ్డుపెట్టుకొని శల్యుడిట్లా మాట్లాడటాన్ని దుర్యోధనుడు కర్ణుడికి గుర్తు చేస్తున్నాడు. )*

కర్ణః **(స్మృతిమభినీయ, ఉచ్చైః స్వరేణ)** వయస్య! యుద్ధోత్సుకచిత్తత్వా ద్విస్మృతమపి తవ వచనై ర్జ్ఞాపితమ్. అథ

క్షైర ప్యస్య వచనై ర్నోద్వేజితో భవిష్యామి. ఏష కృష్ణార్జునౌ
హత్వా,అహ మాగతః.

**(నిష్క్రాంతౌ)**

**(స్మృతిమ్, అభినీయ, ఉచ్చైః-స్వరేణ = గుర్తు తెచ్చుకొన్నట్లు అభినయించి, బిగ్గరగా)**
**వయస్య! = మిత్రమా!**
**యుద్ధ-ఉత్సుక-చిత్తత్వాత్, విస్మృతమ్,అపి, తవ,వచనైః,జ్ఞాపితమ్= మనసు యుద్ధపు ఉత్సాహంలో ఉండి మరచిపోయాను గాని, నీ మాటలతో గుర్తుకు వచ్చింది.**
**అథ, అస్య, వచనైః, క్షైః, అపి, ఉద్వేజితః, భవిష్యామి = ఇక ఇతని మాటలకు వేటికి కూడా నేను కలత పడను .**
**ఏషః, కృష్ణ-అర్జునౌ, హత్వా, అహమ్,ఆగతః= ఇదిగో, కృష్ణార్జునులను చంపి వచ్చేస్తా.**
**(నిష్క్రాంతౌ = ఇద్దరూ నిష్క్రమిస్తారు.)**

**(తతః ప్రవిశతః కృష్ణార్జునౌ రథస్థౌ)**

**(తతః, రథస్థౌ, కృష్ణ-అర్జునౌ, ప్రవిశతః = ఆ తర్వాత, రథం ఎక్కి ఉన్న కృష్ణార్జునులు ప్రవేశిస్తారు.)**

**అర్జునః** కృష్ణ! గురుపుత్రః ఆవా మపి హతా విత్యేవామన్యత ఇవ!

**అస్మద్యోధాననేకా నపర ఇవ గురు ర్ధుస్తరో౽ హన్మహాస్త్రైః**
**సేనా త్రస్తా ద్రుతా చ, స్వయ మహ మసకృ ద్వ్యాకుల స్తస్య బాణైః,**
**విభ్రాంతి ర్విస్మయ శ్చ ప్రభవతి మమ తస్యాద్య వీక్ష్య ప్రతాపమ్,**
**తేనాత్రైవం నిరుద్ధే మయి, స కిమకరో న్న్వగ్రజం తత్ర కర్ణః! 247**

**కృష్ణ! గురు-పుత్రః, ఆవామ్, అపి, హతౌ, ఇతి, ఏవ, అమన్యత, ఇవ = కృష్ణా! అశ్వత్థామ, మనం కూడా చచ్చామనే అనుకొన్నట్లున్నాడు.**

అపరః, గురుః, ఇవ, దుస్తరః =మరొక ద్రోణుడిలాగా, అతణ్ణి దాటటమే కష్టమయ్యేటట్లు, మహా-అస్త్రైః, అస్మత్-యోధాన్, న-ఏకాన్, అహన్ = గొప్ప గొప్ప అస్త్రాలతో మన యోధులను చాల మందిని చంపాడు.

సేనా, త్రస్తా, ద్రుతా, చ = సైన్యం భయపడింది, పారిపోయింది కూడ.

తస్య, బాణైః, స్వయమ్, అహమ్, అసకృత్,వ్యాకులః= అతని బాణాలకు, సాక్షాత్తు నేనే ఎన్నోసార్లు కళవళపడ్డాను.

అద్య, తస్య, ప్రతాపమ్, వీక్ష్య = ఈ నాడు అతని ప్రతాపం చూసి,

మమ,విభ్రాంతిః,విస్మయః,చ,ప్రభవతి= నాకు విభ్రాంతి,ఆశ్చర్యం కూడ కలుగుతున్నది.

తేన, అత్ర, ఏవం, మయి, నిరుద్ధే = అతనిచేత ఇక్కడ నేను ఇట్లా అడ్డగించబడి ఉంటే,

తత్ర, సః, కర్ణః, అగ్రజమ్, కిమ్, అకరోత్, ను! = అక్కడ ఆ కర్ణుడు అన్నను (ధర్మరాజును) ఏమి చేసాడో ఏమో!

ఛందస్సు : స్రగ్ధర . లక్షణం : మ ర భ న య య య. 7, 7 ల తర్వాత యతులు.

**కృష్ణః** కిరీటిన్! న కిమపి భయం ధర్మజస్య. కించి ద్విశ్ర మ్యైవ కర్ణేన యుధ్యస్వ. తావ ద్భీమాదయ స్తం యోత్స్యంతే.

(కిరీటిన్! ధర్మజస్య, కిమ్,అపి,న, భయం.=అర్జునా! ధర్మరాజుకు ఏమీ భయం లేదు.

కిం,చిత్, విశ్రమ్య,ఏవ, కర్ణేన, యుధ్యస్వ = కొంచెం విశ్రమించే కర్ణుడితో పోరు.

తావత్, భీమ-ఆదయః, తమ్, యోత్స్యంతే = అంతవరకూ భీముడు వాళ్ళు అతనితో యుద్ధం చేస్తారు.

**అర్జునః** **(ఉత్సాహం దర్శయన్)** వయస్య ! గురుపుత్ర పరాక్రమాతి శయప్రశంసాకథాప్రసంగేనైవ మవదం. యావ న్మమ హస్తే గాణ్డీవశ్చ మయి తవానుగ్రహ శ్చాస్తి, తావ న్న విశ్రాంతి

రావశ్యకా.

(ఉత్సాహమ్, దర్శయన్ = ఉత్సాహం చూపిస్తూ)

వయస్య! = మిత్రమా!

గురు-పుత్ర-పరాక్రమ-అతిశయ-ప్రశంసా-కథా-ప్రసంగేన,ఏవమ్,అవదమ్= అశ్వత్థామ పరాక్రమం గొప్పదనాన్ని గురించి మాట్లాడుతూ మాటవరసగా అలా అన్నాను.

యావత్, మమ, హస్తే, గాండీవః, చ, మయి, తవ, అనుగ్రహః, చ, అస్తి, తావత్ = నా చేతిలో గాండీవమూ, నా మీద నీ దయా, ఎంత కాలం ఉంటయో అంత కాలం,

విశ్రాంతిః, న, ఆవశ్యకా = విశ్రాంతి అవసరం లేదు.

శ్రాంతోపి హంతి మదదంతిన ముగ్రసింహో,

విద్రావయామి హరిణా నివ సర్వశత్రూన్,

తూర్ణం నయస్వ రథ మద్య నిహన్మి కర్ణమ్.

బాహ్వో రిదం సమరపర్వ చిరా దభీష్టం 248

ఉగ్ర-సింహః, శ్రాంతః, అపి, మద-దంతినమ్, హంతి = కోపంతో ఉన్న సింహం అలసి ఉన్నాకూడా మదగజాన్ని చంపుతుంది.

సర్వ-శత్రూన్, హరిణాన్, ఇవ, విద్రావయామి = శత్రువులందరినీ లేళ్ళను తరిమినట్లు తరుముతా.

రథమ్, తూర్ణమ్, నయస్వ . = రథం త్వరగా పోనీ.

అద్య, కర్ణమ్ నిహన్మి = ఈ వేళ కర్ణుణ్ణి చంపివేస్తా,

బాహ్వోః, ఇదమ్, సమర-పర్వ, చిరాత్, అభి+ఇష్టమ్ = చేతులకు ఈ పోరిపండుగ, ఎప్పటినుంచో కోరుకొన్నది.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ . )*

**(బాహుముద్యమ్య)** హే పాణ్డవ చమూపతయః ! ఆగచ్ఛతి కర్ణసమరదోహలభుజోగాణ్డీవీ. తిష్ఠత,తిష్ఠత.**(నిరూప్య)** అగ్రజ!

భీమసేన! కస్మా త్త్వం పాదచారీ చరసి? క్వాస్తే మహారాజః?
**(కర్ణం దత్వా)** కిం నామ! 'స రాధేయకృతపరాభవఖేదవికలో
యుద్ధం త్యక్త్వా శిబిరం గతో వయమపి విరథాః శ్రాంతాః క్షతా
అపి కథంచిత్ తిష్ఠామ' ఇతి వదసి? **(శిరః కంపయన్)**
కృష్ణ! తూర్ణం గమ్యతామ్.

**(బాహుమ్, ఉద్యమ్య = చేయి పైకెత్తి)**
**హే! పాండవ-చమూ-పతయః! = ఓ పాండవ సేనాపతులారా!**
**కర్ణ-సమర-దోహల-భుజః, గాణ్డీవీ, ఆగచ్ఛతి. తిష్ఠత, తిష్ఠత = కర్ణుడితో**
**యుద్ధానికి ఉవ్విళ్ళూరే చేతులతో గాండీవి వస్తున్నాడు. నిలవండి, నిలవండి .**
**(నిరూప్య =చూసి, తెలుసుకొని )**
**అగ్రజ! భీమసేన! కస్మాత్, త్వమ్, పాదచారీ, చరసి ? = అన్నా! భీమసేనా! నీవు**
**ఎందుకు రథం లేకుండా నడుస్తూ తిరుగుతున్నావు?**
**మహారాజః, క్వ, ఆస్తే? =మహారాజు ఎక్కడ ఉన్నాడు ?**
**(కర్ణం, దత్వా = చెవి ఒగ్గి )**
**కిమ్, నామ! = ఏమిటీ!**
**'సః, రాధేయ-కృత-పరాభవ-ఖేద-వికలః, యుద్ధమ్, త్యక్త్వా, శిబిరమ్, గతః = ' ఆయన**
**కర్ణుడు  చేసిన పరాభవానికి దుఃఖపడి బాధతో యుద్ధం వీడి శిబిరానికివెళ్ళాడు...'**
**వయమ్, అపి, విరథాః, శ్రాంతాః, క్షతాః, అపి, కథమ్, అపి, తిష్ఠామః", ఇతి, వదసి?=**
**'మేం కూడా రథాలు విరిగి, అలసి, గాయపడి కూడ ఎలాగో నిలిచి ఉన్నాం' అని**
**అంటున్నావా!**
**(స-శిరః-కంపమ్ = తల వంకిస్తూ)**
**కృష్ణ! తూర్ణమ్, గమ్యతామ్ = కృష్ణా! త్వరగా పోవాలి.**

కృష్ణః అయం తవ రథో వాయువేగేన గచ్ఛతి.**(రథచాలనం నాటయతి)**

అయమ్,తవ,రథః,వాయు-వేగేన,గచ్ఛతి=ఇదుగో, నీ రథం గాలివడితో పోతూ ఉంది.

(రథ-చాలనమ్, నాటయతి = రథం తోలినట్లు అభినయిస్తాడు.)

అర్జునః **(రణరంగం పరీక్ష్య, సవిస్మయమ్)** అపి పశ్యసి కృష్ణ!

కర్ణ స్త్రినేత్ర ఇవ భాతి రణే ఒ నిరీక్ష్యో ,
నాహం, వయం షడపి జేతు మముం న శక్తాః,
శ్వో వా జయేమ సుఖినో యది చే త్సజీవాః ;
తస్మా ద్రథం వ్యపనయాద్య జిగీషయాలమ్. 249

(రణ-రంగమ్,పరీక్ష్య,స-విస్మయమ్=యుద్ధ భూమిని పరిశీలించిచూసి,అచ్చెరువుతో)

అపి, పశ్యసి, కృష్ణ! = చూస్తున్నావా, కృష్ణా!

రణే,కర్ణః, అ-నిరీక్ష్యః, త్రి-నేత్రః, ఇవ, భాతి = యుద్ధంలో కర్ణుడు తేరి చూడరాకుండ, ముక్కంటి లాగా వెలిగిపోతున్నాడు!

న, అహమ్, వయమ్, షట్, అపి, అముమ్, జేతుమ్,న, శక్తాః= నేను ఒక్కడను కాదు, మన ఆరుగురం కలిసి కూడా ఇతడిని గెలవలేము.

యది, స-జీవాః, సుఖినః, చేత్ , శ్వః, వా, జయేమ = ప్రాణాలతో బతికి హాయిగా ఉంటే, రేపైనా గెలువ వచ్చు.

తస్మాత్, రథమ్, వ్యపనయ. = అందుకని, రథానిని వెనక్కు తిప్పు.

అద్య, జిగీషయా, అలమ్ = ఈ వేళ గెలవాలనే ఉబలాటం వద్దు.

*ఛందస్సు : వసంత తిలక . లక్షణం : త భ జ జ గ గ .*

*( ఇలా "రథాన్ని వెనుకకు తిప్పు. " అని అర్జునుడు కృష్ణుడితో అన్నట్లు మూలభారతంలో లేదు. తెలుగు భారతంలో తిక్కన మాత్రం చాల స్పష్టంగా, "బ్రదికి యుండిన శుభములఁ బడయ వచ్చు, మన రథం బిప్డు మాధవ! మరలనిమ్ము."*

*అని అన్నట్లు వ్రాసాడు. ఆయనకు దొరికిన ప్రతిలో అలా ఉన్నదేమో! లేక, తాను అక్కడక్కడ చేసినట్లు, ఈ మార్పు కూడ  ఆయనే చేసాడేమో!*

**కృష్ణః** **(కర్ణౌ పిధాయ)** హర హర! కిమిదం? అశ్రుతపూర్వాణి

వచాంస్యాగతాని తవ ముఖాత్? శ్వో వాప్యయం కర్ణః క్వ

యాస్యతి?

(కర్ణౌ, పిధాయ = చెవులు మూసుకొని)

హర! హర! కిమ్,ఇదమ్ ? తవ, ముఖాత్, అశ్రుత-పూర్వాణి, వచాంసి, ఆగతాని=హర హరా! ఏమిటిదీ! నీ నోటినుండి మునుపు ఎప్పుడూ వినని మాటలు వచ్చాయి!

శ్వః,వా,అపి, అయమ్,కర్ణః, క్వ,యాస్యతి?= రేపు మాత్రం, ఈ కర్ణుడు ఎటు పోతాడు?

**అర్జునః** నైవమ్. అద్యాయం వరప్రసాదసంపన్న ఇవ దృశ్యతే!

**దుస్సహో గగనమధ్యభాస్వత-**

**స్తాప ఏవ నతు సర్వదా తథా.**

**తన్ముహూర్త మపయాతు ముత్సహే**

**స్యందనం మమ నివర్తయాధునా.** 250

( ఏవమ్, న. అద్య, అయమ్, వర-ప్రసాద-సంపన్నః, ఇవ, దృశ్యతే = అలా కాదు. ఇతను ఇప్పుడు, వరప్రభావం ఉన్నవాడిలాగా కనబడుతున్నాడు.

గగన-మధ్య-భాస్వతః, తాపః, ఏవ, దుః-సహః = వింటి నడిమికి వచ్చిన సూర్యుడి వేడి మాత్రమే తట్టుకోలేనట్లు ఉంటుంది.

సర్వదా, తు, న, తథా  = అన్నివేళలా మాత్రం అలా కాదు.

తత్,ముహూర్తమ్,అపయాతుమ్,ఉత్సహే=కాబట్టి, కొంతసేపు తొలగి పోగోరుతున్నా!

అధునా, మమ, స్యందనమ్, నివర్తయ = ఇప్పటికి నా రథం మళ్ళించు.

*ఛందస్సు : రథోద్ధతా. లక్షణం : ర న ర ల గ*

**కృష్ణః** **(నిశ్శ్వస్య)** ఏవం తర్హి, కర్ణకృతపరాభవఖిద్యమానం ధర్మజం సాంత్వయితు మితి గత్వా కించి ద్విశ్రమ్య పున రాగమిష్యావః.. తావదేతే భీమాదయో రణభారం వక్ష్యంతి.

**(పరిక్రామతః )**

(నిః-శ్వస్య = నిట్టూర్చి )

ఏవమ్, తర్హి = అట్లైతే,

కర్ణ-కృత-పరాభవ-ఖిద్యమానమ్, ధర్మజమ్, సాంత్వయితుమ్, ఇతి, గత్వా = కర్ణుడు చేసిన అవమానానికి బాధపడుతున్న ధర్మరాజును ఊరార్చటానికి, అని వెళ్ళి,

కిం,చిత్, విశ్రమ్య, పునః, ఆగమిషావః. = కొంత విశ్రమించి, మళ్ళీ వద్దాం.

తావత్, ఏతే, భీమ-ఆదయః, రణ-భారమ్, వక్ష్యంతి = అంత వరకు ఈ భీముడు వాళ్ళు యుద్ధభారం భరిస్తారు.

(పరిక్రామతః = ముందుకు నడుస్తారు,)

**(తతః ప్రవిశతి పరాభవఖిన్న శ్శయానో ధర్మరాజః )**

(తతః. పరాభవ-ఖిన్నః, శయానః, ధర్మరాజః, ప్రవిశతి = ఆ తర్వాత, పరాభవానికి బాధపడుతూ, శయనించి ఉన్న ధర్మరాజు ప్రవేశిస్తాడు.)

**అర్జునః** కోత్ర? కృష్ణార్జునా వాగతా వితి మహారాజాయ నివేద్యతామ్.

కః, అత్ర? కృష్ణ-అర్జునౌ, ఆగతౌ, ఇతి, మహా-రాజాయ, నివేద్యతామ్= ఎవరిక్కడ? కృష్ణుడూ, అర్జునుడూ వచ్చారని మహారాజులకు చెప్పండి.

**ధర్మరాజః** **(శ్రుత్వా, ఆత్మగతమ్)** అయం మమానుజః ఆబాల్యపాణ్డవ ద్వేషిణం కర్ణం హత్వా మమ మనోవ్యథా మపనేతు మాగత ఇవ.
**(సానందమభిగమ్య, పరిష్వజ్య, ప్రకాశమ్)** వత్స!

(శ్రుత్వా, ఆత్మగతమ్ = విని, తనలో )

అయమ్, మమ-అనుజః = ఇడుగో, నా తమ్ముడు,

ఆబాల్య-పాణ్డవ-ద్వేషిణమ్, కర్ణమ్, హత్వా = చిన్నప్పటినుండీ మమ్మల్ని ద్వేషించే కర్ణుడిని చంపి,

మమ, మనః-వ్యథామ్, అపనేతుమ్,ఆగతః, ఇవ = , నా మనసులోని బాధను పోగొట్టటానికి వచ్చినట్లున్నాడు!

(స-ఆనందమ్, అభిగమ్య = సంతోషంగా ఎదురు వచ్చి)

వత్స! = నాయనా!

కర్ణః పతిష్యతి కదా రణభారనోదీ,
హర్షో మహాన్ మమ కదా ను కదా కదేతి,
నిత్యం స్మరన్ హరికృపాం ప్రతిపాలయే ఽ హమ్,
కచ్చి త్త్వయాద్య స ఖలో నిహతః కిరీటిన్? 251

రణ-భార-నోదీ, కర్ణః, కదా, పతిష్యతి ? = మన యుద్ధం బరువు తీరేటట్లు, కర్ణుడు ఎప్పుడు పడిపోతాడో!

మమ, మహాన్, హర్షః, కదా, కదా, కదా, ను, ఇతి = నాకు మహానందం ఎప్పుడా! ఎప్పుడా! ఎప్పుడా! అని,

నిత్యమ్, స్మరన్, అహమ్, హరి-కృపామ్, ప్రతిపాలయే= ప్రతిదినమూ తలుచుకొంటూ, కృష్ణుడి దయ కోసం ఎదురు చూస్తూ ఉన్నాను.

కిరీటిన్! సః, అద్య, సః, ఖలః, త్వయా, కచ్చిత్, నిహతః ? = అర్జునా! వాడు ఇవ్వాళ నీచేత యుద్ధంలో చచ్చాడు గదా!

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ. )*

కృష్ణః అజాతశత్రో! స యదా త్వయా శత్రుత్వ మకరో త్తదైవ నిహతః.

అజాతశత్రో! సః, యదా, త్వయా, శత్రుత్వమ్, అకరోత్, తదా, ఏవ, నిహతః = అజాత

శత్రూ! వాడు, ఎప్పుడు మీతో వైరం పెట్టుకొన్నాడో, అప్పుడే చచ్చాడు.

**ధర్మరాజః** **(నిశ్శ్వస్య)** కృష్ణ! తేన మే కారితాన్ క్లేశాన్ విస్మర్తుం మయా ప్రయత్నేనాపి న శక్యతే! పూర్వకృతాని ద్యూతాదీని ద్రౌపదీ-పరాభవాదీని తథా సంతు నామ.

(నిః-శ్వస్య = నిట్టూర్చి )

కృష్ణ! = కృష్ణా!

తేన, మే, కారితాన్, క్లేశాన్, విస్మర్తుమ్, మయా, ప్రయత్నేన, అపి, న, శక్యతే = వాడు నాకు పెట్టించిన బాధలు మరచిపోదామని ప్రయత్నించినా, నా వల్ల కావటం లేదు.

పురా, కృతాని, ద్యూత-ఆదీని, ద్రౌపదీ-పరాభవాదీని, తథా, సంతు,నామ! = మునుపు చేసినవి - జూదమూ, ద్రౌపది పరాభవమూ - అవి అట్లా ఉండనీ గాక! )

**మామాక్రమ్య పరోక్ష మద్య యువయో, శ్ఛిత్వా ధనుః, కేతనమ్,**
**హత్వాశ్వాన్, రథసారథిం చ; కవచంనిర్భిద్య, తీవ్రాశుగైః,**
**సర్వాంగీణకృతక్షతస్రవదసృక్సిక్తం చ కృత్వా తను-**
**ర్నో హత్వా త్వవద ద్యథాముఖ మవిస్మర్తవ్యరూక్షైః పదైః** 252

అద్య, యువయోః, పరోక్షమ్, మామ్, ఆక్రమ్య = ఇవ్వాళ, మీరిద్దరూ లేనప్పుడు, నన్ను ఆక్రమించి,

ధనుః, కేతనమ్. ఛిత్వా, అశ్వాన్, రథ-సారథిమ్, చ, హత్వా, కవచమ్, నిర్భిద్య = విల్లునూ జెండానూ నరికి, గుర్రాలనూ రథసారథినీ చంపి, కవచాన్ని చీల్చి,

తీవ్ర-ఆశుగైః, తనుః = వాడి ఐన బాణాలతో, నా దేహాన్ని,

సర్వ-అంగీణ-కృత-క్షత-స్రవత్-అసృక్-సిక్తమ్, కృత్వా, చ = అన్ని అవయవాలకూ ఐన గాయాల రక్తంతో ఒడలంతా తడిసేటట్లు చేసి కూడా

(తనుః – సకారాంత నపుంసకలింగం, వాడుక తక్కువ.),

నో, హత్వా, తు , యథా-ముఖమ్, అ-విస్మర్తవ్య-రూక్షైః, పదైః, అవదత్ = చంపను మాత్రం చంపకుండా, నోటికి వచ్చినట్లు, మరవరాని కటువైన పదాలతో మాటలాడాడు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

**అర్జునః** **(విషణ్ణః )** అగ్రజ! కిం గతానుశోచనేన? వయమేతే బహవ

స్సంతోపి భవంతం పరాభవా త్త్రాతుం సమర్థా నా ఽ భవామ.

(విషణ్ణః = బాధతో)

అగ్రజ! గత-అనుశోచనేన, కిమ్? = అన్నా! గడచినదానికి బాధపడి ఏమి లాభం?

వయమ్, ఏతే, బహవః, సంతః, అపి = మేమింతమందిమి ఉండికూడా

భవంతమ్, పరాభవాత్, త్రాతుమ్, సమర్థాః, న, అభవామ = , నిన్ను అవమానం బారినుండి కాపాడుకోజాలకపోయాం.)

ప్రథితశపథా ద్ద్రోణా ద్భీతా వయం తవ బంధనే,
కథమపి తదుత్తీర్ణం, సూతా ద్గతోసి పరాభవమ్!
పథి జలనిధీన్ తీర్త్వా కుల్యాః, నదీశ్చ నదాని చ,
స్వగృహనికటే స్వల్పే శ్వభ్రే ప్రపాత ఇవాభవత్. 253

తదా, ప్రథిత-శపథాత్, ద్రోణాత్, తవ, బంధనే, వయమ్, భీతాః = అప్పుడు, తన శపథంతో పేరుగన్న ద్రోణుడివలన, నీ బంధనం విషయంలో మనం భయపడ్డాం.

కథమ్, అపి, తత్, ఉత్తీర్ణమ్ = ఎలాగో ఒకలాగ , అది దాటిపోయింది.

సూతాత్, పరాభవమ్, గతః, అసి! = సూతుడివల్ల అవమానం పడ్డావే!

పథి, జలనిధీన్, నదీః, చ, నదాని, చ, కుల్యాః, చ, తీర్త్వా = దారిలో సముద్రాలూ, నదులూ, నదాలూ, కాలువలూ దాటి ,

స్వ-గృహ-నికటే, స్వల్పే, శ్వభ్రే, ప్రపాతః, ఇవ, అభవత్ = తన ఇంటి దగ్గర, చిన్న గోతిలో పడ్డట్లు ఐందే !

*ఛందస్సు : హరిణి. లక్షణాం : న స మ ర స ల గ . 6, 4 ల తర్వాత యతులు.*

**కృష్ణః** విధే రనతిక్రమణీయతాయాః, కదాచి దసంభావనీయావస్థా అపి ప్రాప్యంతే!

విధేః, న-అతిక్రమణీయతాయాః = విధిని తప్పించుకోలేని కారణంగా,

కదా, చిత్, అ-సంభవనీయ-అవస్థాః, అపి, ప్రాప్యంతే = ఒక్కొక్కసారి రాగూడని గతులు కూడ వస్తుంటాయి.

**ధర్మరాజః** కిమనేన గతజలసేతుబంధనేన ? కృష్ణ! ఫల్గున!

**తన్మూర్తి ర్మమ లంబతే నయనయో రద్యాపి భీతాత్మనో,**
**రుద్రాభ స్స దురాసదః ఖలు ఖలః, పశ్యామి వా మక్షతౌ,**
**ఉక్త్వా తస్య వధో ఽ భవ త్కథమితి ప్రీతిం విధత్తం పరామ్,**
**యద్వార్తాశ్రవణం తదాశుగకృతాం మే వేదనాం నోదయేత్,** 254

అనేన, గత-జల-సేతు-బంధనేన, కిమ్? కృష్ణ! ఫల్గున! = ఈ గతజలసేతుబంధనం ఎందుకు ? కృష్ణా! ఫల్గునా!

భీత-ఆత్మనః, మమ, అద్య, అపి, తత్-మూర్తిః, నయనయోః, లంబతే = భయపడి ఉన్న నాకు, ఇప్పుడు కూడ, వాడి రూపం కళ్ళలో మెదులుతూ ఉంది.

దుః-ఆసదః, సః, ఖలః, రుద్ర-ఆభః, ఖలు! = చేరటానికి వీలుగాని ఆ దుర్మార్గుడు, శివుడంతటి వాడు గదా!

వామ్, అక్షతౌ, పశ్యామి = మీరిద్దరూ ఏమీ గాయాలు లేకుండా కనిపిస్తున్నారు.

తస్య, వధః, కథమ్, అభవత్, ఇతి, ఉక్త్వా, పరామ్, ప్రీతిమ్, విధత్తమ్ = వాడు ఎట్లా చచ్చాడో అన్నది చెప్పి, నాకు బాగా సంతోషం కలిగించండి.

యత్-వార్తా-శ్రవణమ్, తత్-ఆశుగ-కృతామ్, మే, వేదనామ్, నోదయేత్ = ఆ వార్త వినటమే వాడి బాణాలవల్ల నాకు కలిగిన బాధను పోగొడుతుంది.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**అర్జునః** **(ఆత్మగతమ్)** కర్ణో నిహత ఇత్యేవ మన్యతే உయం మహాత్మా. **(ప్రకాశం, సవినయం)** మహారాజ! భీమసేన ఏవ తవానుజో నత్వహం. పితృవధజాతక్రోధా ద్దుస్తరో உశ్వత్థామా ప్రహృస్తః మాం బహుశో నైకత్ర పదేపదే రుణద్ధి. అద్య కథంచి త్త మతిక్రమ్య భవంతమన్వేషయన్, భీమసేనా త్తవ కర్ణకృతం జ్ఞాత్వా,భవతః కుశలం ప్రష్టుమత్రాగతః. క్షమస్వ మమాపరాధమ్. యది మా మను జ్ఞాపయసి చే త్సమరభువం గత్వా,

(ఆత్మగతమ్ = తనలో )

కర్ణః, నిహతః, ఇతి, ఏవ, అయమ్, మహా-ఆత్మా,మన్యతే. = కర్ణుడు చచ్చాడనే ఈ మహాత్ముడు అనుకొంటున్నాడు!

(ప్రకాశమ్ , స-వినయమ్ = ప్రకాశంగా, వినయంతో)మహారాజ! భీమసేనః, ఏవ, తవ, అనుజః,అహం,తు,న=మహారాజా! భీముడే మీకు తమ్ముడు గాని,నేను మాత్రం కాను.

పితృ-వధ-జాత-క్రోధాత్, దుస్తరః, అశ్వత్థామా= తన తండ్రిని చంపటంవలన వచ్చిన కోపంతో అనివార్యుడైన అశ్వత్థామ,

ప్రహృస్తః, మాం, బహుశః, న, ఏకత్ర, పదే,పదే, రుణద్ధి = మొన్నటినుండి నన్ను చాలసార్లు, చాలచోట్ల, అడుగడుగునా అడ్డగిస్తున్నాడు.

అద్య, కథం, చిత్, తమ్, అతిక్రమ్య, భవంతమ్ అన్వేషయన్ = ఈ నాడు ఏ లాగుననో అతడిని దాటుకొని, నిన్ను వెదకుతూ,

తవ, కర్ణ-కృతం, భీమ-సేనాత్, జ్ఞాత్వా = కర్ణుడు నీకు చేసినదాన్ని భీముడి ద్వారా తెలుసుకొని,

భవతః, కుశలమ్,ప్రష్టుమ్, అత్ర, ఆగతః, మమ, అపరాధమ్,క్షమస్వ = నీ కుశలం అడగటానికి ఇటు వచ్చా. నా తప్పును మన్నించు.యది, మామ్, అనుజ్ఞాపయసి, చేత్, సమర-భువం,గత్వా = నీవు నన్ను అనుమతిస్తే, యుద్ధభూమికి పోయి,

**ఆజౌ ప్రవిశ్య భవతోఽనుమతేన, కర్ణం**
**హత్వా సమక్ష మధునైవ సుయోధనస్య,**
**యావ ద్రవి శ్చరమపర్వత మేతి తావ-**
**త్పాదౌ కిరీటరుచిభి స్తవ భాసయామి.** 255

తదనుజానీహి మాం.

భవతః, అనుమతేన, ఆజౌ, ప్రవిశ్య = మీ అనుమతితో, యుద్ధంలోనికి పోయి, (అనుమతం=అనుమతి. సామాన్యే క్తః)

అధునా, ఏవ, సుయోధనస్య, సమక్షమ్, కర్ణమ్, హత్వా = ఇప్పుడే, దుర్యోధనుడి కళ్ళముందు, కర్ణుడిని చంపి,

రవిః,చరమ-పర్వతమ్,యావత్,ఏతి,తావత్,తవ,పాదౌ,కిరీట-రుచిభిః,భాసయామి = సూర్యుడు పడమటికొండకు చేరే లోపు, నీ పాదాలను కిరీటకాంతులతో మెరిపిస్తాను.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

తత్, మామ్, అనుజానీహి = కనుక, నన్ను అనుమతించు.

**ధర్మరాజః** **(సవిషాదమ్)** అనుజ! న కేవలాన్ భీమాదీన్, పునర్మామపి కర్ణో ఽవామన్యతే తి జ్ఞాత్వాపి, తమహత్వా మాం ద్రష్టు మాగతో ఽసి!

(స-విషాదమ్ = బాధతో)

అనుజ! = తమ్ముడూ!

భీమ-ఆదీన్, కేవలాన్, న = భీముడువాళ్ళనే మాత్రం కాదు,

పునః, మామ్,అపి, కర్ణః, అవామన్యత,ఇతి, జ్ఞాత్వా,అపి = పైగా నన్ను కూడా కర్ణుడు అవమానించాడని తెలిసి కూడా,

తమ్, అ-హత్వా, మామ్, ద్రష్టుమ్, ఆగతః, అసి = వాణ్ణి చంపకుండ, నన్ను చూడటానికి వచ్చావా!)

న హత్వా వా శత్రూ, నథ న నిహతో వా విమతిభిః ,
త్రపాం త్యక్త్వా జీవన్ విచరతి చలత్ప్రేతమివ యః,
నృపాభాసం కస్మాత్ తమపి కుశలం పృచ్ఛసి వృథా,
కమప్యేవం పృచ్ఛేః రిపుహననదీక్షాం వహతి యః. 256

శత్రూన్, న, హత్వా, వా, అథ, విమతిభిః,న, నిహతః, వా = శత్రువులను చంపనూ చంపక, శత్రువుల చేతిలో చావనూ చావక,

త్రపామ్, త్యక్త్వా, జీవన్, చలత్-ప్రేతమ్, ఇవ, యః, విచరతి = సిగ్గు విడిచి బతుకుతూ, కదిలే శవం లాగా ఉండే వాడిని,

తమ్, నృప-ఆభాసమ్, అపి, కస్మాత్, వృథా, కుశలమ్, పృచ్ఛసి ? =ఆ రాజైనా రాజుకాని వాడిని కూడా ఎందుకు వృథాగా కుశలం అడుగుతావు?

రిపు-హనన-దీక్షామ్, వహతి, యః, కమ్, అపి, ఏవమ్, పృచ్ఛేః = శత్రువులను చంపే వ్రతం పట్టిన వాడిని ఎవడినైనా ఇలా కుశలం అడగవలసినది!

*ఛందస్సు : శిఖరిణి. లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

సూతాత్మజా న్నైవ పరాభవా ద్రణే,
సుఖేన వధ్యం కృపయా విముంచతః,
విరోధినో జీవనదాన మాప్తవా-
నితి వృథా మే ఉద్య పరోపజీవినః! 257

రణే, సూత-ఆత్మజాత్, పరాభవాత్, న, ఏవ, మే, వృథా = యుద్ధంలో సూతుడివలన పరాభవం వచ్చినందుకు కానే కాదు, నాకు బాధ.

అద్య,పర-ఉప-జీవినః,మే,వ్యథా=ఇప్పుడు ఒకళ్ళమీద ఆధారపడి బతికే నా బాధ .

సుఖేన, వధ్యమ్, కృపయా, విముంచతః,విరోధినః, = సులభంగా చంపటానికి వీలున్న నన్ను దయతలచి వదలుతున్న శత్రువునుండి

జీవన-దానమ్, ఆప్తవాన్, ఇతి, = ప్రాణదానం పొందానే అనీ!

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం ఇంద్రవంశం – త త జ ర , మిగిలిన పాదాలు వంశస్థం - జ త జ ర .*

కృష్ణః ధర్మజ! కస్మా ద్వృథా ప్రసంగం కురుషే? అథ కుశలప్రశ్నో ఽపి దోషః!

**స్థాపయిత్వా రణే భీమం**
**ద్రౌణిబాణపరిక్షతౌ,**
**ప్రాప్తౌ విశ్రాంతయే, త్వాం చ**
**ద్రష్టుమ్, నాసురిరక్షయా.** 258

ధర్మజ! కస్మాత్, వృథా, ప్రసంగమ్, కురుషే?= ధర్మజా! ఎందుకు అనవసర ప్రసంగం చేసుకొంటావు ?

అథ, కుశల-ప్రశ్నః, అపి, దోషః ? = ఇక క్షేమం అడగటం కూడా తప్పేనా?

ద్రౌణి-బాణ-పరిక్షతౌ, రణే, భీమమ్, స్థాపయిత్వా = అశ్వత్థామ బాణాలకు బాగా దెబ్బతిని , యుద్ధంలో భీముణ్ణి నిలిపి,

విశ్రాంతయే,త్వామ్, ద్రష్టుమ్,చ, ప్రాప్తౌ= విశ్రాంతికోసమనీ,నిన్ను చూద్దామనీ వచ్చాం.

అసు-రిరక్షయా, న = మా ప్రాణాలు కాపాడుకొనే కోరికతో కాదు.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

అపిచ,

**కింయుక్త మేవ తవ నౌ పరిగర్హసే త్వం**

అద్యైకదైవ యుధి కర్ణశరాహతాస్సన్?
ఆవాం చ షోడశదినా న్యరిమర్దితౌ హి!
జేయః సుఖేన కిము సో ఒ పి మహాస్త్రవేదీ? 259

(అపి, చ = అదీ గాక,

యుధి, త్వమ్, అద్య, ఏకదా, ఏవ, కర్ణ-శర-ఆహతః, సన్, నౌ, పరిగర్హసే. = యుద్ధంలో నీవీవేళ ఒకే ఒక్కసారి కర్ణుడి బాణాలకు గాయపడి మమ్మల్ని నిందిస్తున్నావు.
తవ, యుక్తమ్, ఏవ, కిమ్ ? = నీకు ఇది తగినదేనా ?
ఆవామ్, చ, షోడశ-దినాని, అరి-మర్దితౌ, హి! = మేము కూడా పదారునాళ్ళ పాటు శత్రువులచేత దెబ్బతిని ఉన్నాము గదా!
సః, అపి,మహా-అస్త్ర-వేదీ,సుఖేన, జేయః, కిము? = ఆ కర్ణుడు కూడ గొప్ప అస్త్రవేత్త. సులభంగా గెలువదగిన వాడా ఏమిటి ?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

**ధర్మరాజః** కృష్ణ! కిం పునరేతేషాం సమయోచితవాక్యానామ్? సుఖేన వా కృచ్ఛ్రేణ వా న కర్ణో జేయశ్చ, నాయం తస్య జేతా చ.

కృష్ణ! ఏతేషామ్, సమయ-ఉచిత-వాక్యానామ్, కిమ్, పునః ? = కృష్ణా! ఈ సందర్భోచితమైన మాటలకేం లే!
సుఖేన, వా, కృచ్ఛ్రేణ, వా, కర్ణః, న, జేయః, చ, అయమ్, తస్య, జేతా, చ, న = సులభంగా గానీ, కష్టం మీద గానీ, ఆ కర్ణుడు ఓడేవాడూ కాడు, ఇతను అతణ్ణి గెలిచేవాడూ కాడు.

కర్ణం జేష్యతి కోన్విహేతి సమరోద్యోగస్య కాలే మయా
పృష్టే, 'కర్ణ మహం జయేయ' మితి సంలాపై రయం ఫల్గునః
మూఢం మా మకరోత్, తదద్య స పరీభావో ఒ భవత్, తన్నచేత్,

బాధంతే కిము మాం వనేఽపి పరుషాః సూతస్య వాచః,శరాః 260

సమర-ఉద్యోగస్య, కాలే = యుద్ధానికి సన్నాహాలు చేసుకొనేటప్పుడు,

"ఇహ, కర్ణమ్, కః, ను, జేష్యతి?" ఇతి, మయా, పృష్టే = "ఇందులో కర్ణుడిని ఎవరు గెలుస్తారు? " అని నేను అడిగితే,

కర్ణమ్, అహమ్, జయేయమ్, ఇతి, సంలాపైః= "కర్ణుడిని నేను గెలుస్తా" అనే మాటలతో,

అయమ్, ఫల్గునః, మామ్, మూఢమ్, అకరోత్ = ఈ అర్జునుడు నన్ను వెర్రివాడిని చేశాడు.

తత్, అద్య, సః, పరీభావః, అభవత్. = కాబట్టి, ఈ నాదు ఆ పరాభవం జరిగింది.

తత్, న, చేత్ = అది గాకపోతే,

సూతస్య, పరుషాః,వాచః, పరుషాః,శరాః, వనే,అపి, మామ్, బాధంతే,కిము?= సూతుడి వాడి మాటలూ, వాడి బాణాలూ అడవిలోకూడా నన్ను బాధిస్తాయా ఏం?

*వీడిని నమ్ముకొని చేసే ఈ యుద్ధం లేకుంటే నేను ఏ అడవిలోనో ఉండేవాడిని, అక్కడ ఈ అంపపోటులూ పోటు మాటలూ నన్ను తాకవు గదా, అని.*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

జాతౌ పృథాయా స్తనయా వుభౌ, తతః
సుతా న జాతా, ఽ థ పుమా నభూ త్స వా,
నష్ట్వా ఽ స్య పుంస్త్వం పునరుద్గతం కుత-,
స్తథాపి, కస్మాన్న కరే ఽ స్య గాణ్డివః? 261

(పృథాయాః, ఉభౌ, తనయౌ, జాతౌ. = కుంతికి ఇద్దరం కొడుకులు పుట్టారు.

తతః, సుతా, న, జాతా = ఆ తరువాత, కూతురు పుట్టలేదు *(కొడుకే ఐనాడు .)*

అథ వా, సః, పుమాన్ల అభూత్, వా = ఒకవేళ వాడు కొడుకు ఐనాడేకాక!

అస్య, పుంస్త్వమ్, నష్ట్వా, కుతః, పునః-ఉద్గతమ్? = వీని పురుషత్వం నశించి, మళ్ళీ

ఎందుకు బయటపడ్డది?

తథా అపి,అస్య, కరే, గాణ్డివమ్, కస్మాత్, ను! = అలా ఐనప్పటికి,వీడి చేతిలో గాండీవం ఎందుకో!

*విరాటనగరంలో గూఢంగా ఉండే కాలంలో అరునుడు పేడిగా ఉన్నాడు. ఆ ఏడాది పూర్తి కాగానే మరల ఎప్పటిలాగే అతడికి పాత పురుషరూపం వచ్చింది. కోపం కొద్దీ వెటకారంగా ఆ విషయాన్నే ధర్మరాజు ఇక్కడ ప్రస్తావిస్తున్నాడు.*

*ఛందస్సు : ఇంద్రవంశం. లక్షణం : త త జ ర .*

హా! పితృభక్తౌ! అభిమన్యుఘటోత్కచౌ!
అద్యైకేన మదోద్ధురేణ యువయోః పిత్రగ్రజో దూషితః,
కణ్ఠే జ్యా మవసజ్య హేడితవతా ముక్తౌ పితృవ్యౌ పురా,
సప్రాణః స కథం ప్రయాతి యువయో రేకోపి తత్రాస్తి చేత్,
దౌర్భాగ్యాత్తు మమాధమస్య విధినా దూరీకృతౌ మే యువాం262

హా! పితృ-భక్తౌ! అభిమన్యు-ఘటోత్కచౌ! = అయ్యో! పితృభక్తులారా! అభిమన్యూ! ఘటోత్కచా!

అద్య, మద-ఉద్ధురేణ, ఏకేన, యువయోః, పితృ-అగ్రజః, దూషితః = ఇవ్వాళ, మదమెక్కికన్నుగాననివాడొకడు, మీ పెద్దతండ్రిని దూషించాడు.

పురా, పితృవ్యౌ, కణ్ఠే, జ్యామ్, అవసజ్య, హేడితవతా, ముక్తౌ = ఇంతకు ముందు, మీ పినతండ్రుల నిద్దరినీ వింటి నారి మెడకు తగిలించి, ఎగతాళి చేసి వదలిపెట్టాడు.

యువయోః, ఏకః, అపి, తత్ర, అస్తి, చేత్, సః, స-ప్రాణః, కథమ్, ప్రయాతి? = మీ ఇద్దరిలో ఒక్కడైనా అక్కడ ఉంటే గనుక, వాడు ప్రాణాలతో ఎలాలా కదలిపోగలడు?

అధమస్య, మమ, దౌర్భాగ్యాత్, తు, విధినా, యువామ్, మే, దూరీకృతౌ = అధముడ నైన నా దురదృష్టం కొద్దీ, విధి నాకు మిమ్ము ఇద్దరినీ దూరం చేసింది .

*ఇది యుద్ధంలో పదునేడవ దినం. అప్పటికే , పదమూడవనాటి యుద్ధంలో అభిమన్యుడు, ఆ మరునాటి యుద్ధంలో ఘటోత్కచుడు, మరణించారు.*

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**అర్జునః** మహారాజ! సర్వధర్మజ్ఞో భవానేవ అశ్లీలాని భాషతే చేత్, కో నిషేద్ధుం శక్నోతి?

**వదామి హన్యామితి, హన్మి కర్ణం**
**యామేన సర్వారినృపాలమధ్యే ,**
**భవాననుజ్ఞాపయతు ప్రసన్నః,**
**గంతవ్య మేక స్సమరే ఽస్తి భీమః** 263

మహా-రాజ! = మహారాజా!

సర్వ-ధర్మజ్ఞః, భవాన్, ఏవ, అశ్లీలాని, భాషతే, చేత్, కః, నిషేద్ధుమ్, శక్నోతి ? = అన్ని ధర్మాలు తెలిసిన నీవే అశ్లీలపు మాటలు పలికితే, ఎవరు వారించగలరు ?

కర్ణమ్, హన్యామ్, ఇతి, వదామి. = కర్ణుణ్ణి చంపుతాను అని అంటున్నాను,

సర్వ-అరి-నృపాల-మధ్యే, యామేన, హన్మి = శత్రురాజులందరి ముందు, ఒక జాములోపులో, చంపేస్తా.

భవాన్, ప్రసన్నః, అనుజ్ఞాపయతు = నువ్వు కోపం విడిచి దయచేసి అనుమతించు.

గంతవ్యమ్. సమరే, భీమః, ఏకః, అస్తి = పోవలసి ఉంది. యుద్ధంలో భీముడు ఒక్కడున్నాడు.

*ఛందస్సు : ఉపజాతి. 1, 3 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ . 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

**ధర్మరాజః** అర్జున! కస్మా త్త్వనరపి మమాగ్రే వీరపురుషాలాపా నారభసే?
**భీష్మం కిం త్వ మపాతయః స్వవధమార్గాభ్యర్థి దైన్యం వినా?**

ద్రోణం కింన్వవధీ? రసత్యరచనే ప్రోత్సాహకః కేవలమ్,

సాహాయ్యేన హరే ర్వినా కిమవధీ  ర్గుప్తంచ సింధుప్రభుమ్?

యేయే యోధవరా స్త్వయా యుధి హతాః ప్రారంభత స్తాన్ వద. 264

అర్జున! కస్మాత్, పునః, అపి, మమ, అగ్రే, వీర-పురుష-ఆలాపాన్, ఆరభసే?= అర్జునా! ఎందుకు మరల నా ముందు వీరుడైన మగవాడి మాటలు మొదలుపెడతావు?

*మరల,అంటే-మొదటేమో ఇందాక అన్నట్లు ఉద్యోగకాలంలో,ఇప్పుడు ఇంకోసారి అని.*

స్వ-వధ-మార్గ-అభ్యర్థి-దైన్యమ్, వినా, త్వమ్, భీష్మమ్, అపాతయః, కిమ్ ? = తనను ఎట్లా చంపాలో అని అడిగే దైన్యం లేకుండా నువ్వు భీష్ముదిని ఏమైన పడగొట్టావా?

కేవలమ్, అ-సత్య-రచనే,ప్రోత్సాహకః, ద్రోణమ్, అవధీః, కిమ్, ను= ఊరక అబద్ధం కల్పించటానికి ప్రేరేపించావు తప్ప , ద్రోణుడిని చంపావా ఏం?

గుప్తమ్, సింధు-ప్రభుమ్, చ, హరేః, సాహాయ్యేన, వినా, అవధీః, కిమ్ ? = దాచిపెట్టి ఉన్న సైంధవుడిని కూడా, కృష్ణుడి సాయం లేకుండా చంపావా ఏం?

*ఇక్కడ, మూలంలో, '... శంభువరప్రసాదియగు సైంధవుఁ దున్మితో...' అని వ్రాసారుగాని, అర్జునుడు సైంధవుని తునిమే నాటికే ఆ సైంధవునికి శంభువరప్రసాదం లేదు. అది అంతకు ముందు దినానికి మాత్రమే పరిమితం. అందుకే, దానిని వదలి, గుప్తం=దాగిన/ దాచబడిన అని చేర్చాను.*

యుధి, ప్రారంభతః, యే,యే, యోధ-వరాః, త్వయా, హతాః, తాన్, వద = యుద్ధంలో మొదటి నుంచీ, ఏ ఏ వీరులు నీచేత కూలారో వాళ్ళను చెప్పు.

*ఛందస్సు : శార్దూలం.  లక్షణం: మ స జ స త త గ .  12 తర్వాత యతి.*

త్వత్కరగ్రస్తత్వా ద్గాణ్డీవస్య చ , త్వత్సారథిత్వా త్కృష్ణస్య   చ మాన్యతా నష్టా.

యోద్ధు మశక్త స్త్వం భవ

యంతా, స్వయమేవ యోత్స్యతే కృష్ణః,

గాండీవం దేహ్యస్మై,

కర్ణవధాయైక ఏవ మార్గో౽యమ్. 265

త్వత్-కర-గ్రస్తత్వాత్, గాణ్డీవస్య, చ = నీ చేతిలో పడటంతో గాండీవానికీ,

త్వత్-సారథిత్వాత్, కృష్ణస్య, చ = నీకు సారథి కావటంతో కృష్ణుడికీ

మాన్యతా, నష్టా = పరువు పోయింది.

యోద్ధుమ్,అశక్తః,త్వమ్,యంతా,భవ=యుద్ధం చేతగానివాడవు నీవు సారథిగా ఉండు.

కృష్ణః, స్వయమ్, ఏవ, యోత్స్యతే = కృష్ణుడు తానే పోరాడుతాడు.

అస్మై, గాణ్డీవమ్, దేహి = ఇతడికి (కృష్ణుడికి) గాండీవాన్ని ఇవ్వు.

కర్ణ-వధాయ,అయమ్,ఏకః,ఏవ,మార్గః = కర్ణుడిని చంపటానికి ఇది ఒక్కటి మాత్రమే దారి.

*గాండీవం అర్జునుడిని వదలటంతో దానికి వచ్చిన కళంకం పోతుందని, అది కృష్ణుడిని చేరటంతో సరైన చోటకు పోయినట్లౌతుందనీ, కృష్ణుడే గనుక స్వయంగా యుద్ధం చేస్తే తాను ఇప్పటిదాక అర్జునుడికి సారథిగా ఉన్న కళంకం పోతుందని, అర్జునుడు సారథి ఐతే ఇప్పటిదాక కృష్ణుడిని సారథిగా పెట్టుకొనికూడ తగినట్లుగా యుద్ధం చేయలేక పోయిన తప్పును సరిదిద్దుకొన్నట్లౌతుందని, కృష్ణుడే గాండీవం తీసుకొని పోరికి దిగితే కర్ణుడు కూలటం తప్పదని, కర్ణుడిని వధించటానికి అంతకంటె మరో దారి లేదని ఈ మాటలకు భావం.*

*ఛందస్సు : ఆర్య (గీతి)*

**అర్జునః** **(సక్రోధం ఖడ్గమాకృష్య)** శ్రుతం కృష్ణ! కిం కరో మ్యస్య!

నిస్స్నేహం వదతో బహూని

పరుషాణ్యస్యాసహే గౌరవాత్,

నాఽ_థాయం  మమ పూర్వజో న సహజో

వా ఽ_హం తితిక్షా గతా,

‘                                  అన్యస్మై తవ గాణ్డీవం రణకృతే దేహీ’ తి యో

వక్తి మాం,

తం హన్యా మితి సంగరో మమ తతో వధ్యో

స్త్యయం వాగ్వ్యయీ.          266

( స-క్రోధమ్, ఖడ్గమ్, ఆకృష్య = కోపంగా కత్తిని దూసి )

శ్రుతమ్, కృష్ణ! అస్య, కిమ్, కరోమి?= విన్నావా, కృష్ణా? దీనికి (ఈయన అన్నదానికి) ఏమి చేసేది?

నిః-స్నేహమ్, వదతః, అస్య, పరుషాణి, బహూని, గౌరవాత్, అసహే = ప్రేమ లేకుండా మాట్లాడుతున్న ఇతని దురుసు మాటలను ఎన్నిటినో, గౌరవం కొద్దీ సహించాను .

అథ, అయమ్, మమ, పూర్వజః, న, అహమ్, సహజః, వా, న. = ఇక ఇతను నాకు అన్నా కాడు, నేను తమ్ముణ్ణీ గాను.

తితిక్షా, గతా  = క్షమించే ఉద్దేశం పోయింది.

“రణ-కృతే, తవ, గాణ్డీవమ్, అన్యస్మై, దేహి” ఇతి యః, మామ్, వక్తి = “యుద్ధం చెయ్యటానికి నీ గాండివాన్ని ఇంకొకళ్ళకు ఇవ్వు.” అని ఎవడు నాతో అంటాడో…”

తమ్, హన్యామ్, ఇతి, మమ, సంగరః. = “వానిని చంపుతాను" అని నా ప్రతిన.

తతః, అయమ్, వాగ్వ్యయీ, వధ్యః, అస్తి = కాబట్టి, నోరు పారవేసుకొనే ఇతడిని చంపవలసి ఉంది.

*ఛందస్సు : శార్దూలం.  లక్షణం: మ స జ స త త గ .  12 తర్వాత యతి.*

కృష్ణః                    (నిగృహ్య, విహస్య ) కిమత్ర ధర్మజే కర్ణే దృశ్యతే?

(నిగృహ్య, విహస్య =  పట్టుకొని ఆపి, గట్టిగా నవ్వి .)

అత్ర,ధర్మజే,కర్ణః, దృశ్యతే,కిమ్?=ఇక్కడ ధర్మరాజులో కర్ణుడు కనబడుతున్నాడా ఏం?

**తవాగ్రజో వైర్యవమానఖిన్నో**

**యత్త్వా ఽ వద ద్ధర్మపరో మహాత్మా,**

**గణ్యం న త, న్నైవ తవ ప్రతిజ్ఞా**

**యుక్తా ఽ గ్రజే, సా రిపుషు ప్రయోజ్యా.** 267

ధర్మ-పరః. మహా-ఆత్మా, తవ, అగ్రజః = ధర్మపరుడూ, మహాత్ముడూ ఐన నీ అన్న,
వైరి-అవమాన-ఖిన్నః, యత్, త్వా, అవదత్,తత్, న, గణ్యమ్ = శత్రువు చేసిన
అవమానంవలన బాధపడి, నిన్ను అన్నదానిని పట్టించుకోగూడదు.
తవ, ప్రతిజ్ఞా, అగ్రజే, యుక్తా, న. = నీ ప్రతిజ్ఞ నీ అన్న విషయంలో పనికిరాదు.
సా, రిపుషు, ప్రయోజ్యా = అది నీ శత్రువుల విషయంలో ప్రయోగించవల్సినది.

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , మిగిలిన పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

హింసావిషయికాయాః ప్రతిజ్ఞాయా అనిర్వహణాదపి ధర్మభంగో న భవతి. ద్రోణవధోపాయోపన్యాససమయే ఆవామస్మై కిముపాదిశావ? కిం విస్మృతం?

హింసా-విషయికాయాః, ప్రతిజ్ఞాయాః, అ-నిర్వహణాత్, అపి, ధర్మ-భంగః, న, భవతి =
హింస విషయమైన ప్రతిజ్ఞను నెరవేర్చకపోయినా, ధర్మానికి లోపం రాదు.
ద్రోణ-వధ-ఉపాయ-ఉపన్యాస-సమయే, ఆవామ్, అస్మై, కిమ్, ఉపాదిశావ?= ద్రోణుడిని
చంపటానికి ఉపాయం చెప్పే సమయంలో మనమిద్దరం ఈయనకు ఏం ఉపదేశించాం?
విస్మృతమ్, కిమ్ ? = మరచి పోయావా?

*అత్యావశ్యకమైనప్పుడు అసత్యం తప్పు కాదని అప్పుడు వీళ్ళు ధర్మరాజుకు బోధించారు. అలానే ఇప్పుడు ప్రతిన నెరవేర్చక పోయినా అసత్యదోషం రాదని అర్థం.*

**అర్జునః** **(ఆలోచ్య)** వాసుదేవ! కిమపరాధో ఽహ మితి మమ గాణ్డీవ

మన్యస్మై దేహీ త్వయ మవదత్?(ధర్మజం నిర్దిశన్) త్వం భోః!

( ఆలోచ్య = ఆలోచించుకొని)

వాసుదేవ! అహమ్, కిమ్-అపరాధః, ఇతి, గాణ్డీవమ్, అన్యస్మై, దేహి, ఇతి, అయమ్, అవదత్ ? = నేను ఏం తప్పు చేశానని "నీ గాండీవం ఇంకొకళ్ళకు ఇవ్వు." అని ఈయన అన్నాడు ?

(ధర్మజమ్, నిర్దిశన్ = ధర్మరాజును చూపిస్తూ)

త్వమ్, భోః ! = నీవూ-

దుర్ద్యూతే స్వమహీమ్ సమర్ప్య రిపవే యాతో వనం దేవకో,
వీరస్థానరణాంగణం  కిమితివా ప్రాప్త? స్తథా ప్రాప్య చ,
కస్మాత్తస్య పురః స్థితః కురుపతేః ప్రీతిం చికీర్షో? స్తథా
స్థిత్వా, తచ్ఛితబాణదారితవపుః కస్మాన్ను మాం గర్హసే?      268

దుః-ద్యూతే, స్వ-మహీమ్, రిపవే, సమర్ప్య, వనమ్, యాతః,దేవకః = పాడు జూదంలో నీ రాజ్యాన్ని శత్రువుకు అప్పగించి అడవికి వెళ్ళిన జూదగాడవు,

వీర-స్థాన-రణ-అంగణమ్, కిమ్, ఇతి, వా, ప్రాప్తః ? = వీరులకు చోటైన యుద్ధరంగానికి ఏమనుకొని వచ్చావు ?

తథా, ప్రాప్య, చ = అట్లా వచ్చి కూడా,

కురు-పతేః, ప్రీతిమ్, చికీర్షోః, తస్య, పురః, కస్మాత్, స్థితః ?  = దుర్యోధనుడికి సంతోషం కల్గించాలని చూసే ఆ కర్ణుడి ముందు ఎందుకు నిలబడ్డావు ?

తథా,స్థిత్వా, తత్-శిత-బాణ-దారిత-వపుః, మామ్, గర్హసే,కస్మాత్, ను!= అలా నిలబడి, వాడి వాడి బాణాలతో ఒళ్ళంతా చీల్పించుకొని, నన్ను తిడతావెందుకూ అని?

*ఛందస్సు : శార్దూలం .  లక్షణం : మ స జ స త త గ .  12 తర్వాత యతి.*

అగ్రజ స్సన్, కింకి మకరో స్త్వ మితి త్వయా విస్మృత మివ.

సదసి రిపుభిః  కృష్టా కృష్ణా, వయం త్వవమానితాః,
వసతి సుచిరా న్మాతా దీనా గృహేషు విరోధినామ్,
వననివసనక్లేశాత్ సర్వే వయం చిర మర్దితాః,
ప్రియతమసుతో నష్టో యుద్ధే, భవాన్ నను కారణమ్?       269

అగ్రజః, సన్, త్వమ్, కిమ్, కిమ్, అకరోః, ఇతి, త్వయా, విస్మృతమ్, ఇవ = అన్నవై ఉండి, నీవు ఏమేమి చేసావో మరచిపోయినట్లున్నావు!

సదసి, రిపుభిః, కృష్ణా, కృష్టా. = కొలువులో, శత్రువులు ద్రౌపదిని ఈడ్చారు. వయమ్, తు, అవమానితాః  = మేమందరం అవమానించబడ్డాం.
మాతా, దీనా, సుచిరాత్, విరోధినామ్, గృహేషు, వసతి = మన తల్లి, దిక్కుమాలి, ఎప్పటినుండో పగవాళ్ళ ఇంటిలో ఉంటున్నది.
వన-నివసన-క్లేశాత్, వయమ్, సర్వే, చిరమ్, అర్దితాః = అడవిలో ఉండటం అనే కష్టంవలన మనమంతా ఎంతో కాలం బాధ పడ్డాం.
ప్రియతమ-సుతః, యుద్ధే, నష్టః. కారణమ్, భవాన్, నను! = ఎంతో ఇష్టమైన కొడుకు (అభిమన్యుడు) యుద్ధంలో చనిపోయాడు, కారణం తమరు గాదూ!
*ఛందస్సు : హరిణి.  లక్షణం: న స మ ర స ల గ .  6, 4 ల తర్వాత యతులు.*
*( ఇక్కడ మూలంలో, '... పదిపదారేండ్లు పైబడిన కొడుకు...'  అని అభిమన్యుడిని ఉద్దేశించి కవులు వ్రాసారుగాని,  పెద్దగా సంగతం కాదనిపించి దానిని వదలాను.)*

త్వమేవ హేతు ర్విపదాం సదా నః,
కళంకితం వంశయశ  స్త్వయైవ.
మోఘీకృతస్యానుజవిక్రమస్త్వమ్
నిర్లజ్జ  మద్యాపి విగర్హసే మాం       270

నః, విపదామ్, హేతుః, సదా, త్వమ్, ఏవ = మన ఆపదలకు కారణం ఎప్పుడూ నీవే.
వంశ-యశః, త్వయా, ఏవ, కళంకితమ్ = మన కులం కీర్తికి నీ వల్లనే మచ్చ పడ్డది.

మోఘీ-కృత-స్వ-అనుజ-విక్రమః, త్వమ్ = నీ తమ్ముళ్ళ పరాక్రమాన్ని పనికిమాలిన దానినిగా చేసిన నీవు,

అద్య,అపి,నిః-లజ్జః,మామ్,విగర్హసే! = ఇప్పటికి కూడా, సిగ్గులేక నన్ను నిందిస్తున్నావే!

*ఛందస్సు : ఉపజాతి . 1, 2 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ . 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

అపిచ, మాం గర్హితుమపి,
భీమస్య యమయోర్వేదమ్
యుజ్యతే శత్రుఘాతినామ్,
హసంతి పురత స్సర్వే
శ్రుత్వా తేషాం విధం త్వయి. 271

అపి, చ, మామ్, గర్హితుమ్, అపి = అదీ గాక, నన్ను నిందించటానికైనా,

శత్రు-ఘాతినామ్, భీమస్య, యమయోః, వా, ఇదమ్, యుజ్యతే = శత్రువులను సంహరించే భీముడికో నకులసహదేవులకో ఇది సరిపోతుంది.

తేషామ్, విధమ్, త్వయి, శ్రుత్వా, సర్వే, పురతః, హసంతి = వాళ్ళ(కు సరిపడే) వోకడ నీ విషయంలో విని, అందరూ ముఖాన నవ్వుతారు!

*ఛందస్సు : అనుష్టుప్పు .*

కృష్ణః **(సస్మితం)** అర్జున! అలం తవ భ్రాతృవధోద్యోగః. సమ్యగ్ నిర్వర్తితప్రతిజ్ఞో ऽసి. యతః -
యది కోపవశో జనో ऽ కరోత్ చేత్
నిహనామీతి గురూన్ ప్రతి ప్రతిజ్ఞాం
అవగర్హణ మేవ తేన తేషాం
వధ ఇత్యుక్త మశేషధర్మవిజ్ఞైః 272

(స-స్మితమ్ = చిరునవ్వుతో)

అర్జున! తవ, భ్రాతృ-వధ-ఉద్యోగః, అలమ్ = అర్జునా! అన్నను చంపాలన్న నీ ప్రయత్నం చాలు.

సమ్యక్-నిర్వర్తిత-ప్రతిజ్ఞః, అసి, యతః = నీ ప్రతిజ్ఞను నువ్వు చక్కగా నిర్వహించుకొన్నట్లే. ఎందువల్లనంటే,

కోప-వశః, జనః, గురూన్, ప్రతి = కోపానికి లోనైన వ్యక్తి, పెద్దలను గురించి, నిహనామి, ఇతి, ప్రతిజ్ఞాం, యది, అకరోత్, చేత్ = 'చంపుతాను ' అని ప్రతిన గనుక చేసినట్లైతే,

తేన, తేషామ్, అవగర్హణమ్, ఏవ, వధః ఇతి = అతడు వాళ్ళను దూషించటమే చంపటం ఔతుంది అని,

అశేష-ధర్మ-విజ్ఞైః, ఉక్తమ్ = అందరు ధర్మశాస్త్రజ్ఞులు చెప్పారు.(*'అన్ని ధర్మాలు తెలిసిన వాళ్ళు చెప్పారు' అని ఐనా అర్థం చెప్పవచ్చు.)*

*ఛందస్సు : శిశులీల అనే వైతాళీయపు ఉపజాతి . 1,* 3 పాదాలు - స స జ గ గ ; 2, 4 పాదాలు - స భ ర య .

**ధర్మరాజః** కృష్ణ! మా నివారయ. అయ మాగచ్ఛతు, మమ శీర్షం ఛినత్తు

సోదరపీడాకారీ

కస్మా జ్జీవే ద్యుధిష్ఠిరః పాపీ?

కర్ణవధాశక్తో ఽ గ్రజ

మహా న్నితి యశో ఽ స్తు భావుకస్య తవ. 273

కృష్ణ! నివారయ, మా! అయమ్, ఆగచ్ఛతు, మమ, శీర్షమ్, ఛినత్తు! = కృష్ణా! ఆపకు. ఇతడిని రానీ, నా తల నరకనీ.

సోదర-పీడా-కారీ, పాపీ, యుధిష్ఠిరః, కస్మాత్, జీవేత్? = తమ్ముళ్ళకు కష్టాలు కలిగించిన పాపాత్ముడు యుధిష్ఠిరుడు ఎందుకు బతకాలి?

కర్ణ-వధ-అశక్తః, అగ్రజమ్, అహన్, ఇతి, తవ, భావుకస్య, యశః, అస్తు = 'కర్ణుణ్ణి చంపటం చేతకాక, తన అన్నను చంపాడు' , అని నీ బావకు కీర్తి రానీ.

*ఛందస్సు : ఆర్య (గీతి)*

**అర్జునః** **(పశ్చాత్తాపేన)** వాసుదేవ! కర్ణసంహారాక్షమతాయాశ్చ, అగ్రజ నిందాయాశ్చ, ప్రాయశ్చిత్తాయ, మమ కణ్ఠ మేవ చ్ఛినద్మి.

**(ఇతి స్వం కణ్ఠం ఛేత్తు ముద్యుక్తః )**

(పశ్చాత్తాపేన = తాను చేసినపనికి బాధపడుతూ)

వాసుదేవ! కర్ణ-సంహార-అక్షమతాయాః, చ, అగ్రజ-నిందాయాః, చ, ప్రాయశ్చిత్తాయ= కృష్ణా! కర్ణుడిని చంపలేనందుకూ, అన్నను తిట్టినందుకూ పాపపరిహారంగా, మమ, కణ్ఠమ్, ఏవ, ఛినద్మి = నా తలనే నరకుకొంటాను.

(ఇతి, స్వమ్, కణ్ఠమ్, ఛేత్తుమ్, ఉద్యతః = అని తన తలను నరకుకొనబోతాడు.)

**కృష్ణః** **(నివార్య)** విజయ! కిమిదం! భ్రష్టా కింతే మతిః! కింవా గ్రహగ్రస్తః? అథ భీతోవా కర్ణాత్?

(నివార్య = ఆపి )

విజయ! కిమ్, ఇదమ్? తే, మతిః, భ్రష్టా, కిమ్ ? గ్రహ-గ్రస్తః, వా, కిమ్? = అర్జునా! ఏమిటిది? నీకు మతి పోయిందా ఏం? లేక దయ్యం పట్టిందా?

అథ, కర్ణాత్, భీతః, వా? = లేకపోతే మరి కర్ణుడికి భయపడుతున్నావా? )

**అర్జునః** విదితే ఉ_ప్యర్జునే, పునర్భీత ఇతి మా మపహససి కృష్ణ!

**జానాత్యేవ రణే బలం మమ శివో మాయాకిరాత స్స్వయమ్,**
**జానం త్యుత్తరదిగ్ధరాధిపతయో యే రాజసూయే జితాః**
**కౌరవ్యా అథవా విదంతి విజితా మత్స్యేషు గోరక్షణే,**

**తే జానంతి,మయా హతం కురుబలం పశ్యంతి యే సాంప్రతమ్. 274**

అర్జునే, విదితే, అపి, పునః, భీతః, ఇతి, మామ్, అపహససి, కృష్ణ! = అర్జునుడంటే తెలిసి ఉండి కూడా, “భయపడ్డాడు.” అని నన్ను ఎగతాళి చేస్తున్నావా, కృష్ణా!

రణే, మమ, బలమ్, మాయా-కిరాతః, స్వయమం, శివః, ఏవ, జానాతి = యుద్ధంలో నా బలం , మాయ బోయ గా వచ్చిన శివుడికే సాక్షాత్తూ  తెలుసు.

యే, రాజసూయే, జితాః, ఉత్తర-దిక్-ధరా-అధిపతయః, జానంతి = రాజసూయయాగం అప్పుడు నాచేతిలో ఓడిపోయిన ఉత్తర దిక్కు రాజులకూ తెలుసు.

అథ వా, మత్స్యేషు, గో-రక్షణే, విజితాః, కౌరవ్యాః, విదంతి = లేదా, మత్స్యదేశంలోనేను ఆవులను రక్షించినప్పుడు ఓడిపోయిన కౌరవులకు తెలుసు.

సాంప్రతమ్, మయా, హతమ్, కురు-బలమ్, య, పశ్యంతి, తే జానంతి = ఇప్పుడు నా చేత చచ్చిన కౌరవసైన్యాన్ని చూస్తున్నవాళ్ళకూ *(యుద్ధంలో నా బలమేంటో)* తెలుసు.

*(ఇక్కడ మూలనాటకంలో పద్యం లేదు. నా పైత్యమే చొరబడ్డట్లుంది.)*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

భవతు,తత్సూతాధమం హత్వైవ మమ ప్రాయశ్చిత్తం విధాస్యే.

**(ధర్మజంప్రతి)** మహారాజ!

**కర్ణం హత్వా  యుధి దినకరో యావ దస్తం న యాతో,**

**మద్గాణ్డీవం మురరిపుకరే నిక్షిపేయం, ప్రసీద.**

**త్వామారాధ్యం వివశమనసా ఉనింద ముద్వేజితో ఉహమ్.**

**నిర్మర్యాదే మయి పరిజనే వత్సలత్వా ద్దయేథాః .** 275

భవతు, తత్-సూత-అధమమ్, హత్వా, ఏవ, మమ, ప్రాయశ్చిత్తమ్, విధాస్యే = సరే, ఆ నీచసూతుణ్ణి చంపిన తరువాతే నా ప్రాయశ్చిత్తం చేసుకొంటా.

(ధర్మజమ్, ప్రతి = ధర్మరాజుతో)
మహా-రాజ! = మహారాజా!

దిన-కరః, అస్తమ్, యావత్, న, యాతః, యుధి, కర్ణమ్, హత్వా = సూర్యుడు అస్తమించే లోపు యుద్ధంలో కర్ణుడిని చంపి,
మత్-గాణ్డీవమ్, ముర-రిపు-కరే, నిక్షిపేయమ్, ప్రసీద = నా గాండీవాన్ని కృష్ణుడి చేతిలో పెడతా. మన్నించు.
ఉద్వేజితః, వివశ-మనసా,అహమ్, ఆరాధ్యమ్, త్వామ్, అనిందమ్ = కలతపడి, మనసు వశం గాక, నేను పూజ్యుడివైన నిన్ను నిందించా.
నిః-మర్యాదే,పరిజనే,మయి,వత్సలత్వాత్, దయేథాః = మర్యాద తప్పిన సేవకుడనైన, నా మీద, ప్రేమ కొద్దీ దయ చూపించు.
*ఛందస్సు : మందాక్రాంత . లక్షణం: మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతులు.*

**కృష్ణః** **(హసిత్వా)** కర్ణవధ ఏవావశిష్టః. ఆత్మవధస్తు కృత ఏవ.
ఆత్మస్తుతి రాత్మవధేన తుల్యైవ నను!

(హసిత్వా =నవ్వి)
(కర్ణ-వధః, ఏవ, అవశిష్టః. ఆత్మ-వధః, తు, కృతః, ఏవ = కర్ణుడిని చంపటమే ఇక మిగిలింది. ఆత్మ హత్య మాత్రం చేసేసుకొన్నట్లే.
ఆత్మ-స్తుతిః, ఆత్మ-వధేన, తుల్యా, ఏవ, నను! = తనను తాను పొగడుకోవటం తనను తాను చంపుకోవటంతో సమానమే కదూ!

**ధర్మరాజః** అర్జున! త్వయి దయితుం కిమపరాధ స్త్వం? సర్వే ఽపి దోషా
మయ్యేవ సంతి. త్వయోక్తేషు కిం నామ న కృతం మయా?

అర్జున! త్వయి, దయితుమ్, త్వమ్, కిమ్-అపరాధః ? = అర్జునా! నీ మీద దయ చూపించటానికి నువ్వు ఏం తప్పు చేసినవాడవని?

సర్వే, దోషాః, అపి, మయి, ఏవ, సంతి = అన్ని తప్పులు గూడ నా లోనే ఉన్నాయి.
త్వయా, ఉక్తేషు, మయా, న, కృతమ్, కిమ్, నామ? = నీవు చెప్పిన వాటిలో, నేను చేయనిది ఏదీ అని ?

నాహం రాజపదక్షమో, వనభువో గచ్ఛామి తప్తుం తపః,
కర్ణం జేష్యసి వా! పతిష్యసి హత స్తేనైవ కర్ణేన వా!
త్యక్ష్య స్యాహవ మేవ వా! ధృత మముం మానం మహాంతం తవ
త్యక్త్వా తస్య సుయోధనస్య చరణౌ గృహ్ణాసి వా! కిం మమ? 276

(ఇతి ఝడిత్యుత్థాయ గంతు ముద్యుక్తః )

అహమ్, రాజ-పద-క్షమః, న = నేను రాజు పదవికి తగిన/చాలినవాణ్ణి కాను.
తపః, తప్తుం, వన-భువః, గచ్ఛామి = తపస్సు చేసుకోవటానికి అడవులకు పోతాను.
కర్ణమ్, జేష్యసి, వా! తేన, కర్ణేన, ఏవ, హతః, పతిష్యసి, వా! = కర్ణుడిని గెలుస్తావో, ఆ కర్ణుడి చేతనే చచ్చి కూలిపోతావో!
ఆహవమ్, ఏవ, త్యక్ష్యసి, వా! = యుద్ధమే వదలివేస్తావో!
ధృతమ్, అముమ్, తవ, మహాంతమ్, మానమ్, త్యక్త్వా = బిగబట్టుకొన్న ఈ నీ ఇంత గొప్ప అభిమానాన్ని వదలుకొని,
తస్య, సుయోధనస్య, చరణౌ, గృహ్ణాసి, వా! = ఆ దుర్యోధనుడి పాదాలు పట్టుకొంటావో!
మమ, కిమ్ ? = నా కేమిటి ?

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ. 12 తర్వాత యతి.*

(ఇతి, ఝడితి, ఉత్థాయ, గంతుమ్, ఉద్యుక్తః = అని గభాలున లేచి పోబోతాడు.)

కృష్ణః **(అవరుద్ధ్య)** యుధిష్ఠిర! కస్మై కుప్యసే! యది తవ రాజ్యేచ్ఛా

నాస్తి చేత్,

**ఆజౌ స్థిత్వా కథంచిత్, సకలరిపువధం భ్రాతృభిః కారయిత్వా,**

**భీమం కృత్వా కురూణా మధిప మథ యథేచ్ఛం వనం గచ్ఛ రాజన్!**

**సంగ్రామే వర్తమానే విరమణమజితా నైవ వాంఛంతి భూపాః,**

**త్యక్తం రాజ్ఞైవ యుద్ధం రిపువిజయఫలం,కస్య కార్యా యుయుత్సా?277**

(అవరుద్ధ్య = ఆపి )

యుధిష్ఠిర! కస్మై, కుప్యసే? = ధర్మజా! ఎవరిమీద కోపపడుతున్నావు!

యది, తవ, రాజ్య-ఇచ్ఛా, న, అస్తి, చేత్ = ఒకవేళ నీకు రాజ్యంమీద కోరిక లేకపోతే గనక –

రాజన్! కథమ్, చిత్, ఆజౌ, స్థిత్వా, భ్రాతృభిః, సకల-రిపు-వధమ్, కారయిత్వా = రాజా! ఎలాగో ఒకలాగ యుద్ధంలో నిలబడి, తమ్ముళ్ళచేత, అందరు శత్రువులనూ చంపించి,

భీమమ్, కురూణామ్, అధిపమ్, కృత్వా = భీముణ్ణి కురుదేశానికి రాజుగా చేసి,

అథ, యథా-ఇచ్ఛమ్, వనం, గచ్ఛ.= ఆ తర్వాత నీ ఇష్టం వచ్చినట్లు అడవికి పో.

సంగ్రామే, వర్తమానే, అ-జితాః, భూపాః,విరమణమ్, న, వాంఛంతి, ఏవ = యుద్ధం నడుస్తుండగా, ఇంకా ఓడకుండానే, రాజులు యుద్ధాన్ని ఆపాలని కోరనే కోరరు.

రాజ్ఞా, ఏవ,త్యక్తం, యుద్ధం, రిపు-విజయ-ఫలమ్. కస్య, యుయుత్సా, కార్యా?= రాజే వదలిపెట్టిపోయిన యుద్ధానికి ఫలం , శత్రువులు గెలవటమే. ఎవడికి పోరాడాలని కోరిక ఉంటుంది ?

*ఛందస్సు : స్రగ్ధర, లక్షణం : మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*

**ధర్మరాజః** కృష్ణ! కోహం యుద్ధం విరమయితుమ్? కిమిదం మయా ప్రవర్తితమ్?

**సందధ్మహే కురుభిరిత్యుదితే, ప్రగల్భా**

**యే ఽచోదయన్ రణకృతే , కిము తా న్న వేత్సి?**
**నిర్బంధతో నను మయా ఽనుమతో రణో ఽయమ్ !**
**నామ్నా ప్రభో ర్మమ జయాపజయౌ న సక్తౌ.** 278

యేషాం నిర్బంధా దహం సమరసన్నద్ధ స్తేషా మేవ జయో వా పరాజయో వా.

కృష్ణ!యుద్ధమ్,విరమయితుమ్,అహమ్,కః?ఇదమ్,మయా,ప్రవర్తితమ్,కిమ్?= కృష్ణా! యుద్ధాన్ని ఆపటానికి నేనెవడను? ఇది నేను మొదలు పెట్టించిందా ఏం?

కురుభిః, సందధ్మహే, ఇతి, ఉదితే = "కౌరవులతో సంధి చేసుకొందాం." అని అంటే, యే, ప్రగల్భాః, రణ-కృతే, అచోదయన్, తాన్, న, వేత్సి, కిమ్?= ఏ ఎచ్చులరాయుళ్ళు యుద్ధానికి పురికొల్పారో నీకు తెలియదా?

మయా, అయమ్, రణః, నిర్బంధతః, నను, అనుమతః ! = నేనీ యుద్ధానికి బలవంతం మీద గదా ఒప్పుకొన్నాను!

నామ్నా, ప్రభోః, మమ, జయ-అపజయౌ, న, సక్తౌ = పేరుకు రాజునైన నాకు, గెలుపూ ఓటములు పట్టవు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

యేషామ్, నిర్బంధాత్, అహమ్, సమర-సన్నద్ధః = ఎవరి బలవంతం మీద నేను యుద్ధానికి సిద్ధపడ్డానో,

తేషామ్, ఏవ, జయః, వా, పరాజయః, వా! = వాళ్ళదే, గెలుపు గానీ, ఓటమి గానీ!

**అర్జునః** **(సవ్రీడం శిరో ఽవనమతి)**

స-వ్రీడమ్, శిరః, అవనమతి = సిగ్గుతో తల వంచుకొంటాడు.

**కృష్ణః** అధునా మమ నిర్బంధా త్తిష్ఠ. ఏతా నపరాధాన్ సర్వాన్ మదీయానివ మత్వా మా మనుగృహాణ. ఏష తే ప్రణామః

**(ప్రణమతి ).**

అధునా, మమ, నిర్బంధాత్, తిష్ఠ. = ఇప్పుడు, నా బలవంతం మీద ఆగు.

ఏతాన్, అపరాధాన్, సర్వాన్, మదీయాన్, ఇవ, మత్వా, మామ్, అనుగృహాణ.= ఈ తప్పులన్నిటినీ నావిగా భావించి, నన్ను దయజూడు.

ఏషః, తే, ప్రణామః = ఇదే నీకు నా నమస్కారం.

(ప్రణమతి = వంగి నమస్కరిస్తాడు.)

**ధర్మరాజః** **(ఉత్థాప్య)** మహాత్మన్!

**కర్ణస్య పరుషై ర్బాణై**
**ర్వచోభి శ్చాభిపీడితః,**
**దుర్భాషాభి రనిందం త్వా,**
**మనుజం చ, క్షమస్వ తత్.** 279

(ఉత్థాప్య = లేవనెత్తి)

మహా-ఆత్మన్! = మహాత్మా!

కర్ణస్య, పరుషైః, బాణైః, వచోభిః, చ, అభిపీడితః = కర్ణుడి వాడి బాణాలకూ కటువు మాటలకూ బాగా బాధపడి,

త్వామ్, అనుజమ్, చ. దుః-భాషాభిః, అనిందమ్. తత్, క్షమస్వ. = నిన్నూ, తమ్ముణ్ణీ, అనరానిమాటలతో తిట్టాను. దాన్ని సైరించు.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**కృష్ణః** అర్జున! కిమధునాపి ఖేదః! పశ్య తవాగ్రజస్య ప్రసన్నమాస్యం. **(సస్మితం)** హంత, మమ పుణ్యేన యువా ముభావపి భ్రాతరౌ సుఖినౌ.

అర్జున! అధునా, అపి, ఖేదః, కిమ్? = అర్జునా! ఇంకా బాధ ఎందుకు?

తవ, అగ్రజస్య, ప్రసన్నమ్, ఆస్యమ్, పశ్య = నీ అన్న ప్రసన్నమైన ముఖం చూడు.
(స-స్మితమ్ = చిరునవ్వుతో)
హంత! మమ, పుణ్యేన, యువామ్, భ్రాతరౌ,ఉభౌ, అపి, సుఖినౌ! = అమ్మయ్య!నా

పుణ్యం కొద్దీ, మీ అన్నదమ్ములిద్దరూ బతికారు!

**అర్జునః** **(ప్రణమ్య)** అగ్రజ! క్షమస్వ మాం.

ప్రణమ్య = వంగి నమస్కరించి)

అగ్రజ! మామ్, క్షమస్వ = అన్నా! నన్ను మన్నించు.

**ధర్మజః** **(ఉత్థాప్య)**అనుజ!మా ఖిద్యస్వ.**(సాశ్రునయనః పరిష్వజతి)**

( ఉత్థాప్య = లేవనెత్తి)

అనుజ! మా, ఖిద్యస్వ = తమ్ముడూ! బాధ పడకు.

( స-అశ్రు-నయనమ్, పరిష్వజతి = కన్నీటితో కౌగిలించుకొంటాడు.)

**కృష్ణః** **(సస్మితం)** శోకం విరమతం .కర్తవ్య మాలోచ్యతాం.

**(వియోజయతి)** ( స-

స్మితమ్ = చిరునవ్వుతో)

శోకమ్, విరమతమ్. కర్తవ్యమ్, ఆలోచ్యతామ్ = ఏడుపు ఆపండి. చేయవలసినది ది

చూడండి.

( వియోజయతి = ఇద్దరినీ విడదీస్తాడు.)

**ధర్మరాజః** సహజ! వంశభూషణ! మమ కథయా కిం?

**శరై శ్శరీరా దధికం వచోభి-**

**ర్మనో మమాపీడయ దేష కర్ణః,**

**ప్రచోదితః కిం ను సుయోధనేన!**

**నిహత్య తం నోదయ మద్వ్యథాం త్వమ్.** 280

**ఇతి కనిష్ఠానుజశ్చ,**

సహజ! వంశ-భూషణ! మమ. కథయా, కిమ్ ? = తమ్ముడూ! కులభూషణా! నా సంగతి ఎందుకు లే!

ఏషః,కర్ణః = ఈ కర్ణుడు,

శరైః, శరీరాత్, వచోభిః, మమ,మనః, అధికమ్, అపీడయత్ = బాణాలతో శరీరాన్ని నొప్పించినదానికంటె, మాటలతో నా మనస్సును ఎక్కువగా నొప్పించాడు,

సుయోధనేన, ప్రచోదితః, కిం, ను! = దుర్యోధనుడు ప్రేరేపించి ఉంటాడేమో వాడిని!

తమ్, నిహత్య, త్వమ్, మత్-వ్యథామ్, నోదయ = వాడిని చంపి, నీవు నా వ్యథను పోగొట్టు.ం

ఇతి, కనిష్ఠ-అనుజః, చ = అని చిన్నతమ్ముడు సహదేవుడున్నూ,

**జ్యా మవసజ్య గళే మాం**

**కృష్ట్వా, దుస్సహవచాంసి జల్పిత్వా,**

**వ్రజ తవ గతి మిత్యవద-,**

**ద్య, స్తం హత్వా మమాపనయ తాపమ్.** 281

ఇతి తత్పూర్వజశ్చ మమ ముఖేన త్వాం ప్రార్థయతః

గళే, జ్యామ్, అవసజ్య, మామ్, కృష్ట్వా, దుస్సహ-వచాంసి, జల్పిత్వా = మెడకు వింటి నారిని తగిలించి నన్ను లాగి, భరించరాని మాటలు వదరి,

తవ,గతిమ్, వ్రజ, ఇతి, యః, అవదత్, తమ్, హత్వా, మమ, తాపమ్, అపనయ = నీ

దిక్కున్నచోటికి పో అని ఎవడన్నాడో, వాడిని చంపి, నా బాధను పోగొట్టు.

*ఛందస్సు : ఆర్య . (గీతి)*

**ఇతి, తత్-పూర్వజః, చ = అని వాడి అన్న నకులుడూ,**

**మమ, ముఖేన, త్వామ్, ప్రార్థయతః = నా నోట నిన్ను వేడుకొంటున్నారు.**

***( కర్ణుడు, పదునాలుగో నాటి యుద్ధంలో భీముణ్ణీ, పదేనో నాటి రాత్రి యుద్ధంలో సహదేవుణ్ణీ, పదారో నాటి యుద్ధంలో నకులుణ్ణి, పదేడో నాటి యుద్ధంలో ధర్మరాజునూ, ఓడించి, చంపక ఎగతాళి చేసి వదలివేసాడు.)***

**భీమః స్వీయపరాభవా చ్ఛతగుణం ప్రత్యాచర త్సూతజే**
**జిహ్వాం ఛేత్తు మభిద్రుతో రిపురథే; త్వద్వత్సమర్థః స చ,**
**గత్వా సూతసుతం నిహత్య హర న స్తాపం త్రయాణా మపి,**
**నార్హ స్త్వం ప్రణతే, ర్గృహాణ విజయప్రాప్త్యర్థ మాశీర్వచః.** 282

జిహ్వామ్, ఛేత్తుమ్, రిపు-రథే,అభిద్రుతః, భీమః = (కర్ణుడి) నాలుకను కోయటానికని శత్రువు రథం మీదికి ఉరికిన భీముడు,

స్వీయ-పరాభవాత్, శతగుణమ్, సూతజే, ప్రత్యాచరత్ = తన పరాభవంకంటె నూరు రెట్లు కర్ణుడి పట్ల ప్రతికారం చేసాడు.

త్వద్వత్, సః, చ, సమర్థః = నీలాగ అతడుకూడ చేవగలవాడు.

గత్వా, సూతసుతమ్, నిహత్య, నః, త్రయాణామ్, తాపమ్, అపి,హర = పోయి, కర్ణుడిని చంపి, మా ముగ్గురి బాధనుకూడ పోగొట్టు.

త్వమ్. ప్రణతేః, న, అర్హః = నీవు నమస్కారానికి తగినవాడవు కావు. (చిన్నవాడవు గనుక.)

విజయ-ప్రాప్తి-అర్థమ్, ఆశీర్వచః, గృహాణ = గెలుపు కలిగించటానికని ఆశీర్వాదాన్ని అందుకో.

ఛందస్సు : శార్దూలం. లక్షణం – మ స జ స త త గ . 12 తరువాత యతి.

*(పదునాలుగవ నాటి యుద్ధంలో, భీముడు కర్ణుడిని చితకగొట్టి అతడి రథంమీదకు దూకితే, కర్ణుడు రథం చాటున దాగుకొన్నాడు. చివరకు విరథుడైన భీముడిని ఎగతాళి చేసి వదలిపెట్టాడుకర్ణుడు. పదునేడో నాటి యుద్ధంలో, కర్ణుడు ధర్మరాజును అవమానపరిచినందుకు మండిపడి భీముడు మళ్ళీ కర్ణుడిని మూర్ఛపోయేటట్లు కొట్టాడు. దానితో, పదునాలుగో నాటి యుద్ధంలో కర్ణుడు తనకు చేసిన అవమానికి భీముడు ప్రతీకారం చేసినట్లైంది. మూర్ఛిల్లిన కర్ణుడి నాలుక కోస్తానని భీముడు దూకటం, శల్యుడు వారించటం, ఇవన్నీ తెలుగు భారతంలో మాత్రమే ఉన్నాయిగాని మూలభారతంలో లేవు.)*

**అర్జునః** అగ్రజ! కిం ప్రత్యేకం గణనయా? సర్వే వయం యత్కించిదపి తస్యావధీరణ మనుభూతవంత ఏవ. **(సాటోపం)** దేవ! శపే తవ పాదాభ్యాం. య ద్య ద్యైవ తం కర్ణం న హన్యాం చే దహం న పాణ్డవ ఏవ. **(నత్వా)** ఆశీర్వదతు భవాన్. **(ప్రణమతి)**

అగ్రజ! ప్రతి-ఏకమ్, గణనయా, కిమ్? = అన్నా! ఒక్కొక్కరిని చెప్పటమెందుకు ?

వయమ్, సర్వే, యత్, కించిత్, అపి, తస్య, అవధీరణమ్, అనుభూతవంతః, ఏవ = మనమందరమూ వాడి వలన ఏదో ఒక అవమానాన్ని పొందిన వాళ్ళమే.

(స-ఆటోపమ్ = దర్పంతో )

దేవ! తవ, పాదాభ్యామ్, శపే. = మహారాజా! నీ పాదాలమీద ఆన పెట్టుకొంటున్నా.

యది, అద్య, ఏవ, తమ్, కర్ణమ్,న, హన్యామ్,చేత్, అహమ్, పాణ్డవః, ఏవ, న.= నేడే గనుక కర్ణుడిని చంపకపోతే, నేను పాండుడి కొడుకునే కాను.

(నత్వా = తల వంచి )

భవాన్, ఆశీర్వదతు = నువ్వు ఆశీర్వదించు.

(ప్రణమతి = నమస్కరిస్తాడు.)

**ధర్మరాజః** కృష్ణార్జునౌ! విజయినౌ భవతం. విజయ!

**హత్వా ఽద్య దుర్జయం కర్ణం,**
**లోకా నస్మాన్శ్చ మోదయన్,**
**విజయీ విజయాఖ్యాం తే**
**సార్థా మక్షరశః కురు.** 283

(కృష్ణ-అర్జునౌ! విజయినౌ, భవతమ్. విజయ! = కృష్ణార్జునులారా! విజయులు కండి. అర్జునా!

అద్య, దుః-జయమ్, కర్ణమ్, హత్వా, = ఈ నాడు, దుర్జయుడైన కర్ణుణ్ణి చంపి,
లోకాన్,అస్మాన్, చ, ప్రమోదయన్, విజయీ = ప్రజలనూ మమ్ములనూ కూడ సంతోషపరుస్తూ, విజయివై,
తే, విజయ-ఆఖ్యామ్, అక్షరశః, స+అర్థామ్, కురు = విజయుడు అనే నీ పేరును అక్షరాల అర్థవంతం చేయి.
*ఛందస్సు : అనుష్టుప్పు.*

**కృష్ణః** ఫల్గున! ఏహి గచ్ఛావః. **(సర్వే పరిక్రామంతి )** ధర్మజ! త్వ మత్ర స్థిత్వా పశ్య. భీమేనావాం ప్రతీక్షమాణేన భవితవ్యం. పునర్ద్రక్ష్యావః.

**(కృష్ణార్జునౌ నిష్క్రాంతౌ )**

ఫల్గున! ఏహి, గచ్ఛావః. = అర్జునా! రా, పోదాం.
(సర్వే, పరిక్రామంతి = అందరూ ముందుకు నడుస్తారు.)
ధర్మజ! త్వమ్, అత్ర, స్థిత్వా, పశ్య. = ధర్మజా! నువ్వు ఇక్కడ నిలిచి చూడు.
భీమేన, ఆవామ్, ప్రతీక్షమాణేన, భవితవ్యమ్.= భీముడు మా ఇద్దరికోసం ఎదురు చూస్తూ ఉండి ఉంటాడు.

పునః, ద్రక్ష్యావః = మళ్ళీ వచ్చి కలుస్తాం.

(కృష్ణ-అర్జునౌ, నిష్క్రాంతౌ = కృష్ణుడూ, అర్జునుడూ, నిష్క్రమిస్తారు.)

ధర్మరాజః (ఆత్మగతం) కిం ను భవిష్యతి! జయాపజయౌ తు దైవాధీనౌ ఖలు! కర్ణో నైవ సులభసాధ్యః.

సంధానాదిషు లాఘవే చ, వివిధేష్వస్త్రేషు శస్త్రేషు వా,
దోర్వీర్యే విజయేన తుల్య ఇతి తం జానామి నిస్సంశయమ్,
శాపౌ భార్గవవిప్రయో రవిఫలౌ తస్మిన్ రణే భావినౌ,
అస్మిన్ కృష్ణసహాయతా చ, కథమప్యాశ్వాసయంతీవ మాం. 284

(ఆత్మగతమ్ = తనలో తాను )

కిమ్, భవిష్యతి, ను! జయ-అపజయౌ, తు, దైవ-అధీనౌ, ఖలు! = ఏం జరుగుతుందో మరి ! గెలుపోటములన్నవి దైవాధీనాలు గదా!

కర్ణః, సులభ-సాధ్యః, న, ఏవ = కర్ణుడు సులభంగా లోగేవాడు కానేకాడు.

సంధాన-ఆదిషు, లాఘవే, చ = బాణాలు తొడగడం మొదలైనవాటి వేగంలో గాని,

వివిధేషు, అస్త్రేషు, శస్త్రేషు = రకరకాల అస్త్రాలూ శస్త్రాలూ వాడడం లో గాని,

దోః-వీర్యే,వా = భుజబలంలో గాని,

విజయేన, తుల్యః, ఇతి, తమ్, జానామి, నిః-సంశయమ్ = అర్జునుడితో సమానుడని వాడినిగురించి నాకు తెలుసు. అనుమానం లేదు.

తస్మిన్,రణే,భావినౌ,అ-విఫలౌ, భార్గవ-విప్రయోః,శాపౌ = వాడి విషయంలో, యుద్ధంలో జరగబోయేవీ,వ్యర్థం కానివీ,ఐన పరశురాముడి శాపమూ, బ్రాహ్మణుడి శాపమున్నూ

*(ఈ శాపాల వివరణ కోసం 243 వ శ్లోకం టీక చూడండి)*

అస్మిన్, కృష్ణ-సహాయతా, చ, కథమ్, అపి, మామ్, ఆశ్వాసయంతి, ఇవ. = అర్జునుడి విషయంలో కృష్ణుడి సహాయమున్నూ, ఎలానో నన్ను ఊరటపరుస్తున్నట్లుఉన్నాయి.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**(నేపథ్యే)**

**భీమో ఽ యమేకో ఽ పి నిహంతి సైన్యం,**
**హనామ సర్వే వయ మేన మేవ,**
**అనేన హీనా యది పాణ్డుపుత్రాః**
**నశ్యంతి సర్పా ఇవ భగ్నదంష్ట్రాః.** 285

**( నేపథ్యే – తెరలో )**

**అయమ్, భీమః, ఏకః, అపి, సైన్యమ్, నిహంతి = ఈ భీముడు ఒక్కడే ఐనా, మన సైన్యాన్ని చంపుతున్నాడు.**

**వయమ్, సర్వే, ఏనమ్, ఏవ, హనామ = మనమందరమూ వీడినే చంపుదాము.**

**అనేన, హీనాః, యది, పాణ్డు-పుత్రాః, భగ్న-దంష్ట్రాః, సర్పాః, ఇవ, నశ్యంతి = వీడు లేకపోతే కనుక, పాండవులు, కోరలు విరిగిన పాములలాగా నశిస్తారు.**

***ఇవి దుర్యోధనుడు తనవాళ్ళతో అంటున్న మాటలు.***

***ఛందస్సు : ఉపజాతి . 1, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 2, 3 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .***

**ధర్మరాజః** **(శ్రుత్వా)** శకుని స్సుయోధనచోదితో భీమ మభియుంక్తే. **(నిరూప్య)** ద్యూతకథాం ప్రసజ్య విక్రాంతేనానుజేన స తీవ్రం విద్ధో రథే ఽపతత్. ధార్తరాష్ట్రగృహనాశకస్యాస్య ధృతరాష్ట్రశ్యాలకస్య నిజగుణానుగుణ మేవ ప్రాయశ్చిత్త మభవత్. **(ఇతి పశ్యన్ తిష్ఠతి)**

**(శ్రుత్వా = విని )**

సుయోధన-చోదితః, శకునిః, భీమమ్, అభియుంక్తే = దుర్యోధనుడు పురికొలిపితే, శకుని భీముణ్ణి తాకుతున్నాడు.

(నిరూప్య = చూసి, తెలుసుకొని )

ద్యూత-కథామ్, ప్రసజ్య, విక్రాంతేన, అనుజేన, తీవ్రమ్, విద్ధః = జూదం విషయం మాటాడి విక్రమించిన తమ్ముడు బాగా దెబ్బతీయగా ( = చేత కొట్టబడినవాడు),

సః,రథే, అపతత్= వాడు (శకుని) రథంలో పడిపోయాడు.

ధార్తరాష్ట్ర-గృహ-నాశకస్య, అస్య, ధృతరాష్ట్ర-స్యాలకస్య = కౌరవుల కొంప మాపిన ఈ ధృతరాష్ట్రుడి బావమరదికి,

నిజ-గుణ-అనుగుణమ్, ప్రాయశ్చిత్తమ్,ఏవ,అభవత్ = వాడి గుణాలకు తగిన శాస్తి జరిగింది.

(ఇతి, పశ్యన్, తిష్ఠతి = అని , చూస్తూ ఉంటాడు.)

(నేపథ్యే)

దుశ్శాసనస్య హృదయం వికటం విదార్య
రక్తం పిబత్యనిలజో బత! దుర్నిరీక్ష్యః,
చిత్రార్పితా ఇవ భవంతి నృపా శ్చ కస్మాత్?
జ్ఞాతం కిమద్య నృపతే స్తవ కర్ణ శౌర్యమ్? 286

(నేపథ్యే = తెరలో)

అనిలజః, దుశ్శాసనస్య, హృదయమ్, వికటమ్, విదార్య = భీముడు దుశ్శాసనుడి గుండెను దారుణంగా చీల్చి,

దుర్నిరీక్ష్యః, రక్తమ్, పిబతి.బత! = తేరిచూడరాకుండి,రక్తాన్ని తాగుతున్నాడు.అయ్యో!

నృపాః, చ, చిత్ర-అర్పితాః, ఇవ, భవంతి, కస్మాత్ ? = రాజులందరు కూడా, బొమ్మ గీయించుకోవటం కోసం నిలబడ్డట్లు కదలకుండ ఉన్నారెందుకు ?

కర్ణ! తవ, శౌర్యమ్, నృ-పతేః, అద్య, జ్ఞాతం , కిమ్ ?= కర్ణా! నీ పరాక్రమం రాజుకు

ఇప్పుడు తెలిసిందా?

*ఇవి అశ్వత్థామ మాటలు.*

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .)*

**ధర్మరాజః** **(ఆకర్ణ్య హృష్టః)** కర్ణస్య పశ్యత ఏవ ప్రథమోనుజః. కృతకృత్యో ఽభవత్. ద్వితీయోపి కథం న భవిష్యతి? అద్య ఏతేన వధేన దుష్టచతుష్టయమాయాఖట్వికాయాః ప్రథమః పాదో భగ్నః.

**(దృష్ట్వా, నిరూప్య, జుగుప్సయా)** వత్స! భీమ!

( ఆకర్ణ్య, హృష్టః = విని, సంతోషపడి)

కర్ణస్య, పశ్యతః, ఏవ, ప్రథమః, అనుజః, కృత-కృత్యః, అభవత్ = కర్ణుడు చూస్తూ ఉండగానే, పెద్ద తమ్ముడు తన పని నెరవేర్చాడు( =నెరవేర్చినవాడుఐనాడు.)

*దుశ్శాసనవధతో భీముడు తన ప్రతినను నెరవేర్చుకొన్నాడని భావం.*

ద్వితీయః, అపి, కథమ్, న, భవిష్యతి ? = రెండవ తమ్ముడు మాత్రం ఎందుకు నెరవేర్చడు ( =నెరవేర్చినవాడు ఎందుకు కాడు?)?

*కర్ణవధ చేసి అర్జునుడుకూడ తన ప్రతినను నెరవేర్చుకొంటాడని భావం.*

అద్య, ఏతేన, వధేన = ఈ వేళ , ఈ చంపుడుతో,

దుష్ట-చతుష్టయ-మాయా-ఖట్వికాయాః, ప్రథమః, పాదః, భగ్నః = "నలుగురు దుష్టులు" అనే మాయ మంచానికి మొదటి కోడు విరిగింది.

*(దుష్టచతుష్టయం = నలుగురు చెడ్డవాళ్ళు . అంటే, దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, శకుని అనే నలుగురు. )*

(దృష్ట్వా, నిరూప్య, జుగుప్సయా = చూసి, తెలుసుకొని, అసహ్యతతో )

వత్స! భీమ! = నాయనా! భీమా! )

యుక్తం దేహవిదారణం నృపసతీకేశాంబరాకర్షిణః,
చింత్యం నాత్ర; తథాపి, యస్య రుధిరం పాస్యంతి నో రాక్షసాః,,

**మాంసం యస్య న వా స్పృశంతి సుతరాం శ్వాన స్సృగాలా అపి,**

**క్షుద్రస్యాస్య కథం జుగుప్సిత మసృక్ పీతం త్వయా దుఃస్పృశం 287**

**నృప-సతీ-కేశ-అంబర-ఆకర్షిణః, దేహ-విదారణమ్, యుక్తమ్ = రాజు భార్యయొక్క జుట్టూ, చీరలూ, లాగిన వాడిని, ఒళ్ళు చీల్చటం సరి ఐనదే.**

**అత్ర, చింత్యమ్,న. తథా, అపి = ఇందులో బాధపడవలసినది ఏమీ లేదు. అలా ఐనప్పటికీ,**

**యస్య, రుధిరమ్, రాక్షసాః, నో, పాస్యంతి = ఎవడి రక్తాన్ని రాక్షసులు కూడ తాగరో,**

**యస్య, మాంసమ్, శ్వానః, సృగాలాః, అపి, సుతరామ్, న, స్పృశంతి, వా = ఎవడి మాంసాన్ని కుక్కలూ నక్కలూ కూడ ఏ మాత్రం తాకనైనా తాకవో,**

**అస్య, క్షుద్రస్య, జుగుప్సితమ్, దుః-స్పృశమ్,అసృక్, త్వయా, కథమ్, పీతమ్ ? = ఆ నీచుడి, రోతపుట్టించేదీ తాకరానిదీ ఐన రక్తాన్ని నీవు ఎలా తాగావు ?**

***ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.***

(అన్యత్ర ప్రేక్ష్య) అత్రార్జునో ఽపి కర్ణస్య సమక్షమేవ వృషసేన మపాతయత్. **(ఆలోచ్య)** అయం వధః కర్ణవధస్య పశ్చాత్ భవితవ్యః.

**జయద్రథవధోద్యమే తనయహత్యయోద్వేజితో**
**వ్యజృంభత ధనంజయో బహుగుణం వహన్ విక్రమమ్,**
**ప్రతాపపరిపోషిణీ భవతి బంధునాశవ్యథా,**
**సుతక్షయవిలోకనాత్ కిము విజృంభతే సూతజః!** 288

**(అన్యత్ర, ప్రేక్ష్య = మరొక వైపు చూసి)**

**అత్ర, అర్జునః, అపి, కర్ణస్య, సమక్షమ్, ఏవ, వృషసేనమ్, అపాతయత్ .= ఇక్కడ అర్జునుడు గూడ, కర్ణుడు చూస్తూ ఉండగానే వృషసేనుడిని కూల్చాడు.**

**(ఆలోచ్య = ఆలోచించి )**

అయమ్, వధః, కర్ణ-వధస్య, పశ్చాత్, భవితవ్యః = ఈ చంపుడు,కర్ణుడి వధకు తర్వాత కాదగినది.

తనయ-హత్యయా,ఉద్వేజితః,ధనంజయః=తన కొడుకు చావుతో కలతపడ్డ అర్జునుడు, జయద్రథ-వధ-ఉద్యమే,బహు-గుణమ్,విక్రమమ్,వహన్,వ్యజృంభత = జయద్రథుడిని చంపే ప్రయత్నం సమయంలో పెక్కురెట్లు పరాక్రమం తాల్చి విజృంభించాడు.

బంధు-నాశ-వ్యథా, ప్రతాప-పరిపోషిణీ, భవతి = బంధువుల చావువలన వచ్చిన బాధ, ప్రతాపాన్ని పెంచుతుంది.

సుత-క్షయ-విలోకనాత్, సూతజః,విజృంభతే,కిము?= కొడుకు చావు చూసుకోవటంతో, కర్ణుడు విజృంభిస్తాడో ఏమో!

*ఛందస్సు : పృథ్వీ . లక్షణం : జ స జ స య ల గ . 8 తర్వాత యతి.*

**(నేపథ్యే కలకలః )**

**ధర్మరాజః** పుత్రవధజాతామర్షేణ కర్ణేన ప్రయుక్తా న్యగ్నేయాదీ న్యస్త్రాణి ఫల్గున స్సలీలం ప్రతిహంతి.

(నేపథ్యే కలకలః = తెరలో గొడవ )

పుత్ర-వధ-జాత-అమర్షేణ, కర్ణేన, ప్రయుక్తాని = కొడుకు చావువలన వచ్చిన కోపంతో కర్ణుడు ప్రయోగించిన

ఆగ్నేయ-ఆదీని, అస్త్రాణి, ఫల్గునః, స-లీలమ్, వారయతి = ఆగ్నేయం మొదలైన అస్త్రాలను అర్జునుడు సులభంగా తిప్పికొడుతున్నాడు .

**(నేపథ్యే)**

దురాశా కస్మాత్తే ? పరిదళితదుశ్శాసనహృదః
సమక్షం సర్వేషాం రుధిర మపిబ ద్వాయుతనయః,
స్వయం కర్ణస్యారాత్, తనయమవధీ త్తస్య విజయో,

**న తే జయ్యాః, సంధిం కురు సపది , శాఠ్యం త్యజ నృప!.** 289

( నేపథ్యే = తెరలో )

నృప! దురాశా, కస్మాత్, తే? = రాజా! దురాశ ఎందుకు నీకు?

సర్వేషామ్, సమక్షమ్,వాయు-తనయః = అందరూ చూస్తూ ఉండగానే, భీముడు, పరిదళిత-దుశ్శాసన-హృదః, రుధిరమ్, అపిబత్.= చీల్చిన దుశ్శాసనుడి గుండెనుండి రక్తం తాగాడు.

స్వయమ్, కర్ణస్య, ఆరాత్, విజయః, తస్య, తనయమ్, అవధీత్. = సాక్షాత్తు కర్ణుడి ముందే, అర్జునుడు అతని కొడుకును చంపాడు.

తే, న, జయ్యాః, సపది, సంధిమ్, కురు . శాఠ్యమ్, త్యజ = వాళ్ళు - పాండవులు- గెలవబడే వాళ్ళు కారు. వెంటనే సంధి చేసుకో. మొండితనం వదలిపెట్టు.

*ఇవి అశ్వత్థామ మాటలు*

*ఛందస్సు : శిఖరిణి. లక్షణం: య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

**ధర్మరాజః** సులభకోపః పరుషవా **గప్యయం** గురుతనయో యథార్థవాదీ
కృపాళు శ్చ . సంధయే సుయోధన ముద్బోధయతి. యద్యపి,
అస్య నీచ స్యైవంవిధాని హితవాక్యాని న రోచంతే.

సులభ-కోపః,పరుష-వాక్,అపి=తొందరగా కోపంవచ్చేవాడు,పెళుసుమాటవాడు, ఐనా, అయమ్, గురు-తనయః, యథార్థ-వాదీ, కృపాళుః, చ = ఈ అశ్వత్థామ ఉన్నమాట అంటాడూ, దయావంతుడూ.

సంధయే, సుయోధనమ్, ఉద్బోధయతి = సంధికి దుర్యోధనుడిని ప్రబోధిస్తున్నాడు.

అస్య, నీచస్య, ఏవమ్-విధాని, హిత-వాక్యాని, న, రోచంతే = ఈ నీచుడికి ఇలాంటి మేలుమాటలు నచ్చవు.

**(నేపథ్యే)**

ప్రియామహే వా విజయామహే వా,
కిం వా భవేమాథ, పరిత్యజాస్మాన్,
ఇచ్ఛా విధే రస్తి యథా తథాస్తు,
సుఖం చిరంజీవ సమాతులస్త్వమ్. 290

( నేపథ్యే = తెరలో)

మ్రియామహే, వా, విజయామహే, వా. అథ, కిమ్, వా, భవేమ . అస్మాన్, పరిత్యజ = చస్తామో, లేదా గెలుస్తామో! ఇంక ఏమైన ఔతామో! మమ్మలను వదలిపెట్టు.

విధేః, ఇచ్ఛా, యథా, అస్తి, తథా, అస్తు = దైవం తలపు ఎలా ఉంటే అలా ఔతుంది.

స-మాతులః, త్వమ్, సుఖమ్, చిరమ్, జీవ = మామతో కలిసి నువ్వు హాయిగా చిరకాలం బతుకు.

*ఇది దుర్యోధనుడి మాట.*

*( బలి, హనుమంతుడు, పరశురాముడు, విభీషణుడు, అశ్వత్థామ, కృపుడు, వ్యాసుడు, ఈ ఏడుగురూ చిరంజీవులు.)*

*ఛందస్సు : ఉపజాతి . 1, 4 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , 2, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ . )*

ధర్మరాజః (ఆకర్ణ్య) యదహమచింతయం తదేవాభవత్. జగదేకమూర్ఖః ఖల్వయం సుయోధనో నామ!

( ఆకర్ణ్య = విని )

అహమ్, యత్, అచింతయమ్, తత్, ఏవ, అభవత్ = నేను ఏది అనుకొన్నానో అదే జరిగింది.

అయమ్, సుయోధనః, నామ, జగత్-ఏక-మూర్ఖః, ఖలు! = ఈ దుర్యోధనుడంటే, లోకైక మూర్ఖుడు గదా!

(నేపథ్యే)

**ఖచరా బహుధా హసంతి తే త్వాం,**

**కృతహస్తో ప్యపలక్షతే బతేతి,**

**న వృథా కురు నాగబాణ శక్తిం,**

**శృణు , మాం కర్ణ! విముంచ సుష్ఠు వీక్ష్య .** 291

(నేపథ్యే = తెరలో )

"కృత-హస్తః, అపి, అపలక్షతే. బత!" ఇతి = "చేయితిరిగిన వాడైనా తప్పు గురిపెడుతున్నాడు,అరె!" అని,

తే, ఖచరాః, త్వామ్, బహుధా, హసంతి = అరుగో, దేవతలు నిన్ను రకరకాలుగా నవ్వుతున్నారు.

నాగ-బాణ-శక్తిమ్, వృథా, న, కురు. కర్ణ! మామ్, శృణు. సుష్ఠు, వీక్ష్య, విముంచ = నాగాస్త్రం శక్తిని వృథా చెయ్యకు. కర్ణా! నా మాట విను! బాగా చూసి విడువు.

*ఛందస్సు : వైతాలీయం(శిశులీల). లక్షణం: బేసి పాదాలు - స స జ గ గ . సరి పాదాలు – స భ ర య .*

*(మూలభారతం ప్రకారం, ఇక్కడ కర్ణుడి గురి తప్పి. మెడకు కాకుండా కణతవైపు పడిందట ఆ గురి. అది వంకగా శల్యుడు కర్ణుణ్ణి ఇంక కొంచెం వెక్కిరిస్తున్నాడు. భండార్కర్ ప్రతిలో కణత గురి ప్రసక్తి లేదు కాని, గురి తలకు లేదన్న శల్యుడి మాట మాత్రం ఉన్నది. )*

**ధర్మరాజః** **(సప్రశంసం)** మాతుల! మద్రపతే! సత్యసంధో భవాన్. వాగ్దానానుసారం సాహాయ్యం కరోతి.**(సవిషాదమ్)** అతః పరం భాగ్యవశమ్.

( స-ప్రశంసమ్ = మెచ్చు కోలుగా)

మాతుల! మద్ర-పతే! భవాన్, సత్యసంధః = మామా! మద్రరాజా! నువ్వు సత్యానికి

కట్టుబడ్డ వాడవు.

వాక్-దాన-అనుసారమ్, సాహాయ్యమ్, కరోతి. అతః, పరమ్, భాగ్య-వశమ్.= మాట ఇచ్చినప్రకారం సాయం చేస్తున్నావు. ఇక మీదట అదృష్టాన్నిబట్టి.

*( తాను కర్ణుడికి సారథిగా ఉండవలసి వస్తే, అప్పుడు కర్ణుడి ఉత్సాహాన్ని చెడగొడతానని శల్యుడు ధర్మరాజుకు వాగ్దానం చేసాడు. )*

(నేపథ్యే)

మమ ప్రౌఢధన్విప్రసిద్ధస్య రాజన్!
కథం శోధనే లక్షణస్య ప్రభు స్త్వమ్?
అయం భార్గవస్యాపి శిష్యః కదాపి
ద్వివారం కిమేకం శరం సందధాతి? 292

( నేపథ్యే – తెరలో)

రాజన్! ప్రౌఢ-ధన్వి-ప్రసిద్ధస్య, మమ, లక్షణస్య,శోధనే త్వమ్, కథమ్, ప్రభుః?= రాజా! నేర్పరులైన విలుకాళ్ళలో ప్రసిద్ధుడనైన నా గురికి తప్పుదిద్దే సమర్థుడవా నీవు?

అయమ్, భార్గవస్య, శిష్యః, అపి, ఏకమ్, శరమ్, ద్వివారమ్, సందధాతి, కిమ్, కదా, అపి ? = ఈ పరశురామశిష్యుడు కూడ, ఒక బాణాన్ని రెండు సార్లు గురిపెడతాడా, ఎప్పుడైనా?

*ఇవి కర్ణుడు శల్యుడితో అనే మాటలు. ( మూలనాటకంలో ఇక్కడ పద్యం లేదు. )*

*ఛందస్సు : భుజంగ ప్రయాతం . లక్షణం : య య య య .*

ధర్మరాజః **(దృష్ట్వా)** సుఖినో వయం. చక్రిణా కిమపి కృతవతా భవితవ్యం. నచేత్, నాగాస్త్రమిదం కేవలం కిరీటం కథం దహతి?**(సవిషాదం)** అహో! కిరీటశ్రేష్ఠ!

**దేవేంద్రేణ సుతస్య మూర్ధ్ని విహితం స్థానం తవోచ్చై, స్తదా-**

దృన్యోన్యాశ్రయశోభినా వపి యువాం నాగాస్త్రవిశ్లేషితౌ,
నానాదివ్యమణిప్రకాణ్డఖచితత్వద్రోచిషా రాజితం
శీర్షం కింను కిరీటినో ఽ ద్య  వహతి శ్వేతాంబరావేష్టనం!     293

(దృష్ట్వా = చూసి)

వయమ్, సుఖినః. చక్రిణా, కిమ్, అపి, కృతవతా, భవితవ్యమ్. = బతికాము. కృష్ణుడు ఏదో చేసి ఉంటాడు.

న, చేత్, ఇదమ్, నాగ-అస్త్రమ్, కేవలమ్, కిరీటమ్, కథమ్, దహతి = లేకపోతే, ఈ నాగాస్త్రం, కిరీటాన్ని మాత్రమే ఎలా కాలుస్తుంది ?

(స-విషాదమ్ = బాధగా)

అహో! కిరీట-శ్రేష్ఠ! = అయ్యో! కిరీటశ్రేష్ఠమా!

దేవేంద్రేణ, సుతస్య, మూర్ధ్ని, తవ. ఉచ్చైః, స్థానమ్, విహితమ్ = ఇంద్రుడు తన కొడుకు తలమీద నీకు గొప్ప స్థానం కల్పించాడు.

తత్-ఆది, అన్య-అన్య-ఆశ్రయ-శోభినౌ,అపి = అప్పటినుండి , ఒకరికొకరు అలంకారంగా ఉండి  కూడ,

యువామ్, నాగ-అస్త్ర-విశ్లేషితౌ = మీరిద్దరూ నాగాస్త్రంవలన విడిపోయారు.

నానా-దివ్య, మణి-ప్రకాణ్డ-ఖచిత-త్వత్-రోచిషా, రాజితమ్, కిరీటినః, శీర్షమ్, అద్య = ఎన్నో దివ్యమణులు పొదిగిన నీ కాంతులతో వెలిగిపోయిన అర్జునుడి తల, ఇప్పుడు,

శ్వేత-అంబర-ఆవేష్టనమ్, వహతి, కిమ్? = తెల్ల తలగుడ్డను చుట్టుకొంటుందా!

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ .   12 తర్వాత  యతి.*

*(ఇక్కడ, నాగాస్త్రం అర్జునుణ్ణి సమీపిస్తుండగా, కృష్ణుడు అర్జునుడి రథాన్ని ఐదు అంగుళాల  మేర నేలలో దిగబడేటట్లు తన కాలితో తొక్కాడు.  అప్పటికే నుదుటికి ఉన్న గురి దాంతో ఇంక కొంచెం పైకి జరిగి, బాణం అర్జునుడి కిరీటానికి తగిలింది. )*

**(సావేగం)** కిమిదం కృతకృత్యోప్యయం నాగబాణో విషజ్వర ఇవ పునర్విజృంభతే? అత ఏవ స్యాదయం ఘటోత్కచే ఽపి దేవేంద్ర-దత్తశక్తిమేవ ప్రయుజ్య, ఇద మస్త్రం న ప్రయుజ్య, అర్జునాయ చిరేణ సంగృహీతవాన్!భవతు,నష్టశక్తి రయం బాణః కిం కరిష్యతి? షడ్భి శ్శరై రనుజ స్త మచ్ఛినత్. **(సాలోచనం)** కిం కర్ణో భార్గవాస్త్రం న ప్రాయుంక్త? శాపోపహతః కథం శక్నోతి?**స్మృత్వా)** పున ర్విప్రశాపస్య కా కథా!

( స-ఆవేగమ్ = కలవరంగా)

కిమ్, ఇదమ్? కృత-కృత్యః, అపి, అయమ్, నాగ-బాణః = ఏమిటి ఇదీ? తాను చేయవలసిన పనిని చేసి కూడ, ఈ నాగ బాణం,

విష-జ్వరః, ఇవ, పునః, విజృంభతే? = విషజ్వరంలాగా మళ్ళీ రేగుతూ ఉన్నదే!

అతః,ఏవ,స్యాత్,అయమ్,ఘటోత్కచే,అపి,దేవేంద్ర-దత్త-శక్తిమ్,ఏవ,ప్రయుజ్య= అందుకే గాబోలు, వీడు ఘటోత్కచుడి మీద గూడ ఇంద్రుడిచ్చిన శక్తినే వేసి,

ఇదమ్, అస్త్రమ్, న, ప్రయుజ్య = ఈ అస్త్రాన్ని వేయకుండా,

అర్జునాయ,చిరేణ,సంగృహీతవాన్=అర్జునుడికోసమని ఎన్నినాళ్ళగానో దాచుకొన్నాడు.

భవతు, నష్ట-శక్తిః, అయమ్, బాణః, కిమ్, కరిష్యతి ? = కానీ, బలం చచ్చిన ఈ బాణం ఏం చేస్తుంది !

షడ్భిః, శరైః,అనుజః,తమ్,అచ్ఛినత్=ఆరు బాణాలతో తమ్ముడు దానిని నరకివేసాడు.

(స-ఆలోచనమ్ = ఆలోచిస్తూ)

కర్ణః, భార్గవ-అస్త్రమ్, న, ప్రాయుంక్త, కిమ్ ? = కర్ణుడు భార్గవాస్త్రాన్ని వేయలేదా ఏమి!

శాప-ఉపహతః, కథమ్, శక్నోతి ? = శాపం దెబ్బ తిన్న వాడు ఎలా వేయగలడు?

(స్మృత్వా = గుర్తు తెచ్చుకొని)

పునః, విప్ర-శాపస్య, కా, కథా! = మరి, బ్రాహ్మణుడి శాపం మాటేమిటో !

*( ఈ శాపాల కథలకు 243 వ శ్లోకం టీక చూడండి.)*

(ఆకాశే)

విప్రస్య శాపా దనివారణీయా-
ద్రథో ऽ స్య మజ్జత్యధునా ధరణ్యాం ,
యదంతరే ఛేత్స్యతి తీవ్రబాణై-
శ్శిరో ऽ స్య నిశ్శంకమనాః కిరీటీ. 294

( ఆకాశే = ఆకాశంనుండి)

అ-నివారణీయాత్, విప్రస్య, శాపాత్ = ఆపటానికి వీలుగాని బ్రాహ్మణ శాపం వలన,

అస్య, రథః, అధునా, ధరణ్యామ్, మజ్జతి = ఈ కర్ణుడి రథం ఇప్పుడు భూమిలోనికి దిగబడుతుంది.

యత్-అంతరే, నిః-శంక-మనాః, కిరీటీ, అస్య, శిరః, తీవ్ర-బాణైః, ఛేత్స్యతి = అదే అదనుగా, నిస్సంకోచంగా అర్జునుడు వీడి తలను పదునైన బాణాలతో నరకుతాడు.

*(ఆకాశంలో నుండి కాలుడు అదృశ్యరూపంలో అన్న మాటలు ఇవి .)*

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం ఇంద్రవజ్ర – త త జ గ గ , మిగిలిన పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .)*

ధర్మరాజః (ఆకర్ణ్య, నిశ్శ్వస్య) అథ మయా నైవ భేతవ్య మస్మాత్. తతః, అంతికమేవ గత్వా అస్య వధం స్వయం నేత్రాభ్యాం వీక్షే. (నిష్క్రాంతః)

(ఆకర్ణ్య, నిశ్శ్వస్య = విని, నిట్టూర్చి )

అథ, అస్మాత్, మయా, భేతవ్యమ్,ఏవ,న= ఇక నాకు వీడివలన జంకవలసినది లేదు.

తత్, అంతికమ్, ఏవ, గత్వా, అస్య, వధమ్, స్వయమ్, నేత్రాభ్యామ్, వీక్షే = కాబట్టి దగ్గరకే పోయి, వీడిని చంపటాన్ని కళ్ళార చూస్తాను.

(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు.)

**(తతః ప్రవిశంతి, ఏకతః కర్ణశల్యౌ చ, అపరతః కృష్ణార్జునౌ చ)**

(తతః, ఏకతః, కర్ణ-శల్యౌ, చ, అపరతః, కృష్ణ-అర్జునౌ, చ, ప్రవిశంతి = ఆ తర్వాత, ఒక పక్కన కర్ణశల్యులూ, మరొక పక్కన కృష్ణార్జునులూ ప్రవేశిస్తారు.)

**కర్ణః** **(భుజేన రథచక్ర ముద్ధరన్)** అర్జున! ముహూర్తకాలం
శరప్రయోగాద్విరమ.
**మహ్యాం నిమగ్నం రథచక్ర మేతత్-**
**క్షణా త్సముద్ధృత్య పున శ్చ యోత్స్యే**
**యుద్ధం న యుక్తం రథినో ఽరథేన,**
**వదామి ధర్మం , న భయా ద్యువాభ్యామ్.** 295

(భుజేన, రథ-చక్రమ్, ఉద్ధరన్ = బుజంతో రథం చక్రాన్ని పైకి ఎత్తుతూ )

అర్జున! ముహూర్త-కాలమ్, శర-ప్రయోగాత్, విరమ = అర్జునా! ఒక ముహూర్తం పాటు బాణాలు వేయటం ఆపు.

*(ముహూర్తం అంటే రెండు గడియల కాలం. ఇప్పటి లెక్కలో,దాదాపు 48 నిమిషాలు. పగలు 30 గడియలు, రాత్రి 30 గడియలు కలిసి ఒక అహోరాత్రానికి 60 గడియలు. అంటే 1440 నిమిషాలు లేక 24 గంటలు. )*

మహ్యామ్, నిమగ్నమ్, ఏతత్, రథ-చక్రమ్, క్షణాత్, సముద్ధృత్య = నేలలో కూరుకొని పోయిన ఈ రథచక్రాన్ని ఒక్క క్షణంలో పైకి ఎత్తుకొని,

పునః, చ, యోత్స్యే = మళ్ళీ పోరుతాను.

రథినః, అ-రథేన, యుద్ధమ్, యుక్తమ్, న.= రథంమీద ఉన్నవాడికి, రథం మీద లేనివాడితో యుద్ధం తగదు.

ధర్మమ్, వదామి. యువాభ్యామ్, భయాత్, న = ధర్మం అని చెపుతున్నా. మీరంటే

భయంతో కాదు.

*ఛందస్సు : ఇపజాతి . 1, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 2,4 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

**కృష్ణః** (విహస్య) అహో! రాధేయ! బాల్యే అధీతస్య, పరిత్యక్తస్య, ధర్మశాస్త్రస్య కి మధునా అవలంబనం కురుషే!

**పాణ్డవానాం శుభం వా స్యాత్,**

**కురూణా మశుభం చ వా,**

**బీభత్సోః కరుణా వా స్యాత్,**

**న మృత్యు ర్దయతే త్వయి.** 296

(విహస్య = పెద్దగా నవ్వి)

అహో! రాధేయ! = ఓహో! కర్ణా!

బాల్యే, అధీతస్య, పరిత్యక్తస్య, ధర్మ-శాస్త్రస్య,అధునా, అవలంబనమ్,కురుషే,కిమ్?= చిన్నప్పుడు చదివి వదలివేసిన ధర్మశాస్త్రాన్ని ఇప్పుడు అడ్డం పెట్టుకొంటున్నావా?

పాణ్డవానామ్, శుభమ్, స్యాత్, వా. = పాండవులకు మేలు జరగనీ గాక!

కురూణామ్, అ-శుభమ్, చ, స్యాత్, వా = కౌరవులకు కీడు జరగనీ గాక!

బీభత్సోః, కరుణా, స్యాత్, వా = అర్జునుడికి దయ ఐనా కలగ వచ్చు గాక!

మృత్యుః , త్వయి, నో, దయతే = మృత్యువు నీ మీద జాలిపడదు!

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**కర్ణః** కృష్ణ! అత్ర శుభాశుభయో ర్నామ కా ప్రసక్తిః? రణధర్మ ఇతి వదామి. తిష్ఠథ శ్చ త్తిష్ఠతం. న చే ద్యువా మ ప్యవతరతం, గదయా యోత్స్యే.

కృష్ణ! అత్ర, శుభ-అశుభయోః, నామ, ప్రసక్తిః, కా ? = కృష్ణా! దీనిలో మేలు కీడుల ప్రసక్తి ఏం ఉంది ?

రణ-ధర్మః, ఇతి, వదామి. తిష్ఠథః,చేత్, తిష్ఠతమ్= యుద్ధ ధర్మం అని చెపుతున్నాను . ఆగితే ఆగండి,

న, చేత్, యువామ్, అపి, అవతరతమ్. గదయా, యోత్స్యే = కాదంటే, మీరు గూడ కిందకు దిగండి. గదతో పోరుతాను.

**కృష్ణః** కర్ణ! కీదృశా నామ రణధర్మా స్త్వయా నుష్ఠితాః? విపన్నో ఽద్య నిస్త్రపో రణ ధర్మాణామ్ ప్రసంగం కరోషి? వయ మస్మాకం రణధర్మానేవ ఆద్రియామహే, న జాతు యుష్మాకం. యద్యపి-

**(అర్జునం కటాక్షేణ విలోకయన్)**

కర్ణ! త్వయా, కీదృశాః, నామ, రణ-ధర్మాః, అనుష్ఠితాః ?= కర్ణా! నువ్వు ఎలాంటి రణధర్మాలు పాటించావేం ?

విపన్నః, అద్య, నిః-త్రపః, రణ-ధర్మాణామ్, ప్రసంగమ్, కరోషి ! = ఆపదలోపడి, ఇప్పుడు, సిగ్గులేక యుద్ధధర్మాల మాట ఎత్తుతున్నావు.

వయమ్, అస్మాకమ్,రణ-ధర్మాన్, ఏవ, ఆద్రియామహే. యుష్మాకమ్, న, జాతు = మేం మా రణధర్మాలనే పాటిస్తాం గాని మీ రణధర్మాలను ఎప్పుడూ పాటించం.

(అర్జునమ్, కటాక్షేణ, విలోకయన్ = అర్జునుడిని కడగంట చూస్తూ)

ధర్మః కిం దహనం సుతైస్సహ పృథాం నిక్షిప్య లాక్షాగృహే?
ధర్మః కిం ను దురోదరే కురుపతే ర్మాయార్జితో వా జయః?
ధర్మః కిం సదసి ప్రభూత్తమసతీకేశాంబరాకర్షణం?
ధర్మః కిం బహుభి ర్వధః ప్రియసుతస్యా స్యాభిమన్యో రపి? 297
యాదృశై రణధర్మై ర్యుష్మాభిరాచరితం తాదృశై రేవ రణధర్మై ర్వయం చ ప్రత్యాచరామః .

సుతైః, సహ, పృథామ్, లాక్షా-గృహే,నిక్షిప్య, దహనమ్, ధర్మః, కిమ్ ? = కొడుకులతో సహ కుంతిని లక్క ఇంట్లో ఉంచి తగులబెట్టటం ధర్మమా!

దురోదరే, కురు-పతేః, మాయా-ఆర్జితః, జయః, వా, ధర్మః, కిమ్, ను! = జూదంలో మాయతో సాధించిన దుర్యోధనుడి గెలుపు మాత్రం ధర్మమా?

సదసి,ప్రభు-ఉత్తమ-సతీ-కేశ-అంబర-ఆకర్షణం,ధర్మః, కిమ్?= కొలువులో, ఉత్తముడైన ఒక రాజు భార్యను జుట్టుపట్టి ఈడవటమూ, చీరలు లాగటమూ ధర్మమేనా?

బహుభిః, అస్య, ప్రియ-సుతస్య, అభిమన్యోః,వధః,అపి, ధర్మః,కిమ్,ను! = ఎంతో మంది కలిసి ఈ అర్జునుడి ప్రియపుత్రుడు అభిమన్యుడిని చంపటం కూడా ధర్మమేనా?

*ఛందస్సు : శార్దూలం లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

యాదృశైః,రణ-ధర్మైః,యుష్మాభిః,ఆచరితమ్=ఎలాంటి రణధర్మాలతో మీరు చరించారో, తాదృశైః, రణ-ధర్మైః, ఏవ, వయమ్, చ, ప్రత్యాచరామః = అలాంటి రణధర్మాలతోనే మేము ప్రతిచర్య చేస్తాం.

కర్ణః **(సవ్రీడం, ఆత్మగతం)** హా విధే ! మమ సర్వాణి సుకృతానిచ కిమకరోః? కర్ణ మేవం దయనీయం మరిష్యమాణం కరోషి !

**(ప్రకాశం)** శల్య! రథస్థం గదాదణ్డ ముపాహర.

(స-వ్రీడమ్, ఆత్మగతమ్ = సిగ్గుతో, తనలో )

హా!, విధే! మమ, సుకృతాని, సర్వాణి, కిమ్, అకరోః ? = హా, దైవమా! నా పుణ్యాలను అన్నిటినీ ఏమి చేసావు ?

కర్ణమ్, ఏవమ్, దయనీయమ్, మరిష్యమాణం,కరోషి!=కర్ణుడిని, ఇలా దిక్కుమాలినట్లు చచ్చేవాడిని చేస్తావా!

(ప్రకాశమ్ = ప్రకాశంగా)

శల్య! రథస్థమ్, గదా-దణ్డమ్, ఉపాహర = శల్యా, రథంలో ఉన్న గదను ఇటు ఇవ్వు.

అద్యోత్సుక్యాత్ సమితి గదయా నిఘ్నతః శాత్రవా న్మే,
పాదాఘాతా చ్చలతు ధరణీ, శేషభోగా నమంతు,
తారా భ్రంశం త్వసుభయవశాః శత్రవః ప్రద్రవంతు,

క్షుబ్ధా శ్చ స్యు స్సలిలనిధయో, దిగ్గజా శ్చ త్రసంతు 298

అద్య,ఔత్సుక్యాత్,సమితి, గదయా, శాత్రవాన్, నిఘ్నతః, మే,పాద-ఆఘాతాత్ = నేడు, ఉత్సుకతతో యుద్ధంలో గదతో శత్రువులను చంపి నా పాదాల ధాటికి (తాకుళ్ళకు),

ధరణీ, చలతు, శేష-భోగాః, నమంతు = భూమి వణకాలి. శేషుడి పడగలు కుంగాలి.

తారాః, భ్రంశంతు = చుక్కలు రాలాలి.

అసు-భయవశాః, శత్రవః ప్రద్రవంతు = ప్రాణభీతులై శత్రువులు పారిపోవాలి.

సలిల-నిధయః, సంక్షుబ్ధాః, స్యుః. దిక్-గజాః, చ, త్రసంతు = సముద్రాలు కలగుండు పడాలి. దిగ్గజాలు బెదరిపోవాలి.

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం: మ భ న త త గ గ . 4, 6 ల తర్వాత యతులు.*

**శల్యః** అంగరాజ! తవ గదాయుద్ధకథా మేవ ముచ్చైస్స్వరేణ మా వద.

భీమః శ్రోష్యతి.

నాగాశుగ శ్చ్యుత ఇతి బ్రువతో మమాత్ర

నైవాశృణో స్త్వ, మథ జేష్యసి కేన పార్థమ్?

ఏవంవిధే నిరతశిక్షితచాపశాస్త్రే,

కిం వా కరోషి గదయా! క్షుధియా తవాలమ్. 299

అంగ-రాజ! తవ,గదా-యుద్ధ-కథామ్,ఏవమ్,ఉచ్చైః-స్వరేణ, మా,వద.భీమః, శ్రోష్యతి = కర్ణా! నీ గదాయుద్ధం మాట ఇలా పెద్దగా చెప్పకు. భీముడు వింటాడు.

నాగ-ఆశుగః, చ్యుతః, ఇతి,అత్ర, మమ, బ్రువతః,త్వమ్,న, అశృణోః, ఏవ = ' నాగబాణం తప్పిపోయింది' అని ఇక్కడ నేను చెప్పుతూ ఉంటే, నీవు వినసే లేదు.

అథ, పార్థమ్, కేన, జేష్యసి ? ఇక అర్జునుడిని దేనితో గెలుస్తావు?

నిరత-శిక్షిత-ఛాప-శాస్త్రే, ఏవమ్-విధే, = ఎల్లకాలం అభ్యాసం చేసిన విలువిద్య ఈ లాగున ఉంటే,

గదయా,కిమ్, కరోషి, వా!  = గదతో ఇంకేం చేస్తావో!

తవ, కు-ధియా, అలమ్ = నీ పాడు ఆలోచన వద్దు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**కర్ణః** శల్య! ప్రారంభాదప్యయుక్తాన్యేవ వదసి. మణిభ్రాంత్యా అంగారకం వహంతం మా మనుగుణేన విధేన దణ్డయసి. రోగగ్రస్తస్య మరణాసన్నస్య ఓష్ఠభంగేన నిరాశచేష్ట ఇవ వైద్య శ్చిత్తక్షోభం కారయసి.

శల్య! ప్రారంభాత్, అపి, అ-యుక్తాని, ఏవ, వదసి = శల్యా! మొట్టమొదటినుండి కూడ తగని మాటలే అంటున్నావు.

మణి-భ్రాంత్యా, అంగారకమ్, వహంతమ్, మామ్ = రత్నం అనుకొని భ్రమపడి నిప్పు కణికను పట్టుకొన్న నన్ను ,

అనుగుణేన, విధేన, దణ్డయసి = తగిన విధంగా శిక్షిస్తున్నావు.

రోగ-గ్రస్తస్య, మరణ-ఆసన్నస్య, ఓష్ఠ-భంగేన,నిః-ఆశ-చేష్టః, వైద్యః,ఇవ= రోగాల పాలై, చావుకు దగ్గరైన వాడికి, పెదవి విరుస్తూ ఇక ఆశ లేదని సైగ చేసే వైద్యుడిలాగా

చిత్త-క్షోభమ్, కారయసి  = మనస్సును కలత పెడుతున్నావు.

**శల్యః** విషగ్రస్తస్య  విభీతకఫలానీవ తవ, అహితాన్యపి ప్రియవాక్యాన్యేవ మధురాణి భవంతి. ఆసన్నమృత్యోస్తవ మదీయో హితోపదేశోపి , జ్వరార్తస్య శర్కరేవ న రోచతే ఖలు!

విష-గ్రస్తస్య, విభీతక-ఫలాని, ఇవ = విషం ఎక్కినవాడికి తాండ్రకాయల లాగా,

తవ, అ-హితాని, అపి, ప్రియ-వాక్యాని, ఏవ, మధురాణి, భవంతి = నీకు, చేటు చేసేవైనా సరే, ఇచ్చకాల మాటలు మాత్రమే ఇంపుగా ఉంటాయి.

ఆసన్న-మృత్యోః, తవ, మదీయః, హిత-ఉపదేశః, అపి = చావు మూడిన నీకు, నేను చెప్పే మేలుమాటలు కూడ,

జ్వర-ఆర్తస్య, శర్కరా, ఇవ, రోచతే, న, ఖలు! = జ్వరం వచ్చినవాడికి చక్కెర లాగా, నచ్చటం లేదు గదా!

**కర్ణః** సర్వ మిదం పరస్పరసమాగమకాలవిశేషఫలమేవ, నాన్యత్.
అధునా ప్యుపదేశేభ్యో విరమ్య, గదా మానయ.

ఇదమ్, సర్వమ్, పరస్పర-సమాగమ-కాల-విశేష-ఫలమ్,ఏవన, అన్యత్ = ఇదంతా ఒకళ్ళనొకళ్ళం కలుసుకొన్న వేళావిశేషం ఫలితమే. మరేమీ కాదు.

అధునా, అపి, ఉపదేశేభ్యః, విరమ్య, గదామ్, ఆనయ = ఇప్పటికైనా ఉపదేశాలు మానుకొని, గదను తీసుకొని రా.

**శల్యః** రాధేయ! శృణు మమ వచనం! న త్వం గదాపరిశ్రమ జ్ఞః.
రథచక్రముద్ధరస్వ, అహమపి సహాయో భవామి.

రాధేయ! మమ, వచనమ్, శృణు. త్వమ్, గదా-పరిశ్రమజ్ఞః, న. = కర్ణా! నా మాట విను. నువ్వు గదాయుద్ధపు అభ్యాసం తెలిసిన వాడవు కావు.

రథ-చక్రం, ఉద్ధరస్వ. అహమ్, అపి, సహాయః, భవామి = రథచక్రం పైకెత్తుకో. నేను కూడ తోడు ఔతాను.

**కర్ణః** **(ఆత్మగతం)** ధిక్! అసౌ పాపాత్మా న త్యక్ష్యతి. **(భుజేన చక్ర ముద్ధరన్)** కి మిద మాశ్చర్యమ్! ససగరనగారణ్యసముద్రం భూతల మేవోద్గచ్ఛతి, న తు రథచక్రమ్! కాల మాసన్న మితి భావయామి. హా ప్రియ దుర్యోధన! సర్వప్రయత్నం కుర్వతాపి మయా తవ సమరవిజయో న సాధితః.ఏష కర్ణో దైవప్రాతికూల్యేన మ్రియతే న పున ర్మానుషప్రయత్నేన. క్షమస్వ మాం.
**(అశ్రూణి ముంచతి)**

(ఆత్మగతమ్ = తనలో తాను )

(ధిక్! అసౌ, పాప-ఆత్మా, న, త్యక్ష్యతి. = ఛీ! ఈ పాపాత్ముడు వదలడు!

(భుజేన, చక్రమ్, ఉద్ధరన్ = బుజంతో చక్రాన్ని పైకెత్తుతూ)

ఇదమ్, కిమ్? ఆశ్చర్యమ్! = ఇదేంటి, ఆశ్చర్యం గా ఉంది!

స-నగర-నగ-అరణ్య-సముద్రమ్, భూ-తలమ్, ఏవ, ఉద్గచ్ఛతి= ఊళ్ళూ, కొండలూ, అడవులూ, సముద్రాలతో సహ భూతలమే పైకి లేస్తున్నది గాని,

రథ-చక్రమ్, తు, న. = రథ చక్రం మాత్రం లేవటం లేదు!

*(చక్రాన్ని వదలక,భూమి పైకి లేవటంకూడ తెలుగు భారతంలోమాత్రమే ఉన్నట్లుంది.)*

కాలమ్, ఆసన్నమ్,ఇతి, భావయామి = కాలం సమీపించిందనుకొంటా.

హా! ప్రియ-దుర్యోధన! = హా! మిత్రమా! దుర్యోధనా!

సర్వ-ప్రయత్నమ్, కుర్వతా, అపి, మయా, తవ, సమర-విజయః, న, సాధితః = అంతా ప్రయత్నం చేసికూడా నేను నీకు యుద్ధవిజయం సాధించలేదు.

ఏషః, కర్ణః, దైవ-ప్రాతికూల్యేన, మ్రియతే, మానుష-ప్రయత్నేన, న, పునః.= ఈ కర్ణుడు విధి కలిసిరాక చస్తున్నాడు గాని మానవుల ప్రయత్నం వలన మాత్రం గాదు.

మామ్, క్షమస్వ  = నన్ను మన్నించు.

(నేపథ్యే)

కర్ణో మగ్నరథాంగకర్షణపరిశ్రాంతో రిపో రగ్రతః,
భో ద్రోణాత్మజ! భోజనాథ! కృప! కిం దృగ్గోచరోయం న వః?
త్రాయధ్వం త, మనేన మామపి; కథం తిష్ఠంతి తూష్ణీ మహో!
కిం కర్ణేన సహాద్య  కౌరవపతే రాశా జయే నశ్యతు?          300

(నేపథ్యే = తెరలో )

కర్ణః, రిపోః, అగ్రతః, మగ్న-రథ-అంగ-కర్షణ-పరిశ్రాంతః =  కర్ణుడు తన శత్రువు ఎదుట, కుంగిన రథచక్రాన్ని లాగుకొంటూ అలసి ఉన్నాడు.

భో!ద్రోణ-ఆత్మజ! భోజ-నాథ! కృప! అయమ్,వః, దృక్-గోచరః,కిమ్,న!= ఓ అశ్వత్థామా!

కృతవర్మా! కృపా! ఇతను మీ కళ్ళకు కనబడటం లేదా?

తమ్, అనేన, మామపి, త్రాయధ్వమ్.= అతనిని, అతనితో పాటు నన్నూ, కాపాడండి.

అహో! కథమ్, తూష్ణీమ్, తిష్ఠంతి? = అయ్యో! ఎట్లా ఊరక ఉన్నారు?

అద్య, కర్ణేన,సహ, జయే, కౌరవ-పతేః, ఆశా,నశ్యతు,కిమ్?= ఈ నాడు, కర్ణుడితోపాటు, గెలుపు మీద దుర్యోధనుడి ఆశ కూడా నశించవలసినదేనా?

*ఇవి, దుర్యోధనుడు అనే మాటలు.*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**కృష్ణః** అపి శ్రుతం! ఫల్గున! సుయోధనో ఽశ్వత్థామాదీన్ చోదయతి.
సత్వరం హంతవ్యో యం. న చే త్తే ప్రాప్య అస్య వ్యపసర్పితు
మవకాశం దాస్యంతి.

అపి, శ్రుతమ్, ఫల్గున! సుయోధనః, అశ్వత్థామ-ఆదీన్, చోదయతి = విన్నావా! అర్జునా! సుయోధనుడు అశ్వత్థామవాళ్ళను ప్రేరేపిస్తున్నాడు.

అయమ్, స-త్వరమ్, హంతవ్యః. = వీడిని తొందరగా చంపివేయాలి.

న, చేత్, తే, ప్రాప్య, అస్య, వ్యపసర్పితుమ్, అవకాశమ్, దాస్యంతి = లేకపోతే, వాళ్ళు వచ్చి, వీడికి తప్పించుకోవటానికి అవకాశమిస్తారు.

ఖాత్వా ఽ వపాతం సుచిరం నిరీక్ష్య,
న పాతయే ద్దంతిన మాగతం కః?
శ్వో దుస్తరో ఽ యం, దయయాల, మాశు
చ్ఛింధ్యస్య శీర్షం తపనో ఽ స్తమేతి. 301

అవపాతమ్, ఖాత్వా, సుచిరమ్,నిరీక్ష్య = ఏనుగును పడవేసే ఓదపు గోతిని తవ్వుకొని, ఎంతో సేపు వేచి ఉండి,

ఆగతమ్, దంతినమ్, కః, న, పాతయేత్ ? = దగ్గరకు వచ్చిన ఏనుగును ఎవడు పడదోయకుండ ఉంటాడు?

శ్వః, అయమ్, దుస్తరః = రేపు వీడు మీరరాని వాడౌతాడు.

దయయా,అలమ్. ఆశు,అస్య,శీర్షం,ఛింధి= దయ వద్దు, తొందరగా వీడి తలను నరకు.

తపనః, అస్తమ్, ఏతి = సూర్యుడు అస్తమిస్తున్నాడు!

*ఛందస్సు : ఉపజాతి . 1, 3, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 2 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

(నేపథ్యే)

ద్వంద్వాభిలాష్యయ మతో వయ మీక్షమాణాః,
కిం నాహ మస్మి? రథమస్య సముద్ధరామి,
విద్రావయామి చ ధనంజయవాసుదేవౌ.
మా తే ఽ స్తు భీః, త్యజ న ధైర్య, మయం వ్రజామి! 302

(నేపథ్యే = తెరలో)

అయమ్, ద్వంద్వ-అభిలాషీ. = ఈ కర్ణుడు అర్జునుడితో ద్వంద్వ యుద్ధం చేయాలని కోరుకొనేవాడు.

అతః, వయమ్, ఈక్షమాణాః = అందుకని మేం చూస్తూ ఉన్నాం.

అహమ్, అస్మి, కిమ్, న ? = నేను లేనా?

అస్య, రథమ్, సముద్ధరామి. = ఇతని రథాన్ని పైకెత్తుతాను.

ధనంజయ-వాసుదేవౌ, విద్రావయామి,చ = కృష్ణార్జునులను తరిమికొడతాను కూడ.

తే, భీః, మా, అస్తు. = నీకు భయం ఉండనక్కర లేదు.

ఆజిమ్, న, త్యజ, చ = యుద్ధాన్ని విడువనూ విడువకు.

అయమ్, వ్రజామి = ఇదుగో వెళుతున్నాను!

*ఇవి అశ్వత్థామ దుర్యోధనుడితో అనే మాటలు.*

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం: త భ జ జ గ గ .*

(తతః ప్రవిశతి ఖడ్గపాణి రశ్వత్థామా)

(తతః, ఖడ్గ-పాణిః, అశ్వత్థామా, ప్రవిశతి = ఆ తర్వాత, చేతిలో కత్తితో అశ్వత్థామ ప్రవేశిస్తాడు.)

**అశ్వత్థామా.** కర్ణ! మా భైషీః.

త్వాం వీక్ష్య రాజా సుహృదం విపన్నం,
రక్షేతి మా మాహ, త దాగతో ఒహం.
యావ ద్వహా మ్యాహవ మస్య, తావ-
ద్విశ్రామ్య , చక్రం చ సముద్ధరస్వ. 303

కర్ణ! మా, భైషీః = కర్ణా! వెరవకు.

విపన్నమ్, సుహృదమ్, త్వామ్, వీక్ష్య, రాజా = ఆపదపాలైన మిత్రుదిని నిన్ను చూసి, దుర్యోధనుడు,

"రక్ష" ఇతి, మాం, ఆహ.తత్, అహమ్, ఆగతః = "కాపాడు. " అని నాకు చెప్పాడు. కాబట్టి, నేను వచ్చాను.

అస్య, ఆహవమ్, యావత్, వహామి = ఇతనితో యుద్ధాన్ని నేను చూసుకొంటాను, తావత్, విశ్రామ్య, చక్రమ్, చ, సముద్ధరస్వ = అంతలో నువ్వు విశ్రమించు, చక్రం కూడ పైకి ఎత్తుకో.

*ఛందస్సు : ఇంద్రవజ్ర . లక్షణం : త త జ గ గ .*

*( ఇక్కడ అశ్వత్థామ రావటం కవుల కల్పనేకాని, మూలభారతంలో లేదు.)*

**అర్జునః** వాసుదేవ! అధర్మయుద్ధాయ మమ మనో నోత్సహతే.కిం కుర్యాం?

వాసుదేవ! అ-ధర్మ-యుద్ధాయ, మమ, మనః, న, ఉత్సహతే. కిమ్, కుర్యామ్ ? = కృష్ణా! అధర్మయుద్ధానికి నా మనస్సు మొగ్గటం లేదు. ఏం చేసేది ?

**కృష్ణః** భవతు,అనయో స్సంభాషణం శృణువః. కర్ణస్య ప్రతివాక్యం గురుపుత్రప్రయత్నజలధరస్య ప్రభంజనసదృశం కథంనామ న భవతి?

భవతు,అనయోః, సంభాషణమ్,శృణువః = సరే కానీ. వీళ్ళిద్దరి సంభాషణను విందాం.

కర్ణస్య, ప్రతివాక్యమ్ = కర్ణుడి సమాధానం,

గురు-పుత్ర-ప్రయత్న-జలధరస్య, ప్రభంజన-సదృశమ్, కథమ్, నామ, న, భవతి? = అశ్వత్థామప్రయత్నం అనే మేఘానికి పెనుగాలి లాగా కాకుండా ఎట్ల ఉంటుంది?

**కర్ణః** **(సలజ్జం పున శ్చక్ర ముద్ధర్తుం యతతే)**

స-లజ్జమ్, పునః, చక్రమ్, ఉద్ధర్తుమ్, యతతే = సిగ్గుతో, మళ్ళీ చక్రమెత్తటానికి ప్రయత్నిస్తాడు.

**అశ్వత్థామా.** కర్ణ! కి మనేన వృథాప్రయాసేన? మదేనాత్తో విప్రశాపః కథం మోఘో భవిష్యతి? సర్వా ప్యుర్వీ చలే న్నామ, నేదం చక్ర ముద్గమిష్యతి. దైవోపహతం త్వా ముపాలబ్ధుం మమ న యుక్తం .

కర్ణ! అనేన, వృథా-ప్రయాసేన, కిమ్ ? = కర్ణా! ఈ వృథా కష్టం ఎందుకు ?

మదేన, ఆత్తః, విప్ర-శాపః, కథమ్, మోఘః, భవిష్యతి ? = మదమెక్కి తెచ్చుకొన్న బ్రాహ్మణశాపం ఎట్లా ఊరక పోతుంది ?

సర్వా, ఉర్వీ, అపి, చలేత్, నామ. ఇదమ్, చక్రమ్, న, ఉద్గమిష్యతి = మొత్తం భూమి ఐనా కదలవచ్చు గాక, ఈ చక్రం పైకి రాదు.

దైవ-ఉపహతమ్, త్వామ్, ఉపాలబ్ధుమ్, మమ, న, యుక్తమ్ = విధి చేతిలోనే దెబ్బ తిన్న నిన్ను హేళన చేయటం నాకు బాగుండదు.

**పునరాయాతు వా కీర్తి-ర్నై వాయాంత్యసవః పునః**
**అపైహి, త్వయి విశ్వస్య రాజోర్వీం శాస్తు మీహతే.** 304

కీర్తిః, పునః, ఆయాతు. వా. అసవః, పునః, న, ఆయాంతి, ఏవ = కీర్తి పోతే మళ్ళీ రావచ్చు. ప్రాణాలు మళ్ళీ రానేరావు.

అపైహి. త్వయి, విశ్వస్య, రాజా, ఉర్వీమ్, శాస్తుమ్, ఈహతే = తొలగిపో. నీ మీద నమ్మకం పెట్టుకొని, దుర్యోధనుడు రాజ్యం ఏలాలని కోరుకొంటున్నాడు.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

కర్ణః **(చక్రం త్యక్త్వా, సరోషం)** గురునందన! అజ్ఞో వా మూఢో వా భీతో వా సుయోధన స్త్వాం ప్రేషయతు నామ. కో నా మాత్ర త్వయా రక్ష్యతే?

(చక్రమ్, త్యక్త్వా, స-రోషమ్ = చక్రం వదలి, కోపంతో)

గురు-నందన! = అశ్వత్థామా!

అజ్ఞః, వా, మూఢః, వా, భీతః, వా, సుయోధనః, త్వామ్, ప్రేష్యతు నామ! = తెలియకనో, పొరబడో, భయపడో, దుర్యోధనుడు నిన్ను పంపవచ్చు గాక!

అత్ర, త్వయా, రక్ష్యతే, కః, నామ ? = ఇకడ నీచే కాపాడబడేవాడెవడని?

> అర్థిభ్యః ప్రీతిపూర్వం జగదభివినుతః ప్రాదదాం వాంఛితార్థాన్,
> నానాశ్రేయాం స్యభుంక్తమ్ నిజభుజబలాత్తాని రాజ్ఞా సహైవ,
> స్వీయాన్ ప్రాణాన్ తృణేనా౽పి నపరిగణయన్ ప్రావిశం సంగరోర్వీమ్,
> కిం సాహాయ్యం యుధీహే క్వచిదపి భవతాం బ్రాహ్మణానాం, మ్రియే వా 305

జగత్-అభివినుతః, అర్థిభ్యః, వాంఛిత-అర్థాన్, ప్రీతి-పూర్వమ్, ప్రాదదామ్ = లోకం మెచ్చేట్లు, అర్థులకు అడిగిన వస్తువులను సంతోషపూర్వకంగా ఇచ్చాను.

నిజ-భుజ-బల-ఆత్తాని, నానా-శ్రేయాంసి, రాజ్ఞా, సహ, ఏవ, అభుంక్తమ్ = నా భుజ బలంతో సాధించిన ఎన్నో సౌఖ్యాలను రాజుతో కలిసి అనుభవించాను.

స్వీయాన్, ప్రాణాన్, తృణేన, అపి, న, పరిగణయన్, సంగర-ఉర్వీమ్, ప్రావిశమ్ = సొంత ప్రాణాలను గడ్డిపోచలాగా కూడ లెక్కించకుండ యుద్ధరంగంలో ప్రవేశించాను.

మ్రియే, వా = చావనైనా చస్తానేమో కాని,

యుధి,క్వచిత్,అపి,భవతామ్,బ్రాహ్మణానామ్,సాహాయ్యమ్,ఈహే,కిమ్?= యుద్ధంలో

ఎక్కడైనా గాని, మీ బ్రాహ్మణుల సహాయం కోరతానా?

*ఛందస్సు : స్రగ్ధర. లక్షణం : మ ర భ న య య య . 7, 7, 7 ల పై యతులు.*

**అశ్వత్థామా.** **(సోత్ప్రాసం విహస్య)** సూతనందన! భగ్నస్యాపి తింత్రిణీవృక్ష-స్యానిర్గతమామ్లకమివ, విపన్నస్యాపి తవ ధైర్యస్య , గాంభీర్యస్య చ హృష్యామి. మమాభిప్రాయస్తు కురురాజోపకార ఏవ, న తు త్వద్రక్షణం. భవతు, త్వత్పతనానంతర మేవ యోత్స్యే.

( స-ఉత్ప్రాసమ్, విహస్య = ఎగతాళిగా, పెద్దగా నవ్వి )

సూత-నందన! భగ్నస్య, అపి, తింత్రిణీ-వృక్షస్య, అ-నిర్గతమ్, ఆమ్లకమ్, ఇవ = కర్ణా!

విరిగినా కూడా చింత చెట్టుకు పోని పులుపు లాగా,

విపన్నస్య, అపి, తవ, ధైర్యస్య, గాంభీర్యస్య,చ, హృష్యామి= ఆపదలో పడినా కూడ నీకున్న ధైర్యానికీ, దిట్టతనానికీ సంతోషిస్తున్నా.

మమ, అభిప్రాయః, తు, కురు-రాజ-ఉపకారః, ఏవ, త్వత్-రక్షణమ్, తు, న = నా ఆశయం దుర్యోధనుడికి ఉపకారం చెయ్యటమే కాని, నిన్ను కాపాడటం మాత్రం కాదు.

భవతు, త్వత్-పతన-అనంతరమ్, ఏవ, యోత్స్యే = కానీ, నువ్వు పడిపోయిన తర్వాతనే యుద్ధానికి వస్తాను.

**దివః పతంతీ ర్భువి వర్షధారాః ,**
**భంగా న్మహాబ్ధేః పతనైకశీలాన్ ,**
**మూర్ఖం ముమూర్షుం , బహుభి శ్చ యత్నైః**
**కో నామ ధీమానపి రోద్ధు మీశః** 306

**(నిష్క్రమతి)**

దివః, భువి, పతంతీః, వర్ష-ధారాః = ఆకాశంనుండి నేలకు పడే వాన ధారలనూ,

పతన-ఏక-శీలాన్, మహా-అబ్ధేః, భంగాన్ = విరిగిపడటమే లక్షణంగా ఉండే మహాసముద్రపు కెరటాలనూ,

ముమూర్షుమ్, మూర్ఖమ్ = చావాలనుకొనే మూర్ఖుణ్ణి,

బహుభిః,యత్నైః,చ,కః,నామ, ధీమాన్,అపి, రోద్ధుమ్,ఈశః=ఎన్ని ప్రయత్నాలతోనైనా, ఏ బుద్ధిమంతుడైతే మాత్రం ఆపగలడు?

*(ఈ పద్యానికి మూలనాటకంలో పద్యం లేదు. నా హడావిడే.)*

*ఛందస్సు : ఉపజాతి . 1 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , మిగిలిన పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

(నిష్క్రమతి = నిష్క్రమిస్తాడు.)

**అర్జునః** సూతపుత్ర! త్వయా ప్రార్థితో ముహూర్తకాలో ఽతీతః. అపి యోత్స్యసే? అపయాస్యస్యథ వా?

సూతపుత్ర! త్వయా, ప్రార్థితః, ముహూర్త-కాలః, అతీతః.= సూతపుత్రా! నీవు అడిగిన ముహూర్తకాలం గడచిపోయింది.

అపి, యోత్స్యసే ! అథ, అపయాస్యసి, వా? = పోరుతావా! లేక తొలగి పోతావా?

**కర్ణః** **(రోషేణ నిఃశ్వసన్ రథాద్గదా మాకర్షతి )**

( రోషేణ, నిఃశ్వసన్, గదామ్, ఆకర్షతి = రోషంతో బుసలుగొట్టుతూ, రథంనుండి గదను లాగుకొంటాడు.)

**శల్యః** **(గదాం ప్రత్యాకర్షన్)** కర్ణ! నైతావతైవ తవ మానహానిః. అపైహి మమ వచనాత్.

(గదామ్, ప్రత్యాకర్షన్ = గదను వెనుకకు లాగుకొంటూ)

కర్ణా!ఏతావతా,ఏవ, తవ, మాన-హానిః,న=కర్ణా! ఇంతటితోటే నీకు పరువు నష్టం కాదు.

మమ, వచనాత్, అపైహి = నా మాట ప్రకారం, తొలగి పో.

**కర్ణః** ధిక్! త్వాదృశానా మేవోచితం తత్. న కదాపి మాదృశస్య. **(గదాం ధృత్వా)** ఏహి ఫల్గున! సమస్థలే గదయైవ యోత్స్యే.

(నిష్క్రాంతః )

ధిక్! తత్, త్వాదృశానామ్, ఏవ, ఉచితమ్. మాదృశస్య, కదా, అపి, న = ఛీ! అది నీబోటివాళ్ళకే బాగుంటుంది! నాలాంటి వాడికి ఎప్పటికీ కాదు.

(గదామ్, ధృత్వా = గద పట్టుకొని)

ఏహి, ఫల్గున! సమ-స్థలే, గదయా, ఏవ, యోత్స్యే = రా, అర్జునా! చదును చోట, గదతోనే పోరాడుతాను.

(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు.)

**కృష్ణః** గాణ్డీవిన్! సత్వర మస్య శిర శ్ఛింధి.

**సర్వాణాం క్రూరజంతూనాం,**

**పాపానాం చ దురాత్మనాం,**

**యేనకేన విధేనాపి**

**వధః కార్యో న నింద్యతే.** 307

గాణ్డీవిన్! స-త్వరమ్, అస్య, శిరః, ఛింధి = అర్జునా! తొందరగా వీడి తల త్రెంచు.

సర్వాణామ్, క్రూర-జంతూనామ్, పాపానామ్, దురాత్మనామ్,చ, వధః = పాములనూ, క్రూరజంతువులనూ, పాపాత్ములైన దుర్మార్గులనూ చంపటం,

యేన, కేన, విధేన, అపి, కార్యః. నింద్యతే, న = ఏదో ఒక విధంగా చేయదగినదే. దానిని తప్పు పట్టరు.

*( ఇక్కడ మూలనాటకంలో ఈ మాటలు లేవు. ఇది నా ఉబలాటమే. )*

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**అర్జునః** అస్తు, రథం తతో నయ .

(కృష్ణార్జునౌ నిష్క్రాంతౌ)

అస్తు. రథమ్, తతః, నయ. = కానీ. రథాన్ని అటు నడుపు.

(కృష్ణ-అర్జునౌ, నిష్క్రాంతౌ = కృష్ణుడూ, అర్జునుడూ, నిష్క్రమిస్తారు.)

**శల్యః** **(నిరూప్య)** కర్ణోధునాపి దృఢం **యుధ్యతే. (సవిషాదం)** అనేన బాణేన సర్వధా నికృత్త మస్య శిరః **(సాశ్చర్యం)** అహో! కిమేత దద్భుతం! కర్ణస్య శరీరా దుజ్జ్వలం జ్యోతి రుద్గమ్య సూర్యమణ్డలం ప్రవిశతి.ఇతస్తు రథచక్రం చ స్వయ ముద్గతం.**(దుఃఖంనిరుద్ధ్య)** ఏకస్య మహతో వీరస్య కథా సమాప్తా.

(నిరూప్య = చూసి, తెలుసుకొని )

కర్ణః, అధునా, అపి, దృఢమ్, తిష్ఠతి . = కర్ణుడు ఇప్పటికీ గట్టిగా నిలబడుతున్నాడు.

(స-విషాదమ్ = బాధతో)

అనేన,బాణేన, అస్య,శిరః, సర్వధా, నికృత్తమ్=ఈ బాణంతో ఇతని తల తప్పక తెగిందే.

(స-ఆశ్చర్యమ్ = ఆశ్చర్యంతో )

అహో! కిమ్, ఏతత్, అద్భుతమ్! = ఆహా! ఏమిటీ ఈ వింత!

కర్ణస్య, శరీరాత్, ఉజ్జ్వలమ్, జ్యోతిః, ఉద్గమ్య, సూర్య-మణ్డలమ్, ప్రవిశతి! = కర్ణుడి శరీరంనుండి మెరిసే వెలుగు ఒకటి వెలువడి సూర్యమండలంలో ప్రవేశిస్తున్నదే!

ఇతః, తు, రథ-చక్రమ్, చ, స్వయమ్, ఉద్గతమ్. = ఇక్కడేమో రథచక్రంకూడ దానికదే పైకి వచ్చింది!

(దుఃఖమ్, నిరుధ్య = దుఃఖాన్ని ఆపుకొని)

ఏకస్య, మహతః, వీరస్య, కథా, సమాప్తా = ఒక గొప్ప వీరుడి కథ ముగిసింది.

*('కర్ణుడి తల భారతం. ' అనీ, 'కర్ణుడు లేని భారతం.' అనీ, ' కార్తికమాసంతో వానలు సరి, కర్ణుడి చావుతో భారతం సరి.' అనీ తెలుగులో సామెతలు. ' కర్ణునాదలనె భారత సంహిత నిల్చు వాడ్పనన్' అని రామకృష్ణుడు . వీటినిబట్టి, భారతంలో కర్ణుడి ప్రాధాన్యం తెలుస్తుంది. ఎన్నో కారణాల వల్ల ఒక పని కాకపోతే 'కర్ణుడి చావుకు లాగా*

*ఎన్నో కారణాలున్నాయి.' అంటుంటారు . తెలుగులో ఈ క్రింది పద్యం బాగా ప్రసిద్ధం. 'నరవర ! నీచే,నాచే,వరమడిగిన కుంతిచేత,భార్గవు/వాసవుచేతన్, ధరచేత,విప్రు చేతను, నరయంగా కర్ణుడీల్గె నార్గురిచేతన్.' అని కృష్ణుడు అర్జునుడితో అన్నాడట. )*

దానీ, సత్యనిబద్ధధీ, ర్గుణవతా మగ్రేసర శ్శౌర్యవాన్,
భ్రష్టో దుష్టజనాశ్రయాదపి, విధే ర్నిత్యం  ప్రతీపాదపి,
ద్విత్రై రేవ గుణైః కళంకితయశాః, ప్రఖ్యాతి మాప్స్యత్యసౌ,
స్థాస్య త్యస్య కథా ధ్రువా భువి సదా స్తోష్టూయమానా జనైః. 308

అసౌ, దానీ, సత్య-నిబద్ధ-ధీః = ఇతడు, దానాలు చేసేవాడు, మనసు సత్యానికి కట్టుబడ్డవాడు.

గుణవతామ్,అగ్రేసరః,శౌర్యవాన్=గుణవంతులలో మొదటి వరసవాడు, శౌర్యవంతుడు.

దుష్ట-జన-ఆశ్రయాత్, అపి, నిత్యమ్, ప్రతీపాత్, విధేః, అపి, భ్రష్టః = చెడ్డవాళ్ళతో చేరటంవలన, ఎప్పుడూ ప్రతికూలమైన విధివలన, చెడిపోయాడు.

ద్వి- త్రైః, గుణైః, ఏవ, కళంకిత-యశాః. = రెండు మూడు లక్షణాల వల్ల మాత్రమే తన కీర్తికి మచ్చతెచ్చుకొన్నవాడు.

అసౌ, ప్రఖ్యాతిమ్, ఆప్స్యతి = ఇతడు ప్రఖ్యాతిని పొందుతాడు.

అస్య, కథా, సదా, జనైః, స్తోష్టూయమానా, భువి. ధ్రువా, స్థాస్యతి = ఇతడి చరిత్ర, ఎప్పుడూ జనంమెచ్చుకొంటూ ఉండగా, లోకంలో స్థిరంగా నిలుస్తుంది.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ .  12 తర్వాత యతి.*

*తెలుగు మూలనాటకంలో ఇక్కడ పద్యం లేదు.*

*బలి, రంతిదేవుడు  లాంటి వాళ్ళు ఎందరు పురాణపురుషులు తమ దానాలతో, త్యాగాలతో ప్రసిద్ధి పొందినా, దానానికి కర్ణుడే మొదటి ఉదాహరణ . ఇప్పటికీ దానగుణం ఉన్నవాణ్ణి దానకర్ణుడు అని అంటారు.*

(అభితో వీక్ష్య)

దృష్ట్వా నష్టం ప్రాణమిత్రం సమక్షం,
దుఃఖీ ఖిన్నో నష్టతేజా మహీశః
వాక్యై ర్ధైర్యం స్థాపయన్ సాంత్వయిత్వా ,
తస్యాసహ్యాన్ పాణ్డుపుత్రాన్ విజేష్యే 309
(శనై ర్నిష్క్రాంతః )

(యవనికా పతతి)

(అభితః, వీక్ష్య = చుట్టూ చూసి )

సమక్షమ్,నష్టమ్,ప్రాణ-మిత్రమ్,దృష్ట్వా = కళ్ళముందు మరణించిన ప్రాణమిత్రుడిని చూసి,

మహీశః,దుఃఖీ, ఖిన్నః, నష్ట-తేజాః.= దుఃఖంతో, విషాదంతో, రాజు కళతప్పిపోయాడు.

వాక్యైః, సాంత్వయిత్వా, ధైర్యమ్, స్థాపయన్= మాటలతో ఊరార్చి, ధైర్యం నిలబెడుతూ,

తస్య,అసహ్యాన్,పాణ్డు-పుత్రాన్,విజేష్యే= అతనికి సహించరాని పాండవులను నేను గెలుస్తా.

*ఛందస్సు : శాలిని. లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.*

*( కర్ణుడు పడ్డ తర్వాత శల్యుడు కౌరవసేనాపతిగా ఉండి అర్ధ దినం యుద్ధం చేసి ధర్మరాజు చేతిలో హతుడైనాడు. ఆ కొద్ది సేపూ శల్యుడి విజృంభణను చూసి దుర్యోధనుడు, అతనిచేతిలో పాండవులు చస్తారనే అనుకొన్నాడు. అందుకే, బలహీనమైనదైనా, ప్రయోజనం లేకపోయినా చివరి ఆశను దేనినైనా ఆసరా చేసుకోవటాన్ని గురించి "శల్యో జేష్యతి పాణ్డవాన్." - శల్యుడు పాండవులను గెలుస్తాడు – అనే నానుడి పుట్టింది. )*

(శనైః, నిష్క్రాంతః = మెల్లగా నిష్క్రమిస్తాడు.) (యవనికా పతతి = తెర పడుతుంది.)

తిరుపతి వేంకటకవ్యోః

పాణ్డవవిజయస్య సంస్కృతీకరణే,

మార్కణ్డేయ విరచితే

కర్ణవధో నామ షష్ఠ ఏషోఽంకః

ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయస్య

సంస్కృతానువాదే

షష్ఠోఽంకః

తిరుపతి-వేంకట-కవ్యోః,పాణ్డవవిజయస్య= తిరుపతి వేంకటకవుల పాండవవిజయానికి
మార్కణ్డేయ-విరచితే,సంస్కృతీకరణే=మార్కండేయప్రసాద్ చేసిన
సంస్కృతానువాదంలో,

కర్ణ-వధః, నామ, ఏషః, షష్ఠః, అంకః = కర్ణవధ అనే పేరున్న ఇది ఆరవ అంకం.

ఇతి, తిరుపతి-వేంకట-కవ్యోః, పాణ్డవవిజయస్య, సంస్కృత-అనువాదే = ఇది తిరుపతి వేంకటకవుల పాండవవిజయనాటకానికి చేసిన సంస్కృతానువాదంలో
షష్ఠః, అంకః = ఆరవ అంకం.

-*-

# పాణ్డవవిజయే

## అథ

## సప్తమాంకః

(పాణ్డవవిజయ-నాటకే,అథ,సప్తమ-అంకః=పాండవవిజయంలో ఇక ఏడవ అంకం.)

(నేపథ్యే)

సేవ్యే సర్వై రగాధే సరసి శతదళం పద్మ మేకం వ్యరాజత్,
క్రౌర్యా ద్దైవస్య తస్మిన్, నవనవతిదళాన్యద్య నష్టాని, కష్టం!
పద్మం పత్రైకశేషం,తదపి భవతి కిం తత్ర! యద్వా,తథాఽఽస్తామ్,
తత్పద్మంవా,సరోవా,భవతి కిమవనే ర్భూషణం వీతశోభమ్? 310

(నేపథ్యే = తెరలో )

సర్వైః, సేవ్యే, అగాధే, సరసి, శత-దళమ్, ఏకమ్, పద్మమ్, వ్యరాజత్ = అందరూ ఉపయోగించే లోతైన కొలనులో నూరు రేకుల తామర ఒకటి విలసిల్లింది.

కష్టమ్!తస్మిన్, దైవస్య, క్రౌర్యాత్, అద్య, నవ-నవతి-దళాని, నష్టాని = అయ్యో! దానిపట్ల దైవం చూపించిన క్రూరత్వంవలన ఇప్పుడు 99 రేకులు రాలిపోయినవి.

పద్మమ్, పత్ర-ఏక-శేషమ్ = పద్మం ఒక్కరేకుతోమాత్రమే మిగిలింది.

తత్, అపి, తత్ర, భవతి, కిమ్ ? యత్, వా, తథా, ఆస్తామ్= అది (ఆ ఒంటిరేకుపద్మం) మాత్రం అక్కడ ఉంటుందా ? లేక, అలా ఉంటుందే గాక!

వీత-శోభమ్, తత్, పద్మమ్, వా, సరః, వా, అవనేః, భూషణమ్, భవతి, కిమ్ ? = కళ తప్పిన ఆ తామర గాని, ఆ కొలను గాని, భూమికి అలంకార మౌతుందా ఏం ?

*(కౌరవులను అధిక్షేపిస్తూ ఎవరో అంటున్న మాటలు ఇవి. ఆ సరస్సు కౌరవవంశం అనీ, నూరు దళాలు నూర్గురు కౌరవులనీ, రాలిన తొంబదితొమ్మిది దుర్యోధనుడి*

*తమ్ముళ్ళనీ, మిగిలిన ఆ ఒక్క రేకు దుర్యోధనుడనీ నిరూపణ.*

*ఇక్కడ తెలుగు మూలంలో, 'ఆరని లోతు నీటి కొలను...' అనే పద్యంలో ఉన్న 'ఆరని' అనే మాట నిరర్థకం అని ఎవరో అన్నారట. దానికి తాము చెప్పిన సమాధానాన్ని వెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు తమ వ్యాసాలలో ఒకచోట వివరించారుగాని, అది ఏమంత యుక్తంగా లేదు.*

*"ఎండని, లేదా, తరగని " అనే అర్థాలను ఇవ్వదు గాబట్టి, ఇక్కడ ఆ మాట నిజంగా అనుచితమే అని నా ఉద్దేశం. అలాగే '...ఆరని భక్తి...' అని ఈ అంకంలోనే పైన ఒకచోట ఉన్న ప్రయోగం కూడ అంతగా సముచితం కాదు. అక్కడా ఇక్కడా కూడ లాక్షణికార్థంతో సరిపుచ్చుకోవాలి అని నా భావం. )*

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7, 7 ల తర్వాత యతులు.*

**( తతః ప్రవిశతి రక్తసిక్తాంగో గదాపాణి ర్దుర్యోధనః )**

(తతః, రక్త-సిక్త-అంగః, గదా-పాణిః, దుర్యోధనః, ప్రవిశతి = ఆ తర్వాత, నెత్తుటితో తడిసిన ఒంటితో, గద పట్టుకొని, దుర్యోధనుడు ప్రవేశిస్తాడు.)

దుర్యోధనః **(ఆత్మగతం)** కోపి , మాం మమ తాతంచ , అధిక్షిపతీవ. అధిక్షిపతు, లోక మవారణీయం వారయితుం క శ్శక్నోతి? **(ఆలోచ్య)** ఏతాని వచనాని మమ కృష్ణద్వైపాయన ప్రాదస్య మార్గముపదిశంతి. **(ప్రధావ్య)** ఇదం సరః.

(ఆత్మగతమ్ = తనలో)

కః, అపి, మామ్, మమ, తాతమ్, చ, అధిక్షిపతి, ఇవ. = ఎవడో నన్నూ, నా తండ్రినీ, అధిక్షేపిస్తున్నట్టున్నాడు.

అధిక్షిపతు. అ-వారణీయమ్, లోకమ్,వారయితుమ్, కః, శక్నోతి? = అధిక్షేపించనీ! ఆపటానికి వీలుకాని లోకాన్ని ఎవడు ఆపగలడు?

(ఆలోచ్య =ఆలోచించుకొని)

ఏతాని, వచనాని, మమ, కృష్ణద్వైపాయన-హ్రదస్య,మార్గమ్, ఉపదిశంతి = ఈ మాటలు నాకు కృష్ణద్వైపాయన సరస్సుకు దారి చెపుతూ ఉన్నవి.

(ప్రధావ్య = పరుగున పోయి )

ఇదమ్, సరః = ఇదిగో సరస్సు.

*( కురుక్షేత్రంలో శమంతపంచకం అనే చోట భారతయుద్ధం జరిగింది. కృష్ణద్వైపాయనం అనేది అక్కడికి దగ్గరలోని ఒక పెద్ద కొలను . )*

(నేపథ్యే)

ఉర్వీం చిరాయ పరిపాలయతాం కురూణాం
నష్టం కులం హి శకునే తవ మాతులత్వాత్!
సర్వఘ్న ఏవ ఖలు మాతుల ఇత్యవాది
పూర్వై ర్ముధా కి? మధునా త్ర నిరూపితం తత్. 311

(నేపథ్యే = తెరలో)

చిరాయ, ఉర్వీమ్, పరిపాలయతామ్, కురూణామ్, కులమ్, తవ, మాతులత్వాత్, నష్టమ్, హి! = ఎప్పటినుంచో భూమిని ఏలుతూ ఉన్న కురువంశం, నువ్వు మేనమామగా ఉండబట్టి నశించింది గదా!

“మాతులః,సర్వఘ్నః, ఏవ,ఖలు!”ఇతి=పూర్వైః, ముధా,అవాది,కిమ్?= “మాతులుడు అన్నిటినీ నాశనం చేస్తాడు” అని పెద్దలు ఊరకే అన్నారా?

అధునా, అత్ర, తత్, నిరూపితమ్ = ఇప్పుడిక్కడ అది ఋజువైంది.

*ఇవి కూడా కౌరవులనూ, శకునినీ, అధిక్షేపిస్తూ ఎవరో అంటున్న మాటలు . తన రాజ్యదేవత అన్నది, అంటాడు దుర్యోధనుడు.*

*(మాతులః సర్వనాశకః. అని లోకోక్తి. కాని, దానిలో మాతులః అంటే ఉమ్మెత్త అనే అర్థం కాని, మేనమామ అని కాదు. ఐనా, శబ్దాన్ని ఆధారంగా చేసుకొని కవులు*

*చమత్కారంగా ఇలా వాడి ఉంటారు . )*

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**దుర్యోధనః** **(ఆకర్ణ్య)** అహో! మమ శస్త్రవ్రణేభ్యోపి మా మిమాని వచనాని అధికతరం బాధంతే ఖలు! కస్య వా స్యు రిమాని వచాంసి!

**(ఆలోచ్య)** నాన్యేషాం. మహ్యమ్ ఖిన్నాయా స్త్యక్తు మశక్తాయా మామనుగచ్ఛంత్యా మమ రాజ్యాధిదేవతాయా ఏవ భవంతి.

(ఆకర్ణ్య = విని)

అహో! మమ, శస్త్ర-వ్రణేభ్యః, అపి = అబ్బా! నాకు తగిలిన ఆయుధపు దెబ్బల గాయాలకంటె,

ఇమాని, వచనాని, అధికతరమ్, బాధంతే, ఖలు! = ఈ మాటలు ఎక్కువగా బాధిస్తున్నవి గదా!

ఇమాని, వచాంసి, కస్య, స్యుః, వా! = ఈ మాటలు ఎవరిపై ఉంటాయో!

(ఆలోచ్య = ఆలోచించుకొని)

అన్యేషామ్, న . = ఇతరులవి కావు.

మహ్యమ్, ఖిన్నాయాః, త్యక్తుమ్, అ-శక్తాయాః, మామ్, అనుగచ్ఛంత్యాః = నాకోసం దుఃఖిస్తూ వదలలేక నన్ను అనుసరిస్తున్న

మమ, రాజ్య-అధిదేవతాయాః, ఏవ, భవంతి = నా రాజ్యదేవతవే ఔతాయి.

**(నేపథ్యే)**

స్వేనైకేన శరాసనేన జయతి ద్రోణాత్మజ శ్శాత్రవాన్,
త్వం త్వద్యాపి తిరస్కరోషి తమహో! బ్రూమః కి మార్యేతర!
త్వచ్చారిత్ర మపూర్వ, మంధపితరౌ కిం పాప మాచేరతు-?
ర్వంశక్ష్మారుహమూలనాశనకృమి ర్జాత స్తయో స్త్వం సుతః. 312

(నేపథ్యే = తెరలో)

ద్రోణ-ఆత్మజః, స్వేన, ఏకేన, శర-ఆసనేన, శాత్రవాన్, జయతి. = అశ్వత్థామ, తన ఒక్క వింటితోనే ( = తానొక్కడే) శత్రువులను గెలుస్తాడు.

ఆర్య-ఇతర! త్వమ్, తు, అద్య, అపి, తమ్, తిరస్కరోషి.= అమర్యాదుడా! నీవేమో, ఇప్పుడుగూడ అతన్ని లెక్కచెయ్యవు.

అహో! కిమ్, బ్రూమః ! త్వత్-చారిత్రమ్, అ-పూర్వమ్ = అయ్యో! ఏం చెపుతాం ? నీ ప్రవర్తన అపూర్వం!

అంధ-పితరౌ, కిమ్, పాపమ్, ఆచేరతుః! = గుడ్డి తల్లితండ్రులు ఏం పాపం చేసారో?

వంశ-క్ష్మా-రుహ-మూల-నాశన-కృమిః, త్వమ్, తయోః సుతః, జాతః = కులం అనే చెట్టుకు వేరుపురుగు లాంటి వాడివి,నీవు వాళ్ళకు కొడుకుగా పుట్టావు!

*ఇవి కూడా సుయోధనుడికి ఎత్తిపొడుపులే. రాజ్యదేవత అన్న మాటలే అంటాడు దుర్యోధనుడు .*

*( నిజానికి ధృతరాష్ట్రుడు మాత్రమే గ్రుడ్డి. గాంధారి అంధురాలు కాదు. ఐనా, తన భర్తకు లేని చూపు తనకెందుకని ఆమె తన కళ్ళకు అడ్డంగా ఒక పట్టీ కట్టుకొంటుంది. అందుకని సాధారణంగా వాళ్ళిద్దరినీ కలిపి అంధదంపతులు అంటుంటారు.)*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**దుర్యోధనః** **(దైన్యేన)** హా! రాజ్యలక్ష్మి! విదితసమస్తకథాపి త్వం మామేవ మధిక్షిపసి! కర్ణాయ వా, శల్యాయ వా. సైన్యాధిపత్య మహం ద్రోణతనయేనానుమత ఏవ నన్వదదామ్?**(విచింత్య)**సత్యమేవ. మయాపరాద్ధ మేవ. ఆధిపత్యం కస్మై దేయ మితి స ఏవ యదా పృష్టః, స్వనామ ప్రకటన సంకోచేన స తూష్ణీ మాసీదిత్యూహ్యామ్. తదేషా శంకా జాతా లోకానామ్. దేవి! అద్యాపి, తం సేనాపతిపదే ప్రతిష్ఠాప్య, త్వాం పునర్విభవాన్వితాం కారయిష్యామి.

(దైన్యేన = దిగాలుగా)

హా!రాజ్యలక్ష్మి! విదిత-సమస్త-కథా,అపి, త్వమ్, మామ్, ఏవమ్,అధిక్షిపసి!= జరిగినది అతా తెలిసి కూడ నీవు నన్నిలా అధిక్షేపిస్తావా!

కర్ణాయ, వా, శల్యాయ, వా, సైన్య-ఆధిపత్యమ్ = కర్ణుడికైనా, శల్యుడికైనా, సేనాపతి పదవిని,

ద్రోణ-తనయేన-అనుమతః,ఏవ,నను, అహమ్, అదదామ్!= అశ్వత్థామ అనుమతితోనే గదా నేనిచ్చాను!

(విచింత్య = ఆలోచించి)

సత్యమ్, ఏవ. మయా, అపరాద్ధమ్, ఏవ.= నిజమే. నేను తప్పు చేసాను.

" ఆధిపత్యమ్, కస్మై, దేయమ్ " ఇతి సః, ఏవ, యదా, పృష్టః = " సేనాపతిత్వం ఎవరికి ఇవ్వవచ్చు? " అని అతనినే అడిగేటప్పటికి,

స్వ-నామ-ప్రకటన-సంకోచేన, తూష్ణీమ్, ఆసీత్. ఇతి, ఊహ్యమ్ = తన పేరు తానే చెప్పుకోవటానికి వెనుకాడి, ఊరకున్నాడని తోస్తుంది.

తత్, లోకానామ్, ఏషా, శంకా, జాతా = కాబట్టి, జనులకు ఈ అనుమానం వచ్చింది.

దేవి! అద్య, అపి, తమ్, సేనాపతి-పదే, ప్రతిష్ఠాప్య = అమ్మా! ఇప్పుడైనా అతడిని సేనాపతి పదవిలో నిలిపి,

త్వామ్, పునః-విభవ-అన్వితామ్, కారయిష్యామి = నిన్ను మరల నీ వైభవాన్ని పొందిందానినిగా చేయిస్తాను.

(నేపథ్యే)

దృష్ట్వా బలం పరహతం రథికా స్త్రయ స్తే
యాతాః క్వ వా, హతవిధిం పరిగర్హమాణాః,
రాజా ఉపలాయత, గదైకసహాయకస్సన్,
కాలశ్చ కర్మ చ జనై రవిలంఘనీయౌ. 313

(నేపథ్యే = తెరలో)

పర-హతమ్, బలమ్, దృష్ట్వా, తే, త్రయః, రథికాః, క్వ, వా, యాతాః = శత్రువులచేత నాశనమైన సైన్యాన్ని చూసి, ఆ రథికులు ముగ్గురూ ఎటో వెళ్ళిపోయారు.

*ఇక్కడ రథికత్రయం, అంటే ముగ్గురు రథికులు- కృపుడు, కృతవర్మ, అశ్వత్థామ.*

గదా-ఏక, సహాయకః, సస్, రాజా, అపలాయత = ఒక్క గద మాత్రమే తోడుగా , రాజు పారిపోయాడు.

కాలః, చ, కర్మ, చ, జనైః, అ-విలంఘనీయౌ = కాలమూ, కర్మా - అనే రెండు, జనులు తప్పించుకోలేనివి.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

**దుర్యోధనః** **(శ్రుత్వా)**పూర్వస్మా త్కణ్ఠస్వరా దయం భిన్న ఇవ.**(నిరూప్య)** అయం స్వపక్షధ్వంసదర్శనార్త స్సంజయః. సేవకేన కంకాళకేన సహ మా మనుసర్తు మాగచ్ఛతి.**(పరితో వీక్ష్య)**అత్ర సరోరోధసి స్థిత్వా ఏతాభ్యాం రణకథాం స్యామి. **(లజ్జయా దైన్యేన చ)** అస్యా మవస్థాయాం కథ మహం పరిజన ముఖ మీక్షే? నిష్ఠుర విధే! దురూహ్యా తే లీలా!

(శ్రుత్వా = విని)

పూర్వస్మాత్, కణ్ఠ-స్వరాత్, అయమ్, భిన్నః, ఇవ = ఇందాకటి గొంతు కంటె ఇది వేరుగా ఉన్నట్లుందే!

(నిరూప్య = చూసి, తెలుసుకొని)

అయమ్, స్వ-పక్ష-ధ్వంస-దర్శన-ఆర్తః, సంజయః. = ఇతను, సొంత పక్షం నాశనం కావటాన్ని చూసి నెంజలి పడుతున్న సంజయుడు.

సేవకేన, కంకాళకేన,సహ, మామ్, అనుసర్తుమ్,ఆగచ్ఛతి = సేవకుడైన కంకాళకుడితో పాటు, నన్ను అనుసరించటానికి వస్తున్నాడు.

(పరితః, వీక్ష్య = చుట్టూ చూసి)

అత్ర, సరః-రోధసి, స్థిత్వా, ఏతాభ్యామ్, రణ-కథామ్,జ్ఞాస్యామి = ఇక్కడ కొలను ఒడ్డున నిలిచి, వీళ్ళద్వారా యుద్ధవిషయాలు తెలుసుకొంటాను.

(లజ్జయా, దైన్యేన, చ = సిగ్గుతో, దీనంగా)

అస్యామ్, అవస్థాయామ్, అహమ్, పరిజన-ముఖమ్, కథమ్, ఈక్షే! = ఈ దశలో నేను సేవకుల ముఖం ఎట్ల చూసేది?

నిష్ఠుర-విధే! తే, లీలా, దురూహ్యా! = క్రూరదైవమా! నీ ఆట తెలుసుకోవటం కష్టం ! )

సోపదైః ప్రణతై ర్భూపైః
సమ్రాజః సేవితస్య మే
దుర్దశాం కాం వ్యధా అద్య?
లజ్జే ద్రష్టుం చ సేవకాన్ 314

స-ఉపదైః, ప్రణతైః,భూపైః, సేవితస్య, సమ్రాజః, మే = కానుకలతో వచ్చి నమస్కరించిన రాజులచేత సేవింపబడ్డ రారాజునైన నాకు,

అద్య, కాం, దుః-దశం, వ్యధాః? = నేటికి ఏమి పాడు దశను కల్పించావు!

సేవకాన్, ద్రష్టుం, చ, లజ్జే = సేవకులను చూడటనికి కూడ సిగ్గుపడుతున్నాను!

*ఛందస్సు : అనుష్టుప్పు.*

*( రారాజు, రాజరాజు, సార్వభౌముడు, అనే బిరుదులు దుర్యోధనుడికి తెలుగు భారతం తగిలించింది గాని, మూలంలో ఎక్కడా ఆ మాటలు ఉన్నట్లు లేదు. ధర్మరాజు రాజసూయం చేసి సార్వభౌముడైన తర్వాత తన రాజ్యమంతా దుర్యోధనుడికి పోగొట్టు కొన్నాడు గాబట్టి, సహజంగానే ఆ అధికారం దుర్యోధనుడికి సంక్రమించటంతో కవులు అట్లా వాడి ఉంటారు. రాజసూయయాగం చేయటం, హిమాలయం నుండి సేతువు దాకా ఉన్న భూమికి మొత్తానికి పాలకుడు కావటం, రాజులందరి మీదా అధికారం ఉండటం, ఈ మూడు లక్షణాలలో ఏదో ఒక్కటి ఉంటే వాణ్ణి సమ్రాట్ అనవచ్చని కొందరూ, మూడు లక్షణాలూ కలిసి ఉన్నవాడినే సమ్రాట్ అనాలని కొందరూ*

*చెప్పారని అమరకోశవ్యాఖ్యలో ఉంది. )*

**(తతః ప్రవిశతి సంజయః కంకాళకేన సహ )**

**(తతః, కంకాళకేన, సహ, సంజయః, ప్రవిశతి = ఆ తర్వాత, కంకాళకుడితో కలిసి సంజయుడు ప్రవేశిస్తాడు.)**

**ఉభౌ.** **(సదైన్యం నమస్కృత్య)** జయతు మహారాజః.

**(స-దైన్యమ్, నమస్కృత్య = దీనంగా నమస్కరించి)**

**మహా-రాజః, జయతు = ప్రభువులకు జయం కలగాలి.**

**దుర్యోధనః** **(ప్రయత్నేన)** రణరంగే మదపక్రమణానంతరమ్ కిమవర్తత?

**(ప్రయత్నేన = ప్రయత్నంమీద)**

**మత్-అపక్రమణ-అనంతరమ్, రణ-రంగే, కిమ్, అవర్తత ? = నేను తొలగిపోయిన తరువాత, యుద్ధరంగంలో ఏంజరిగింది?**

**సంజయః** మహారాజ! కిమితి వదామి? దగ్ధగ్రామ ఇవాస్త్యస్మాకం శిబిరం. కృపకృతవర్మాశ్వత్థామాన స్త్రయః క్వాప్యగచ్ఛన్. శత్రుబలే అధునాపి రథానాం ద్వే సహస్రే, గజానాం సప్త శతాని,హయానాం పంచ సహస్రాణి, పదాతీనా మయుతం చ సంతి. ప్రధానానాం యోధానాం పంచ తే పాణ్డవాః, పంచ ద్రౌపదేయాః, కృష్ణసాత్యకి-యుయుత్సుశిఖణ్డిధృష్టద్యుమ్నా శ్చ సంతి. తతః కౌరవాణాం అంతఃపురస్త్రీణాం రోదనం దుస్సహం దృష్ట్వా యుయుత్సు ర్యుధిష్ఠిరానుమత స్తాః శిబిరేభ్యః పుర మనయత్.

**మహా-రాజ!, కిమ్, ఇతి, వదామి ? = మహారాజా! ఏమని చెప్పేది ?**

**అస్మాకమ్,శిబిరమ్,దగ్ధ-గ్రామః,ఇవ,అస్తి= మన శిబిరం కాలిపోయిన ఊరిలాగ ఉంది.**

**కృప-కృతవర్మ-అశ్వత్థామానః, త్రయః, క్వ, అపి, అగచ్ఛన్ = కృపుడు, కృతవర్మ, అశ్వత్థామ- ఈ ముగ్గురూ ఎక్కడికో వెళ్ళిపోయారు.**

శత్రు-బలే, అధునా, అపి = శత్రుసైన్యంలో ఇప్పటికీ,

రథానామ్, ద్వే, సహస్రే, గజానామ్, సప్త, శతాని = రథాలు రెండు వేలు, ఏనుగులు ఏడు నూరులు,

హయానామ్, పంచ, సహస్రాణి, పదాతీనామ్, అయుతమ్, చ, సంతి = గుర్రాలు ఐదు వేలు, కాల్బలం పది వేలూ ఉన్నాయి.

ప్రధానానామ్, యోధానామ్, = ముఖ్యులైన యోధులలో,

తే, పాణ్డవాః, పంచ, ద్రౌపదేయాః, పంచ = ఆ పాండవులు ఐదుగురు, ద్రౌపది కొడుకులు ఐదుగురు,

కృష్ణ-సాత్యకి-యుయుత్సు-శిఖండి-ధృష్టద్యుమ్నాః, చ, సంతి = కృష్ణుడు, సాత్యకి, యుయుత్సుడు, శిఖండి, ధృష్టద్యుమ్నుడు, ఉన్నారు.

తతః, కౌరవాణామ్, అంతఃపుర-స్త్రీణామ్, దుస్సహమ్, రోదనమ్, దృష్ట్వా = ఇక కౌరవుల అంతఃపుర స్త్రీల దుస్సహమైన ఏడుపులు చూసి,

యుయుత్సుః,యుధిష్ఠిర-అనుమతః,తాః,శిబిరేభ్యః,పురమ్,అనయత్=యుయుత్సుడు ధర్మరాజు అనుమతితో, వాళ్ళను శిబిరాలనుండి నగరానికి చేర్చాడు.

**దుర్యోధనః** **(సశిరఃకంపం)** భవతు, ఏతేపి నామ కియచ్చిరం జీవిష్యంతీతి పశ్యామి.**(సబాష్పమ్)**యావాన్ బలవా నప్యహం ప్రతికూలస్య దైవస్య కిం కరోమి? రణకథా సర్వాపి తథాస్తామ్!కిం తావాన్ శల్యో ఽపి ధర్మరాజేన హంతవ్యః? సో ఽద్య న ప్రాక్తనధర్మరాజః.

(స-శిరః-కంపమ్ = తల పంకిస్తూ)

భవతు. ఏతే, అపి, కియత్-చిరమ్, జీవిష్యంతి, ఇతి, పశ్యామి = కానీ, వీళ్ళు మాత్రం ఎంత కాలం బతుకుతారో చూస్తా.

(స-బాష్పమ్ = కన్నీటితో)

అహమ్, కియాన్, బలవాన్, అపి, ప్రతికూలస్య, దైవస్య, కిమ్, కరోమి ? = నేను

ఎంత బలవంతుడనైనా, అదృష్టం కలిసిరాని దానికి ఏం చేసేది ?

రణ-కథా, సర్వా, అపి, తథా, ఆస్తామ్. = యుద్ధం మాట అంతా అట్లా ఉండనీ.

తావాన్, శల్యః, అపి, ధర్మరాజేన, హంతవ్యః, కిమ్ ? = అంతటి శల్యుడు గూడ, ధర్మరాజుచేత చచ్చేవాడా?

సః, అద్య, ప్రాక్తన-ధర్మరాజః, న = అతడు ఈ వేళ మునుపటి ధర్మరాజు కాడు.

**అగణితకురువీరబాణవర్షః,**
**స్వయమసుతత్వనిరూపణేచ్ఛయేవ,**
**ప్రముదితఖచరాభినంద్యమానః,**
**స ఖలు రణే ఽ దహ దద్య మద్బలాని.** 315

అ-గణిత-కురు-వీర-బాణ-వర్షః, = కురువీరుల బాణ వర్షాన్ని లెక్క చేయక,

స్వ-యమ-సుతత్వ-నిరూపణ-ఇచ్ఛయా,ఇవ = తన యమపుత్రత్వాన్ని –అంటే- తాను యముడి కొడుకును అన్న విషయానిని నిరూపించగోరినట్లు,

*( యముడిలాగే అతని కొడుకు కూడా జనసంహారం చేస్తాడని )*

ప్రముదిత-ఖచర-అభినంద్యమానః = సంతోషించిన దేవతలచేత మెచ్చబడి(నవాడై)

సః, ఖలు. అద్య, రణే, మత్-బలాని, అదహత్ = అతడు గదా, నేడు యుద్ధంలో నా సైన్యాలను కాల్చివేసాడు!

*ఛందస్సు : పుష్పితాగ్ర. లక్షణం : బేసి పాదాలు – న న ర య ,*

*సరి పాదాలు – న జ జ ర గ .*

**సంజయః** కుమార! మైవం. కిమజాతశత్రు మశక్త ఇతి మన్యసే? యది స ఏవ సత్యం క్రుద్ధ శ్చేత్, కిం భీమేన? కిం గాణ్డీవినా?

కుమార! మా, ఏవమ్. అజాతశత్రుమ్, అ-శక్తః, ఇతి, మన్యసే, కిమ్ ? = నాయనా! అలా కాదు. ధర్మరాజును చేతగానివాడని అనుకొంటున్నావా ఏం?

యది, సః, ఏవ, సత్యమ్, క్రుద్ధః, చేత్, భీమేన, కిమ్, గాణ్డీవినా, కిమ్ ? = అతడే గనుక

నిజంగా కోపం తెచ్చుకొంటే, భీముడితో ఏం పని ? అర్జునుడితో ఏం పని ?

*( ధర్మరాజు ఎవరినీ శత్రువుగా భావించడట. ఆయనకు శత్రువు అనేవాడే పుట్టలేదు అని ప్రశంసగా ఆయనను అజాతశత్రువు అంటారు. ఐనా, తక్కువవాడేమీ కాదు.)*

**దుర్యోధనః** **(అనాకర్ణితమివ)** తదాస్తామ్. కస్మాత్పునర్యువా మిత ఆగతౌ?

(న-ఆకర్ణితమ్, ఇవ = విననట్లు)

తత్, ఆస్తామ్. కస్మాత్, పునః, యువామ్, ఇతః, ఆగతౌ ? = అది ఉండనీ. ఎందుకు మరి మీరిద్దరూ ఇటు వచ్చారు?

**సంజయః** ఏకాదశాక్షౌహిణీపతి స్త్వ మేకాకీ చరసీతి సేవాధర్మేణ త్వామనుసర్తు మాగతౌ.

ఏకాదశ-అక్షౌహిణీ-పతిః, త్వమ్, ఏకాకీ, చరసి, ఇతి = పదకొండు అక్షౌహిణులకు నాయకుడవైన నీవు, ఒంటరిగా పోతున్నావని,

సేవా-ధర్మేణ, త్వామ్, అనుసర్తుమ్, ఆగతౌ= సేవాధర్మంగా నిన్ను అనుసరించటానికి వచ్చాము.

*(అక్షౌహిణి అంటే, 21, 870 రథాలు, 21, 870 ఏనుగులు, 65, 610 గుర్రాలు, 1, 09, 350 పదాతులు గల సేన. పాండవులకు 7 , కౌరవులకు 11 అక్షౌహిణులు.)*

**దుర్యోధనః** పాణ్డవై ర్యువయో ర్న కచ్చిత్కాపి హానిః కృతా?

పాణ్డవైః, యువయోః, కా, అపి, హానిః, కృతా, కచ్చిత్, న? = పాండవుల వల్ల మీ ఇద్దరికీ ఏమైనా హాని జరగలేదు గదా!

**సంజయః** తే కిమపి నాకుర్వన్. పున స్సాత్యకిస్తు విజయలాభ సంభ్రమ వివశత్వా ద్భవితవ్యం, మాం కేశేషు గృహీత్వా యావ చ్ఛిరశ్ఛేత్తు ముద్యుక్త స్తావ ద్వ్యాసమహర్షి రాగత్య మామమోచయత్.

తే, కిమ్, అపి, న, అకుర్వన్ = వాళ్ళు ఏమీ చేయలేదు.

పునః, సాత్యకిః, తు, విజయ-లాభ-సంభ్రమ-వివశత్వాత్, భవితవ్యమ్ = మరి, సాత్యకి మాత్రం, గెలుపు గలిగిన సంబరానికి ఒళ్ళు తెలియక కాబోలు,

మామ్, కేశేషు, గృహీత్వా, యావత్, శిరః, ఛేత్తుమ్, ఉద్యుక్తః, తావత్ = నన్ను జుట్టు పట్టుకొని తల నరకబోయేటంతలో,

వ్యాస-మహర్షిః,ఆగత్య,మామ్,అమోచయత్= వ్యాసమహర్షి వచ్చి నన్నువిడిపించాడు.

**దుర్యోధనః** **(సక్రోధమ్)** కిం నామ? అనపరాధం త్వా మపి హంతు ముద్యుక్తాః ఖలు! భవతు.

**విశ్రమ్యాస్మిన్ ప్రదే కించిత్,**
**ప్రాప్తే మద్రథికత్రయే,**
**యుద్ధ్వా పార్థాన్ హనిష్యామి ,**
**న తాన్ త్యక్ష్యామి జీవతః.** 316

త్వం గత్వా సర్వమిదం తాతపాదేభ్యో నివేదయ.

**(నిష్క్రాంతః )**

( స-క్రోధమ్ = కోపంతో )

కిమ్, నామ! న-అపరాధమ్, త్వామ్, అపి, హంతుమ్, ఉద్యుక్తాః, ఖలు! భవతు. = ఏమిటీ? ఏ తప్పూలేని నిన్ను గూడ చంపబోయారు గదా! కానీ.

అస్మిన్, ప్రదే, కించిత్, విశ్రమ్య = (నేను) ఈ మడుగులో కొంచెం విశ్రమించి

మత్-రథిక-త్రయే, ప్రాప్తే = నా ముగ్గురు రథికులూ రాగానే,

యుద్ధ్వా, పార్థాన్, హనిష్యామి. తాన్, జీవతః, న, త్యక్ష్యామి = యుద్ధం చేసి, పాండవులను చంపుతా. వాళ్ళను ప్రాణాలతో వదలను.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

త్వమ్, గత్వా, ఇదమ్, సర్వమ్, తాతపాదేభ్యః, నివేదయ = నువ్వు వెళ్ళి, ఇదంతా

తండ్రిగారికి విన్నవించు.

(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు.)

**సంజయః** శ్రుతం కంకాళక! అధునాపి తేషాం కిమపి కర్తు మేవోద్యమం చింతయతి. సాంప్రతమపి ధర్మజం శరణం గచ్ఛతి చేత్ , స ఏనం రక్షితుం విముఖో న భవతి. భవతు, ఏహి గత్వా వృద్ధరాజం ద్రక్ష్యావః. **(నిష్క్రాంతౌ)**

శ్రుతమ్, కంకాళక! =విన్నావా, కంకాళకా!

అధునా, అపి, తేషామ్, కిమ్, అపి, కర్తుమ్, ఏవ, ఉద్యమమ్, చింతయతి = ఇప్పుడు గూడ, వాళ్ళకు ఏదో చెయ్యటానికే సన్నాహం ఆలోచిస్తున్నాడు!

సాంప్రతమ్, అపి, ధర్మజమ్, శరణం, గచ్ఛతి, చేత్ = ఇప్పుడైనా, ధర్మరాజును శరణు కోరితే గనక,

సః, ఏనమ్, రక్షితుమ్, విముఖః, న, భవతి. = ఆయన ఈయనను కాపాడటానికి విముఖుడు కాడు .

భవతు, ఏహి. గత్వా. వృద్ధ-రాజమ్, ద్రక్ష్యావః = సరే కానీ. రా. పోయి, పెద్ద రాజును చూద్దాము ( = కలుద్దాము).

(నిష్క్రాంతౌ = నిష్క్రమిస్తారు.)

## (ప్రవిశతి రథికత్రయమ్)

(రథిక-త్రయమ్, ప్రవిశతి = కృపుడు, కృతవర్మ, అశ్వత్థామ- ఈ ముగ్గురు రథికులు ప్రవేశిస్తారు.)

**కృపః** వత్స! జలస్తంభనవిద్యావేదీ ఖలు సః ! నూన మత్రైవ స్థితేన తేన భవితవ్యం.

వత్స! సః, జల-స్తంభన-విద్యా-వేదీ, ఖలు! = నాయనా! అతను జలస్తంభన విద్య తెలిసినవాడు గదా!

నూనమ్, తేన, అత్ర, ఏవ, స్థితేన, భవితవ్యమ్= తప్పక అతడుఇక్కడే ఉండి ఉండాలి.
*( జలస్తంభనం అంటే, ఒక మంత్ర విద్య . దాని సాయంతో, నీళ్ళను గడ్డ కట్టించి దానిమీద నడవ వచ్చు. నీళ్ళలో దిగి అవి తనను తాకకుండా చేసుకోవచ్చు. అలాగే, అగ్ని స్తంభనం, వాయుస్తంభనం అనే విద్యలు కూడ ఉన్నాయి. ఆ విద్యలు ఆ యా భూతాలనుండి రక్షిస్తాయి. )*

**అశ్వత్థామా.** ఏవం తర్హి శబ్దాయిష్యే! మహారాజ! దుర్యోధన! క్వాసి? వయం
కృపకృతవర్మాశ్వత్థామాన స్త్వాం ద్రష్టు మాగతాః.

ఏవమ్, తర్హి, శబ్దాయిష్యే! = అలా ఐతే పిలుస్తా!
మహారాజ! దుర్యోధన! క్వ, అసి ? = మహారాజా! దుర్యోధనా! ఎక్కడున్నావు?
వయమ్, కృప-కృతవర్మ-అశ్వత్థామానః, త్వామ్, ద్రష్టుమ్, ఆగతాః = మేం, కృపుడు, కృతవర్మ, అశ్వత్థామలం, నిన్ను కలవటానికి వచ్చాం.

**భియా లీనస్య కా కీర్తిః?**
**న వా ప్రాప్తజయాః పరే,**
**హతే శల్యే త్యజస్యాజిం**
**కిం బ్రూమ శ్చేష్టితం తవ ?** 317

భియా, లీనస్య, కా, కీర్తిః ? = భయంతో దాగుకొన్నవాడికి ఏం కీర్తి వస్తుంది?
పరే, ప్రాప్త-జయాః, వా, న = శత్రువులకు గెలుపు దక్కనూ లేదు.
శల్యే,హతే, ఆజిమ్, త్యజసి. = శల్యుడు చస్తే యుద్ధం వదలివేస్తున్నావు,
తవ, చేష్టితమ్, కిమ్, బ్రూమః? = నువ్వు చేసిన పనినిగురించి, ఏం చెపుతాం
*ఛందస్సు : అనుష్టుప్పు.*

అద్యాపి విజయకాలో నాతీతః.
**ఆగత్య తిష్ఠ సమరే తదలం నరేంద్ర!**
**సర్వం తవాద్య రణభార మహం వహామి.**

శక్తా న కర్తు మహితా అహితం సతో మే,

జానాసి కర్ణ గురునందనయో ర్విశేషమ్. (తారతమ్యమ్) 318

అద్య, అపి, విజయ-కాలః, న, అతీతః= ఇప్పటికికూడ, గెలిచే సమయం దాటి పోలేదు. నరేంద్ర! ఆగత్య, సమరే, తిష్ఠ. తత్, అలమ్. = రాజా! నువ్వు వచ్చి యుద్ధంలో నిలబడు, అది చాలు.

అద్య, తవ, రణ-భారమ్, సర్వమ్, అహమ్, వహామి = ఇవ్వాళ నీ యుద్ధభారం అంతా నేను వహిస్తాను.

మే, సతః, అహితాః, అహితమ్, కర్తుమ్, న, శక్తాః = నేనుండగా, శత్రువులు హాని చేయజాలరు.

కర్ణ-గురు-నందనయోః-విశేషమ్, జానాసి = కర్ణుడికీ అశ్వత్థామకూ ఉన్న భేదాన్ని తెలుసుకొందువుగాని.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

**కృపః** కౌరవేశ్వర! దుర్విధి ర్భవాదృశేనాపి కాం కాం విపద్దశా

మనుభావయతి?యది ప్రాణరిరక్షు శ్చేత్,మమ వచనాని శృణు.

కౌరవ-ఈశ్వర! దుః-విధిః, భవాదృశేన, అపి, కామ్, కామ్, విపత్-దశామ్, అనుభావయతి ! = కురురాజా! పాడు విధి, నీ లాంటి వాడిచేతగూడ ఏ ఏ ఆపదలను అనుభవింపజేస్తున్నది!

యది, ప్రాణ-రిరక్షుః, చేత్, మమ, వచనాని, శృణు = ప్రాణాలు దక్కించుకోవాలని నీవు అనుకొంటే గనుక, నా మాటలు విను.

గతం చరిత్రం తవ న స్మర ప్రభో!

యది వ్రజే శ్చే చ్ఛరణం యుధిష్ఠిరం,

స రక్షతి త్వాం మమ వాక్యత, స్తతః

**తవార్ధరాజ్యం చ శుభాని చాప్స్యసి** 319

ప్రభో! తవ, గతమ్, చరిత్రమ్, న, స్మర. = రాజా! నీ గత చరిత్రను తలచుకోకు.

యది, యుధిష్ఠిరమ్, శరణమ్, వ్రజేః, చేత్ = ధర్మరాజును శరణు చేరితే గనక,

మమ, వాక్యతః, స, త్వాం, రక్షతి = నా మాట మేరకు అతను నిన్ను కాపాడతాడు.

తతః, తవ, అర్ధ-రాజ్యమ్, చ, శుభాని, చ, ఆప్స్యసి = అంతట, నీ అర్ధరాజ్యాన్ని, శుభాలను కూడా పొందుతావు,

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 3 పాదాలు వంశస్థం- జ త జ ర , 4 వ పాదం ఇంద్రవంశం – త త జ ర .*

**దుర్యోధనః** **(ప్రవిశ్య)** ఆచార్య! హ్యః ఏవ భవతో వచాంసి దత్తోత్తరాణి. సర్వథా మమ హితైషిణమేవ భవంతం జానామి. యద్యపి-

**త్యజన్ యశో మాన మహం పృథాసుతం**
**శ్రయామి చేన్మాం సదయ స్స పాతు వా,**
**లప్స్యే శ్రియం, భృత్యసతీసుతాన్ పునః,**
**న సోదరాన్, కర్ణ ముఖంచ సన్మితమ్.** 320

(ప్రవిశ్య = ప్రవేశించి )

ఆచార్య! భవతః, వచాంసి, హ్యః, ఏవ, దత్త-ఉత్తరాణి = అచార్యా! నీ మాటలు, నేను నిన్ననే సమాధానం ఇచ్చినవి .

భవంతమ్, సర్వథా, మమ, హితైషిణమ్, ఏవ, జానామి . యది, అపి= నీవు అన్నివిధాలా నా మేలుకోరేవాడివని నాకు తెలుసు. ఐనా గాని ,

*(జానామి అన్న మాటకు, సరిగా చెప్పాలంటే, ఎరుగుదును అని చెప్పాలి. కాని మన టీకలో సంస్కృతప్రయోగాలకు తెలుగు భావమే వ్రాస్తున్నాం గాబట్టి " నేను ఎరుగుదును. " అని కాక, "నాకు తెలుసు. " అని వ్రాసాను. మిగిలిన సందర్భాలలో కూడా ఇలాగే తెలుసుకోవాలి.)*

యశః, మానమ్, త్యజన్, అహమ్, పృథా-సుతమ్, శ్రయామి, చేత్, సః, స-దయః, మామ్, పాతు , వా = నా కీర్తినీ, అభిమానాన్నీ వదులుకొంటూ నేను ధర్మరాజును ఆశ్రయిస్తే, అతను దయతో నన్ను కాపాడవచ్చు గాక.

శ్రియమ్, భృత్య-సతీ-సుతాన్, పునః, లప్స్యే. సోదరాన్, స-స్మితమ్, కర్ణ-ముఖమ్, చ, న, లప్స్యే = సంపదనూ, సేవకులనూ, భార్యలనూ, కొడుకులనూ మళ్ళీ పొందుతాను . తమ్ముళ్ళనూ, చిరునవ్వుతో ఉండే కర్ణుడి మొఖాన్నీ కాదు.

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 4 పాదాలు వంశస్థం – జ త జ ర , 3 వ పాదం ఇంద్రవంశం – త త జ ర .*

**కృపః** **(సోత్ప్రాసం)** కర్ణముఖ మేవ తవ వాంఛితం చేత్, స్వర్గ ఏవ తల్లభ్యమ్. యద్యపి- **(ఇత్యర్థోక్తే)**

(స-ఉత్ప్రాసమ్ = హేళనగా)

కర్ణ-ముఖమ్, ఏవ, తవ, వాంఛితమ్, చేత్, స్వర్గే, ఏవ, తత్, లభ్యమ్. యది, అపి = కర్ణుడి ముఖమే నీకు కావాలంటే, స్వర్గంలోనే అది దొరికేది. ఐనా –

(ఇతి-అర్ధ-ఉక్తే = ఇలా మాట సగంలో ఉండగా )

**అశ్వత్థామా.** మాతుల! నాయ మధిక్షేపాణాం సమయః. రాజాయం భృశం విపన్నః. పునశ్శ్రియ మాప్నోతీతి స్వప్నగాథాతుల్యమేవ.

మాతుల! అయమ్, అధిక్షేపాణామ్, సమయః, న = మామా! ఇది ఎగతాళులకు అదను గాదు.

అయమ్, రాజా, భృశమ్, విపన్నః = ఈ రాజు ఎంతో ఆపదలో ఉన్నాడు.

పునః, శ్రియమ్, ఆప్నోతి, ఇతి, స్వప్న-గాథా-తుల్యమ్, ఏవ. = మళ్ళీ సంపదలు సాధిస్తాడనేది కలలోమాట లాంటిదే.

స్కంధః శ్లథశ్చ పవమానజవేన భగ్నః
శాఖాశ్చ, యస్య సహకారతరోః పునః సః,

**పుష్పం ఫలం భరతి కిం ? కిము పాంథగమ్యః?**

**కిం సేవ్యతే శుకపికప్రముఖై ర్ద్విజై ర్వా? 321**

**పవమాన-జవేన, యస్య, సహకార-తరోః = గాలి ధాటికి, ఏ తియ్యమామిడి చెట్టుకు,**

**స్కంధః, శ్లథః, చ, శాఖాః, భగ్నాః, చ, సః = కాండం కదలబారిందో, కొమ్మలు విరిగిపోయాయో, ఆ చెట్టు,**

**పునః, పుష్పమ్, ఫలమ్, భరతి, కిమ్? = మళ్ళీ పూలు పూస్తుందా! కాయలు కాస్తుందా!**

**పాంథ-గమ్యః, కిమ్ ? = ( ఆ చెట్టును) బాటసారులు చేరదగినదౌతుందా ?**

**శుక-పిక-ప్రముఖైః, ద్విజైః, సేవ్యతే, కిమ్, వా ? = చిలుకలూ కోకిలలూ వంటి పక్షులు వచ్చి ఆశ్రయించ దగ్గదౌతుందా!**

***ఛందస్సు : వసంతతిలక . లక్షణం: మ స జ స త త గ .***

ఏకాదశాక్షౌహిణీనాం వయం త్రయ ఏవ ఖల్వవశిష్టాః! యది
రోచతే చేత్ సమరసన్నాహం కారయిష్యామః. న చే, ద్వనేషు
మునివృత్తి మవలంబిష్యామహే. ఉపాలంభ స్త్వనుచితః.
సంధిప్రయత్నప్రబోధస్తు తస్మా దప్యనుచితతరః.

**ఏకాదశ-అక్షౌహిణీనామ్, వయమ్, త్రయః, ఏవ, ఖలు, అవశిష్టాః ! = పదకొండు అక్షౌహిణులకు మనం ముగ్గురము గదా మిగిలాము!**

**యది, రోచతే, చేత్, సమర-సన్నాహమ్, కారయిష్యామః = ఇష్టమైతే గనుక, యుద్ధానికి సన్నాహం చేయిద్దాం.**

**న, చేత్, వనేషు, ముని-వృత్తిమ్, అవలంబిష్యామహే. = కాదంటే గనక, అడవులలో ముని బతుకును అవలంబిద్దాం.**

**నృపస్య, ఉపాలంభః, తు, న-ఉచితః = రాజును అధిక్షేపించటం తగదు,**

**సంధి-ప్రయత్న-ప్రబోధః, తు, తస్మాత్, అపి, న-ఉచితతరః = సంధికి ప్రయత్నం**

చేసేయుమని చెప్పటం ఐతే, అంతకంటె తగదు.

*( అక్షౌహిణి అంటే, 21870 రథాలు, 21870 ఏనుగులు, 65610 గుర్రాలు, 109350 పదాతులు ఉన్న సైన్యం. కౌరవుల సైన్యం పదకొండు అక్షౌహిణులు. పాండవుల సైన్యం ఏడు అక్షౌహిణులు.)*

**కృతవర్మా.** ఆచార్యనందన! సాధూక్తమ్.

**సానుజం స్వబలం నష్టం**
**కిం రాజ్ఞ స్సంధి నాధునా?**
**లబ్ధ్వా ప్రాణాన్ యశోమూల్యాన్**
**జీవన్నేకః కిమాచరేత్?** 322

తథాపి మహారాజస్యాభిప్రాయం స్పష్టం జ్ఞాస్యామః.

**(దుర్యోధనమ్ ప్రతి)** రాజన్! కిం మన్యసే?

(ఆచార్య-నందన! సాధు, ఉక్తమ్ = అశ్వత్థామా! బాగా చెప్పావు!

స-అనుజమ్, స్వ-బలమ్, నష్టమ్. అధునా, రాజ్ఞ, సంధినా, కిమ్ ? = తమ్ముళ్ళతో సహా, తన సైన్యం నాశనం ఐంది. ఇప్పుడు రాజుకు సంధితో ఏం పని ?
యశః-మూల్యాన్, ప్రాణాన్, లబ్ధ్వా , ఏకః, జీవన్, కిమ్. ఆచరేత్ ? = కీర్తిని వెలగా పెట్టి ప్రాణాలు నిలుపుకొని, ఒక్కడు బతుకుతూ ఏం చెయ్యాలి ?
*ఛందస్సు : అనుష్టుప్పు.*
తథా, అపి, మహా-రాజస్య, అభిప్రాయమ్, స్పష్టం, జ్ఞాస్యామః.= ఐనాగాని, మహారాజు ఉద్దేశం స్పష్టంగా తెలుసుకొందాం.
(దుర్యోధనమ్, ప్రతి = దుర్యోధనుడితో)
రాజన్ ! కిమ్, మన్యసే ? = రాజా! నీవేమంటావు ? ( = ఏమి అనుకొంటున్నావు?)

**దుర్యోధనః** మాం న వృథా జీవితేచ్ఛాయుతం మన్యంతాం భవంతః . అధునా

యశశ్చ, అపయశశ్చ వినా, విజేతౄణాం వా విజితానాం వా
కిమపి లభ్యం నాస్తి. కులక్షయమపి న  శోచామి. కింతు,
పితామహస్య హంతా శిఖండీ, గురువధమహాపాతకసాహసీ
ధృష్టద్యుమ్నః, పాణ్డవవంశాంకూరా ద్రౌపదేయాశ్చ సజీవా ఇతి
మమ ఖేదః. ఏతత్పలాయనం చ న భీత్యా.

వృథా-జీవిత-ఇచ్ఛా-యుతమ్, మామ్, భవంతః, న, మన్యంతామ్. = వ్యర్థంగా బతికే కోరిక ఉన్నవాడనని నన్ను మీరు అనుకోవద్దు.

అధునా, యశః, అపయశః, చ, వినా  = ఇప్పుడు, కీర్తి, అపకీర్తి తప్ప,

విజేతౄణామ్, వా, విజితానామ్, వా, లభ్యమ్, కిమ్, అపి, న, అస్తి.= గెలిచిన వాళ్ళకు గాని ఓడిన వాళ్ళకు గాని , ఒరిగేదేమీ లేదు .

కుల-క్షయమ్, అపి, న, శోచామి. కిమ్, తు = కులనాశనానికి కూడా నేను బాధ పడడం లేదు. కాని,

పితామహస్య, హంతా, శిఖండీ = తాతను కూల్చిన శిఖండి,

గురు-వధ-మహా-పాతక-సాహసీ, ధృష్టద్యుమ్నః = గురువును చంపే పాపానికి ఒడిగట్టిన ధృష్టద్యుమ్నుడు,

పాణ్డవ-వంశ-అంకూరాః,ద్రౌపదేయాః,చ=పాండవవంశపు మొలకలైన ద్రౌపదికొడుకులు

స-జీవాః, ఇతి, మమ, ఖేదః = ( వీళ్ళు) బతికి ఉన్నారనేదే నా బాధ.

ఏతత్, పలాయనమ్, చ, భీత్యా, న = ఈ పారిపోవటం కూడ, భయంతో కాదు.

నాపశ్యం భవతాం రథా, నహమతి శ్రాంతో, హయో మే హతః,
కర్ణం తైః  క్షితిమగ్నచక్రవికలం స్మృత్వా హతం వ్యాకులః,
ఏకాకీ సమరాంగణాత్ స్వయ మపక్రాంతోస్మి విశ్రాంతయే

**(అశ్వత్థామానంప్రతి)**

శక్తశ్చే న్మమ హృద్వ్యథా మపనయ, త్వామాశ్రయే హే సఖే! 323

భవతామ్, రథాన్, న, అపశ్యమ్. = మీ రథాలు నాకు కనబడలేదు.

అహమ్, అతిశ్రాంతః. మే, హయః, హతః. = నేను బాగా అలసిపోయి ఉన్నాను. నా గుర్రం చనిపోయింది.

క్షితి-మగ్న-చక్ర-వికలమ్, కర్ణమ్, తైః, హతమ్, స్మృత్వా, వ్యాకులః = నేలలో దిగబడ్డ చక్రంతో ఇబ్బంది పడుతున్న కర్ణుణ్ణి వాళ్ళు చంపటం గుర్తు వచ్చి, కలవరపాటుతో,

విశ్రాంతయే, ఏకాకీ, సమర-అంగణాత్, స్వయమ్, అపక్రాంతః, అస్మి = విశ్రాంతి కోసమని, నేను ఒక్కణ్ణే యుద్ధరంగం నుంచి తొలగిపోయి వచ్చాను.

(అశ్వత్థామానమ్, ప్రతి = అశ్వత్థామతో)

హే, సఖే! త్వామ్, ఆశ్రయే. = మిత్రమా! నిన్ను ఆశ్రయిస్తున్నా.

శక్తః,చేత్,మమ,హృత్-వ్యథామ్,అపనయ=నీ చేతనైతే నా మదిలోని బాధను పోగొట్టు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

ఔద్ధత్యాత్ భవతాం వచాం స్యగణయ న్నుద్రేకపాశావృతః
స్వాత్మీయాన్, నృపతీన్, గురూన్, ప్రియసఖాన్ భ్రాతౄన్ సుతాన్నాహనమ్,
చింతా నాస్తి మమాపదస్తు, పితరౌ వంధౌ మదేకాశ్రయౌ
తౌ వంతే పరదేయపిణ్డపరతాం నీతౌ మయేతి వ్యథా. 324

ఔద్ధత్యాత్, భవతామ్, వచాంసి, అగణయన్, ఉద్రేక-పాశ-ఆవృతః = మిడిసిపాటుతో, మీ మాటలు లెక్కచెయ్యక, ఆవేశం అనే తాళ్ళకు కట్టుబడి(నవాడనై),

స్వ-ఆత్మీయాన్, నృపతీన్, గురూన్, ప్రియ-సఖాన్ = నా ఆత్మీయులను, రాజులను, గురువులను (పెద్దలను ), ప్రియమిత్రులను,

భ్రాతౄన్, సుతాన్, చ, అహనమ్ = తమ్ముళ్ళను, కొడుకులను కూడ చంపుకొన్నా.

మమ, ఆపదః, తు, చింతా, న, అస్తి = నా ఆపదకు నాకు చింత లేదు. మత్-ఏక-ఆశ్రయౌ, అంధౌ, తౌ, పితరౌ = నేనొక్కడనే ఆధారంగా ఉన్నవాళ్ళూ, అంధులూ

ఐన ఆ నా తల్లితండ్రులు ,

మయా, అంతే, పర-దేయ-పిణ్డ-పరతామ్, నీతౌ, ఇతి, వృథా= నా వలన, చివరి దశలో, ఒకళ్ళు పెట్టే తిండికి లోబడేటట్లు చేసానే అని నా బాధ.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

కాలేన కర్మ పరిపక్వ మలంఘ్య మేవ.
రాజ్ఞాం న శాశ్వత మిదం ధరణీ శ్వరత్వమ్,
ఛిత్వా శిరో మమ నయస్వ దివంగతాన్ మాం,
కస్మా ద్వధః కురుపతే ర్హతభీమసేనాత్ 325

కాలేన, పరిపక్వమ్, కర్మ, అ-లంఘ్యమ్, ఏవ = కాలం తీరి పండిన కర్మ, తప్పించుకోవటానికి వీలే లేనిది.

రాజ్ఞాం, ఇదమ్, ధరణీ-ఈశ్వరత్వమ్ , శాశ్వతమ్, న = రాజులకు ఈ రాజత్వం శాశ్వతం కాదు.

మమ, శిరః, ఛిత్వా, మామ్, దివం-గతాన్, నయస్వ .= నా తల నరకి, నన్ను ఆ స్వర్గంలో ఉన్న వాళ్ళ దగ్గరకు చేర్చు .

కురుపతేః, వధః, హత-భీమసేనాత్, కస్మాత్?= కురురాజు చావు, పాడు భీముడివలన ఎందుకు?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**అశ్వత్థామా.** రాజన్! గతం నానుశోచ. యావజ్జీవ మహం త్వాం భీమాత్ త్రాయే.

అద్య ద్రక్ష్యసి మా మపాణ్డవ మముం లోకం విధాతుం క్షమమ్,
విక్రాంతిం మమ దర్శయామి తవ , మా భైషీ, ర్జయంలప్స్యసే,
యం జేతార మమన్యథా స్త్వ, మధునా విస్మారయిష్యామి తం
కర్ణం, పాణ్డవవంశనాశనముదా రాజ్యం తవ ప్రాప్స్యసి. 326

రాజన్! గతమ్, న, అనుశోచ. = రాజా! గడచిన దానికి దుఃఖపడకు.

యావత్-జీవమ్, అహమ్, త్వామ్, భీమాత్, త్రాయే = నేను బతికినంత కాలం నిన్ను భీముడి బారినుండి కాపాడతాను.

అముమ్, లోకమ్, అ-పాణ్డవమ్, విధాతుమ్, క్షమమ్, మామ్, అద్య, ద్రక్ష్యసి = ఈ లోకాన్ని పాండవులు లేనిదానిగా చేసే సమర్థుడిగా నన్ను ఈ నాడు చూస్తావు.

మమ, విక్రాంతిమ్, తవ, దర్శయామి. = నా పరాక్రమాన్ని నీకు చూపిస్తాను.

మా, భైషీః, జయమ్, లప్స్యసే. = భయపడకు. గెలుపు సాధిస్తావు .

జేతారమ్, త్వమ్, యమ్, అమన్యథాః, తమ్, కర్ణమ్,విస్మారయిష్యామి,అధునా.= గెలువగలవాడని నీవు ఎవరిని అనుకొన్నావో, ఆ కర్ణుడిని మరపిస్తానం నేడు.

పాణ్డవ-వంశ-నాశన-ముదా, తవ, రాజ్యమ్, ప్రాప్స్యసి = పాణ్డవుల వంశం నాశనం కావటంవలన కలిగిన సంతోషంతో పాటు నీ రాజ్యాన్ని నీవు పొందుతావు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

**(నేపథ్యే కోలాహలః)**

(నేపథ్యే, కోలాహలః = తెరలో పెద్ద గొడవ.)

**కృపః** **(పరిశీల్య)** కథంనామ జ్ఞాతం వా, పాణ్డవా ఇత ఏవాగచ్ఛంతి.
కో మార్గ స్సాంప్రత మస్మాకమ్?

(పరిశీల్య = పరిశీలనగా చూసి )

కథం,నామ, జ్ఞాతం ! పాణ్డవాః, ఇతః, ఏవ, ఆగచ్ఛంతి. = ఎట్లా తెలిసిందో మరి! పాండవులు ఇటే వస్తున్నారు.

సాంప్రతమ్ అస్మాకమ్, మార్గః, కః, ను! = ఇప్పుడు మనకు దారి ఏమిటో!

**దుర్యోధనః** అహం తు –
**విద్ధమర్మా క్షతః శ్రాంతో**

**వేపమానాంగకో ఽధునా**

**విశ్రామ్యామి హ్రదే ఽత్రాస్మిన్**

**న క్షమః స్థాతు మాహవే** 327

అహమ్, తు = నేను మాత్రం –

విద్ధ-మర్మా, క్షతః, శ్రాంతః వేపమాన-అంగకః = ఆయపు పట్లు దెబ్బతిని ఉన్నాను, గాయాలతో ఉన్నాను. అలసిపోయాను.అవయవాలన్ని వణకుతూ ఉన్నాయి.

అధునా, ఆహవే, స్థాతుమ్, క్షమః, న = ఇప్పుడు యుద్ధంలో నిలచే ఓపిక లేదు .

అత్ర, అస్మిన్, హ్రదే, విశ్రామ్యామి.= ఇక్కడ, ఈ మడుగులో విశ్రమిస్తాను.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**అశ్వత్థామా.** ఏవం చేత్, వయం సంప్రతి క్వా ప్యపక్రమ్య పునరాగమిష్యామః. తావత్త్వ మస్మిన్ హ్రదే నిశ్చింతం తిష్ఠ.

ఏవమ్, చేత్, వయమ్, సంప్రతి, క్వ, అపి, అపక్రమ్య, పునః, ఆగమిష్యామః = అట్లైతే, మేము ప్రస్తుతం ఎక్కడికన్నా దాటిపోయి, మళ్ళీ వస్తాం.

తావత్, త్వమ్, అస్మిన్, హ్రదే, నిశ్చింతమ్, తిష్ఠ = అంతదాక, నువ్వు ఈ మడుగులో నిర్భయంగా ఉండు.

**కృతవర్మా.** యానికానిచ వదత్స్వపిచ తేషు , మా బహిరాగచ్ఛ. పునర్ద్రక్ష్యామః.

**(త్రయో నిష్క్రాంతాః )**

తేషు, యాని, కాని, చ, వదత్సు, అపి, చ, బహిః, మా, ఆగచ్ఛ.= వాళ్ళు ఏమేం మాటలు అంటూ ఉన్నా సరే, బయటకు రాకు.

పునః, ద్రక్ష్యామః = మళ్ళీ కలుస్తాం.

(త్రయః, నిష్క్రాంతాః = ముగ్గురూ నిష్క్రమిస్తారు.)

**దుర్యోధనః** హా సహజాః కర్ణ, మాతుల! ప్రియనరేంద్రాః !

**ధిక్కృత్య వృద్ధహితవాక్య మలభ్యలోభీ**

**యుష్మాన్ ప్రియా ననుచరై స్సహ ఘాతయిత్వా,**

**మానాదపి ప్రియతరా అసవో ఽ ద్య యస్య**

**దుర్యోధన స్స కృపణోంభసి లీయతే ఽయం** 328

**(హ్రదప్రవేశం నాటయతి)**

(హా, సహజాః, కర్ణ! ప్రియ-నర-ఇంద్రాః ! = హా! తమ్ముళ్ళూ! కర్ణా! ప్రియమైన రాజులారా!

అ-లభ్య-లోభీ, వృద్ధ-హిత-వాక్యమ్, ధిక్కృత్య = అందని దానికి కక్కురితి పడి, పెద్దలు చెప్పిన మేలుమాటను కాదని,

ప్రియాన్, యుష్మాన్, అనుచరైః, సహ, ఘాతయిత్వా = ఇష్టమైన మిమ్మల్నందరినీ అనుచరులతో సహ చంపించుకొని,

అద్య, మానాత్, అపి, యస్య, అసవః, ప్రియతరాః = ఈ నాటికి, అభిమానంకంటె ఎవడికి ప్రాణాలే ఎక్కువ ఇష్టమైనవో,

సః, కృపణః, దుర్యోధనః, అయమ్, అంభసి, లీయతే = ఆ నీచుడైన దుర్యోధనుడు, ఇడుగో, నీళ్ళలో దాగుకొంటున్నాడు!

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

(హ్రద-ప్రవేశమ్, నాటయతి = మడుగులోకి వెళ్ళినట్లు అభినయిస్తాడు.)

**(తతః ప్రవిశంతి పాణ్డవాః, కృష్ణః, కిరాతశ్చ.)**

తతః, పాణ్డవాః, కృష్ణః, కిరాతః, చ ప్రవిశంతి = ఆ తర్వాత, పాణ్డవులు, కృష్ణుడు, ఒక బోయ, ప్రవేశిస్తారు. )

*(అడవులలో నివసిస్తూ, వేటాడుతూ జీవించే వారిని కిరాతులు అంటారు . మూల*

*భారతం ప్రకారం ఈ కిరాతుడు భీముడికి మాంసం తెచ్చే వేటగాళ్ళలో ఒకడు. )*

**ధర్మరాజః** అయి కిరాత! కిమిదమేవ తత్సరో యత్ర తా నపశ్యస్త్వమ్?

**అయి! కిరాత! త్వమ్, తాస్, యత్ర, అపశ్యః, తత్, సరః, ఇదమ్, ఏవ, కిమ్ ? = ఓయీ! కిరాతా! నువ్వు వాళ్ళను చూసిన ఆ సరస్సు ఇదేనా?**

**కిరాతః** ఇదమేవ దేవ! **(నిర్దిశన్)** తత్ర స్థలే తీరే స్థిత్వా పరస్పరం భాషమాణా నపశ్యమ్.

**(ఇదమ్, ఏవ, దేవ!. = ఇదే దేవరా!**

**(నిర్దిశన్ = చూపిస్తూ )**

**తత్ర, స్థలే, తీరే, స్థిత్వా, పరస్పరమ్, భాషమాణాన్, అపశ్యమ్. = అక్కడ, ఒకచోట, ఒడ్డున నిలబడి ఒకళ్ళతో ఒకళ్ళు మాట్లాడుకొంటుండగా చూసా. )**

**ధర్మరాజః** **(తత్ర గత్వా పరిశీల్య)** వాసుదేవ! అత్ర జలార్ద్రస్థలే హలకులిశ ధ్వజాది రేఖాంకితాని పాదచిహ్నాని దృశ్యంతే. అప్యేతాని దుర్యోధనస్యైవ భవంతి!

**(తత్ర, గత్వా, పరిశీల్య = అక్కడకు వెళ్ళి, పరీక్షించి )**

**వాసుదేవ! అత్ర, జల-ఆర్ద్ర-స్థలే, = కృష్ణా! ఇక్కడ నీళ్ళతో తడిసిన నేలమీద, హల-కులిశ-ధ్వజ-ఆది-రేఖా-అంకితాని, పాద-చిహ్నాని, దృశ్యంతే = నాగలి, వజ్రము, జెండా మొదలైన గీతలు ఉన్న కాలి గుర్తులు కనబడుతున్నాయి.**

***(అరకాళ్ళలో ఇలాంటి గీతలు ఉండటంమహాపురుష లక్షణమని సాముద్రిక శాస్త్రం.)***

**ఏతాని, దుర్యోధనస్య, ఏవ, అపి, భవంతి! = ఇవి దుర్యోధనుడివే ఐ ఉంటాయి కదా!**

**కృష్ణః** భద్ర! అపి జానాసి దుర్యోధనమహారాజం?

**భద్ర! దుర్యోధన-మహా-రాజమ్, అపి, జానాసి ? = ఏమోయ్! దుర్యోధనమహారాజు నీకు తెలుసు గదా! )**

**కిరాతః** జానామి దేవ.

జానామి, దేవ! = తెలుసు దేవా!

*(జానామి అన్న మాటకు, అర్థం సరిగా చెప్పాలంటే, ఎరుగుదును అని చెప్పాలి. కాని మన టీకలో సంస్కృతప్రయోగాలకు తెలుగు భావమే వ్రాస్తున్నాం గాబట్టి "నేను ఎరుగుదును." అని కాక, "నాకు తెలుసు." అని వ్రాసా. మిగిలిన సందర్భాలలో కూడా ఇలాగే అర్థం చేసుకోవాలి.)*

**కృష్ణః** స కథమభిజ్ఞాత స్త్వయా?

సః, త్వయా, కథమ్, అభిజ్ఞాతః ? = ఆయనను నీవు ఎలా గుర్తు పట్టావు ?

**కిరాతః** అస్మాకం స్వామిన ఇవ హస్తే ఏకా గదా అస్తి. కిరీటమప్యస్తి. సర్వస్మిన్నపి దేహే శస్త్రక్షతాని చ రక్తరేఖా శ్చ సంతి.

అస్మాకమ్, స్వామినః, ఇవ, హస్తే, ఏకా, గదా, అస్తి. = మా దొరగారికిలాగా చేతిలో ఒక గద ఉంది.

కిరీటమ్, అపి, అస్తి. = కిరీటం కూడా ఉంది.

దేహే, సర్వస్మిన్, అపి, శస్త్ర-క్షతాని, చ, రక్త-రేఖాః, చ, సంతి = ఒళ్ళంతా గూడ ఆయుధాల గాయాలూ, రక్తపు చారికలూ, ఉన్నాయి.

**ధర్మరాజః** కృష్ణ! క స్సందేహః! స జలస్తంభవేదీ నను! హ్రదేస్మిన్ లీన ఇత్యూహే. జటినాం వా వ్యాధానాం వా పాదేషు కథ మేవంవిధాః సర్వభాగ్యలక్షణరేఖా భవంతి?

కృష్ణ! సందేహః, కః ? = కృష్ణా! అనుమానం ఏముంది ?

సః, జల-స్తంభ-వేదీ, నను! అస్మిన్, హ్రదే, లీనః, ఇతి, ఊహే = అతను జలస్తంభనం తెలిసినవాడు కదా! ఈ మడుగులో దాగుకొన్నాడని అనుకొంటాను.

జటినామ్,వా, వ్యాధానామ్,వా,పాదేషు= మునులకుగాని,కిరాతులకుగాని,పాదాలలో ఏవమ్-విధాః, సర్వ-భాగ్య-లక్షణ-రేఖాః, కథమ్, సంభవంతి? = మహాభాగ్యలక్షణాలైన ఇలాంటి గీతలు ఎలా ఉంటాయి?

కృష్ణః యద్యేవం కిం కార్య మధునా?

ఏవమ్, యది, కిమ్, కార్యమ్, అధునా ? = అలాగైతే, ఏం చేయా ఇప్పుడు?

భీమః అహమస్మిన్ హ్రదే ప్రవిశ్య మత్తగజ ఇవ క్షుభ్నామి.

అహమ్, అస్మిన్, హ్రదే, ప్రవిశ్య, మత్త-గజః, ఇవ, క్షుభ్నామి = నేను ఈ మడుగులో దిగి, మదపుటేనుగులాగా కలచివేస్తాను.

కృష్ణః నైవం నైవం. అగాధ మిదం సరః. ఆపాతాళగంగావ్యాపిమూల ్ మితి జనశ్రుతిః.

(ఏవమ్, న, ఏవమ్, న. ఇదమ్, సరః, అగాధమ్. ఆ-పాతాళ-గంగా-వ్యాపి-మూలమ్, ఇతి, జన-శ్రుతిః = అలా కాదు. అలాకాదు. ఈ సరస్సు లోతు తెలియదు. దీని అడుగు పాతాళగంగ దాకా ఉంది అని జనం అంటారు.)

భీమః తదా మర్మభేదనై ర్వచనై రుపాలభే. దురభిమానీ స నూనం నిర్గమిష్యతి.

తదా, మర్మ-భేదనైః, వచనైః, ఉపాలభే.=ఐతే, ఆయాలు తగిలేటట్లు మాటలతో ఎత్తిపొడుస్తాను.

దుః-అభిమానీ, సః, నూనమ్, నిర్గమిష్యతి = దురభిమానం గల వాడు, తప్పక బయటకు వస్తాడు.

కృష్ణః న త్వం. ధర్మజో భాషతామ్. ధర్మజ! త్వ మాజుహుయాః.

త్వమ్,న. ధర్మజః,భాషతామ్.= నీవు కాదు. ధర్మజుడు అంటాడు. ధర్మజా! నీవు పిలువు .

ధర్మరాజః **(సమీపం గత్వా)** దుర్యోధన!

**జలనిధివృతా సర్వా భూమి స్త్వయా పరిపాలితా.**
**సదసి కరదా స్సర్వే భూపాః పదే ప్రణతా స్తవ,**
**సమరవిజితః శత్రో ర్భీత్యా ఉ_ధునాంభసి లీయసే,**

ప్రథితయశసాం కౌరవ్యాణాం కులం హి కళంకితం! 329

(సమీపమ్, గత్వా = దగ్గరకు వెళ్ళి)

దుర్యోధన! = దుర్యోధనా!

జల-నిధి-వృతా, భూమిః, సర్వా, త్వయా, పరిపాలితా = సముద్రాల నడుమ ఉన్న నేలనంతటినీ నువ్వు పాలించావు.

సర్వే, భూపాః, కరదాః, సదసి, తవ, పదే, ప్రణతాః = అందరు రాజులూ కప్పాలిస్తూ కొలువులో నీ పాదాలకు మొక్కారు.

అధునా, సమర-విజితః , శత్రోః, భీత్యా, అంభసి, లీయసే = ఇప్పుడు, యుద్ధంలో ఓడి, శత్రువుల్వలన భయంతో, నీళ్ళలో దాగుకొంటున్నావా!

ప్రథిత-యశసామ్, కౌరవ్యాణామ్, కులమ్, కళంకితమ్, హి! = పేరెక్కిన కీర్తి గల కౌరవ కులం, మచ్చపడిపోయింది గదా!

*ఛందస్సు : హరిణి. లక్షణం : న స మ ర స ల గ . 6, 4 ల తర్వాత యతులు. )*

అపిచ మానశౌండ!

నష్టా భూపతయో, హతా శ్చ సహజా స్సర్వే, హతా స్సూనవో,

హేతూ అస్య రణస్య కర్ణశకునీ నష్టౌ సుహృన్మాతులౌ,

ఏవం సర్వ సమృద్ధ వంశమఖిలం హత్వా కథం లీయసే?

ప్రాణేచ్ఛా యది తే, తవార్ధధరణీం దాస్యామి దృశ్యో భవ. 330

అపి, చ, మానశౌండ! = అదీ గాక, అభిమానంతో విర్రవీగేవాడా!

భూపతయః, నష్టాః, సర్వే, సహజాః, చ, హతాః, సూనవః. హతాః = రాజులు చచ్చారు, అందరు తమ్ముళ్ళూ చచ్చారు. కొడుకులూ చచ్చారు.

అస్య, రణస్య, హేతూ,సుహృత్-మాతులౌ, కర్ణ-శకునీ,నష్టౌ = ఈ యుద్ధానికి

మూలమైన నీ మిత్రుడు కర్ణుడూ, నీ మామ శకునీ, చచ్చారు.

ఏవమ్, సర్వ-సమృద్ధ-వంశమ్, అఖిలమ్, హత్వా, కథమ్, లీయసే ? = ఈ రకంగా, పూర్తిగా విస్తరించిన కులాన్ని మొత్తం నాశనం చేసి, ఎట్లా దాగుకొంటున్నావు?

యది, తే, ప్రాణ-ఇచ్ఛా, తవ, అర్ధ-ధరణీమ్, దాస్యామి. దృశ్యః, భవ = ఒకవేళ నీకు ప్రాణాలమీద ఆశ ఉంటే గనుక, నీ సగం రాజ్యం నీకిస్తా. కనబడు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జస త త గ . 12 తర్వాత యతి.*

**దుర్యోధనః** **(ఆత్మగతం)** దురభిమానపిశాచ! కంచిత్కాలం మాం మా ఆవిశ. ధిక్! నీచదుర్యోధన! నృపపాంసన! కిమభిమానేన ప్రాణాన్ రక్షితు మీహసే? నిర్గచ్ఛ! **(ఆలోచ్య)** మమ శ్రేయః కాంక్షిణా రథికత్రయేణ మా బహిరాగచ్ఛే త్యాదిష్టోస్మి. విధే! కా మవస్థాం నామ ప్రాపిత స్త్వయాహమ్! రే మనః! సాహసాయ మా రోచయ.

(ఆత్మగతమ్ = తనలో)

దురభిమాన-పిశాచ!, కమ్, చిత్, కాలమ్, మామ్, మా, ఆవిశ. = దురభిమానం అనే పిశాచమా! కొంత సేపు నువ్వు నా లోనికి రావద్దు .

ధిక్! నీచ-దుర్యోధన! నృప-పాంసన!= ఛీ! నీచదుర్యోధనా! రాజులలో చెడబుట్టినవాడా! అభిమానేన, ప్రాణాన్, రక్షితుమ్, ఈహసే, కిమ్?నిః-గచ్ఛ.= అభిమానాన్ని పోగొట్టుకొని ప్రాణాలు కాపాడుకోవాలనుకొంటున్నావా ఏం? బయట పడు.

(ఆలోచ్య = ఆలోచించుకొని )

మమ, శ్రేయః-కాంక్షిణా, రథిక-త్రయేణ, “బహిః, మా, ఆగచ్ఛ.” ఇతి, ఆదిష్టః,అస్మి = నా మేలు కోరే ఆ ముగ్గురు రథికులు నన్ను “బయటకు రావద్దు.” అని ఆజ్ఞాపించారు.

విధే, త్వయా, అహమ్, కామ్, అవస్థామ్, నామ, ప్రాపితః ? = విధీ! నువ్వు నన్ను ఏం దశ పట్టించావు ?

రే, మనః, సాహసాయ, మా, రోచయ = ఓ మనసా! తొందరపాటుకు  పోవద్దు.

లీనం భయేనాత్ర తవైవ చోదనాత్,
పున ర్బహిర్యాపయసి త్వమేవ  మాం,
తవ ప్రవృత్తిః సమయోచితా క్వచిత్,
క్వచి త్తదన్యా;  న వివేచనాస్తి తే 331

భయేన, తవ, చోదనాత్, ఏవ, అత్ర, లీనమ్, మామ్ =  భయంవలన, నీ ప్రేరేపణతోనే ఇక్కడ దాగుకొన్న నన్ను,

త్వమ్, ఏవ, పునః, బహిః, యాపయసి= నీవే మళ్ళీ బయటకు పంపిస్తున్నావు.

తవ, ప్రవృత్తిః, క్వ, చిత్, సమయ-ఉచితా. క్వ, చిత్, తత్-అన్యా. = నీ పోకడ, ఒక్కొక్క చోట సమయానికి తగ్గట్లు ఉంటుంది. ఒక్కొక్క చోట, వేరే రకంగా ఉంటుంది.

తే, వివేచనా, న, అస్తి. = నీకు వివేకం లేదు.

*ఛందస్సు : ఉపజాతి .  1 వ పాదం ఇంద్రవంశం -  జ త జ ర . మిగిలిన పాదాలు వంశస్థం  – త త జ ర .*

భీమః శ్రీమన్! దుర్యోధనమహారాజ! పంకా ద్బహిరావిర్భవతు భవాన్.
త్యక్త్వా ఽఽ హవం రిపుభయాత్, సరసి ప్రలీనో
వాస్స్తంభనేన; నతు యాసి తథాపి జీవన్,
జాలై ర్ఝషానివ నిగృహ్య  జలే ఽధునా త్వాం  (దాశాః ఝషానివ)
గృహ్ణామి మద్భుజ యుగేన రణోత్సుకేన. 332

శ్రీమన్! దుర్యోధన-మహారాజ! భవాన్, పంకాత్, బహిః, ఆవిః-భవతు = అయ్యా! దుర్యోధన మహారాజా! తమరు బురదలో నుండి బయటకు ప్రత్యక్షం కండి.

రిపు-భయాత్, ఆహవమ్, త్యక్త్వా,వాః-స్తంభనేన, సరసి, ప్రలీనః= శత్రుభయంతో, యుద్ధం వద్దిపెట్టి, జలస్తంభన విద్యతో కొలనులో దాగుకొన్నావు గదా!

తథా, అపి, జీవన్, యాసి, న, తు = అలాగైనప్పటికి, ప్రాణాలతో మాత్రం పోవు.

జాలైః (/దాశాః), ఝషాన్, ఇవ, జలే, నిగృహ్య = వలలతో (/జాలరులు) చేపలను నీళ్ళలో అరికట్టినట్లు అరికట్టి,

రణ-ఉత్సుకేన. మత్-భుజ-యుగేన, త్వామ్, అధునా, గృహ్ణామి = యుద్ధానికి ఉరకలువేసే నా చేతులతో నిన్ను ఇప్పుడు పట్టివేస్తాను.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**నకులః** సుయోధన! కస్మా న్నికృష్టమరణం గమిష్యసి? క్షత్రియోచితరీత్యా
మ్రియసే చే దైహికాముష్మికలాభవాన్ భవిష్యసి.

**జాత స్త్వం జనవంద్యకౌరవకులే, శ్రేష్ఠో గదాయోధినామ్,**
**సర్వైశ్వర్యయుతో౽ భజో నృపపదమ్, కీర్తిః ప్రశస్తా తవ,**
**స త్వం శత్రుజితో రణే భయవశో లీనః సరోవారిణి,**
**జ్ఞాత్వా త్వచ్చరితమ్ హసంతి హి జనాః సర్వే సమక్షం తవ** 333

సుయోధన! కస్మాత్, నికృష్ట-మరణమ్, గమిష్యసి ? = సుయోధనా! ఎందుకు నికృష్టంగా చస్తావు ?

క్షత్రియ-ఉచిత-రీత్యా, మ్రియసే, చేత్, ఐహిక-ఆముష్మిక-లాభవాన్, భవిష్యసి = క్షత్రియులకు తగ్గ రీతిగా చస్తే ఈ లోకం , పై లోకం కూడ సాధిస్తావు .

త్వమ్ = నీవు,

జన-వంద్య-కౌరవ-కులే, జాతః = ప్రజలు పొగడిని కురువంశంలో పుట్టావు.

గదా-యోధినామ్, శ్రేష్ఠః = గదాయుద్ధం చేసే వాళ్ళలో శ్రేష్ఠుడవు.

సర్వ-ఐశ్వర్య-యుతః, నృప-పదమ్, అభజః = అన్ని రకాల ఐశ్వర్యాలతో రాజపదవిని అనుభవించావు.

తవ, కీర్తిః, ప్రశస్తా = నీ కీర్తి పొగడ్తలను అందుకొన్నది.

సః, త్వమ్ = అంతటి నీవు,

రణే, శత్రు-జితః, భయవశః, సరః-వారిణి, లీనః = యుద్ధంలో శత్రువులచేత ఓడిపోయి, భయానికి లోనై, కొలని నీటిలో దాగుకొన్నావు!

త్వత్-చరితమ్, జ్ఞాత్వా, జనాః, సర్వే, తవ, సమక్షమ్, హసంతి, హి ! = నీవు చేసిన పని తెలుసుకొని, జనమందరూ నిన్ను నీ ముఖాననే నవ్వుతారు గదా!

*(ఆనాడు గదాయుద్ధానికి పేరుమోసినవాళ్ళు శల్యుడు, జరాసంధుడు, బలరాముడు, భీముడు, దుర్యోధనుడు. చివరి ఇద్దరు బలరాముడి శిష్యులట. )*

*ఛందస్సు : శార్దూలం . లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

**సహదేవః**

గాంధారేయ! కులరీతిం త్యజతా త్వయా ఆత్మపౌరుష
శౌణ్డీర్య మపి న పరిగణితంఖలు!
**అస్మాన్ యదా ద్యూతజితాన్ విగర్హసే,**
**కృష్ణా ముదక్యా మవమన్యసే యదా,**
**తదా తవాసీ త్స్మర! పౌరుషం మహత్,**
**తవాభిమానః సుహృదైవ కిం గతః?** 334

గాంధారేయ! = దుర్యోధనా!

కుల-రీతిమ్, త్యజతా,త్వయా, ఆత్మ-పౌరుష-శౌణ్డీర్యమ్,అపి, న,పరిగణితమ్,ఖలు! = కులమర్యాదను వదులుకొంటూ నువ్వు నీ పౌరుషపు విరగబాటును కూడ పట్టించుకోలేదుగదా!

ద్యూత-జితాన్, అస్మాన్, విగర్హసే, యదా, తదా = జూదంలో ఓడిపోయిన మమ్మల్ని ఎగతాళి చేసేటప్పుడూ,

ఉదక్యామ్, కృష్ణామ్,అవమన్యసే, యదా, తదా= రజస్వల ఐన ద్రౌపదిని అవమానించే అప్పుడూ,

తవ, మహత్, పౌరుషమ్, ఆసీత్, స్మర! = అప్పుడు నీకు గొప్ప పౌరుషం ఉండేది. గుర్తు తెచ్చుకో!

తవ, అభిమానః, సుహృదా, ఏవ, గతః, కిమ్ ? = నీ అభిమానం, నీ మిత్రుడితో పాటే పోయిందా ఏం ?

*ఛందస్సు : ఉపజాతి . 1, 2 పాదాలు ఇంద్రవంశం – త త జ ర , 3, 4 పాదాలు వంశస్థం- జ త జ ర .*

**అర్జునః** సుయోధన! అసంభవనీయజయే అస్మిన్ కాలేపి కిమేత త్తవ మౌఢ్యమ్?

**ఆచార్యం చ పితామహం చ నృపతీన్ శ్చాఘాతయ స్త్వత్కృతే,**
**వ్యర్థీభూతపరాక్రమ స్తవ బహిః ప్రాణో ఽ పి కర్ణో హతః,**
**శక్తి ర్వ్యర్థమనోరథస్య తవ సంక్షీణా, వివృద్ధా ద్విషామ్.**
**కస్మా దేత దయుక్త మద్య తవ భో నిర్లజ్జధైర్యం (/శౌర్యం) వద. 335**

సుయోధన! = సుయోధనా!

అ-సంభవనీయ-జయే, అస్మిన్, కాలే,అపి, తవ, ఏతత్, మౌఢ్యమ్,కిమ్? = గెలుపు కలగనే కలగని ఈ సమయం లో కూడ నీకు ఈ మూఢత్వమేంటి ?

ఆచార్యమ్, చ, పితామహమ్, చ, నృపతీన్, చ, త్వత్-కృతే, అఘాతయః = గురువునూ, తాతనూ, రాజులనూ, నీ కోసం చంపించావు.

వ్యర్థీభూత-పరాక్రమః, తవ, బహిః-ప్రాణః, కర్ణః, అపి, హతః = తన పరాక్రమం వ్యర్థమై, నీ బహిః ప్రాణమైన కర్ణుడు గూడ చచ్చాడు.

వ్యర్థ-మనోరథస్య, తవ, శక్తిః, సంక్షీణా. ద్విషామ్, శక్తిః, వివృద్ధా. = అనుకొన్నవన్నీ అడియాసలైన నీ శక్తి క్షీణించింది. శత్రువుల బలం పెరిగింది.

భో! అద్య, ఏతత్, అ-యుక్తమ్,నిః-లజ్జ-ధైర్యమ్(/శౌర్యం), తవ, కస్మాత్?వద= ఓయీ!

ఇప్పుడు, ఈ తగని సిగ్గుమాలిన ధైర్యం(/మొండితనం) నీకెందుకు? చెప్పు.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**కృష్ణః** కౌరవేశ్వర! దౌత్యకాలే మధ్యేసభం త్వయోక్తాని వచాంసి స్మర.యావజ్జీవం రాజరాజత్వం నను తవ వాంఛితం! ఏతేన జుగుప్సితచేష్టితేన రాజరాజత్వం కిం తవ క్షత్రియత్వ మేవ హ్రీయతే.

**ప్రాదుర్భూయ క్షాత్రధర్మానుసారం**
**యుధ్యేథా శ్చే త్సద్యశః ప్రాప్స్యసి త్వమ్,**
**నైవం చే త్త్వాం చక్షతే యుద్ధభీరుమ్,**
**మృత్యుశ్చాస్మి న్నిశ్చిత స్తే తథాపి.** 336

కౌరవ-ఈశ్వర! = దుర్యోధనా!

దౌత్య-కాలే, మధ్యేసభమ్, త్వయా, ఉక్తాని, వచాంసి, స్మర = రాయబారమప్పుడు సభలో నీవు పలికిన మాటలను గుర్తు తెచ్చుకో !

యావత్-జీవమ్, రాజ-రాజత్వమ్, నను, త్వయా, వాంఛితమ్ ? = బతికినంతకాలం రాజరాజత్వం గదా నీవు కోరుకొన్నది ?

ఏతేన, జుగుప్సితేన, చేష్టితేన, తవ = ఈ లేకి పనివలన నీకు,

రాజరాజత్వమ్, కిమ్, క్షత్రియత్వమ్, ఏవ, హ్రీయతే . = రాజరాజత్వం ఏంటి, క్షత్రియత్వమే ఎగిరిపోతుంది!

ప్రాదుర్భూయ, క్షాత్ర-ధర్మ-అనుసారమ్, యుధ్యేథాః, చేత్ = బయటపడి, క్షత్రియ ధర్మం ప్రకారం, యుద్ధం చేసావంటే,

త్వమ్, సత్-యశః,ప్రాప్స్యసి = నీవు మంచి కీర్తిని పొందుతావు..

ఏవమ్, న, చేత్, త్వామ్, యుద్ధ-భీరుమ్, చక్షతే = అలా కాకపోతే, నిన్ను యుద్ధానికి

భయపడ్డావని అంటారు.

తథా, అపి, అస్మత్, తే, మృత్యుః, చ, నిశ్చితః. = అట్లైనప్పటికీ, మావలన నీకు చావు తప్పనూ తప్పదు.

*ఛందస్సు : శాలిని . లక్షణం : మ త త గ గ . 4 తర్వాత యతి.*

దుర్యోధనః పాణ్డుపుత్రాః! కిమేతే దుర్మదాలాపాః! ధర్మనందన!

**న యోత్స్యే శ్రాంతో ఒహం, న హి మమ రథో న ప్రహరణమ్**

**తపశ్చర్యాం కుర్యాం, గతవిభవతుష్టో వనభువి,**

**జయీ త్వం, శాధీమాం సకలధరణిం త్వామధిగతామ్,**

**మయా దత్తం తుభ్యం రణఫల మిదం కిం వద యుధా?** 337

పాణ్డు-పుత్రాః! కిమ్, ఏతే, దుః-మద-ఆలాపాః ! ధర్మ-నందన! = పాండవులారా! ఏమిటీ ఈ పొగరుబోతు మాటలు ? ధర్మరాజా!

అహమ్, శ్రాంతః, మమ, రథః, న, ప్రహరణమ్, న, హి! న, యోత్స్యే . = నేను అలసిపోయి ఉన్నాను. నాకు రథం లేదు, ఆయుధం లేదు గదా! యుద్ధం చేయను.

గత-విభవ-తుష్టః, వన-భువి, తపః-చర్యామ్, కుర్యామ్.= గడిచిపోయిన వైభవంతో సంతోషపడి, అడవిలో తపస్సు చేసుకొంటాను.

త్వమ్, జయీ. త్వామ్, అధిగతామ్, ఇమామ్, సకల-ధరణీమ్, శాధి.= నువ్వు గెలిచావు. నీకు దక్కిన ఈ సర్వరాజ్యాన్ని నువ్వు ఏలుకో.

రణ-ఫలమ్, ఇదమ్, మయా, తుభ్యమ్, దత్తమ్. యుధా, కిమ్? వద = యుద్ధానికి ఫలితాన్ని, ఇదిగో, నేను నీకిస్తున్నా. యుద్ధంతో ఏం పని? చెప్పు.

*ఛందస్సు : శిఖరిణి. లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

ధర్మరాజః **(విహస్య)** కేనాపి వాగ్దత్తం స్వీకర్తుం న వయం బ్రాహ్మణాః.

అస్మాకం రణఫలమపి త్వదంతదర్శనమేవ న రాజ్యప్రాప్తిమాత్రం.

తత్, కాలయాపనం త్యక్త్వా శీఘ్రం నిరాగచ్ఛ.

(విహస్య = పెద్దగానవ్వి)

కేన, అపి, వాక్-దత్తమ్, స్వీకర్తుమ్, వయమ్,న, బ్రాహ్మణాః = ఎవరన్నా నోటిమాటగా ఇస్తే తీసుకోవటానికి మేం బ్రాహ్మణులం కాము.

అస్మాకమ్, రణ-ఫలమ్, అపి, రాజ్య-ప్రాప్తి-మాత్రం, న. త్వత్-అంత-దర్శనమ్, ఏవ.= మా యుద్ధఫలితం కూడా రాజ్యం తెచ్చుకోవటం వరకే కాదు, నీ అంతు చూడటమే.

తత్, కాల-యాపనమ్, త్యక్త్వా, శీఘ్రమ్, నిః-ఆగచ్ఛ = కాబట్టి, కాలం వెళ్ళబుచ్చటం మాని, త్వరగా బయటకు రా.

*(ఎవరిదగ్గరనుండైనా ఏదైన వస్తువును దానం తీసుకొనే అధికారం బ్రాహ్మణుడికి ఉంది కాని క్షత్రియుడికి లేదు. వేదాలు నేర్వటం, వేదాలు నేర్పించటం, యజ్ఞాలు చేయటం, యజ్ఞాలు చేయించటం, దానాలు ఈయటం, దానాలు పుచ్చుకోవటం అనే ఆరు కర్మలకూ బ్రాహ్మణుడికి అధికారం ఉంది. వీనిలో ఒకటి, మూడు, ఐదు మాత్రమే క్షత్రియుడికి అధికారం ఉన్న పనులు. )*

దుర్యోధనః (ఆత్మగతం) ఇమే పాపా మా మనిర్గతం న త్యక్ష్యంతి. హే ద్వైపాయనపావనోదకాని! వనదేవతాః!

'అహం గృహీతో రిపువాక్యజాలై-
ర్గతాభిమానగ్రహపీడితాత్మా,
తవ ప్రతిజ్ఞాం తు న విస్మరే 'తి.
నివేద్యతాం ద్రోణసుతో మదుక్తేః 338

(ఆత్మగతమ్ = తనలో )

ఇమే, పాపాః, మామ్, అ-నిర్గతమ్, న, త్యక్ష్యంతి = ఈ పాపాత్ములు నన్ను బయటకురాకుండ వదిలిపెట్టరు .

హే! ద్వైపాయన-పావన-ఉదకాని! వన-దేవతాః ! = ఓ ద్వైపాయన సరసులోని

పవిత్రమైన నీరూ! ఓవనదేవతలారా!

'హత-అభిమాన-గ్రహ-పీడిత-ఆత్మా, అహమ్ = పాడు 'అభిమానం' అనే పిశాచంచేత పట్టి పీడించబడిన నేను,
రిపు-వాక్య-జాలైః, గృహీతః = శత్రువుల మాటలు అనే వలలకు చిక్కాను.
తవ, ప్రతిజ్ఞాం, తు, న, విస్మర.' ఇతి, మత్-ఉక్తైః, ద్రోణ-సుతః, నివేద్యతామ్.= నీ ప్రతిజ్ఞను మాత్రం మరిచిపోవద్దు.' అని నా మాటగా అశ్వత్థామకు విన్నవించండి.
*ఛందస్సు : ఉపేంద్రవజ్ర . లక్షణం : జ త జ గ గ .*

(ప్రకాశం) పాణ్డవాగ్రజ!
మమ నాస్తి రథో నచాయుధం వా,
కథ మేకో రణమాచరామ్యనేకైః.
ఇతి సంశయితం, తథాపి యోద్ధుం
నియతం చే దయ మాగతో ఽ వత స్వాన్. 339

(ప్రాదనిర్గమనం నాటయతి)

(ప్రకాశమ్ = పైకి)
పాణ్డవ-అగ్రజ! = ధర్మరాజా!

మమ, రథః, న,అస్తి, ఆయుధమ్,చ,న,వా = నాకు రథం లేదు. ఆయుధమైనా లేదు.
ఏకః, న-ఏకైః, రణమ్, కథమ్, ఆచరామి? ఇతి, సంశయితమ్. = 'ఒక్కడను, ఇంత మందితో యుద్ధం ఎలా చేసేది?' అని అనుమానించాను.
తథా, అపి, యోద్ధుమ్, నియతమ్,చేత్ = అట్లైనా సరే, యుద్ధం చెయ్యటం తప్పదంటే, అయమ్, ఆగతః, స్వాన్, అవత = ఇదుగో వచ్చేసాను. మిమ్మల్ని మీరు కాచుకోండి.
*ఛందస్సు: వైతాలీయం(శిశులీల)అనే ఉపజాతి. లక్షణం: బేసి పాదాలు –స స జ గ గ,*

*సరి పాదాలు – స భ ర య .*

( ప్రాద-నిర్గమనమ్,నాటయతి=మడుగులోనుండి బయటకు వచ్చినట్లు అభినయిస్తాడు. )

**ధర్మరాజః** **(దృష్ట్వా)** కురురాజ! త్వమేకాకీ తి వా, నిరుపకరణ ఇతి వా మా భైషీః. అత్ర వయం పంచ స్మః. ఇమాని నానాయుధా న్యుపకరణాని చ. అస్మాకం త్వయాభిమతే నైకేన త్వయేప్సితై రాయుద్ధై ర్యుధ్యస్వ.

(దృష్ట్వా = చూచి)

కురు-రాజ! = కురురాజా!

త్వమ్, ఏకాకీ, ఇతి, వా, నిః-ఉపకరణః, ఇతి, వా, మా, భైషీః. = నీవు, ఒక్కడనే అనిగానీ, సాధనాలు లేనివాడనే అనిగానీ, భయపడవద్దు.

అత్ర, వయమ్, పంచ, స్మః. ఇమాని, నానా-ఆయుధాని, ఉపకరణాని, చ. =ఇక్కడ మేమైదుగురం ఉన్నాం. ఇవి రకరకాల ఆయుధాలూ, యుద్ధసాధనాలూ.

అస్మాకమ్, త్వయా, అభిమతేన, ఏకేన, త్వయా, ఈప్సితేన, ఆయుధైః, యుధ్యస్వ = మాలో నీకు ఇష్టమైన ఒక్కడితో, నీవు కోరుకొన్న ఆయుధాలతో యుద్ధం చేయి.

**ద్వంద్వాహవో ఽ స్తు తవ తేన, సుయోధనాస్మిన్**
**జిత్వా మహీం వ్రజ, వనాని వయం ప్రయామః,**
**త్వం చే జ్జితో వయ మశేషమహీం వ్రజామో,**
**వీరాభినంద్య మధిగచ్ఛ జయం వధం వా.** 340

సుయోధన! తవ, తేన, ద్వంద్వ-ఆహవః, అస్తు. = సుయోధనా! నీకు అతనితో సరిపోరు జరుగుతుంది.

అస్మిన్, జిత్వా, మహీమ్, వ్రజ. వయమ్, వనాని, ప్రయామః = ఈ పోరులో గెలిచి రాజ్యం తీసుకో, మేము అడవులకు పోతాం.

త్వమ్, జితః, చేత్, వయమ్, అశేష-మహీమ్, వ్రజామః = నువ్వు ఓడితే గనక, మేము రాజ్యమంతా తీసుకొంటాం.

జయమ్, వా, వధమ్, వా, వీర-అభినంద్యమ్, అధిగచ్ఛ = గెలుపుగానీ, చావుగానీ, వీరులు మెచ్చేదిగా పొందు. *ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**దుర్యోధనః** **(ఆత్మగతం)** అహో! న్యాయాతిశయో ఽస్య! యద్యహం స్వయ మేనం వా ఫల్గునం వా యమౌ వా గదాయుద్ధాయ వృణోమి చేత్, సులభ ఏవ నను మమ విజయః! ధిక్! కథ మహం తేషాం నామాన్యపి చింతయామి? హన్యాం చేత్ భీమ మేవ హన్యాం, హన్యే చేత్,తేనైవ హన్యే.**(ప్రకాశం)** ధర్మనందన! తుష్టో ఽహం తవ ధర్మబుద్ధేః. కవచశిరస్త్రాణాదీన్యేవ గృహ్ణామి. అలం తవాయుధైః.

(ఆత్మగతమ్ = తనలో )

అహో! అస్య, న్యాయ-అతిశయః! = ఆహా! ఏమి ఇతని న్యాయాతిరేకం!

యది, అహమ్, స్వయం, ఏనమ్, ఏవ, వా, ఫల్గునమ్,వా, యమౌ,వా = ఒకవేళ, నేను సాక్షాత్తు తననో, అర్జునుడినో, నకులసహదేవులనో,

గదా-యుద్ధాయ, వృణోమి, చేత్ = గదాయుద్ధానికి కోరుకొంటే కనుక,

మమ, విజయః, సులభః, ఏవ, నను! = నాకు గెలుపు సులభం గదూ!

ధిక్! అహమ్, తేషామ్, నామాని, అపి, కథమ్, చింతయామి ? = ఛీ! నేను వాళ్ళ పేర్లనైనా ఎలా తలుచుకొంటాను ?

హన్యామ్, చేత్, భీమమ్, ఏవ, హన్యామ్, హన్యే, చేత్, తేన, ఏవ, హన్యే = చంపితే గనక, భీముణ్ణే చంపుతా. చస్తే గనక వాడిచేతనే చస్తా.

(ప్రకాశమ్ =పైకి )

ధర్మనందన!తవ, ధర్మ-బుద్ధేః,అహమ్,తుష్టః. = ధర్మరాజా! నీ ధర్మబుద్ధికి నేను

సంతోషించాను.

కవచ-శిరః-త్రాణ-ఆదీని, ఏవ, గృహ్ణామి. తవ, ఆయుధైః, అలమ్ = కవచం, శిరస్త్రాణం, మొదలైనవి మాత్రమే తీసుకొంటా. నీ ఆయుధాలు వద్దు.

శమనగదోపాధ్యాయా
మమ రిపుహంత్రీ గదా కరస్థైవ.
పంచానాం వో యఃకో౽
ప్యాయాతు, సుయోధనో న రణభీతః. 341

శమన-గదా-ఉపాధ్యాయా, రిపు-హంత్రీ, మమ, గదా, కరస్థా, ఏవ = యముడి గదకు గురువూ, శత్రువులను చంపేదీ ఐన నా గద చేతిలోనే ఉన్నది.

వః, యుష్మాకమ్, యః కః, అపి, ఆయాతు = మీ ఐదుగురలో ఎవడైనా రావచ్చు.

సుయోధనః, రణ-భీతః, న = సుయోధనుడు యుద్ధానికి వెరచినవాడు కాడు.

*ఛందస్సు : ఆర్య (గీతి)*

(కవచాదీని సంనహ్యతి)

(కవచ-ఆదీని, సంనహ్యతి = కవచంమొదలైనవి బిగించుకొంటాడు. )

**భీమః** భ్రాతరః! యద్యేవ, మహమేవ యోత్స్యే.
దుశ్శాసనక్షతజపానమదోద్ధతాత్మ-
మత్సవ్యదోశ్శిఖరపీఠసుఖోపవిష్టా,
ఏషా సమాపయతు యుద్ధసవం గదా మే
శేషస్య చాస్య నిహతానుజదర్శయిత్రీ. 342

భ్రాతరః! యది, ఏవమ్, అహమ్, ఏవ, యోత్స్యే. = సోదరులారా! అట్లైతే, నేనే యుద్ధం చేస్తాను.

దుశ్శాసన-క్షతజ-పాన-మద-ఉద్ధత-ఆత్మ- మత్-సవ్య-దోః-శిఖర-పీఠ-సుఖ-ఉపవిష్టా =

దుశ్శాసనుడి రక్తం తాగి మదంతో ఉరకలు వేస్తున్న మనస్సుతో ఉన్న నా ఎడమ భుజం మీద సుఖంగా కూర్చొని ఉన్న,

ఏషా, మే, గదా = ఈ నా గద,

శేషస్య, అస్య, చ, నిహత-అనుజ-దర్శయిత్రీ = మిగిలిన వీడికి కూడ, చచ్చిన తన తమ్ముళ్ళను చూపించేదిగా ఔతూ,

యుద్ధ-సవం, సమాపయతు = యుద్ధమనే యజ్ఞాన్ని ముగించాలి.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**దుర్యోధనః** ఏహి భీమసేన. స ఏవ మమ మనోరథశ్చ. యుద్ధప్రియ స్త్వమేవ మయా యోద్ధవ్యశ్చ, కరణీయప్రతీకారశ్చ.ఆగచ్ఛాగచ్ఛ. **(స్మృత్వా)**

ఏహి, భీమసేన! సః, ఏవ, మమ, మనోరథః, చ. = రా, భీమా! అదే నా కోరిక కూడ. యుద్ధ-ప్రియః, త్వమ్, ఏవ, మయా, యోద్ధవ్యః, చ, కరణీయ-ప్రతీకారః, చ. = యుద్ధం అంటే ఇష్టపడే నీవే , నేను పోరవలసినవాడవు, ప్రతీకారం చేయవలసినవాడవు. ఆగచ్ఛ, ఆగచ్ఛ = రా, రా.(స్మృత్వా = గుర్తు తెచ్చుకొని)

**ధృతా గదేయం నను సీరిణః కృపాం**
**లబ్ధ్వైవ, తాదృ ఙ్మహితేన శిక్షితః**
**జిత్వా తదన్యం గదయా కురుప్రభుః**
**కిం తస్య కీర్తిం కురుతే కళంకితామ్?** 343

సీరిణః, కృపామ్, లబ్ధ్వా, ఏవ, నను! ఇయమ్, గదా, ధృతా! = బలరాముడి దయను సంపాదించే కదూ ఈ గదను పట్టుకొన్నది !

తాదృక్-మహితేన, శిక్షితః, కురు-ప్రభుః, గదయా, త్వత్-అన్యమ్, జిత్వా = అంతటి మహాత్ముడి దగ్గర నేర్చుకొన్న కురురాజు, గదతో నిన్ను కాక మరొక్కణ్ణి గెలిచి, తస్య,కీర్తిమ్, కళంకితామ్,కురుతే,కిమ్?= ఆయన కీర్తిని మచ్చపడ్డదానినిగా చేస్తాడా?

*ఛందస్సు : ఉపజాతి . లక్షణం : 1 వ పాదం వంశస్థం – జ త జ ర , మిగిలిన పాదాలు ఇంద్రవంశం – త త జ ర .*

**(నేపథ్యే)**

హే మునయః! అహం బ్రహ్మహత్యాపాపప్రాయశ్చిత్తాయ తీర్థయాత్రాం గతో బలరామః. కృపయా కృష్ణద్వైపాయన హ్రదస్య మార్గ ముపదిశత. తస్మిన్నప్యవగాహ్య, దుర్యోధనప్రముఖబంధు జనాన్ ద్రష్టుం హస్తిపురం గమిష్యామి. కిం బ్రూథ? అద్యాపి క్వ దుర్యోధన స్స పాణ్డవై ర్జిత స్తస్మి న్నేవ హ్రదే లీన ఇతి? అహో! విధిప్రాతికూల్యమ్! కియతా స్వల్పేనైవ కాలేన కియాన్ ఘోరః పరిణామః! భవతు, తత్ర గత్వా ఽహం పాణ్డవై స్తస్య రాజ్యం తస్మై దాపయిష్యామి. కిం నామ! అస్యాః కదంబవాటికాం దక్షిణేన ఏకపదీ మవలంబ్య గంతవ్యం? తథైవ.

( నేపథ్యే = తెరలో )

హే! మునయః! = ఓ మునులారా!

అహమ్, బ్రహ్మ-హత్యా, పాప-ప్రాయశ్చిత్తాయ, తీర్థ-యాత్రామ్, గతః, బలరామః=నేను, బ్రహ్మహత్యాపాపానికి ప్రాయశ్చిత్తంగా తీర్థయాత్రలకు పోయిన బలరాముడిని.

కృపయా, కృష్ణ-ద్వైపాయన-హ్రదస్య, మార్గమ్, ఉపదిశత = దయతో, కృష్ణద్వైపాయన సరస్సుకు దారి చెప్పండి.

తస్మిన్, అపి, అవగాహ్య = అందులో కూడ స్నానం చేసి,

దుర్యోధన-ప్రముఖ-బంధు-జనాన్, ద్రష్టుమ్, హస్తి-పురమ్, గమిష్యామి=దుర్యోధనుడు మొదలైన బంధువులను చూడటానికి హస్తిపురం వెళతాను.

కిమ్, బ్రూథ ? = ఏమంటున్నారు?

" అద్య, అపి, క్వ, దుర్యోధనః ? సః, పాణ్డవైః, జితః = "ఇంకా ఎక్కడ దుర్యోధనుడు?

పాండవులచేతిలో ఓడిపోయిన అతడు...',

తస్మిన్, హ్రదే, ఏవ,లీనః" ఇతి? = "ఆ సరస్సులోనే దాక్కొని ఉన్నాడు." అనా?

అహో! విధి-ప్రాతికూల్యమ్! = అబ్బా! విధి వ్యతిరేకత!

కియతా, స్వల్పేన, కాలేన, ఏవ, కియాన్, ఘోరః, పరిణామః ! = ఎంత స్వల్ప కాలంలోనే ఎంత ఘోరమైన పరిణామం !

భవతు, తత్ర, గత్వా, అహమ్, పాణ్డవైః, తస్య, రాజ్యమ్, తస్మై, దాపయిష్యామి = సరే. అక్కడికి వెళ్ళి, నేను పాండవులచేత వాడి రాజ్యం వాడికి ఇప్పిస్తా.

కిమ్, నామ! = ఏమిటీ!

అస్యాః, కదంబ-వాటికామ్, దక్షిణేన, ఏకపదీమ్, అవలంబ్య, గంతవ్యమ్?తథా,ఏవ= ఈ కడిమిచెట్ల వరసకు దక్షిణంగా, కాలిబాటను పట్టుకొని పోవాలా! అలానే.

**కృష్ణః** **(ఆకర్ణ్య, దృష్ట్వా, అర్జునంప్రతి)** ఫల్గున! దుర్యోధనభాగ్యవశాన్నామ భవితవ్యం , తవ సంబంధీ బలరామః ఇత ఏవాయాతి.

(ఆకర్ణ్య, దృష్ట్వా, అర్జునమ్, ప్రతి = విని, చూసి, అర్జునుడితో )

ఫల్గున! దుర్యోధన-భాగ్య-వశాత్, నామ, భవితవ్యమ్= అర్జునా! దుర్యోధనుడి అదృష్టవశాత్తు గాబోలు,

తవ, సంబంధీ, బలరామః, ఇతః, ఏవ, ఆయాతి = నీ వియ్యంకుడు బలరాముడు ఇటే వస్తున్నాడు.

*( బలరాముడు యుద్ధంలో ఏ పక్షానా చేరలేదు. దుర్యోధనుడంటే ఇష్టమున్నా తమ్ముడైన కృష్ణుడికి వ్యతిరేకపక్షంలో ఉండలేక, తమ్ముడితో ఉండాలనుకొన్నా దుర్యోధనుడికి వ్యతిరేకంగా పోరటం ఇష్టం లేక , అతడు యుద్ధమే వదలి తీర్థయాత్రలకు వెళ్ళాడు. ఆ పోవటం, భీమదుర్యోధనుల గదాయుద్ధసమయానికి రణరంగానికి చేరుకొన్నాడు.)*

**అర్జునః** **(విషణ్ణః )** అధునాపి క్వ సంబంధీ! పూర్వబాంధవ్యమేవ

ఖల్వవశిష్టమ్! కథ మస్య ముఖం ద్రక్ష్యామి?
జీవత్సు పంచస్వపి పాణ్డవేషు,
విజ్ఞాయ వైధవ్యదశాం సుతాయాః,
అస్మా న్విగర్హ్యాహవశక్తిహీనా
ఇతి, వ్యథాయాః కిమసౌ కరోతి? 344

(విషణ్ణః = విషాదంతో)

అధునా, అపి, క్వ, సంబంధీ ? పూర్వ-బాంధవ్యమ్, ఏవ, ఖలు, అవశిష్టమ్!= ఇంకా ఎక్కడి వియ్యంకుడు ? పాత చుట్టరికమే కదా మిగిలింది !

అస్య, ముఖమ్, కథమ్, ద్రక్ష్యామి ? = ఈయన ముఖం ఎట్లా చూసేది ?

పాణ్డవేషు,పంచసు,జీవత్సు, అపి, సుతాయాః, వైధవ్య-దశామ్,విజ్ఞాయ= పాండవులు ఐదుగురూ బతికి ఉండగానే, తన కూతురికి వైధవ్యం రావటం తెలుసుకొని,

ఆహవ-శక్తి-హీనాః, ఇతి, అస్మాన్, విగర్హ్య = "యుద్ధం చేయటం చేతగానివాళ్ళు." అని మనలను ఈసడించి,

వ్యథాయాః, అసౌ, కిమ్, కరోతి ? = దుఃఖంతో ఈయన ఏం చేస్తాడో!

*( ఈ వియ్యం వివరాలకోసం 347 వ శ్లోకం టీక క్రింద చూడండి. )*

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 3 పదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 4 వ పాదం ఇంద్రవజ్ర – జ త జ గ గ .*

**కృష్ణః** దైవగతే ర్వయం కిం కర్తుం శక్తాః?నాహం తద్బ్రవీమి.వర్తిష్యమాణం భీమదుర్యోధనయో ర్గదాయుద్ధం త్వనేన న ప్రేక్షణీయం.

దైవ-గతేః, వయమ్, కిమ్, కర్తుమ్, శక్తాః ? అహమ్, తత్, న, బ్రవీమి. = దైవం పోకడకు మనమేమి చేయగలము? నేను అది చెప్పటం లేదు.

వర్తిష్యమాణమ్, భీమ-దుర్యోధనయోః, గదా-యుద్ధమ్, తు, అనేన, న, ప్రేక్షణీయమ్.= జరగబోయే భీమదుర్యోధనుల గదాయుద్ధం మాత్రం ఈయన చూడదగ్గది గాదు.

**(తతః ప్రవిశతి బలరామః )**

(తతః, బలరామః, ప్రవిశతి = ఆ తర్వాత బలరాముడు ప్రవేశిస్తాడు. )

**బలరామః** **(సాశ్చర్యమ్)** కిమిదం! పాణ్డవపాంచాలయోధా స్సర్వే చాత్రైవ సంతి! జలస్తంభనవిద్యయా హ్రదగర్భే లీనం సుయోధన మాక్రష్టు మితి మన్యే. **(సానుక్రోశం)** హా కౌరవకణ్ఠీరవ! పాణ్డవా స్త్వాం కీదృశా మవస్థామనయన్! **(సమీపం గచ్ఛతి)**

(స-ఆశ్చర్యమ్ = ఆశ్చర్యంతో )

కిమ్, ఇదమ్! పాణ్డవ-పాంచాల-యోధాః, సర్వే, చ, అత్ర, ఏవ, సంతి ! = ఏంటీ ఇది పాణ్డవ పాంచాల వీరులు అందరూ ఇక్కడే ఉన్నారు! ( *ఇక్కడ మూలంలో 'వీరె కురుపాండవయూథపతులు' అని ఉన్నది. కాని, అక్కడ కురుసైన్యంలోని యూథపతి కాదుగదా, సైనికుడు కూడ లేడు. కనుక, కురు అన్న పదాన్ని వదలి, పాంచాల అన్న పదాన్ని చేర్చాను.)*

జల-స్తంభన-విద్యయా, హ్రద-గర్భే, లీనమ్, సుయోధనమ్, ఆక్రష్టుమ్, ఇతి, మన్యే = జలస్తంభన విద్యతో సరస్సు మధ్యలో దాగిన దుర్యోధనుణ్ణి బయటకు రప్పించటానికి అని అనుకొంటా.

(స-అనుక్రోశమ్ = జాలితో )

హా! కౌరవ-కణ్ఠీరవ! పాణ్డవాః, త్వామ్, కీదృశామ్, అవస్థామ్, అనయన్ ? = అయ్యో! కౌరవసింహమా! పాండవులు నిన్ను ఎలాంటి దశకు తీసుకొని వచ్చారు?

(సమీపమ్, గచ్ఛతి = దగ్గరకు వెళతాడు.)

**ధర్మరాజః** సీరపాణే! అపి కుశలం తే?

సీరపాణే! తే, అపి, కుశలమ్ ? = బలరామా! నీకు కుశలమే కదా!

దుర్యోధనః (దృష్ట్వా, సవిషాదం) కౌరవశ్రేయస్కామ! బలరామ!

భీష్మం వృద్ధపితామహం, శరగురుం ద్రోణం చ కర్ణం బహిః-

ప్రాణం చాత్మజసోదరై స్సహ రణే యో ఘాతయిత్వా , స్వయం

పాపః పాపభరేణ జీవతి, విధేః క్రోధస్య లక్ష్యం పరం

సోయం దీనసుయోధనః ప్రణమతి త్వా మంతశః, స్వీకురు. 345

(ప్రణమతి)

(దృష్ట్వా, స-విషాదమ్ = చూసి, దుఃఖంతో )

కౌరవ-శ్రేయస్కామ! బలరామ! = కౌరవుల మేలు కోరేవాడా! బలరామా!

వృద్ధ-పితామహమ్, భీష్మమ్, శర-గురుమ్, ద్రోణమ్ = వృద్ధుడైన తాత భీష్ముడిని, గురువైన ద్రోణుడిని,

బహిః-ప్రాణమ్, కర్ణమ్, చ, ఆత్మజ-సోదరైః, సహ, రణే, ఘాతయిత్వా = బహిఃప్రాణమైన కర్ణుడిని, కొడుకులతో తమ్ముళ్ళతో సహ చంపించుకొని,

యః,పాపః, స్వయమ్, పాప-భరేణ, జీవతి = ఏ పాపి, తన పాపాల బరువుతో బతికి ఉన్నాడో,

విధేః, క్రోధస్య, పరమ్, లక్ష్యమ్ = ఎవడు దైవం కోపానికి బాగా గురి ఐనాడో,

సః, అయమ్, దీన-సుయోధనః, త్వామ్, అంతతః, ప్రణమతి, స్వీకురు= ఆ ఈ దీనుడైన సుయోధనుడు,నీకు చివరగా మొక్కుతున్నాడు. అందుకో(నమస్కారాన్ని *).*

*దుర్యోధనుడి మాటలలో దైన్యం స్పష్టం.*

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ .   12 తర్వాత యతి .*

(ప్రణమతి = నమస్కరిస్తాడు. )

భీమః (సహర్ష ముత్ప్రేక్ష్య) కృష్ణాగ్రజ! హాలాప్రియ!

కృష్ణావస్త్రశిరోజకర్షణమహాపాపం కృతం కారితం
యాభ్యాం,తౌ కృపణౌ వుభావపి రణే హంతుం ప్రతిజ్ఞాయ యః,
హత్వైకం ప్రథమం  తయో స్తదుపశాంతార్థవ్యథ, స్సాంప్రతం
హంతా స్యా ప్యపరస్య, సో ౽నిలసుత స్త్వాం వందతే, స్వీకురు.   346

(స-హర్షమ్, ఉత్సిక్తః = సంతోషంతో, పొంగిపోతూ )

కృష్ణ-అగ్రజ! హాలా-ప్రియ! = బలరామా! కల్లు ఇష్టమైనవాడా!

కృష్ణా-వస్త్ర-శిరోజ-కర్షణ-మహా-పాపమ్, యాభ్యామ్, కృతమ్, కారితమ్ = ద్రౌపది చీరలూ, జుట్టూ లాగటం అనే మహాపాపం ఏ ఇద్దరిచే చేయబడ్డదో, చేయించబడ్డదో,

తౌ, కృపణౌ, ఉభౌ, అపి, రణే, హంతుమ్, ప్రతిజ్ఞాయ, యః = ఆ క్రూరులను ఇద్దరినీ యుద్ధంలో చంపటానికి ప్రతిజ్ఞ చేసి, ఎవడైతే,

తయోః, ప్రథమమ్, ఏకమ్, హత్వా, తత్-ఉపశాంత-అర్థ-వ్యథః = ఆ ఇద్దరిలో ముందు ఒకడిని చంపి, దానితో సగం బాధ తీర్చుకొని,

సాంప్రతమ్, అస్య, అపరస్య, అపి, హంతా = ఇప్పుడు ఈ ఇంకొకణ్ణి కూడ (ఎవడు) చంపబోతున్నాడో,

సః, అనిల-సుతః, త్వామ్, వందతే. స్వీకురు= ఆ భీముడు నీకు నమస్కరిస్తున్నాడు. అందుకో ( నమస్కారాన్ని).

*(భీముడి మాటలలో ఉత్సాహం, ఔద్ధత్యం స్పష్టం. )*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ .  12 తర్వాత యతి .*

అర్జునః (నమస్కృత్య)తవావిస్మరణీయదుఃఖకారిణో౽స్మాన్ క్షమస్వ.
మాయావిశారదఘటోత్కచసృష్టమాయా-
జాలావరుద్ధవిమతి ష్వభవ ద్వివాహః,
పుత్రస్య మే , తనయయా తవ; తత్ఫలం ను!

సంప్రాపితా యువతిదుస్సహదుర్దశాం సా. 347

(నమస్కృత్య =నమస్కరించి )

తవ, అ-విస్మరణీయ-దుఃఖ-కారిణః, అస్మాన్, క్షమస్వ = నీకు మరవలేని దుఃఖం తెచ్చిన మమ్మల్ని మన్నించు .

మాయా-విశారద-ఘటోత్కచ-సృష్ట-మాయా-జాల-అవరుద్ధ-విమతిషు = మాయలు తెలిసిన ఘటోత్కచుడు కల్పించిన మాయాజాలంలో శత్రువులు చిక్కుబడి ఉండగా,

మే, పుత్రస్య, తవ, తనయయా, వివాహః, అభవత్ = నా కొడుకుకు నీ కూతురితో పెండ్లి ఐంది.

తత్-ఫలమ్, ను! సా, యువతి-దుస్సహ-దుర్దశామ్, సంప్రాపితా. = దాని ఫలితమో ఏమో! ఆమె యువతులు సహించరాని దుఃఖదశను పొందింది.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం: త భ జ జ గ గ .*

*( మూలభారతంలో లేని జనరంజకమైన కథలలో శశిరేఖ, అభిమన్యుల కథ ఒకటి. బలరాముడికి శశిరేఖ అనే కూతురు ఉన్నదనీ, అతడు ఆమెను దుర్యోధనుడి కొడుకు లక్ష్మణుడికి ఇవ్వాలనుకొన్నాడనీ, శశిరేఖ మనసు తెలిసిన కృష్ణుడు ఘటోత్కచుడి ద్వారా వాళ్ళిద్దరి పెళ్ళి జరిపించాడనీ ఒక కథ. తండ్రి తన కూతురిని ఇవ్వాలనుకొన్న వరుడు, కూతురు తాను మెచ్చి చేసుకోవాలనుకొని చేసుకొన్న వరుడి చేతిలో చావటం, ఇతడు కూడ కొద్ది గంటల తర్వాత అదే యుద్ధంలో చావటం, ఈ కథలో నాటకీయతను పెంచుతున్నాయి. సురభి నాటకసమాజం వారి మాయాబజార్ నాటకం ద్వారా ఈ పెళ్ళి కథ తెలుగునాట ప్రసిద్ధం. అందరి మెప్పు పొందిన, అరవై ఏళ్ళ నాటి, మాయాబజార్ అనే తెలుగు చలచిత్రం ద్వారా మరీ సుప్రసిద్ధం. గయోపాఖ్యానం, రామాంజనేయయుద్ధం, మొదలైన అమూలకకథలకు జనంలో ప్రాచుర్యం ఎక్కువ.)*

**కృష్ణః** అర్జున! ముహ్యసి. లక్ష్మణాయైవ దత్తాయా అపి శశిరేఖాయా అనివార్యమేవ ఖలు వైధవ్యమ్?

అర్జున! ముహ్యసి! = అర్జునా! పొరబడుతున్నావు!

లక్ష్మణాయ,ఏవ, దత్తాయాః,అపి, శశిరేఖాయాః, వైధవ్యమ్, అ-నివార్యమ్,ఏవ,ఖలు! = లక్ష్మణుడికే ఇచ్చినప్పటికీ, శశిరేఖకు వైధవ్యం తప్పించరానిదే కదా!

**బలరామః** కింనామ? అభిమన్యురేవ నిహతః? వత్స! అభిమన్యో! కిమేష రణ స్తుభ్య మేవ ప్రావర్తత? పున స్తాదృశసంక్షోభగర్భాద్వివాహాత్ కథం శుభం భవతి? కౌంతేయాః!

కిమ్, నామ! అభిమన్యుః, ఏవ, నిహతః ? = ఏమిటీ? అభిమన్యుడే మరణించాడా!

వత్స! అభిమన్యో! ఏషః, రణః, తుభ్యమ్, ఏవ, ప్రావర్తత, కిమ్ ? = నాయనా! అభిమన్యూ! ఈ యుద్ధం నీ కోసమే జరిగిందా ఏం ?

పునః, తాదృశ-సంక్షోభ-గర్భాత్, వివాహాత్, శుభమ్, కథమ్, భవతి ? = మరి అలాంటి గొడవలమధ్యలో ఐన పెళ్ళి వల్ల మేలెట్లా జరుగుతుంది ?

కౌంతేయాః! = పాండవులారా! )

**గంతవ్యం గురుభిః పూర్వమ్,**
**పశ్చా ద్బాలైః రణాంగణం,**
**క్వా ప్యస్తి కిమియం రీతిః**
**రణాగ్రే బాలమారణమ్?** 348

రణ-అంగణమ్, గురుభిః, పూర్వమ్, బాలైః, పశ్చాత్, గంతవ్యమ్ = యుద్ధరంగానికి , పెద్దలు ముందు, చిన్నలు తర్వాత, పోవాలి.

ఇయమ్, రీతిః, క్వ, అపి, అస్తి, కిమ్ ? రణ-అగ్రే, బాల-మారణమ్ = ఈ పద్ధతి ఎక్కడన్నా ఉందా? యుద్ధం మొదట్లో పిల్లలను చంపుకోవటం!

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**కృష్ణః** అగ్రజ! తస్య మహాదేవ కారణ మస్తి. పశ్చా ద్యథావకాశం నివేదయిష్యామః. సాంప్రతం అత్ర తవ శిష్యయో ర్భీమసుయోధనయో ర్గదాయుద్ధం వర్తిష్యతే. తద్వయం సర్వే తం వినోదం ప్రేక్షిష్యామహే.

అగ్రజ! తస్య, మహత్, కారణమ్, ఏవ, అస్తి. = అన్నా! దానికి పెద్ద కారణమే ఉంది.
పశ్చాత్,యథా-అవకాశమ్, నివేదయిష్యామః = తర్వాత, వీలునుబట్టి విన్నవిస్తాం.
సాంప్రతమ్,అత్ర, తవ,శిష్యయోః,భీమ-సుయోధనయోః, గదా-యుద్ధమ్,వర్తిష్యతే.= ఇప్పుడు ఇక్కడ,నీ శిష్యులు భీముడికీ,సుయోధనుడికీ,గదాయుద్ధం జరగబోతుంది.
తత్, వయమ్, సర్వే, తత్-వినోదమ్, ప్రేక్షిష్యామహే = అందుకని మనమందరం ఆ వేడుకను చూద్దాం.

**బలరామః** **(సరోషం)**వినోదః? ఏతస్య యుద్ధస్య ప్రథమహేతో స్తవేదం సర్వం వినోదా దితరం కథం భవతి? వినా తవకుటిలోపాయై ర్జగదేకవీరౌ భీష్మద్రోణా వపి హన్యేతే కిం?

( స-రోషమ్ = కోపంతో )
వినోదః? = వినోదమా?
ఏతస్య, యుద్ధస్య, ప్రథమ-హేతోః, తవ = ఈ యుద్ధానికి మొదటి కారణమైన నీకు,
ఇదమ్, సర్వమ్, వినోదాత్, ఇతరమ్, కథమ్, భవతి ? = ఇదంతా వినోదం తప్ప ఇంకేం ఔతుంది ?
తవ, కుటిల-ఉపాయైః, వినా = నీ మాయ ఎత్తుగడలతో తప్ప,
జగత్-ఏక-వీరౌ, భీష్మ-ద్రోణౌ, అపి, హన్యేతే, కిమ్ ? = లోకం మొత్తానికే వీరులైన భీష్ముడూ ద్రోణుడూ కూడ చస్తారా?

**కిమసాధ్య స్సంధి రభూ-**
**దేషాం తవ చతురుపాయ చతురస్య?**

**వ్యర్థరణస్రష్టా త్వం,**

**కిం శూన్యభువా ప్రమోదతే పార్థః** 349

**చతుః-ఉపాయ-చతురస్య, తవ, ఏషామ్, సంధిః, అ-సాధ్యః, అభూత్, కిమ్?= నాలుగు ఉపాయాలలో నిపుణుడవైన నీకు, వీళ్ళకు సంధి చెయ్యటం, అసాధ్యం ఐందా?**

**వ్యర్థ-రణ-స్రష్టా, త్వమ్. = ఉపయోగం లేని యుద్ధాన్ని కల్పించావు నీవు.**

**పార్థః,శూన్య-భువా, ప్రమోదతే, కిమ్? = ధర్మరాజు వట్టి భూమితో సంతోషిస్తాడా ఏం?**

*(రాజు శత్రువులతో వ్యవహరించేవి , సామము, భేదము, దానము, దణ్డము అని రాజనీతిలో నాలుగు విధానాలు ఉన్నాయి. మంచిగా ఉండడం సామం, శత్రువులలోనుండి కొందరిని విడదీయటం భేదం, ఏదో కొంత శత్రువుకు ఇచ్చివెయ్యటం దానం, యుద్ధం చెయ్యటం దండం . వివరాలు శుక్రనీతి, అర్థశాస్త్రం లాంటి గ్రంథాలలో.)*

*ఛందస్సు : ఆర్య (గీతి) .*

**కృష్ణః** అగ్రజ! అకారణం మాం నిందసి చేత్, కిం వదామి? కిం బహునా? పంచగ్రామేభ్యో ఽప్యయం సుయోధనో మయా కథం సలాలనం యాచిత ఇత్యేన మేవ పృచ్ఛ. కిమతీతేన? అధునాపి సంధయే దుర్యోధనం త్వమంగీకారయ, పాణ్డవా నహ మంగీకారయిష్యే.

**అగ్రజ! అ-కారణమ్, మామ్, నిందసి, చేత్, కిమ్, వదామి ? = అన్నా! కారణం లేకుండానే నన్ను నిందిస్తే, నేనేం చెప్పేది ?**

**కిమ్, బహునా? = ఇంతెందుకు ?**

**పంచ-గ్రామేభ్యః, అపి, అయమ్, సుయోధనః, మయా = ఐదు ఊళ్ళ కోసం కూడ, ఈ దుర్యోధనుదిని నేను**

**స-లాలనమ్, కథమ్, యాచితః, ఇతి, ఏనమ్, ఏవ, పృచ్ఛ. = బుజ్జగింపుగా ఎలా**

యాచించానో ఇతడినే అడుగు.

అతీతేన, కిమ్? = ఐపోయిన దానితో ఏం పని ?

అధునా, అపి, సంధయే, దుర్యోధనమ్, త్వమ్, అంగీకారయ.= ఇప్పుడైనా, సంధికి దుర్యోధనుడిని నీవు ఒప్పించు,

పాణ్డవాన్, అహమ్, అంగీకారయిష్యే. = పాండవులను నేను ఒప్పించుకొంటాను.

**బలరామః** సర్వనాశనా త్పశ్చా దధునా కిం సంధినా కృతేన వా ఉ_కృతేన వా! అసక్తస్య మమ కస్మాత్ సర్వ మేతత్?

సర్వ-నాశనాత్, పశ్చాత్, అధునా = అంతా నాశనం ఐన తర్వాత, ఇప్పుడు, సంధినా, కృతేన, వా, కిమ్, అ-కృతేన, వా, కిమ్? = సంధి చేసుకొంటే మాత్రం ఏంటి? చేసుకోకపోతే మాత్రం ఏంటి?

అ-సక్తస్య, మమ, కస్మాత్,ఏతత్,సర్వమ్?= ఏదీ పట్టని వాడికి నాకెందుకు, ఇదంతా?

సమప్రియౌ ద్వావపి శిక్షితౌ మయా,
కస్యా ప్యధర్మం న సహే మనాగపి,
అయం స వా, కర్మఫలం స్వకం వ్రజ-
త్వేష్యా మ్యహం, కిం సకలం మయేక్షితమ్? 350

ద్వౌ, అపి, మయా, శిక్షితౌ. సమ-ప్రియౌ = ఇద్దరూ నా దగ్గర నేర్చుకొన్న వాళ్ళే. ఇద్దరూ నాకు సమానంగా ఇష్టులే.

కస్య, అపి, మనాక్, అపి, అ-ధర్మమ్, న, సహే = ఎవరిదైనా , కొంచెం కూడ, అధర్మాన్ని నేను సహించను.

అయమ్, వా, సః, వా, స్వకమ్, కర్మ-ఫలమ్, వ్రజతు = ఇతడు గానీ, అతడు గానీ, తన కర్మఫలాన్ని తాను పొందనీ.

అహమ్, ఏష్యామి. సకలమ్, మయా, ఈక్షితమ్, కిమ్ ? = నేను వెళతాను. అంతా నేను చూసానా ఏమిటి ?

*ఛందస్సు : ఉపజాతి . 1, 3 పాదాలు వంశస్థం – జ త జ ర . 2, 4 పాదాలు ఇంద్రవంశం – త త జ ర .*

**ధర్మరాజః** హలాయుధ! మైవం వదతు భవాన్. యత్ర త్వమసి తత్ర కః కరోత్యధర్మం, కథం కరోతి? అత్ర స్థితానాం కోపి భవదాజ్ఞాం ఉల్లిలంఘయిషు ర్నాస్తి. శృణు కిం ప్రవృత్తమితి.

హల-ఆయుధ! భవాన్, ఏవమ్, మా, వదతు.= బలరామా! నువ్వు అలా అనవద్దు.

త్వమ్, యత్ర, అసి, తత్ర, కః, అ-ధర్మమ్, కరోతి? కథమ్, కరోతి ? = నువ్వు ఎక్కడ ఉన్నావో అక్కడ, ఎవడు అధర్మం చేస్తాడు? ఎట్లా చేస్తాడు ?

అత్ర-స్థితానామ్, కః, అపి, భవత్-ఆజ్ఞాం, ఉల్లిలంఘయిషుః, న, అస్తి = ఇక్కడ ఉన్నవాళ్ళలో ఎవడు గూడ నీ ఆజ్ఞను మీరాలనుకొనేవాడు లేడు.

కిమ్, ప్రవృత్తమ్, ఇతి, శృణు. = ఏం జరిగిందీ అనేది విను.

భీత్యా లీన మముం హ్రదే నిజపరిత్రాణాయ, సర్వే వయం
జ్ఞాత్వా ऽऽగత్య, తదీయదుర్భరదశాఖిన్నా అభాషామహి,
తద్వాక్యాని బహూన్యసౌ కథమపి శ్రుత్వా ऽభిమానీ బహి-
ర్నిర్యాత స్సమరాయ కేవలగదాహస్తో ऽప్యశంకాకులః. 351

అముమ్, భీత్యా, నిజ-పరిత్రాణాయ, హ్రదే, లీనమ్, జ్ఞాత్వా = ఇతడు భయంతో, తనను రక్షించుకోవటానికి మడుగులో దాక్కున్నాడని తెలుసుకొని,

వయమ్, సర్వే, ఆగత్య, తదీయ-దుః-భర-దశా-ఖిన్నాః,అభాషామహి = మేమందరం వచ్చి, భరించరాని అతని దుర్దశకు బాధపడి మాట్లాడాము.

అభిమానీ,అసౌ, తత్-వాక్యాని, బహూని, కథమ్, అపి, శ్రుత్వా = అభిమానవంతుడైన ఇతను ఆ మాటలనెన్నిటినో ఎలాగో ఒకలాగ విని,

కేవల-గదా-హస్తః, అపి, అ-శంకా-ఆకులః, సమరాయ, నిర్యాతః= కేవలం గద మాత్రమే చేతిలో ఉన్నప్పటికీ, జంకక కలత పడక, యుద్ధానికి బయటకు వచ్చాడు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

తదా తమేకాకినం రణసాధనహీనం దృష్ట్వా,
**ఏకేనాస్మాసు యుధ్యస్వ**
**గృహీత్వా ఽ భీష్ట మాయుధమ్,**
**జేతా చేత్ సర్వరాజ్యం త్వం**
**ప్రాప్స్యసీతి మయేరితమ్ .** 352

**తదా, రణ-సాధన-హీనమ్, ఏకాకినమ్, తమ్, దృష్ట్వా = అప్పుడు, ఏ యుద్ధపరికరాలూ లేకుండా, ఒంటరిగా ఉన్న అతన్ని చూసి,**

**" అభీష్టమ్, ఆయుధమ్, గృహీత్వా, అస్మాసు, ఏకేన, యుధ్యస్వ. " = " నీకిష్టమైన ఆయుధం తీసుకొని, మాలో ఒక్కడితో యుద్ధం చెయ్యి. "**

**" జేతా, చేత్, త్వమ్, సర్వ-రాజ్యమ్, ప్రాప్స్యసి. " ఇతి, మయా, ఈరితమ్. = " గెలిస్తే గనక, రాజ్యమంతా నీకు వస్తుంది. " అని నేను అన్నాను.**

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**బలరామః** సాధు ధర్మనందన! సాధు. ప్రీతోస్మి తవ న్యాయపక్షపాతేన. ఏవం తర్హి, ధర్మయుద్ధ మిదం వీక్ష్యైవ యాస్యామి.

**సాధు, ధర్మనందన! సాధు! తవ, న్యాయ-పక్షపాతేన, ప్రీతః, అస్మి = భలే, ధర్మరాజా, భలే! నీకు న్యాయం మీద ఉన్న అభిమానానికి సంతోషించా.**

**ఏవమ్, తర్హి, ఇదమ్, ధర్మ-యుద్ధమ్, వీక్ష్య, ఏవ, యాస్యామి = అలాగైతే, ఈ ధర్మయుద్ధాన్ని చూసే వెళ్తాను.**

**కృష్ణః** **(జనాంతికం)** అర్జున! ధర్మనందనో ఽయం యియాసుమపి సీరపాణిం బలా ద్రుణద్ధి. కింను భవిష్యతి!
**ఏకేనైవ రణం పణం కథితవాన్ ధర్మాత్మజో ద్యూతవత్,**

భీమో ధర్మగదారణే కురుపతిం జేతుం న శక్తో ధ్రువం,
స్వల్పం చాపి హలాయుధో న సహతే ధర్మస్య భంగం రణే,
త, న్మన్యే, భవతా మనేన కలహం దుర్యోధనప్రేయసా. 353

(జనాంతికమ్ = అర్జునుడికి మాత్రమే వినబడేటట్లు)

అర్జున!= అర్జునా!

అయమ్,ధర్మనందనః, సీర-పాణిమ్, యియాసుమ్,అపి, బలాత్,రుణద్ధి=ఈ ధర్మరాజు, బలరాముడిని,పోవాలనుకొంటున్న వాడిని మరీ, బలవంతంగా ఆపుతున్నాడు.

కిమ్, భవిష్యతి, ను! = = ఏం జరుగుతుందో, ఏమో!

ఏకేన, ఏవ, రణమ్, ధర్మాత్మజః, ద్యూతవత్,పణమ్, కథితవాన్. = ఒక్కడితోనే యుద్ధం అని ధర్మరాజు, జూదంలోలాగా, పందెం పెట్టాడు.

ధర్మ-గదా-రణే, భీమః, కురు-పతిమ్, జేతుమ్, న, శక్తః, ధ్రువమ్ . = ధర్మంగా చేసే గదాయుద్ధంలో, భీముడు దుర్యోధనుడిని గెలవలేడు, అది నిక్కము.

రణే, ధర్మస్య, స్వల్పమ్, చ, అపి, భంగమ్, న, హలాయుధః,సహతే = యుద్ధంలో ధర్మానికి ఏ కొంచెం భంగం ఐనా గూడ బలరాముడు సహించడు.

తత్, ధుర్యోధన-ప్రేయసా, అనేన, భవతామ్, కలహమ్, మన్యే= కనుక, దుర్యోధనుడు అంటే ఇష్టపడే ఈయనతో మీకు గొడవ ఔతుందనుకొంటా.

*ఛందస్సు : శార్దూలమ్. లక్షణం: మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

అర్జునః **(జనాంతికమ్)** కీదృశం వా అస్మాకం పాపం, యద్య దగ్రజః
కరోతి తత్తత్సర్వ మస్మాక మపకారపరిణామ మేవ భవతి.
భవతు, భవితవ్యం తు భవిష్యత్యేవ. రోద్ధుం కః శక్ష్యతి?

( జనాంతికమ్ = కృష్ణుడికి ఒక్కడికే వినబడేటట్లు)

అస్మాకమ్, పాపమ్, కీదృశమ్, వా = మా పాపం ఎలాంటిదో గాని,

అగ్రజః, యత్, యత్, కరోతి = అన్న ఏదేది చేస్తాడో,

తత్, తత్, సర్వమ్,అస్మాకమ్, అపకార-పరిణామః, ఏవ, భవతి = అది అంతా మాకు అపకారంగా మారేదే ఔతుంది.

భవతు, భవితవ్యమ్, కః, రోద్ధుమ్, శక్ష్యతి ? = కానీ, జరిగేదానిని ఎవడు ఆపగలడు?

**ధర్మరాజః** సర్వే వయ మత్ర హ్రదఘట్టే ఉపవిశామః. **(సర్వే ఉపవిశంతి)**

వయమ్, సర్వే, అత్ర, హ్రద-తీరే , ఉపవిశామః = మనమందరం ఇక్కడ మడుగు ఒడ్డున కూర్చుందాం.

(సర్వే, ఉపవిశంతి = అందరూ కూర్చుంటారు.)

**భీమః** (పరికరం బద్ధ్వా, గదా ముద్దిశ్య)

త్వం నామ మే విజయసాధన మాహవేషు,
సంపూజయా మ్యనిశ మాయుధదైవతం త్వాం,
విశ్వాసిత స్త్వయి సదాహ, మవా ఽ ద్య కీర్తిం
దుర్యోధనేన సహ ఘోరగదారణే మే 354

(పరికరమ్, బద్ధ్వా = అన్నీ బిగించుకొని, గదను ఉద్దేశించి )

ఆహవేషు, మే, విజయ-సాధనమ్, త్వమ్ నామ = యుద్ధాలలో నాకు విజయానికి సాధనానివి నీవు మరి.

ఆయుధ-దైవతమ్, త్వామ్, అనిశమ్, సంపూజయామి = ఆయుధదేవతవైన నిన్ను ఎప్పుడూ పూజించుకొంటూ ఉంటాను.

సదా, త్వయి, అహమ్,విశ్వాసితః = ఎప్పుడూ నీ పట్ల నేను నమ్మకం ఉన్నవాడను (నమ్మించబడ్డవాడను).

అద్య, దుర్యోధనేన, సహ, ఘోర-గదా-రణే, మే, కీర్తిమ్, అవ= ఈనాడు, దుర్యోధనుడితో జరిగే ఘోరమైన గదాయుద్ధంలో, నా కీర్తిని నిలబెట్టు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

విశ్వాసస్య మమ త్వయి ప్రతిఫలం దత్వా యశోదే! గదే!
శత్రుధ్వంసిమదంసపీఠవిహితత్వన్నిత్యవాసస్యచ,
సర్వారాతిహవిష్కసంగరసవం సాంగం సమాప్యాధునా,
శత్రో రస్య కవోష్ణరక్తరుచిభి ర్నీరాజనం ప్రాప్నుహి. 355

యశోదే! గదే! = నాకు కీర్తిని ఇచ్చే ఓ గదా!

త్వయి, మమ. విశ్వాసస్య = నీ మీద నాకున్న నమ్మకానికీ,

శత్రు-ధ్వంసి-మత్-అంస-పీఠ-విహిత-త్వత్-నిత్య-వాసస్య, చ = శత్రువులను ధ్వంసం చేసే నా బుజంమీద నీవు ఎప్పుడూ ఉన్నదానికీ,

ప్రతిఫలమ్, దత్వా = ప్రతిఫలాన్ని ఇచ్చి,

సర్వ-అరాతి-హవిష్క-సంగర-సవమ్, స-అంగమ్, సమాప్య = శత్రువులందరు హవిస్సులుగా ఉండే యుద్ధం అనే యజ్ఞాన్ని సంపూర్ణంగా ముగించి,

అధునా, అస్య, శత్రోః, కవోష్ణ-రక్త-రుచిభిః, నీరాజనమ్, ప్రాప్నుహి = ఇప్పుడు, ఈ శత్రువు వెచ్చటి నెత్తుటి కాంతులతో నీరాజనం అందుకో.

*ఈ పద్యానికి మూలనాటకంలో పద్యం లేదు.*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

**దుర్యోధనః** (హసిత్వా) బాహుబలేన చ, బుద్ధికౌశలేన చ విజయ స్సాధ్యః. కేవల మాయుధపూజాభిర్గదారణకోవిదో న భవసి. అలం తవ ఆయుధస్తోత్రపాఠాః. ఆగచ్ఛాగచ్ఛ.

(హసిత్వా = నవ్వి )

బాహు-బలేన, చ, బుద్ధి-కౌశలేన, చ, విజయః, సాధ్యః = బాహుబలంతోనూ, బుద్ధి చాకచక్యంతోనూ గెలుపు సాధ్యం.

కేవలమ్, ఆయుధ-పూజాభిః, గదా-రణ-కోవిదః, న, భవసి. = ఊరక ఆయుధాల

పూజలతో గదాయుద్ధనిపుణుడవు కాలేవు.

తవ, ఆయుధ-స్తోత్ర-పాఠాః, అలమ్. ఆగచ్ఛ, ఆగచ్ఛ = నీ ఆయుధస్తోత్రాలు చదవటం చాలు, రా, రా.

**అర్జునః** కృష్ణ! బాహుబలే భీమసేనా త్సుయోధనశ్చ, బుద్ధికౌశలే సుయోధనా ద్భీమసేనశ్చ హీయతే ఇతి మమా భిప్రాయః. కిం మన్యసే?

కృష్ణ! బాహు-బలే, భీమసేనాత్, సుయోధనః, చ = కృష్ణా! బాహుబలంలో భీముడికంటె దుర్యోధనుడూ,

బుద్ధి-కౌశలే, సుయోధనాత్, భీమసేనః, చ, హీయతే, ఇత్, మే, మతి ? = బుద్ధి చాకచక్యంలో దుర్యోధనుడికంటే భీముడూ, కింది చేయి అని నా ఉద్దేశం.

కిమ్, మన్యసే ? = నువ్వేమనుకొంటున్నావు?

**కృష్ణః** బాహుబలేన భీమసేన స్త్వధికతర ఏవ. యద్యపి, నైపుణ్యేన చ, చిరతరాభ్యాసపాటవేన చ కౌరవేశ్వర ఏవ విశిష్యతే.

బాహు-బలేన, భీమసేనః, తు, అధికతరః, ఏవ.= బాహుబలంలో భీముడైతే అధికుడే.

యది, అపి, నైపుణ్యేన, చ, చిరతర-అభ్యాస-పాటవేన, చ = ఐనా, నేర్పరితనంవలన, ఎంతోకాలం అభ్యాసం చేసిన పాటవంవలన,

కౌరవేశ్వరః, ఏవ, విశిష్యతే = దుర్యోధనుడే మిగులుతాడు/అధికుడౌతాడు.

**ఏష త్రయోదశసమా భవతాం ప్రవాసే,**
**భక్త్యా హలాయుధ ముపాస్య యథావకాశం,**
**తస్మా ద్గదారణరహస్యకృతశ్రమోऽభూత్,**
**భీమ స్తతో జయతి వా ऽ థ న వేతి శంకా.** 356

భవతామ్, ప్రవాసే, త్రయోదశ-సమాః = మీరు ప్రవాసంలో ఉండగా, పదమూడు సంవత్సరాలపాటు,

ఏషః, యథా-అవకాశమ్, హలాయుధమ్, భక్త్యా, ఉపాస్య = ఇతడు, వీలు ఉన్నప్పుడల్ల భక్తితో బలరాముణ్ణి సేవించి,

తస్మాత్, గదా-రణ-రహస్య-కృత-శ్రమః, అభూత్ =ఆయననుండి గదాయుద్ధం లోని రహస్యాలు బాగా అభ్యాసం చేసాడు.

తతః, భీమః, జయతి, వా, న, వా, ఇతి, శంకా . = అందుకని, భీముడు గెలుస్తాడా, లేదా, అని సందేహం.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

*కృష్ణుడి మామ సత్రాజిత్తును చంపి శమంతకమణిని కాజేసిన శతధన్వుణ్ణి బలరామకృష్ణు లిద్దరూ వెంటనంటి తరిమి వాణ్ణి చంపి వాడి దగ్గర మణి లేదని తెలుసుకొన్నారు. కృష్ణుడు ద్వారకకు తిరిగివెళ్ళగా, బలరాముడు మిథిలకు వెళ్ళాడు. ఆ సమయంలో దుర్యోధనుడు వచ్చి అతని దగ్గర గదాయుద్ధంలో మెలకువలు నేర్చుకొన్నాడని భాగవతంలో ఉంది.*

భీమః **(సక్రోధం, సోత్ప్రాసం)** భీరుదుర్యోధన! ప్రాణభీత్యా సంగరం విహాయ సరసి లీనేన త్వయా యోద్ధుమపి మమ లజ్జా జాయతే. తథాపి రణయజ్ఞాసమాప్తత్వాత్ నియతం హంతవ్యో ఽసి.

(స-క్రోధమ్, స-ఉత్ప్రాసమ్ = కోపంతో, ఎగతాళిగా)

భీరు-దుర్యోధన! = పిరికి దుర్యోధనా!

ప్రాణ-భీత్యా, సంగరమ్, విహాయ, సరసి,లీనేన = ప్రాణభయంతో యుద్ధాన్ని వదలిపెట్టి సరస్సులో దాగిన,

త్వయా, యోద్ధుమ్, అపి, మమ, లజ్జా, జాయతే = నీతో పోరాలంటేనే నాకు సిగ్గు ఔతున్నది.

తథా, అపి, రణ-యజ్ఞ - అ-సమాప్తత్వాత్, నియతమ్, హంతవ్యః, అసి = అట్లైనా, యుద్ధమనే యజ్ఞము ముగియకపోవటంతో, తప్పక చంపవలసినవాడవైనావు.

**త్యజ మాం విజితం, తవైవ రాజ్యం,**

**మునిభి స్సార్ధ మహం తప శ్చరేయమ్,**

**ఇతి ధర్మసుత స్త్వయార్థితో ఽయం**

**దయతే నో త్వయి, కింమరుత్సుతో ఽథ?         357**

**"విజితమ్, మామ్, త్యజ.  = "ఓడిపోయిన నన్ను  వదలిపెట్టు..."**

**" రాజ్యమ్, తవ, ఏవ. అహం, మునిభిః, సార్థమ్, తపః, చరేయమ్." = " రాజ్యం నీదే. నేను  మునులతో కలిసి తపస్సు చేసుకొంటాను. "**

**ఇతి, త్వయా, అర్థితః, అయమ్, ధర్మసుతః, త్వయి, నో, దయతే= అని నీవు వేడుకొంటే, ధర్మదేవత కొడుకైన ఈ ధర్మరాజే నీ మీద దయదలచలేదు.**

**అథ, మరుత్-సుతః, దయతే, కిమ్? = ఇక వాయుదేవుడి కొడుకైన భీముడు దయచూపుతాడా?**

***ఛందస్సు: వైతాళీయం(శిఖలీల)అనే ఉపజాతి. లక్షణం: బేసి పాదాలు- స స జ గ గ, సరిపాదాలు – స భ ర య.***

**దుర్యోధనః** ధిక్! వాచాల! వృథాన్యార్థసంభావన! పాణ్డుసుత! నఖలు నఖలు. మరుత్సుత!

**భూపాః  కియంతో ను విరజ్య రాజ్యాత్,**

**వనం గతా మౌనిసఖిత్వకామాః!**

**భుక్తశ్రియా ఽఽముష్మికకాంక్షయైవ**

**మయా తథోక్తం న భయా ద్భవద్భ్యః                    358**

తత్రాపి యుష్మభ్యం నామ భేతుం దుర్యోధనో న తాదృగ్లఘుచేతాః.

**ధిక్! వాచాల! వృథా-అన్య-అర్థ-సంభావన!  = ఛీ! వదరుబోతా! ఊరక ఏవో అర్థాలు ఊహించుకొనేవాడా!**

**పాణ్డు-సుత! న, ఖలు, న, ఖలు, మరుత్-సుత! = పాణ్డుడి కొడుకా! కాదు, కాదు,**

వాయుదేవుడి కొడుకా!

కియంతః, ను, భూపాః, రాజ్యాత్, విరజ్య = ఎందరో రాజులు రాజ్యమంటే విరక్తి పుట్టి, మౌని-సఖిత్వ-కామాః, వనమ్, గతాః = మునులతో కలసిఉండే కోరికతో అడవికి వెళ్ళారు.

భుక్త-శ్రియా, మయా, ఆముష్మిక-కాంక్షయా, ఏవ, తథా, ఉక్తమ్ = సంపదలను అనుభవించిన నేను, పై లోకం మీది కోరికతో అలా అన్నాను గాని,

భవద్భ్యః, భయాత్, న. = తమరంటే భయంతో కాదు.

*ఛందస్సు : ఉపజాతి . 1, 3 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 2, 4 పాదాలు ఉపేంద్రవజ్ర - జ త జ గ గ .*

తత్ర, అపి, యుష్మభ్యమ్, నామ, భేతుమ్= అందునా, మీరంటే గూడ భయపడటానికి, దుర్యోధనః, తాదృక్-లఘుచేతాః, న.= దుర్యోధనుడు, అంత లేకి మనసువాడు కాడు.

**బలరామః** భీమ! కౌరవేశ్వర! యువయో రేవంవిధాని పరస్పరజుగుప్సా వచనా న్యధునా అప్రస్తుతాని. నాయం ప్రదేశ శ్శమంతపంచకాంత ర్వర్తీ. తత్, పావనమ్, స్వర్గాపవర్గప్రదం చ, పూర్వరణరంగ మేవ గచ్ఛామః. స ఏవ యువయో రణస్య ఉచితతమః ప్రదేశః. సర్వే గచ్ఛంతు.

( సర్వే నిష్క్రాంతాః .)

( యవనికా పతతి )

భీమ! కౌరవ-ఈశ్వర! = భీమా! దుర్యోధనా!

ఏవమ్-విధాని, పరస్పర-జుగుప్సా-వచనాని, అధునా, యువయోః,అప్రస్తుతాని.= ఇలాటివి, ఒకరినొకరు నిందించుకొనే మాటలు, ఇప్పుడు మీకు అనవసరాలు.

అయమ్, ప్రదేశః, శమంత-పంచక-అంతః-వర్తీ, న. = ఈ చోటు శమంతపంచకంలో

ఉన్నది కాదు.

తత్,పావనమ్,స్వర్గ-అపవర్గ-ప్రదమ్,చ,పూర్వ-రణ-రంగమ్,ఏవ,గచ్ఛామః=అందుకని, పవిత్రమూ, స్వర్గాన్ని మోక్షాన్నీ ఇచ్చేదీ ఐన పాత యుద్ధభూమికే పోదాం.

సః, ఏవ, యువయోః, రణస్య, ఉచితతమః, ప్రదేశః. = అదే మీ ఇద్దరి యుద్ధానికి తగిన ఉత్తమమైన చోటు.

సర్వే, గచ్ఛంతు = అందరూ పదండి.

*( తన తండ్రిని హైహయ వంశపు రాజులు చంపారన్న కారణంగా , పరశురాముడు క్షత్రియులమీద పగ బట్టి, ఇరవై ఒక్క సార్లు క్షత్రియవంశాలను అన్నిటినీ నాశనం చేసి, కురుక్షేత్రానికి దగ్గరలో, ఆ శత్రువుల రక్తంతో ఐదు మడుగులు చేసి, ఆ రక్తంతో తన పితృదేవతలకు తర్పణాలు ఇచ్చి శాంతించాడు. అలా శాంతించిన ఐదు మడుగులున్న ప్రదేశానికి శమంతపచకం లేదా సమంతపంచకం అని పేరు. భారత యుద్ధం కురుక్షేత్రంలోని శమంతపంచకం ప్రాంతంలో జరిగింది.)*

(సర్వే, నిష్క్రాంతాః = అందరూ నిష్క్రమిస్తారు.)

(యవనికా, పతతి = తెర పడుతుంది.)

**తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయస్య సంస్కృతీకరణే,**

**మార్కణ్డేయవిరచితే పలాయనం నామ సప్తమోంకో ఉ_యం.**

**ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయస్య**

**సంస్కృతానువాదే**

**సప్తమాంకః**

తిరుపతివేంకట-కవ్యోః, పాణ్డవవిజయస్య,మార్కణ్డేయ-విరచితే, సంస్కృతీకరణే=తిరుపతివేంకటకవులపాండవవిజయానికి మార్కండేయప్రసాద్ చేసిన సంస్కృతానువాదంలో,

అయమ్, పలాయనమ్, నామ, సప్తమః, అంకః = ఇది, “పలాయనం” అనే పేరున్న ఏడో అంకం.

ఇతి,తిరుపతివేంకటకవ్యోః,పాణ్డవవిజయస్య,సంస్కృత-అనువాదే,సప్తమ-అంకః = ఇది, తిరుపతివేంకటకవులపాండవవిజయానికి చేసిన సంస్కృతానువాదంలో ఏడవ అంకం)

-*-

## పాణ్డవవిజయే

### అథ

### అష్టమాంకః

(పాణ్డవవిజయే, అథ, అష్టమ-అంకః = పాండవవిజయంలో ఇక ఎనిమిదవ అంకం.)

**(తతః ప్రవిశంతి భీమవర్జం పాణ్డవాః కృష్ణబలరామౌ చ)**

( తతః, భీమ-వర్జమ్, పాణ్డవాః, కృష్ణ-బలరామౌ, చ , ప్రవిశంతి = ఆ తర్వాత, భీముడు తప్ప మిగిలిన పాండవులూ, కృష్ణుడూ, బలరాముడూ, ప్రవేశిస్తారు. )

**నకులః** సహదేవ! నూనమనేన గదాఘాతేన సుయోధనస్య శిరః శకలశో దీర్యతే. పశ్య భీమస్యాలోకే తా మేకతానతామ్.

ప్రోత్ఫుల్లభోగపటలేన ఫణీవ ఘోరః
సర్పన్ క్షణాయ దశనస్య నిరీక్షమాణః
శత్రో స్సముచ్ఛ్రితగదో గదయా గదాయాః
రక్షన్ స్వదేహ మవకాశమవేక్షతే౽యమ్. 359

సహదేవ! = సహదేవా!

అనేన, గదా-ఘాతేన, సుయోధనస్య, శిరః, నూనమ్, శకలశః, దీర్యతే = ఈ గదా ఘాతంతో దుర్యోధనుడి తల తప్పక ముక్కలు ముక్కలుగా పగిలిపోతుంది.

భీమస్య, ఆలోకే, తామ్, ఏకతానతామ్, పశ్య . = భీముడి చూపులో ఆ ఏకాగ్రతను చూడు!

ప్రోత్ఫుల్ల-భోగ-పటలేన, సర్పన్ = బాగా విప్పిన పడగతో, సరసర తిరుగుతూ, దశనస్య, క్షణాయ, నిరీక్షమాణః, ఘోరః, ఫణీ, ఇవ, = కాటు వేయటానికి అనువైన సమయం కోసం చూస్తున్న భయంకరమైన పాము లాగ,

సముచ్ఛ్రిత-గదః, గదయా, శత్రోః, గదాయాః, స్వ-దేహమ్, రక్షన్ = గదను పైకెత్తి పట్టుకొని, గదతో శత్రువు గద బారినుండి తన దేహాన్ని కాచుకొంటూ,

అయమ్,అవకాశమ్, అవేక్షతే. = ఇడుగో, సందుకోసం చూస్తున్నాడు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**సహదేవః** అహో! దృష్టమ్ సుయోధన స్తద్గదాభిపాతనం కథం లీలయేవ మోఘీకృతవాన్?

**విషహ్య తద్గదాఘాతాన్**
**లక్ష్యీకృత్య రిపో శ్శిరః,**
**అక్షిపత్ స్వగదాం భీమ-**
**స్సాపత ద్ధంత! భూతలే** 360

అహో! దృష్టమ్ ! = అయ్యో! చూసావా!

సుయోధనః, తత్-గదా-అభిపాతనమ్, కథమ్, లీలయా,ఇవ, మోఘీకృతవాన్!= దుర్యోధనుడు ఆ గద పాటును ఎలా, అలవోకగా, వ్యర్థం చేసాడో !

భీమః, తత్-గదా-ఘాతాన్, విషహ్య = భీముడు, శత్రువు గద దెబ్బలను సహించి, రిపోః, శిరః, లక్ష్యీకృత్య, స్వ-గదామ్,అక్షిపత్= శత్రువు తలకు గురిపెట్టి, తన గదను విసరాడు.

హంత! సా, సైకతే, అపతత్ = అయ్యో! అది నేలమీద పడ్డది.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**అర్జునః** కృష్ణ! కిమస్య కురురాజస్య లాఘవమ్! పక్షీవ ద్దూరం దూర ముచ్చై రూర్ధ్వతిర్యక్చంక్రమణైః పరిభ్రామ్యతి.

కృష్ణ! కిమ్, అస్య, కురు-రాజస్య, లాఘవమ్ ! = కృష్ణా! ఏమీ, ఈ దుర్యోధనుడి చురుకుదనం !

పక్షివత్, దూరమ్, దూరమ్, ఉచ్చైః = పక్షిలాగా, ఎంతెంతో ఎత్తుగా,

ఊర్ధ్వ-తిర్యక్-చంక్రమణైః, పరిభ్రామ్యతి = పైదూకుళ్ళూ, పక్కదూకుళ్ళతో, చుట్టు తిరుగుతున్నాడు!

*( ఇక్కడ మూలంలో చంక్రమణాల ప్రసక్తి లేదు.)*

**శశ్వద్రోదసి దృశ్యతే ఖలు నభస్సంస్థా పతాకా యథా,**
**కుర్వన్ చంక్రమణా న్యసౌ ప్రతిదిశం శైల స్సపక్షో యథా,**
**హస్తే దీర్ఘగదాం వహ న్నతిరయా వజ్రీవ వజ్రం, మరుత్-**
**క్షిప్తం తూల మివోచ్చల న్నపి , కదాచి న్నిశ్చల స్తిష్ఠతి.** 361

నభః-సంస్థా, పతాకా, యథా, శశ్వత్, రోదసి, దృశ్యతే, ఖలు! = ఆకాశంలో ఉన్న జెండా లాగా, ఎప్పుడూ మింటనే కనబడుతున్నాడు గదా!

స-పక్షః, శైలః, యథా,అసౌ, ప్రతి-దిశమ్, చంక్రమణాని, కుర్వన్= రెక్కలున్న కొండలాగా,వీడు, అన్నివైపులకూ ఎగిరి దూకుతూ ఉన్నాడు.

వజ్రీ, వజ్రమ్, ఇవ, హస్తే, దీర్ఘ-గదామ్, వహన్ = ఇంద్రుడు వజ్రాయుధాన్ని పట్టుకొన్నట్లు, చేతిలో అంతపెద్ద గదను పట్టుకొని,

అతిరయా, క్షిప్తమ్, తూలమ్, ఇవ, ఉచ్చలన్, అపి = మహావేగంతో, గాలికి లేచిన దూదిపింజలాగా పైకెగురుతూ కూడా,

కదా,చిత్, నిః-చలః, తిష్ఠతి = ఒక్కొక్కసారి కదలిక లేకుండా ఉంటున్నాడు.

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**కృష్ణః** కిం నామ మవద మనయో స్తారతమ్యమ్? అముం జేతు మేక స్సకర ఏవోపాయో ఽస్తి, కింతు, మమాగ్రజః ప్రళయరుద్ర ఇవ భవిష్యతీతి నితాంతం బిభేమి. **(నిరూప్య)** కష్టం భో!

**బాహూ ప్రమర్దనపటూ శిథిలౌ, వివర్ణం**
**వక్త్రం చ తస్య, పదయో శ్చలనం చ మందమ్,**

**శ్రాంతో ఽవసీదతి ఫణీవ కరణ్డబద్ధః,**

**పశ్యాగ్రజం తవ , సుయోధన ముద్ధతం చ.** 362

**అనయోః, తారతమ్యమ్, అహమ్, అవదమ్, న,కిమ్? = వీళ్ళిద్దరికీ ఉన్న తేడా నేను చెప్పలేదూ !**

**అముమ్, జేతుమ్, ఏకః, సుకరః, ఉపాయః, ఏవ, అస్తి, కిమ్,తు = వీడిని గెలవటానికి ఒక సులభమైన ఉపాయమే ఉంది. కాని,**

**మమ, అగ్రజః, ప్రళయ-కాల-రుద్రః, ఇవ, భవతి, ఇతి, బిభేమి.= మా అన్న ప్రళయ రుద్రుడిలాగ ఔతాడేమోనని భయపడుతున్నా.**

**(నిరూప్య = చూసి, తెలుసుకొని)**

**కష్టమ్, భో! = అబ్బా! అపాయమయ్యా!**

**తస్య = ఆయనకు (భీముడికి)**

**ప్రమర్దన-పటూ, బాహూ, శిథిలౌ. = దెబ్బదీయటంలో ఆరితేరిన చేతులు వదులై వేలాడుతున్నాయి.**

**వక్త్రమ్ , చ, వివర్ణమ్. = ముఖం కూడ కళ తప్పింది.**

**పదయోః, చలనమ్, చ, మందమ్ = పాదాల కదలిక కూడ వేగంగా లేదు.**

**శ్రాంతః, కరణ్డ-బద్ధః,ఫణీ, ఇవ, అవసీదతి = అలసిపోయి, బుట్టలో కట్టుబడ్డ పాములాగ క్షీణించిపోతున్నాడు.**

**తవ, అగ్రజమ్, పశ్య = ( అలా ఉన్న ) నీ అన్నను చూడు.**

**ఉద్ధతమ్, సుయోధనమ్, చ, పశ్య . = ఉరకలువేస్తున్న సుయోధనుడినీ చూడు.**

***ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .***

**అర్జునః** **(సోద్వేగం)**క్షణాదూర్ధ్వం సర్వప్రయాసోఽస్మాకం వ్యర్థో భవిష్యతీవ. కిం కుర్మః! వాసుదేవ! నాయం సమయో విలంబస్య.

కిం ద్రోణస్య వధా దసత్యవచనై రప్య స్త్యకార్యం పరమ్?
నిస్సంకోచ మకుర్మ కింన తదపి, త్యక్త్వా యశోగౌరవే?
సీరీ కుప్యతి చే, త్ప్రణమ్య పదయోః కుర్యామ శాంతం తదా,
శీఘ్రం బ్రూహి కమప్యుపాయ మధునా యేనాగ్రజో జేష్యతి. 363

( స-ఉద్వేగమ్ = కలవరపాటుతో )

క్షణాత్, ఊర్ధ్వమ్, అస్మాకమ్, సర్వ-ప్రయాసః, వ్యర్థః, భవిష్యతి,ఇవ. = ఇంక ఒక్క క్షణంలో మన ప్రయాస అంతా వ్యర్థమయ్యేటట్లు ఉన్నది!

కిమ్, కుర్మః! వాసుదేవ! అయమ్, విలంబస్య, సమయః, న .= ఏం చేద్దాం ! కృష్ణా! ఇది ఆలస్యానికి సమయం కాదు.

అ-సత్య-వచనైః, ద్రోణస్య, వధాత్, అపి, అ-కార్యమ్, పరమ్, అస్తి, కిమ్ ? = అబద్ధాలు చెప్పి ద్రోణుడిని చంపటంకంటె కూడ, చేయరానిపని ఇంకొకటి ఉంటుందా?

యశః-గౌరవే, త్యక్త్వా, నిః-సంకోచమ్, తత్, అపి, అకుర్మ, కిమ్, న?= కీర్తినీ గౌరవాన్ని వదలివేసి, సంకోచం లేకుండ, దాన్నిగూడ చేయలేదా మనం ?

సీరీ, కుప్యతి, చేత్, తదా, పదయోః, ప్రణమ్య, శాంతమ్, కుర్యామ. = బలరాముడు కోపపడితే గనుక, అప్పుడు ఆయన కాళ్ళకు మొక్కి శాంతుణ్ణి చేద్దాం.

అధునా, అగ్రజః, యేన, జేష్యతి, (తమ్) ఉపాయమ్, కమ్, అపి, శీఘ్రమ్, బ్రూహి = ఇప్పుడు అన్న ఎట్లా గెలుస్తాడో, ఆ ఉపాయం ఏదైన, తొందరగా చెప్పు.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

కృష్ణః సమ్యగుక్తం. శృణు.

కృష్ణాప్రదర్శితనిజోరు మముం సభాయామ్,
భింద్యాం తవోరుయుగ మిత్యవద ద్ధి భీమః!
మార్గ స్స ఏవ సుగమో ఽ పి, గదారణే ఽ స్మిన్,

నాభే రధ స్తనుషి నైవహి తాడనీయమ్. 364
యుద్ధధర్మవిరుద్ధేనా-
ప్యుపాయేన హతో న చేత్,
జేష్యత్యేవైష , యుష్మాక-
మీశ్వర శ్చ భవిష్యతి. 365

సమ్యక్, ఉక్తమ్. శృణు. = బాగా అన్నావు. విను .

సభాయామ్, కృష్ణా-ప్రదర్శిత-నిజ-ఊరుమ్, అముమ్, = సభలో ద్రౌపదికి తన తొడచూపించిన వీడితో,

"తవ, ఊరు-యుగమ్, భింద్యామ్" ఇతి, భీమః, అవదత్, హి! = "నీ తొడలను విరుగకొడతా." అని భీముడు అన్నాడు గదా!

సః, ఏవ, సుగమః, మార్గః, అపి = అదే సులభమైన మార్గం గాని,

అస్మిన్, గదా-రణే, నాభేః, అధః, తనుషి, తాడనీయమ్, ఏవ, న, హి! = ఈ గదా యుద్ధంలో బొడ్డుకు కింది శరీరంమీద కొట్టనేకూడదు గదా!

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

యుద్ధ-ధర్మ-విరుద్ధేన, ఉపాయేన,అపి, హతః, న, చేత్ = యుద్ధధర్మానికి వ్యతిరేకమైన ఉపాయంతో నైనా సరే, వీడిని చంపకపోతే,

ఏషః, జేష్యతి, ఏవ. యుష్మాకమ్, ఈశ్వరః, చ, భవిష్యతి = వీడు గెలిచీ తీరతాడు, మీకు రాజూ ఔతాడు.

ఛందస్సు : అనుష్టుప్పు .

అర్జునః (ఊరుం ఘట్టయన్ భీమాయ ప్రదర్శయతి )

(ఊరుమ్, ఘట్టయన్, భీమాయ, ప్రదర్శయతి = తొడమీద కొట్టుకొంటూ భీముడికి

కనపడేటట్లు చేస్తాడు. )

**బలరామః** **(సక్రోధ ముత్థాయ)** రేరే పాపాత్మన్ ! వృకోదర! బలరామ ముపస్థితమపి న గణయన్, గదాయుద్ధే అధః కాయే న తాడయే దితి జానన్నపి కథ మూర్వో రతాడయః? తిష్ఠ రే తిష్ఠ. క్షత్రియ పాంసన! తవ శీర్ష మస్య ముసలస్య బలి ముపపాదయామి.

**(భీమం ప్రతి లంఘయితుముద్యుక్తః )**

(స-క్రోధమ్, ఉత్థాయ = కోపంతో లేచి)

రే, రే పాప-ఆత్మన్! వృకోదర! = ఒరేయ్! ఒరేయ్! పాపాత్మా! వృకోదరా!

ఉపస్థితమ్, బలరామమ్, అపి, న, గణయన్ = ఎదురుగా ఉన్న బలరాముడిని కూడ లెక్క చేయక,

గదా-యుద్ధే, అధః-కాయే, న, తాడయేత్, ఇతి, జానన్, అపి= గదాయుద్ధంలో బొడ్డుకు కింది శరీరం మీద కొట్టగూడదని తెలిసి కూడా,

ఊర్వోః, కథమ్, అతాడయః? = తొడల మీద ఎట్లా కొట్టావు?

తిష్ఠ, రే, తిష్ఠ. క్షత్రియ-కుల-పాంసన! = ఉండు రా, ఉండు. క్షత్రియుల కులంలో చెడ బుట్టిన వాడా !

తవ, శీర్షమ్, అస్య, ముసలస్య, బలిమ్, ఉపపాదయామి = నీ తలను ఈ ముసలానికి బలిగా ఇస్తాను.

*(ముసలం అంటే రోకలిలాగ ఉండే ఆయుధం. నాగలి, రోకలి, రెండూ బలరాముడికి ఆయుధాలు. అందుకే అతనికి హలి, హలాయుధుడు, సీరి, సీరపాణి, ముసలి, ముసలాయుధుడు, ముసలపాణి అనీ పేర్లు.)*

**కృష్ణః** **(నిగృహ్య)** అగ్రజ! కోయ మంధకోపః? తదాఘాత మూరౌ వా మధ్యే వా అపత దిత్యపరీక్ష్యైవ కుధ్యసి!

( నిగృహ్య = పట్టుకొని ఆపి )

అగ్రజ! కః, అయమ్, అంధ-కోపః! = అన్నా! ఏమిటీ, ఈ గుడ్డికోపం!

తత్,ఆఘాతమ్, ఊరౌ,వా, మధ్యే,వా, అపతత్,ఇతి, అ-పరీక్ష్య,ఏవ, క్రుధ్యసి!= ఆ దెబ్బ తొడలమీదనా నడుముమీదనా పడ్డది-అని సరిగా చూడకుండనే కోపపడుతున్నావు!

**బలరామః** కిం నామ! మధ్యే ఉపతత్? గదావిక్షేప మజానత ఇవ బోధయసి! యద్యపి గచ్ఛ, పశ్యామః.

**(పరిక్రామంతి)**

కిమ్, నామ! మధ్యే, అపతత్ ? = ఏమిటీ! నడుంమీద పడ్డదా?

గదా-విక్షేపమ్, అ-జానతః,ఇవ, బోధయసి! యది,అపి,గచ్ఛ,పశ్యామః!= గద వాటును గురించి తెలియనివాడికి చెప్పినట్లు చెపుతున్నావు! ఐనా, చూద్దాం, పద !

(ముందుకు నడుస్తారు.)

**(యవనికా ఉద్ధృతా. భగ్నోరుః పతితో దుర్యోధనో దృశ్యతే)**

(యవనికా, ఉద్ధృతా. భగ్న-ఊరుః, పతితః, దుర్యోధనః, దృశ్యతే = తెర లేస్తుంది. తొడలు విరిగి పడిపోయి ఉన్న దుర్యోధనుడు కనిపిస్తాడు.)

**బలరామః** సుయోధన! పాదాభ్యా ముత్తిష్ఠ.

సుయోధన! పాదాభ్యామ్, ఉత్తిష్ఠ! = దుర్యోధన! కాళ్ళమీద నిలబడు.

**దుర్యోధనః** **(యత్నతో నిశ్వసన్, ఊరూ నిర్దిశ్య, మూర్ఛాం గతః)**

(యత్నతః, నిశ్వసన్, ఊరూ , నిర్దిశ్య, మూర్ఛామ్, గతః = ప్రయత్నంమీద నిట్టూరుస్తూ, తొడలు చూపించి మూర్ఛపోతాడు. )

**బలరామః** కృష్ణ! అధునా కిం భాషసే?**(పరితో దృష్ట్వా)** క్వాసౌ పాపాత్మా? న దృశ్యతే!

కృష్ణ! అధునా, కిమ్, భాషసే! = కృష్ణా! ఇప్పుడేమంటావు ?

(పరితః, దృష్ట్వా = చుట్టూ చూసి)

క్వ, అసౌ, పాప-ఆత్మా? న, దృశ్యతే ! = ఎక్కడా, ఈ పాపాత్ముడు ? కనబడడు !

**భీమః** **(సంరబ్ధః ప్రవిశ్య)** అరే కౌరవజఘన్య! ద్విపాదపశో!

**భర్తారం కమపి వ్రజాన్య మధునా పంచ త్వదీశాః జితాః,**
**సౌశీల్యం నచ హీయతే తవ పున ష్షష్ఠా ద్ధవాత్ కేవలమ్,**
**ఇత్యుక్త్వా ద్రుపదాత్మజాం కులవధూం త్వం తత్ఫలం ప్రాప్తవాన్.**
**క్లేశానాం వ్రజ ధర్మజస్య నిరతం త్వత్కారితానా మిదం.** 366

**(వామపాదేన శిరసి తాడయతి)**

(సంరబ్ధః, ప్రవిశ్య = దూకుడుగా ప్రవేశించి )

అరే! కౌరవ-జఘన్య! ద్విపాదపశో! = ఒరేయ్! కౌరవాధమా! రెండుకాళ్ళ పశువా!

"త్వత్-ఈశాః, పంచ, జితాః . అధునా, అన్యమ్, కమ్, అపి, భర్తారమ్, వ్రజ." = "నీ భర్తలు ఐదుగురూ ఓడిపోయారు. ఇప్పుడు మరొకడిని ఎవడినైన భర్తగా చూసుకో."

" కేవలమ్, షష్ఠాత్, ధవాత్, తవ, సౌశీల్యమ్, న, చ, హీయతే, పునః" = "కేవలం ఆరో మొగుడి వల్లనే నీ పాతివ్రత్యం తగ్గిపోదు లే."

ఇతి, కుల-వధూమ్, ద్రౌపదీమ్, ఉక్త్వా, త్వమ్, తత్-ఫలమ్, ప్రాప్తవాన్ . = అని ఇంటి కోడలైన ద్రౌపదితో అని, నీవు దాని ఫలితం అనుభవించావు .

ధర్మజస్య, నిరతమ్, త్వత్-కారితానామ్, క్లేశానామ్, ఇదమ్, వ్రజ = ధర్మరాజుకు ఎప్పుడూ నువ్వు కల్గించిన కష్టాలకు దీనిని అనుభవించు .

*'దీనిని' అంటే, ఇప్పుడు చేయబోతున్న దానిని, కాలితో తలమీద తన్నటానిని.*
*తొడలు విరగగొట్టినదేమో ద్రౌపదీపరాభవానికి ప్రతీకారంగా, కాలితో తలమీద*
*తన్ని నదేమో ధర్మరాజును పొట్లు పరిచినందుకు, అని.*

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

(వామ-పాదేన, శిరసి, తాడయతి = ఎడమకాలితో తల మీద తంతాడు. )

**ధర్మరాజః** **(సత్వరం)** అహో! న ఖలు న ఖలు. భీమ విరమ. విరమ.

కియ దనుచితం దూష్య మకార్యం లాఘవ మిదమ్?

**(స-త్వరమ్ = తొందరతో )**

**అహో!న, ఖలు,న,ఖలు,భీమ! విరమ.విరమ.=అయ్యో! వద్దు,వద్దు, భీమా! ఆగు,ఆగు.**

**కియత్, న-ఉచితమ్, దూష్యమ్, అ-కార్యమ్, లాఘవమ్, ఇదమ్? = ఎంత తగనిది, తప్పు, చెయ్యగూడనిది, లేకి పని, ఇది!**

**బలరామః** **(తీవ్ర క్రోధేన)** కృష్ణ! అముం నీచ మధునాపి కథం క్షమిష్యే?

**శౌర్యాఢ్యో ధర్మ యుద్ధే యది కురునృపతిం హంతి చేత్, తన్న శోచ్యమ్,**

**యోద్ధుర్నాభేరధస్తాత్ కథమివ హి గదాసంగరే తాడనీయం?**

**నిర్మర్యాదః సమక్షం మయి సతిచ గదాయుద్ధధర్మం విలంఘ్య,**

**క్షుద్ర స్సప్రాణ ఏవ వ్రజతి కథ మసౌ, నైచ్య మేతచ్చ కృత్వా?** 367

**(తీవ్ర-క్రోధేన = ఎంతో కోపంతో)**

**కృష్ణ! అముమ్, నీచమ్, అధునా, అపి, కథమ్, క్షమిష్యే?= కృష్ణా! ఈ నీచుణ్ణి ఇప్పుడు కూడ ఎలా క్షమించేది ?**

**శౌర్య-ఆఢ్యః, ధర్మ-యుద్ధే, కురు-నృపతిమ్, యది, హంతి, చేత్ = శౌర్యంతో పైచేయి అయ్యి, ధర్మయుద్ధంలో దుర్యోధనుణ్ణి చంపితే గనుక,**

**తత్, న, శోచ్యమ్ = అది విచారించవలసినది కాదు.**

**గదా-సంగరే,యోద్ధుః,నాభేః, అధస్తాత్,కథమ్,ఇవ,హి,తాడనీయమ్?= గదాయుద్ధంలో, యోధుడి బొడ్డుకు కింద ఎలా కొట్టవచ్చయ్యా?**

**మయి, సమక్షమ్, సతి, చ, నిః-మర్యాదః, గదా-యుద్ధ-ధర్మమ్, విలంఘ్య = నేను కళ్ళముందు ఉండగా గూడ, మర్యాద లేకుండ, గదాయుద్ధ ధర్మాన్ని తప్పి,**

**ఏతత్, నైచ్యమ్, చ, కృత్వా, అసౌ, క్షుద్రః, స-ప్రాణః, ఏవ, కథమ్, వ్రజతి?= ఈ నీచపు**

పనిని కూడా చేసి, ఈ అల్లుడు ప్రాణాలతోటే ఎలా పోతాడు?

*ఛందస్సు: స్రగ్ధర . లక్షణం: మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*

**కృష్ణః** అగ్రజ! అనుచితే ప్యస్మిన్ కోస్య దోషః? బంధుత్వం తథా ఆస్తాం.

ద్రౌపదీ ప్రకృతివనితైవ భవతు వా. తర్హ్యపి,

**దుశ్శాసనేన వసనం హి రజస్వలాయాః**

**ఆకర్షితం సదసి , కిం క్షమసే త్వ మేతత్ ?**

**తస్యా యదర్శయ దసౌ నకి మూరు దేశ-**

**మస్మిన్ వసేతి ? తవ కింన రుషః పదం తత్?** 368

తదా భీమో ౽యం క్రుద్ధో౽పి అగ్రజాజ్ఞానిగళబద్ధ స్సన్ 'రే నీచ!

సంగరే గదయా తవోరూ భేత్స్యామీ' తి వచశ్శౌర్య మేవ

అదర్శయత్. అద్యతు క్రియాశౌర్యమ్.

**అగ్రజ! న-ఉచితే, అపి, అస్మిన్, అస్య, దోషః, కః ? = అన్నా! తగనిదే ఐనప్పటికీ, దీనిలో ఇతని తప్పేముంది ?**

**బన్ధుత్వమ్, తథా, ఆస్తామ్. ద్రౌపదీ, ప్రకృతి-వనితా, ఏవ, భవతు, వా. తర్హి, అపి = చుట్టరికాన్ని అలా ఉండనీ. ద్రౌపది సాధారణ స్త్రీయే కావచ్చు గాక! ఐతే మాత్రం,**

**రజస్వలాయాః, వసనమ్, సదసి, దుశ్శాసనేన, ఆకర్షయత్, హి! = రజస్వలగా ఉన్న ఆమె చీరను, కొలువులో దుశ్శాసనుడి చేత లాగించాడు గదా!**

**త్వమ్, ఏతత్, క్షమసే, కిమ్ ? = నువ్వు దీన్ని క్షమిస్తావా ఏం?**

**"అస్మిన్, వస." ఇతి, తస్యై, అసౌ, ఊరు-దేశమ్,అదర్శయత్, న, కిమ్ = "ఇక్కడ కూర్చో." అని ఆమెకు తన తొడ జూపించలేదా?**

**తత్, తవ, రుషః, పదమ్, కిమ్, న ? = అది నీకు కోపం వచ్చే విషయం కాదా**

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

తదా, అయమ్, భీమః, క్రుద్ధః, అపి, అగ్రజ-ఆజ్ఞా-నిగళ-బద్ధః, సన్ = అప్పుడు, ఈ భీముడు, కోపం వచ్చి కూడా, అన్నమాట అనే గొలుసులకు కట్టుబడి ఉండి,

"రే ! నీచ! సంగరే, గదయా, తవ, ఊరూ, భేత్స్యామి." ఇతి = "ఒరేయ్! నీచుడా! యుద్ధంలో గదతో నీ తొడలు విరగగొడతా. " అని

వచః-శౌర్యమ్, ఏవ, అదర్శయత్. = మాటల పరాక్రమం మాత్రం చూపించాడు.

అద్య,తు, క్రియా-శౌర్యమ్, అదర్శయత్ = ఇప్పుడేమో, క్రియలో పరాక్రమం చూపించాడు.

**బలరామః** ఊరుభంగ ఏవ ఏకో మహాన్ దోషః. స ఆస్తామ్. రాజ్ఞో మౌళౌ పదా తాడనం కియదనుచితం నీచకార్యం చ? తస్య కిం వదసి?

ఊరు-భంగః, ఏవ, ఏకః, మహాన్, దోషః. సః, ఆస్తామ్. = తొడలు విరగగొట్టటమే ఒక పెద్ద తప్పు . అది ఉండనీ.

రాజ్ఞః, మౌళౌ, పదా, తాడనమ్,కియత్, అనుచితమ్,నీచ-కార్యమ్? = రాజు తలమీద కాలితో తన్నటం, ఎంత తగనిపని? ఎంత నీచపు పని ?

తస్య, కిమ్, వదసి ? = దానికేమంటావు ?

**కృష్ణః** అగ్రజ!భవతు అనుచితం వా నీచం వా! తదపి తత్ప్రతిజ్ఞాయాః అంతర్గతమేవ భవతు.నవా, సుయోధనకృతానాం దుష్కార్యాణాం కతమస్మా దంశాదపి తత్ న్యూనతరమేవ. సమాసన్నో నను కలికాలః! ధర్మ శ్చతుష్పాదో న వర్తతే. తత్ మర్షయ, శామ్య.

అగ్రజ! న-ఉచితమ్, వా, నీచ-కార్యమ్, వా, భవతు = అన్నా! తగనిదో నీచపు పనో ఐతే కానీ!

తత్, అపి, తత్-ప్రతిజ్ఞాయాః, అంతః-గతమ్, ఏవ, భవతు= అదికూడ అతని ప్రతిజ్ఞ లోనిదే ఐ ఉంటుంది .

న, వా = కాకపోవచ్చు గాక!

సుయోధన-కృతానామ్, దుః-కార్యాణామ్, కతమస్మాత్, అంశాత్, అపి = దుర్యోధనుడు చేసిన పాడు పనులలో ఎన్నవ భాగం కంటే ఐనా గూడ

తత్, న్యూనతరమ్, ఏవ = అది తక్కువే.

కలి-కాలః, సమాసన్నః, నను! = కలికాలం దగ్గరకు వచ్చింది గదూ!

ధర్మః, చతుః-పాదః, న, వర్తతే. తత్, మర్షయ. శామ్య.= ధర్మం నాలుగు పాదాలతో నడవదు. కాబట్టి క్షమించు. శాంతించు .

**బలరామః** కృష్ణ! కిమహమవదం కౌరవస్తు ధర్మశీల ఇతి? కిం వాహ

మపశ్యం యుష్మాకం వా తస్య వా సర్వాణి దుష్కృతాని?

**(ధర్మజం ప్రతి)** ధర్మరాజ! గచ్ఛంతం మాం స్థాపయిత్వాపి,

అధర్మ మిదం ప్రాదర్శయః ఖలు!

**పశ్యత్యేవ హలాయుధే కిల గదాయుద్ధే కురూణాం ప్రభో**

**ర్నిర్భిద్యోరుయుగం చ,వాయుతనయో మౌళౌ పదాஉ_తాడయత్,**

**ఇత్థం మాం ప్రతి సావగర్హణవచో వ్యాఖ్యాయమానం జనైః,**

**శృణ్వ న్నారవిచంద్రవర్త్యపయశః శక్ష్యామి సోఢుం కథం?** 369

కృష్ణ! కౌరవః, తు, ధర్మ-శీలః, ఇతి, అహమ్, అవదమ్, కిమ్ ? = కృష్ణా! దుర్యోధనుడు మాత్రం ధర్మవంతుడని నేనన్నానా ఏం ?

యుష్మాకమ్, వా, తస్య, వా, దుః-కృత్యాని, సర్వాణి, అహమ్, అపశ్యమ్,కిమ్?= మీవి గాని, అతనివి గాని, పాడుపనులన్నీ నేను చూసానా ఏం?

(ధర్మజమ్, ప్రతి = ధర్మరాజుతో)

ధర్మరాజ! గచ్ఛంతమ్, మామ్, స్థాపయిత్వా, అపి, ఇదమ్, అ-ధర్మమ్, ప్రాదర్శయః, ఖలు ! = ధర్మరాజా! పోతూ ఉన్న నన్ను ఆపి మరీ ఈ అధర్మం చూపించావు గదా!

“హలాయుధే, పశ్యతి, ఏవ,కిల” = “ బలరాముడు చూస్తూ ఉండగానే అట!... ”

“వాయు-తనయః,గదా-యుద్ధే,కురూణాం, ప్రభోః,ఊరు-యుగమ్,నిర్భిద్య,చ=“భీముడు గదాయుద్ధంలో, కౌరవరాజు తొడలు విరగగొట్టి, ఇంకా...”

మౌళౌ, పదా, అతాడయత్ “ = తల మీద కాలితో తన్నాడు. ”

ఇత్థం, మాం, ప్రతి, జనైః, వ్యాఖ్యాయమానమ్,స-అవగర్హణ-వచః,శృణ్వన్= ఈ రకంగా నన్ను గురించి జనం చెప్పుకొనే నిందావాక్యం వింటూ,

ఆ-రవి-చంద్ర-వర్తి- అపయశః, కథం, సోఢుమ్, శక్ష్యామి ? = సూర్యచంద్రులున్నంత కాలం ఉండే అపకీర్తిని ఎట్లా సహించ గలను ?

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**కృష్ణః** కిమస్మి న్నపయశోనామ! పైతృష్వస్రీయాణా ముపకార మకరో దితి వక్ష్యంతి.

అస్మిన్, అప-యశః, నామ, కిమ్ ? ఇందులో అపకీర్తి అనేదేముంది ?

“పైతృష్వస్రీయాణామ్, ఉపకారమ్, అకరోత్.” ఇతి, వక్ష్యంతి = “మేనత్త కొడుకులకు ఉపకారం చేసాడు.” అంటారు.

**బలరామః** అలమలం. సర్వకపటోపాయానాం మూలకంద స్త్వం కరోష్యేవ. తదపర్యాప్త మితి కిం బలరామోఽపి మిళితవ్యః? హా దుర్యోధన!

అలమ్,అలమ్.సర్వ-కపట-ఉపాయానామ్,మూల-కందమ్,త్వమ్, కరోషి,ఏవ.=చాలు, చాలు! అన్ని మాయ ఎత్తుగడలకు తల్లివేరువై నీవు చేస్తూనే ఉన్నావు.

తత్, అ-పర్యాప్తమ్, ఇతి, కిమ్, బల-రామః, అపి, మిళితవ్యః ? = అది చాలదనా, బలరాముడు కూడ కలియవలసినది?

హా! దుర్యోధన! = అయ్యో ! దుర్యోధనా !

**కియద్భి ర్గురుపాయైర్న**
**పాణ్డవై స్త్వద్బలం హతమ్?**
**దుర్విధి ర్బలవా, నద్య**

**పశ్యతా కిం కృతం మయా?** 370

పాణ్డవైః,కియద్భిః, దుః-ఉపాయైః, త్వత్-బలమ్, హతమ్, ను! = పాణ్డవులు ఎన్ని కుట్రలతో నీ సైన్యాన్ని చంపారో !

దుః-విధిః, బలవాన్. = పాడు దైవం బలీయం.

అద్య, పశ్యతా, మయా, కిమ్, కృతమ్? = ఇప్పుడు చూస్తూ ఉండి నేనేం చేసాను?

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**(పునః క్రోధేన)** ధిక్! ఏతేషాం పాపానాం ముఖాన్యపి నైవ ద్రష్టవ్యాని. రే పాపిష్ఠ! వృకోదర! త్వా మనేన ముసలేన నిహత్య మమ దుర్యశో నిర్మూలయిష్యామి. తిష్ఠ.

(పునః, క్రోధేన = మళ్ళీ కోపంతో)

ధిక్! ఏతేషామ్, పాపానామ్, ముఖాని, అపి, ద్రష్టవ్యాని,న,ఏవ = ఛీ! ఈ పాపాత్ముల ముఖాలు కూడ చూడదగ్గవి కానేకావు.

రే! పాపిష్ఠ! వృకోదర! = ఒరేయ్! పాపిష్ఠుడా! భీమా!

అనేన, ముసలేన, త్వామ్, నిహత్య, మమ, దుః-యశః,నిర్మూలయిష్యామి.తిష్ఠ = ఈ రోకలితో నిన్ను చంపి, నా అపకీర్తిని పోగొట్టుకొంటాను. నిలు.

**భీమః** కిమేవ మస్థానే ఉద్ధత ముచ్చలసి!

**సదసి సంగర మూరువిదారణే**

**కృత మసౌ కురుతే కిమసార్థకమ్?**

**ముసల మస్తి మమేతి న సంభ్రమం**

**కురు, మమాపి గదాస్తి న కిం కరే?** 371

ఏవమ్, అస్థానే, ఉద్ధతమ్, ఉచ్చలసి , కిమ్ ? = ఇలా, అనవసరంగా, ఆరభటంతో ఎగిరి పడుతున్నావేం?

ఊరు-విదారణే, సదసి, కృతమ్, సంగరమ్ , అసౌ, అ-సార్థకమ్, కురుతే, కిమ్ ? = తొడలు విరగకొట్టే విషయంలోసభలో చేసిన ప్రతినను,వీడు వ్యర్థం చేస్తాడా ఏం?

"మమ, ముసలమ్, అస్తి." ఇతి సంభ్రమమ్, న, కురు.= " నాకు ముసలం ఉంది. " అని హడావిడి చెయ్యకు.

మమ, అపి, కరే, గదా, అస్తి, న, కిమ్ ? = నాకు మాత్రం చేతిలో గదా లేదా ఏం?

*ఛందస్సు : ద్రుతవిలంబితం . లక్షణం : న భ భ ర .*

*(దీనిలో మూడవదైన భగణాన్ని జగణంగా మారిస్తే ప్రియంవద అనే వృత్తం వస్తుంది.)*

**బలరామః** కిం నామ? యది మమ ముసలమస్తి తవ గదాస్తి నను?
ఆగచ్ఛ. పశ్య మమ ముసలస్య శక్తిం.

కిమ్, నామ! యది, మమ, ముసలమ్, అస్తి, తవ, గదా, అస్తి, నను! = ఏంటీ!! నాకు ముసలం ఉంటే నీకు గద ఉంది గదూ!

ఆగచ్ఛ. పశ్య, మమ, ముసలస్య, శక్తిమ్. = రా. చూడు, నా ముసలం శక్తిని.

**కృష్ణః** **(నిగృహ్య , అర్జునం ప్రతి జనాంతికం)** భీమో ఽయం ప్రశమిత మపి పునరుద్వేజయతి. కియానయం ప్రబలబలరామ ముసలాఘాతస్య?**(భీమం ప్రతి ప్రకాశం)** భీమసేన! నను శాంతో భవ! తవ రోషేణ చ , తవాగ్రజస్య శమేన చ వయం జీవితు మపి న శక్నుమః.

(నిగృహ్య, అర్జునమ్, ప్రతి, జనాంతికమ్ = ఆపి, అర్జునుడితో అతని కొక్కడికే వినబడేటట్లు .)

అయమ్, భీమః, ప్రశమితమ్, అపి, పునః, ఉద్వేజయతి. = ఈ భీముడు, శాంతించినవాణ్ణి మళ్ళీ రెచ్చగొడుతున్నాడు.

ప్రబల- బలరామ-ముసల-ఆఘాతస్య, అయమ్, కియాన్ ? = బలరాముడి భీకరమైన ముసలం దెబ్బకు ఇతనెంతవాడు ?

( భీమమ్, ప్రతి = భీముడితో )

భీమసేన! నను శాంతః, భవ! = భీమా! శాంతంగా ఉండవయ్యా!

తవ, రోషేణ, చ, తవ, అగ్రజస్య, శమేన, చ, వయమ్, జీవితుమ్, అపి,న, శక్నుమః = నీ కోపంతోను, మీ అన్న శాంతంతోను మేం బతకనైనా బతకలేకుండా ఉన్నాము.

యియాసు మాదా వరుణ త్సమర్చనై-
ర్యుధిష్ఠిరః కౌరవరాజదేశికమ్.
అయుక్తరోషోద్ధత వాగ్భి రేవ తమ్
పునస్త్వ మేవం నిరుణత్సి యాయినమ్. 372

కౌరవ-రాజ-దేశికమ్, యియాసుమ్ = దుర్యోధనుడి గురువును, పోవాలని అనుకొంటున్నవాడిని,

యుధిష్ఠిరః, ఆదౌ, సమర్చనైః, అరుణత్.= ధర్మరాజు మొదట్లో పూజలు చేసి ఆపాడు.

యాయినమ్, తమ్,పునః,త్వమ్,ఏవమ్=పోతూ ఉన్న ఆయనను,మరల నీవు ఇలా, అ-యుక్త-రోష-ఉద్ధత-వాగ్భిః, ఏవ, నిరుణత్సి = తగని కోపపు ఉద్రేకపు మాటలతోనే ఆపుతున్నావు!

*ఛందస్సు : వంశస్థం . లక్షణం : జ త జ ర .)*

**బలరామః** **(సరోషం)** సాధ్వవదః. సత్యమేవ. యుష్మాకం వర్తన మజానతః పాపసమాజే ఽస్మిన్ స్థితస్య మమైవ దోషః. **(నిష్క్రాంతః )**

(స-రోషమ్ = రోషంగా )

సాధు, అవదః. సత్యమ్, ఏవ. = బాగా చెప్పావు! నిజమే.

యుష్మాకమ్,వర్తనమ్,అ-జానతః,అస్మిన్, పాప-సమాజే,స్థితస్య, మమ,ఏవ,దోషః= మీ నడవడి తెలియక, ఈ పాపిష్ఠివాళ్ళ గుంపులో నిలిచిన నాదే తప్పు.

(నిష్క్రాంతః = నిష్క్రమిస్తాడు. )

దుర్యోధనః (సంజ్ఞాం లబ్ధ్వా) హా బలరామ! ధర్మవర్తిన్! తవాపి ప్రత్యక్షం
కిమిద మన్యాయ్య మభవత్?
ఊర్ధ్వాంగరక్షణపరో ప్యధరాంగ రక్షాం
కర్తుం న కిం ప్రభు రహం, త్వమసీతి నో చేత్?
విశ్వాసిత స్త్వయి గదారణధర్మవిజ్ఞే ,
హా వంచిత స్త్వదనుజేన, మయా సహ త్వమ్. 373

(సంజ్ఞాం, లబ్ధ్వా =స్పృహలోనికి వచ్చి )
హా! బలరామ! ధర్మవర్తిన్! = అయ్యో! బలరామా! ధర్మవర్తీ!
తవ, ప్రత్యక్షమ్, అపి, ఇదమ్, అన్యాయ్యమ్, అభవత్, కిమ్ ? = నీ కళ్ళ ముందు గూడ ఈ అన్యాయపు పని జరిగిందేమిటీ!

త్వమ్, అసి, ఇతి, న, చేత్ = నీవు ఉన్నావు గదా, అని కాకపోతే,
ఊర్ధ్వ-అంగ-రక్షణ-పరః,అపి = పై సగం దేహాన్ని కాచుకొంటూ ఉండి కూడా ,
అధర-అంగ-రక్షామ్,కర్తుమ్, అహమ్, న,ప్రభుః,కిమ్?= నేను కింది శరీరానికి కాపు పెట్టుకోవటానికి చేతకాని వాడనా?
గదా-రణ-ధర్మ-విజ్ఞే, త్వయి, విశ్వాసితః = గదా యుద్ధపు ధర్మం తెలిసిన నీ మీద నమ్మకం పెట్టుకొన్నాను.
హా! త్వత్-అనుజేన, వంచితః, మయా, సహ, త్వమ్ = అయ్యో! నీ తమ్ముడిచేతిలో మోసపోయా. నాతో పాటు నువ్వు మోసపోయావు.
నీ తమ్ముడితోపాటు నేనూ నిన్ను వంచించాననే అర్థం కూడ వస్తుంది. ఆ రక్షణ ఏదో నేనే చేసుకొని ఉంటే నీకు ఈ గొడవ రాకనే పోవును గదా అని.
*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

భీమః (పున స్తాడయితు మిచ్ఛతి )

(పునః, తాడయితుమ్, ఇచ్ఛతి = మళ్ళీ తన్నబోతాడు. )

ధర్మరాజః (నివార్య, విషణ్ణః) నఖలు, నఖలు. అకార్యమిదం

సంమతం వా నవా లోకై-

స్త్వద్వృత్తం సాధు వా న వా,

నిర్వర్తితప్రతిజ్ఞస్య

కస్మా ద్దౌష్ట్యం పున స్తవ? 374

(నివార్య, విషణ్ణః = వారించి, బాధతో )

న, ఖలు, న, ఖలు . అ-కార్యమ్, ఇదమ్ = వద్దు వద్దు సుమా! చెయ్యగూడని పని ఇది.

త్వత్-వృత్తమ్, సాధు, వా, న, వా, లోకైః, సంమతమ్, వా, న, వా. = నువ్వు చేసిన పని మంచిదే కానీ, చెడ్డదే కానీ. జనం మెచ్చనీ, మెచ్చకపోనీ.

నిర్వర్తిత-ప్రతిజ్ఞస్య, తవ, దౌష్ట్యమ్, కస్మాత్, పునః = చేసిన ప్రతిజ్ఞలను నెగ్గించుకొన్న నీకు చెడుగుతనం ఎందుకు ఇంక ?

*ఛందస్సు : అనుష్టుప్పు .*

అన్యాలభ్యమహాశ్రియా విలసితం చైకాదశాక్షౌహిణీ

నాథం, సర్వవిధైర్విపన్న, మసమాం దుఃస్థా మవస్థాం గతం,

శోచ్యం నార్హసి గర్హితుం, రిపురపి జ్ఞాతిస్తు పూజ్యః సదా,

భూభృన్మౌళిపదావతాడన మిదం కిం రోచతే పశ్యతామ్? 375

అన్య-అ-లభ్య, మహా, శ్రియా, విలసితమ్,చ = మరెవ్వరికీ అందరాని గొప్ప సంపదలతో వెలిగిన వాడిని,

ఏకాదశ-అక్షౌహిణీ-నాథమ్ =పదకొండు అక్షౌహిణుల సేనకు అధిపతినీ,

సర్వ-విధైః, విపన్నమ్, అ-సమామ్, దుస్స్థామ్, అవస్థామ్, గతమ్ = అన్నివిధాలా నాశనమైనవాడిని, పోలికపెట్టలేనంత దుర్దశ పాలైన వాడిని,

శోచ్యమ్ = జాలిచూపించ వలసిన వాడిని,

గర్హితుమ్, న, అర్హసి = నీవు అవమానించ గూడదు .

రిపుః, అపి, జ్ఞాతిః, తు, సదా, పూజ్యః = = శత్రువైనా సరే, దాయాది మాత్రం ఎప్పుడూ మర్యాద ఇవ్వ వలసిన వాడే.

భూ-భృత్-మౌళి-పద-అవతాడనమ్, ఇదమ్, పశ్యతామ్, రోచతే, కిమ్ ? = ఒక రాజు తలమీద కాలితో తన్నటం – ఇది చూసేవాళ్ళకు నచ్చుతుందా!

(అక్షౌహిణి అంటే, 21870 రథాలూ, 21870 ఏనుగులూ, 65610 గుర్రాలూ, 109350 కాల్బలమూ ఉన్న సైన్యం. కౌరవులకు 11 అక్షౌహిణుల సేన , పాండవులకు 7 అక్షౌహిణుల సేన ఉన్నది. )

*ఛందస్సు : శార్దూలం. లక్షణం : మ స జ స త త గ .*

అనుజ! అన్యచ్చ.  
కాలేన కర్మణాస్మాక-  
మేతావ ద్విధి కల్పితమ్,  
న చేత్, కోహ మయం కశ్చ?  
కిం భేదోస్తి తవావయోః? 376

అనుజ! అన్యత్, చ = తమ్ముడూ! ఇంకొక మాట కూడ .

కాలేన, కర్మణా, అస్మాకమ్, ఏతావత్, విధి-కల్పితమ్ = కాలం వలన,కర్మ వలన, మనకు దైవం ఇంత చేసింది .

న, చేత్, అహమ్,కః, అయమ్, కః,చ? ఆవయోః, తవ, భేదః, అస్తి, కిమ్?= లేకపోతే, నేనెవరు? ఇతడెవరు ? మా ఇద్దరిమధ్య నీకు భేదం ఉంటుందా?

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**భీమః** అగ్రజ! అముం దుష్టం కిం కృత్వాపి పాపం న వ్రజేయమ్. అథవా, భవతు, నరకమేవ గమిష్యామి. హే కర్మసాక్షిన్! పంచభూతాని! శృణుత.

అగ్రజ! అముమ్, దుష్టమ్, కిమ్, కృత్వా, అపి, పాపమ్, న, వ్రజేయమ్. = అన్నా! ఈ పాపిని ఏం చేసినా కూడా నేను పాపాన పోను.

అథ, వా, భవతు, నరకమ్, ఏవ, గమిష్యామి = లేదా, ఐతే కానీ, నరకానికే పోతా.

హే! కర్మ-సాక్షిన్! పంచ-భూతాని! శృణుత .= ఓ సూర్యదేవా! పంచ భూతాల్లారా ! వినండి .

**సాధ్వీం కృష్ణాం సభాయాం శ్రుతికటువచనై ర్బంధకీ త్యుక్తవాన్ యః,**
**వాసాం స్యాకర్షయిత్వా ప్యదిశ దిహవసే త్యూరుదేశం మదాంధ్యాత్,**
**నీచో దుర్యోధనో౽సౌ యుధి మమ గదయా పాతితో హ్లాదయన్ మాం,**
**న్యాయ్యం వాస్యా న్నవా స్యా, దభిమత ఇహ మే నాకవ న్నారకో౽పి** 377

సాధ్వీమ్, కృష్ణామ్, సభాయామ్, శ్రుతి-కటు-వచనైః,బంధకీ, ఇతి, యః, ఉక్తవాన్= పతి వ్రత ఐన ద్రౌపదిని, సభలో, వినరానిమాటలతో,“బంధకి”(జారిణి)అని ఎవడు అన్నాడో,

వాసాంసి, ఆకర్షయిత్వ, అపి, మద-ఆంధ్యాత్ = చీరలు లాగించి, అంతటితో ఆగక, పొగరుతో కన్నుగానక,

“ఇహ, వస.” ఇతి ఊరు-దేశమ్, యః, అదిశత్ = “ఇక్కడ కూర్చో” అని ఎవడు తొడ చూపించాడో,

అసౌ, నీచః, దుర్యోధనః = ఆ నీచుడైన దుర్యోధనుడు,

మామ్, హ్లాదయన్, యుధి, మమ, గదయా, పాతితః =నన్ను సంతోషపరుస్తూ, యుద్ధంలో నా గద దెబ్బకు పడిపోయాడు.

న్యాయ్యమ్, స్యాత్, వా, న, స్యాత్, వా . = న్యాయబద్ధం కానీ, లేక, కాకపోనీ.

ఇహ, మే, నారకః, అపి, నాకవత్, అభిమతః = ఈ విషయంలో నాకు నరకమైనా సరే స్వర్గం లాగ అంగీకృతమే.

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం: మ ర భ న య య య . 7, 7, 7 ల తర్వాత యతులు.*

ధర్మరాజః (సుయోధనం పరిష్వజ్య) వత్స! సుయోధన!

యదద్య భీమః కృతవా నయుక్తం
సహస్వ త, న్మా భజ తాత ఖేదం.
క్షమస్వ దోషం తవ సోదరస్య
న ముచ్యతే కర్మఫలేన కోపి. 378
ఆబాల్యమాలంబితలోభ దుర్మద-
స్పర్ధాగ్రహాణాం పరిణామ ఏష తే,
అలంఘనీయే ఖలు కాలకర్మణీ,
దదాతి కాలః కృతకర్మణాం ఫలమ్. 379

( సుయోధనమ్, పరిష్వజ్య = దుర్యోధనుణ్ణి చేతులలోకి తీసుకొని )

వత్స! సుయోధన! = నాయనా! సుయోధనా!

అద్య, భీమః, యత్, అ-యుక్తమ్, కృతవాన్, తత్, సహస్వ. = ఇప్పుడు భీముడు చేసిన తగనిపనిని సహించు.

ఖేదమ్, మా. భజ, తాత ! = బాధపడకయ్యా!

తవ, సోదరస్య, దోషమ్, క్షమస్వ. = నీ సోదరుడి తప్పును క్షమించు.

కః, అపి, కర్మ-ఫలేన, ముచ్యతే = ఎవ్వడు గూడ, కర్మఫలం నుంచి తప్పించుకోలేడు.

*ఛందస్సు : ఉపేంద్రవజ్ర . లక్షణం : జ త జ గ గ .*

ఏషః, తే = ఇది నీకు,

ఆ-బాల్యమ్,ఆలంబిత-లోభ-దుర్మద-స్పర్ధా-ఆగ్రహాణామ్,పరిణామః =చిన్నప్పటినుండి నీవు అవలంబించిన కక్కురితి, పొగరు, పంతం, పట్టుదలల ఫలితం

కాల-కర్మణీ, అలంఘనీయే, ఖలు! = కాలం కర్మ అనే రెండు, దాటజాలనివి కదా!

కృత-కర్మణామ్, ఫలమ్, కాలః, దదాతి = చేసుకొన్న కర్మలకు ఫలాన్ని కాలం ఇస్తుంది.

*ఛందస్సు: ఉపజాతి. 1, 2 పాదాలు ఇంద్రవంశం – త త జ ర , 3, 4 పాదాలు వంశస్థం – జ త జ ర .*

**అర్జునం**

దుర్యోధన! మా ఖిద్యస్వ. త్వమేవ యథార్థసుకృతీ.
నష్టప్రియాసు రుదతీషు చ నిందికాసు (నిందయా నః)
యుష్మద్వధూషు, ధరణీనిరయా త్సుఖా న్నః ;
నాకో వరం స హి, హితైః సహ భోక్ష్యసే యమ్ ;
కిం వైభవం భవతి త ద్యదబంధుభోగ్యమ్? 380

దుర్యోధన! మా, ఖిద్యస్వ . యథార్థ-సుకృతీ, త్వమ్, ఏవ . = దుర్యోధనా! బాధ పడకు. నిజమైన అదృష్టవంతుడివి నీవే!

నష్ట-ప్రియాసు, యుష్మత్-వధూషు, రుదతీషు, చ, నిందికాసు, =భర్తలు చనిపోయి మీ భార్యలు ఏడుస్తూ తిడుతూ ఉండగా ( నః,నిందయా= మా నిందతో),

ధరణీ-నిరయాత్, నః సుఖాత్ = భూలోకనరకమైన మా సుఖం కంటె,

హితైః, సహ, యమ్, భోక్ష్యసే, సః, నాకః, వరమ్, హి = కావలసినవాళ్ళతో కలసి ఏ స్వర్గాన్ని అనుభవించబోతున్నావో ఆ స్వర్గం మేలు గదా!

యత్, అ-బంధు-భోగ్యమ్, తత్, వైభవమ్, భవతి, కిమ్ ? = ఏది బంధువులకు అనుభవించరానిదో అది వైభవం ఔతుందా ?

*(లేదా, " అ-బంధు-భోగ్యమ్ = " బంధువులు లేని వాళ్ళు అనుభవించేది. " అని*

*కూడ చెప్పవచ్చు. )*

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

కృష్ణః ధర్మజ! ఫల్గున! కి మిద మకాణ్డపరిదేవనం ?

**జితేష్టా సర్వోర్వీ, శమితమధునా వైరమఖిలమ్,**

**విషీదంతః కస్మా న్నిహతరిపవో మోదసమయే?**

**వినా యుద్ధం బంధుక్షయ మపి కథం శత్రుహననం?**

**న చ ప్రాప్యం రాజ్యం భవదభిమతేనైవ విధినా.** 381

ధర్మజ! ఫల్గున! ఇదమ్, అ-కాణ్డ-పరిదేవనమ్, కిమ్? = ధర్మజా! అర్జునా! ఈ కారణం లేని ఏడుపు ఏమిటి ?

ఇష్టా, ఉర్వీ, సర్వా, జితా = కోరుకొన్న భూమి/రాజ్యం అంతా గెలుచుకొన్నారు.
అధునా, వైరమ్, అఖిలమ్, శమితమ్. = ఇప్పుడు పగ పూర్తిగా చల్లారింది.
నిహత-రిపవః, మోద-సమయే, కస్మాత్, విషీదంతః ? = శత్రువులను చంపేసిన మీరు, సంతోష సమయంలో, ఎందుకు దుఃఖిస్తున్నారు ?
యుద్ధమ్, బంధు-క్షయమ్, అపి, వినా,శత్రు-హననమ్,కథమ్?= యుద్ధమూ, బంధువుల చావూ లేకుండ, శత్రువులను చంపటం ఎట్లా?
భవత్-అభిమతేన, విధినా, ఏవ, రాజ్యమ్, న, ప్రాప్యమ్, చ = మీకు నచ్చిన పద్ధతిలోనే రాజ్యం రాదు కూడ.

*ఛందస్సు : శిఖరిణి . లక్షణం : య మ న స భ ల గ . 6 తర్వాత యతి.*

దుర్యోధనః **(కృష్ణం తీక్ష్ణ మాలోకయన్)** అరే కపటిన్ !

**కృతపాపానాం పశ్చా-**

**త్తపతః పార్థాన్ విగర్హసే రే త్వమ్!**

**హేతో రస్య కథం తవ**

సంతాపో నాస్తి కంసదాససుత! 382

(కృష్ణమ్, తీక్ష్ణమ్, ఆలోకయన్ = కృష్ణుణ్ణి చురచుర చూస్తూ)

అరే! కపటిన్! = ఒరేయ్ ! మాయగాడా !

కృత-పాపానామ్, పశ్చాత్తపతః, పార్థాన్, విగర్హసే, రే, త్వమ్ ! = చేసిన పాపాలకు పశ్చాత్తాపపడే పాండవులను నిందిస్తావారా నీవు!

కంస-దాస-సుత! అస్య, హేతోః, తవ, సంతాపః, కథమ్, న, అస్తి? = కంసుడి బానిస కొడుకా! దీనికి కారణమైన నీకు బాధ ఎట్లా లేదురా ?

*ఛందస్సు : ఆర్య (గీతి)*

కిం నాహమపశ్యం తవ జ్ఞాపనం చ భీమాయ ఫల్గునస్య
సూచనాం చ?

తవ, జ్ఞాపనమ్, చ, భీమాయ, ఫల్గునస్య, సూచనామ్, చ, అహమ్, అపశ్యమ్, న, కిమ్ ? = నువ్వు గుర్తు చెయ్యటమూ, భీముడికి అర్జునుడు సైగ చెయ్యటమూ నేను చూడలేదా ఏం?

భీమే హతే ఽ పి యుధి, ధర్మజ మేవ భూపం
కర్తుం త్వయా ప్రథమ మేవ సునిశ్చితం హి; (...మయా... )
కౌటిల్య మద్య విదితం, విదితా తవేర్ష్యా,
జ్ఞాతా స్ఫుటం ఖలు ఖల ! త్వదధీనతైషామ్! 383

యుధి, భీమే, హతే, అపి = యుద్ధంలో భీముడు చనిపోయినా గాని,

ధర్మజమ్, ఏవ, భూపమ్, కర్తుమ్, త్వయా ప్రథమమ్, ఏవ, సునిశ్చితమ్, హి = ధర్మరాజునే రాజుగా చేయాలని నీవు ముందే దృఢంగా నిశ్చయించుకొన్నావుసుమా!

ధర్మజమ్, ఏవ, భూపమ్,కర్తుమ్, త్వయా, ప్రథమమ్, ఏవ, సు-నిశ్చితమ్,చ = ధర్మ

రాజునే రాజును చెయ్యటానికి నీవు ముందే దృఢంగా నిర్ణయించుకొన్నావు సుమా!

అద్య, తవ, కౌటిల్యమ్, చ, విదితమ్. తవ, ఈర్ష్యా, విదితా = ఈనాడు  నీ మోసకారితనమూ తెలిసింది, నీ అసూయా తెలిసింది.

ఖల! ఏషామ్, త్వత్-అధీనతా,  స్ఫుటమ్, జ్ఞాతా,ఖలు! = నీచుడా!  వీళ్ళు నీ వశంలో ఉండటం స్పష్టంగా తెలిసిపోయింది  కదా!

*ఛందస్సు : వసంతతిలక .  లక్షణం :  త భ జ జ గ గ .*

*( ఇక్కడ మూలనాటకంలో, 'ఎటులైనస్ ధర ధర్మపుత్రకునిచే నేలింపగా నుంటి మ, త్పటుశక్తిన్ బవమానసూనుడు గతప్రాణుండు గానీ...'  అని ఉన్నది. ఇక్కడ '  ఉంటి' అనే క్రియకు అన్వయం, మధ్యమపురుషగాను ఉత్తమపురుషగాను కూడ, రెండు రకాలుగా వీలౌతున్నది గనుక, రెండవ అన్వయానికి సరిపోవాలంటే, '...మయా...' )*

లజ్జాపరిత్యాగేన న మామేవ జగత్త్రితయమపి జేతుం శక్యతే.కో న జానాతి తవ దుష్కృతాని?అనాయుధగ్రహణప్రతిజ్ఞాబద్ధోఽపి, పితామహవిక్రమవిభ్రాంత శ్చక్ర మధారయః. శిఖణ్డినః పరతో బీభత్సుం స్థాపయిత్వా తేన పితామహమపాతయః.  ధర్మజేన అసత్యం వాదయిత్వా ద్రోణమఘాతయః. నిర్లజ్జం శవకణ్ఠం ఛిందతి పార్షతే, పశ్యన్నపి తూష్ణీం స్థితః. అన్యేన యుధ్యమానస్య భూరిశ్రవసో బాహుం దూరా దర్జునేన అత్రోటయః మహీనిమగ్న రథచక్రోత్కర్షణక్లేశవికలం కర్ణం హంతు మనిచ్ఛంతం రణధర్మ ద్రోహభీతం ఫల్గునం ప్రాచోదయః . అధునైకాకినం మాం హంతు మపి ధర్మమార్గేణాశక్తః  కపటోపాయేనైవ అపాతయః. ఏవంవిధ వృత్తోఽపి నిస్సంకోచం తిష్ఠసి. ధిక్ త్వాం అధర్మం మూర్తీభూతం!

లజ్జా-పరిత్యాగేన, మామ్, ఏవ, న. జగత్-త్రితయమ్, అపి, జేతుమ్,శక్యతే = సిగ్గును వదలితే, నన్ను మాత్రమే కాదు, మూడు లోకాలనైనా గెలువవచ్చు.

తవ, దుః-కృతాని, కః, న, జానాతి ? = నీ పాడు పనులు ఎవడికి తెలియదు?

న-ఆయుధ-గ్రహణ-ప్రతిజ్ఞా-బద్ధః,అపి=ఆయుధం పట్టగూడనే ప్రతిజ్ఞకు కట్టుబడి కూడ, పితామహ-విక్రమ-విభ్రాంతః, చక్రమ్, అధారయః = తాత పరాక్రమానికి దిక్కుతోచక, చక్రం పట్టావు.

శిఖణ్డినః, పరతః, బీభత్సుం, స్థాపయిత్వా, తేన, పితామహమ్, అపాతయః. = శిఖండికి వెనుక అర్జునుడిని నిలబెట్టి, వాడితో తాతను పడగొట్టించావు.

ధర్మజేన, అసత్యం, వాదయిత్వా , ద్రోణమ్, అఘాతయః. = ధర్మరాజుతో అబద్ధం చెప్పించి, ద్రోణుడిని చంపించావు.

పార్షతే, నిః-లజ్జం, శవ-కణ్ఠం, ఛిందతి, పశ్యన్, అపి, తూష్ణీం, స్థితః. = ధృష్టద్యుమ్నుడు సిగ్గుమాలి శవం కంఠం నరుకుతుంటే, చూస్తూ కూడా ఊరకున్నావు.

అన్యేన, యుధ్యమానస్య, భూరిశ్రవసో, బాహుం, దూరాత్, అర్జునేన, అత్రోటయః = వేరొకరితో పోరుతున్న భూరిశ్రవస్సు చేతిని దూరంనుండి అర్జునుడితో నరకించావు.

మహీ-నిమగ్న-రథ-చక్ర-ఉత్కర్షణ-క్లేశ-వికలం, కర్ణం, హంతుమ్ = నేలలో దిగబడ్డ రథచక్రాన్ని పైకి లాగుకొంటూ ఇబ్బంది పడుతున్న కర్ణుడిని చంపటానికి,

రణ-ధర్మ-ద్రోహ-భీతం, న-ఇచ్ఛంతం, ఫల్గునం, ప్రాచోదయః = యుద్ధధర్మానికి ద్రోహం చేయ జంకి ఇష్టపడని అర్జునుడిని పురికొలిపావు .

అధునా, ఏకాకినం, మాం, హంతుమ్, అపి = ఇప్పుడు, ఒంటరినైన నన్ను చంపటానికి కూడా,

ధర్మ-మార్గేణ-అ-శక్తః, కపట-ఉపాయేన, ఏవ, అపాతయః. = ధర్మమార్గంలో చేతకాక, మోసం తోనే పడగొట్టించావు.

ఏవం-విధ-వృత్తః, అపి, నిః-సంకోచం, తిష్ఠసి = ఇలాంటి ప్రవర్తన ఉన్న వాడవై కూడ, సిగ్గు లేకుండా ఇక్కడ ఉన్నావు.

ధిక్ త్వాం అధర్మం మూర్తీభూతం! = ఛీ! రూపెత్తిన అధర్మానివి నీవు!

కృష్ణః (సస్మితం) దుర్యోధన! అధునాపి మౌఢ్యం న త్యజసి.

**తవ కర్మణః ఫలమిదం,**

**కోహం కర్తుం? నిమిత్తమాత్ర మిహ.**

**పాకారే రపి పాపం**

**సర్వఘ్నం భవతి, తీర్యతే నో తత్.** 384

(స-స్మితమ్ = చిరునవ్వుతో )

దుర్యోధన! అధునా, అపి, మౌఢ్యమ్, న, త్యజసి ! = దుర్యోధనా! ఇప్పటికీ నీ మూఢత్వాన్ని వదలటం లేదే!

ఇదమ్, తవ, కర్మణః, ఫలమ్ = ఇది నీ కర్మకు ఫలితం.

ఇహ, నిమిత్త-మాత్రమ్, కర్తుమ్, అహమ్, కః ? = దీనిలో నిమిత్తమాత్రుడను. చేయటానికి నేనెవడను?

పాక-అరేః, అపి, పాపమ్, సర్వ-ఘ్నమ్, భవతి. తత్, నో, తీర్యతే = ఇంద్రుడికైనా సరే, పాపం అనేది సర్వనాశనం చేస్తుంది. అది తప్పించుకోలేనిది.

*ఛందస్సు : ఆర్య (గీతి)*

త్వమపి యావచ్ఛక్తి దుష్కృతాన్యకరోః. భీమేన విషాన్నం ఖాదయిత్వా తం ప్రసుప్తం విషోరగై ర్దంశయిత్వా పాశై ర్బద్ధ్వా నద్యా మపాతయః. సపుత్రాం కుంతీం లాక్షాగృహే నిక్షిప్య గృహ మదాహయః. పూర్ణసదసి పాంచాలరాజతనయాయాః వాసాంసి దుశ్శాసనే నాపాహారయః. ద్యూతక్రీడాసక్త మపి ద్యూతనైపుణ్య హీనం ధర్మనందనం మాయాద్యూతవిశారదేన తవ మాతులేన అఖేలయః. కాంతారే వసంతీ మేకాకినీం సోదరీభావాం ద్రౌపదీ మపమంతు ముద్యుక్తమపి తవ భావుకం జయద్రథ ముపైక్షథాః.

అభిమన్యుమేకం బాలం శ్రాంతం బహుభిర్మహారథై

రయోధయ శ్చ. కిం న స్మరసి?

త్వమ్, అపి, యావత్-శక్తి, దుః, కృతాని, అకరోః. = నువ్వు కూడా, చేతనైనంత మేర పాపాలు చేసావు.

భీమేన,విష-అన్నం,ఖాదయిత్వా తం, ప్రసుప్తం, విష-ఉరగైః, దంశయిత్వా=భీముడిచేత విషం కలిపిన అన్నం తినిపించి, నిద్రపోయినవాదిని పాములతో కరపించి,

పాశైః, బద్ధ్వా, నద్యామ్, అపాతయః = తాళ్ళతో కట్టి నదిలో పడవేసావు.

*చిన్నతనంలో, భీముడిని చంపటానికి దుర్యోధనుడు చాలా రహస్యప్రయత్నాలు చేసాడు. వాటిని కృష్ణుడు ఇక్కడ చెప్పుతున్నాడు.*

స-పుత్రాం, కుంతీం, లాక్షా-గృహే, నిక్షిప్య, గృహమ్, అదాహయః. = కొడుకులతోపాటు కుంతిని లక్క ఇంట్లో పెట్టి, ఇల్లు తగలపెట్టించావు.

*దుర్యోధనుడు పాండవులను చంపటానికి చేసిన ప్రయత్నాలలో లక్క ఇల్లు ముఖ్యమైనది. పురోచనుడు అనే వాడి చేత వారణావతనగరంలో ఒక లక్క ఇంటిని కట్టించి, తన తండ్రిచేత ఏదో వంక మీద పాండవులను అక్కడకు చేర్చాడు. ఆ విషయమంతా విదురుడు పాండవులకు ముందే చెప్పి ఉంచాడు. అదను చూసి పురోచనుడు ఆ ఇంటిని కాల్చి పాండవులను చంపవలసి ఉండగా, భీముడే ఒక రాత్రి లక్క యింటికి నిప్పుపెట్టి, తాము ముందే సిద్ధంగా ఉంచుకొన్న సొరంగం ద్వారా తనవాళ్ళందరితో బయటపడ్డాడు.*

పూర్ణ-సదసి, పాంచాల-రాజ-తనయాయాః, వాసాంసి, దుశ్శాసనేన, అపాహారయః = నిండుకొలువులో, పాంచాలరాజు కూతురి చీరలను దుశ్శాసనుడిచేత లాగించావు.

ద్యూత-క్రీడా-ఆసక్తమ్, అపి, ద్యూత-నైపుణ్య-హీనం, ధర్మనందనం = జూదం అంటే ఆసక్తి ఉన్నవాడైనా ఆ ఆటలో నైపుణ్యం లేని ధర్మరాజును,

మాయా-ద్యూత-విశారదేన, తవ, మాతులేన, అఖేలయః = మాయ జూదంలో మేటి ఐన నీ మామతో ఆడించావు.

*కౌరవసభలో ద్యూతం జరిగేటప్పుడు, ధర్మరాజుతో దుర్యోధనుని మారుగా శకుని ఆడుతూ పాచికలు వేసి, అన్ని పందెములూ గెలిచాడు.*

ఏకాకినీం, కాంతారే, వసంతీమ్, సోదరీ-భావాం, ద్రౌపదీమ్= ఒంటరిగా అడవిలో ఉన్నదానిని, చెల్లెలు వరసైన దానిని, ద్రౌపదిని,

అవమంతుమ్, ఉద్యుక్తమ్,అపి, తవ,భావుకం,జయద్రథమ్,ఉపైక్షథాః = అవమానించ పూనుకొన్నవాడైనా, నీ బావమరది జయద్రథుడిని, ఉపేక్షించావు.

*పాండవులు వనవాసకాలంలో ద్వైతవనంలో ఉండేటప్పుడు ఆశ్రమంలో ఒంటరిగా ఉన్న ద్రౌపదిని, అటుగా పోతున్న సైంధవుడు చూచి అపహరించాడు. భీమార్జునులు వాడిని చితక గొట్టి, ధర్మరాకు మాటమేరకు ప్రాణాలతో వదలిపెట్టారు.*

ఏకం, బాలం, శ్రాంతం, అభిమన్యుమ్ = ఏకాకి, బాలుడు, అలసి ఉన్నవాడు ఐన అభిమన్యుడిని,

బహుభిః,మహారథైః, అయోధయః,చ= చాలమంది మహారథులతో పోరించావు గూడ.

స్మరసి, న, కిమ్ ? = మరచిపోయావా ఏం?

*పదుమూడవనాటి యుద్ధంలో, పద్మవ్యూహంలో ఒంటరిగా చిక్కుబడ్డ అభిమన్యుడిని ధర్మయుద్ధంలో గెలువలేక, కర్ణాదులంతా కలసి అధర్మయుద్ధంలో చంపారు.*

దోషాన్ గణయసి న స్త్వం,
తద్ద్విగుణం తవ చ సంతి గణ్యా శ్చేత్,
. సర్వే జానంతి యతో
ధర్మోస్తి తతో జయో உస్తీతి . 385

త్వమ్, నః, దోషాన్, గణయసి = నువ్వు మా తప్పులను ఎంచుతున్నావు.

గణ్యాః, చేత్, తవ, చ, తత్-ద్విగుణమ్, సంతి = ఎంచాలంటే గనుక , నీవి కూడ

అంతకు రెట్టింపు ఉన్నాయి ( తద్ద్విగుణాః అని కూడ అనవచ్చు.)

యతః, ధర్మః,అస్తి, తతః, జయః, అస్తి,ఇతి, సర్వే, జానంతి. = ధర్మం ఎటువైపో, అటువైపు గెలుపు ఉంటుంది అని అందరికీ తెలుసు.

*ఛందస్సు : ఆర్య.*

దుర్యోధనః (విహస్య) గోపాల! అకపటినాం జయో న భవతీతి వద.

కలికాలోయమాసన్నః. న స్థానం ధర్మస్య. శృణ్విదం.

(విహస్య = పెద్దగా నవ్వి )

గోపాల! అ-కపటినామ్, జయః, న, భవతి, ఇతి, వద = ఆవుల కాపరీ! " మోసగాళ్ళు కానివాళ్ళకు గెలుపు కలగదు" అని చెప్పు.

అయమ్, కలి-కాలః, ఆసన్నః. ధర్మస్య, స్థానమ్,న.= ఇదిగో, కలికాలం సమీపించింది. ధర్మానికి చోటు లేదు .

ఇదమ్, శృణు. = ఇది విను .

సాంగా వేదా అధీతాః, ప్రముదితవిబుధై ర్నైకయజ్ఞై ర్మయేష్టమ్.
ప్రార్థిభ్యో ఉర్థాః ప్రదత్తాః, సకలకువలయం భుక్త మేకాతపత్రమ్.
భుక్త్వా భోగాన్ సమస్తాన్ సఖిసహజసుతైః, క్షత్రియస్తోత్రపాత్రం
వీరస్స్వర్గం గమిష్యా, మ్యహమివ సుకృతీ కోపరః? కా క్షతి ర్మే? 386

మయా,వేదాః, స-అంగాః, అధీతాః = నేను వేదాలూ వేదాంగాలూ చదివాను.

ప్రముదిత-విబుధైః, న-ఏక-యజ్ఞైః, ఇష్టమ్.= పండితులు (దేవతలు) సంతోషపడేటట్లు, ఎన్నో యజ్ఞాలు చేసాను.

ప్రార్థిభ్యః, అర్థాః, ప్రదత్తాః = అడిగినవాళ్ళకు అడిగినవి ఇచ్చాను.

సకల-కు-వలయమ్, ఏక-ఆతపత్రమ్, భుక్తమ్ = భూమి అంతటినీ ఎదురులేకుండా పరిపాలించాను.

సఖి-సహజ-సుతైః, సమస్తాన్, భోగాన్, భుక్త్వా= మిత్రులూ, తమ్ముళ్ళూ, కొడుకులతో

కలిసి అన్ని భోగాలూ అనుభవించి,

క్షత్రియ-స్తోత్ర-పాత్రమ్, వీర-స్వర్గమ్, గమిష్యామి.= క్షత్రియులందరూ మెచ్చుకొనే వీరస్వర్గానికి పోబోతున్నాను.

అహమ్, ఇవ, సుకృతీ, అపరః. కః? మే, కా, క్షతిః ? = నాలాంటి పుణ్యాత్ముడు మరొకడెవడు ? నాకు ఏం తక్కువ ?

*(ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అథర్వవేదం అని వేదాలు నాలుగు. వాటికి ఆరు అంగాలు ఉన్నాయి. అవి శిక్ష, కల్పం, నిరుక్తం, ఛందస్సు, వ్యాకరణం, జ్యోతిషం. యుద్ధంలో వెనుదిరగకుండా మరణించిన వీరులు చేరుకొనే లోకాన్ని వీరస్వర్గం అని అంటారు.)*

*ఛందస్సు: స్రగ్ధర. లక్షణం. మ ర భ న య య య . 7, 7 ల తర్వాత యతులు.*

అనుదినమనఃఖేదాధాయిస్వవంశవినాశన-
స్మరణవివశః కుంతీపుత్ర స్త్వయా పరిపాలితః,
గజరథహయై ర్హీనాం, హీనః సుహృత్సుతబంధుభిః,
వహతు ధరణీం దుఃఖాగారం, స్వపాపఫలైఃసహ 387

(నేపథ్యే కోలాహలః. దివః పుష్పవృష్టిః పతతి)

అనుదిన-మనః-ఖేద-ఆధాయి- స్వ-వంశ-వినాశన-స్మరణ-వివశః, = ప్రతి దినం మనస్సుకు బాధ కలిగించే, తన వంశనాశనాన్ని, తలుచుకొని వశం తప్పిపోతూ,

త్వయా, పరిపాలితః, కుంతీ-పుత్రః, = నీ రక్షణలో ఉండే ధర్మరాజు ,

సుహృత్-సుత-బంధుభిః, హీనః = మిత్రులు. కొడుకులు, బంధువులు లేనివాడై,

గజ-రథ-హయైః, హీనామ్, దుఃఖ-అగారమ్, ధరణీమ్ = ఏనుగులు, రథాలు, గుర్రాలు లేనిది, అన్ని దుఃఖాలకు నిలయమైనదీ ఐన భూమిని,

స్వ-పాప-ఫలైః, సహ, వహతు = తన పాపాల ఫలాలతోపాటుగా, మోయనీ.

*ఛందస్సు : హరిణి . లక్షణం : న స మ ర స ల గ .*

(నేపథ్యే, కోలాహలః. దివః, పుష్ప-వృష్టిః, పతతి = తెరలో సందడి. ఆకాశం నించి పూల వాన కురుస్తుంది.)

ధర్మరాజః **(సలజ్జ మాత్మగతం)** దేవతా శ్చాస్య వాక్య మనుమోదంతే.
**(శిరః కంపయన్)** సత్య మేవ. అయ మస్మాసు కింవిధోపి
ప్రజాపాలనాదిషు కస్మిన్నపి న దుర్వృత్తో௨భవత్. **(ఆలోచ్య)**

(స-లజ్జమ్, ఆత్మగతమ్ = సిగ్గుతో తనలో )

దేవతాః, చ, అస్య, వాక్యమ్, అనుమోదంతే= దేవతలు కూడ ఇతని మాటను మెచ్చుకొంటున్నారు.

(శిరః, కంపయన్ = తల పంకిస్తూ )

సత్యమ్, ఏవ. అయమ్, అస్మాసు, కిం-విధః, అపి = నిజమే. ఇతడు మా పట్ల ఎలాంటివాడైనా,

ప్రజా-పాలన-ఆదిషు, కస్మిన్, అపి, దుః-వృత్తః, న, అభవత్ = ప్రజలను కాపాడటం మొదలైనవాటిలో దేనిలోనూ చెడ్డవాడు కాలేదు.

(ఆలోచ్య = ఆలోచించుకొని )

కథయ హతేషు సర్వనిజయోధవరేషు సుయోధనో జితః
కథమితి పృచ్ఛతే కిమితి వచ్మ్యహ మేత దధర్మవర్తనమ్?
ఉదగయనార్థినే విశిఖతల్పగతాయ పితామహాయ మే;
కథమివ సాంత్వయామి పితృపూర్వజ మస్య సతీం పతివ్రతామ్? 388

"సర్వ-నిజ-యోధ-వరేషు, హతేషు, సుయోధనః, కథమ్, జితః, కథయ." ఇతి= "తన యోధులు అందరూ చచ్చిన తరువాత, సుయోధనుణ్ణి ఎట్లా గెలిచావు? చెప్పు." అని,

ఉదక్-అయన-అర్థినే,విశిఖ-తల్ప-గతాయ,మే,పితామహాయ,పృచ్ఛతే= ఉత్తరాయణం కోసం ఎదురుచూస్తూ శరతల్పంమీద ఉన్న నా తాత అడిగితే,

ఏతత్,అ-ధర్మ-వర్తనమ్,అహమ్,కిమ్,ఇతి,వచ్మి? = ఈ అధర్మప్రవర్తనను, నేను ఏమని చెప్పేది?

పితృ-పూర్వజమ్, పతివ్రతామ్, అస్య, సతీమ్, కథమ్, ఇవ, సాంత్వయామి?= పెద్ద తండ్రినీ, పతివ్రత ఐన ఆయన భార్యనూ ఏమని ఓదార్చేది?

*ఛందస్సు : చంపకమాలిక. చంపకమాల అని వాడుక . చంపకావళి అనీ,కొందరు దీనినే రచిత అంటారని వ్యాఖ్యాత మల్లినాథసూరి తన మాఘకావ్యవ్యాఖ్యలో చెప్పాడు. లక్షణం: న జ భ జ జ జ ర. 10 తర్వాత యతి.*

అహో! కా నామ మమ దురవస్థా?
రాజ్యం వక్ష్య త్యయమితి వయం యం సుతం వీక్ష్య హృష్టాః,
నష్టస్సో ఽపి, ప్రధననిహతా బంధవో వంశవృద్ధాః,
భూమీ మేతాం గళితవిభవాం నష్టశోభాం, ప్రియేణ
స్వీకర్తుం మాం కలయతి విధిః పాత్ర మిత్యేవ శోచ్యమ్. 389

అహో! మమ, దురవస్థా, కా, నామ! = అయ్యో! నా దురవస్థ ఏమిటో !

అయమ్, రాజ్యమ్, వక్ష్యతి. ఇతి, యమ్, సుతమ్, వీక్ష్య, వయమ్, హృష్టాః= వీడు రాజ్యం చేస్తాడు, అని ఏ కొడుకును చూసుకొని మేము మురుసుకొన్నామో,

సః, అపి, నష్టః. = వాడు గూడ మరణించాడు.

బంధవః,వంశ-వృద్ధాః, ప్రధన-నిహతాః= చుట్టాలూ,ఇంటి పెద్దలూ యుద్ధంలో చచ్చారు.

గళిత-విభవామ్, నష్ట-శోభామ్, ఏతామ్, భూమీమ్, ప్రియేణ, స్వీకర్తుమ్ = సిరులు పోయి, కళ తప్పి ఉన్న ఈ భూమిని స్వీకరించటానికి

విధిః, మామ్, పాత్రమ్, కలయతి, ఇతి, ఏవ, శోచ్యమ్. = దైవం నన్ను పాత్రుడిగా చేస్తూ ఉన్నది, అనేదే బాధాకరమైన విషయం.

*ఛందస్సు: మందాక్రాంత. లక్షణం : మ భ న త త గ గ . 4, 6 ల పైన యతులు.*

**కృష్ణః** ధర్మజ! ఏష సూర్యో ఽస్తం గచ్ఛతి.

**నా ఽఽ ప్రభాత మసవో ఽ స్య యాంతి; మా**

**జాగరో ఽ త్ర; శిబిరాణి గచ్ఛత.**

**సాక మేభి రపి సంగరార్దితై-**

**రాస్యతాం స్తిమితశాయినా త్వయా.** 390

(ధర్మజ! ఏషః, సూర్యః, అస్తమ్, గచ్ఛతి = ధర్మజా! ఇడుగో, సూర్యుడు అస్తమిస్తున్నాడు.

అస్య, ఆ-ప్రభాతమ్, అసవః, న, యాంతి = వీడికి ఉదయం దాకా ప్రాణాలు పోవు. అత్ర, జాగరః, మా. శిబిరాణి, గచ్ఛత = ఇక్కడ జాగరణ వద్దు. శిబిరాలకు పదండి. సంగర-అర్దితైః, ఏభిః, అపి, సాకమ్, త్వయా, స్తిమిత-శాయినా,ఆస్యతామ్= యుద్ధంలో నలిగి ఉన్న వీళ్ళతో పాటుగా నువ్వు ప్రశాంతంగా శయనించి ఉండు.

*ఛందస్సు: రథోద్ధత. లక్షణం : ర న ర ల గ .*

**ధర్మరాజః** తథైవ.

**(సర్వే పరిక్రామంతి )**

(తథా, ఏవ = అలానే.)

(సర్వే పరిక్రామంతి = అందరూ ముందుకు నడుస్తారు. )

**ధర్మరాజః** వాసుదేవ!

**అస్మాభి రేవం విజితం తనూజం**

**విజ్ఞాయ గాంధారనృపాత్మజా నః,**

**పతివ్రతా దుస్సహపుత్రశోకాత్**

**కిం శప్స్యతీతి ప్రబలం భయం మే.** 391

వాసుదేవ! = కృష్ణా!

తనూజమ్, అస్మాభిః, ఏవమ్, విజితమ్, విజ్ఞాయ = కొడుకు మనచేత ఇట్లా ఓడిపోయాడు అని తెలుసుకొని,

పతివ్రతా, గాంధార-నృప-ఆత్మజా, దుస్సహ-పుత్ర-శోకాత్, నః, శప్స్యతి, కిం, ఇతి = పతివ్రత ఐన గాంధారి, మమ్మల్ని శపిస్తుందేమో అని

మే, ప్రబలమ్, భయమ్. = నాకు చాల భయంగా ఉంది.

*ఛందస్సు : ఉపజాతి . 1, 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ , 3 వ పాదం ఉపేంద్రవజ్ర – జ త జ గ గ .*

**కృష్ణః** అహ మధునైవ గత్వా తాం చ తవ పితృజ్యేష్ఠం చ యథావిధి సాంత్వయిత్వా ప్రశాంతౌ కృత్వా పునరాగమిష్యామి. అథ గచ్ఛామ ఏహి.

అహమ్, అధునా,ఏవ, గత్వా, = నేను ఇప్పుడే పోయి,

తామ్,చ, తవ, పితృ-జ్యేష్ఠమ్,చ, యథా-విధి, సాంత్వయిత్వా, = ఆమెనూ, నీ పెద్దతండ్రినీ, తగినట్లు ఓదార్చి,

ప్రశాంతౌ,కృత్వా, పునః,ఆగమిష్యామి = శాంతులుగా చేసి తిరిగి వస్తా.

అథ, గచ్ఛామః, ఏహి = ఇక పోదాం రండి.

**(కృష్ణః పాణ్డవా శ్చ నిష్క్రాంతాః. నేపథ్యే జ్వాలా దృశ్యతే)**

(కృష్ణః, పాణ్డవాః, చ, నిష్క్రాంతాః. నేపథ్యే, జ్వాలా, దృశ్యతే = కృష్ణుడూ, పాండవులూ నిష్క్రమిస్తారు. తెరలో మంట కనబడుతుంది.)

**దుర్యోధనః** **(ఆలోక్య)** కస్మాన్ను ఫల్గునస్య రథ స్తథా జ్వలతి? **(నిశ్శ్వస్య)** శూన్యరథజ్వలనేన కో లాభః? **(ప్రకాశం)** కోఽత్ర? ధిక్! మూఢ దుర్యోధన! కిమద్యాపి తవ ప్రేష్యా స్సంతి?

(ఆలోక్య = చూచి )

**కస్మాత్, ను, ఫల్గునస్య, రథః, తథా, జ్వలతి ? = ఎందుకో, అర్జునుడి రథం అట్లా కాలిపోతూ ఉంది ?**

**(నిః-శ్వస్య = నిట్టూర్చి )**

**శూన్య-రథ-జ్వలనేన, కః, లాభః ? = వట్టి రథం కాలితే ఏం లాభం ?**

**(ప్రకాశమ్ = ప్రకాశంగా)**

**కః, అత్ర ? = ఎవరిక్కడ !**

**ధిక్! మూఢ-దుర్యోధన! అద్య, అపి, తవ, ప్రేష్యాః, సంతి, కిమ్ ? = ఛీ! వెర్రి దుర్యోధనా! ఇప్పుడుగూడ నీకు సేవకులున్నారా ఏమి?**

***( దుర్యోధనుడి వధ తర్వాత పాండవులు ముందు కౌరవశిబిరానికి వెళ్ళారు. అక్కడ అందరూ వాహనాలు దిగేటప్పుడు కృష్ణుడు, ముందుగా అర్జునుణ్ణి రథం దిగమన్నాడు. ధనుస్సు, తూణీరాలూ తీసుకొని అర్జునుడు దిగిన తర్వాత కృష్ణుడు దిగాడు. మరు క్షణం ఆ రథం భగ్గున మండి బూడిదైపోయిందట. ఎందుకలా ఐందని అర్జునుడడిగితే, కౌరవసేనాపతుల అస్త్రజ్వాలలకు ఇదెప్పుడో కాలిపోయిందిగాని నేను మన యుద్ధం ఐనదాకా కాపాడి ఉంచి మన పని ఐపోగానే కాలనిచ్చానని కృష్ణుడు చెప్పాడు. అంటే, అగ్ని ఇచ్చిన రథం అగ్ని దగ్గరకే పోయిందన్నమాట! )***

**సంజయః** **(ప్రవిశ్య, దుఃఖేన )** దేవ! సంజయోஉహం. ప్రతీక్షమాణోஉహ మత్రైవ తిష్ఠామి. **(సమీప మాగచ్ఛతి)**

**(ప్రవిశ్య, దుఃఖేన = ప్రవేశించి, దుఃఖంతో )**

**దేవ! అహమ్, సంజయః. ప్రతీక్షమాణః, అహమ్, అత్ర, ఏవ, అస్మి = దేవా! నేను సంజయుడిని. మిమ్ములను కనిపెట్టుకొంటూ నేను ఇక్కడే ఉన్నాను.**

**దుర్యోధనః** **(సంజయం గృహీత్వా, సబాష్పం)** నను ప్రత్యక్షం దృష్టం పాణ్డవైః కృతమ్! సర్వమేతత్ ద్రోణపుత్రాయ కథయ. తతః - **పురీం గత్వాంతతో నత్వా**

**తాత మంబాం చ మత్ప్రతి.**

**తథా కురు యథా వృద్ధౌ**

**విపద్యేతే న తౌ శుచః** 392

(సంజయమ్, గృహీత్వా, స-బాష్పమ్ = సంజయుణ్ణి పట్టుకొని , కన్నీటితో )

పాణ్డవైః, కృతమ్, ప్రత్యక్షమ్, దృష్టమ్, న, ను! = పాండవులు చేసింది కళ్ళారా చూశావు గదూ!

ఏతత్, సర్వమ్, ద్రోణ-పుత్రాయ, కథయ. తతః = ఇదంతా అశ్వత్థామతో చెప్పు. తర్వాత,

పురీమ్, గత్వా, తాతమ్, అంబామ్, చ, మత్-ప్రతి, అంతతః, నత్వా = నగరానికి వెళ్ళి, తండ్రికీ తల్లికీ నామారుగా చివరిసారిగా మొక్కి,

తౌ, వృద్ధౌ, శుచః, న, విపద్యేతే,యథా, తథా, కురు = ఆ వృద్ధులు శోకంవలన ఏమీ కాకుండా ఉండేటట్లు చెయ్యి.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**సంజయః** త్వా మేకాకిన మీదృశ్యా మవస్థాయాం త్యక్త్వా గంతుం మమ కథం పాదః ప్రసరతి?

త్వామ్, ఏకాకినమ్, ఈదృశ్యామ్, అవస్థాయామ్, త్యక్త్వా, గంతుమ్ = నిన్ను ఒక్కడిని ఇలాంటి స్థితిలో వదిలి వెళ్ళటానికి

మమ, కథమ్, పాదః, ప్రసరతి ? = నాకు కాలు ఎలా ఆడుతుంది?

**దుర్యోధనః** అస్మా ద్ధృతే న కిమ ప్యన్యం ప్రియ మమాధునా. గచ్ఛ **(నిరూప్య)** పౌరా విషణ్ణా మాం ద్రష్టు మిత ఆగచ్ఛంతి. తాన్ నివర్తయ. **(నేపథ్యే విలోకయన్)**

**మా ఽనుశోచత మాం పౌరాః!**

ధర్మజం వ్రజత ప్రభుమ్,
యశో మే, ధర్మదూరా స్తే
కృష్ణా దపయశో గతాః. 393

అస్మాత్, ఋతే, అధునా, మమ, ప్రియమ్, అన్యమ్, కిమ్, అపి, న. గచ్ఛ. = ఇది తప్ప, ఇప్పుడు నాకు కావల్సింది ఇంకోటేమి గూడ లేదు. పద.

(నిరూప్య = చూసి, తెలుసుకొని )

పౌరాః, విషణ్ణాః, మామ్, ద్రష్టుమ్, ఇతః, ఆగచ్ఛంతి. తాన్, నివర్తయ = ఖిన్నులైన పౌరులు నన్ను చూడటానికి ఇటు వస్తున్నారు. వాళ్ళను వెనుకకు పంపు.

పౌరాః! మామ్, మా, అనుశోచత . ధర్మజమ్, ప్రభుమ్, వ్రజత = పౌరులారా! నా గురించి దుఃఖించకండి. ధర్మరాజును రాజుగా చూసుకోండి.

యశో , మే. ధర్మదూరాః,తే, కృష్ణాత్, అపయశః, గతాః= కీర్తి నాకు (వచ్చింది). ధర్మాన్నివదలిన వాళ్ళు, కృష్ణుడి కారణంగా అపకీర్తిని పొందారు.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

సంజయః (విలపన్ నిష్క్రాంతః )

(విలపన్, నిష్క్రాంతః = ఏడుస్తూ వెళ్ళిపోతాడు.)

దుర్యోధనః **(అభితో వీక్ష్య)** హా విధే! క్రూరసత్వాకీర్ణే అస్మిన్నరణ్యే మామిమాం నిశాం కథం నాయయిష్యసి? భోః ప్రాణాః! సర్వబంధు పరిత్యక్తస్య మమ శరీరం త్యక్తు మశక్తాః కిం యూయం?

**(ఆకాశే దృష్ట్వా)** భాస్వా నప్యస్త మేతి. హే లోకబాంధవ! యథా మమ సర్వబంధవ స్త్వమపి మాం త్యక్త్వా గంతుమేవ ఉత్సహసే? అధునా సమానవ్యసనౌ సమానతేజస్కౌ చ ఖల్వావా ముభా వపి.

( అభితః, వీక్ష్య = చుట్టూ చూసి )

హా! విధే! = అయ్యో! దైవమా!

క్రూర-సత్వ-ఆకీర్ణే, అస్మిన్, అరణ్యే = క్రూర జంతువులతో నిండిన ఈ అడవిలో

మామ్, ఇమామ్, నిశామ్, కథమ్, నాయయిష్యసి? = నా చేత ఈ రాత్రిని ఎట్లా గడపిస్తావు?

భోః, ప్రాణాః! = ఓ ప్రాణములారా!

సర్వ-బంధు-పరిత్యక్తస్య, మమ, శరీరమ్, త్యక్తుమ్, యూయమ్, అ-శక్తాః,కిమ్?= అందరు బంధువులూ వదలిపెట్టిన నా దేహాన్ని, మీరు వదలలేక పోతున్నారా ?

(ఆకాశే, దృష్ట్వా = ఆకాశంలోకి చూసి )

భాస్వాన్, అపి, అస్తమ్, ఏతి. = సూర్యుడు కూడా అస్తమిస్తున్నాడు.

హే! లోక-బాంధవ! మమ, సర్వ-బంధవః,యథా, త్వమ్, అపి, మామ్, త్యక్త్వా, గంతుమ్, ఏవ, ఉత్సహసే? = ఓ లోకబాంధవా! నా అందరు బంధువులలాగా నువ్వుగూడ నన్ను వదిలిపోవటానికే చూస్తున్నావా?

అధునా, ఆవామ్, ఉభౌ, అపి = ఇప్పుడు మనమిద్దరము గూడ,

సమాన-వ్యసనౌ, సమాన-తేజస్కౌ, చ, ఖలు! = ఒకే ఆపదలో ఉన్నవాళ్ళం, ఒకే రకమైన తేజస్సు గలవాళ్ళమునూ గదా!

విరోధిశస్త్రాహతిరక్తరక్తమ్
మందేహరక్షః క్షతజేన రక్తః,
విపత్పయోధౌ పతితం, పతిష్యన్
మాం త్వం కథం యాసి విహాయ తుల్యమ్? 394

మందేహ-రక్షః-క్షతజేన, రక్తః, విపత్-పయోధౌ, పతిష్యన్ = మందేహులు అనే రాక్షసుల రక్తంతో ఎర్రబడి, విపత్తు అనే సముద్రంలో పడబోతూ ఉన్న నీవు,

విరోధి-శస్త్ర-ఆహతి-రక్త-రక్తమ్, విపత్-పయోధౌ, పతితమ్ = శత్రువుల ఆయుధాల దెబ్బలవలన వచ్చిన రక్తంతో ఎర్రబడి, విపత్తు అనే సముద్రంలో పడిపోయి,

తుల్యమ్, మామ్, విహాయ, కథమ్, యాసి? = నీతో సమానంగా ఉన్న నన్ను విడిచి ఎలా పోతావు?

*(మందేహులు అనే రాక్షసులు సంధ్యాసమయాలలో సూర్యుడి మీద దాడి చేస్తారనీ, మనం ఇచ్చే అర్ఘ్యం వాళ్ళను తరిమివెయ్యడానికి సూర్యుడికి సాయపడుతుందనీ పురాణ కథ. సూర్యకిరణాలకు పాదాలు అనికూడా పేరు. వి-పత్ అంటే ఆపద అనీ పాదాలు పోవటం అనీ కూడా అర్థం చెప్పవచ్చు. )*

*ఛందస్సు : ఉపజాతి . 1, 3 పాదాలు ఉపేంద్రవజ్ర – జ త జ గ గ , 2, 4 పాదాలు ఇంద్రవజ్ర – త త జ గ గ .*

భో దివాకర! మమాభ్యర్థనం నైవ పరిగణయసి ఖలు! కోపరాధో
మమాస్తి త్వయి? **(ఆలోచ్య)**యుజ్యతే!

భోః! దివాకర! = ఓ సూర్యుడా!

మమ, అభ్యర్థనమ్, న, పరిగణయసి, ఖలు!= నా ప్రార్థనను నీవు లెక్క చేయటంలేదు గదా!

త్వయి, మమ, అపరాధః, కః, అస్తి ? = నీ పట్ల నా తప్పు ఏముంది !

(ఆలోచ్య = ఆలోచించుకొని )

యుజ్యతే = ఇది సరైందే.

పౌత్రో ధర్మతనూభవస్తవ, యతః పాణ్డోస్సుతా స్త్వత్ప్రియాః,
తస్మా దిచ్ఛసి మన్మృతిం త్వమితి మే శంకాత్ర సంజాయతే,
కిం యుక్త స్తవ లోకబాంధవ! పరిత్యాగో విపన్నస్య మే?
మయ్యాక్రందతి యాసి కష్టసమయే, మిత్రోచితం కింను తత్?395

ధర్మ-తనూభవః, తవ, పౌత్రః. యతః, పాణ్డోః, సుతాః, త్వత్-ప్రియాః = ధర్మరాజు నీకు మనుమడు. అందువల్ల పాండవులు నీకు ఇష్టమైనవాళ్ళు.
తస్మాత్, త్వమ్, మత్-మృతిమ్, ఇచ్ఛసి,ఇతి = దానితో, నువ్వు నా చావును కోరుతున్నావని
అత్ర, మే, శంకా, సంజాయతే= ఇక్కడ నాకు అనుమానం కలుగుతూ ఉంది.
లోక-బాంధవ! విపన్నస్య, మే, పరిత్యాగః, తవ, యుక్తః, కిమ్ ? = లోకానికంతా చుట్టమైనవాడా! ఆపదలో ఉన్న నన్ను వదలిపెట్టటం నీకు తగునా?
కష్ట-సమయే, మయి, ఆక్రందతి, యాసి. = కష్టకాలంలో, నేను మొత్తుకొంటుంటే, నువ్వు వెళ్ళిపోతున్నావు.
తత్, మిత్ర-ఉచితమ్, కిమ్, ను? = అది మిత్రుడికి తగినదా ?
*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*
*(సూర్యుడి కొడుకు యముడు. యముడి కొడుకు ధర్మరాజు. అందుకని ధర్మరాజు సూర్యుడికి మనుమడు. దుర్యోధనుడు అదే అంటున్నాడు.*
*సూర్యుడికి లోకబాంధవుడు అని పేరు. మిత్ర అనే శబ్దానికి సూర్యుడు అనీ స్నేహితుడు అని అర్థాలు. పద్యంలో ఈ శబ్దాల ఆధారంగా శ్లేష . "...లోకబంధుండవు ...మిత్రుండవు, కష్టవేళ ... ఇటు తోడ్పడకుంట పాడియే!" అని ఇక్కడ తెలుగు మూలంనాటకంలో . )*

కంచిత్కాలం తిష్ఠ. మమ రథికత్రయ మాగత్య మమ మనోరథం సంపాదయిష్యతి వా ను!**(ఆలోచ్య)** మూఢ దుర్యోధన! విపద్భ్రాంతమనస్కత్వేన త్వయి ఏవం చింతయత్యపి సూర్య-చంద్రయో ర్గత్యాః కథం విరామః? **(ఉచ్చైస్స్వరేణ)** హే ద్రోణపుత్ర! మయి మృతేఽపి త్వం తవ ప్రతిజ్ఞాం తు నిర్వర్తయస్వ. **(మూర్ఛితః )**

కష్, చిత్, కాలమ్, తిష్ఠ. = కొంత సేపు ఆగు.

మమ, రథిక-త్రయమ్, ఆగత్య, మమ, మనోరథమ్, సంపాదయిష్యతి, వా, ను! = నా ముగ్గురు రథికులూ వచ్చి నా కోరిక తీరుస్తారేమో!

(ఆలోచ్య = ఆలోచించుకొని )

మూఢ-దుర్యోధన! = మూఢుడా! దుర్యోధనా!

విపత్-భ్రాంత-మనస్కత్వేన, త్వయి, ఏవమ్, చింతయతి,అపి = ఆపదతో మనసు చెదరి నీవు ఇలా అనుకొంటున్నప్పటికి,

సూర్య-చంద్రయోః, గత్యాః, కథమ్, విరామః = సూర్యచంద్రుల నడకకు విరామం ఎలా ఉంటుంది?

( ఉచ్చైః-స్వరేణ = పెద్దగొంతుతో)

హే! ద్రోణ-పుత్ర! మయి, మృతే, అపి, త్వమ్, తవ, ప్రతిజ్ఞాం, తు, నిర్వర్తయస్వ = ఓ అశ్వత్థామా! నేను మరణించినా, నీవు నీ ప్రతిజ్ఞను మాత్రం నెరవేర్చుకో.

( మూర్ఛితః = మూర్ఛ పోతాడు. )

(ప్రవిశతి రథికత్రయం )

( రథిక-త్రయమ్, ప్రవిశతి = కృపుడు, అశ్వత్థామ, కృతవర్మ ప్రవేశిస్తారు. )

అశ్వత్థామా. (సబాష్ప ముపగమ్య) హా దుర్యోధనమహారాజ!

విజ్ఞాయ త ద్య త్కృత మద్య పాణ్డవై-
రధర్మయుద్ధే తవ, నీతిదూరగైః,
ఏష ప్రతీకారపరోఽహ మాగతః,
శక్తోఽపి తూష్ణీం కథ మస్తు ముత్సహే? 396

(స-బాష్పమ్, ఉపగమ్య = కన్నీటితో సమీపించి )

హా! దుర్యోధన-మహారాజ! = అయ్యో! దుర్యోధన మహారాజా!

నీతి-దూరగైః, పాణ్డవైః, అ-ధర్మ-యుద్ధే, అద్య, తవ, యత్, కృతమ్, తత్, విజ్ఞాయ = నీతిమాలిన పాండవులు అధర్మయుద్ధంలో నేడు నీకు చేసినదానిని తెలుసుకొని,

ఏషః, ప్రతీకార-పరః, అహమ్,ఆగతః.= ఇదుగో, ప్రతీకారం చేయటానికి నేను వచ్చాను.

శక్తః, అపి, తూష్ణీమ్, అస్తుమ్, కథమ్,ఉత్సహే? = చేతనైనవాణ్ణి నేను గూడా ఊరకే ఉండాలని ఎట్లా అనుకొంటా?

*ఛందస్సు : ఉపజాతి . 1, 3, 4 పాదాలు ఇంద్రవంశం – త త జ ర , 2 వ పాదం వంశస్థం – జ త జ ర .*

దుర్యోధనః (సంజ్ఞాం లబ్ధ్వా)

ద్రోణాత్మజైహి! తవ దర్శన మేవ వాంఛన్,
ప్రాణా న్నిగృహ్య పరిశుష్కముఖో నిరీక్షే,
ఏతత్కృతం మమ ధనంజయభీమకృష్ణైః
కోనామ లంఘయతి దైవ మలంఘ్యశక్తి? 397

( సంజ్ఞాం లబ్ధ్వా = స్పృహ లోనికి వచ్చి )

ద్రోణ-ఆత్మజ! ఏహి. = అశ్వత్థామా! రా.

తవ, దర్శనమ్, ఏవ, వాంఛన్ = నిన్ను చూడాలనే కోరుకొంటూ,

ప్రాణాన్, నిగృహ్య, పరిశుష్క-ముఖః, నిరీక్షే = ప్రాణాలు బిగబట్టుకొని, నోరెండిపోయి, ఎదురు చూస్తూ ఉన్నా.

ధనంజయ-భీమ-కృష్ణైః, మమ, ఏతత్, కృతమ్ = అర్జునుడూ, కృష్ణుడూ, భీముడూ కలిసి నాకిది చేసారు.

అ-లంఘ్య-శక్తి, దైవమ్, కః, నామ, లంఘయతి ? = తప్పించుకోలేని బలవంతమైన దైవాన్ని ఎవడు మాత్రం తప్పించుకొంటాడు ?

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

(పరిష్వజ్య) సఖే! కిం వదామి!

**సరోవిలీనం పరుషోక్తిపాశై-**

**రాకృష్య మాం తే రణధర్మదూరాః**

**గదారణే వాయుసుతం ప్రచోద్య**

**భంక్త్వా మమోరూ కుటిలా అగచ్ఛన్.** 398

( పరిష్వజ్య = కౌగిలించుకొని )

సఖే! కిమ్, వదామి ! = మిత్రమా! ఏం చెప్పేది ?

సరః-విలీనమ్, మామ్, పరుష-ఉక్తి-పాశైః, ఆకృష్య = సరస్సులో దాగిన నన్ను ఎత్తిపొడుపు మాటలు అనే త్రాళ్ళతో బయటకు లాగి,

రణ-ధర్మ-దూరగాః, తే, కుటిలాః = యుద్ధ ధర్మాన్ని తప్పి నడిచే ఆ మోసగాళ్ళు,

గదా-రణే, వాయు-సుతమ్, ప్రచోద్య, మమ, ఊరూ, భంక్త్వా, అగచ్ఛన్ = గదాయుద్ధంలో, భీముణ్ణి ప్రేరేపించి, నా తొడలు విరగగొట్టి వెళ్ళిపోయారు.

*ఛందస్సు : వసంతతిలక . త భ జ జ గ గ . )*

**అశ్వత్థామా.** **(శిరః కంపయన్, సక్రోధం)** కిం నామ! దుష్టా స్త్వా మేకాకినం గృహీత్వా ధర్మదూరేణ మార్గేణైవ మకుర్వన్ ఖలు! రాజన్! పశ్య! అద్య పాణ్డవకళత్రాణ్యపి తవాంతఃపురై స్సమం దుఃఖభాజనాని కరిష్యామి. యది దైవానుగ్రహేణ తత్పర్యంతం త్వం జీవసి చేత్, సర్వం తవ శ్రావయిష్యామి. మా మభిషిచ్య ప్రేషయ.

( శిరః, కంపయన్, స-క్రోధమ్ = తలపంకిస్తూ, కోపంగా )

కిమ్, నామ! దుష్టాః, త్వామ్, ఏకాకినమ్, గృహీత్వా = ఏమిటీ! దుర్మార్గులు నిన్ను ఒంటరిగా చిక్కించుకొని,

ధర్మ-దూరేణ, మార్గేణ, ఏవమ్,అకుర్వన్,ఖలు!= అధర్మమార్గంలో ఇట్లా చేసారు గదా!

రాజన్! పశ్య! = రాజా! చూడు!

అద్య, పాణ్డవ-కళత్రాణి, అపి, తవ-అంతఃపురైః, సమమ్, దుఃఖ-భాజనాని-కరిష్యామి= నేడు పాండవుల భార్యలనుగూడ, నీ రాణులతో సమానంగా దుఃఖపడేటట్లు చేస్తా.

యది, దైవ-అనుగ్రహేణ, తత్-పర్యంతమ్, త్వమ్, జీవసి, చేత్ = ఒకవేళ, దేవుడి దయ వల్ల నువ్వు అప్పటిదాకా బతికి ఉంటే గనుక,

సర్వమ్, తవ, శ్రావయిష్యామి= అంతా నీకు వినిపిస్తా.

మామ్, అభిషిచ్య, ప్రేషయ = నన్ను అభిషేకించి పంపించు.

**కృపః** **(జనాంతికమ్)** వత్స! అలమనేన సంరంభేన, క్రోధేన చ. అధునా తవ విజృంభణం పాణ్డవాప కారకం భవిష్యతి నామ, న జాతు సుయోధనోపకారి. తద్విరమాస్మాద్దుర్వ్యవసాయాత్. వంశచ్ఛేదో న కరణీయః ఖలు!

( జనాంతికమ్ = అశ్వత్థామకు ఒక్కడికే వినబడేటట్లు )

వత్స! అనేన, సంరంభేన, క్రోధేన, చ, అలమ్ = నాయనా! ఈ ఉద్రేకమూ వద్దు , ఈ కోపమూ వద్దు.

అధునా, తవ, విజృంభణమ్, పాణ్డవ-అపకారకమ్, భవిష్యతి, నామ! = ఇప్పుడు నీ విజృంభణ పాండవులకు హాని చేసేది ఐతే ఔతుందేమో కాని,

సుయోధన-ఉపకారి, న, జాతు = సుయోధనుడికి మేలు చేసేది మాత్రం కానే కాదు.

తత్, అస్మాత్, దుః-వ్యవసాయాత్, విరమ.= కాబట్టి, ఈ పాడు ప్రయత్నాన్ని మానుకో.

వంశ-ఛేదః, కరణీయః, న, ఖలు! = వంశనాశనం చేయగూడదు సుమా !

**అశ్వత్థామా.** మాతుల! ఏవం చేత్, కిం న హన్యాం గురుద్రోహిణం పాంచాల కులకళంకం? అపిచ, పాణ్డవవంశచ్ఛేదో న మయాధునా కర్తవ్యః.

మాతుల! ఏవమ్, చేత్ = మామా! అట్లైతే

గురు-ద్రోహిణమ్, పాంచాల-కుల-కళంకమ్, హన్యామ్, న, కిమ్ ? = గురువుకు ద్రోహం చేసిన, పాంచాలకులకళంకమైన, ధృష్టద్యుమ్నుణ్ణి నేను చంపవద్దా ఏం?

అపి, చ, పాండవ-వంశ-ఛేదః, అధునా, మయా, న, కర్తవ్యః = అదీ గాక, పాండవ వంశనాశనం , ఇప్పుడు నేను చెయ్యాల్సిందేం కాదు.

**ప్రాణాన్ యథేష్టం త్యజతో గురో రణే**
**సంన్య స్తశస్త్రస్య శిరోనికృంతనమ్,**
**కుర్వంత మేకం న యదా న్యవారయన్,**
**తదైవ నష్టః ఖలు పాణ్డవాన్వయః ! *** 399

రణే, సంన్యస్త-శస్త్రస్య, యథా-ఇష్టమ్, ప్రాణాన్, త్యజతః, గురోః = యుద్ధంలో ఆయుధాలు వదలిపెట్టి, తనకు తానుగా ప్రాణాలు విడుస్తున్న గురువుకు, శిరః-నికృంతనమ్, కుర్వంతమ్, ఏకమ్, యదా, న, న్యవారయన్ = శిరఃఖండనం చేస్తున్న వాడిని ఒకడిని, ఎప్పుడైతే వాళ్ళు వారించలేదో, పాణ్డవ-అన్వయః, తదా, ఏవ, నష్టః, ఖలు! = పాండవవంశం అప్పుడే నాశనం ఐపోయింది గదా !

*ఛందస్సు : ఉపజాతి. 1, 2, 3 పాదాలు ఇంద్రవంశం – త త జ ర . 4 వ పాదం వంశస్థం – జ త జ ర .*

పాణ్డవా మమ దుర్యోధననిమిత్తేన శత్రవ ఇతి న మన్యతాం
భవాన్. కింతు, గురుద్రోహిణః పాంచాలనీచస్య హస్తచ్ఛేదన
మకృత్వైవ.

పాణ్డవాః,మమ, దుర్యోధన-నిమిత్తేన, శత్రవః,ఇతి, భవాన్,న,మన్యతామ్= పాండవులు నాకు దుర్యోధనుడి మూలాన శత్రువులు అని నువ్వు అనుకోకు.

కిమ్, తు, గురు-ద్రోహిణః, పాంచాల-నీచస్య, హస్త-ఛేదనమ్, అ-కృత్వా, ఏవ = మరి, గురువుకు ద్రోహం చేసిన ఆ పాంచాలనీచుడి చేతులు నరకటం అనేపని చెయ్యకనే! *(వాళ్ళు నాకు శత్రువులు!)*

**కేవలం శ్యాలకోస్తీతి**

**కారకం నికృతే ర్గురోః**

**అక్షమంత ఖలాః పార్థాః**

**కథం శిష్యా భవంతి తే?** 400

**కేవలమ్, శ్యాలకః, అస్తి, ఇతి, గురోః, నికృతేః, కారకమ్, అక్షమంత. = కేవలం బావమరది ఐనాడని, గురువుకు కీడు చేసిన వాణ్ణి క్షమించారు.**

**ఖలాః, పార్థాః, తే, శిష్యాః, కథమ్, భవంతి ? = నీచులు పాండవులు - వాళ్ళు శిష్యులెట్లా ఔతారు ?**

**ఛందస్సు** *: అనుష్టుప్పు.*

ధిక్ తాన్ నీచాన్! కిం గురోశ్చ పితుశ్చ భేదోస్తి? **(ఆలోచ్య)** తేషాం కౌలటేయానామ్ పితృగౌరవం నామ కుతః? బహుషు రాజసు సత్సు లోకే, ఆగత్యాగత్య పైధవేయా నాశ్రిత్య గురు రేతస్మా ద్బృతే కింనామ గౌరవం వ్రజతి?

**ధిక్! తాన్, నీచాన్! = ఛీ! ఆ నీచులకు సిగ్గు లేదు!**

**గురోః, చ, పితుః, చ, భేదః, అస్తి ? = గురువుకూ తండ్రికీ తేడా ఉంటుందా ?**

**(ఆలోచ్య = ఆలోచించి)**

**కౌలటేయానామ్, పితృ-గౌరవమ్, నామ, కుతః ? = కులటలకు పుట్టిన వాళ్ళకు తండ్రిని గౌరవించటం మాత్రం ఎక్కడనుండి వస్తుంది ?**

**లోకే, బహుషు, రాజసు, సత్సు, = లోకంలో చాల మంది రాజులుండగా, ఆగత్య, ఆగత్య, పైధవేయాన్, ఆశ్రిత్య, గురుః = వచ్చీ వచ్చీ, విధవాపుత్రులను ఆశ్రయించి, గురువు,**

**ఏతస్మాత్, ఋతే, కిమ్, నామ, గౌరవమ్, వ్రజతి ? = ఇది తప్ప ఏం గౌరవం అని పొందుతాడు?**

**(ఉచ్చైః )**

సూతాత్మజే కురుపతే ర్నను పక్షపాత-
స్యైతత్ఫలం? గురుసుతో యది సైన్యనాథః,
కింనాభవిష్య దవని ర్నియతం తదైవ
నిష్పాణ్డవా, విగతపార్షతయాదవాచ. 401

(ఉచ్చైః =పెద్దగా)

సూత-ఆత్మజే, కురు-పతేః, పక్షపాతస్య, ఫలమ్,న,ను, ఏతత్ != కర్ణుడి మీద దుర్యోధనుడికి ఉన్న పక్షపాతానికి ఫలితం గదూ ఇది!

గురు-సుతః, యది, సైన్య-నాథః = అశ్వత్థామ గనుక సైన్యాధిపతి ఐతే,

అవనిః, తదా, ఏవ = భూమి ఆనాడే ,

నిః-పాణ్డవా,విగత-పార్షత-యాదవా,చ, నియతమ్,న,అభవిష్యత్,కిమ్?= పాండవులూ, పాంచాలురూ, యాదవులూ లేనిదిగా తప్పక ఐపోయి ఉండేది కాదా?

*ఈ సందర్భంలో అపాండవం అనే మాట చాలా ప్రసిద్ధం. అపాండవం అంటే, "పాండవులు లేకపోయేటట్లు" చెయ్యటం అని . భూమిని అపాండవం చేయటమంటే భూమి మీద పాండవులు లేకుండా చేయటం అని అర్థం.*

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

దుర్యోధనః ఆచార్యనందన! కృపయా మమాపరాధాన్ సర్వాన్ క్షమస్వ.
భీష్మే సతి వైముఖ్యాత్
కర్ణస్య, తవాపి కర్ణనేతృత్వే,
ఏతావత్సంభూతం,
నాహం సుకృతీ, మమాన్వయో నష్టః. 402

(ఆచార్య-నందన! కృపయా, మమ, అపరాధాన్, సర్వాన్, క్షమస్వ = గురుపుత్రా! దయతో, నా తప్పులనన్నిటినీ క్షమించు.

భీష్మే, సతి, కర్ణస్య, వైముఖ్యాత్= భీష్ముడుండగా కర్ణుడి వైముఖ్యంవలన ,

కర్ణ-నేతృత్వే, తవ, వైముఖ్యాత్,అపి= కర్ణుడు సేనాపతిగా ఉండగా నీ వైముఖ్యంవలన,

ఏతావత్, సంభూతమ్. = ఇంత జరిగింది.

అహమ్, సుకృతీ, న. = నేను అదృష్టవంతుడను కాను.

మమ, అన్వయః, నష్టః = నా వంశం అంతా నశించింది.

*ఛందస్సు : ఆర్య. (గీతి.)*

**కృతవర్మా.** మహారాజ! కస్మాదద్య గతోద్ఘోషణ మిదం? అధునాపి మాంచ కృపం చ సేనాం విధాయ , అముం తదాధిపత్యే అభిషించ.

మహారాజ! అద్య, ఇదమ్, గత-ఉద్ఘోషణమ్, కస్మాత్ ? = మహారాజా! ఇప్పుడీ గతం చెప్పుకోవటం ఎందుకు ?

అధునా, అపి, మామ్, చ, కృపమ్, చ, సేనామ్, విధాయ = ఇప్పుడైనా, నన్నూ కృపుడినీ సేనగా చేసి,

అముమ్, తత్-ఆధిపత్యే, అభిషించ = ఇతడిని దానికి అధిపతిగా అభిషేకించు.

**దుర్యోధనః** కో ఽత్ర? పావనోదకా న్యానయ. **(సవిషాదం)** మూఢదుర్యోధన! నవఖణ్డమణ్డలాధిపత్యా న్నిస్సహాయత్వ మాపద్య పునరద్య క మాజ్ఞాపయసి? స్వయమేవానయస్వ.

కః, అత్ర ? పావన-ఉదకాని, ఆనయ. = ఎవరు, ఇక్కడ ? పవిత్రజలాలను తెండి.

(స-విషాదమ్ = బాధతో)

మూఢ-దుర్యోధన! = మూఢుడా! దుర్యోధనా!

నవ-ఖణ్డ-మణ్డల-ఆధిపత్యాత్, నిః-సహాయత్వమ్,ఆపద్య = తొమ్మిది ఖండాల రాజరికం నుండి , తోడన్నమాట లేని ఆపదలోనికి పడి,

పునః, అద్య, కమ్, ఆజ్ఞాపయసి ? = మళ్ళీ ఇప్పుడు ఎవడిని ఆజ్ఞాపిస్తున్నావు ?

స్వయమ్, ఏవ, ఆనయస్వ = నువ్వే తెచ్చుకో .

*పురాణాల ప్రకారం, భూమి- జంబూ, ప్లక్ష, శాల్మల, కుశ, క్రౌంచ, శాక, పుష్కర అనే ఏడు ద్వీపాలుగా ఉంది. వీటినే సప్తద్వీపాలు అంటారు. జంబూ ద్వీపంలో - భారత, కింపురుష, హరి, ఇలావృత, రమ్యక, శ్వేత, కురు, భద్రాశ్వ, కేతుమాల అనే తొమ్మిది వర్షాలు ఉన్నాయి. వీటినే నవవర్షాలు అంటారు. వర్షం అంటే భూభాగం.*

*భరతవర్షంలో, ఇంద్ర, కసేరు, తామ్రపర్ణ, గభస్తిమంత, నాగ, సౌమ్య, గంధర్వ, వారుణ, భరత- అనే తొమ్మిది ఖండాలు ఉన్నవి. వీటినే నవఖండాలు అంటారు.*

*భరతవర్షాన్ని అంతా పాలించిన చక్రవర్తులను నవఖండమండలాధీశ్వరులు అంటారు. మనం జంబూద్వీపంలో, భరతవర్షంలో, భరతఖండంలో ఉన్నాము. ఇదే పూజల అప్పుడు సంకల్పంలో చెపుతారు.)*

**కృపః** రాజన్! అలం ఖేదేన. **(నిష్క్రమ్య, జలపూర్ణయా పత్రపుట్యా ప్రవిశ్య)** ఇమాని పావనాన్యుదకాని. గురుపుత్రం శీఘ్ర మభిషించ.

రాజన్! ఖేదేన, అలమ్ = రాజా! బాధపడవద్దు.

(నిష్క్రమ్య, జలపూర్ణయా పత్రపుట్యా ప్రవిశ్య = వెళ్ళి, నీళ్ళతో నిండిన ఆకుదొన్నెతో ప్రవేశించి )

ఇమాని, పావనాని, ఉదకాని . గురు-పుత్రమ్, శీఘ్రమ్, అభిషించ. = ఇవిగో పావనజలాలు. అశ్వత్థామను తొందరగా అభిషేకించు.

**దుర్యోధనః** **(కించి దుత్థాయ, అశ్వత్థామాన మభిషిచన్)** ద్రోణనందన! మమ సైన్యస్య ఆధిపత్యం స్వీకురు. **(విచింత్య)** న సైన్యస్యైవ, రాజ్యస్యాపి.

(కిమ్, చిత్, ఉత్థాయ , అశ్వత్థామానమ్, అభిషించన్ = కొద్దిగా పైకి లేచి, అశ్వత్థామను అభిషేకిస్తూ)

ద్రోణ-నందన! మమ, సైన్యస్య, ఆధిపత్యమ్, స్వీకురు =అశ్వత్థామా! నా సైన్యానికి ఆధిపత్యం స్వీకరించు.

(విచింత్య = ఆలోచించి )

సైన్యస్య, ఏవ, న . రాజ్యస్య, అపి = సైన్యానికి మాత్రమే కాదు, రాజ్యానికి కూడా.

త్వాం తుల్యం గురుణా మదా న్న గణయన్ కోదణ్డవిద్యాశ్రయం,
సైనాపత్య మహం జడః కలితవాన్ సూతాత్మజే మత్సఖే,
సర్వం త ద్వికృతం క్షమస్వ, భవదేకాధారలగ్నాశయం
మా మాపన్న మవ ప్రభో! కరుణయా ప్రీతిం చికీర్షన్ మమ. 03

గురుణా, తుల్యమ్, కోదండ-విద్యాశ్రయమ్, త్వామ్ = ద్రోణుడితో సమానుడవు, చాప విద్యకు నిలయానివీ, ఐన నిన్ను,

మదాత్, న, గణయన్ = నా పొగరువలన, లెక్కపెట్టక,

జడః, అహమ్, మత్-సఖే, సూత-ఆత్మజే, సైనాపత్యమ్, కలితవాన్. = బుద్ధిలేని నేను, నా మిత్రుడైన కర్ణుడికి సేనాపతిత్వం కల్పించాను.

ప్రభో! తత్, వికృతమ్, సర్వమ్, క్షమస్వ = సమర్థుడా! ఆ తప్పు మొత్తం క్షమించు.

కరుణయా, మమ, ప్రీతిమ్, చికీర్షన్ = దయతో, నాకు సంతోషం కల్గించగోరుతూ,

ఆపన్నమ్, భవత్-ఏక-ఆధార-లగ్న-ఆశయమ్, మామ్, అవ. = ఆపదలో పడి, నా కోరికకు కేవలం నిన్నే ఆధారంగా చేసుకొని, ఉన్న నన్ను కాపాడు.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి.*

**అశ్వత్థామా.** సర్వధా తథైవ కరిష్యామి. వయం గచ్ఛామః.

(త్రయో నిష్క్రాంతాః )

సర్వధా, తథా, ఏవ, కరిష్యామి. వయమ్, గచ్ఛామః . = తప్పక అలానే చేస్తా. మేము వెళ్తాము.

(త్రయః, నిష్క్రాంతాః = ముగ్గురు నిష్క్రమిస్తారు.)

**దుర్యోధనః** **(నిశ్శ్వస్య, గదాముపధానంకృత్వా శయిత్వా)** అహో! శోచనీయమ్!

**హస్తాంఘ్రిచలనజ్ఞేయ-**
**చైతన్యత్రస్తజంబుకః,**
**శస్త్రాభిఘాతపీడ్యాంగో**
**మహ్యాం శేతే కురుప్రభుః** **404**

**(నిః-శ్వస్య, గదామ్, ఉపధానమ్, కృత్వా, శయిత్వా = నిట్టూర్చి, గదను దిండుగా పెట్టుకొని పరుండి )**

**అహో! శోచనీయమ్ ! = ఆహా! ఎంత దయనీయం!**

**హస్త-అంఘ్రి-చలన- జ్ఞేయ-చైతన్య-త్రస్త-జంబుకః= చేతులూ కాళ్ళూ కదలటం ద్వారా, ప్రాణం ఇంకా ఉందని తెలుసుకొని నక్కలు** *(దగ్గరకు రావటానికి)* **జంకుతుండగా,**
**శస్త్ర-అభిఘాత-పీడ్య-అంగః = ఆయుధాల దెబ్బల గాయాలకు సలుపుతున్న ఒంటితో,**
**కురు-ప్రభుః, మహ్యామ్, శేతే! = కురురాజు నేలమీద పండుకొని ఉన్నాడు !**

***ఛందస్సు : అనుష్టుప్పు .***

హా అశ్వత్థామన్! త్వయా నిర్వర్తిత మపాణ్డవం శ్రోతుం న పర్యాప్త మివ మమ భాగ్యమ్. రే మూఢదుర్యోధన! కో లాభ స్తవాధునా పాణ్డవవంశనాశనేన? అథవా, న చేత్, కథ మయం దుస్సహ పరాభవఖేద శ్శామ్యతి? హే దుశ్శాసనాది సోదరాః! భగదత్తాది నరేంద్రాః! ప్రాణప్రియ! రాధేయ! మాతుల! స్వర్గే మాం ప్రతీక్షమాణాన్ యుష్మాన్ సర్వాన్ ప్రాప్తుం న లభ్యతే ఖలు! **(స్మృత్వా)** అసూర్యంపశ్యే! లక్ష్మణమాతః!

**హా! అశ్వత్థామన్! = అయ్యో! అశ్వత్థామా!**

త్వయా, నిః-వర్తితమ్, అ-పాణ్డవమ్, శ్రోతుమ్, మమ, భాగ్యమ్, పర్యాప్తమ్, న, ఇవ. = నీవు చేసిన అపాండవాన్ని వినటానికి నా అదృష్టం చాలనట్లు ఉంది.

రే! మూఢ-దుర్యోధన! = ఓరీ మూఢదుర్యోధనుడా!

పాండవ-వంశ-నాశనేన, అధునా, తవ, లాభః, కః ? = పాండవుల వంశం నాశనం కావటం వల్ల ఇప్పుడు నీకు లాభం ఏంటి ?

అథ, వా, న, చేత్, అయమ్, దుః-సహ-పరాభవ-ఖేదః, కథమ్, శామ్యతి ? = పోనీ, అలా కాకపోతే, ఈ భరించరాని అవమానదుఃఖం ఎట్లా తీరుతుంది ?

హే, దుశ్శాసన-ఆది, సోదరాః! భగదత్త-ఆది-నరేంద్రాః! = ఓ దుశ్శాసనుడు మొదలైన తమ్ముళ్లారా! భగదత్తుడు మొదలైన రాజులారా!

ప్రాణ-ప్రియ! రాధేయ! మాతుల! = ప్రాణంతో సమానమైన కర్ణా! మామా!

స్వర్గే, మామ్, ప్రతీక్షమాణాన్, యుష్మాన్, సర్వాన్, ప్రాప్తుమ్ = స్వర్గంలో నాకోసం ఎదురు చూస్తున్న మిమ్మల్ని అందరినీ చేరుకోవటానికి

న, లభ్యతే, ఖలు! = వీలు దొరకటం లేదు కదా!

(స్మృత్వా = గుర్తు తెచ్చుకొని )

అ-సూర్యంపశ్యే! లక్ష్మణ-మాతః ! ఎండ పొడ సోకని దానా! లక్ష్మణుడి తల్లీ!

ఆకర్షయ త్తవ పతి ర్ద్రుపదాత్మజాయాః
వాసాంసి పూర్ణసదసీతి సమీరసూనుః,
కిం వా కరిష్యతి త వోద్ధతబుద్ధిచోద్యః!
సంరక్షణాయ శరణం వ్రజ ధర్మసూనుమ్. 405

"తవ, పతిః, పూర్ణ-సదసి, ద్రుపద-ఆత్మజాయాః, వాసాంసి, ఆకర్షయత్." ఇతి = " నీ భర్త నిండు కొలువులో ద్రౌపది చీరలు ఒలిపించాడు." అని,

ఉద్ధత-బుద్ధి-చోద్యః, సమీర-సూనుః, తవ, కిమ్, కరిష్యతి, వా! = దుడుకు మనసు పురికొలిపే భీముడు నీకు ఏం చేస్తాడో!

సంరక్షణాయ, ధర్మసూనుమ్, శరణమ్, వ్రజ . = రక్షణ కోసం, ధర్మరాజును చేరు.

*ఛందస్సు : వసంతతిలక. లక్షణం : త భ జ జ గ గ .*

హే పితరౌ!

**ప్రాప్తం పాపా న్మ దేకస్మా-**

**ద్యువయో శ్శతపుత్రిణోః,**

**వార్ధక్యే జ్ఞాతిదేయాన్నమ్**

**పుత్రీవైధవ్యదర్శనమ్.** 406

హే! పితరౌ! = ఓ తల్లిదండ్రులారా !

పాపాత్, మత్, ఏకస్మాత్, శత-పుత్రిణోః, యువయోః, వార్ధక్యే = పాపినైన నా ఒక్కడి వల్ల, నూరుగురు కొడుకులున్న మీకు, ముసలితనంలో,

జ్ఞాతి-దేయ-అన్నమ్, పుత్రీ-వైధవ్య-దర్శనమ్, ప్రాప్తమ్. = దాయాదులు పెట్టే తిండీ, కూతురి వైధవ్యం చూసుకోవటం, ప్రాప్తమైంది.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

భవతి! నిద్రాదేవి! త్వమపి మయి న దయసే! **(నయనే నిమీల్య)** రథధ్వని రివ శ్రూయతే! రథికత్రయేణాగచ్ఛతా భవితవ్యం. **(నేత్రే ఉన్మీల్య, నభసి దృష్ట్వా)** యామినీ యామమాత్రావశిష్టా.

భవతి! నిద్రా-దేవి! త్వమ్, అపి, మయి, న, దయసే! = అమ్మా! నిద్రాదేవతా! నీపైనా నా మీద దయచూపించవా!

(నయనే, నిమీల్య = కళ్ళు మూసుకొని )

రథ-ధ్వనిః, ఇవ, శ్రూయతే! రథిక-త్రయేణ, ఆగచ్ఛతా, భవితవ్యమ్ . = రథం చప్పుడు లాగా వినబడుతున్నదే! ముగ్గురు రథికులూ వస్తూ ఉండవచ్చు !

(నేత్రే, ఉన్మీల్య, నభసి, దృష్ట్వా = కళ్ళు తెరిచి, ఆకాశంలోకి చూసి)

యామినీ, యామ-మాత్ర-అవశిష్టా. = రాత్రి ఇంక ఒక్క జాము మాత్రమే మిగిలింది.)

ప్రాగ్దిశాతరుణీకర్ణ-
వజ్రకుణ్డలసన్నిభః,
వితన్వన్ చంద్రికాం దిక్షు
భాసతే దివి చంద్రమాః. 407

ప్రాక్-దిశా-తరుణీ-కర్ణ-వజ్ర-కుణ్డల-సన్నిభః, చంద్రమాః = తూర్పుదిక్కు అనే యువతి చెవికి ఉన్న వజ్రకుండలం లాంటి వాడైన చంద్రుడు,

దిక్షు, చంద్రికామ్, వితన్వన్, దివి, భాసతే = దిక్కులలో వెన్నెలను విస్తరిస్తూ, ఆకాశంలో వెలుగుతున్నాడు.

*ఛందస్సు : అనుష్టుప్పు.*

**అశ్వత్థామా.** **(కృపకృతవర్మభ్యాం సహ ప్రవిశ్య)** మహారాజ! అపి జీవసి వా నవా?

( కృప-కృతవర్మభ్యామ్, సహ, ప్రవిశ్య = కృపుడు, కృతవర్మలతో ప్రవేశించి )

మహారాజ! అపి, జీవసి, వా, న, వా! = మహారాజా! బతికి ఉన్నావా! లేవా!

**శారద్వతేన సహితః కృతవర్మణా చ,**
**విక్రమ్య శత్రుశిబిరేషు నిశీథకాలే**
**నామావశేషితరిపు ర్గురునందనో ౽ హం**
**త్వద్జ్ఞాపనాయ సహసాత్ర సమాగతో ౽ స్మి.** 408

తిరోహితేభ్యః పంచపాణ్డవకృష్ణసాత్యకియుయుత్సుభ్య ఋతే సర్వం శత్రుసైన్యం భస్మసాత్కృతమ్.

శారద్వతేన, కృతవర్మణా,చ,సహితః, నిశీథ-కాలే,శత్రు-శిబిరేషు,విక్రమ్య=కృపుడితోను, కృతవర్మతోను కలిసి అర్ధరాత్రివేళ శత్రువుల శిబిరాలలో పరాక్రమించి,

నామ-అవశేషిత-రిపుః, గురు-నందనః, అహమ్ = శత్రువుల పేరు మాత్రమే మిగిల్చిన అశ్వత్థామను నేను,

త్వత్-జ్ఞాపనాయ, సహసా, అత్ర, సమాగతః, అస్మి = నీకు తెలుపటానికి తొందరగా ఇక్కడకు వచ్చాను.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

తిరోహితేభ్యః, పంచ-పాణ్డవేభ్యః, కృష్ణ-సాత్యకి-యుయుత్సుభ్యః, చ, ఋతే = పారిపోయిన ఐదుగురు పాండవులూ, కృష్ణుడు, సాత్యకి, యుయుత్సువూ తప్ప, శత్రు-సైన్యమ్, సర్వమ్, భస్మసాత్-కృతమ్ = = శత్రుసైన్యం అంతా బూడిద చేసా.

*(భీముడి గద దెబ్బకు తొడలు విరిగి పడ్డ దుర్యోధనుణ్ణి వీడ్కొని, ఆ రాత్రి అశ్వత్థామ, కృపుడు, కృతవర్మ, పాండవుల కంట బడకుండ దూరంగా ఒక పెద్ద చెట్టు క్రింద విశ్రాంతి తీసుకొంటున్నారు. మిగిలిన ఇద్దరూ నిద్రపోయినా అశ్వత్థామ మేలుకొనే ఉన్నాడు. అప్పుడొక గుడ్లగూబ వచ్చి నిద్రలో ఉన్న కాకులను చంపటం చూసి, తానుకూడా పాండవులను నిద్రలోఉండగా దాడిచేసి చంపాలని నిశ్చయించుకొన్నాడు. తన వెంట ఉన్న ఇద్దరినీ బలవంతంగా ఒప్పించి అర్ధరాత్రి వేళ పాండవ శిబిరాలకు వెళ్ళాడు. కృపుడిని, కృతవర్మనూ శిబిరం ద్వారాల దగ్గర కాపు ఉంచి, తానొక్కడే లోపలికి వెళ్ళాడు . అక్కడ భూతం రూపంలో తనను అడ్డగించిన శివుణ్ణి మెప్పించి ఒక దివ్యఖడ్గాన్ని పొంది, దాని సాయంతో రెండు జాముల- అంటే దాదాపు ఆరుగంటలలోపల- ధృష్టద్యుమ్నుడూ, శిఖండీ, ఉపపాండవులతో సహా, నిద్రలో ఉన్నవాళ్ళనూ, మేలుకొన్నవాళ్ళనూ, ఎదిరించినవాళ్ళనూ, వీరులనూ, సైనికులనూ, ఏనుగులనూ,గుర్రాలనూ మూలమట్టుగా నాశనం చేసాడు. తప్పించుకొని పోయేవాళ్ళను వాకిట్లో ఉన్న కృపుడు, కృతవర్మ మట్టుబెట్టారు. పాండవులనూ సాత్యకినీ యుయుత్సుడినీ తీసుకొని కృష్ణుడు ఓఘవతి నది ఒడ్డుకు వెళ్ళి ఉండటంతో వాళ్ళు మాత్రం మిగిలారు. తెలతెలవారుతుండగా ముగ్గురూ*

*దుర్యోధనుణ్ణి కలిసి తాము చేసిన పని చెప్పారు .)*

**దుర్యోధనః** **(శ్రుత్వా , అల్పస్వరేణ)** గురుపుత్ర! ఇత ఏహి.

**ధృతప్రాణో నిరీక్షే త్వాం**
**త్వత్త శ్శ్రోతు మపాణ్డవమ్,**
**తదాకర్ణ్య ముమూర్షో ర్మే**
**దేహ్యాలింగన మంతిమమ్** 409

( శ్రుత్వా, అల్ప-స్వరేణ = విని, సన్న ఎలుగుతో )

గురు-పుత్ర! ఇతః, ఏహి = అశ్వత్థామా! ఇటు వైపు రా.

త్వత్తః, అ-పాణ్డవమ్, శ్రోతుమ్, ధృత-ప్రాణః, త్వామ్, నిరీక్షే = నీ ద్వారా అపాండవం వార్త వినటానికి, ప్రాణాలు నిలుపుకొని నీ కోసంఎదురు చూస్తున్నా.

తత్, ఆకర్ణ్య, ముమూర్షోః, మే, అంతిమమ్, ఆలింగనమ్, దేహి, మే. = దానిని విని, చనిపోదామనుకొంటున్న నాకు , తుది కౌగిలి ఇవ్వు.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**అశ్వత్థామా.** **(సమీపం గత్వా)** మహారాజ!సర్వస్మిన్నపి తవ పరివారే వయ మేవ విశ్వాసహీనాః,భాగ్యదూరా శ్చ.

**ప్రథమం స్వర్గతాన్ సర్వాన్-**
**ఆత్మీయా ననుగచ్ఛసి.**
**భవంత మనుగంతుం న**
**తావత్పుణ్యా వయం త్రయః** 410

**ధృష్టద్యుమ్నవధం బ్రూహి**
**ద్రోణాయాచరితం మయా,**

నిర్మృష్టపార్థసైన్యస్య
యశస్తే గీయతాం దివి. 411

(సమీపమ్, గత్వా = దగ్గరకు వెళ్ళి )

మహా-రాజ! తవ, పరివారే, సర్వస్మిన్ = మహారాజా! నీ పరివారమంతటిలో, వయమ్, ఏవ, విశ్వాస-హీనాః, చ, భాగ్య-దూరాః, చ = మేం మాత్రమే విశ్వాసం లేని వాళ్ళమూ, అదృష్టం లేని వాళ్ళమునూ.

ప్రథమమ్, స్వః-గతాన్, ఆత్మీయాన్, సర్వాన్, అనుగచ్ఛసి = ముందుగా స్వర్గానికి పోయిన నీవాళ్ళను అందరినీ నువ్వు అనుసరించి పోతున్నావు.

భవంతమ్, అనుగంతుమ్, వయమ్,త్రయః, తావత్-పుణ్యాః, న = నిన్ను అనుసరించి రావటానికి, మేం ముగ్గురం అంత పుణ్యం ఉన్నవాళ్ళం కాకపోయాం.

*ఛందస్సు : అనుష్టుప్పు .*

మయా, ఆచరితమ్, ధృష్టద్యుమ్న-వధమ్, ద్రోణాయ, బ్రూహి = నేను చేసిన ధృష్టద్యుమ్నుడి వధను ద్రోణుడికి చెప్పు.

నిః-మృష్ట-పార్థ-సైన్యస్య, తే, యశః, దివి, గీయతామ్ = పాండవుల సైన్యాన్ని తుడిచిపెట్టిన నీ కీర్తినిగురించి స్వర్గంలో పాడుకొంటారుగాక!

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**కృతవర్మ.** మహారాజ! సర్వమిదం పరాజయమివ న పశ్యన్, అపర ఇవ దివస్పతి ర్నాకలోకసౌఖ్యం వ్రజ.

**న కరోతి యశః కళంకితం తే**
**ప్రాదగుప్తి స్తవ పాణ్డుపుత్రభీత్యా,**
**గురుపుత్రభయా ద్విహాయ మానం**
**ససహాయా శ్చ తిరోహితా నకిం తే?** 412

మహా-రాజ! ఇదమ్, సర్వమ్, పరాజయమ్, ఇవ, న, పశ్యస్ = మహారాజా! దీనిని అంతటిని ఓటమిగా చూడక,

అపరః, దివః-పతిః,ఇవ, నాక-లోక-సౌఖ్యమ్, వ్రజ = మరొక ఇంద్రుడిలాగా స్వర్గ లోక సుఖాలు అనుభవించు.

పాణ్డు-పుత్ర-భీత్యా, తవ, హ్రద-గుప్తిః = పాండవులకు భయపడి నువ్వు ఒక్కడివి మడుగులో దాగుకోవటం

తే, యశః, కళంకితమ్, న, కరోతి = నీ కీర్తికి మచ్చ తేదు.

స-సహాయాః, చ, తే, గురు-పుత్ర-భయాత్ = సహాయులతో ఉండికూడా వాళ్ళు, అశ్వత్థామకు భయపడి,

మానమ్, విహాయ, తిరోహితాః, న, కిమ్ ? = పౌరుషం వదలిపెట్టి పారిపోలేదా ఏం?

*ఛందస్సు : వైతాళీయం (శిఖలీల ) అనే ఉపజాతి.*

*లక్షణం : బేసి పాదాలు – స స జ గ గ ,* సరిపాదాలు *- స భ ర య .*

కృపః

**(బాష్పం ముంచన్)** కౌరవేశ్వర! మా విషీద! పాణ్డవేభ్య
స్త్వమేవ ఖలు సుకృతీ!
స్వర్గే నివత్స్యసి ముదా సహ బంధుభి స్త్వమ్,
కీర్తి స్తవ త్రిజగదంతరవర్తినీ స్యాత్.
నష్టాన్వయాః, హతబలా శ్చ గతశ్రియ శ్చ
జీవచ్ఛవా ఇవ భవంతి విరోధిన స్తే. 413

( బాష్పమ్, ముంచన్ = కన్నీరు కారుస్తూ)

కౌరవ-ఈశ్వర! మా, విషీద. పాణ్డవేభ్యః, త్వమ్, ఏవ, సుకృతీ, ఖలు! = కురురాజా! దుఃఖించకు. పాండవులకంటె నువ్వే పుణ్యాత్ముడవు సుమా!

త్వమ్, బంధుభిః, సహ, ముదా, స్వర్గే, నివత్స్యసి.= నీవు- బంధువులతోపాటు సంతోషంతో స్వర్గంలో ఉంటావు.

తవ, కీర్తిః, త్రి-జగత్-అంతర-వర్తినీ, స్యాత్ = నీ కీర్తి మూడు లోకాలకూ వ్యాపిస్తుంది.

తే, విరోధినః, నష్ట-అన్వయాః, హత-బలాః, గత-శ్రియః, చ = నీ శత్రువులు- వంశం క్షీణించీ, సైన్యం నశించీ, సంపదలు పోయీ,

జీవత్-శవాః, ఇవ, భవంతి = ప్రాణం ఉన్న శవాలలాగా ఔతారు.

*ఛందస్సు : వసంతతిలక . లక్షణం : త భ జ జ గ గ .*

**దుర్యోధనః** ఆచార్య! సత్య మాహ భవాన్. **(అశ్వత్థామాన ముద్దిశ్య పరమప్రీత్యా)** సఖే! అశ్వత్థామన్!

**భీష్మః కుంభభవశ్చ సూతతనయ శ్శల్యశ్చ నాశక్నువన్**
**కర్తుం ప్రీతి మిమాం మమామరపతేః ప్రాప్తేః పదస్యాధికామ్**
**జానే నైవ పురా కదాపి భవతో విక్రాంతి మేతావతీం,**
**మిత్రం త్వం, నతు సూతజో, ఽ ద్య విదితా మిత్రత్వసీమా పరా** 414

ఆచార్య! భవాన్, సత్యమ్, ఆహ. = ఆచార్యా! నువ్వు నిజం చెప్పావు.

(అశ్వత్థామానమ్, ఉద్దిశ్య, పరమ-ప్రీత్యా = అశ్వత్థామతో, ఎంతో సంతోషంగా )

సఖే! అశ్వత్థామన్! = మిత్రమా! అశ్వత్థామా!

అమర-పతేః, పదస్య, ప్రాప్తేః, అధికామ్, ఇమామ్, ప్రీతిమ్ = ఇంద్రుడి పదవిని పొందటం కంటే కూడా ఎక్కువైన ఈ సంతోషాన్ని,

భీష్మః, కుంభ-భవః, చ, సూత-తనయః, శల్యః, చ, మమ, కర్తుమ్, అశక్నువన్, న = భీష్ముడూ, ద్రోణుడూ, కర్ణుడూ, శల్యుడూ కూడ నాకు కలిగించలేక పోయారు.

భవతః, విక్రాంతిమ్, ఏతావతీమ్, పురా, కదా, అపి, జానే, న, ఏవ. = నీ పరాక్రమం ఇంతటిదని ఇంతకు ముందెప్పుడూ నాకు తెలియనే తెలియదు.

మిత్రమ్, త్వమ్, సూతజః, తు,న . మిత్రత్వ-సీమా, పరా, అద్య, విదితా. = మిత్రుడవు నీవు. కర్ణుడు కాదు. మైత్రికి పై అవధి ఇవ్వాళ తెలిసింది.

*ఛందస్సు : శార్దూలం . లక్షణం : మ స జ స త త గ . 12 తర్వాత యతి .*

యూయం త్రయ ఏవ మమ పరమోపకారిణో నాన్యే. పునః
కదాచిదపి భవతాం దర్శనం త్రిదివే భవతు. న మా మనుశోచత.
న కాపి కాంక్షా మమానుభూత సర్వకాంక్షితస్య.

యూయమ్, త్రయః, ఏవ, మమ, పరమ-ఉపకారిణః.= మీ ముగ్గురే నాకు పరమోపకారులు.

పునః, కదా, చిత్, అపి, భవతామ్, దర్శనమ్, త్రిదివే, భవతు. = మళ్ళీ ఎప్పటికైనా మీ దర్శనం నాకు స్వర్గంలో కలగాలి.

మామ్, న, అనుశోచత. = నా గురించి దుఃఖించకండి.

అనుభూత-సర్వ-కాంక్షితస్య, మమ, కా, కాంక్షా, అపి, న.= అన్ని కోరికలనూ అనుభవించిన నాకు ఏ కోరికా లేదు.

ప్రశాంతాత్మా నిరీహో ఽహం
ప్రాప్తసర్వమనోరథః,
సమ్యగ్ నిర్వర్తితే యజ్ఞే
ప్రశాంత ఇవ హవ్యభృత్. 415

యజ్ఞే, సమ్యక్-నిర్వర్తితే, ప్రశాంతః, హవ్య-భృత్, ఇవ = యజ్ఞం సక్రమంగా పూర్తి ఐన తర్వాత చల్లారిన అగ్నిహోత్రుడిలాగా,

ప్రాప్త-సర్వ-మనోరథః, నిః-ఈహః, అహమ్, ప్రశాంత-ఆత్మా = అన్నికోరికలూ తీర్చుకొని, ఏ కోరికా లేని నేను ప్రశాంతమైన మనస్సుతో ఉన్నా.

*ఈ పద్యానికి మూలనాటకంలో పద్యం లేదు.*

*ఛందస్సు : అనుష్టుప్పు .*

**కృపః** మహారాజ! అద్య పర్యంతం మధ్యమలోకదేవేంద్రో భూత్వా అతః పరం స్వర్గసౌఖ్యసామ్రాజ్యాభిషేక మనుభవిష్యత స్తవ కిమప్యత్ర భవితవ్యం నాస్తి. అస్తు చే దిద మస్తు.

మహారాజ! అద్య, పర్యంతమ్, మధ్యమ-లోక-దేవ-ఇంద్రః, భూత్వా = మహారాజా! ఇప్పటిదాకా భూలోక దేవేంద్రుడిపై ఉండి,

అతః, పరమ్, స్వర్గ-సౌఖ్యం, అనుభవిష్యతః, తవ = ఇక ముందు స్వర్గ సౌఖ్యం అనుభవించబోయే నీకు,

అత్ర, భవితవ్యమ్, కిమ్, అపి, నాస్తి. = ఇక్కడ కావలసినది ఇంకేమీ లేదు.

అస్తు, చేత్, ఇదమ్, అస్తు . = ఐతే ఇది కావాలి.

త్వమివ బహవో భూపా భూమిం ప్రజంతు జనప్రియాః
న భవతు పున స్తేషాం రాజ్ఞాం దురోదరసంగితా,
న చ కులవధూవస్త్రాకర్షః, పితృవ్యసుతై రణః,
సుకవివిబుధాః కుర్వంత్వేతాం కథాం బహుకావ్యదామ్. 416

త్వమ్, ఇవ, బహవః, భూపాః, జన-ప్రియాః, భూమిమ్, ప్రజంతు = నీలాగే ఎందరో రాజులు, ప్రజలకు ఇష్టమైన వాళ్ళై, రాజ్యం చేయాలి.

తేషామ్, రాజ్ఞాం, దురోదర-సంగితా, న, భవతు, పునః. = మరి, ఆ రాజులకు జూదంమీద ఆసక్తి కలగకూడదు.

కుల-వధూ-వస్త్ర-ఆకర్షః, చ, న, భవతు. = ఇంటి కోడలి చీరలు లాగటమూ కలగకూడదు.

పితృవ్య-సుతైః, రణైః, చ, న, భవతు = పినతండ్రి కొడుకులతో యుద్ధమూ కలగకూడదు.

సు-కవి-విబుధాః, ఏతామ్, కథామ్, బహు-కావ్య-దామ్, కుర్వంతు. = సత్కవులూ, పండితులూ, ఈ కథను ఎన్నెన్నో కావ్యాలను ఇచ్చేదానినిగా చేయాలి.

*ఛందస్సు : హరిణి. లక్షణం : న స మ ర స ల గ . 6, 4 లతర్వాత యతులు .*

(సర్వే నిష్క్రాంతాః. )

(యవనికా పతతి)

( సర్వే, నిష్క్రాంతాః = అందరూ నిష్క్రమిస్తారు.)

( యవనికా, పతతి = తెర పడుతుంది.)

**తిరుపతివేంకటకవ్యోః**

**పాణ్డవవిజయస్య సంస్కృతీకరణే,**

**మార్కణ్డేయవిరచితే**

**విజయో నామాష్టమోంతిమోంకో ఽయమ్.**

**ఇతి తిరుపతివేంకటకవ్యోః పాణ్డవవిజయస్య సంస్కృతానువాదే**

**అయ మష్టమ శ్చాంతిమ శ్చాంకః**

**సమాప్తమిదం పాణ్డవవిజయం నామ  నాటకమ్.**

**వర్ధంతాం సర్వలోకానాం  సుఖసంతోషసంపదః,**

**ప్రభవ స్సంతు నిర్దోషాః , విదుషా మస్తు గౌరవమ్.**

తిరుపతి-వేంకట-కవ్యోః. పాణ్డవవిజయస్య, మార్కణ్డేయ-విరచితే, సంస్కృతీకరణే = తిరుపతివేంకటకవుల పాండవవిజయానికి  మార్కండేయప్రసాద్ చేసిన సంస్కృతానువాదంలో,

విజయః, నామ, అయమ్, అష్టమః, చ, అంతిమః, చ, అంకః = విజయం అనే పేరున్న ఇది, ఎనిమిదోదీ చివరిదీ ఐన అంకం.

ఇతి, తిరుపతివేంకటకవ్యోః, పాణ్డవవిజయస్య, సంస్కృత-అనువాదే, అయమ్, అష్టమః, చ, అంతిమః, చ, అంకః = ఇది తిరుపతివేంకటకవుల పాండవవిజయానికి చేసిన సంస్కృతానువాదంలో, ఎనిమిదవదీ, చివరిదీ, ఐన అంకం.

(పాణ్డవవిజయమ్, నామ, ఇదమ్, నాటకమ్, సమాప్తమ్. = పాండవవిజయం అనే ఈ నాటకం ముగిసింది.

సర్వ-లోకానామ్, సుఖ-సంతోష-సంపదః, వర్ధంతామ్. = ప్రజలందరికీ సుఖమూ, సంతోషమూ, సంపదా, పెరుగుతూ ఉండాలి.

ప్రభవః, నిః-దోషాః, సంతు . విదుషామ్, గౌరవమ్, అస్తు. = పాలకులు తప్పులు చేయని వాళ్ళు  కావాలి. విద్వాంసులకు గౌరవం కలగాలి.

*ఛందస్సు : అనుష్టుప్పు* . )

**- ఇతి శ్రీః -**

**-*-**